# 317


# సీనియర్ సెకండరీ స్థాయి కోర్సు

## ఇంటర్మీడియట్ (TOSS) కోర్సు

# రాజనీతిశాస్త్రము

## (తెలుగు మీడియం)

# స్టడీ మెటీరియల్




**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (TOSS), హైదరాబాద్**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, యస్.సి.ఇ.ఆర్.టి. క్యాంపస్, ఎల్.బి. స్టేడియం ఎదురుగా,
బషీర్‌బాగ్, హైదరాబాద్-500 001.

ఫోన్: 040-23299568, వెబ్‌సైట్: telanganaopenschool.org. E-mail: dirtoshyd@gmail.com

© TELANGANA OPEN SCHOOL SOCIETY
GOVERNMENT OF TELANGANA, HYDERABAD

| | | |
|---|---|---|
| First Published | : | 2011 |
| Reprint | : | 2013 |
| Reprint | : | 2015 |
| Reprint | : | 2016 |
| Reprint | : | 2018 |
| No. of Copies | : | 19016 |

## All Rights Reserved

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted, in any form or by any means without the prior permission, in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover.

**This Study Material is Prepared on the basis of Original Political Science (317) (Telugu Version) of TOSS, Hyderabad**

---

Published by:
**Telangana Open School Society (TOSS) Hyderabad**

# ముందుమాట

ఆధునిక సమాజంలో చదువుకు ప్రత్యేక స్థానం ఉంది. చదువుతో ఎన్నో అద్భుతాలను సాధించగల్గుతున్నాం, సృష్టించగల్గుతున్నాం. అందుకే విద్యాశాఖ నియతవిద్యతోపాటు ఓపెన్ స్కూల్ దూరవిద్యా విధానానికి కూడా ప్రాధాన్యతనిస్తూ ఉంది. భారతదేశంలోనే మొదటి రాష్ట్ర సార్వత్రిక విద్యాపీఠంగా 1991లో మన ఓపెన్ స్కూల్ రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడి 2008 వరకు ప్రాథమికోన్నత స్థాయి తరగతులను నిర్వహించింది. ఆ తరువాత 2008–09లో పదవ తరగతి, 2010–11లో ఇంటర్మీడియట్‌ను ప్రారంభించి విజయవంతంగా కోర్సులను నిర్వహిస్తూ ఉంది. ఈ సత్ఫలితాలను అందుకున్న అభ్యాసకులెందరో ఉన్నతోన్నత స్థానాలను పొందడం ముదావహం. ఇప్పటివరకు ఓపెన్‌స్కూల్‌లో 7,67,190 మంది అభ్యాసకులు నమోదుకాగా, 4,50,024 మంది ఉత్తీర్ణత పొందారు.

అంతేకాదు మన తెలంగాణ – మన స్వరాష్ట్రంలో మన అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో చర్యల్లో భాగంగా, నేడు తెలంగాణ నూతన జిల్లాలతో కలిసి, 31 జిల్లాల రాష్ట్రంగా ఏర్పడింది. ఈ ప్రక్రియ వల్ల మున్ముందు ఉద్యోగ, వాణిజ్య వ్యాపార మరియు స్వయం వృత్తుల ప్రాధాన్యతతోపాటు అవకాశాలు పెరుగనున్నాయి. ఈ సందర్భంలో చదువుకు దూరమై, చదువుకోవాలన్న తపన ఉన్న వారికి ఓపెన్ స్కూల్ ఓ సదవకాశం.

తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ అభ్యాసకుల అభివృద్ధికోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉంది. ఈ సొసైటీ ద్వారా నమోదు పొందిన అభ్యాసకులకు ఉచితంగా అందజేసే స్వయం అభ్యసన సామగ్రి మరియు వాచకాలు గుణాత్మక విద్యనందించడంతోపాటు, సరళమైన పద్ధతిలో వారిని పరీక్షకు సిద్ధం చేస్తాయి. వీటి రూపకల్పనలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గత సంవత్సరం రీతిలోనే 2018–19 అకడమిక్ సంవత్సరం కోసం ఈ అభ్యసన సామగ్రిని ముద్రించి అభ్యాసకులకు అందుబాటులోకి తెస్తున్నాం.

సబ్జెక్టుల వారీగా, బ్లూప్రింట్‌ల ఆధారంగా రూపొందించబడిన ఈ స్వయం అభ్యసన సామగ్రిని ఉపయోగించుకొని, అభ్యాసకులు వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటూ బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ ...

**ఎస్. వెంకటేశ్వరశర్మ**
సంచాలకులు
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ
హైదరాబాద్.

# 317

## రాజనీతిశాస్త్రం స్టడీ మెటీరియల్ (1-2 & 3)

**ఇంటర్మీడియట్ కోర్సు (TOSS)**

### ముఖ్య సంపాదకులు


**శ్రీ సత్యనారాయణరెడ్డి,** యమ్.ఎ., యమ్.ఇడి.
డైరెక్టర్
ఓపెన్ స్కూల్ సొసైటీ, హైదరాబాద్.


### స్టడీ మెటీరియల్‌ను రూపొందించినవారు


**శ్రీ N. పౌలస్** M.A. Pol.Sci.
జూనియర్ లెక్చరర్
S.A.W.B. జూనియర్ కళాశాల, బాపట్ల, గుంటూరు.

**శ్రీ G. ఎజ్రా**
ప్రిన్సిపాల్
S.M.C.J. కాలేజ్, చీరాల, ప్రకాశం జిల్లా

**శ్రీ S. ప్రసన్నాచార్యులు**
జూనియర్ లెక్చరర్
T.S.W.R.J.C. కాలేజ్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా.


### సమన్వయకర్తలు


**శ్రీ ఆర్.వెంకటేశ్వరరావు** M.A.(Lit.), M.A.(Hist.), M.Ed., M.Phil.
యం.ఎ.(లిట్)., యం.ఎ.(హిస్టరీ), యం.ఇడి., యం.ఫిల్
సార్వత్రిక విద్యాపీఠం, హైదరాబాద్.

**శ్రీమతి డా॥ బి.సుజాత** M.A.(Pol.Sci.) M.A. (Tel), M.A. (Eng.) M.Ed. PhD.(Tel)
కోఆర్డినేటర్
సార్వత్రిక విద్యాపీఠం, హైదరాబాద్.

# విషయసూచిక

## రాజనీతిశాస్త్రం (1-2)


1. రాజనీతి శాస్త్రము : అర్థము, పరిధి ........ 1
2. జాతి, రాజ్యము ........ 12
3. సమాజము, జాతి, రాజ్యము, ప్రభుత్వము-తేడాలు ........ 19
4. ప్రధాన రాజకీయ సిద్ధాంతాలు ........ 25
5. రాజ్యాంగం : పీఠిక, విశిష్ట లక్షణాలు ........ 34
6. ప్రాథమిక హక్కులు-విధులు ........ 47
7. ఆదేశిక సూత్రాలు ........ 60
8. భారత సమాఖ్య వ్యవస్థ ........ 68
9. అత్యవసరాధికారాలు ........ 75
10.. కేంద్ర కార్యనిర్వాహక వర్గం ........ 82
11. పార్లమెంటు ........ 90
12. సుప్రీంకోర్టు (అత్యున్నత న్యాయస్థానం) ........ 98
13. రాష్ట్రాలలో కార్యనిర్వాహక వర్గం ........ 102
14. రాష్ట్ర శాసనసభ ........ 108
15. హైకోర్టులు మరియు దిగువస్థాయి కోర్టులు ........ 112
16. పట్టణ-గ్రామీణ స్థానిక ప్రభుత్వాలు ........ 116
17. సార్వత్రిక వయోజన ఓటు - ప్రాతినిధ్య విధానాలు ........ 123
18. భారతదేశ ఎన్నికల విధానం ........ 129
19. రాజకీయ పార్టీలు ........ 135
20. ప్రాంతీయవాదం, ప్రాంతీయ పార్టీలు ........ 141
21. ప్రజాభిప్రాయం, ప్రభావ వర్గాలు ........ 145
22. మతతత్వం, కులం మరియు రిజర్వేషన్‌లు ........ 154
23. పర్యావరణ అవగాహన ........ 160
24. సుపరిపాలన ........ 165
25. మానవ హక్కులు ........ 171
26. భారతదేశ విదేశాంగ విధానం ........ 177
27. అమెరికా, రష్యాలతో భారతదేశ సంబంధాలు ........ 184
28. భారతదేశం మరియు పొరుగు రాజ్యాలు ........ 191


## రాజనీతిశాస్త్రం (3)


29. సమకాలీన అంతర్జాతీయ వ్యవస్థ ........ 198
30. ఐక్యరాజ్య సమితి ........ 205
31. ఐక్యరాజ్య సమితి - శాంతి ప్రక్రియలు ........ 212
32. ఐక్యరాజ్యసమితి - ఆర్థిక, సాంఘిక అభివృద్ధి ........ 217
33. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ........ 222
34. కేంద్ర, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో పాలన ........ 226
35. రాజకీయ కార్యవర్గం-ఉద్యోగస్వామ్యం ........ 234
36. పౌర సమస్యలు - నివారణా యంత్రాంగం ........ 240

**37. మాదిరి ప్రశ్నాపత్రం ........ 245**

# 1

# రాజనీతి శాస్త్రం - అర్థము మరియు పరిధి

'రాజ్యాన్ని', 'ప్రభుత్వాన్ని' అధ్యయనం చేయటమే రాజనీతిశాస్త్ర అధ్యయనము. అయితే ఇది సంప్రదాయంగా వస్తున్న నిర్వచనం. ఆధునిక కాలంలో రాజనీతిశాస్త్రం 'శక్తిని', 'అధికారాన్ని' ఎక్కువ ఆసక్తితో అధ్యయనం చేస్తోంది. ఈ శాస్త్ర పరిధి నిరంతరం విస్తరిస్తూ పోతుంది. ప్రస్తుత కాలంలో ఈ శాస్త్రం రాజ్యంతోపాటుగా, రాజకీయ వ్యవస్థను, ప్రభుత్వాల పనితీరునూ, శక్తి అనే భావనను, వ్యక్తులను/పౌరులను, వారి రాజకీయ ప్రవర్తనని, ప్రత్యక్షంగానూ, పరోక్షంగాను రాజకీయాలను ప్రభావితం చేస్తున్న అంశాలను అధ్యయనం చేస్తోంది.

**లక్ష్యాలు (Objectives):**

- కొన్ని ప్రామాణికమైన రాజనీతిశాస్త్ర నిర్వచనాలు తెలుసుకుంటారు;
- రాజనీతి శాస్త్రానికి, రాజకీయాలకు మధ్యగల తేడాలను చెప్పగలుగుతారు;
- శాస్త్ర పరిధిని తెలుసుకుంటూ, రాజ్యం పాత్రను, ప్రభుత్వ విధులను, ప్రజలకి-ప్రభుత్వానికి-రాజ్యానికి గల సంబంధాలు తెలుసుకుంటారు;
- రాజ్యానికి, పౌరులకీ న్యాయమనే భావన ఆవశ్యకతని, ప్రాధాన్యతని గుర్తిస్తారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. రాజ్యము పాత్ర, ప్రభుత్వ విధులు, ప్రధానాంశముగా రాజనీతిశాస్త్ర పరిధిని వర్ణించుము?**

**జ. రాజనీతిశాస్త్ర పరిధి :-** రాజనీతిశాస్త్రం ప్రధానంగా రాజ్యం, ప్రభుత్వం గురించి అధ్యయనం చేస్తుంది.

**1. రాజ్యము పాత్ర - ప్రభుత్వ విధులు :-** 'రాజ్యము' అనే పదాన్ని ఆధునిక భావములో మొదటిసారిగా ఉపయోగించిన వ్యక్తి 'మాకియవెల్లి' (16వ శతాబ్దంలో) ఇతని కాలం నుంచే రాజనీతిశాస్త్రఅధ్యయనంలో 'రాజ్యము' ప్రధానాంశముగా చర్చించబడుతుంది. రాజ్యానికి నాలుగు లక్షణాలున్నాయి. అవి 1) ప్రజలు 2) ప్రదేశము 3) ప్రభుత్వము మరియు 4) సార్వభౌమాధికారము. ఈ శాస్త్ర అధ్యయనంలో రాజ్యము పాత్రను, స్వభావాన్ని వివిధ రకాలుగా వివరించి, విశ్లేషించడం జరిగింది.

1) పాశ్చాత్య దేశాలలో ఉదారవాద ధోరణులు 16వ శతాబ్దపు వర్తక విప్లవం ద్వారా ప్రారంభమైనవి. 18వ శతాబ్ధపు పారిశ్రామిక విప్లవం ద్వారా ఈ ధోరణులు బలపడినాయి. ఈ రెండు విప్లవాల ఫలితంగా పెట్టుబడిదారి విధానము ఆవిర్భవించింది.

2) చిన్నవర్తకులు, వ్యాపారస్తులు, వాణిజ్యవేత్తలు ఆ తరువాత పారిశ్రామికవేత్తలు ఈ పెట్టుబడిదారి విధానము వలన లాభపడ్డారు. మొదట్లో వీరు 'రాజ్యాన్ని' అవసరమైన చెడు సంస్థగా, హానికరమైన వ్యవస్థగా భావించారు. అయినను అది వ్యక్తిని ఆంతరంగిక, విదేశీ శత్రువుల నుంచి మరియు ప్రమాదాల నుంచి కాపాడుతుంది. వీరి అభిప్రాయంలో రాజ్యం ఎంత తక్కువగా, పరిమితంగా పరిపాలిస్తే అంత మంచిది. రాజ్యం కేవలం పోలీసు విధులు; రక్షణ, భద్రత, న్యాయపరిరక్షణకు సంబంధించినవి మాత్రమే చెలాయించాలి.

3) 17వ, శతాబ్దంలో ఇంగ్లండు దేశానికి చెందిన రాజనీతి తత్వవేత్త అయిన జాన్‌లాక్ అభిప్రాయంలో, రాజ్యం

వ్యక్తి జీవితాన్ని, స్వేచ్ఛను, ఆస్థిని మాత్రమే పరిరక్షించాలి. లాక్ వీటిని సహజహక్కులాగా పరిగణించాడు.

4) అయితే 19వ శతాబ్ధంలో అందుకు భిన్నంగా 'మార్క్సిస్టు దోరణి' ఆవిర్భవించింది. అది రాజ్యాన్ని పక్షపాతధోరణి గల వ్యవస్థగా వర్ణించింది. మార్క్స్ దృష్టిలో రాజ్యము వర్గసంస్థ వంటిది. ఇది పేదవర్గాన్ని దోపిడి చేసేందుకు ధనికవర్గానికి ఒక సాధనంగా ఉపయోగపడుతుందని మార్క్సిస్టుల భావన. అందువలనే వర్గ విప్లవానంతరము ఏర్పడే కమ్యూనిస్టు వ్యవస్థలో రాజ్యము అంతరిస్తుంది.

5) అయితే దీనికి భిన్నమైన అభిప్రాయాన్ని గాంధేయవాదులు బోధిస్తున్నారు. రాజ్యము ప్రజలపట్ల బాధ్యత గల ధర్మకర్తగా పనిచేస్తుంది. పేదవర్గాల పట్ల, బలహీనుల పట్ల రాజ్యం సహాయకారిగా వ్యవహరిస్తుందని వీరి అభిప్రాయము.

6) 1930 నుంచి రాజ్యాన్ని సంక్షేమ రాజ్యముగా పరిగణిస్తున్నారు. రాజ్యము పేద, బడుగు, బలహీనవర్గాలకు, వృద్ధులకు, నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చి కాపాడే సంక్షేమ వ్యవస్థగా రూపొందాలనే వాదన బలపడింది. ఈ కారణంగా రాజ్యవిధులు విస్తరించబడ్డాయి. రాజ్య స్వభావంలోను మార్పులు వచ్చినవి.

**2. రాజ్యము శక్తి :-** రాజనీతిశాస్రం శక్తిని గురించి అధ్యయనం చేస్తుంది. ఇతరుల సేవను అధికార పూర్వకంగా పొందడానికి, ఇతరులు దానిని సమ్మతించడానికి మధ్య ఉన్న సంబంధాన్ని తెలియజేసేదే శక్తి. ఇతరులను ప్రభావితం చేయడం, ఇతరులపై ఆధిపత్యాన్ని కొనసాగించడం వంటివి శక్తికి సంకేతాలు. ఆధునిక రాజ్యంలో ప్రభుత్వానికి రాజకీయ శక్తి ఉన్నది. రాజకీయశక్తికి ఇతర శక్తులకు లేని అధికారం, కర్తవ్యం ఉన్నాయి. ప్రభుత్వంలోని మంత్రులు, ఉద్యోగస్వామ్యంకు ప్రజలపై అపారమైన శక్తి కలిగి ఉన్నాయి.

**3. పౌరులు మరియు ప్రభుత్వం :-** రాజనీతిశాస్త్రం ప్రభుత్వం, దాని స్వరూపం, దాని అంగాల గురించి అధ్యయనం చేస్తుంది. ప్రభుత్వంలో మూడు అంగాలు ఉన్నాయి. 1) శాసననిర్మాణశాఖ 2) కార్యనిర్వహణశాఖ 3) న్యాయశాఖ. శాసననిర్మాణశాఖ శాసనాలను రూపొందిస్తుంది. కార్యనిర్వాహణశాఖ వాటిని అమలు పరచడంతో పాటు, శాంతి భద్రతలనుకూడా కాపాడుతుంది. న్యాయశాఖ వైరుధ్యాలతో కూడని ఆసక్తులను పరిష్కరిస్తుంది.

ఆధునిక ప్రభుత్వాలు పౌరుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సమాజాభివృద్ధిని సాధించడానికి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. భారతదేశంలో ఎన్నో సంక్షేమపథకాలు అమలు జరుపబడుతున్నాయి.

**4. పౌరుని హక్కులు - విధులు చర్చ :-** రాజనీతిశాస్త్రం పౌరుని హక్కులు, విధులను గూర్చి వివరిస్తుంది. పౌరునికి సంబంధించిన హక్కులను 3 రకాలుగా విభజించవచ్చును. అవి. పౌరహక్కులు, రాజకీయ హక్కులు మరియు సామాజిక హక్కులు.

**5. స్వేచ్ఛ - పరిరక్షణల గురించి :-** వ్యక్తిత్వ వికాసానికి అభివృద్ధికి స్వేచ్ఛ అవసరం. 'స్వేచ్ఛ' అను పదం 'లిబర్' అనే లాటిన్ పదం నుండి ఉద్భవించింది. స్వేచ్ఛ ప్రధానంగా 3 రకాలు

1) పౌరస్వేచ్ఛ 2) రాజకీయ స్వేచ్ఛ 3) ఆర్థిక స్వేచ్ఛ

**ఈ క్రిందివి స్వేచ్ఛ పరిరక్షణలు:**

1) లిఖితరాజ్యాంగం 2) ప్రజాస్వామ్యవ్యవస్థ 3) సమన్యాయ పాలన 4) అధికార వికేంద్రీకరణ

5) ప్రాథమికహక్కులు 6) స్వతంత్రమైన న్యాయశాఖ మొదలగునవి. రాజనీతిశాస్త్రం స్వేచ్ఛ. దాని పరిరక్షణల గురించి కూడా అధ్యయనం చేస్తుంది.

పై వివరించిన అంశాలతో పాటు రాజనీతిశాస్త్రం, రాజకీయ భావనల గురించి, రాజనీతి సిద్ధాంతాల గురించి, అంతర్జాతీయ సంస్థలు మొదలగు వాటి గురించి కూడా అధ్యయనం చేస్తుంది.

**2. రాజనీతిశాస్త్రము ఒక శాస్త్రముగా అభివృద్ధి చెందిన విధానముపై ఒక వ్యాసము వ్రాయుము?**

**జ.** రాజనీతిశాస్త్రం పురాతనమైన ఒక సాంఘికశాస్త్రం. ఈ శాస్త్రం మొదటి నుండి చివరిదాకా "రాజ్యాన్ని అధ్యయనం చేయడంలో ఆసక్తి కనపరుస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే", రాజ్య, ప్రభుత్వాలను చట్టాన్ని గూర్చి అధ్యయనం చేసే శాస్త్రమే.

**1. రాజనీతిశాస్త్ర వికాసము :-** క్రీ.పూ. 4వ శతాబ్దానికి పూర్వమే రాజనీతిశాస్త్ర వికాసము ప్రారంభమైనది. గ్రీకులు రాజనీతిశాస్త్రాన్ని తత్వశాస్త్రం నుండి వేరుచేసి, స్వతంత్ర సాంఘికశాస్త్రంగా అభివృద్ధి చెందడానికి కృషిచేశారు. రాజకీయ వ్యవహారాల అధ్యయనానికి శాస్త్రీయతను కల్పించింది గ్రీకులే. అరిస్టాటిల్ రాజ్యం, ప్రభుత్వం, పౌరుడు, రాజకీయ ఆదర్శాలు మొదలైన విషయాలను వివరంగా విశ్లేషించాడు.

**2. ప్రాచీనకాలములో రాజనీతిశాస్త్ర అభివృద్ధి :-** క్రీ.పూ. 4వ శతాబ్ధం నుండే గ్రీకులు రాజకీయాలను క్రమబద్ధమైన పద్ధతిలో అధ్యయనం చేయడం ప్రారంభించారని చరిత్ర చెబుతుంది. గ్రీకు తత్వవేత్తలైన ప్లేటో, అరిస్టాటిల్‌లు 'రాజకీయాలు' అనే పదాన్ని ఒక సమగ్ర భావనలో వాడారు. అరిస్టాటిల్ 'రాజకీయాలను' ఆదిశాస్త్రం అని వర్ణించాడు. గ్రీకులు రాజనీతిశాస్త్రాన్ని తత్వశాస్త్రం నుండి వేరుచేసి, నైతిక విలువల గల శాస్త్రముగా భావించారు. దీనికి విరుద్ధంగా రోమన్‌లు 'రాజకీయాలను' న్యాయపరమైన కోణంలో ఆలోచించారు.

**3. మధ్యయుగాలలో రాజనీతిశాస్త్ర అభివృద్ధి :-** మధ్యయుగాలలో రాజనీతిశాస్త్రం చర్చి యొక్క మతపరమైన కార్యకలాపాలను వివరించే శాఖగా గుర్తించారు. యూరప్ చరిత్రలో సంస్కరణల కాలం (16వ శతాబ్దం) వరకు రాజకీయాలు చర్చి ఆధిపత్యానికి లోబడి నడుచుకునేవి.

**4. ఆధునికకాలంలో రాజనీతిశాస్త్ర అభివృద్ధి :-** ఆధునికకాలంలో రాజ్యం యొక్క పరిణామంలోను, విధులలోను కాలక్రమములో అనేక మార్పులు సంభవించాయి. రాజ్యపరిధి విస్తరించబడటంతో, ప్రభుత్వ పాలన సంక్లిష్టంగా మారింది. ఫలితంగా రాజనీతిశాస్త్రం వాస్తవ ధోరణులను, లౌకిక దృక్పధాన్ని సంతరించుకుంది. పారిశ్రామిక విప్లవం తరువాత పెట్టుబడీదారీ వ్యవస్థ ఆవిర్భవించడంతో రాజ్యవిధులలో మార్పులొచ్చాయి. రాజ్యం, శాంతి భద్రతలకు సంబంధించి రక్షక విధులు మాత్రమే నిర్వర్తించవలసి వచ్చింది. క్రమేపి రక్షక విధులతో పాటు వర్తక, వాణిజ్య వ్యాపారాలను నియంత్రించడం, బాంకింగ్ వ్యవస్థను, మార్కెట్లను నడిపించడం, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం మొదలగు విధులు నిర్వర్తించవలసి వచ్చింది.

**5. రాజనీతిశాస్త్ర శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకున్నది :-** రెండవ ప్రపంచయుద్ధం తరువాత 'ప్రవర్తన వాదం' రాజనీతిశాస్త్ర అధ్యయనానికి కొత్త దృక్పధాన్ని అలవాటు చేసింది. 1950, 60 దశకాలలో రాజనీతిశాస్త్ర అధ్యయనంలో శాస్త్రీయతకు ప్రాధాన్యత ఉండాలనే వాదన 'అమెరికన్ పొలిటికల్ అసోసియేషన్'లో బలపడింది. జీవ, భౌతిక శాస్త్రాలవలె రాజనీతిశాస్త్రంకకూడా శాస్త్రీయ పద్ధతులను సంతరించుకొని, ప్రామాణిక పరిశోధనలను చేపట్టాలని అభిప్రాయపడినారు. వీటి ఫలితంగా రాజనీతి శాస్త్ర అధ్యయనం రాజకీయ వ్యవస్థతో పాటు, దాని విధులు అవి పనిచేసే తీరు, వాటిని ప్రభావితం చేసే అంశాలను వివరించింది.

ప్రవర్తనావాదం, శక్తి భావన మొదలగు ఆధునిక దృక్పధాలు రాజనీతిశాస్త్ర అధ్యయన స్వభావాన్ని మార్చివేసినవి.

**6. మార్క్సిస్టు దృక్పధం :-** 19వ శతాబ్దంలో కారల్‌మార్క్స్ ప్రతిపాదించిన 'మార్క్సిస్టు దృక్పధం' మరోకోణంలో ఆవిష్కరించింది. అయితే మార్క్స్ దృష్టిలో రాజ్యం వర్గసంస్థని, అది ధనిక వర్గ ప్రయోజనాలనే కాపాడుతుంది. అయితే పేద వర్గాల ప్రయోజనాలను కాపాడుటకు వర్గపోరాటం ద్వారా విప్లవం తప్పదని, విప్లవ ఫలితంగా వ్యక్తిగత ఆస్థి, రద్దయి ధనిక-పేద వర్గాలు రద్దయి, సమసమాజమేర్పడుతుందని మార్క్స్ భావన. ఉదారవాద

రాజకీయాలకు ప్రతిస్పందనగా ఆవిర్భవించినదే మార్క్సిస్టు వాదన. ఆ విధంగా రాజనీతిశాస్త్ర అభివృద్ధి ప్రాచీనకాలం నుండి నేటివరకు అనేక నూతన భావాలతో వికాసం చెందుతూ వచ్చింది.

**3. వ్యక్తి హక్కులు – విధులను గూర్చి ఒక వ్యాసము వ్రాయుము?**

**జ. పౌరుని హక్కులు – విధులు :–** రాజనీతిశాస్త్రం హక్కులను, విధులను గూర్చి అధ్యయనం చేస్తుంది. వ్యక్తి సర్వతోముఖ వికాసానికి హక్కులు ఎంతైన అవసరం. వ్యక్తి అభివృద్ధి చెందడానికి అవసరమైన అవకాశాలను హక్కులు కల్పిస్తాయి. వ్యక్తి ఇతరుల నుండి పొందేవే హక్కులు. సమాజం పట్ల వ్యక్తి నిర్వర్తించవలసినవి బాధ్యతలు. హక్కులు లేని విధులుండవు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ సమానంగా హక్కులను అనుభవిస్తారు.

1. "వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని ఉత్తమస్థాయికి పెంపొందించుకొనుటకు అవసరమైన సాంఘిక అవకాశాలే హక్కులు" అని హెచ్.జె లాస్కి నిర్వచించినాడు.

2. "సమాజ శ్రేయస్సుకు అవసరమని, వ్యక్తులచే కోరబడి, ప్రభుత్వంచే గుర్తించబడిన అధికారాలే హక్కులు" అని టి. హెచ్. గ్రీన్ నిర్వచించినాడు.

హక్కులను ప్రభుత్వం గుర్తించడమే గాక, వాటికి న్యాయస్థానాల ద్వారా రక్షణ కల్పించాలి. అపుడే అవి వ్యక్తి వికాసానికి దోహదపడగలవు.

**హక్కుల వర్గీకరణ :–** హక్కులు ప్రధానంగా 3 రకాలు. అవి :

1) సహజ హక్కులు 2) నైతిక హక్కులు 3) చట్టబద్ధమైన హక్కులు.

మానవుడు పుట్టుకతోనే సహజ హక్కులను పొందాడు. ఉదా: జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కు, ఆస్థిహక్కు, రాజ్యం, సమాజం ఏర్పడిన తరువాత మానవుడు వీటిని పౌరసమాజానికి దత్తత చేశాడు. నైతిక హక్కులకు న్యాయస్థానాల రక్షణ ఉండదు. వాటికి నైతికమైన విలువ మాత్రమే ఉంటుంది. కాని చట్టబద్ధమైన హక్కులకు న్యాయస్థానాల రక్షణ ఉంటుంది. చట్టబద్ధమైన హక్కులు మరలా 3 రకాలు. అవి 1) పౌరహక్కులు 2) రాజకీయ హక్కులు 3) సామాజిక హక్కు

**1. పౌర హక్కులు :–** పౌరహక్కులను పౌరులు మాత్రమే కాక మైనర్లు కొంతవరకు విదేశీయులు కూడా అనుభవిస్తారు. ఈ హక్కులు వ్యక్తి ప్రాణ, ఆస్థికి రక్షణను, అవసరమైన సాంఘిక పరిస్థితులను ఏర్పరుస్తాయి. ఇవి ప్రధానంగా వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్రాలకు సంబంధించినవి. అవి : 1) జీవించే హక్కు 2) వ్యక్తి స్వేచ్ఛా హక్కు 3) భావప్రకటనా స్వాతంత్ర్యపు హక్కు 4) ఆస్థి హక్కు 5) ఒప్పందాలను, బదంబడికలను చేసికొనే హక్కు 6) చట్టం దృష్టిలో అందరూ సమానంగా గుర్తింపు, రక్షణ పొందే హక్కు మొదలగునవి.

**2. రాజకీయ హక్కులు :–** ఇవి వ్యక్తి రాజకీయ జీవితాన్ని అనుభవించడానికి దోహదపడే హక్కులు. ఇవి కేవలం పౌరులకు మాత్రమే వర్తిస్తాయి. రాజకీయ హక్కులలో, 1) ఓటుచేసే హక్కు 2) ఎన్నికలలో పోటీచేసే హక్కు 3) ప్రభుత్వోద్యోగం చేపట్టే హక్కు 4) ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు 5) ప్రభుత్వానికి విజ్ఞాపన చేసే హక్కు మొదలగునవి.

**3. సామాజిక హక్కులు:–** సమాజంలో జీవించడానికి కనీస జీవన ప్రమాణాలను కల్పించడం, పౌరజీవనాన్ని పెంపొందించడం, ఆర్థిక సంక్షేమం, భద్రతలను కల్పించడం.

**పౌరుని విధులు**:– ప్రతి పౌరుడు తన హక్కులను అనుభవించుట ద్వారా తన వ్యక్తిగత శ్రేయస్సును పెంపొందించుకుంటూనే, సమాజం పట్ల కొన్ని భాద్యతలను నిర్వర్తించుట ద్వారా సమాజ శ్రేయస్సుకు కృషిచేస్తాడు.

ఈ క్రిందివి పౌరుని ముఖ్యమైన విధులు. 1) ప్రభుత్వానికి పౌరుడు సకాలంలో పన్నులను చెల్లించడం 2) శాసనాల పట్ల విధేయత చూపడం 3) రాజ్యాంగం పట్ల విధేయత 4) ప్రభుత్వ ఆస్థుల సంరక్షణ 5) పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ రోగనిరోధక శక్తిని పెంపొందించుట 6) సంఘ విద్రోహులను, జాతి విద్రోహులను పట్టించుటలో ప్రభుత్వానికి సహకరించుట 7) దేశాన్ని రక్షించడం వంటివి పౌరుని విధులు.

వీటితో పాటు పౌరులు కుల, మత, భాష, ప్రాంతీయ సమస్యలను అర్థం చేసికొని, వాటి పరిష్కారానికై హింసా మార్గాన్ని అనుసరించక, పరస్పర ఒప్పందాలను చేసుకోవలెను.

**4. స్వేచ్ఛను కాపాడు మార్గాలు లేదా పరిరక్షణలను వివరింపుము?**

**జ.** మానవ జీవితంలో స్వేచ్ఛ అమూల్యమైన కానుక. వ్యక్తిత్వ వికాసానికి స్వేచ్ఛ అత్యవసరమనే విషయాన్ని నాగరిక ప్రపంచం గుర్తించి, ఆయా దేశాల రాజ్యాంగాలు పౌరులకు ఎన్నో కొన్ని హక్కులు రూపంలో స్వేచ్ఛను ప్రసాదించినది. ఈ స్వేచ్ఛ పౌరునికి నిత్య దైనందిక జీవితంలో లభ్యం కావాలంటే దానిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. అదే విధంగా పరిరక్షించుకోవలసిన బాధ్యత కూడా ప్రజలపైన కలదు. ఆధునిక రాజ్యంలో ఈ క్రిందివి స్వేచ్ఛను కాపాడు మార్గాలు.

**1. లిఖిత రాజ్యాంగం:–** లిఖిత రాజ్యాంగ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పరిరక్షిస్తుంది.

**2. ప్రజాస్వామ్య వ్యవస్థ:–** ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులు ప్రజలకు బాధ్యత వహిస్తు, ప్రజల స్వేచ్ఛకు భిన్నమైన చట్టాలను చేయసాహిసించరు.

**3. సమన్యాయ పాలన:–** సమన్యాక పాలన అనగా చట్టం దృష్టిలో ప్రజలందరు సమానమే. శాసనం అందరి పట్ల ఒకే విధంగా అమలు చేయబడుతుంది. శిక్ష వేయడంలో వ్యక్తుల మధ్య విశిక్షత చూపదు. కుల, మత, వర్గ, స్త్రీ, పురుషుల ప్రాతిపదికగా చట్టం వ్యక్తుల మధ్య వివక్షత చూపదు.

**4. అధికార వికేంద్రీకరణ:–** పాలనాధికారాలను కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించబడినట్లయితే, వ్యక్తి స్వేచ్ఛను కాపాడవచ్చును. అదే విధంగా ప్రభుత్వంలో కూడా శాసన, కార్య నిర్వాహక, న్యాయ శాఖలుగా విభజన జరిగితే, అధికార దుర్వినియోగం, హక్కుల ఉల్లంఘన తగ్గుతుందని ఉదారవాదులు భావన.

**5. ప్రాథమిక హక్కులు:–** రాజ్యాంగ పరంగా స్వేచ్ఛను, హక్కులను రాజ్యాంగంలో ప్రస్తావించడం ద్వారా వ్యక్తి స్వేచ్ఛను కాపాడవచ్చును. అదేవిధంగా ప్రభుత్వంలో కూడా శాసన, కార్య నిర్వాహక, న్యాయ శాఖలుగా విభజన జరిగితే, అధికార దుర్వినియోగం, హక్కుల ఉల్లంఘన తగ్గుతుందని ఉదారవాదుల భావన.

**6. స్వతంత్ర్యమైన న్యాయస్థానాలు:–** దేశంలో స్వతంత్ర న్యాయస్థానాలు మాత్రమే ప్రజల స్వేచ్ఛను భిన్నంగా రూపొందించే చట్టాలను, ఆర్డినెన్సులను నిరోధించగలవు.

**7. పత్రికా స్వాతంత్ర్యం:–** పత్రికలు నిష్పక్షపాతంగా వ్యవహిరిచి ప్రజాభిప్రాయాన్ని జాగృతం చేసి, ప్రభుత్వ పొరబాట్లను విమర్శించుట ద్వారా ప్రజల స్వేచ్ఛను కాపాడతాయి.

**8. శక్తివంతమైన ప్రత పక్షం:–** ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు తప్పనిసరి. శక్తివంతమైన ప్రతిపక్షాన్ని కాదని, అధికార పార్టీ నియంతృత్వముగా వ్యవహించవీలు లేదు.

**9. ప్రజల అప్రమత్తత:–** స్వేచ్ఛకు ముఖ్యమైన పరిరక్షణ ప్రజల స్వేచ్ఛాభిలాష ప్రజల స్వేచ్ఛ హరించబడే పక్షంలో ప్రాణత్యాగం చేసి అయినా సరే ప్రజలు పరిరక్షించుకోవాలి. ప్రజల నిరంతర అప్రమత్తతే స్వేచ్ఛకు మూల్యం. అక్షరాశ్యత, ఆర్థిక – సాంఘీక సమానత్వం వంటివి కూడా స్వేచ్ఛను పరిరక్షిస్తాయి.

**5. న్యాయము అనగానేమి? వివిధ రకాల న్యాయ భావనలను వివరింపుము?**

**జ.** అంగ్లంలో 'జస్టిస్' అనే పదానికి తెలుగులో 'న్యాయం' అనే పదాన్ని వాడారు. జస్టిస్ అనే పదం 'జస్' అనే లాటిన్ పదం నుండి పుట్టింది. జస్ అంటే 'బంధం' అని అర్థం. "సమాజంలోని వివిధ వర్గాలను ఒకే వ్యవస్థలోకి చేర్చడమే 'న్యాయం'.

న్యాయాన్ని గూర్చి పాలిమార్కిస్, కెపాలస్, ప్లేటో, అరిస్టాటిల్‌లు అనేక నిర్వచనాలు వివరించారు. అయితే ఆధునిక రాజనీతి శాస్త్రవేత్త అయిన బార్కర్ అభిప్రాయంలో న్యాయం అనగా "రాజ్యంలోని రాజకీయ విలువలను జోడించేది, బంధించేదే న్యాయం".

**న్యాయం - రకాలు :-** న్యాయము వివిధ రూపాలలో వివరించబడినది అవి.

**1. వితరణశీల ధర్మము :-** అమలులో ఉన్న సమాజంలో ఆదాయమును లేదా సామాజిక హోదాను సరియగు విధముగా విభజించడమే వితరణశీల ధర్మము. వితరణశీల ధర్మములో రెండు ప్రధానాంశాలున్నాయి. అవి 1) యోగ్యతను అనుసరించి 2) సమానత్వాన్ని బట్టి పంపిణీ చేయడము.

1) **యోగ్యతను అనుసరించి :-** ప్రతి వ్యక్తి సామాజిక హోదా మరియు సంపద ఆ వ్యక్తి యొక్క యోగ్యత ఆధారంగా నిర్ణయింపబడుతుంది.

2) **సమానత్వాన్ని బట్టి పంపిణీ చేయడము** :- వృత్తులను కేటాయించడము గూర్చి మాట్లాడేటపుడు ప్రజ్ఞ, సమాన అవకాశాలను పరిశీలిస్తే, ప్రజ్ఞకే ప్రాధాన్యత ఉంటుంది. (అయితే ప్రజ్ఞను గుర్తించడమెలా) ఉదారవాదుల దృష్టిలో 'స్వేచ్ఛావాణిజ్యంలో ఒకరు ఎంతవరకు ఇతరులను ఆజ్ఞాపించగలరో వారికి అంత విలువ ఉంటుంది. సామ్యవాద విమర్శకుల మాత్రం', "మార్కెట్ ద్వారా పొందే విలువ సామాజిక నేపథ్యం ద్వారా పొందేవేగాని, ప్రజ్ఞతో సంబంధం ఉండదని భావించారు.

**2. అవసరము మరియు సమానత్వము :-** న్యాయమునకు సంబంధించిన రెండవ భావన 'అవసరం'. వ్యక్తి అవసరాలను బట్టి వ్యక్తి యొక్క సంపదను, సాంఘిక హోదాను నిర్ణయించడం జరుగుతుంది. అవసరాలు ఎలా నిర్ధారించబడాలో అనేది సమస్య. ప్రతి వ్యక్తికి తిండి, బట్ట, ఇల్లు, అత్యవసరాలుగా గుర్తించబడతాయి. కమ్యూనిజము సమాజము ద్వారా ప్రతి వ్యక్తికి ఈ అవసరాలు తీర్చేందుకు సరిపడ వనరులను కల్పిస్తూ, అవి అందరికీ అందేలా చూడవలెనని భావించింది. కమ్యూనిస్టేతరులు మాత్రం కొన్ని అవసరాలు సంక్షేమ రాజ్యం ద్వారా, మరి కొన్ని మార్కెట్టు ద్వారా తీర్చబడతాయని వాదించారు.

**3. అంతిమ ఫలాలు అట్టడుగు, బలహీన వర్గాలకు కల్పించబడుట :-** న్యాయం మరో రూపం సమాజంలోని అట్టడుగు స్థాయిలో ఉన్న బడుగు, బలహీన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించబడాలి. ఈ సిద్ధాంతానికి మూలపురుషుడు 'జాన్‌రాల్స్'. ఈయన ఉద్దేశంలో సమాజంలోని అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తులకు సమాన అవకాశాలు కల్పించేందుకుగాను అసమానత్వాన్ని పాటించడం తప్పేమి కాదని పేర్కొన్నాడు. దీనికి యోగ్యతా, అవసరాలు ప్రాతిపదికలు కావు.

అయితే ఇందులో ఆదాయాన్ని పొందడంలో అసమానతలు ఉంటాయి. ఈ అసమానతల వలన సమాజంలోని బడుగు వర్గాలకు ప్రయోజనాలు చేకూరేట్టయితే వాటిని కొనసాగించడం తప్పుకాదు. ఉదా: ఒక ప్రొఫెసర్‌కి ఎక్కువ జీతం ఇవ్వడం వలన, అది ప్రత్యక్షంగానో, పరోక్షంగానే ఇటుకలు మోసే వ్యక్తికి ఉపయోగపడితే, ఆయనకు ఎక్కువ జీతం ఇవ్వడం న్యాయసమ్మతమే. అయితే నోజిక్ అనే శాస్త్రవేత్త మాత్రం సాంప్రదాయ పద్ధతిలోనే 'న్యాయభావనను' వివరించాడు.

# లఘు ప్రశ్నలు - జవాబులు

**1. రాజనీతి శాస్త్రం అనగా నేమి? దాని అర్థమును, నిర్వచనాలను వివరింపుము?**

**జ.** రాజనీతిశాస్త్రం పురాతనమైన ఒక సాంఘికశాస్త్రం. ఈ శాస్త్రం మొదటి నుండి చివరిదాక రాజ్యాన్ని అధ్యయనం చేయడంలో ఆసక్తి కనపరుస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే రాజ్య ప్రభుత్వాలను అధ్యయనం చేసే శాస్త్రమే రాజనీతి శాస్త్రం.

ప్రఖ్యాత రాజనీతి శాస్త్ర పితామహుడు ఆయన అరిస్టాటిల్ మానవుడు సంఘజీవి అని పేర్కొన్నాడు. మానవుడు సమాజంతో సంబంధం లేకుండా స్వతంత్రంగా జీవించగలిగితే, అయినతే దేవుడైన అయి ఉండాలి, తప్పితే పశువైన అయి ఉండాలి. అని వివరించాడు. అదే విధంగా మానవుడు రాజకీయ జీవి కూడ అని అరిస్టాటిల్ సూచించాడు. అది మానవుడు సమాజంలో సభ్యుడిగా ఉంటూ, క్రమేపి రాజకీయ జీవిగా మారి, రాజ్య ప్రభుత్వాలను ఏర్పరచుకున్నాడు. కావున రాజ్య ప్రభుత్వాలతో వ్యక్తికిగల సంబంధాలను గూర్చి వివరించునదే రాజనీతిశాస్త్రం.

**రాజనీతిపదం పుట్టుక:–** రాజనీతిని అంగ్లంలో పాలిటిక్స్ అంటారు. పాలిటిక్స్ అనుపదం పోలీస్ అను గ్రీకు పదం నుండి ఉద్భవించినది. పోలిస్ (Polis) అనగా నగర రాజ్యము అని అర్థము.

క్రీ.పూ. 4వ శతాబ్దంలో గ్రీకు దేశంలో స్వయం పోషక నగర రాజ్యాలు (స్పార్టా, ఎథెన్స్ మొదలగునవి) ఉండేవి. గ్రీకు శాస్త్రజ్ఞులైన ప్లేటో, అరిస్టాటిల్ వంటివారు నగర రాజ్యాల రాజకీయ సంస్థలను అధ్యయనం చేసేదే రాజనీతి శాస్త్రమని భావించారు.

నేడు నగర రాజ్యాలు అంతరించి, వాటిస్థానే దేశ లేక జాతీయ రాజ్యాలు వెలసినవి. వాటిలో రాజనీతిశాస్త్ర పరిధి విస్తృతమైనది.

**రాజనీతి శాస్త్ర – నిర్వచనాలు :–** రాజనీతి శ్రాస్తాన్ని సాంప్రదాయ బద్ధముగాను, ఆధునిక దృక్పథంతోను అనేక మంది అనేక రకాలుగా నిర్వచించారు.

1. "రాజ్యమూలాధారాలను, ప్రభుత్వ సూత్రాలను తెలియజేసే సాంఘిక శాస్త్రమే రాజనీతి శాస్త్రమని పాల్‌జానెట్ నిర్వచించినాడు.
2. రాజనీతి శాస్త్రం రాజ్య అధ్యయనంతో మొదలయి, రాజ్య అధ్యయనంతో అంతమవుతుందని గార్నర్ నిర్వచించాడు.
3. రాజనీతిశాస్త్రం గతంలో రాజ్యమెలా ఉండెనో, వర్తమానకాలంలో ఎట్లా ఉన్నదో, భవిష్యత్ కాలంలో ఎట్లా ఉండవలెనో పరిశీలించే శాస్త్రమే అని గెటిల్ నిర్వచించినాడు.
4. రాజ్యము, ప్రభుత్వములను గురించి అద్యయనం చేసేదే రాజనీతి శాస్త్రమని గిల్‌క్రైస్ట్ నిర్వచించినాడు.
5. రాజనీతి శాస్త్రం శక్తి యొక్క రూపకల్పనను దాని వికేంద్రీకరణ చర్చిస్తుందని లాస్వెల్ & కెప్లాన్‌లు అభిప్రాయపడినారు.
6. ఒక నిర్ణీత ప్రదేశంలో శాసన బద్దులుగా జీవించడానికి సంఘటితమైన రాజకీయ సమాజాన్ని వివరించేదే రాజనీతి శాస్త్రమని అప్పాదొరై నిర్వచించినాడు.

పై నిర్వచనాలను పరిశీలిస్తే రాజనీతి శాస్త్రాన్ని – ప్రధానంగా రాజ్యాన్ని, ప్రభుత్వాన్ని అధ్యయనం చేసే వాస్త్రంగా భావించవచ్చును. లీకాక్, బ్లంట్‌ష్లి వంటివారు రాజనీతిశాస్త్రం కేవలం ప్రభుత్వాన్ని గురించే చర్చిస్తుందని భావించారు. ప్రభుత్వం ద్వారానే రాజ్య లక్ష్యాలను సాధించవచ్చని వారి అభిప్రాయం.

**2. రాజనీతి శాస్త్రమునకు - రాజకీయాలకు మధ్య ఉన్న భేదాలను తెల్పుము?**

**జ.** 'రాజనీతిశాస్త్రం' మరియు 'రాజకీయాలు' రెండూ ఒకటేనని వాటిని పర్యాయ పదాలుగా వాడుతూ ఉంటాము. శాస్త్రీయంగా పరిశీలిస్తే ఈ రెండూ పదాల మధ్య కొంత వ్యత్యాసముంది.

**రాజనీతిశాస్త్రము - రాజకీయాలు పదాల మధ్య గల తేడాలు :-**

1. కొంతమంది రాజనీతి శాస్త్రజ్ఞులు 'రాజకీయాలను' ప్రభుత్వానికి సంబంధించిన ఒక శాస్త్రము మరియు 'కళగా' నిర్వచించారు. కాని రాజకీయాల వివరణ రాజనీతిశాస్త్రంలో ఒక భాగం మాత్రమే.
2. 'రాజకీయాలు' అధికారం పొందడానికి పౌరులు ఏదో ఒక రూపంలో చేసే ప్రయత్నాల సాధనముగా భావించబడుతుంది. కాని రాజనీతిశాస్త్రం రాజ్యాధికార సిద్ధాంతాలను, సార్వభౌమాధికార భావనను, ప్రభుత్వం - రకాలను, ఎన్నికలు, రాజకీయ పార్టీల గురించి మరియు హక్కులు-విధులు మొదలగు వాటి గురించి వివరిస్తుంది.
3. చాలా సందర్భాలలో రాజకీయాలను ఆచరణాత్మక రాజకీయాలుగా వాడటం జరుగుతుంది. కాని రాజకీయాలను ఆచరించడం వేరు, అధ్యయనం చేయడం వేరు, కావున, రాజనీతిశాస్త్రం ఒక క్రమబద్ధమైన అధ్యయనము ద్వారా రాజకీయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తుంది.
4. నేడు అంతర్జాతీయ రాజకీయాలకు సంబంధించి శాంతి మరియు యుద్ధం, అంతర్జాతీయ ఒప్పందాలు, బడంబడికలు మొదలగునవి రాజకీయాలలో భాగము. కాని అంతర్జాతీయ సంబంధాలు, రాజ్యాలు పరస్పరం ఆధారపడటం, నిరాయుధీకరణ మొదలగునవి రాజనీతిశాస్త్రంలో అంతర్భాగము.

   అరిస్టాటిల్ ప్రకారం, మానవుడు రాజకీయజీవి కూడా. ఏ సమాజంలోనైనా పౌరులు రాజకీయాలకు దూరంగా జీవించలేడు. రాజకీయ ప్రభావం పడని ఏ వ్యక్తి కూడా సమాజంలో కనపడదు. కావున రాజనీతిశాస్త్రం సిద్ధాంతపరమైన అంశమైతే, రాజకీయాలు ఆచరణాత్మకమైన అంశము.

**3. సమానత్వం అనగానేమి? సమాన అవకాశాలను గూర్చి వివరింపుము?**

**జ.** రాజనీతి భావనలలో 'సమానత్వ భావన' ఒకటి. ఫ్రెంచ్ విప్లవ కాలంలో మారుమ్రోగిన నినాదాలలో 'సమానత్వం' ఒకటి. ప్రజాస్వామ్య ప్రధాన ధ్యేయం 'సమానత్వం సాధనే'.

సమానత్వం అనగా "ప్రతిఫలాలను లేదా పరిష్కారమార్గాలను అందరికి ఒకే విధంగా అందించడం" చట్టపరంగా లభించే సివిల్, రాజకీయ హక్కులు అందరికి సమానంగా వర్తించగలగాలి. లాస్కి దృష్టిలో "సమాజంలో కొందరికి ప్రత్యేకహక్కులు, అవకాశాలుండక, అందరికి సమాన అవకాశాలు కల్పించడమే సమానత్వం"

**1. ఎవ్వరికీ ప్రత్యేక అవకాశాలు కల్పించకపోవడం :-** ప్రభుత్వం సమాజంలో ఏ ఒక్క వర్గానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించకపోవడం సమానత్వ భావనకు బలాన్ని చేకూరుస్తుంది. ప్రత్యేక అవకాశాలను కల్పించడం అసమానత్వానికి మూలము. ఎలాంటి ప్రత్యేక అవకాశాలు అందరికీ ఇవ్వలేనపుడు, వాటిని ఎవ్వరికీ కల్పించకూడదు. ప్రత్యేక సౌకర్యాలు అసమానత్వ పరిస్థితులు కల్పించి, సమానత్వ సిద్ధాంతానికి హాని కలిగిస్తుంది.

**2. అందరికీ సమాన అవకాశాలు :-** సమాన అవకాశాలంటే, ప్రతి వ్యక్తికి సామాజిక హోదాను, ఉద్యోగాలను పొందడానికి సమాన అవకాశాలను అందుబాటులో ఉంచాలి. అఖిల భారత సర్వీసు పరీక్షలను కేంద్ర పబ్లిక్ కమీషన్ ద్వారా నిర్వహిస్తున్న పరీక్షలు అందరూ వ్రాయడానికి అవకాశము కల్పించడము సమాన అవకాశాల రూపకల్పనకు ఒక ఉదాహరణ. అదే విధంగా దేశంలోని ఏ విశ్వవిద్యాలయం నుండైనా పట్టభద్రులైన ప్రతి వ్యక్తికి

ఈ పరీక్ష వ్రాయడానికి అర్హత కల్పించడము.

అయితే సమాజంలో చారిత్రకంగా నష్టపోయిన వర్గాలకు (ఉదా:SC, ST, BC మహిళా అభ్యర్థులకు) విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించడము ఈ సమానత్వ సిద్ధాంతానికి వ్యతిరేకమేమి కాదు. అమెరికాలో ఈ విధానాన్ని 'వివక్షత గల చర్య' అని పిలుస్తారు.

**4. స్వేచ్ఛ అనగానేమి? స్వేచ్ఛ రకాలను, స్వభావాన్ని క్లుప్తముగావివరింపుము?**

**జ.** 'స్వేచ్ఛ' అను పదానికి సమానమైన ఆంగ్లపదం 'లిబర్టీ' ఈ పదం 'లిబర్' అను లాటిన్ పదం నుండి ఆవిర్భవించింది. లిబర్ అనగా 'స్వేచ్ఛ లేక స్వాతంత్ర్యం' అని అర్థం. వ్యక్తి వికాసానికి, అభివృద్ధికి స్వేచ్ఛ అత్యవసరమని భావించబడినది. అమెరికా, ఫ్రెంచ్ విప్లవాలలో స్వేచ్ఛాభావన ప్రజలను ఎంతగానో ఉత్తేజపరిచినది.

అయితే స్వేచ్ఛ అవసరమని భావించిన అన్ని యుగాలలో స్వేచ్ఛ అపరిమితంగాను, దానిపై ఎలాంటి హద్దులు, పరిమితులు ఉండరాదని తీర్మానించారు. ఉదారవాదం ప్రారంభదశ నుండి ఇటువంటి స్వేచ్ఛను సమర్ధించినది. హబ్స్ కూడా వ్యక్తి ప్రవర్తనపై ఎలాంటి నిర్భందాలు ఉండరాదని వివరించాడు. జె.యస్. మిల్ స్వేచ్ఛపై పరిమితులు విధించడాన్ని 'రాజకీయ దుశ్చర్యగా' పరిగణించాడు. రాజ్యము, సమాజము కూడా స్వేచ్ఛపై పరిమితులు విధించరాదని ప్రాచీన ఉదారవాదులు అభిప్రాయపడినారు.

**స్వేచ్ఛ - రకాలు :-** స్వేచ్ఛ అనగా "వ్యక్తి ప్రవర్తన మీద ఎట్టి నిర్భందాలు ఉండరాదని కాదు. సహేతుకంగాని నిర్భందాలకు బదులు, హేతుబద్ధమైన నిర్భందాలు విధించడమే.

స్వేచ్ఛకు వివిధ రూపాలు కలవు. అవి 1) సహజ స్వేచ్ఛ 2) పౌర స్వేచ్ఛ 3) రాజకీయ స్వేచ్ఛ 4) ఆర్థిక స్వేచ్ఛ 5) సాంస్కృతిక స్వేచ్ఛ 6) జాతీయ స్వేచ్ఛ.

అయితే సంఘ జీవితంలో వ్యక్తి అపరిమితమైన స్వేచ్ఛను అనుభవించుట అసాధ్యము. అట్టి స్వేచ్ఛ అభిలషణీయము కాదు. అందరూ స్వేచ్ఛను సమానంగా అనుభవించాలంటే స్వేచ్ఛపై కొన్ని పరిమితులు, హద్దులు విధించబడాలని కొందరు అంగీకరించారు. లాస్కి కూడా దానిని సమర్థించినాడు. వ్యక్తి వికాసానికి, సమాజ వికాసానికి పరిమితులు గల స్వేచ్ఛ శ్రేయస్కరమని 20వ శతాబ్దపు ఉదారవాదులు అభిప్రాయపడినారు.

**5. న్యాయము మరియు స్వేచ్ఛ, సమానత్వములో గల సంబంధంను తెల్పుము?**

**జ. స్వేచ్ఛ - సమానత్వాల మధ్య గల సంబంధంను తెల్పుము :-** స్వేచ్ఛ - సమానత్వాల మధ్య గల సంబంధం గూర్చి రాజనీతి శాస్త్రవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదు. కొందరి దృష్టిలో రెండూ పరస్పర విరుద్ధాలు, మరికొందరి దృష్టిలో రెండూ పరస్పర పోషకాలు. కాని స్వేచ్ఛ, సమానత్వాల అంతిమ లక్ష్యం మాత్రం న్యాయము. వీటి గురించి రెండూ అభిప్రాయాలు కలవు:

**1. స్వేచ్ఛ - సమానత్వాల పరస్పర విరుద్ధాలు :-** 19వ శతాబ్దపు రాజనీతిజ్ఞులైన లార్డ్ ఆక్టన్ మరియు డిటాక్విలీలు స్వేచ్ఛ-సమానత్వాలు పరస్పర వ్యతిరేకాలని అభిప్రాయపడినారు. ఈ రెండు ఒకే చోట పొసగవని వీరి భావన. వీరు స్వేచ్ఛకు అధిక ప్రాధాన్యతనిచ్చి, సమానత్వాన్ని నిర్లక్ష్యం చేశారు. సమానత్వం సాధించాలనే ప్రగాఢ కోరిక స్వేచ్ఛ కాంక్షను విఫలంచేస్తుందని లార్డ్ ఆక్టన్ అభిప్రాయం. ఈ వాదనను తరువాత చాలా మంది రాజనీతిజ్ఞులు సమర్థించినారు. సంక్షేమ రాజ్యం ధనవంతుల దగ్గర అధిక పన్నులను వసూలుచేయడం ద్వారా ధనవంతుల స్వేచ్ఛను హరించినట్లేనని వారి వాదన.

**2. స్వేచ్ఛ - సమానత్వాల పరస్పర పోషకాలు :-** స్వేచ్ఛ-సమానత్వాలు పరస్పర విరుద్ధాలు గాక, పరస్పర పోషకాలని లాస్కి, బార్కర్‌ల అభిప్రాయము. ఈ రెండింటి లక్ష్యము కూడా వ్యక్తి వికాసమే. రాజ్యము అధిక పన్నులను

వసూలుచేయడం ద్వారా, సంక్షేమ పథకాలను అమలుపరచుట ద్వారా దేశంలో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది. ఇలాంటి వివాద సమయంలో కొనసాగుతున్న న్యాయభావనలో స్వేచ్ఛ, సమానత్వాల మిశ్రమము ఎంత వరకు ఉండాలనేది నిర్ణయించుకోవలసి ఉంటుంది. కనుక స్వేచ్ఛ, సమానత్వాలు న్యాయమునకు రెండు కోణాలు వంటివి. ఈ రెండింటి అంతిమ లక్ష్యం కూడా న్యాయమే.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు - జవాబులు

**1. రాజనీతి శాస్త్రము అంటే ఏమిటి?**

**జ.** రాజనీతి శాస్త్రాన్ని ఆంగ్లంలో 'పాలిటిక్స్' అంటారు. ఈ పదం 'polis' అను గ్రీకు పదం నుండి పుట్టినది. 'polis' అనగా, 'నగర రాజ్యము' అని అర్థము. కావున నగర రాజ్యాలలో పౌరుడి కార్యాకలాపాలను అధ్యయనం చేసే శాస్త్రమే రాజనీతిశాస్త్రం. పాల్‌జానెట్ అభిప్రాయంలో, "రాజ్య మూలాధారాలను, ప్రభుత్వ సూత్రాలను తెలియజేసే సాంఘికశాస్త్రమే "రాజనీతిశాస్త్రము".

**2. రాజనీతి శాస్త్రాన్ని నిర్వచించండి?**

**జ.** రాజనీతి శాస్త్రాన్ని సాంప్రదాయబద్ధముగాను, ఆధునిక దృక్పథంతోను అనేకమంది అనేక రకాలుగా నిర్వచించారు.

1) "రాజనీతి శాస్త్రం రాజ్య అధ్యయనంతో మొదలై, రాజ్య అధ్యయనంతో అంతమవుతుందని" గార్నర్ నిర్వచించినాడు.

2) "రాజ్యము ప్రభుత్వములను గురించి అధ్యయనం చేసేదే రాజనీతిశాస్త్రమని" గిల్‌క్రైస్ట్ నిర్వచించినాడు.

3) రాజనీతిశాస్త్రం శక్తి యొక్క రూపకల్పనను, దాని వికేంద్రీకరణను చర్చిస్తుంది" అని లాస్వెల్, కెప్లాన్‌లు అభిప్రాయపడినారు.

**3. హక్కులను నిర్వచింపుము?**

**జ.** 1) "వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని ఉత్తమస్థాయికి పెంపొందించుకొనుటకు అవసరమైన సాంఘిక అవకాశాలే హక్కులు" అని హెచ్.జె. లాస్కి నిర్వచించినాడు.

2) "సమాజశ్రేయస్సుకు అవసరమని, వ్యక్తులచే కోరబడి, ప్రభుత్వంచే గుర్తించబడిన అధికారాలే హక్కులు" అని టి.హెచ్. గ్రీన్ నిర్వచించినాడు.

**4. సమాన అవకాశాలు:-**

**జ.** **1) ఎవ్వరికి ప్రత్యేక అవకాశాలు కల్పించకపోవడం :-** ప్రభుత్వం సమాజంలో ఏ ఒక్క వర్గానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించకపోవడం, సమానత్వభావనకు బలాన్ని చేకూరుస్తుంది. ప్రత్యేక అవకాశాలను కల్పించడం అసమానత్వానికి మూలము.

**2) అందరికి సమాన అవకాశాలు :-** సమాన అవకాశాలంటే, ప్రతివ్యక్తికి సామాజిక హోదాను, ఉద్యోగాలను పొందడానికి సమాన అవకాశాలను అందుబాటులో ఉంచుటం

**5. స్వేచ్ఛ అనగానేమి? నిర్వచింపుము?**

**జ.** స్వేచ్ఛ అను పదానికి సమానమైన ఆంగ్ల పదం 'లిబర్టీ'. ఈ పదం లిబర్ అను లాటిన్ పదం నుండి ఆవిర్భవించింది. లిబర్ అనగా స్వేచ్ఛ లేక స్వాతంత్ర్యము అని అర్థము. స్వేచ్ఛ అనగా, "వ్యక్తి ప్రవర్తన మీద ఎట్టి నిర్బంధాలు ఉండరాదని కాదు, సహేతుకం కాని నిర్బంధాలకు బదులు హేతుబద్ధమైన నిర్బంధాలు విధించుటే".

**6. న్యాయము అనగానేమి?**

**జ.** ఆంగ్లంలో 'జస్టిస్' అనే పదానికి తెలుగులో 'న్యాయం – అనే పదాన్ని వాడారు. జస్టిస్ అనే పదం 'జస్' అనే లాటిన్ పదం నుండి పుట్టింది. జస్ అంటే 'బంధం' అని అర్ధం. "సమాజంలోని వివిధ వర్గాలను ఒకే వ్యవస్థలోకి చేర్చడమే" న్యాయం.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. ఎ) రాజనీతి శాస్త్రం ...................... అనే రెండు అంశాలను చర్చిస్తుంది. (అనుభవ పూర్వక మరియు సాంప్రదాయక)

   బి) రాజనీతి శాస్త్రం ...................... గూర్చి అధ్యయనం చేస్తుంది (రాజ్యము మరియు శక్తి)

   సి) పొలిటిక్స్ అనే పదం ...................... అనే గ్రీకు పదం నుండి గ్రహించబడినది (పోలీస్)

   డి) ...................... నిర్వచనం ప్రకారం రాజనీతి శాస్త్రం రాజ్య అధ్యయనంతో ఆరంభమై రాజ్య అద్యయనంతో ముగుస్తుంది. (గార్నర్)

   ఇ) .................... అధికార నిర్మాణాన్ని మరియు బాగస్వామ్యాన్ని అధ్యయం చేసేదే రాజనీతి శాస్త్రం అని నిర్వచించినాడు. (కాప్లాన్)

2. ఎ) ...................... అరిస్టాటిల్ రాజనీతి శాస్త్రమును ఆది / మూలశాస్త్రముగా పిలిచారు (అరిస్టాటిల్)

   బి) రాజనీతి శాస్త్ర పితామహుడు ఎవరు .......................... (అరిస్టాటిల్)

   సి) ప్రవర్తనా వాదం రాజనీతి శాస్త్రములో ...................... భావాన్ని అధ్యయనం చేస్తుంది (శాస్త్రీయ)

   డి) రెండూ వర్గాలైనా; ఉన్నవారు మరియు లేనివారికి మధ్య జరిగే ఘర్షణే రాజకీయాలు అని బావించినవారు ...................... (మార్క్సిస్టులు)

   ఇ) ...................... ద్వారా ఆచరణ రాజకీయాలలో నైపుణ్యాన్ని పొందవచ్చును (వృత్తి నైపుణ్యం)

3. ఎ) రాజ్యము అను పదమును మొదటి సారిగా ఉపయోగించిన వ్యక్తి ...................... (మాకియా వెల్లి)

   బి) లిబర్టి అను పదం ...................... భాషలోని లిబర్ అను పదం నుండి గ్రహించబడినది (లాటిన్)

   సి) చాలామందికి స్వేచ్ఛకావలంటే ...................... మందికి శాసన ప్రతిబంధకము ఉండవలెను (కొంత)

   డి) నిరంతర ...................... స్వేచ్ఛకు మూలం (అప్రమత్తత)

4. ఎ) ...................... ప్రకారం రాజకీయ విలువలను సఖ్యపరచునది న్యాయం (బార్కర్)

   బి) నోజిక్ ప్రకారం న్యాయం అనగా ...................... ను గౌరవించడమే (సాంప్రదాయ హక్కుల)

   సి) రాల్స్ ప్రకారముగా ............. కు ఉపయోగపడినప్పుడు అనమానత్వమును ఆమోదించవచ్చు (నిరుపేదల)

   డి) సమానత్వము అనగా ...................... ఉండకూడదు (ప్రత్యేక అవకాశాలు)

# 2

# జాతి మరియు రాజ్యము

ఆధునిక జాతీయ రాజ్యము యొక్క పరిణామ క్రమం అనేక చారిత్రక దశలలో జరిగింది. ప్రాచీన కాలంలో మానవులు సమూహాలుగా జీవించేవారు. మానవులు సహజంగా సంఘజీవులు. వారు ఒంటరిగా జీవించలేరు. కాబట్టి సాంఘిక జీవనం మనుషులకు తప్పనిసరిగా అలవాటయినది. దానితోపాటుగా కొన్ని నియమ నిబంధనలు అలవాటైనవి. ఈప్రక్రియలు ఒకానొక దశలో రాజకీయ వ్యవస్థకి అటు తర్వాత రాజ్య స్థాపనకి దారితీసినాయి. మొదట్లో రాజ్యము అతి సాధారణమైన రాజకీయ వ్యవస్థగా ఉండేది. కాని క్రమేపి ఎదుగుతూ నేటి సంక్లిష్ట రాజ్యంగా రూపుదిద్దుకుంది. కాలక్రమంలో రాజ్యం అనేక రకాలుగా కూడా మార్పు చెందింది.

**లక్ష్యాలు (Objectives) :**

- జాతి, జాతీయత అనే భావనలను తెలియజేయటం;
- జాతీయత యొక్క లక్షణాలు వర్ణించడం;
- సార్వభౌమాధికారం గల రాజకీయ వ్యవస్థగా రాజ్యాన్ని గుర్తించటం.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. జాతీయత భావం పెంపొందించు లక్షణాలను వివరింపుము.**

**జ.** జాతీయత అనగా, "సామాన్యమైన, సాంస్కృతిక, ఆధ్యాత్మిక లక్షణాలు కలిగిన ఒక జనసముదాయము". జాతీయత లక్షణాలు ప్రజలను సమైక్యపరచుటలో ప్రధానపాత్ర వహిస్తాయి. ఈ క్రింది వాటిని జాతీయత లక్షణాలుగా నిపుణులు గుర్తించారు. ఈ లక్షణాలన్ని తప్పనిసరికాకపోయినా, ఇందులో కొన్ని అయినా లేనిదే జాతీయత భావం రూపొందలేదు.

**జాతీయత లక్షణాలు :-**

**1. ఒకే సంతతి / జాతి :-** జాతీయతాభావం రూపొందడానికి ప్రజలంతా ఒకే జాతివారైనచో జాతి పటిష్టముగా ఉంటుంది. ఒకే జాతి ప్రజల మధ్య ఐక్యతాభావం ఉంటుంది. కాని నేడు ప్రపంచములో ఏ జాతి స్వచ్ఛమైన జాతి కాదు. యుద్ధాలు, వలసలు, మతాంతర, వర్ణాంతర వివాహాల వలన మిశ్రమ జాతులు ఏర్పడుతున్నాయి. రాజ్యాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడుట వలన కూడ మిశ్రమ జాతులు ఏర్పడుతున్నాయి.

**2. ఒకే భాష :-** పరస్పరంగా అభిప్రాయాలు తెలియజేయడానికి భాష ఒక గొప్ప సాధనము. ఒకే భాష మాట్లాడు ప్రజల మధ్య ఐకమత్యం ఉంటుంది. భాషలోని ఏకత్వం చారిత్రక అనుభవాలనే గాక, సాహిత్యాన్ని, ఆచార వ్యవహారాలను కూడా సూచిస్తుంది. భాష వలన అభివృద్ధి సాధ్యమని చరిత్ర చెబుతుంది. ఉదా: యూరప్‌లోని అనేక రాజ్యాలలో ఇంగ్లండు, ఫ్రాన్స్, స్పానిష్, జర్మని వంటి దేశాలలో ఒకే భాష ఉన్నందువలనే అభివృద్ధిని సాధించగలిగారు. కాని వలసలు తదితర కారణాల వలన మిశ్రమ భాషల రాజ్యాలు ఏర్పడుట కూడా చూస్తున్నాము.

**3. ఒకే మతం :-** పరస్పరంగా సంఘటితపరచే శక్తులలో మతం చాలా ప్రధానమైనది. ప్రజలందరూ ఒకే మతానికి చెందిన వారైనట్లయితే వారిలో సమైక్యతా భావాలు బలీయంగా రూపొందుతాయి. ఉదా: మొదటి ఎలిజిబెత్ రాణి

పాలించిన రోజుల్లో ప్రొటెస్టెంట్ మతాన్ని కాపాడుకొనుటకు ఇంగ్లండు స్పెయిన్‌తో నౌకా యుద్ధములో తీవ్రంగా పోరాడగలిగింది. ప్రొటెస్టెంట్ మతం ఇంగ్లండు ప్రజలను సమైక్యపరచినది.

**4. ఆర్థికాంశాలు :-** కొండజాతులు, తెగలు వలసలుగా పోతూ, వివిధ ప్రాంతాలలో జీవిస్తున్న రోజులలో ప్రజలలో జాతీయతభావం ఏర్పడలేదు. ఫ్యూడల్ వ్యవస్థలో వ్యవసాయం ప్రధానంగా ఉన్న రోజులలో కూడా ప్రజలలో జాతీయతా భావం ఏర్పడలేదు. మార్క్సిస్టుల అభిప్రాయంలో పెట్టుబడిదారి వ్యవస్థ ఆవిర్భావంతో, ఆర్థిక వ్యవస్థతోపాటు జాతీయతాభావం కూడా అభివృద్ధి చెందింది. ఆర్థిక సంబంధాలను బట్టి వర్గాలు ఏర్పడతాయని మార్క్స్ భావన, పెట్టుబడిదారి విధానం కార్మికులలో ఐక్యతా భావాన్ని కలిగిస్తుంది.

**5. ఒకే భౌగోళిక ప్రదేశంలో నివాసం :-** నిర్ణీత సరిహద్దుల లోపల నివసించే ప్రజలలో జాతీయతభావం పెంపొందే అవకాశం ఎక్కువగా ఉండును. వారంతా ఒకే సంస్కృతిని అభివృద్ధిపరచుకుంటారు. తాము నివసించే భూమిని మాతృభూమిగా భావిస్తారు. ఉదా: ఒకే దేశంలోని వ్యక్తులను ఆ దేశస్తులుగా పిలుస్తారు. ఉదా: ఫ్రాన్స్‌లోని వారిని ఫ్రెంచ్‌వారుగా, మన దేశస్తులను భారతీయులుగా సంబోధిస్తున్నారు. భౌగోళిక సాన్నిహిత్యం జాతీయతకు ముఖ్య లక్షణమైన, తప్పనిసరికాదు. అదేవిధంగా ఒక జాతి వివిధ దేశాలలో విస్తరించి, జీవిస్తున్నప్పుడు కూడా వారిలో జాతీయతా భావం సాధ్యమే. ఉదా: 1948 లో ఇస్రాయిల్ ఏర్పడక పూర్వం యూదులు ప్రపంచమంతా విస్తరించి ఉన్నారు. వారిలో జాతీయతాభావానికి కొదువ లేదు. నేడు టిబెటన్లు కూడా ఇదే స్థితిలో ఉన్నారు.

**6. ఒకే రాజకీయ వ్యవస్థలో జీవించడం :-** జాతులు రాజ్యాలుగా ఏర్పడితే వాటి సత్తాయే వేరు. కాని రాజ్య ఆవిర్భావ సమయంలో జాతీయతాభావం ప్రజలకు ఎంతగానో దోహదపడుతుంది. ఒక రాజ్యంలో నివసించడం అంటే, ఒకే చట్టాలకు, నిబంధనలకు లోబడి జీవించడమే. అది వారిలోని ఐక్యతకు దారితీస్తుంది. అదే విధంగా విపత్తు సమయాలలోను, యుద్ధ సమయాలలోను ప్రజలు దేశభక్తిని ఏర్పరచుకుంటారు. కావున జాతీయత మనుగడకు ఒక జాతి రాజ్యముగా నిర్దిష్ట ప్రదేశమును కలిగిఉండుట.

**7. ఆధిపత్య ధోరణులు :-** అమెరికా, ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని రాజ్యాలు యూరప్ దేశాలకు వలసలుగా, వారి రాజకీయ అధీనంలో కొన్ని శతాబ్ధాలపాటు, దశాబ్ధాలపాటు దోచుకోబడ్డాయి. ఈ దోపిడీని వ్యతిరేకించడంలో భాగంగా అణగారిన వర్గాలు జాతీయతా ధోరణులను సంతరించుకున్నాయి. మన దేశంలో ఈ ధోరణులు జాతీయోద్యమంగా రూపొందాయి.

**8. ఒకే తరహా రాజకీయ ఆసక్తులు:-** ఒక జాతిని రాజ్యముగా ఏర్పరచేందుకు జాతీయత ఎంతగానో దోహదపడుతుంది.

ఉదా: 1919లోని, జాతీయ స్వయం నిర్ణయాధికార హక్కు. మొదటి ప్రపంచ యుద్ధానంతరము ఆస్ట్రో – హంగేరీ సామ్రాజ్యం విచ్ఛిన్నమై, అనేక కొత్త రాజ్యాలు ఏర్పడటానికి జాతీయత ధోరణులు గల వివిధ వర్గాలలోని వారి రాజకీయ ఆసక్తులే కారణము. అదే విధంగా దక్షిణాసియాలో భారతదేశం 11, 12 శతాబ్దాలలో విదేశీపాలనలో సతమతమైన తరువాత, స్వాతంత్ర్య ధోరణులు ఊపందుకొని, తరువాత భారతదేశముగా ఏర్పడింది.

**2. రాజ్యం దాని మౌలిక లక్షణాలను వివరింపుము.**

**జ.** సార్వభౌమాధికారం కలిగిన దానినే రాజ్యమనవలెను. రాజ్యమనే పదాన్ని మొదటిసారిగా ఉపయోగించిన వ్యక్తి మాకియవెల్లి, గార్నర్ ప్రకారం, "రాజ్యమనగా", నిర్ణీత సరిహద్దులలో స్థిరనివాసమేర్పరచుకొని, పరరాజ్య ప్రాబల్యంలేని సర్వం సహధికారం చలాయిస్తూ, వారిలో అధిక సంఖ్యాకులు అలవాటు ప్రకారంగా ప్రభుత్వాధికారాన్ని శిరసావహించే ప్రజాసముదాయమే.

దీనిని బట్టి రాజ్యానికి 1) ప్రజలు 2) ప్రదేశము 3) ప్రభుత్వము 4) సార్వభౌమాధికారం లక్షణాలుంటాయి.

**1. ప్రజలు/జనాభా :-** రాజ్యమనేది ఒక మానవవ్యవస్థ. ప్రజలు లేనిదే రాజ్యముండదు. ప్రజలతోనే, ప్రజలకోసం రాజ్యమేర్పడుతుంది. రాజ్య జనాభాలో పౌరులు, మైనర్లు, విదేశీయులు చేరి ఉంటారు. అయితే రాజ్య జనాభాలో ఎంత జనాభా ఉండాలి? ప్లేటో ప్రకారం ఆదర్శరాజ్య జనాభా 5040. అరిస్టాటిల్ మరీ పెద్దదిగాను, మరీ చిన్నదిగాను ఉండరాదని, తగినన్ని వనరులుండేంత పెద్దగాను, సుపరిపాలనకు వీలైనంత చిన్నదిగాను ఉండాలని భావించాడు. గ్రీకు తత్వవేత్తలు రాజ్య జనాభా గురించి ఆ విధంగా పేర్కొనడానికి గల కారణం వారికాలంలోని నగర రాజ్యాలే. ఆ ప్రభావం వలనే 'రూసో' 10,000 జనాభా కలిగిన చిన్న గుణరాజ్యాలే మంచివన్నాడు. కాని సమకాలీన ప్రపంచంలో రాజ్యాల జనాభా విపరీతంగా పెరిగిపోతుంది. నేడు చైనా జనాభా 140 కోట్లు, భారతదేశం జనాభా 121 కోట్లు దాటింది. జన సంఖ్యలో అతి చిన్న రాజ్యాలు కూడా ఉన్నాయి. ఉదా: మొనాకో, అండోరా, నౌరు మొదలగునవి.

కాబట్టి రాజ్యజనాభా ఎంత ఉండాలి అని నిర్దిష్టంగా చెప్పలేము. పాలకులను, పాలితులను సమర్ధించగల సైజులో రాజ్యజనాభా ఉండాలి. వారిలో భావసమైక్యత, నైపుణ్యం, విద్యార్హతలు ఉండాలి.

**2. ప్రదేశము :-** ప్రజలు స్థిరనివాసమేర్పరచుకొని జీవించుటకు నిర్ణీత సరిహద్దులు కలిగిన భూభాగం అవసరం. దేశ సార్వభౌమాధికారాన్ని వినియోగించడానికి నిర్ధిష్టమైన ప్రదేశం అవసరం. అయితే దేశదిమ్మరులైన ప్రజలను జాతిగా ఎవరూ గుర్తించరు. ఉదా: 1948 లో ఇస్రాయిల్ ఏర్పడిన తరువాతనే యూదులను ఒక స్వతంత్ర రాజ్యముగా గుర్తించారు. రాజ్య భూభాగం కేవలం నేల మాత్రమే కాకుండా, రాజ్యం చుట్టూ విస్తరించి ఉన్న సముద్ర జలాలలో 12 మైళ్ళ వరకు, కొంతవరకు ఆకాశ గగనతలము ఆ దేశ భూభాగం అవుతుంది.

రాజ్య భూభాగం ఇంత ఉండాలనే నియమమేమి లేదు. రష్యా దాదాపు 6 మిలియన్ల చ॥ మైళ్లు విస్తీర్ణం కలిగి ఉంది. అమెరికా 3 1/2 మిలియన్ల చ॥ మైళ్లు. విస్తీర్ణం కలిగి ఉంది. అలాగే తక్కువ విస్తీర్ణం కలిగిన రాజ్యాలు కూడా కలవు. ఉదా: శాన్‌మెరినో 62 చ॥కి॥మీ॥ వైశాల్యం కలిగి ఉంది. ప్రజలు శాశ్వతంగా ఆ భూభాగంపై నివశించాలంటే అందలి ఖనిజసంపద, ఇతర సహజ వనరులు లభ్యం కావాలి.

**3. ప్రభుత్వం :-** ప్రజలు రాజ్యవిధేయులుగా ఉండటానికి, క్రమశిక్షణతో మెలగటానికి రాజ్యానికున్న మరో ముఖ్య లక్షణం ప్రభుత్వం. ఇది రాజ్యాధికారాన్ని ప్రదర్శించే యంత్రాంగము. ప్రజలు నియమబద్ధులుగా జీవించేటట్లు చేయుటకు, అంతరంగిక శాంతి భద్రతలను కాపాడుటకు, విదేశీ దండయాత్రల నుండి ప్రజలను రక్షించుటకు, విధాన నిర్ణయాలు రూపొందించి, అమలుచేయుటకు, జాతీయ ప్రయోజనాలను పరిరక్షించుటకు రాజ్యానికి ప్రభుత్వం అవసరము. ఈ విధులను నిర్వహించడానికి సమాఖ్య లేక ఏకకేంద్ర ప్రభుత్వం అవసరము. అదే విధంగా అధ్యక్ష తరహా, పార్లమెంటరీ ప్రభుత్వ విధానాలు కూడా ప్రభుత్వంలోని రకాలే.

**4. సార్వభౌమాధికారము :-** రాజ్యలక్షణాలలో అతి ముఖ్యమైనది 'సార్వభౌమాధికారము'. సార్వభౌమాధికార లక్షణమే రాజ్యాన్ని ఇతర సంస్థల నుండి వేరుచేస్తుంది. సార్వభౌమాధికారమనగా 'సర్వం' సహధికారము అని అర్థము. ఇది నిరాపేక్షము, శాశ్వతము, సంపూర్ణము మరియు అనన్యక్రాంతము.

సార్వభౌమాధికారము రెండు రకాలు 1) అంతరంగిక సార్వభౌమాధికారము 2) బాహ్య సార్వభౌమాధికారము భారతదేశంలో 1947 కి పూర్వం అన్ని లక్షణాలున్న రాజ్యముగా గుర్తింపు పొందలేకపోయింది. దానికి కారణము సార్వభౌమాధికారము లేకపోవడమే. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత దేశం రాజ్యముగా గుర్తింపు తెచ్చుకుంది. సార్వభౌమాధికారము అంతర్గతంగా, బహిర్గతంగా వినియోగించబడుతుంది. దేశ సరిహద్దుల లోపల రాజ్యం వినియోగించే

అధికారమే అంతరంగిక సార్వభౌమాధికారము. అదే విధంగా ఇతర దేశాలకు లోబడకుండా విదేశీ వ్యవహారాలను నడిపించే శక్తిని బాహ్యసార్వభౌమాధికారం అంటారు.

**5. అంతర్జాతీయ గుర్తింపు:-** రాజ్యానికి అంతర్జాతీయ గుర్తింపు కూడా ఒక ముఖ్య లక్షణముగా కొందరు భావిస్తారు. ప్రతి రాజ్యము అంతర్జాతీయ వ్యవస్థలో భాగమే. సాంకేతికాభివృద్ధి, ప్రసారాల మాధ్యమాలు విశేషంగా పెరిగిన సమకాలీన ప్రపంచంలో రాజ్యాలు ఒంటరిగా కొనసాగలేవు. వర్తక,వాణిజ్యాల కొరకు, పరిశోధనల కోసం, రక్షణ మొదలగు వాటికోసం రాజ్యాల మధ్య పరస్పర సంబంధాలు నెలకొల్పడం అవసరం. ఈ కారణంగానే రాజ్యానికి అంతర్జాతీయ గుర్తింపు అవసరమైనది. ఉదా: 1971 లో బంగ్లాదేశ్ అవతరించిన తరువాత దీనిని మొదట గుర్తించినది భారతదేశం, తరువాత సోవియట్ యూనియన్ ఆ తరువాత ఐరోపా దేశాలు గుర్తించాయి.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. 'జాతి – జాతీయత' అను పదాలను వివరింపుము?**

**జ.** రాజ్యము, జాతి, జాతీయతలను పర్యాయపదాలుగా వాడుతూ ఉంటాము. కాని వీటి మధ్య వ్యత్యాసము కలదు.

జాతి – జాతీయత అను పదాలకు సమానమైన ఆంగ్ల పదాలు నేషన్, నేషనాలిటిలు. ఈ పదాలు నేటస్ అను లాటిన్ పదం నుండి ఉద్భవించాయి. దీనికి "జన్మ లేక పుట్టుక" అని అర్థము. కావున శబ్ద ఉత్పత్తిని బట్టి రెండు పదాలకు ఒకే అర్థము ఉన్నది. కాని రాజనీతిశాస్త్రములో ఈ రెండు పదాలకు వేరు వేరు అర్థాలున్నాయి.

**జాతీయత :-** జాతీయతను నిర్వచించడము అంత సులభము కాదు. జాతీయత రక్తసంబంధాన్ని సూచిస్తుంది. అయితే ఈ అర్థం పూర్తిగా సరికాదు. అందుకు కారణం ఏ రాజ్యంలో ఒకే జాతికి చెందిన వ్యక్తులు లేరు. ప్రతి రాజ్యములోను మిశ్రమ జాతులు కనబడుతున్నాయి. యుద్ధాలు, వలసలు అందుకు కారణం. కావున జాతీయత అనేది మానసిక భావనే. జాతీయత అనగా "సామాన్యమైన, సాంస్కృతిక, ఆధ్యాత్మిక లక్షణాలు కలిగిన ఒక జన సముదాయము".

1. గార్నర్ అభిప్రాయంలో జాతీయత అనగా, "సంస్కృతి పరంగా ఏకాభిప్రాయాన్ని, ఐక్యతని కలిగిఉన్న జనసమూహము".
2. రామ్ సెమ్యూర్ అభిప్రాయంలో జాతీయత అనగా, "అనేక సహజమైన సారూప్యతలు కలిగిన జన సముదాయము".
3. "జాతీయత ముఖ్యంగా సంస్కృతికి సంబంధించినదని" హేస్ అభిప్రాయము. కాబట్టి జాతీయత అనేది మానవ సమాజాన్ని సన్నిహితంగా, సంఘటితంగా ఉంచే ఒక మానసికభావన. జాతి నిర్మాణంలో జాతీయత ప్రముఖపాత్ర వహిస్తుంది.

   **జాతి :-** జాతి ప్రధానంగా రాజ్యము + జాతీయత = జాతి

1. రాజకీయముగా వ్యవస్థాపితమై స్వాతంత్రముగా ఉండి లేక స్వాతంత్ర్యాన్ని అభిలాషించే జాతీయ భావం కలిగిన ప్రజలే" జాతి అని లార్డ్‌బ్రైస్ నిర్వచించినాడు.
2. "జాతీయత లక్షణాలను కలిగిన ప్రజలు సమైక్యతను, సార్వభౌమాధికారాన్ని కలిగి ఉన్నచోఅది జాతిగా పిలువబడుతుందని" హెస్ నిర్వచించినాడు.

**2. జాతి – జాతీయతల మధ్య గల భేదాలను తెల్పుము?**

**జ.** జాతి, జాతీయత మధ్య చాలా తేడాలున్నాయని కొందరు రాజనీతి శాస్త్రవేత్తలు భావిస్తే, రెండూ పర్యాయ పదాలేనని మరికొందరు భావించారు. కాని రాజనీతి శాస్త్రములో రెండూ పదాలకు వేరు, వేరు అర్థాలున్నాయి. వీటి మధ్య క్రింది తేడాలు కలవు. అవి:

1. జాతీయత అనేది ఒక మానసిక భావన. అది సంస్కృతికి సంబంధించినది. ఒకే మతం, ఒకే జాతి, ఒకే ఆచార వ్యవహారాలు, చారిత్రక అనుభవాలు కలిగి ఉన్నఒక వర్గం ఒక జాతిగా, ఒకే భౌగోళిక ప్రదేశంలో నివసించినట్లయితే వారిలో సంఘీభావం, ఐక్యత కనబడును. కాని జాతి అనేది "రాజకీయంగా వ్యవస్థాపితమై, స్వాతంత్ర్యాన్ని అభిలాషించే జాతీయత గల ప్రజలే".
2. జాతీయత సాంస్కృతిక వ్యవహారాలకు సంబంధించిన మానసిక భావన. జాతి నిర్థిష్టమైన రాజకీయ భావన. అయితే జాతి నిర్మాణంలో జాతీయత బలీయమైన పాత్ర వహిస్తుంది.
3. రాజ్యము యొక్క పరిణామక్రమంలో అనేక జాతులు ఒకే రాజ్యములో కలిసి ఉండవచ్చును. అదే విధంగా ఒకే జాతి అనేక రాజ్యాలకు విస్తరించవచ్చును. ఉదా: సోవియట్ రష్యాలో అనేక జాతులుండేవి. అదే విధంగా కొరియన్ జాతి రెండు రాజ్యాలుగా విడిపోయి కొనసాగుతుంది. ఇరాక్‌లోని కుర్దుల జాతికి రాజ్యమే లేదు. అట్లాగే పాక్, ఆఫ్ఘనిస్తాన్‌లలో కూడా.
4. ఒక జాతి స్వతంత్ర్య రాజ్యముగా ఏర్పడబోయే ముందు జాతీయత భావాన్ని కలిగి ఉండాలి. అనగా జాతికి జాతీయత తప్పనిసరి. ఉదా: యూదులు 1948 కి పూర్వమే జాతీయ భావాన్ని కలిగి ఉన్నారు. 1948 లో ఇస్రాయిల్ ఏర్పడిన తరువాతే వారు ఒక రాజ్యముగా ఏర్పడగలిగారు. అదే విధముగా 1947 కు పూర్వమే భారత్‌లో జాతీయత భావం ఏర్పడింది.
5. భారత్ జాతి మొత్తం ఒకే ప్రాంతంలో నివసిస్తున్నప్పటికి, ప్రజలలో భాష, మతపరమైన విషయాలలో అనేక విభేధాలున్నాయి. కాని చారిత్రక అనుభవాల దృష్ట్యా అందరిని ఒక జాతిగా గుర్తిస్తున్నాము. ఉదా: సిక్కు జాతీయత, పారశీక జాతీయతలు భారత జాతిలో అంతర్భాగంగా కలిసిపోయాయి.

**3. రాజ్యము అనగానేమి? అర్థమును తెలిపి, నిర్వచనాలను, స్వభావమును వివరింపుము?**

**జ.** రాజనీతిశాస్త్రము ప్రధానముగా 'రాజ్యమును' గూర్చి అధ్యయనం చేసే శాస్త్రము. రాజ్యమును జాతి, సంఘము, ప్రభుత్వము అన్ని పదాలకు పర్యాయపదముగా వాడుతుంటారు. కాని ఈ నాలుగు పదాలకు భిన్నమైన అర్థాలున్నాయి.

**అర్థం :–** రాజ్య నిర్వచనము, అర్థము స్పష్టంగాను, నిర్ధిష్టంగాను చెప్పబడలేదు. రాజ్యాన్ని ఆంగ్లంలో 'స్టేట్' అంటాము. ఈ స్టేట్ అనే పదానికి రాజ్యము, రాష్ట్రము అని సందర్భాన్ని బట్టి ఉపయోగించుకొంటాము. అమెరికాలో భాగాలైన 'వర్జీనియా', న్యూయార్క్ మొదలగు ప్రాంతాలు స్టేట్స్‌గా (రాష్ట్రాలుగా) పిలువబడుచున్నవి. మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, బీహార్, ఒరిస్సా వంటి వాటిని స్టేట్స్ (రాష్ట్రాలు) అని పిలుస్తున్నాము. కాని ఇవి రాజ్యమనే అర్థానివ్వవు. రాజనీతిశాస్త్రములో 'రాజ్యమనే' పదానికి ప్రత్యేకమైన అర్థం కలదు. "సార్వభౌమాధికారం కలిగిన దానినే" రాజ్యమనవలెను. 16వ శతాబ్దంలో రాజ్యమనే పదాన్ని ఆధునిక భావనలో మొదటిసారిగా ఉపయోగించిన వ్యక్తి మాకియవెల్లి.

**నిర్వచనాలు :–** రాజ్యాన్ని గూర్చి అరిస్టాటిల్, ఉడ్రోవిల్సన్, బ్లంట్‌ష్లి, గార్నర్ మొదలగు రచయితలు అనేక విధాలుగా నిర్వచించినారు.

1. **ఉడ్రోవిల్సన్ :–** "నిర్ణీత సరిహద్దులలో శాసనబద్ధులుగా జీవించే ప్రజాసముదాయమే రాజ్యం" అని నిర్వచించినాడు.

2. **బ్లంట్‌ష్లి :–** "ఒక నిర్దిష్టమైన భూభాగంలో రాజకీయంగా వ్యవస్థాపితమై, నివసించే ప్రజలే రాజ్యం" అని నిర్వచించినాడు.

3. **అరిస్టాటిల్ :–** "మనిషి కనీస అవసరాలు తీర్చేందుకు, మంచి జీవితం కొనసాగించటానికి రాజ్యం ఏర్పడిందని" నిర్వచించినాడు.

4. **గార్నర్ :–** "నిర్ణీత సరిహద్దులలో శాశ్వత స్థిరనివాసమేర్పరచుకొని, పరరాజ్య ప్రాబల్యం లేని సర్వం సహాధికారం చెలాయిస్తూ, వారిలో అధిక సంఖ్యాకుల అలవాటు ప్రకారంగా ప్రభుత్వాధికారాన్ని శిరసావహించే ప్రజాసముదాయాన్ని రాజ్యం" అని నిర్వచించినాడు.

   పై నిర్వచనాలలో గార్నర్ నిర్వచనం సరియైనది.

**రాజ్య స్వభావం :–** రాజ్య స్వభావాన్ని గూర్చి రాజనీతి శాస్త్రవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదు. వ్యక్తి శ్రేయోవాదులు రాజ్యాన్ని "అవసరమైన చెడు సంస్థ" అని వివరించాడు. అరాచకవాదులకు రాజ్యం "అనవసరమైన చెడు సంస్థ". ఆదర్శవాదులకు "రాజ్యం ఆదర్శవంతమైనది". కమ్యూనిస్టులకు వర్గ సంస్థ వంటిది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. జాతీయతను వివరింపుము?**

**జ.** గార్నర్ అభిప్రాయంలో జాతీయత అనగా, "సాంస్కృతిక పరంగా ఏకాభిప్రాయాన్ని, ఐక్యతని కలిగి ఉన్న జనసమూహము. జాతీయత అనేది మానవ సమాజాన్ని సన్నిహితంగా, సంఘటితంగా ఉంచే ఒక మానసిక భావన.

**2. జాతిని వివరింపుము?**

**జ.** జాతి ప్రధానంగా రాజ్యము + జాతీయత = జాతి. "రాజకీయంగా వ్యవస్థాపితమై స్వాతంత్ర్యముగా ఉండి లేక స్వాతంత్ర్యాన్ని అభిలషించే జాతీయ భావం కలిగిన ప్రజలే" జాతి అని లార్డ్‌బ్రైస్ నిర్వచించినాడు.

**3. రాజ్యమును నిర్వచింపుము?**

**జ.** రాజనీతిశాస్త్రము ప్రధానంగా 'రాజ్యమును' గురించి అధ్యయనం చేసే శాస్త్రము.

1) "నిర్ణీత సరిహద్దులలో శాసనబద్దులుగా జీవించే ప్రజాసమూహమే రాజ్యం" అని ఉడ్రోవిల్సన్ నిర్వచించినాడు.

2) "ఒక నిర్దిష్టమైన భూభాగంలో రాజకీయంగా వ్యవస్థాపితమై నివసించే ప్రజలే రాజ్యం" అని బ్లంట్‌ష్లి నిర్వచించినాడు.

**4. ప్రభుత్వము అనగానేమి? దాని అంగాలను పేర్కొనుము?**

**జ.** "రాజ్య ఆశయాన్ని రూపొందించి, వ్యక్తపరచి, అమలుపరచు యంత్రాంగమే ప్రభుత్వం. ఇది ప్రజలను చట్టబద్దులుగా జీవించేటట్లు చేస్తుంది. ప్రభుత్వంలో మూడు అంశాలు కలవు అవి

1) శాసన నిర్మాణశాఖ 2) కార్యనిర్వాహక శాఖ 3) న్యాయశాఖ

# ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము.**

1. ఎ) వ్యుత్పత్తి అర్థంలో జాతీయత ........................... సూచిస్తుంది (రక్త సంబంధం)

   బి) కులాంతర, మతాంతర వివాహాల కారణంగా ........................... ఎక్కడ కనబడుట లేదు (సజాతీయత)

   సి) హేస్ అభిప్రాయంలో జాతీయత అనేది ముఖ్యంగా .................. సంబంధించిన విషయం (సంస్కృతికి)

   డి) జాతీయత అనే పదం లాటిన్ పదమైన ........................... నుండి ఉత్పన్నమైనది (నేటస్)

2. ఎ) ఒకే భూభాగంలో నివసించే ప్రజలు ........................... అభివృద్ధి పరచవచ్చును (ఒకే సంస్కృతిని)

   బి) నేటి దక్షిణాసియాలో మతం జాతీయతా భావాలను పెంచే కంటే ......................... విభేదాలకు పునాది అవుతుంది. (రాజకీయ)

   సి) యూరప్‌లోని ఇంగ్లండు, ఫ్రాన్స్, స్పెయిన్, జర్మని వంటి రాజ్యాలు ఒకే ........................... ప్రాతిపదికన రాజ్యాలుగా ఏర్పడ్డాయి (భాషా)

   డి) ఒకే మతస్థులైన తూర్పు ........................... పాకిస్తాన్‌లు విడిపోయినాయి (పశ్చిమ)

   ఇ) మార్క్సిస్టుల అభిప్రాయంలో పెట్టుబడివాది వ్యవస్థలో పాటు .................. వ్యవస్థ ఏర్పడింది (ఆర్థిక)

3. ఎ) రాజనీతిశాస్త్ర అధ్యయనమంతా ........................... అధ్యయనం చేయడంపై కేంద్రీకృతమైనది (రాజ్యం)

   బి) రాజ్యము నిర్దిష్ట ........................... కలిగి ఉంటుంది (ప్రదేశాన్ని)

   సి) రాజ్యము ప్రజల నుంచి ........................... కోరుకుంటుంది (విధేయత)

   డి) రాజ్యము ........................... వర్గాలకు వత్తాసు పలుకుతుంది (ధనిక)

   ఇ) మార్క్సిస్టుల ఆలోచనలో ........................... చివరికి అంతరించిపోతుంది (రాజ్యం)

4. ఎ) రాజ్య లక్షణాలను ప్రజలు, ప్రదేశము ........................... ప్రభుత్వము, అంతర్జాతీయ గుర్తింపు (సార్వభౌమాధికారము)

   సి) ప్లేటో అభిప్రాయంలో రాజ్యంలో ఉండవలసిన జనాభా ........................... కాని రూసో అభిప్రాయంలో ........................... (5040, 10,000)

   డి) ప్రదేశమంటే భూమి ....................................................... (నీరు, ఆకాశం)

   ఇ) ఏక కేంద్ర వ్యవస్థ, సమాఖ్య, రాజరికము, ప్రజాస్వామ్య ఇవన్నీ ........................... వివిధ రకాలు (ప్రభుత్వంలోని)

   ఎఫ్) రాజ్యంలోని నియమ నిబంధనలు పాటించడం కోసం రూపొందిన వ్యవస్థ పేరు ........................... (ప్రభుత్వం)

   జి) సార్వభౌమాధికార మనేది ........................... మరియు ........................... అని రెండు రకాలుగా వినియోగించబడుతుంది. (అంతరంగిక, బాహ్య)

# 3

# సమాజము, జాతి, రాజ్యము మరియు ప్రభుత్వము మధ్య తేడాలు

రాజ్యభావన, దాని లక్షణాలు, జాతి, జాతీయత భావనలు మరియు జాతి, జాతీయత మధ్య తేడాలు మీరు అధ్యయనము చేశారు. మరికొన్ని భావనలైన సమాజము, ప్రభుత్వము మరియు ఇతర సంఘాల గూర్చి, వాటి మధ్య తారతమ్యాలను మీరు తెలుసుకొంటారు.

**లక్ష్యాలు** (Objectives):

- సమాజము, ప్రభుత్వము మరియు ఇతర సంఘాల అర్థాలను తెలుసుకుంటారు;
- రాజ్యము మరియు సమాజము మధ్య తేడాను తెలుసుకుంటారు;
- రాజ్యానికి, ఇతర సంఘాలకు, ప్రభుత్వానికి, జాతికి మధ్య తేడాను తెలుసుకుంటారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. రాజ్యము మరియు సమాజము మధ్య తేడాలను గుర్తించుము.**

**జ.** రాజ్యము, సమాజము అనే పదాలు మామూలుగా ఒకదానికొకటి వాడబడుతుంటాయి. ఈ రెండు మానవుడు నిర్మించిన సంస్థలే. రెండింటిలోను ప్రజలు సభ్యులే. రెండు ప్రజల మంచికే ఉన్నాయి. ప్రాచీన గ్రీకులు రాజ్యాన్ని, సంఘాన్ని వేరుగా భావించలేదు. ప్లాటో, అరిస్టాటిల్ రాజ్యాన్ని, సమాజాన్ని ఒకటిగానే భావించారు. పూర్వం ప్రజల రాజకీయ జీవనం సాంఘీక జీవనం ఒక్కటే.

మానవుడు సంఘజీవి. సమాజంలో మానవులకు అన్ని సంబంధాలు ఉంటాయి. అందులో రాజకీయ సంబంధాలు కూడా భాగమే. అయితే శాస్త్రీయంగా చూస్తే రాజ్యము, సమాజముల మధ్య భేదాలున్నాయి. వాటి నిర్మాణము, లక్షణాలు, నిర్వహణలో వ్యత్యాసాలున్నాయి.

**భేదాలు:**

1. రాజ్యము రాజకీయ సంస్థ రాజ్యానికి గల పరిధి సమాజ పరిధి కంటే తక్కువ . ఇది వ్యక్తి రాజకీయ జీవితానికి సంబంధించినది. సమాజము ఒక సామాజిక సంస్థ సమాజ పరిధి రాజ్య పరిధి కంటే ఎక్కువ విస్తృమైనది. ఇది మొత్తం మానవ జీవితానికి సంబంధించినది.
2. రాజ్యం సమాజం తరువాత ఏర్పడింది. సమాజం రాజ్యానికంటే ముందే ఏర్పడింది.
3. రాజ్యానికి ఒక నిర్ణీత భూ భాగం ఉన్నది ప్రదేశము రాజ్యమునకు ఉన్న లక్షణాలలో ఒకటి ఇది శాశ్వతంగా ఉంటుంది. సమాజము కూడా భూభాగము కలిగి ఉంటుంది. కానీ అది శాశ్వత భూభాగముగా నిర్ణయించబడదు. సమాజానికి సంబంధించి ప్రదేశం విస్తరింపబడవచ్చు.
4. రాజ్యానికి సార్వభౌమాధికారం ఉన్నది. శాసనాలు ఉల్లంఘించిన వారిని అది శిక్షించగలదు. సమాజానికి సార్వభౌమాధికారం లేదు. అందువలన వ్యక్తులను శారీరకంగా శిక్షించలేదు.

5. రాజ్యం ప్రయత్న పూర్వకంగా ఏర్పడిన సంస్థ, దానికి వ్యక్తి ప్రభుత్వం తప్పనిసరి. సమాజము మానవుని సహజ ప్రేరణ నుండి ఏర్పడింది. దీనిలో వ్యక్తి ప్రభుత్వం స్వచ్ఛందము. వ్యక్తి అవసరాలే దానికి కారణము.
6. రాజ్యం శాసనాల ఆధారంగా అధికారం చెలాయిస్తుంది. సమాజము ఆచార సాంప్రదాయాలు అలవాట్లుపై ఆధారపడి పనిచేస్తుంది.
7. రాజ్యాధికారాన్ని అమలు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగము ఉన్నది. సమాజానాకి ఆ విధమైన యంత్రాంగము లేదు.
8. రాజ్యం వ్యవస్థీకృతమైన సంస్థ. సమాజం వ్యవస్థీకృతమైన, వ్యవస్థీకృతం కాని వర్గాలతో కూడినది.
9. తన లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి రాజ్యం బలప్రయోగం చేయగలదు.సమాజం తన లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి వ్యక్తుల సహకారంతో పనిచేస్తుంది.

**2. రాజ్యము మరియు ఇతర సంఘాల మధ్య తేడాను తెల్పుము.**

**జ)** వ్యవస్థీకృతమైన ప్రజాసముదాయము సంయుక్త కృషితో ఒక ప్రత్యేకమైన లక్ష్యాన్నిసాధించుట కొరకు ఏర్పడినదే సంఘము. కుటుంబము ఒక సంఘముగా అర్థం చేసుకోవచ్చు. రక్తసంబంధముతో ఏకమై వ్యవస్థీకృతమైన సంఘమే కుటుంబము. కుటుంబ సభ్యులంతా తమ లక్ష్య సాధన కోసము సంయుక్తంగా కుటుంబం కోసం పనిచేస్తారు. క్రికెట్ క్లబ్, చర్చి, రెడ్ క్రాస్ సొసైటీ మొదలగునవి. ఇతర సంఘాలుగా చెప్పవచ్చు. వివిధ సంఘాల కలయికే సమాజము. కాని రాజ్యము కూడా ఒక సంఘమే. అయినా ఇతర సంఘాలకు భిన్నంగా ఉంటుంది. రాజ్యమునకు, ఇంత సంఘాలకు మధ్య వ్యత్యాసమును ఈ క్రింది విధంగా చెప్పవచ్చును.

**భేదాలు :**

1. రాజ్యమునిర్ణీత సరిహద్దుల లోపలనే తన అధికారము కలిగి ఉంటుంది. సంస్థలలో కొన్ని స్థానికంగాను కొన్ని దేశవ్యాప్తంగాను మరికొన్ని అంతర్జాతీయ స్థాయిలలోను పనిచేయవచ్చును. ఉదా. లైన్స్‌క్లబ్, రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తున్నాయి.
2. రాజ్యము శాశ్వతమైన రాజకీయ సంస్థ అది స్థిరమైనది.సంస్థలు తాత్కాలికమైనవి. తమ లక్ష్యాలు నెరవేర్చడంతో సంస్థలు అంతం అవుతాయి.
3. రాజ్యంలో వ్యక్తి సభ్యత్వము నిర్బంధమైనది. ఒక వ్యక్తి ఒక దేశ సభ్యత్వం మాత్రమే అనుభవించగలడు.సంస్థలో సభ్యత్వము వ్యక్తి ఇష్టాన్ని బట్టి ఉంటుంది. ఒకే వ్యక్తి ఒకేసారి అనేక సంస్థలలో సభ్యునిగా కొనసాగవచ్చును. ఇష్టం లేనపుడు తన సభ్యత్వము ఉపసంహరించుకొనవచ్చును.
4. రాజ్యానికి సార్వభౌమాధికారం ఉన్నది. రాజ్యం శాసనాలను అమలు చేయడంలో బలప్రయోగం చేస్తుంది. శాసనాలను వ్యతిరేకించిన వారిని శిక్షిస్తుంది.సంస్థలకు సార్వభౌమాధికారం ఉండదు.వీటికి వ్యక్తులను శిక్షించే అధికారం లేదు. కేవలం వ్యక్తుల మధ్యగల సహకారం పైననే పనిచేస్తాయి.
5. రాజ్యం సార్వభౌమాధికారం ద్వారా వివిధ సంస్థల మధ్య సహకారం నెలకొల్పి సంస్థల కార్యకలాపాలను సమన్వయపరచి శాంతి భద్రతలను నెలకొల్పుటయే రాజ్యప్రధాన విధి.సంస్థల లక్ష్యాలు పరిమితమైనవి. ఈ సంస్థలు మానవుని విభిన్న కోరికలను తీర్చి అతని సర్వతోముఖ వికాసానికి కృషి చేస్తాయి.
6. రాజ్యం ప్రజలందరి శ్రేయస్సుకోసం పనిచేస్తుంది. పన్నుల ద్వారా ఆర్థిక శక్తి పొందుతుంది.సంస్థ తన సభ్యులకోసమే లేదా పరిమిత స్థాయిలోనే పనిచేస్తుంది. విరాళాలపైనే ఆధారపడుతుంది.

రాజ్యము సంస్థలు రెండు భిన్నమైనవి. వాటి లక్షణాలు, లక్ష్యాలు స్వభావాలలో తేడా వున్నది. అయినా రాజ్యాన్ని

సమాజ సంస్థలలో ఒకటిగా భావిస్తుంటారు. కాని రాజ్యం సమాజంలోని ఇతర సంస్థల కన్నా తలమానికమైనది. రాజ్యం సంస్థలు పరస్పర పోషకాలే తప్ప ప్రత్యామ్నాయాలు కావు.

**3. రాజ్యము, మరియు ప్రభుత్వము మధ్య తేడాను పరిశీలింపుము.**

**జ)** రాజ్యము, ప్రభుత్వము రెండు విభిన్నమైన సంస్థలు.కానీ చాలామంది ఈ రెండు పదాలను సమాన అర్థములో మాట్లాడుతూ ఉంటారు. ఈ రెండు సంస్థల మధ్య నెలకొని ఉన్న సాన్నిహిత్యమే వాటిని పర్యాయ పదాలుగా వాడటానికి కారణం అయివుండవచ్చును. రాజ్య లక్షణాలలో ప్రభుత్వం ఒకటి. ప్రభుత్వం ద్వారా శాసనాలను రూపొందించి అమలు పరుస్తు దిక్కరించిన వారికి శిక్షిస్తుంది. ఇది వ్యక్తులను, సంస్థలను కలిగి ఉండి రాజ్య లక్ష్యాలను వ్యక్తీకరిస్తూ, వాటిని అమలుచేస్తుంది. కానీ సూక్ష్మంగా పరిశీలించినట్లయితే వాటిమధ్య కొన్ని వ్యత్యాసాలు గమనించవచ్చును.

1. రాజ్యానికి స్వతస్సిద్ధమైన రూపంలేదు. అది ఒక అగోచరమైన భావన మాత్రమే అనేక వస్తువులను చూచినట్లు రాజ్యాన్ని చూడలేము.ప్రభుత్వము ఒక స్పష్టమైన రూపంలో కన్పిస్తుంది. దీనిని దర్శించగలము. దీనితో వ్యవహించగలము.
2. రాజ్యములో ప్రజలందరూ ఉండి విస్తరించబడగా, పాలకులు, పాలితులు సభ్యులుగా ఉంటారు.ప్రభుత్వంలో కొందరుమాత్రమే పరిపాలించుటకు పాలకులుగా వ్యవహరిస్తు ఉంటారు.
3. రాజ్యం శాశ్వతమైనది. ఇది ఇతర రాజ్యాలలలో కలుపుకోనంత వరకు దీనికి అంతం లేదు. రాజ్యం తన సార్వభైమాధికారాన్ని నిలుపుకో గల్గినంత కాలం రాజ్యంగానే కొనసాగుతుంది.ప్రభుత్వము తాత్కాలికమైనది. ఎన్నికలు వలన రాజకీయు విప్లవముల వలన ఇది ఎల్లప్పుడు మార్పు చెందుతూ ఉంటుంది.
4. ప్రపంచంలోని అన్ని రాజ్యాలకు ముఖ్య లక్షణాలు ఒక్కటే. అనగా రాజ్య లక్షణాలు అయిన ప్రజలు, భూభాగము, ప్రభుత్వము, సార్వభౌమాధికారం, అంతర్జాతీయ గుర్తింపు అన్ని రాజ్యాలకు సమానమే. ప్రపంచంలో ప్రభుత్వాలన్నీ ఒకే విధమైనవి కాదు. ఉదా. రాజరికము, ప్రజాసామ్యము, నియంతృత్యము, పార్లమెంటరీ, అధ్యక్ష, ఏక కేంద్ర, సమాఖ్య ప్రభుత్వాలు మొదలగునవి.
5. రాజ్యానికి 4 లక్షణాలు ఉంటాయి. అవి ప్రజలు, ప్రభుత్వము,భూభాగము, సార్వభౌమాధికారము. దీని లక్షణాలు.ప్రభుత్వము రాజ్య లక్షణాలలో ఒకటి మాత్రమే . అది రాజ్య ప్రతినిధి.
6. ప్రజలకు రాజ్యాన్ని వ్యతిరేకించే హక్కులేదు.ప్రజలు తమకునచ్చని ప్రభుత్వాన్ని ప్రతిఘటించగలరు. న్యాయస్థానాల ద్వారా కూడా వ్యతిరేకించగలరు.
7. రాజ్యానికి మౌళికమైన అధికారాలున్నాయి.ప్రభుత్వానికి రాజ్యాంగము ఇచ్చి న అధికారాలే ఉంటాయి.

పై తేడాలు ఉన్నప్పటికి రాజ్యం యొక్క అన్ని అధికారాలను వాస్తవానికి ప్రభుత్వమే చెలాయిస్తుంది. అందువలనే లాస్కి అనే పండితుడు "రాజ్యమే ప్రభుత్వము, ప్రభుత్వమే రాజ్యము" అని పేర్కొన్నాడు. రాజ్యము, ప్రభుత్వముల మధ్య వ్యత్యాసాలు చూపడంలో ప్రభుత్వ నిరంకుశత్వాన్ని నిరోధించడమే ప్రధాన లక్షణము.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. ఈ పదాలను నిర్వచింపుము.**

1. జాతి 2. ప్రభుత్వము 3. సంఘము.

**జ)** జాతి : ( Nation ) జాతీ(Nation) జాతీయత (Nationality ) అనే రెండు పదాలు ( Natio ) నేషియో అనే లాటిన్ పదం నుండి ఉద్భవించినవి. నేషియో అనగా "జన్మ" లేక పుట్టుక అని అర్థము. కావున శబ్ద ఉత్పత్తిని బట్టి ఈ రెండు పదాలను ఒకే అర్థము ఉన్నది. కానీ రాజనీతి శాస్త్రంలో ఈ రెండు పదాలకు వేరు వేరు అర్థాలున్నాయి.

జాతీయత అనగా సామాన్యమైన, సాంఘీక, సాంస్కృతిక లక్షణాలు కలిగిన జన సముదాయము మరియు జాతీయ భావము కలిగినటువంటి ప్రజా సముదాయము. కానీ జాతికి ఈ లక్షణాలతో పాటు రాజకీయంగా వ్యవస్థాపితం కావటం కానీ లేక రాజకీయంగా సంఘటితమయ్యే ప్రగాఢమైన కోరిక గాని ఉండాలి. ఉదా. 1948 కి పూర్వ యూదులు ఒక జాతీయత మాత్రమే. వారు ఇజ్రాయేల్ అను సార్వభౌమాధికారం గల రాజ్యాన్ని నెలకొల్పుకున్న తర్వాత ఒక జాతి అయినారు.

**జాతి నిర్వచనాలు :**

1. జాతీయత లక్షణాలు కలిగిన ప్రజలు సమైక్యతను, సార్వభౌమాధికారమును కలిగి ఉన్నదో అదిజాతి అని పిలువబడుతుందని Hays నిర్వచించెను.
2. " సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందిన లేక పొందునున్న జాతీయతను జాతి అంటారని "లార్డ్ బ్రైస్ నిర్వచించెను.

పై నిర్వచనాలనుబట్టి ఒకే సంతతికి చెంది, ఒకే భూభాగములో నివసిస్తూ, ఒకే బాష, ఒకే చరిత్ర, వారసత్వము, రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు మొదలగునవి వున్న ప్రజల మధ్య వ్యక్తమయ్యే ఐక్యతనే జాతి అంటారు.

1. **జాతి :** జాతీయతా భావాలు ఉన్న ప్రజలు ఒక రాజకీయ వ్యవస్థగా ఏర్పడి స్వతంత్రత కల్గి ఉండి లేదా స్వాతంత్ర్యాన్ని వాంఛించేదేజాతి అని లార్డ్ బ్రైస్ పేర్కొన్నాడు. కావున ఒక రాజ్యంలో నివసించే ప్రజలు ఒక జాతిగా పిలవబడాలంటే వారి మధ్య ఐకమత్యము జాతీయతా భావము నెలకొని ఉండాలి.
2. **ప్రభుత్వము** (Government ) : రాజ్యం యొక్క మూడవ లక్షణము ప్రభుత్వము. " ప్రజల అభీష్టానికి అనుగుణంగా శాసనాలను రూపొందించి అమలు పరిచేపాలనా యంత్రాంగమే ప్రభుత్వము " అని అప్పాదొరై నిర్వచించెను. దేశాన్ని అంతరంగిక బాహ్య శత్రువులనుండి రక్షించుటకు, వ్యక్తుల హక్కులను కాపాడుటకు, దేశ ప్రగతికి అవసరమైన శాసనాలు చేయుటకు ప్రభుత్వము అవసరము. ప్రభుత్వంలో శాసన నిర్మాణశాఖ, కార్య నిర్వాహక వర్గము,న్యాయ శాఖలు ఉంటాయి. శాసన విభాగము శాసనాలు చేయగా కార్యనిర్వాహక వర్గము వాటిని అమలు చేయును. న్యాయ శాఖ న్యాయ పాలన చేస్తుంది.
3. **సంస్థలు** (Associations): మానవునకు విభిన్నమైన కోర్కెలు ఉంటాయి. వ్యక్తి తన కోర్కెలను స్వయంగా తీర్చుకొనలేడు. అందువల్ల కొందరు వ్యక్తుల సమిష్టిగా ఉన్న తమ అక్ష్యాలను సాధించుకొనే నిమిత్తము సంస్థలుగా ఏర్పడుతాయి. ఈ సంస్థలలో ఆర్థిక, సాంఘీక, మత, రాజకీయ, సాంస్కృతిక, క్రీడా సంస్థలు ఎన్నో ఉన్నాయి. ఈ సంస్థలన్ని వ్యక్తి జీవిత రంగంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. (సంస్థలను సహజ సంస్థలు, ఒత్తిడి సంస్థలు, నిర్భంధ సంస్థలు, ఐచ్చిక సంస్థలు అని వర్గీకరిస్తారు. కుటుంబము ఒక సహజ సంస్థ) వీటిలో 1) శాశ్వతమైనవి ఉదా. రాజ్యము 2) తాత్కాలికమైనది. ఉదా. వరద బాధితుల సంఘము 3) సహజమైనవి ఉదా. కుటుంబము 4) ఐచ్చికమైనవి. ఉదా. క్రీడా సంస్థ 5) వత్తిడి సంస్థలు. ఉదా. కార్మిక సంఘము 6) నిర్భంధ సంస్థలు ఉదా. రాజ్యము అనే రకాలున్నాయి. అదే విధంగా సాంఘీక , ఆర్థిక, రాజకీయు సాంస్కృతిక సంస్థలున్నాయి.

**5. రాజ్యము, జాతి మధ్యగల తేడాలను వివరింపుము.**

**జ)** రాజ్యము నిర్ణీత భూభాగములో శాసన బద్ధులై నివసించే ప్రజాసమదాయము. దీనికున్న సార్వభౌమాధికారం ద్వారా అంతర్గతంగా అత్యున్నతంగాను, బహిర్గతంగా స్వతంత్రంగాను కొనసాగుతుంది.

జాతి అనగా ప్రజలు, వారి చారిత్రక మరియు సాంస్కృతిక అంశాలపై చైతన్యం పెంపొందించుకొని రాజకీయంగా అనగా రాజ్యాధీనములోకలసి ఉండాలనే ఆకాంక్షను కలిగి ఉండే భావనగా అవగతమౌతుంది. రాజ్యము మరియు జాతికి మధ్య ఈ క్రింది విధంగా తేడాలను గమనించవచ్చును.

1. జాతి మరియు రాజ్యముప్రత్యేక అస్థిత్వము కలిగినవి. ఒక జాతి ఎల్లప్పుడు రాజ్యము కాకపోవచ్చును. 1947

ముందు భారత దేశము ఒక రాజ్యము కాదు. ఒక రాజ్యము ఎల్లప్పుడూ ఒక జాతి కాకపోవచ్చు, ఆస్ట్రియా, హంగేరి మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు ఒకరాజ్యమే కాని జాతి కాదు. ఎందుకనగా విజాతీయమైన ప్రజలు సాంస్కృతికంగా సజాతీయము కాలేదు.

2. సార్వభౌమాధికారం రాజ్యమునకు ముఖ్య లక్షణము. కానీ ఒక జాతికి ఒక లక్షణము కాదు. ఒక జాతికి రాజ్యముతోడైనపుడు అది జాతి రాజ్యమౌవుతుంది.
3. రాజ్యములో శాసనము ప్రజలను కలసి జీవించేట్లు చేస్తుంది. కాని మనోభావాలు మరియు భావోద్రేకాలు జాతిగా ప్రజలను కలుపుతాయి.
4.. రాజ్యములో శాసనము భావన, కాని జాతి ఒక సాంస్కృతిక మరియు మానసిక భావన.
5. రాజ్యము తనకు ఉన్న శాసనముతో ప్రజలను బలవంతంగా కట్టి పెడుతుంది. రాజ్యాధికారం ధిక్కరించిన వారిని శిక్షిస్తుంది. జాతి విషయంలో జాతీయత అనే భావన మాత్రమే ప్రజలను సంఘటిత పరుస్తుంది.
6. రాజ్య లక్షణాలు నిర్ధిష్టమైనవి. అవి ప్రజలు ప్రదేశము, ప్రభుత్వము సార్వభౌమాధికారం, అంతర్జాతీయ గుర్తింపు , జాతి లక్షణాలు నిర్ధిష్టమైనవి కావు. కొన్ని చోట్ల ఒకే భాష, మరి కొన్నచోట్ల ఒకే సంతతి, వేరే చోట ఒకే మతము మొదలగునవి జాతిగా ఏర్పడతాయి. పాకిస్తాన్‌లో మతము అమెరికాలో భాషా, భారతదేశంలో వారసత్వం జాతిని పెంపొందించాయి.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. రాజ్యము అంటే ఏమిటి నిర్వచించండి.**

**జ)** రాజ్యం ఒక రాజకీయ సంస్థ . ఇది అన్ని సంస్థలలో ముఖ్యమైనది. ఒకే నిర్ణీత ప్రదేశంలో స్థిర నివాసులై, స్వతంత్రులుగా వుంటూ, వ్యవస్థాపిత ప్రభుత్వానికి విధేయులుగా వుండే ప్రజాసముదాయమే రాజ్యం" అని గార్నర్ నిర్వచించారు. ఒక నిర్ణీత ప్రదేశంలో రాజకీయంగా వ్యవస్థీకృతమైన ప్రజాసమూహం రాజ్యంగా భావించబడుతుంది.

**2. ప్రభుత్వము అంటే ఏమిటి ? ప్రభుత్వాంగాలు తెలపండి.**

**జ)** ప్రభుత్వం రాజ్యానికి ఒక ప్రధాన లక్షణం. రాజ్య ప్రయోజనాలు పొందటానికి ఇది ఒక క్రమబద్ధమైన వ్యవస్థ. దీనివలన స్పష్టమైన రూపం పొందుతుంది. రాజ్య ఆశయాలు నెరవేర్చే సాధనము, యంత్రాంగమే ప్రభుత్వము. శాసన నిర్మాణశాఖ, కార్య నిర్వాహక వర్గము, న్యాయ శాఖ అనేవి ప్రభుత్వాంగాలు శాసన శాఖ శాసనాలు చేస్తుంది. కార్య నిర్వాహక శాఖ శాసనాలు అమలు చేస్తుంది. న్యాయ శాఖ వాటిని వ్యాఖ్యానించి, న్యాయం చేస్తుంది.

**3. రాజ్యానికి, ప్రభుత్వానికి మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసాలను రెండింటిని వ్రాయండి.**

**జ)** రాజ్యము ప్రభుత్వము మధ్య అనేక భేధాలున్నాయి. 1. రాజ్యం యజమాని అయితే, ప్రభుత్వం దానికి విధేయతతో పనిచేసే సేవకుడు. 2. రాజ్యం శాశ్వతమైనది. సార్వభౌమాధికారం ఉన్నంత కాలం రాజ్యం కొనసాగుతుంది. ప్రభుత్వం తాత్కాలికమైనది. ఎన్నికలు విప్లవాల ద్వారాప్రభుత్వము మారుతుంటుంది.

**4. వివిధ రకాల సంస్థలను తెలపండి.**

**జ)** సంస్థలు వ్యక్తుల సర్వతోముఖాభివృద్ధికి కొందరు వ్యక్తులతో ఏర్పడిన సమూహాలు. వీటిలో 1) శాశ్వతమైనవి ఉదా. రాజ్యము. 2) తాత్కాలికమైనవి. ఉదా. వరద బాధితుల సంఘము 3) సహజమైనవి. ఉదా. కుటుంము 4) ఐచ్ఛికమైనవి. ఉదా. క్రీడా సంస్థ 5) ఒత్తిడి సంస్థలు ఉదా. కార్మిక సంఘము. 6) నిర్బంధ సంస్థలు. ఉదా. రాజ్యము అనే రకాలున్నాయి. అదే విధంగా సాంఘీక , ఆర్థిక, మత, రాజకీయ, సాంస్కృతిక సంస్థలున్నాయి.

**5. జాతీ, జాతీయత అంటే ఏమిటి ?**

**జ)** జాతి, జాతీయతలను ఆంగ్లంలో "నేషన్, నేషనాలిటీ" అంటారు. ఇవి "నేషియో" అనే లాటి పదం నుండి గ్రహించబడ్డాయి. దానికి "జన్మలేక పుట్టుక " అని అర్థము. ఒక రాజకీయ వ్యవస్థగా రూపొందే జాతీయత జాతీ అనబడుతుంది. అంటే రాజ్యము జాతీయతల కలయిక జాతి అవుతుంది. ఒకే రక్త సంబంధము ఒకే బాష, సాహిత్యము, సాంప్రదాయాలు వుండి కొన్ని కట్టుబాట్లకు లోనైవున్న జనసమూహము జాతీయల అని లార్డ్ బ్రైస్ నిర్వచించాడు.

**6. జాతీయ వాదము అంటే ఏమిటి ?**

**జ)** జాతీయ వాదము ఆధునిక రాజ్యానికి ఒక లక్షణము. ఇది ఒక మానసిక భావన. అంతర్గతంగా తమ హక్కులను పరిరక్షించుకునేందుకు, విధేశీ దండయాత్రల నుండి తమ దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించుకునేందుకు దేశ ప్రజలలో ఐకమత్యాన్ని ప్రేరేపించే మానసిక శక్తి జాతీయతా వాదము. దీనిని సంక్షిప్తంగా ఐకమత్య భావన అనవచ్చు. జాతుల స్వతంత్రానికి, దేశ అభివృద్ధికి ఇది అవసరము.కానీ సంకుచిత, మితిమీరిన జాతీయతా భావము హానికరము.

**7. బహు జాతి రాజ్యమనగా నేమి ?**

**జ)** ఒక దేశంలో అనేక జాతులు ప్రజలుంటే దానిని బహుజాతి రాజ్యం అంటారు. అనేక మతాలు, భాషలు, సంస్కృతులుకూడా ఇందులో ఉంటాయి. ప్రపంచంలో ప్రస్తుతం ఇవే ఎక్కువ. వీటిలో క్రొత్త నాగరికత పెరిగి, వివిధ వర్గాల మధ్య సమన్వయం పెంపొందుతుంది. వెనుకబడిన జాతులకు ఇది ప్రయోజనకరము. కానీ ఈ రాజ్యాలలో వివిధ జాతుల మధ్య సంఘర్షణలు తలెత్తవచ్చు.

**8. సంఘము అనగా నేమి ?**

**జ)** ఒకే లక్ష్యంతో కొన్ని నియమాలకు కట్టుబడి జీవించే వ్యక్తుల సమూహమే సంఘము. మానవుని సర్వతో ముఖాభివృద్ధికి సంఘము అవసరం . "మానవుడు సంఘజీవి " అని అరిస్టాటిల్ అభిప్రాయము. మానవుని అవసరాలు తీరడం, రక్షణ, సంపూర్ణ వికాసం సంఘంలో కొన్ని లాభాలు, సంఘం విశాల పరిధి కలిగియుంటుంది.

## ఒక్కమార్కు ప్రశ్నలు - జవాబులు

1. "సమాజమును రాజ్యముతో ముడిపెట్టినట్లయితే మొత్తం భ్రమలు పెరిగి సమాజము మరియు రాజ్యమునకు సంబంధించిన అసలు జ్ఞానానికి దూరమైవుతాయి" అని హెచ్చరించినది ఎవరు. జ) మైకేవర్.
2. సమాజము మరియు రాజ్యము ఒకటిగానే భావించినది ఎవరు. జ) సోక్రటీస్ , ప్లాటో, అరిస్టాటిల్
3. సమాజ పరిధి ......................సహకారంతోను రాజ్య పరిధిలో .............చర్యతో కొనసాగుతుంది.
4. రాజ్యము, సమాజమునకు ఒక................గా ఆవిర్భవించినది.
5. సమాజము ఏర్పడి అది సాధించడానికి ............... ను సృష్టించినది. జ) రాజ్యము
6. రాజ్యంలో సభ్యత్వం తప్పని సరి. కానీ సంఘంలో సభ్యత్వం........... జ) ఐచ్చికం
7. స్వాభావికంగా సమాజం................ జ) సహజమైనది.
8. రాజ్యమునకు సర్వసాధారణమైన లక్ష్యం ఏమిటి. జ) శాంతిభద్రతలను కాపాడుట.
9. రాజ్యశాసనాలు ధిక్కరించినవారికి ఏమి జరుగుతుంది. జ) భౌతిక శిక్ష వుంటుంది.
10. "జాతి ప్రాధమికంగా సాంస్కృత మైనది మరియు కాకతాళీయంగా మాత్రమే రాజకీయమైనది " అని ఎవరు పేర్కొన్నారు. జ) హేయిస్

# 4

# ప్రధాన రాజకీయ సిద్ధాంతాలు

20వ శతాబ్దములో ప్రపంచ ప్రజల దృష్టిని ఉదారవాదము మరియు మార్క్సిజము ఆకర్షించాయి. సాంస్కృతిక పునరుజ్జీవనము, బ్రిటన్‌లోని మహా విప్లవము, అమెరికా స్వతంత్ర్య యుద్ధము, ఫ్రెంచ్ విప్లవము మొదలగు వాటి ద్వారా ఉదారవాదము ఆవిర్భవించింది. పాశ్చాత్య పెట్టుబడిదారుల రాజకీయ తత్వముగా ఉదారవాదము భావించబడినది. ఉదారవాద పెట్టుబడిదారి సమాజానికి వ్యతిరేకంగా ఉద్భవించినదే మార్క్సిజము. 1991లో కమ్యూనిస్టు రష్యా (USSR) అంతరించిన తర్వాత మార్క్సిజమునకు ప్రజాదరణ తగ్గింది. గాంధీయిజం, అటు ఉదారవాద, ఇటు మార్క్సిస్టు సిద్ధాంత భావాలకు సవాల్ విసరడమే కాకుండా వాటిని విమర్శిస్తూ సరియైన ప్రత్యామ్నాయ సిద్ధాంత భావాలను ప్రతిపాదించింది.

**లక్ష్యాలు (Objectives) :**

1. ఉదారవాదము మరియు దాని లక్షణములను వివరించగలగటం;
2. మార్క్సిస్టు సూత్రాలైన గతి తార్కిక భౌతిక వాదము, చారిత్రక గతితార్కిక భౌతిక వాదము, మిగులు విలువ సిద్ధాంతము, వర్గ పోరాటము, విప్లవము, శ్రామిక నియంతృత్వము మరియు వర్గరహిత సమాజము గూర్చి వర్ణించగలగడం;
3. లెనిన్ మరియు మావోలు మార్క్సిజమునకు చేసిన సహాయాన్ని తెలుసుకోవడం;
4. మార్క్సిజము యొక్క ఔచిత్యమును విశ్లేశించడం;
5. గాంధీ భావనలైన రాజ్యము, వికేంద్రీకరణ, ప్రజాస్వామ్యము, స్వదేశీ, ధర్మకర్తత్వము, కుటీర పరిశ్రమలు మొదలగునవి వివరించగలగడం;
6. లక్ష్యాలను సాధించుటకు సాధనాలకు ఉన్న పవిత్రత, ప్రాధాన్యతలను వర్ణించగలగడం;
7. గాంధీ స్వరాజ్, సత్యాగ్రహము, అహింసలను సరిగ్గా వివరించగలగటం;
8. వర్ణ వివక్షత పట్ల గాంధీ వ్యతిరేకత మరియు హరిజనులు / దళితుల ఉద్ధరణకు ఆయన జీవిత కాల ప్రయత్నాన్ని తెలుసుకోవడం.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. ఉదారవాద సిద్ధాంత ప్రధాన లక్షణాలను వివరింపుము?**

**జ.** 19 వ శతాబ్ద ఆరంభంలో పశ్చిమ దేశాలలో బహుళ ప్రచారంలోకి వచ్చిన రాజనీతి సిద్ధాంతమే ఉదారవాదము. ఇది వ్యక్తికి అధిక ప్రాధాన్యతనిచ్చి, పరిమాణాత్మకంగా, రాజ్యాంగబద్దంగా మార్పురావాలని కోరుతుంది. ఈ క్రిందివి ఉదారవాద ముఖ్య లక్షణాలు.

**ఉదారవాద లక్షణాలు :**

1. **వ్యక్తిగత స్వేచ్ఛ :-** ఇది వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన సిద్ధాంతము. ఇది వ్యక్తికి అధిక ప్రాధాన్యతనిస్తుంది. వ్యక్తి వికాసానికి స్వేచ్ఛ అవసరమని, స్వేచ్ఛ ద్వారానే అభివృద్ధి జరుగుతుంది.
2. **వ్యక్తి కేంద్ర సిద్ధాంతము :-** ఉదారవాదం వ్యక్తితో ప్రారంభమై, వ్యక్తితో ముగిసే సిద్ధాంతము. వ్యక్తే అన్ని

కార్యకలాపాలకు మూలము. సమాజంలోని అన్ని సంఘాలు, సంస్థలు మరియు రాజ్యము ఇవన్నీ వ్యక్తి కోసమే ఏర్పడ్డాయి. ఇవన్నీ వ్యక్తి కోసమే కొనసాగుతాయి మరియు పనిచేస్తాయని ఈ సిద్ధాంతం నమ్ముతుంది.

3. **పెట్టుబడిదారి ఆర్థికవ్యవస్థ :–** ఉదారవాదము మార్కెట్టు చుట్టూ తిరిగే ఆర్థికవ్యవస్థను కోరుతుంది. పెట్టుబడిదారి ఆర్థిక విధానములో ప్రైవేటు ఆస్థి, ఉత్పత్తి సాధనాలు వ్యక్తి ఆధీనంలోనే ఉంటూ, వ్యక్తికి అధిక లాభాలే ప్రధానమని భావిస్తుంది.

4. **పరిమిత రాజ్యము :** ఉదారవాదము రాజ్యం పరిమిత అధికారాలను చెలాయించాలని సూచించింది. రాజ్యం కూడా వ్యక్తికే మేలుచేయడానికి ఆవిర్భవించింది. ఇది నిరాపేక్ష రాజ్యాధికారాన్ని వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే అది వ్యక్తి స్వేచ్ఛను పరిమితం చేస్తుంది కాబట్టి జాన్‌లాక్ కూడా రాజ్యం పరిమిత అధికారాలను, బాధ్యతలను నిర్వర్తించాలని వివరించాడు.

5. **ఆచారాలకు – మూఢనమ్మకాలకు వ్యతిరేకం :–** ఉదారవాదం ఆచార, సాంప్రదాయాలకు వ్యతిరేకం. ఇది హేతువు, విచక్షణ కోసం ప్రయత్నిస్తుంది. ఉదారవాదం భూస్వామ్య వ్యవస్థను వ్యతిరేకిస్తూ, వ్యక్తిని చైతన్యవంతునిగా తీర్చిదిద్దుతుంది.

6. **ప్రజాస్వామ్యము :–** ఉదారవాదము ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ప్రతిపాదిస్తుంది. రాజ్యాంగబద్ధంగా పాలించే ప్రభుత్వం, సమన్యాయ పాలనను, స్వేచ్ఛా–స్వాతంత్ర్యాలను ప్రజలకు అందించాలని ఉదారవాదం కోరుతుంది. ఇది ప్రధానంగా ప్రజాస్వామ్యము మరియు వ్యక్తి శ్రేయోవాదముల కలయిక.

7. **సంక్షేమ విధానము :–** ఉదారవాదము సంక్షేమ సూత్రానికి అనుకూలము. ప్రజాసంక్షేమము రాజ్య కార్యక్రమముగా కొనసాగాలని, ప్రజలను అన్ని కోణాలలో ఆదుకుంటూ సాంఘిక సేవాకార్యక్రమాలను రాజ్యం నిర్వహించాలని సంక్షేమరాజ్యం కోరుతుంది.

2. **మార్క్సిజం – దాని ముఖ్య లక్షణాలను వివరింపుము?**

జ. 20 వ శతాబ్దంలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన రాజనీతి సిద్ధాంతాలలో 'కమ్యూనిజం' చాలా ప్రధానమైనది. శాస్త్రీయమైన సోషలిజాన్ని లేదా కమ్యూనిజాన్ని ప్రభోదించిన ఘనత ప్రఖ్యాత జర్మనీ ఆర్థికవేత్త అయిన కారల్‌మార్క్స్‌కు, అతని స్నేహితుడు ఫ్రెడ్రిక్ ఎంగెల్స్‌కు దక్కుతుంది. "పెట్టుబడిదారి వ్యవస్థను నిర్మూలించి, శ్రామిక నియంతృత్వం క్రింద వర్గరహిత, రాజ్యరహిత సమాజాన్ని రూపొందించడమే కమ్యూనిజం ప్రధాన లక్ష్యం".

**కమ్యూనిజం/మార్క్సిజం – ప్రధాన లక్షణాలు :–** 'కమ్యూనిస్ట్ మానిఫెస్టో' (1848), దాస్‌కాపిటల్ (1868) అను గ్రంథాలలో మార్క్స్ తన కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని, వ్యూహాలను క్రింది సూత్రాల ఆధారంగా వివరించాడు. అవి:

1. **గతితార్కిక భౌతిక వాదము :–** సామాజిక మార్పులు ఎలా సంభవిస్తున్నాయో తెల్సుకోవడానికి గతితార్కిక భౌతికవాదము దోహదపడుతుంది. గతితార్కిక పద్ధతిలో భౌతిక కారకాలే సామాజిక మార్పునకు మూలమౌతాయి. ఉత్పత్తి సంబంధాల ఆధారంగా సమాజము రూపొందించబడుతుంది. గతితార్కిక పద్ధతి రెండు పరస్పర విరుద్ధ శక్తుల నిరంతర చర్యలపై ఆధారపడి ఉంటుంది. ఇది శాస్త్రీయ సూత్రం. ఇది 'వాదం, ప్రతివాదం మరియు సమన్వయ వాదం' అనే రూపంలో ఉంటుంది. వాదము ప్రతిపాదనలను స్థిరపరుస్తుంది. ప్రతివాదము దానిని ఖండిస్తుంది. గతితార్కిక పద్ధతిలో విరుద్ధభావాల మధ్య రాజీ కుదరడమనే నిరంతర చర్యలతో సమన్వయం సాధించడం జరుగుతుంది. కావున అభివృద్ధి పరస్పర వ్యతిరేకశక్తుల పోరాట ఫలితంగా జరుగుతుందని మార్క్స్ భావన.

2. **చారిత్రక భౌతిక వాదము :–** హెగెల్ ప్రతిపాదించిన గతితార్కిక పద్ధతి ద్వారా సమాజాభివృద్ధిని వివరించడం చారిత్రక భౌతికవాద ప్రధానలక్ష్యం. ఆర్థిక స్థితిగతులే చారిత్రక విషయాలను నిర్ణయిస్తాయి. వ్యక్తి మనుగడను, అతని ప్రవర్తనను, పురోగతిని నిర్ణయించేది అతని ఆర్థిక పరిస్థితులే. మార్క్స్ దృష్టిలో 'ఆర్థిక వ్యవస్థ' పునాదివంటిది.

సామాజిక, నైతిక, రాజకీయ, సైద్ధాంతిక అంశాలు దానిపై ఉపరితలం వంటివి. ఉపరితలముపై జరిగే మార్పులు బాహ్యమైనవి. పునాదిలో జరిగే మార్పులు వాస్తవికమైనవి, శాశ్వతమైనవి.

ఆర్థిక శక్తుల అంతర్‌చలనమే సమాజ చరిత్రను నిర్దేశిస్తాయని మార్క్స్ అభిప్రాయము. భూస్వామ్య సమాజంలో భూమి ఎవరి ఆధీనంలో ఉంటుందో వారే సమాజంలోని న్యాయ, రాజకీయ, మతసంస్థలను అదుపు చేస్తారు. అలాగే పెట్టుబడిదారి సమాజంలో భూర్జువాలు పరిశ్రమలను, ద్రవ్యసంస్థలను, ప్రభుత్వాలను, మతసంస్థలను తమ ఆధీనంలో ఉంచుకుంటారు.

**3. మిగులు విలువ :–** మార్క్స్ ఆర్థిక విశ్లేషణలో ముఖ్య లక్షణము 'మిగుల విలువ'. "విలువకు మూలం శ్రమ" అన్ని రికార్డో సిద్ధాంత ఆధారంగా మార్క్స్ ఈ మిగుల విలువ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అనగా ఒక వస్తువు విలువ దాని ఉత్పత్తి కోసం వినియోగించే శ్రమపై ఆధారపడి ఉంటుందే గాని, ఆ వస్తువు యొక్క సప్లయి, డిమాండ్‌లపై కాదు. సాధారణంగా ఉత్పాదక శక్తిలో శ్రామికులు చేసే శ్రమకు విలువ కట్టి, వారికివ్వబడే కూలిని తీసివేస్తే వచ్చేదే ఈ మిగుల విలువ. దీనిని యజమాని ఒక్కడే అనుభవిస్తున్నాడు. ఇది వాస్తవానికి పూర్తిగా శ్రామికునికే చెందాలని మార్క్స్ భావన.

**4. వర్గపోరాటము :–** మార్క్సిజం మరో ముఖ్య లక్షణము 'వర్గపోరాటం'. కమ్యూనిస్ట్ సమాజ స్థాపనకు వర్గపోరాటము తప్పనిసరి. అది నుండి నేటివరకు జరిగిన మానవ చరిత్ర అంతా రెండు వ్యతిరేక వర్గాల మధ్య జరిగిన వర్గపోరాట చరిత్రేనని మార్క్స్ ఉద్దేశము. వర్గసమాజంలో రెండు భిన్న వర్గాలుంటాయి. అవి : 1) ధనికవర్గము 2) పేదవర్గము. ఈ వర్గాలు బానిస వ్యవస్థలో యజమాని – బానిసగా, భూస్వామ్య వ్యవస్థలో భూస్వామి – రైతుకూలిగా, పెట్టుబడిదారి సమాజంలో పెట్టుబడిదారుడు – శ్రామికుడిగా ఉన్నారు. ఈ రెండు వర్గాలలో ఒకరు పీడించేవారుగా, మరొకరు పీడితులుగా ఉంటారు. వర్గపోరాటం మూడు రకాలుగా ఉంటుంది. అవి : ఆర్థిక, రాజకీయ మరియు సైద్ధాంతి. ఈ రెండు వర్గాల మధ్య నిర్విరామంగా పోరాటం జరుగుతూనే ఉంటుందని, అయితే ఎప్పుడూ ఒకే వర్గం నియంత్రణ చేయలేదని మార్క్స్ భావన.

**5. శ్రామిక నియంతృత్వము :–** శ్రామిక నియంతృత్వం అనగా శ్రామికుల పాలన అని అర్థం. పెట్టుబడిదారి సమాజము అంతరిస్తూ, సామ్యవాద సమాజము అవతరిస్తున్న సంధికాలంలో శ్రామిక నియంతృత్వం తప్పనిసరి. మార్క్స్ దృష్టిలో శ్రామిక నియంతృత్వం తాత్కాలికమైనది. అపుడే అవతరించిన సామ్యవాద వ్యవస్థ పెట్టుబడిదారి సమాజ లక్షణాలను కలిగి ఉంటుందని, ఆ లక్షణాలను అంతరింపజేయుటకు మాత్రమే శ్రామిక నియంతృత్వం తాత్కాలిక సర్దుబాటు. సామ్యవాద వ్యవస్థ సంపూర్ణంగా సంతరించుకున్న తరువాత శ్రామిక నియంతృత్వ ఆవశ్యకత ఉండదు.

**6. వర్గరహిత సమాజ స్థాపన :–** శ్రామిక నియంతృత్వం క్రింద వర్గరహిత లేక కమ్యూనిస్టు సమాజస్థాపన జరుగుతుంది. ఆ సమాజంలో 1) వర్గ విభేదాలుండవు 2) ప్రైవేటు ఆస్థిరద్దు చేయబడుతుంది. 3) సంపదయావత్తు జాతీయం చేయబడుతుంది. 4) వస్తూత్పత్తిలో ప్రజలందరూ పాల్గొంటారు. ఈ వర్గరహిత సమాజంలో రాజ్యం, ప్రభుత్వం, చట్టం అవసరముండదు.

**7. మతాన్ని వ్యతిరేకిస్తుంది :–** కమ్యూనిజం మతాన్ని వ్యతిరేకిస్తుంది. మతం మనిషికి మత్తు మందు వంటిదని మార్క్స్ భావన.

**3. గాంధీజీ రాజకీయ భావాలను వివరించండి?**

**జ.** భారత జాతిపిత మహాత్మాగాంధి సత్యాన్వేషణ జీవిత ధ్యేయంగాను, అహింసా మార్గమే ఆచరణగాను, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్నే అంకితంచేసిన మహనీయుడు. గాంధీజీ జాతీయోద్యమంలో ప్రధాన నాయకులు. 1917 నుండి 1947 వరకు దాదాపు 30 సంవత్సరాలు జాతీయోద్యమమును ఒకే త్రాటిపై

నడిపించి, స్వాతంత్ర్యాన్ని సముపార్జించి పెట్టారు. గాంధీని వాస్తవికవాదుల్లో ఆదర్శవాదిగాను, అలాగే ఆదర్శవాదుల్లో వాస్తవికవాదిగాను చెప్పవచ్చు. గాంధీకి పూర్వంగల సిద్ధాంతాల, సూత్రాలలోని మంచినంతా రంగరించి గాంధీవాదం పుట్టిందని చెప్పవచ్చు.

**సత్యం :-** గాంధీజీ తత్వానికి మూలం, సత్యం, సత్యాన్వేషణ ఆయన జీవిత పరమావది. సత్యమే భగవంతుడు. ప్రతి వ్యక్తి సత్యాన్వేషణ చేయాలి. హింస ఉన్నచోట సత్యానికి తావులేదు. గాంధీజీ అభిప్రాయంలో, "లక్ష్యం ఉన్నతమైనదిగాను వుండి, దాని సాధన నైతికబద్ధంగా వుండాలి అంటారు". ప్రేమ, అహింస సత్యానికి మారుపేర్లు. అవి దైవానికి ప్రతిరూపాలు.

**అహింస :-** గాంధీజీ అభిప్రాయంలో అన్ని మతాలకు అహింసే ప్రాతిపదిక. "సత్యాన్వేషలో నాకు అహింస అనే మతం లభించింది" అని గాంధీ అన్నాడు. సత్యం, అహింసలలో గాంధీజీ సత్యానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చాడు. గాంధీజీ అభిప్రాయంలో అహింస మూడు రకాలుగా ఉంటుంది.

1. పరిస్థితులకు తలవంచక దృఢ చిత్తంతో అన్ని రంగాలలో ధైర్యవంతులు అనుసరించే అహింస.
2. పరిస్థితులను బట్టి కొన్ని సందర్భాలలో పిరికివారు అనుసరించే అహింస.
3. పిరికితనంతో అనుసరించే అహింస.

అయితే గాంధీజీ అభిప్రాయంలో పిరికితనం, అహింస రెండు కలిపి ఉండవు. నైతిక బలం వున్నవారు మాత్రమే అన్ని రంగాలలో అహింసను అనుసరించగలరు.

**సత్యాగ్రహము :-** చెడును ఎదుర్కొనడానికి గాంధీజీ సత్యాగ్రహాన్ని ఒక ఆయుధంగా ఎన్నుకొన్నాడు. ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో మార్పు తీసుకొనిరావడానికి ఇది శక్తివంతమైన రాజకీయ సాధనము. దీని ద్వారా అన్యాయాన్ని, అసత్యాన్ని, దౌర్జన్యాన్ని ఎదిరించవచ్చు. సత్యాగ్రహం అనగా, "ఆత్మ పరిశుద్ధిచేసికోవడం" అని అర్థం. ఇది బలవంతులకు, ధైర్యవంతులకు మాత్రమే సాధ్యమవుతుంది. ప్రేమ, త్యాగములతో ఎదుట వ్యక్తిలోని మంచితనాన్ని మేలుకొల్పి, ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు వ్యక్తి మనస్పూర్తిగా బాధలను అనుభవించడమే సత్యాగ్రహం. గాంధీజీ పేర్కొన్న సత్యాగ్రహ రూపాలు ఇవి 1) సహాయనిరాకరణ 2) శాసనోల్లంఘన 3) హిజ్రత్ 4) నిరాహారాదీక్ష 5) సమ్మె, విదేశీ దండయాత్రల సందర్భాలలో కూడా సత్యాగ్రహం ప్రయోగాత్మక సాధనం అని గాంధీజీ అన్నాడు.

**సర్వోదయ :-** గాంధీజీ సర్వోదయ సిద్ధాంతాన్ని వివరించాడు. సర్వోదయం అనగా, "సమిష్టి ప్రజల శ్రేయస్సు" అని అర్థం. సమాజంలో నైతిక పునర్నిర్మాణం జరగనిదే ఆర్థిక, సాంఘిక, రాజకీయ పునర్నిర్మాణం అసాధ్యమని సర్వోదయం భావిస్తుంది. సర్వోదయ సూత్రాన్ని సమాజానికి అన్వయింపచేస్తే, రాజ్యరహిత సమాజమేర్పడుతుంది. సంపద సమాజపరం అవుతుంది. వ్యక్తిగత ఆస్థి రద్దవుతుంది. ఫలితంగా వర్గవిభేదాలు అంతమవుతాయి. సర్వోదయ రాజకీయంలో హింసకు తావులేదు.

**ప్రైవేటు ఆస్థి హక్కు - ధర్మకర్తృత్వ సిద్ధాంతం :-** ప్రతి వ్యక్తి తనకు సంబంధించిన ఆస్థికి ధర్మకర్తగా ఉండాలి అంటుంది ఈ సిద్ధాంతం. వ్యక్తిగత ఆస్తులను అహింస ద్వారా నిర్మూలించి, భూస్వాములు, పారిశ్రామికవేత్తలు తమ ఆస్తులపై యజమానులుగా గాక, వాటిని సమాజ సంక్షేమానికి వినియోగించే ధర్మకర్తలుగా ఉండాలని గాంధీజీ అభిప్రాయము. వారి మనస్సులను మార్చడం ద్వారా వారికి సమాజంపట్ల ప్రేమ, అభిమానాన్ని పెంచి, వారి నుండి పేదవారికి ఆస్తులను ఇప్పించవచ్చు. ఈ విధంగా సమసమాజాన్ని స్థాపించవచ్చునని గాంధీజీ అభిప్రాయము.

**అధికార వికేంద్రీకరణ :-** గాంధీజీ రాజకీయ, ఆర్థిక వికేంద్రీకరణను కోరతాడు. రాజకీయ అధికార కేంద్రీకరణ నిరంకుశత్వానికి దారితీస్తుందని గాంధీజీ విశ్వాసము. అది ప్రజలలోని చొరవను చంపివేస్తుంది. రాజకీయ

వికేంద్రీకరణ వలన ప్రభుత్వం ప్రజలకు సన్నిహితంగా ఉంటుంది. గ్రామాలకు ఎక్కువ రాజకీయ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఉండాలని వీరి భావన. ఈ అధికార వికేంద్రీకరణ వలన స్థానిక స్వపరిపాలన అమలులోకి రావాలని, గ్రామ స్వరాజ్యం నెలకొల్పాలని గాంధీజీ ధ్యేయం. అర్థిక వికేంద్రీకరణ వలన పెద్ద, పెద్ద పరిశ్రమలు, యంత్రాల వల్ల నిరుద్యోగం పెరుగుతుందని, గ్రామీణ మరియు చిన్నతరహా పరిశ్రమలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించగలవని గాంధీజీ ఉద్దేశం.

**భాగస్వామ్య ప్రజాస్వామ్యం :-** గాంధీజీ ప్రధానంగా ప్రజాస్వామ్యవాది. ఆయన నియంతృత్వాన్ని వ్యతిరేకిస్తారు. ప్రజాస్వామ్యం ఉన్నతమైనదని గాంధీజీ విశ్వాసం. ఆయన దృష్టిలో ప్రజాస్వామ్యం అంటే, "మైనార్టీ ప్రజల హక్కులకు పూర్తిగా రక్షణ ఉండాలి. వారి అభిప్రాయాలకు గుర్తింపు ఉండాలని గాంధీజీ విశ్వాసము. ప్రేమ, సహకారాలతో మెజార్టీ ప్రజల మైనార్టీ ప్రజలకు నమ్మకం కలిగించాలి.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. ఉదారవాదము అనగానేమి? సిద్ధాంతమును వివరింపుము?**

**జ.** 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించిన రాజనీతి సిద్ధాంతాలలో 'ఉదారవాదము' ఒకటి. పాశ్చాత్య పెట్టుబడిదారుల రాజకీయతత్వముగా ఉదారవాదము భావించబడినది.

**సిద్ధాంత చరిత్ర :-** ఉదారవాదము ఒక ప్రాచీన రాజనీతి సిద్ధాంతము. 16వ శతాబ్ధములోనే ఈ సిద్ధాంత మూలాలను గుర్తించవచ్చు. సాంస్కృతిక పునరుజ్జీవనము, బ్రిటన్‌లో వచ్చిన మహావిప్లవము (1688), అమెరికా స్వాతంత్ర్య పోరాటము (1776), ఫ్రెంచ్ విప్లవం (1789) మొదలగు వాటి ద్వారా ఉదారవాదము ఆవిర్భవించింది.

**ఉదారవాదము అర్థ వివరణ :-** 19వ శతాబ్ద ఆరంభంలో పశ్చిమ దేశాలలో బహుళ ప్రచారంలోకి వచ్చిన రాజనీతి సిద్ధాంతమే ఈ ఉదారవాదము. "ఇది వ్యక్తికి అధిక ప్రాధాన్యతనిచ్చి, పరిమాణాత్మకంగా మార్పురావాలని కోరుతుంది. హెచ్.జె. లాస్కీ, 'ఉదారవాదమును వర్ణించడం అంత సులభము కాదు. ఇది మానసిక ఆచరణే గాని, భౌతిక సిద్ధాంతం కాదని వివరించాడు." ఇది సరళమైన భావన కాబట్టి దీనికి నిర్ధిష్టమైన నిర్వచనము ఇవ్వలేము. ఈ క్రిందివి కొన్ని నిర్వచనాలు.

1. సార్టోరి ప్రకారం, "ఉదారవాదము వ్యక్తి స్వేచ్ఛ, న్యాయరక్షణ మరియు రాజ్యాంగబద్ధమైన రాజ్యమును సిద్ధాంతీకరించి, ఆచరించింది.
2. కొర్నెర్ ప్రకారం "ఉదారవాదము వ్యక్తి స్వేచ్ఛ, మానవ హక్కులు మరియు మానవ ఉల్లాసముతో ఆరంభమై, వాటి చుట్టే తిరిగేది".
3. ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ బ్రిటానికా, "ఉదారవాదమును, స్వతంత్ర సముపార్జనకు ప్రయత్నించే ఒక భావన, ఒక ప్రభుత్వ విధానము, సమాజాన్ని వ్యవస్థీకరించే సూత్రము మరియు వ్యక్తి – సమాజ జీవన విధానము". అని నిర్వచించినది.

**సిద్ధాంత వివరణ :-** ఉదారవాదము రాజ్యాంగ పద్ధతులలో మార్పును కోరుతుందే తప్ప, విప్లవ పద్ధతులలో మార్పులను అంగీకరించదు. ఇది సంస్కరణల సిద్ధాంతము. ఆర్థిక, సాంఘిక, రాజకీయ అంశాలతో సంస్కరణలను కోరుతుంది. దీనిని మూడు కోణాలలో అర్థం చేసికోవచ్చు అవి:

1. సామాజిక కోణంలో ఉదారవాదము లౌకిక వాదాన్ని సమర్ధిస్తుంది. అన్ని కోణాల సాంఘిక వివక్షతలను వ్యతిరేకిస్తుంది.

2. ఆర్థిక కోణంలో పెట్టుబడిదారి ఆర్థిక విధానాన్ని సమర్థిస్తూ, ఉత్పత్తి కారకాలు వ్యక్తి చేతిలో ఉండటము, అధిక లాభాలు పొందడం లాంటివి గుర్తించింది.

3. రాజకీయ కోణంలో ప్రజాస్వామ్య వ్యవస్థను, హక్కులను, భాద్యతాయుత ప్రభుత్వాన్ని, స్వేచ్ఛాయుత మరియు స్వతంత్ర న్యాయవ్యవస్థను సమర్థించింది.

మానవ వికాసానికి వ్యక్తి స్వేచ్ఛ, స్వయం నిర్ణయాధికారం కావాలని, ఉదారవాదము కోరుకుంటుంది. ఇది ప్రజాస్వామ్య సిద్ధాంతముగా రూపొందించబడినది. రాజ్యాంగబద్ధమైన, ప్రజాసమ్మతిపైన ఏర్పడే ప్రభుత్వానికి, సమన్యాయపాలనకు, అధికార వికేంద్రీకరణకు, స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలు మొదలగు వాటికి అధిక ప్రాధాన్యతనిస్తుంది.

**2. రాజ్యం అంతరిస్తుంది అనగానేమి వివరింపుము?**

**జ.** మార్క్స్ దృష్టిలో రాజ్యం వర్గసంస్థ. వర్గ సమాజంలో అది వర్గ సంస్థగా రూపొందుతుంది. రాజ్యం నిష్పాక్షికమైనది. ఏకపక్షముగా హింసించే దోపిడి సంస్థ. రాజ్యము ఎల్లపుడు ఆధిపత్య వర్గ చేతిలో ఉంటుంది. అది ధనిక వర్గ ప్రయోజనాలను కాపాడే సాధనముగా పనిచేస్తుంది. సామ్యవాద సమాజములో మొత్తం సామాజిక ప్రయోజనాలు రాజ్యానికుంటాయి. క్రమేపి అది కమ్యూనిస్టు వ్యవస్థగా మారుతుంది. దానిలో రాజ్యం తన ఆవశ్యకతను కోల్పోతుంది. చివరికి రాజ్యం అంతరించిపోతుంది.

ఆ విధంగా శ్రామిక నియంతృత్వం క్రింద వర్గరహిత లేక కమ్యూనిస్టు సమాజస్థాపన జరుగుతుంది. ఆ సమాజంలో రాజ్యం, ప్రభుత్వం, చట్టం అవసరముండదు. ప్రతి వ్యక్తి తన శక్తి కొలది పనిచేసి, అవసరం కొద్ది సంపదను అనుభవిస్తాడు.

**3. మార్క్సిజము ఆధునిక కాలానికి ఉపయోగపడుతుందా? వివరింపుము?**

**జ.** మార్క్సిజము, కారల్‌మార్క్స్ గురించి తెలియని వారెవరు లేరు. మార్క్సిజము ఒక తత్వములాగా ఆచరణ సిద్ధాంతములాగా, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్నతస్థానాన్ని ఆక్రమించుకొంది. అందులోని 'మానవతా దృక్పధం' జనాకర్షణను విశేషంగా పెంచింది.

**మార్క్సిజము – ఆవశ్యకత :–** మార్క్సిజము అంతర్జాతీయ ఉద్యమం అయినప్పటికిని, అందులో కొన్ని లోపాలు క్రింది విధంగా వివరించబడినవి.

1. రెండూ పరస్పర వ్యతిరేక వర్గాల మధ్య జరిగే నిరంతర వైరుధ్యాలతో మాత్రమే సమాజంలో మార్పులు సంభవించవు. చరిత్ర వర్గ సహకారము మరియు అభివృద్ధిని కూడా కలిగి ఉన్నది.

2. సంక్లిష్ట సమాజంలో భౌతిక కారకాలు మాత్రమే ప్రధాన పాత్ర పోషించలేవు. మానవునికి ఆహారము ముఖ్యమైనప్పటికీ, దానితో మాత్రమే జీవించలేడు.

3. మార్క్సిజము దేశభక్తిని, ప్రేమలాంటి సున్నిత విషయాలను గూర్చి సట్టించుకోదు.

4. రాజ్యమును గూర్చి మార్క్సిజము తప్పుగా అంచనావేసింది. ప్రస్తుత రాజ్యాలు అణగారిన ప్రజలకోసం ఆసరాగా పనిచేస్తున్నాయి. కాబట్టి రాజ్యము సంపన్న వర్గాల ప్రయోజనాలనే కాపాడుతుందనే వాదన సరియైనది కాదు.

5. మార్క్సిజము సమాజస్థాపన ఆచరణ సాధ్యము కాదు. కేంద్రీకరణ ధోరణి దీనికి ప్రధాన కారణము.

శ్రామిక నియంతృత్వము కమ్యూనిస్టు పార్టీ నియంతృత్వానికి, చివరికి వ్యక్తి నియంతృత్వానికి దారితీస్తుంది. ఉదా: రష్యాలో స్టాలిన్ శకం, చైనాలో మావోశకం, రష్యాలో గోర్బచేవ్ ప్రవేశపెట్టిన 'గ్లాస్ నో స్తక్' అనే సంస్కరణ ఉద్యమం మార్క్సిస్టు తిరోగమన ఉద్యమానికి తొలిమెట్టు.

1990 తరువాత రష్యాలోను, తరువాత మొత్తంలోను కమ్యూనిజం ప్రభావం తగ్గింది. అదే విధంగా చైనాలో కూడా ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎన్నో ఉదారవాద సంస్కరణలను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ప్రపంచ స్థాయిలో ఒకానొకప్పుడు ఉదారవాదానికి ప్రత్యామ్నాయంగా నిలిచిన మార్క్సిజం తన ఆవశ్యకతను కోల్పోయింది.

**4. గాంధీజీ పాశ్చాత్య నాగరికతా విమర్శకుడు అనే వాదాన్ని వివరింపుము?**

**జ. గాంధీజీ పాశ్చాత్య సంస్కృతికి వ్యతిరేకి :-** గాంధీ పాశ్చాత్య సంస్కృతిని వ్యతిరేకించాడు. పాశ్చాత్య సంస్కృతి భౌతికాంశాలపై కేంద్రీకరించడము వలన భౌతికేతర అంశాలను నాశనం చేస్తుంది. గాంధీజీ అభిప్రాయంలో, "పాశ్చాత్య మానవుడు హృదయము లేని శరీరము వంటివాడు," పాశ్చాత్య దేశాలలో కొనసాగుతున్న రాజ్యవ్యవస్థను గాంధీ వ్యతిరేకించి, 'రామ రాజ్యమును' ప్రతిపాదించాడు. పాశ్చాత్య రాజ్యాలలో అధికారం కేంద్రీకరించబడగా, రామరాజ్యములో గాంధీ అధికార వికేంద్రీకరణను ప్రతిపాదించాడు. భౌతికవాదము, పారిశ్రామీకీకరణ మరియు పెట్టుబడిదారి విధానాన్ని గాంధీ వ్యతిరేకించినను, స్వదేశీ విధానమును, కుటీర పరిశ్రమలను, రాజకీయ వికేంద్రీకరణను, ధర్మకర్తృత్వ సిద్ధాంతమును గాంధీ ప్రతిపాదించాడు.

పాశ్చాత్య రాజ్యాలు అధికారం పేరిట, ఆధిపత్యం పేరిట హింసను ప్రేరేపిస్తాయని, ఆత్మలోపించిన రాజ్యానికి - పాశ్చాత్య రాజ్యాలకు తేడా లేదని గాంధీజీ ఉద్దేశము. గాంధీజీ రాజకీయ, ఆర్థిక వికేంద్రీకరణ కొనసాగాలని వాదించాడు. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ జరిగి, గ్రామస్థాయిలో స్థానిక స్వపరిపాలన సంస్థలను నెలకొల్పాలని ప్రతిపాదించాడు.

**5. గాంధీజీ రామరాజ్య భావనను వివరింపుము?**

**జ.** గాంధీజీ స్వతంత్ర భారతదేశాన్ని 'రామరాజ్యముగా' తీర్చిదిద్దాలని కలలు కన్నాడు. తన రాజ్యములో ప్రజలంతా సుఖసంతోషాలతో, భోగ భాగ్యాలతో తులతూగాలని, శాంతిభద్రతలు నెలకొల్పబడాలని, ఆర్థిక, సాంఘిక, రాజకీయ న్యాయం ప్రజలందరికి ప్రతిపాదింపబడాలని, యావత్ సమాజం సర్వతో ముఖవికాసం సాధించగలగాలని గాంధీజీ ఆశించాడు. అందుకై అనేక ప్రతిపాదనలు చేశాడు. ముఖ్యంగా రామరాజ్యములో అధికార వికేంద్రీకరణతో గల రాజకీయాలను ప్రతిపాదించాడు. భౌతికవాదము, పారిశ్రామికీకరణ మరియు పెట్టుబడిదారి విధానాన్ని వ్యతిరేకించి, కుటీర పరిశ్రమలు మరియు ధర్మకర్తృత్వ సిద్ధాంతమును ప్రతిపాదించాడు.

**రాజ్యము - వికేంద్రీకరణ, కుటీర పరిశ్రమలు, ధర్మకర్తృత్వ సిద్ధాంతము :-**

గాంధీ ప్రధానంగా తాత్విక ఆరాచరవాది. అవసరం మేరకే రాజ్యం ఉండాలని గాంధీ అభీష్టం.

**1. వికేంద్రీకరణ :-** ప్రజాసమ్మతి, సామాజిక ఐక్యత, ఆధారంగా ఏర్పడే అహింసాయుత రాజ్యాన్ని గాంధీ కోరుకున్నాఅడు. అందులో రాజకీయ, ఆర్థిక వికేంద్రీకరణ జరగాలని గాంధీ ఆకాంక్ష రామరాజ్య నిర్మాణానికి అధికార వికేంద్రీకరణ తప్పనిసరి. వ్యక్తి స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారాలు పంపిణీ జరగాలని గాంధీజీ భావించాడు. అన్ని అధికారాలు క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఆరోహణ క్రమములో పంపిణీ జరగడమే అధికార వికేంద్రీకరణ.

**ఎ) రాజకీయ వికేంద్రీకరణ :-** గాంధీ ప్రకారం రాజకీయాధికారం వ్యక్తి కల్పించబడుతుంది. స్వరాజ్ ప్రకారం అధికారం వ్యక్తి నుండి గ్రామానికి, గ్రామం నుండి పై స్థాయిలో ఒక యూనిట్‌కు, చివరకు కేంద్ర ప్రభుత్వానికి విస్తరించబడుతుంది. పై స్థాయిలో ఉన్న ప్రభుత్వం క్రింది వాటిని సమన్వయపరచే విధులు నిర్వహిస్తుంది. వ్యక్తి చేయలేనిది గ్రామం చేస్తుంది. గ్రామం చేయలేనిది ప్రాంతీయ ప్రభుత్వం నిర్వహిస్తుంది. ప్రాంతీయ ప్రభుత్వాలు చేయలేనిది జాతీయ ప్రభుత్వం చేస్తుంది. ఆ విధంగా వ్యక్తి తనను తాను పాలించుకుంటూ ఇతరులకు ఆటంకం కలిగించకుండా ఉండుటే రామరాజ్య సారాంశము.

**బి) ఆర్థిక వికేంద్రీకరణ :-** ఆర్థికాధికారాలను కూడా వికేంద్రీకరించాలని గాంధీజీ ఉద్దేశము. గ్రామ స్థాయిలోనే కుటీర పరిశ్రమలు, చిన్న, చిన్న, వృత్తులు గ్రామ ఆర్థికాభివృద్ధికి, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి దోహదపడతాయి. గ్రామీణ ప్రాంతాలలోని చేతివృత్తులు, కుల వృత్తుల ద్వారా ఉత్పత్తిని పెంచితే, స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ ఏర్పడి, జాతీయ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని, గాంధీ దానికి 'స్వదేశీ' అని పేరు పెట్టారు.

**2. ధర్మకర్తృత్వము :-** భూస్వామ్యదారులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు వంటి సంపన్న వర్గాలవారు తమ వద్ద ఉన్న ఆస్థిని సమాజానికి ఉపయోగించాలి. ఆ విధంగా ఆస్థిని కలిగిన వారు దానిని సంరక్షించే సేవకులే గాని, యజమానులు కారు. ఈ మార్పువలన రామరాజ్య ఏర్పాటు సాధ్యమని గాంధీ ఉద్భోదించాడు.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. ఉదారవాదము అనగానేమి?**

**జ.** ఈ సిద్ధాంతం వ్యక్తికి అధిక ప్రాధాన్యతనిచ్చి, పరిమాణాత్మకంగా మార్పు రావాలని కోరుతుంది.

1)సార్టోరి ప్రకారం "ఉదారవాదము వ్యక్తి స్వేచ్ఛ, న్యాయరక్షణ మరియు రాజ్యాంగబద్ధమైన రాజ్యమును సిద్ధాంతీకరించి, ఆచరిస్తుంది.

2)కొర్నెర్ ప్రకారం "ఉదారవాదము వ్యక్తి స్వేచ్ఛ, మానవహక్కులు మరియు మానవ ఉల్లాసముతో ఆరంభమై, వాటి చుట్టే తిరిగేది".

**2. గతితార్కిక భౌతికవాదమును వివరింపుము?**

**జ.** సామాజిక మార్పులు ఎలా సంభవిస్తున్నాయో తెల్సుకోవడానికి గతితార్కిక భౌతికవాదము దోహదపడుతుంది. ఈ పద్ధతిలో భౌతిక కారకాలే సామాజిక మార్పునకు మూలమౌతాయి.

గతితార్కిక పద్ధతి రెండు పరస్పర విరుద్ధ శక్తుల నిరంతర చర్యలపై ఆధారపడి ఉంటుంది. ఇది వాదం, ప్రతివాదం మరియు సమన్వయవాదం, అనే రూపంలో ఉంటుంది. వాదము ప్రతిపాదనలను స్థిరపరుస్తుంది. ప్రతివాదము దానిని ఖండిస్తుంది. సమన్వయము వాటి మధ్య రాజీ కుదర్చడానికి చర్యలు తీసుకొంటుంది.

**3. చారిత్రక భౌతికవాదమును వివరింపుము?**

**జ.** హెగెల్ ప్రతిపాదించిన గతితార్కిక పద్ధతి ద్వారా సమాజాభివృద్ధిని వివరించడం చారిత్రక భౌతికవాద ప్రధాన లక్ష్యం. ఆర్థిక స్థితిగతులే చారిత్రక విషయాలను నిర్ణయిస్తాయి. వ్యక్తి మనుగడను, అతని ప్రవర్తనను, పురోగతిని నిర్ణయించేది అతని ఆర్థిక పరిస్థితులే. కావున ఆర్థిక శక్తుల అంతర్ చలనమే సమాజ చరిత్రను నిర్దేశిస్తాయని మార్క్స్ అభిప్రాయము.

**4. మిగులు విలువను వివరింపుము?**

**జ.** "విలువకు మూలం శ్రమ" అన్న రికార్డో సిద్ధాంత ఆధారంగా మార్క్స్ ఈ మిగులు విలువ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. సాధారణంగా ఉత్పాదకశక్తిలో శ్రామికులు చేసే శ్రమకు విలువ కట్టి, వారికివ్వబడే కూలిని తీసివేస్తే వచ్చేదే ఈ మిగులు విలువ. దీనిని యజమాని ఒక్కడే అనుభవిస్తున్నాడు. ఇది వాస్తవానికి పూర్తిగా శ్రామికునికే చెందాలని మార్క్స్ వాదన.

**5. వర్గపోరాటమును వివరింపుము?**

**జ.** కమ్యూనిస్టు సమాజస్థాపనకు వర్గపోరాటము తప్పనిసరి. ఆది నుంచి నేటి వరకు జరిగిన మానవ చరిత్ర అంతా రెండు వ్యతిరేక వర్గాల మధ్య జరిగిన వర్గపోరాట చరిత్రేనని మార్క్స్ ఉద్దేశము. వర్గసమాజంలో రెండు భిన్న వర్గాలుంటాయి. అవి 1) ధనిక వర్గము 2) పేద వర్గము. ఈ రెండు వర్గాలలో ఒకరు పీడించేవారుగా, మరొకరు

పీడితులుగా ఉంటారు. ఈ రెండు వర్గాల మధ్య నిర్విరామంగా పోరాటం జరుగుతూనే ఉంటుందని, అయితే ఎప్పుడు ఒకే వర్గం నియంత్రణ చేయలేదని మార్క్స్ భావన.

**6. శ్రామిక నియంతృత్వమును వివరింపుము?**

**జ.** పెట్టుబడిదారి సమాజము అంతరిస్తూ, సామ్యవాద సమాజము అవతరిస్తున్న సంధికాలంలో శ్రామిక నియంతృత్వము తప్పనిసరి. మార్క్స్ దృష్టిలో శ్రామిక నియంతృత్వము తాత్కాలికమైనది. అప్పుడే అవతరించిన సామ్యవాద వ్యవస్థ పెట్టుబడిదారి సమాజ లక్షణాలను కలిగి ఉంటుందని, ఆ లక్షణాలను అంతరింపచేయుటకు మాత్రమే శ్రామిక నియంతృత్వం తాత్కాలిక సర్దుబాటు. సామ్యవాద వ్యవస్థ సంపూర్ణంగా సంతరించుకున్న తరువాత శ్రామిక నియంతృత్వ ఆవశ్యకత ఉండదు.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము.**

1. విజ్ఞాతాయుగము నైతిక లక్ష్యాలను ........................ సత్యముగా ఆమోదించుటను వ్యతిరేకించినది (సంపూర్ణ)
2. ఫ్రెంచ్ విప్లవము ........................ సమావత్వము మరియు సౌభాతృత్వమును ముఖ్య రాజకీయ విలువలుగా ప్రకటించినది. (స్వేచ్ఛ)
3. 17 మరియు 18వ శతాబ్దపు ........................ను ఋణాత్మక ఉదాహరణ పిలుస్తారు (ఉదారవాదము)
4. మాకైవర్ ఉదారవాదము రెండు ముఖ్య లక్షణాలు కల్గి ఉంది. అవి ప్రజాస్వామ్యము మరియు ................. (వ్యక్తి శ్రేయోవాదము)
5. ఉదారవాదము ........................ ఆర్థిక విధానాన్ని సమర్థిస్తుంది. (పెట్టుబడిదారి)
6. ఉదారవాదము సమర్థించిన సంక్షేమ రాజ్యాన్ని ............ రాజ్యము అని కూడా పిలుస్తారు (సాంఘీక సేవ)
7. ఉదారవాదము ........................ వర్గము యొక్క రాజకీయ తత్వము (పెట్టుబడిదారి)
8. ........................ నకు ప్రతిచర్యగా ఆవిర్భవించినదే మార్క్సిజము. (పెట్టుబడిదారి విధానము)
9. మార్క్సిజము ........................ వర్గము యొక్క రాజకీయ తత్వముగా పరిగణించబడనది (శ్రామిక వర్గము)
10. మార్క్సిస్టుల ప్రకారము ........................ కారకాలు వ్యక్తిగత / సామాజిక జీవనములో నిర్ణయాత్మకమైనది (భౌతిక)
11. మార్క్సిస్లుల ప్రకారము ఉత్పత్తి సంబంధాలు ........................ శక్తుల ఆవిర్భావానికి దారితీస్తుంది (ఉత్పత్తి శక్తులు)
12. సామ్యవాద సమాజ సారాంశము ఏమనగా ఎవరి శక్తిని బట్టి వారిని పని, ఎవరి ........................ ను బట్టి వారికి తిండి. (పని)
13. మార్క్స్ ప్రకారము విప్లవాలు చరిత్రలో ఒక ........................ (సాధనములు)

# 5

# రాజ్యాంగ పీఠిక - భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలు

భారత రాజ్యాంగము రాజ్యాంగ నిర్మాణ సభచే రూపొందించబడింది. రాజ్యాంగ నిర్మాణ సభ (రాజ్యాంగ పరిషత్) పరోక్షంగా ఎన్నికైన సభ. పాలకులకు ప్రజాస్వామ్యం పట్ల అంకితభావం ఉండాలనే దృష్టితో రాజ్యాంగపరిషత్ కొన్ని ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచింది. భారత ప్రజలందరకు న్యాయము, సమానత్వం మరియు స్వేచ్ఛలకు రక్షణ కల్పించటమే వాటి ధ్యేయం. భారత దేశాన్ని సర్వసత్తాక, ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్యముగా కూడా రాజ్యాంగం ప్రకటించింది.

భారత రాజ్యాంగం పీఠికతో ప్రారంభమయినది. పీఠికలో రాజ్యాంగ లక్ష్యాలు, ఆదర్శాలు మరియు రాజ్యాంగ మౌలిక సూత్రాలు పొందుపరుచబడినవి. పీఠిక రాజ్యాంగ మూల తత్వాన్ని వివరించింది. పీఠిక రాజ్యాంగ లక్ష్యాలకు మూలమైతే, రాజ్యాంగ విశిష్ట లక్షణాలు దాని లక్ష్యాల నుండి పరిణామం చెందాయి.

**లక్ష్యాలు (Objectives):**

1. దేశ మౌలిక శాసనమయిన రాజ్యాంగంను గూర్చి, దాని ప్రాముఖ్యతను గూర్చి తెలుసుకొంటారు;
2. రాజ్యాంగ నిర్మాణ సభను గూర్చి, రాజ్యాంగ ముసాయిదా సంఘం (రచన సంఘం) పాత్రను గురించి మరియు రాజ్యాంగ పరిషత్ ఆశయాల గురించి వివరించడం;
3. రాజ్యాంగ పీఠికను మరియు దాని ఆవశ్యకతను స్పష్టముగా వివరించడం;
4. భారత రాజ్యాంగ మౌలిక లక్షణాలను గురించి తెలుసుకోవడం;
5. లిఖిత, అలిఖిత మరియు ధృఢ, అదృఢ రాజ్యాంగాల మధ్య గల భేదాలను తెలుసుకోవడం;
6. ప్రాథమిక హక్కుల పట్ల, ప్రాథమిక విధుల పట్ల మరియు ఆదేశ సూత్రాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం;
7. మన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలతో పోల్చి చూసి భారత రాజ్యాంగంలోని ప్రత్యేక లక్షణాలను గుర్తించడం.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలను వివరించండి?**

**జ.** కాబినెట్ మిషన్ సూచనల మేరకు 1946లో ఏర్పాటైన రాజ్యాంగపరిషత్ రాజ్యాంగ నిర్మాణానికి పూనుకొన్నది. అందులో ప్రఖ్యాతి గడించిన నాయకులు జవహర్‌లాల్ నెహ్రూ, డా॥ రాజేంద్రప్రసాద్, సర్దార్ వల్లబాయ్‌పటేల్, డా. అంబేద్కర్ మొదలగువారు సభ్యులు డా॥ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ పరిషత్‌కు అధ్యక్షుడిగాను, బి.ఎన్. రావ్ రాజ్యాంగ పరిషత్‌కు న్యాయసలహాదారుడిగాను, డా॥ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా సంఘానికి అధ్యక్షుడిగాను వ్యవహరించారు. రాజ్యాంగ పరిషత్ 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు అవిరళకృషి చేసి 1949, నవంబర్ 26న, నవభారత

రాజ్యాంగ చట్టాన్ని ఆమోదించినది. అటు తరువాత 2 నెలల వ్యవధిలో 1950, జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినది.

**1. లిఖిత రాజ్యాంగము:–** భారత రాజ్యాంగము ప్రధానముగా లిఖిత రాజ్యాంగము. ఇది ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలోకెల్లా సుదీర్ఘమైనది మరియు వివరణాత్మకమైనది. ఇందులో రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాలు, ఆదర్శాలు వివరించబడినవి. ఇది రాజ్యాంగపరిషత్‌చే రూపొందించబడి, పత్రరూపాన తయారుచేయబడి, నిర్దిష్టమైన తేదిన అమలులోకి వచ్చినది. భారత రాజ్యాంగంలో ప్రారంభంలో 8 షెడ్యూల్స్, 395 నిబంధనలుండేవి.

**2. ధృఢ–అధృడ రాజ్యాల సమ్మేళనము :–** భారత రాజ్యాంగము దృఢ – అధృడ రాజ్యాంగాల సమ్మేళనము. భారత రాజ్యాంగమును మూడు పద్దతులలో సవరిస్తారు. అందులో మొదటిది అధృఢంగాను, రెండు, మూడు పద్ధతులు ధృఢంగాను ఉండును. అవి:

1. మొదటి పద్దతిలో కొన్ని రాజ్యాంగ నిబంధనలను పార్లమెంటు ఉభయ సభలు హాజరై, ఓటు చేసిన వారిలో సాధారణ మెజార్టీతో రాజ్యాంగాన్ని సవరిస్తారు. ఉదా: రాష్ట్రాల పేర్లు మార్పు, రాష్ట్రాల సరిహద్దులను మార్చుట. అయితే ఈ ప్రక్రియ అంతా బిల్లు రాష్ట్రపతి దగ్గరకు వెళ్ళబోయే ముందు జరగాలి.
2. రెండవ పద్దతిలో సవరణకు పార్లమెంటులో ప్రత్యేకమైన మెజార్టీ అవసరము. ఉదా: ప్రాధమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, పౌరసత్వం వంటి మొదలగు అంశాలను సవరించుటకు పార్లమెంటు ఉభయసభలలో 2/3 వంతు మెజార్టీ అవసరము.
3. రాష్ట్రపతి ఎన్నిక, అధికారాలు, సుప్రీంకోర్టు నిర్మాణం, అధికారాలు మొదలగు వాటిని సవరించుటకు లోక్‌సభ, రాజ్యసభలు విడివిడిగా 2/3 వంతు మెజార్టీతో సవరణా బిల్లును ఆమోదించిన తరువాత, ఆ సవరణ బిల్లుకు 50 శాతం శాసనసభల ఆమోదం అవసరం.

**3. ఏకకేంద్ర లక్షణాలున్న సమాఖ్య వ్యవస్థ :–** భారతదేశంలో ఏకకేంద్ర లక్షణాలతో కూడిన సమాఖ్య వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. దేశం క్లిష్టపరిస్థితులలో ఏకకేంద్ర రాజ్యములాగ, సాధారణ సరిస్థితులలో సమాఖ్య రాజ్యములాగ ఉంటుంది.

సమాఖ్యవ్యవస్థకు రాజ్యాంగ ఔన్నత్యం, సవతంత్ర్య ప్రతిపత్తి కలిగిన న్యాయశాఖ తప్పనిసరి. అందువల్లనే భారత రాజ్యాంగ పరిరక్షణకై 1. లిఖిత రాజ్యాంగము 2. అధికార విభజన, 3. రెండు ప్రభుత్వాలు, 4. స్వతంత్ర్య న్యాయశాక ఏర్పాటుచేయబడినవి.

భారతదేశం సమాఖ్య రాజ్యమైనప్పటికిని పరిపాలన, శాసన, ఆర్థిక, న్యాయాధికారాలు కేంద్రానికే ఎక్కువగా కేటాయించబడినవి. అధికారాల విభజనలో కూడా కేంద్రానికే ఎక్కువ అధికారాలు కల్పించబడినవి. అదే విధంగా రాష్ట్ర ప్రధాన కార్యనిర్వాహకుడైన గవర్నర్‌ను కేంద్రమే నియమిస్తుంది. ఏకీకృత న్యాయవ్యవస్థ, ఒకే పౌరసత్వం వంటి మొదలగు అంశాలు మన సమాఖ్యలో ఏకకేంద్ర ప్రభుత్వ స్వభావాన్ని సూచిస్తున్నాయి.

**4. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం :–** బ్రిటన్‌లోవలే భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలులో ఉంది. అయితే ఇక్కడ అది కేంద్ర, రాష్ట్రస్థాయిలలో పనిచేస్తుంది. పార్లమెంటరీ ప్రభుత్వంలో శాసన, కార్యనిర్వాహక శాఖల మధ్య సన్నిహిత సంబంధం ఉంటుంది. కార్యనిర్వహకశాఖ శాసనశాఖ నుండి ఎంపికయ్యి, తిరిగి శాసన సభకే బాధ్యత వహిస్తుంది. దేశాధ్యక్షుడు నామమాత్రంగా ఉండి, వాస్తవాధికారాలను ప్రధాన మంత్రి నాయకత్వాన గల మంత్రిమండలి చెలాయిస్తుంది. కావున రాష్ట్రపతి రాజ్యాంగబద్ధమైన కార్యనిర్వాహకుడిగా వ్యవహరిస్తాడు. వాస్తవంలో ప్రధానమంత్రి నాయకత్వాన గల మంత్రిమండలే వాస్తవాధికారాలను చెలాయిస్తుంది. ఇదే పరిస్థితి రాష్ట్రాలలో కూడా అమలులో ఉంటుంది.

**5. ప్రాథమిక హక్కులు :-** ప్రతిపౌరుడు ఉత్తమ జీవనానికి కొన్ని హక్కులను అనుభవించాలి. భారత రాజ్యాంగము కూడా పౌరులు రాజకీయ ప్రజాస్వామ్య జీవితాన్ని గడుపుటకు కొన్ని ప్రాథమిక హక్కులను ప్రసాదించినది. ఈ హక్కులు ప్రస్తుతము ఆరు. అవి 1) సమానత్వపు హక్కు 2) వ్యక్తి స్వాతంత్ర్యాల హక్కు 3) దోపిడిని నిరోధించే హక్కు 4) మత స్వాతంత్ర్యపు హక్కు 5) విద్యా సాంస్కృతిక హక్కు 6) రాజ్యాంగ పరిరక్షణ హక్కు ప్రాథమిక హక్కులు న్యాయసమ్మతమైనవి. వీటికి న్యాయస్థానాల రక్షణ కలదు. ప్రాథమిక హక్కులకు ఎవరి వలనైన భంగము వాటిల్లితే, ఉన్నత న్యాయస్థానాల ద్వారా వాటిని పరిరక్షించుకోవచ్చును.

**6. ప్రాథమిక విధులు :-** 42వ, రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగములోని IVA భాగంలో 51A నిబంధన క్రింద 10 ప్రాథమిక విధులు రాజ్యాంగములో పొందుపరచబడినవి. అవి:

1. భారత రాజ్యాంగాన్ని, జాతీయ పథకాన్ని, జాతీయ గీతాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలి.
2. స్వతంత్ర పోరాట ఆశయాల సాధనకు ప్రతి పౌరుడు కృషిచేయలి.
3. భారతదేశం యెక్క సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడవలె మొదలగునవి.

వీటికి న్యాయస్థానాల రక్షణ లేదు.

రాజ్యాంగం ఒక వైపున ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పిస్తూనే మరోవైపున పౌరుడు నెరవేర్చవలసిన బాధ్యతలను సూచించడం జరిగింది.

**7. ఆదేశిక సూత్రాలు :-** భారతదేశంలో కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం ఇచ్చిన ఆదేశాలే. ఈ ఆదేశిక సూత్రాలు. ఇవి ప్రజల ఆర్థిక ప్రజాస్వామ్య జీవనానికి తోడ్పడతాయి. ప్రజలకు ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని కల్పించేందుకు దేశాన్ని సంక్షేమ రాజ్యముగా తీర్చిదిద్దడానికి ఇవి తోడ్పడతాయి. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని శాసన రూపంలో అమలుపరచవలసి ఉంటుంది. వీటికి న్యాయస్థానాల రక్షణ లేదు.

**ఈ క్రిందివి కొన్ని ముఖ్యమైన ఆదేశిక సూత్రాలు :** 1) ప్రజలందరికి జీవనోపాధిని కల్పించుట, 2) జాతీయ సంపదకు ప్రజలందరి మధ్య న్యాయసమ్మతంగా పంపిణీచేయుట 3) పనికి తగిన వేతనాన్ని కల్పించుట మొదలగునవి.

**8. ఏకీకృత న్యాయవ్యవస్థ :-** భారతదేశంలో ఏకీకృత న్యాయవ్యవస్థ ఏర్పాటుచేయబడింది. న్యాయవ్యవస్థలో సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం కాగా, దానికి దిగువ స్థాయిలో హైకోర్టులు ఏర్పాటుచేయబడ్డాయి. హైకోర్టులు దిగువ కోర్టులను నియంత్రణ చేస్తూ, పర్యవేక్షిస్తుంటాయి. ఈ విధంగా భారత న్యాయవ్యవస్థ పిరమిడ్‌ను పోలి ఉంటుంది.

**9. స్వతంత్ర న్యాయ స్థానము :-** భారత న్యాయవ్యవస్థ స్వతంత్రమైనది మరియు నిష్పాక్షితమైనది. మన న్యాయవ్యవస్థ శాసన, కార్యనిర్వాహక శాఖల నుండి వేరుచేయబడి, స్వతంత్రంగా అధికార, విధాలను నిర్వహిస్తుంది. న్యాయమూర్తులు వారికున్న ప్రతిభ, అర్హతల ఆధారంగా నియమించబడతారు. వారి తొలగాంపు కూడ అంత సులభము కాదు.

**10. ఒకే పౌరసత్వం :-** సహజంగా సమాఖ్య రాజ్యాలలో (అమెరికాలో వలె) పౌరులకు ద్వంద్వ పౌరసత్వం ఇవ్వబడుతుంది. కాని భారత రాజ్యాంగం మాత్రం పౌరులకు ఒకే పౌరసత్వాన్ని ప్రసాదించినది. దీని ప్రకారం జన్మస్థలం, పుట్టుకతో సంబంధం లేకుండా ఎక్కడ నివసించినా భారతీయుడుగానే పరిగణించబడతారు. ఎక్కడ నివసించినా ప్రభుత్వోద్యోగం సంపాదించుకోవచ్చు. అదే విధంగా హక్కులను కూడా సమానంగా అనుభవిస్తారు.

**11. సార్వత్రిక వయోజన ఓటింగు హక్కు :-** భారత ప్రజాస్వామ్యం 'ఒక పౌరునికి ఒక ఓటు' అనే ప్రాథమిక సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. కుల, మత, జాతి, స్త్రీ, పురుష, భేదం లేకుండా 18 సంవత్సరాల వయస్సు నిండిన పౌరులందరికి ఓటు హక్కును రాజ్యాంగం ప్రసాదించినది. ఈ వయోజన ఓటు హక్కు ద్వారా రాజ్యాంగం దేశంలో రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి ప్రయత్నించింది.

**12. అత్యవసర పరిస్థితి నిబంధనలు :-** రాజ్యాంగ నిర్మాతలు భవిష్యతులో దేశంలో ప్రభుత్వం పనిచేయలేని పరిస్థితులు

ఉండవచ్చునని ముందుగానే ఊహించారు. అట్టి పరిస్థితులను ఎదుర్కొని చక్కదిద్దడానికి రాష్ట్రపతికి అత్యవసరాధికారాలను కల్పించడం జరిగింది. ఇవి మూడు భాగాలు.

1) యుద్ధ పరిస్థితులలో, విదేశీ దాడి సమయంలో, అంతర్గతంగా దాడి జరిగినపుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని విధించవచ్చు.

2. ఏ రాష్ట్రములోనైనా రాజ్యాంగ యంత్రాంగం విఫలమైనపుడు రాష్ట్రపతి పాలన విధించవచ్చును.

3. ఆర్థిక అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు రాష్ట్రపతిపాలన ఏర్పాటు చేయవచ్చు.

**2. భారతదేశం "సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యము" వివరింపుము?**

**జ.** రాజ్యాంగ పీఠిక రాజ్యాంగ నిర్మాతల ఆశయాలకనుగుణంగా రాజ్య స్వభావాన్ని గూర్చి వివరించినది. 42వ, రాజ్యాంగ సవరణ తర్వాత "భారతదేశం సర్వాసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యము" గా అభివర్ణించబడినది.

**1. సర్వసత్తాక :–** రాజ్యాంగం ప్రకారం చట్టం ప్రజలందరిపట్ల సమానత్వాన్ని పాటిస్తుంది. చట్టపరమైన రక్షణలు అందరికి సమానంగా వర్తిస్తాయి.

**2. సామ్యవాదం :–** 42వ, రాజ్యాంగ సవరణ ద్వారా పీఠికకు 'సామ్యవాద' లౌకిక అనే పదాలను చేర్చారు. దేశంలో ఆర్థిక ప్రణాళికలలో సోషలిస్టు సిద్ధాంతాలను అమలుచేసేందుకే రాజ్యాంగంలో ఈ పదం చేర్చబడింది. సామ్యవాదం ప్రధానంగా 'ఆర్థిక అసమానతలను తొలగించడం, ప్రజలందరికీ ప్రాథమిక అవసరాలను కల్పించడం, పనికి తగిన వేతనాన్ని కల్పించడం, మొదలైన ఆర్థికపరమైన ఆదర్శాల సాధనకు కట్టుబడి ఉంది. ఈ మేరకు దేశంలో ఆర్థిక సమానత్వాన్ని, సాంఘిక న్యాయాన్ని సాధించేందుకు రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలు పొందుపరచబడ్డాయి.

**3. లౌకికవాదం :–** భారతదేశపు లౌకిక విధానాన్ని గూర్చి ఈ విధంగా చెప్పబడింది. భారతదేశం మత సంబంధమైన రాజ్యముకాదు. మత వ్యతిరేక రాజ్యము కూడా కాదు. అట్లాగని దేశంలో మతాలు లేవని కాదు. అనేక మతాలున్నా, దేశానికి అధికారికంగా మతం ఏదీ లేదు. దేశ రాజకీయాలలో మత ప్రసక్తి ఏమీ ఉండదు. పరిపాలన అన్ని మతాలకు అనుగుణంగా జరుగుతుంది. లౌకిక వ్యవస్థలో రెండు ప్రధానాంశాలు ఇమిడి ఉన్నాయి.

1) ప్రతి వ్యక్తి తనకు ఇష్టం వచ్చిన మతాన్ని స్వీకరించి, ప్రచారంచేసుకోవచ్చును.

2) ప్రభుత్వం కూడా మత ప్రాతిపదికపై వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య ఏలాంటి విచక్షణ చూపదు.

**4. ప్రజాస్వామ్య వ్యవస్థ :–** భారత రాజ్యాంగం భారత ప్రజలకే చెందుతుంది. రాజ్యాంగ పరిషత్తులో ఆమోదించి, శాసనముగా రూపొందించుకొన్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. అని పీఠిక చివరి వాక్యం నుంచే దేశంలో ప్రజాస్వామ్యసూత్రాలు ఆవిర్భవించాయి. ప్రజాస్వామ్యం ప్రజల వలన, ప్రజలచేత, ప్రజలకొరకు నడుపబడే ప్రభుత్వం. ఇది ప్రజలచే ఎన్నుకోబడి, పాలనకు సంబంధించి ప్రజలకే జవాబుదారి వహిస్తుంది. వయోజన ఓటుహక్కు, ప్రాథమిక హక్కులు, బాధ్యతాయుత ప్రభుత్వం వంటి అంశాలు మన ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నాయి.

**5. గణతంత్ర రాజ్యము :–** పీఠిక భారతదేశాన్ని "గణతంత్ర రాజ్యమని" ప్రకటించింది. దీనిననుసరించి, దేశాధ్యక్షుడైన రాష్ట్రపతి (బ్రిటీష్ రాజువలె వంశపారంపర్యంగా అధికారంలోకి రాక) ప్రజలచే పరోక్షముగా ఎన్నుకోబడుతున్నారు. స్వదేశీ సంస్థానాలు కూడా భారత్‌లో విలీనమైనందువలన రాజరికపు హక్కు రద్దుచేయబడినది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. భారత రాజ్యాంగం పరిషత్ నిర్మాణమును, పనితీరును వివరింపుము?**

**జ.** రాజ్యాంగం దేశానికి మౌలిక శాసనము. ఇది రాజ్యాంగ నిర్మాణసభచే రూపొందించబడి ఆమోదించబడుతుంది.

**రాజ్యాంగ పరిషత్ నిర్మాణము :–** స్వతంత్ర భారతదేశానికి 'రాజకీయ సంవిధానాన్ని' నిర్ణయించే భారత రాజ్యాంగము రాజ్యాంగ నిర్మాణ సభచే రూపొందించబడినది. కాబినెట్‌మిషన్ సూచనల మేరకు రాజ్యాంగ పరిషత్ 1946 లో ఏర్పాటుచేయబడింది. రాజ్యాంగ పరిషత్ సభ్యులు పరోక్షంగా, రాష్ట్ర శాసనసభలచే ఎన్నుకోబడినారు. అనగా శాసనసభ్యులు ఓటర్లుగా వ్యవహరించారు. వీరితోపాటు కొందరు సభ్యులు స్వదేశీ సంస్థానాధీశులచే నియమించబడినారు. రాజ్యాంగ పరిషత్ మొత్తం సభ్యుల సంఖ్య 389. దేశానికి స్వాతంత్ర్యాన్ని ప్రకటించడంతో రాజ్యాంగ పరిషత్ సంపూర్ణ సార్వభౌమాధికార సంస్థగా అవతరించింది.

**రాజ్యాంగ పరిషత్ పనితీరు :–** రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు రాజ్యాంగ నిర్మాణ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు. డా॥ రాజేంద్రప్రసాద్‌ను రాజ్యాంగపరిషత్ అధ్యక్షుడిగా ఎన్నుకోబడినారు. బి.యన్.రావ్ రాజ్యాంగ పరిషత్‌కు న్యాయసలహాదారుడిగా వ్యవహరించారు. రాజ్యాంగ నిర్మాణసభలో పెద్దసంఖ్యలో ఏర్పాటైన కమిటీలు, ఉపకమిటీల సహాయంతో రాజ్యాంగ నిర్మాణం చేయబడింది. ఆ కమిటీలు రెండు రకాలు అవి: 1) రాజ్యాంగ నిర్ణయాలకు సంబంధించిన కమిటీలు 2) కొన్ని ముఖ్యమైన అంశాలకు సంబంధించిన కమిటీలు.

వీటితోపాటు సభ వెలుపల నుండి సలహాలిచ్చేందుకుగాను ఒక సలహా కమిటీ కూడా ఏర్పాటయింది. కమిటీలలో ముఖ్యమైనది డ్రాఫ్టింగ్ కమిటీ. డా॥ బి.ఆర్. అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీకి అధ్యక్షులుగా వ్యవహరించారు. డ్రాఫ్టింగ్ లేదా ముసాయిదా కమిటీ ప్రధాన ధ్యేయం 'రాజ్యాంగ రచన చేయడమే', (రాజ్యాంగ ముసాయిదా చేసిన ముఖ్య వ్యక్తి యస్. యన్. ముఖర్జీ) రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియను శాసననిర్మాణ ప్రక్రియగా చేపట్టి, శాసన రూపంలో రాజ్యాంగ పరిషత్ దానిని ఆమోదించినది. మొత్తం మీద రాజ్యాంగ నిర్మాణం కోసం 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల సమయం పట్టింది.

**2. భారత రాజ్యాంగ లక్ష్యాలను వివరింపుము?**

**జ.** భారతదేశంలో బ్రిటీష్ వారి పాలన 1947 లో అంతమయింది. స్వేచ్ఛాయుత జాతిగా అవతరించిన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించుటకు రాజ్యాంగ నిర్మాణసభ ఏర్పాటైంది. డా॥ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగపరిషత్‌కు అధ్యక్షులుగా వ్యవహరించారు. రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియకు 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు సమయం పట్టింది. రాజ్యాంగ నిర్మాతలు భారత ప్రజల ఆకాంక్షల సాధనకు, దేశ సమగ్రతకు, సమైక్యతకు, ప్రజాస్వామ్య ప్రాతిపదికన నూతన సమాజ ఏర్పాటుకు కృషిచేయదలచారు. భారత రాజ్యాంగము రాజ్యాంగ పీఠికతో ప్రారంభమయింది. పీఠిక రాజ్యాంగ మూలతత్వాన్ని, లక్ష్యాలను ఆదర్శాలను వివరించింది. వాటిని సాధించుట పాలకుల ఆశయము.

**రాజ్యాంగ లక్ష్యాలు :–** రాజ్యాంగపరిషత్ మొదటి సమావేశంలోనే 1946, డిశంబర్ 17న జవహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాల, ఆశయాల తీర్మనం సభ్యులందరి ఆమోదం పొందింది లక్ష్యాల తీర్మానమే పీఠిక మూలము. ఈ క్రిందివి భారత రాజ్యాంగ లక్ష్యాలు.

1. భారతదేశాన్ని సంపూర్ణ, స్వాతంత్ర్య, గణతంత్ర రాజ్యముగా ఏర్పాటుచేయడం.
2. రాజ్యాధికారం ప్రజలందరికి చెందే విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రవేశపెట్టడం.
3. భారత ప్రజలందరికి ప్రాథమిక హక్కులను ప్రసాదించడం.
4. దేశంలోని మత ప్రాతిపదికన అల్పసంఖ్యాక వర్గాలైన ముస్లిం, క్రిష్టియన్, సిక్కు వర్గాలకు రాజ్యాంగపరంగా కొన్ని ప్రత్యేక రక్షణలు కల్పించుట.
5. దేశ సమగ్రతకు, సమైక్యతకు మరియు సార్వభౌమాధికారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించుట
6. ప్రపంచ శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయుట మొదలగునవి.

ఈ లక్ష్యాల సాధనకై రాజ్యాంగ పరిషత్ 1949, నవంబర్, 26 నాటికి రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియను

పూర్తిచేసినప్పటికిని, రెండు మాసాల వ్యవధిలో భారత రాజ్యాంగ 1950 జనవరి 26వ తేదీన అమలులోకి వచ్చినది.

**3. భారత రాజ్యాంగ పీఠిక లేక ప్రవేశిక – ప్రాధాన్యతను వివరింపుము?**

**జ.** భారత రాజ్యాంగము పీఠికతో ప్రారంభమవుతుంది. ఇది రాజ్యాంగ మూలతత్వాన్ని వివరిస్తుంది. నెహ్రూ ప్రతిపాదించిన లక్ష్యాల, ఆశయాల తీర్మానం పీఠికకు ప్రాతిపదిక అయ్యింది. ఇది ప్రధానంగా ఒక పాఠ్య గ్రంథానికి 'ఉపోద్ఘాతం' వంటిది.

పీఠిక రాజ్యాంగంలోని అంశాలలోని భాగంగానే గాక, రాజ్యాంగ ఆశయాలు, లక్ష్యాలను వివరించేందుకు కూడా రూపొందించారు. ఆ విధంగా పీఠిక రాజ్యాంగానికి మార్గదర్శకమైనది. భారత రాజ్యాంగం పీఠిక ఈ క్రింది విధంగా ఉంది.

**భారత రాజ్యాంగం – పీఠిక :–** "భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా రూపొందించుకొనుటకు,

పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసాన్ని ప్రకటించడంలో స్వేచ్ఛా ధర్మాన్ని, ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోను, అవకాశాల్లోను సమానత్వాన్ని చేకూర్చడానికి,

వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి, 1949 నవంబర్ 26వ తేదీన మా రాజ్యాంగ పరిషత్తులో ఆమోదించి, శాసనముగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము".

(1976 లో చేయబడిన 42వ, రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికకు సామ్యవాద, లౌకిక, సమగ్రత పదాలు చేర్చబడినవి).

**ప్రాధాన్యత :–** పీఠిక రాజ్యాంగ లక్ష్యాలను గూర్చి క్లుప్తంగా రెండు విధాలుగా వివరిస్తుంది. 1) ప్రభుత్వ నిర్మాణాన్ని గూర్చి, 2) స్వతంత్ర భారతదేశంలో సాధించాల్సిన ఆదర్శాలను గూర్చి. కాబట్టి పీఠిక రాజ్యాంగానికి మూలమైంది. పీఠికలో ఆశయాలు లక్ష్యాలు ఈ విధంగా పొందుపరచబడ్డాయి.

1. భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా వర్ణించింది.
2. భారత ప్రజలందరికి సంబంధించి:
   - ఎ) సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయము.
   - బి) ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసాన్ని ప్రకటించడంలో స్వేచ్ఛా ధర్మాన్ని, మత విశ్వాసాలలో, ఆరాధనలో స్వాతంత్ర్యాన్ని,
   - సి) అంతస్తుల్లోను, అవకాశాలలోను సమానత్వాన్ని
   - డి) వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకొనే అవకాశము.

**4. భారత రాజ్యాంగంలోని 'న్యాయము, స్వేచ్ఛ, సమానత్వ' ఆదర్శాలను వివరింపుము?**

**జ.** స్వాతంత్ర్యోద్యమ ధ్యేయం బ్రిటీష్ వారిని ఈ దేశం నుండి వెళ్ళగొట్టడమే కాకుండా, బ్రిటీష్ పాలనలో కోల్పోయిన హోదాను తిరిగి పునరుద్ధరించడం, పేదరికాన్ని నిర్మూలించడం, అన్ని రకాల దోపిడీని అంతమొందించడం. దేశంలోని ప్రజలందరికీ న్యాయము, స్వేచ్ఛ, సమానత్వాలను అనుభవించే అవకాశాలను, ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరచాలని రాజ్యాంగ నిర్మాతల ఆశయము.

**న్యాయము :–** దేశంలోని ప్రజలందరికీ ప్రాథమిక హక్కులైన తిండి, బట్ట, ఇల్లు. పాలనా యంత్రాంగంలో భాగస్వామ్యం మరియు స్త్రీ పురుషులందరికి సమాన హోదా కల్పించాలని న్యాయం హామీ ఇస్తుంది. అదే విధంగా ఆర్థిక, సాంఘిక,

రాజకీయ న్యాయాలను గూర్చి పీఠిక వివరించింది. వీటితో పాటు రాజకీయ న్యాయంలో భాగంగా పౌరులందరికి వయోజన ఓటు హక్కును కల్పించే విషయాన్ని గురించి, ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని గూర్చి కూడా రాజ్యాంగంలో వివరించబడింది.

**స్వేచ్ఛ :-** దేశంలో నిజమైన ప్రజాస్వామ్య స్థాపన కోసం, ప్రజలు స్వేచ్ఛాయుత, నాగరిక జీవనాన్ని గడపటం కోసం, ఆలోచన, భావప్రకటనకు సంబంధించి అనేక స్వేచ్ఛలు పీఠికలో పొందుపరచబడ్డాయి. ప్రాథమిక హక్కుల ద్వారా వీటికి రాజ్యాంగబద్ధమైన రక్షణ కూడా కల్పించబడినది. అయితే వ్యక్తి తన అవసరాలను తీర్చుకొనే స్వేచ్ఛకు మాత్రం హామీ ఇవ్వబడలేదు.

**సమానత్వం :-** అసమానతలను రూపుమాపకుండా వ్యక్తుల మధ్య సమానత్వాన్ని సాధించలేము. రాజ్యాంగం ప్రకారం పాలకులు, పాలితులు అనే భావనపై ఏర్పడే అసమానతలు, కుల, స్త్రీ, పురుష ప్రాతిపదికలపై ఏర్పడే అసమానతలు రూపుమాపబడాలి. భారత ప్రజలందరు సమానంగా పరిగణించబడాలి. కుల, మత, జాతి, పుట్టుక స్త్రీ, పురుష ప్రాతిపదికలుగా ప్రభుత్వం వ్యక్తుల మధ్య ఎలాంటి విచక్షణ చూపరాదు. చట్టం అందరికి సమాన రక్షణ కల్పించాలి. ఆర్థిక, సాంఘిక పరిస్థితులతో సంబంధం లేకుండా వ్యక్తులు తమ సామర్థ్యాన్ని పెంపొందించు కోవడానికి, ఉత్తమ జీవనాన్ని గడపడానికి అవసరమైన పరిస్థితులను ప్రభుత్వం కల్పించాలి.

**5. భారతదేశం 'అర్ధసమాఖ్య' (లేదా) భారతదేశం ఏకకేంద్ర లక్షణాలున్న సమాఖ్య వివరింపుము?**

**జ.** భారతదేశం 'సమాఖ్య వ్యవస్థను' ఏర్పరచుకున్నది. కాని భారత రాజ్యాంగంలో 'సమాఖ్య' అను పదం ఎక్కడా వాడబడలేదు. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లోని, ఒకటవ నిబంధన "భారతదేశం వివిధ రాష్ట్రాల కలయిక"గా ఏర్పడిందని వివరించినది.

**భారత రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాలు :-** సమాఖ్య వ్యవస్థలో రెండు స్థాయిలలో భిన్న రాజకీయ వ్యవస్థలు ఏర్పడి పనిచేస్తాయి. దేశమంతటికి సంబంధించి కేంద్ర స్తాయిలో యూనియన్ ప్రభుత్వం ఏర్పాటుచేయబడింది. రాష్ట్రాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేయబడ్డాయి. మన దేశం సమాఖ్య రాజ్యమైనందున అధికార విభజన తప్పనిసరి అయినది. ప్రభుత్వాధికారాలు మూడు జాబితాలుగా విభజించబడినవి. అవి: కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలు. ఈ అధికార విభజన ప్రాతిపదికగానే భారతదేశం సమాఖ్య రాజ్యాంగా పిలువబడుతున్నది. సమాఖ్య వ్యవస్థకు రాజ్యాంగ ఔన్నత్యం, స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన న్యాయశాఖ తప్పనిసరి. స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన న్యాయశాఖ రాజ్యాంగాన్ని నిష్పక్షపాతంగా వ్యాఖ్యానిస్తుంది. అందువల్లనే భారతదేశంలో రాజ్యాంగ పరిరక్షణకు సుప్రీంకోర్టు ఏర్పాటుచేయబడింది. రాజ్యాంగం కూడా లిఖిత, దృఢ, అదృఢ లక్షణాలతో రూపొందించబడింది.

**భారత రాజ్యాంగంలోని ఏకకేంద్ర లక్షణాలు :-** భారతదేశం సమాఖ్య రాజ్యమయినప్పటికిని, కొన్ని ఏకకేంద్ర ప్రభుత్వ లక్షణాలు కూడా రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయి. రాజ్యాంగ నిర్మాతలు అధికార విభజన ప్రాతిపదికన కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో రెండు ప్రభుత్వాలు ఏర్పాటైనప్పటికిని, కేంద్రానికే ఎక్కువ అధికారాలు కల్పించబడినవి. పరిపాలన, శాసన, ఆర్థిక, న్యాయాధికారాలు కూడా కేంద్రానికే ఎక్కువగా కేటాయించబడినవి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యనిర్వాహకుడైన గవర్నర్‌ను కేంద్రమే నియమిస్తుంది. వీటితో పాటు ఏకీకృత న్యాయవ్యవస్థ, ఒకే పౌరసత్వం వంటి అంశాలు కూడా మన సమాఖ్యలో ఏకకేంద్ర ప్రభుత్వ స్వభావాన్ని సూచిస్తున్నాయి. దీనిని బట్టి మనదేశంలో "పాక్షిక సమాఖ్య" ఏర్పాటయిందని గ్రహించవలె. అందువల్లనే కె.సి.వేర్, "ఇండియాను అర్ధ సమాఖ్య" గా అభివర్ణించారు. అలాగే ఐవర్ జెన్నింగ్స్ "ఇండియాను సహకార సమాఖ్య" గా అభివర్ణించాడు.

**6. భారతదేశానికి సంబంధించి లౌకిక వాదము యొక్క అర్థాన్ని, దాని ఆవశ్యకతను వివరింపుము?**

**జ.** భారతదేశంలో 'లౌకిక భావాలు' చాలా ప్రాచీనమైనవి. ప్రపంచంలో ప్రముఖ మతాలైన హిందూ, భౌద్ధ, జైన,

సిక్కు మతాలకు పుట్టిల్లు భారతదేశమే. భారతదేశానికి స్వాతంత్ర్య వచ్చినప్పటి నుంచి దాన్ని 'లౌకిక రాజ్యాము' గా ఉంచడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 'లౌకిక' అనే పదాన్ని పీఠికలో చేర్చారు. అదే విధంగా ప్రాథమిక హక్కులలోని మత స్వాతంత్ర్యపు హక్కు ద్వారా ' అందరికి మత స్వాతంత్ర్యం' కల్పించబడినది.

**భారతదేశం – లౌకికవాదం :–** భారతదేశపు లౌకిక విధానాన్ని గూర్చి ఈ విధంగా వివరించబడింది. "భారతదేశం మత సంబంధ రాజ్యం కాదు. మత వ్యతిరేక రాజ్యము కూడా కాదు. అట్లాగని దేశంలో మతాలు లేవని కాదు. దేశంలో అనేక మతాలున్నను, దేశానికి అధికార మతం అంటూ ఏదీ లేదు. "ప్రభుత్వ నిధులతో ఏ మత కార్యకలాపాలను ప్రోత్సహించరు. రాజ్యం మత వ్యవహారాలలో తటస్థంగా ఉంటుంది. దేశం రాజకీయాలలో మత ప్రసక్తి ఏమీ ఉండదు. పరిపాలన అన్ని మతాలకు అనుగుణంగా జరుగుతుంది.

లౌకిక వ్యవస్థలో రెండు ప్రధానాంశాలు ఇమిడి ఉన్నాయి.

1. ప్రతివ్యక్తి తనకు ఇష్టం వచ్చిన మతాన్ని స్వీకరించి, ప్రచారం చేసుకొనే స్వేచ్ఛ ఉన్నది.
2. ప్రభుత్వం కూడా మతప్రాతిపదికపై వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య ఎలాంటి విచక్షణ చూపదు.

పైన పేర్కొన్న విధంగా రాజ్యాంగంలోని 25 వ ప్రకరణ నుండి 28వ ప్రకరణ వరకు వివరించబడిన లౌకికపరమైన అంశాలు భారతదేశాన్ని లౌకిక రాజ్యముగా తీర్చిదిద్దాయి. భిన్న మతాల ప్రజలు కలిసి నివసిస్తున్న భారత సమాజంలో లౌకిక విధానాన్ని ఏర్పరచి, అన్ని మతాలకు మత స్వాతంత్ర్యాన్ని కల్పించుట ఎంతైనా అవసరం.

**7. లిఖిత రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరింపుము?**

**జ.** అమెరికా రాజ్యాంగం ప్రపంచంలో మొట్టమొదటి లిఖిత రాజ్యాంగం. దేశ రాజ్యాంగం ప్రత్యేకంగా ఏర్పాటయిన రాజ్యాంగ నిర్మాణసభచే ఉద్దేశపూర్వకంగా రూపొందించబడి, శాసన రూపంలో ఆమోదించబడినట్లయితే, అట్టి రాజ్యాంగాన్ని లిఖిత రాజ్యాంగం అంటారు. లిఖిత రాజ్యాంగంలో రాజ్య మౌలిక సూత్రాలు, ప్రజల హక్కులు, భాధ్యతలు స్పష్టంగా పేర్కొని ఉంటాయి. ఈ తరహా రాజ్యాంగం పూర్తిగా 'అక్షరరూపంలో ఉండాలి. అది ఒక పత్రముపైన, లేదా అనేక పత్రాలపైన ఉండవచ్చు. రాజ్యాంగం మొత్తం ఒకే తేదీన గాని, ఫ్రాన్స్‌లో వలె అనేక తేదీలలో అమలులోకి రావచ్చు. లిఖిత రాజ్యాంగం సవరణా విధానం కూడా స్పష్టంగా వివరించబడి ఉంటుంది.

భారత రాజ్యాంగం ప్రధానంగా లిఖిత రాజ్యాంగం. మన రాజ్యాంగం రాజ్యాంగ పరిషత్‌చే తయారు చేయబడినది. మన రాజ్యాంగ నిర్మాణానికి పట్టిన సమయం 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు. తరువాత 1949 నవంబరు 26వ తేదీన అది అమలులోకి వచ్చింది. అయితే ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే, పాలనకు దోహదపడే కొన్ని ముఖ్యమైన సంస్థలు దేశంలో ఏర్పడుతుంటాయి. అవి రాజ్యాంగంలో పొందు పరచబడవు. ఉదా: మనదేశంలో ప్రణాళిక సంఘం ఏర్పాటు విధానము.

భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా సుదీర్ఘమైన, వివరణాత్మకమైన రాజ్యాంగం. భారత రాజ్యాంగంలో ప్రారంభంలో 395 నిబంధనలు, 8 షెడ్యూల్స్, 22 భాగాలుండేవి. మన రాజ్యాంగం ఇంత విస్తృతంగా ఉండుటకు గల కారణం, ప్రాథమిక హక్కులు, ఆదేశక సూత్రాలు, కేంద్ర–రాష్ట్రాల మధ్య గల సంబంధాలు. కేంద్రపాలిత ప్రాంతాల గురించి, యస్.సి., యస్.సి., బి.సి., వర్గాలకు సంబంధించిన మొదలగు అంశాలను స్పష్టంగా వివరించారు.

**8. దృఢ – అదృఢ రాజ్యాంగాల మధ్య గల భేదాలను తెల్పుము?**

**జ.** రాజ్యాంగ సవరణా విధానాన్ని ప్రాతిపదికగా తీసుకొని, రాజ్యాంగాలను దృఢ, అదృఢ రాజ్యాంగాలుగా వర్గీకరించవచ్చును. లార్డ్‌బ్రైస్ కూడా ఈ వర్గీకరణను ఆమోదించినాడు.

దృఢ రాజ్యాంగం అమలులో ఉన్నచోట రాజ్యాంగాన్ని సవరించుట అంత సులభము కాదు. అమెరికా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా దేశాలు దృఢ రాజ్యాంగానికి ఉదాహరణలు. అదే విధంగా బ్రిటీష్ రాజ్యాంగం అదృఢమైనది.

అక్కడ రాజ్యాంగ సవరణ విధానము చాలా సులభము. భారత రాజ్యాంగము దృఢ, అదృఢ రాజ్యాంగాల సమ్మేళనము. ఈ క్రిందివి దృఢ, అదృఢ రాజ్యాంగాల మధ్య గల భేదాలు.

| దృఢ రాజ్యాంగము | అదృఢ రాజ్యాంగము |
|---|---|
| 1. దృఢ రాజ్యాంగం రాజ్యాంగ సవరణ చట్టానికి, సాధారణ చట్టానికి మధ్య వ్యత్యాసాన్ని చూపిస్తుంది. | 1. అదృఢ రాజ్యాంగం రాజ్యాంగ సవరణ చట్టాన్ని, సాధారణ చట్టాన్ని ఒకే స్థాయిలో ఉంచుతుంది. |
| 2. దృఢ రాజ్యాంగ సరవణకు పార్లమెంటులో 2/3 వంతు లేదా 3/4 వంతు మెజార్టీ అవసరం. | 2. అదృఢ రాజ్యాంగాన్ని పార్లమెంటు సాధారణ మెజార్టితో సవరించవచ్చు. |
| 3. దృఢ రాజ్యాంగానికి రాజ్యాంగ ఔన్నత్యం, పవిత్రత ఆపాదించబడతాయి. | 3. అదృఢ రాజ్యాంగానికి అంత పవిత్రత ఆపాదించబడదు. |
| 4. దృఢ రాజ్యాంగం తప్పనిసరిగా లిఖిత రాజ్యాంగమై ఉండాలి. | 4. అదృఢ రాజ్యాంగానికి లిఖిత రాజ్యాంగం తప్పని సరికాదు. |
| 5. దృఢ రాజ్యాంగం ప్రజల హక్కులకు భద్రత కల్పిస్తుంది. | 5. అదృఢ రాజ్యాంగం అమలులో ఉన్నచోట ప్రజల హక్కులకు అంత భద్రత ఉండదు. |
| 6. సమాఖ్య రాజ్యాలకు దృఢ రాజ్యాంగం తప్పనిసరి | 6. ఏకకేంద్ర రాజ్యాలు సాధారణంగా అదృఢ రాజ్యాంగాలై ఉంటాయి. |
| 7. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దీనిని మార్చుకోవడం కష్టం. | 7. మారుతున్న పరిస్థితుకనుగుణంగా అదృఢ రాజ్యాంగాన్ని మార్చుకోవచ్చు. |
| 8. దృఢ రాజ్యాంగం స్థిరమైనది. | 8. అదృఢ రాజ్యాంగం అస్థిరమైనది. |

**9.** **ఈ క్రింది వానిని క్లుప్తంగా వివరింపుము?**

జ. **ఎ) స్వతంత్ర్య న్యాయ శాఖ:-** భారత న్యాయ వ్యవస్థ స్వతంత్రమైనది నిష్పాక్షికమైనది. భారత రాజ్యాంగములో న్యాయశాఖను శాసన, కార్య నిర్వాహక శాఖల నుండి వేరు చేసి, దానికి స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించారు. ఈ మేరకు జాతీయ స్థాయిలో సుప్రీంకోర్టును, రాష్ట్రాల స్థాయిలో హైకోర్టులు ఏర్పాటు చేయబడినవి. ఇవి శాసన, కార్య నిర్వాహక శాఖలకు దూరంగా ఉండి తమ అధికార, విధులను నిర్వహిస్తాయి. న్యాయ మూర్తుల నియామకములు, వారి జీతభత్యములు, సర్వీసు నిబంధనలు మొదలైన విషయాలలో రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించింది. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు వారికున్న ప్రతిభ, అర్హతలు ఆధారంగా రాష్ట్రపతిచే నియమించబడతారు. వీరి జీత భత్యాలు భారత సంఘటిత నిధి నుండి చెల్లిస్తారు. న్యాయ మూర్తులకు పదవీ విరమణ తర్వాత పెన్షన్ వంటి సౌకర్యం కల్పించబడినది. న్యాయమూర్తులు పదవిలో ఉండగా అంత సులభంగా పదవి నుండి తొలగించలేరు. వారికి పదవీ భద్ర కల్పించబడినది. మనదేశంలో న్యాయశాఖకు న్యాయ సమీక్షాధికారం కూడా కలదు. భారత సమాఖ్యను, లిఖిత రాజ్యాంగాన్ని ప్రాథమిక హక్కులను కాపాడుటకు న్యాయశాఖకు స్వతంత్ర ప్రతిపత్తి అవసరం.

**బి) ఏకీకృత న్యాయ వ్యవస్థ:-** భారతదేశంలో ఏకీకృత న్యాయ వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. న్యాయ వ్యవస్థలో సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయ స్థానము. సుప్రీకోర్టుకు దిగువ స్థాయిలో హైకోర్టులు ఏర్పాటు చేయబడ్డాయి. సుప్రీంకోర్టు భారత న్యాయ వ్యవస్థను పర్యవేక్షిస్తు, నియంత్రిస్తుంది. అదే విధంగా హైకోర్టులు దిగువ న్యాయస్థానాలను నియంత్రిస్తూ పర్యవేక్షణ చేస్తాయి. భారత న్యాయ వ్యవస్థ పిరమిడ్‌ను పోలి ఉంటుంది. దిగువ స్థాయిలోని న్యాయ స్థానాల పునాదిగా ఏర్పడగా, హైకోర్టులు మధ్య స్థాయిలో ఉంటాయి. అత్యున్నత స్థాయిలో సుప్రీంకోర్టు తన విధులను నిర్వహిస్తుంది.

మన హైకోర్టులకు అమెరికా హైకోర్టులకున్నంత స్వతంత్ర ప్రతిపత్తిలేదు. సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు హైకోర్టు

నుండి హైకోర్టు న్యాయమూర్తుల దిగవ కోర్టు నుండి నియమించబడుతున్నారు. అదే విధంగా హైకోర్టు న్యాయమూర్తులను బదిలీచేయు సమయంలో రాష్ట్రపతి సుప్రీంకోర్టు న్యాయమూర్తిని సంప్రదిస్తాడు. సుప్రీంకోర్టు అధికారం దేశవ్యాప్తంగా అమలు చేయబడుతుంది. దేశంలోని అన్ని రకాల వివాదాలు సుప్రీంకోర్టు పరిధిలోకి వస్తాయి.

**సి) సార్వత్రిక వయోజన ఓటింగు హక్కు:–** భారతీదేశము పెద్ద ప్రజాస్వామ్య దేశము. మన ప్రజాస్వామ్య ముఖ్య లక్షణం సార్వత్రిక వయోజన ఓటింగు హక్కు. బ్రిటీష్ పాలన కాలంలో మత ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించబడినది. స్వాతంత్ర్యానంతరం అందుకు భిన్నంగా భారత రాజ్యాంగం సార్వత్రిక వయోజన ఓటు హక్కును ప్రసాదించినది. రాజ్యాంగంలోని 326వ నిబంధన ప్రకారం దేశంలోని పౌరులందరికి రాజకీయ స్వాతంత్ర్యాన్ని కల్పించే ఉద్దేశంలో, కుల, మత, జాతి, స్త్రీ పురుష ప్రాతిపదికన వ్యత్యాసం లేకుండా 21 సంవత్సరాలు వయస్సు నిండిన స్త్రీ, పురుషులందరకు వయోజన ఓటు హక్కును ప్రసాదించినది. అయితే స్థానిక సంస్థలలో ఓటు వేయుటకు మాత్రం వయస్సుకు 18 సంవత్సరాలుగా నిర్ణయించబడినది. వయోజన ఓటు హక్కును ప్రసాదించుట ప్రజా సార్వభౌమాధికారానికి ప్రాధాన్యత కల్పించినట్లయింది.

అయితే 1988 సంవత్సరంలో చేయబడిన 61వ రాజ్యాంగ సవరణద్వారా వయోజన ఓటుహక్కు వయస్సును 21వ సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించబడినది. భారత ప్రజాస్వామ్యం ఒక పౌరుడికి ఒక ఓటు అనే ప్రాథమిక సూత్రంపై ఆధారపడి పనిచేస్తున్నందున, నేడు 18 సంవత్సరాలు వయస్సు నిండిన వయోజనులందరు కుల, మత, జాతి, లింగ బేధం లేకుండా ఎన్నికలలో ఓటు వేయడానికి అర్హులే. ఇది దేశంలో రాజకీయ సమానత్వ సాధనకు దోహదపడింది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. రాజ్యాంగ పరిషత్ / నిర్మాణసభను గూర్చి వ్రాయుము?**

**జ.** 1946 జూలైలో కాబినెట్ మిషన్ సూచనల మేరకు రాజ్యాంగపరిషత్ ఏర్పడి, రాజ్యాంగ నిర్మాణానికి పూనుకొన్నది. డా॥ రాజేంద్రప్రసాద్ దీనికి అధ్యక్షుడిగా బి.ఎన్.రావ్ న్యాయసలహాదారుడిగాను వ్యవహరించారు. ఇందులో ప్రఖ్యాతి గడించిన నాయకులు జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్‌పటేల్, డా॥ బి.ఆర్. అంబేద్కర్ వంటి మొదలగు వారు సభ్యులు. రాజ్యాంగసరిషత్ 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు ఆవిరళ కృషిచేసి, 1949 నవంబర్ 26న నవభారత రాజ్యాంగచట్టాన్ని ఆమోదించింది. 2 నెలల వ్యవధిలో భారతరాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి వచ్చినది.

**2. రాజ్యాంగ ముసాయిదా కమిటీ / రచనాసంఘంను గూర్చి వ్రాయుము?**

**జ.** రాజ్యాంగాన్ని రూపొందించడం కోసం భారత రాజ్యాంగ పరిషత్ 1947 ఆగస్టు 29న, 7 గరురు సభ్యులతో కూడిన ముసాయిదా సంఘాన్ని ఏర్పాటుచేసింది. ఈ కమిటీకి డా॥ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఎస్.ఎన్. ముఖర్జీ రాజ్యాంగ ముఖ్య రచయితగా వ్యవహరించాడు. ఈ కమిటీలో అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, సయ్యద్ మహమ్మద్ సాదుల్లా, డాక్టర్ కె.ఎమ్. మున్షీ, బి.ఎల్. మిత్తర్ (తరువాత ఎన్. మాధవరావు) డి.పి. ఖైతాన్ (తరువాత టి.టి. కృష్ణమాచారి) వంటి ప్రముఖ వ్యక్తులు ముసాయిదా కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

**3. భారత రాజ్యాంగ లక్ష్యాలను పేర్కొనుము?**

**జ.** 1) భారతదేశాన్ని సంపూర్ణ, స్వాతంత్ర్య, గణతంత్ర రాజ్యముగా ఏర్పాటుచేయడం.

2) రాజ్యాధికారం ప్రజలందరికి చెందే విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రవేశపెట్టడం.

3) భారత ప్రజలందరకు ప్రాథమిక హక్కులను ప్రసాదించడం.

4) దేశంలోని మత ప్రాతిపదికన అల్పసంఖ్యాక వర్గాలైన ముస్లిం, క్రైస్తవ, సిక్కు వర్గాలకు రాజ్యాంగపరంగా కొన్ని ప్రత్యేక రక్షణలు కల్పించుట.
5) దేశసమగ్రతను, సమైక్యతకు మరియు సార్వభౌమాధికారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించుట
6) ప్రపంచ శాంతిభద్రతలు పరిరక్షణకు కృషి చేయుట మొదలగునవి.

**4. రాజ్యాంగ పీఠిక/ప్రవేశిక/అవతారికాను వివరింపుము?**

**జ.** భారత రాజ్యాంగము పీఠికలో ప్రారంభమవుతుంది. ఇది రాజ్యాంగము యొక్క ఆశయాలను, లక్ష్యాలను వివరిస్తుంది. నెహ్రూ ప్రతిపాదించిన లక్ష్యాల, ఆశయాల తీర్మానం పీఠికకు ప్రాతిపదిక అయ్యింది. పీఠిక "భారతదేశాన్ని సర్వసత్తాక, ' సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా ప్రకటించింది". ప్రజలందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని - సమానత్వాన్ని విశ్వాసాన్ని చేకూర్చుతూ సమైక్యతను, సార్వభౌమాధికారాన్ని పీఠిక పెంపొందిస్తుంది.

**5. భారతదేశం గణతంత్ర రాజ్యము (రిపబ్లిక్) వివరింపుము?**

**జ.** రాజ్యాంగపీఠికలో భారతదేశము "గణతంత్ర రాజ్యము" అని వివరించబడినది. దీనిననుసరించి దేశాధ్యక్షుడైన రాష్ట్రపతి (బ్రిటీష్‌రాజు వలె వంశపారంపర్యముగా అధికారంలోకి రాక) ప్రజలచే పరోక్షముగా ఎన్నుకోబడు తున్నారు. స్వదేశీ సంస్థానాలు కూడా భారత్‌లో విలీనమైనందున రాజరికపు హక్కు రద్దు చేయబడినవి.

**6. లౌకిక రాజ్యమును వివరింపుము?**

**జ.** మతప్రమేయము లేని రాజ్యాన్ని లౌకిక రాజ్యము అంటారు. ప్రభుత్వం దృష్టిలో అన్ని మతాలు సమానమే. మత విషయాలలో ప్రభుత్వం తటస్థంగా ఉంటుంది. 42వ, రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పీఠికలో 'లౌకిక' అనే పదం చేర్చబడినది.

**7. పార్లమెంటరీ ప్రజాస్వామ్యమును వివరింపుము?**

**జ.** బ్రిటీష్‌లో వలె భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలులో ఉంది. అయితే ఇక్కడ అది కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో పనిచేస్తుంది. పార్లమెంటరీ ప్రభుత్వంలో శాసన, కార్యనిర్వహక శాఖల మధ్య సన్నిహిత సంబంధం ఉంటుంది. కార్యానిర్వహకశాఖ శాసనశాఖ నుండి ఎంపికయి, తిరిగి శాసనసభకే భాధ్యత వహిస్తుంది. దేశాధ్యక్షుడైన రాష్ట్రపతి నామమాత్రంగా ఉండి, వాస్తవాధికారాలను ప్రధానమంత్రి నాయకత్వాన గల మంత్రిమండలి చెలాయిస్తుంది. ఇదే పరిస్థితి రాష్ట్రాలలో కూడా అమలులో ఉంటుంది.

**8. స్వతంత్రమైన న్యాయశాఖను గూర్చి వివరింపుము?**

**జ.** భారతదేశంలో ఏకీకృత న్యాయవ్యవస్థ ఏర్పాటుచేయబడింది. న్యాయవ్యవస్థలో సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం కాగా, దానికి దిగువ స్థాయిలో హైకోర్టులు ఏర్పాటుచేయబడ్డాయి. హైకోర్టులు దిగువ కోర్టులను నియంత్రణ చేస్తూ, పర్యవేక్షిస్తుంటాయి. ఈ విధంగా భారతన్యాయవ్యవస్థ పిరమిడ్‌ను పోలి ఉంటుంది.

**9. ఒకే పౌరసత్వమును గూర్చి వివరింపుము?**

**జ.** సహజంగా సమాఖ్య రాజ్యాలలో (అమెరికాలో వలె) పౌరులకు ద్వంద్వ పౌరసత్వం ఇవ్వబడుతుంది. కాని భారత రాజ్యాంగం మాత్రం పౌరులకు ఒకే పౌరసత్వాన్ని ప్రసాదించినది. దీని ప్రకారం జన్మస్థలం, పుట్టుకతో సంబంధం లేకుండా ఎక్కడ నివసించినా భారతీయుడుగానే పరిగణించబడతాడు. ఎక్కడ నివసించినా ప్రభుత్వోద్యోగం సంపాదించుకోవచ్చు. అదే విధంగా హక్కులను కూడా సమానంగా అనుభవిస్తాడు.

**10. సార్వత్రిక వయోజన ఓటింగ్ హక్కును గూర్చి వివరింపుము?**

**జ.** భారత ప్రజాస్వామ్యం 'ఒక పౌరునికి ఒక ఓటు' అనే ప్రాథమిక సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. కుల, మత, జాతి, స్త్రీ, పురుష భేదం లేకుండా 18 సంవత్సరాలు వయస్సు నిండిన పౌరులందరికి ఓటు హక్కును రాజ్యాంగం ప్రసాదించింది. ఈ వయోజన ఓటుహక్కు ద్వారా రాజ్యాంగం దేశంలో రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి ప్రయత్నించింది.

**11. ద్విశాసనసభ విధానమును వివరింపుము?**

**జ.** భారత రాజ్యాంగం పార్లమెంటులో ద్విశాసన సభా విధానమును ఏర్పరచినది. ఎగువసభకు రాజ్యసభ అని, దిగువసభను లోక్‌సభ అని పిలుస్తారు. రాజ్యసభ ప్రజలచేత పరోక్షముగా ఎన్నుకోబడి, రాష్ట్రాలకు ప్రాతినిద్యము వహిస్తుంది. ఇది శాశ్వతసభ. లోక్‌సభ ప్రజలచేత ప్రత్యక్షముగా ఎన్నుకోబడి, ప్రాతినిధ్యము వహిస్తుంది. ఇది తాత్కాలికసభ.

## ఒక్క మార్కు ప్రశ్నలు

**I. సరియైన సమాధానికి ' ✓ 'గుర్తుపెట్టండి.**

1. దేశ రాజ్యాంగ ఎందుకు ఏర్పాటు చేయబడింది. (బి)

   ఎ) నేరస్తులను శిక్షించుటకు బి) దేశాన్ని పరిపాలించుటకు

   సి) ప్రజల మధ్య సత్ సంబంధాలను నెలకొల్పుటకు

   డి) ఇతర దేశాలతో వాణిజ్య సంబంధాలను నెలకొల్పుటకు

2. భారత రాజ్యాంగ పరిషత్ ఈ క్రింది సభ్యులతో నిండి ఉంది. (సి)

   ఎ) బ్రిటీస్ ప్రభుత్వంచే నియమించబడినవారు బి) రాజకీయ పార్టీలచే నియమించబడినవారు

   సి) బ్రిటీస్ పాలిత రాష్ట్రా శాసన సభలచే ఎన్నికయిన వారు మరియు స్వదేవీ సంస్థానాలచే నయమించబడనవారు

3. భారత రాజ్యాంగ రచనను చేసిన సంస్థ ఏది (డి)

   ఎ) సలహా కమిటి బి) రాజ్యాంగ పరిషత్ సచివాలయము

   సి) రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు డి) రాజ్యాంగ ముసాయిదా కమిటి

**II. A. ఖాళీలను పూరించుము.**

1. భారతదేశంలో లౌకిక వాదం అనగా ...................... అన్ని మతాలను గౌరవించడం.

   (మతాన్ని వ్యతిరేకించడం / <u>అన్ని మతాలను గౌరవించడం</u> / తన మతాన్ని గౌరవించాలనుకోవడం)

2. భారతదేశంలో సామ్యవాదం అనగా ...................... ఆర్థిక వ్యవహారాలలో రాజ్యం ప్రధాన పాత్రపోషించడం

   (పరిశ్రమలు రాజ్యం ఆధ్వర్యంలో నిర్వహించడం / <u>ఆర్థిక వ్యవహారాలలో రాజ్యం ప్రధాన పాత్ర పోషించడం</u> / సందపను సమానంగా పంపిణీ చేయడం)

3. భారతదేశం ఏ తేదీన గణతంత్ర రాజ్యంగా అవతరించింది ...................... (15 ఆగస్టు 1947 / 26 నవంబర్ 1949 / <u>26 జనవరి 1950</u>)

**B. ఖాళీలను పూరించుము.**

1. న్యాయము అనగా ప్రజలకు ఏమి కావాలో అది ...................... (వారికివ్వడం / వారుకోరుకున్నట్లుగా)
2. భారత రాజ్యాంగము రక్షణ కల్పిస్తుంది ................................ (ఆలోచన మరియు భవ ప్రకటన స్వాతంత్ర్యానికి / వ్యక్తి అవసరాలను తీర్చుకొనే స్వేచ్ఛ)

**C. ఖాళీలను పూరించుము.**

1. భారత రాజ్యాంగం ఈ క్రింది వాటితో నిండి ఉంది ................. (రూల్స్ / ప్రాథమిక చట్టాలు / సూత్రాలు)
2. భారత రాజ్యాంగం ఏ తేదీన అములలోకి వచ్చినది ................. (ఆగస్టు 15, 1947 / నవంబర్ 26, 1949/ జనవరి 26, 1950)
3. భారత రాజ్యాంగ చట్టంలో మొదట్లో ఎన్ని నిబంధనలు / ప్రకరణలు కలవు ................. (495/395/295)
4. భారత రాజ్యాంగం ఎవరిచే ఆమోదించబడింది. .......... (రాజ్యాంగ నిర్మాణసభ / కమిటి / రాష్ట్రశాసన సభ)

**D. ఖాళీలను పూరించుము.**

1. భారత దేశము .................... రాజ్యము (ఏక కేంద్ర / సమాఖ్య / పాక్షిక లేదా అర్ధ సమాఖ్య)
2. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో .................... వాస్తవాధికారాలను చెలాయిస్తారు (కాబినెట్)
3. ప్రాథమిక హక్కులు .................... (నిరాపేక్షము / న్యాయ సమ్మతమైనవి / అపరిమితము)
4. ప్రాథమిక విదులు ఈ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పొందుపరచబడినవి .................... (42వ సవరణ చట్టం / 44వ సవరణ చట్టం / 46వ సవరణా చట్టం)

**E. ఖాళీలను పూరించుము.**

1. అమెరికా సంయుక్త రాష్ట్రాల దేశంలో ....................పౌరసత్వం అమలులో ఉంది.
   (ఏక పౌరసత్వం / ద్వంద్వ పౌరసత్వం / తాత్కాలిక పౌరసత్వం)
2. ఏక పౌరసత్వం అనగా ....................
   (ఒక వ్యక్తి తన సొంత రాష్ట్రంలో పౌరుడిగా జీవిండం / ఒక వ్యక్తి మొత్తం దేశంలో పౌరుడిగా జీవించడం / ఒక వ్యక్తి తన నివాస ప్రాంతంలో పౌరుడిగా జీవించడం)
3. భారత దేశంలో సార్వజనీన వయోజన ఓటింగు హక్కును పొందడానికి కావలసిన నిర్ణీత వయస్సెంత........ (18 సంవత్సరాలు / 21 సంవత్సరాలు / 25 సంవత్సరాలు)
4. రాజ్యాంగంలో పొందుపరచిన అత్యవసరాధికారాలను రాష్ట్రపతి ఎప్పుడు ప్రకటిస్తాడు ..........................
   (సాధారణ పరిస్థితులలో / అసాధారణ పరిస్థితులలో / ఎప్పుడైనా)

# 6

# ప్రాథమిక హక్కులు-విధులు

ప్రజాస్వామ్య దేశాలలో పౌరులు కొన్ని హక్కులను అనుభవిస్తారు. వాటికి ఆ దేశ న్యాయ స్థానాలు భద్రతను కల్పిస్తాయి. పౌరుల హక్కులకు భంగం కలిగించే రాజ్య చర్యలను న్యాయస్థానాలు అనుమతించవు. కావున పౌరులు ప్రజాస్వామ్య జీవనాన్ని గడుపుటకు ప్రాథమిక హక్కులు ఎంతైన అవసరం. భారత రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులను భారత ప్రభుత్వం ఎంతగానో గౌరవిస్తుంది. ప్రాథమిక హక్కులు భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలలో అతి ముఖ్యమైనవి. పౌరుల శారీరక, మానసిక, నైతిక వికాసానికి, వారి సర్వతోముఖాభివృద్ధికి మరియు పౌరులు ప్రజాస్వామ్య జీవితాన్ని సాగించుటకు ప్రాథమిక హక్కులు తప్పనిసరి. అవి అల్ప సంఖ్యాక వర్గాల ప్రజల ప్రయోజనాలను పరిరక్షిస్తాయి. ప్రాథమిక హక్కులు భారత రాజ్యాంగంలోని 3వ భాగంలో, 12–35 నిబంధనల మధ్య పొందుపరచబడ్డాయి.

పౌరుల విధులను ప్రజలందరూ ఐకమత్యముతో సమర్థవంతముగా నిర్వర్తించగలగినప్పుడే హక్కులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పబడుతున్నది. కాబట్టి 1976వ సంవత్సరములో చేయబడిన 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా, రాజ్యాంగంలోని 4ఎ భాగంలో, 51ఎ నిబంధన క్రింద 10 ప్రాథమిక విధులు పొందపరచబడ్డాయి. 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చే నాటికి రాజ్యాంగంలో ప్రాథమిక విధుల ప్రస్తావన లేదు. కానీ ప్రాథమిక విధులను రాజ్యాంగంలో పొందుపరచడం ద్వారా ప్రజలు ఇష్ట పూర్వకంగానే వాటిని నెరవేరుస్తారని ప్రభుత్వం భావించింది.

**లక్ష్యాలు (Objectives):**

1. ప్రాథమిక హక్కుల అర్థాన్ని, వాటి ప్రాముఖ్యతను గూర్చి వివరించవచ్చు;
2. ప్రాథమిక హక్కుల ద్వారా వ్యక్తి హోదాను ఉన్నతస్థాయికి పెంపొందించి, దానిని పరిరక్షించవచ్చు;
3. సుప్రీంకోర్టు, హైకోర్టు వంటి ఉన్నత న్యాయస్థానాల ద్వారా ప్రాథమిక హక్కులను అమలు పరచే విధానాన్ని గుర్తించవచ్చు;
4. సమానత్వపు హక్కును గూర్చి వివరించవచ్చు;
5. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు వెనుకబడిన వర్గాల వారికి రాజ్యాంగ బద్ధంగా ఇవ్వబడిన రిజర్వేషన్‌ల వెనుక ఉన్న రక్షణను, దాని హేతుబద్ధతను కూడా గుర్తించవచ్చు;
6. వ్యక్తి స్వేచ్ఛ – స్వాతంత్ర్యాల హక్కును సమగ్రంగా విశదీకరించి, దానిని ప్రశంసించవచ్చును;
7. మత స్వాతంత్ర్యపు హక్కును గూర్చి ప్రశంసించవచ్చును;
8. విద్యా – సాంస్కృతిక విషయాల హక్కును గూర్చి వివరించవచ్చును;
9. 'రాజ్యాంగ పరిరక్షణ' హక్కును గుర్తించవచ్చు;
11. ప్రాథమిక హక్కులపై విధించిన పరిమితులను ప్రశంసించవచ్చు.
12. ప్రాథమిక విధుల భావనను ప్రశంసించడం;
13. రాజ్యాంగంలోని ప్రాథమిక విధులను గుర్తించడం;
14. ప్రాథమిక విధులు న్యాయ సమ్మతమైనవి కాకపోయినప్పటికి, వాటిని రాజ్యాంగంలో పొందుపరచుట ప్రశంసించదగినది.

# వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. భారత రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులను వివరింపుము?**

**జ.** ప్రజాస్వామ్య దేశాలలో పౌరులు కొన్ని హక్కులను అనుభవిస్తారు. భారత రాజ్యాంగ నిర్మాతలు అమెరికా రాజ్యాంగం వలన ప్రభావితంచెంది, ప్రాథమిక హక్కుల పేరిట కొన్ని హక్కులను ప్రసాదించారు. ఇవి పౌరుల మానసిక, నైతిక వికాసానికి, అల్పసంఖ్యా వర్గాల ప్రయోజనాలను పరిరక్షించుటకే దోహదపడతాయి. భారత రాజ్యాంగంలో మూడవ భాగంలో, 12-35 నిబంధనల మధ్య ప్రాథమిక హక్కులు వివరింపబడ్డాయి. 1978లో చేయబడిన 44వ, రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్థిహక్కు ప్రాథమిక హక్కుల జాబితా నుండి తొలగించబడినది. ప్రస్తుతం భారత రాజ్యాంగంలో అరు ప్రాథమిక హక్కులు కలవు అవి:

**1. సమానత్వపు హక్కు(14-18) :-** 14వ నిబంధన చట్టం దృష్టిలో ప్రజలందరూ సమానమేనని ప్రకటించినది. 15వ నిబంధన ప్రకారం, రాజ్యం పౌరుల మధ్య జాతి, కుల, మత, వర్గ, స్త్రీ, పురుషుల ప్రాతిపదికపై ఎటువంటి విచక్షణ చూపరాదు. ప్రభుత్వోద్యోగాల విషయాలలో కనీస విద్యార్హతలున్న పౌరులందరకు సమాన అవకాశాలు కల్పించబడతాయని 16వ నిబంధన పేర్కొన్నది. అయితే యస్.సి., యస్.టి., బి.సి. లకు రిజర్వేషన్స్ కల్పించుట ఈ నిబంధనకు వ్యతిరేకమేమికాదు. 17వ, నిబంధన జాతీయ సమైక్యతకు గొడ్డలిపెట్టు అయినటువంటి అంటరానితనాన్ని నిషేధించినది. 18వ నిబంధన, వ్యక్తుల మధ్య కృత్రిమ అసమానతలను సృష్టించే బిరుదులను నిషేధించినది.

**2. స్వాతంత్ర్యపు హక్కు (19-22) :-** 19వ నిబంధన మొదటి భాగంలో అరు ప్రాథమిక స్వాతంత్ర్యాలను భారత రాజ్యాంగం ప్రకటించింది అవి :

1. వాక్ స్వాతంత్యపు హక్కు
2. ఎటువంటి ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సభలు, సమావేశాలు జరుపుకొనే హక్కు
3. సంఘాలను ఏర్పరచుకొనే హక్కు
4. దేశంలో ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి సంచరించే హక్కు
5. ఏ ప్రదేశంలోనైన స్థిరనివాసాన్ని ఏర్పరచుకొనే హక్కు
6. వ్యక్థి తన ఇష్టం వచ్చిన వృత్తిని లేదా వ్యాపారాన్ని చేసుకొనే హక్కు

20వ, నిబంధన ప్రకారం, 'జీవించే హక్కు' ప్రసాదించబడినది. 21 వ నిబంధన ప్రకారం చిన్న పిల్లలకు నిర్భంద ప్రాథమిక విద్యను కల్పించాలి.

21వ, నిబందన ప్రకారం, తగిన కారణాలు లేనిదే ప్రభుత్వం ఎవ్వరిని నిర్భందించరాదు. ఒక వేళ నిర్భందించినట్టి వ్యక్తిని 24 గంటలులోపు సమీపంలో ఉన్న న్యాయస్థానంలో హాజరుపరచాలి.

**3. పీడనను నిరోధించే హక్కు (23-24) :-** వ్యక్తుల ఆత్మగౌరవాన్ని హుందాతనాన్ని పెంపొందించే ఈ హక్కును రాజ్యాంగంలో పొందుపరచారు. 23వ, నిబంధన ప్రకారం పిల్లలు, అనాధలచేత వెట్టిచాకిరి, బానిసత్వాన్ని చేయించడాన్ని నిషేధించినది. 24వ, నిబంధన ప్రకారం, పారిశ్రామికవేత్తలు 14 సంవత్సరాలోపు పిల్లలచేత గనులు, కర్మాగారాలు మొదలైన ప్రమాదకరమైన పరిశ్రమలలో పనిచేయించడాన్ని నిషేధించింది. వారికి నిర్భంద ఉచిత విద్యను ప్రవేశపెట్టినది.

**4. మత స్వాతంత్ర్యపు హక్కు (25-28) :-** 25 నుండి 28 వరకు గల రాజ్యాంగ నిబంధనలు మతస్వేచ్ఛను వివరించాయి. ప్రతివ్యక్తికి తన ఇష్టం వచ్చిన మతాన్ని స్వీకరించుటకును, దైవాన్ని పూజించుటకును, తన మత సిద్ధాంతాలను ఎదుటివారి

మత స్వేచ్ఛకు భంగం కలుగని రీతిలో ప్రచారం చేసికొనే హక్కు ఉంది. ప్రభుత్వోద్యోగాలలో మత ప్రసక్తి ఏమీ ఉండదు. దేశ పరిపాలనకూడా ఏ మత సూత్రాలకు అనుకూలంగా జరుగదు. ప్రభుత్వం ఎవ్వరి వద్దనుండి మత సంబంధముగా పన్నులను వసూలుచేయదు. ప్రభుత్వ విద్యాసంస్థలలో గాని, ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడపబడుతున్న విద్యా సంస్థలలో గాని మతభోదన జరుపరాదు. మతం పూర్తిగా వ్యక్తిగతమైన విషయము.

**5. విద్యా - సాంస్కృతిక హక్కు (29-30) :-** ఈ హక్కు భాషాప్రాతిపదికపై గల అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలను కాపాడుటకు ఉద్దేశించబడినది. భిన్నమతాలు, భాషలు, సంస్కృతులు, లిపి కలిగిన భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించుట కొరకు ఈ హక్కు రాజ్యాంగంలో పొందుపరచబడినది. దేశంలో నివసించే ప్రతి పౌరుడు కుల, మత ప్రాంతీయ వ్యత్యాసం లేకుండా తమ భాష, సంస్కృతి, లిపిని కాపాడుకోవచ్చు. అదే విధంగి అల్పసంఖ్యాకవర్గాల వారి విద్యావ్యాప్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా సంస్థలను ఏర్పాటుచేసి, తగిన గ్రాంట్లను మంజూరుచేయాలి.

**6. రాజ్యాంగ పరిరక్షణ హక్కు (32) :-** రాజ్యాంగ పరిరక్షణ హక్కు మిగిలిన హక్కులను కాపాడుటకు ఇది ఉద్దేశించబడినది. పౌరులు తమ పౌరహక్కులకు ఇతరుల వలన గాని, ప్రభుత్వ వలన గాని భంగం కలిగినపుడు, ఉన్నత న్యాయస్థానాలైన సుప్రీంకోర్టు, హైకోర్టులకు అప్పీలు చేసికోవచ్చును. అప్పుడుఈ న్యాయస్థానాలు హెబియస్ కార్పస్ మాండమస్ కోవారంటో వంటి రిట్లను జారీచేసి పౌరుని ప్రాథమిక హక్కులను కాపాడును. డా. అంబేద్కర్ కూడ, ఈ హక్కుకు అధిక ప్రాధాన్యతనిచ్చి, ఇది భారత రాజ్యాంగానికి 'ఆత్మ హృదయం' వంటిదని అభివర్ణించాడు.

**2. 'సమానత్వపు హక్కు' కు సంబంధించిన విషయాలను వివరింపుము?**

**జ.** సమానత్వపు హక్కు ప్రాథమిక హక్కులలో మొదటిది. సమానత్వపు హక్కు అనగా, "పౌరులందరు అవకాశాలను, ప్రయోజనాలను సమానంగా అనుభవించాలి." రాజ్యం పౌరుల మధ్య కుల, మత, జాతి, వర్ణ, లింగ, జన్మస్థల ప్రాతిపదికలుగా వివక్షతలు చూపకుండా ఈ హక్కు పౌరులను కాపాడుతుంది..

**1. చట్ట సమానత్వం (14వ నిబంధన) :-** రాజ్యాంగం ప్రకారం చట్టం ప్రజలందరిపట్ల సమానత్వాన్ని పాటిస్తుంది. చట్టపరమైన రక్షణలు అందరికి సమానంగా వర్తిస్తాయి. చట్టం దృష్టిలో ప్రజలందరు సమానులే. అనగా చట్టానికి ఎవరూ అతీతులుకాదు. చట్టం అందరికి సమానంగా వర్తిస్తుంది. ప్రతి వ్యక్తికి తన ఇబ్బందులను విన్నవించుకొనుటకు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం సమానంగా కల్పించబడినది. శిక్ష విధింపులో వ్యక్తుల మధ్య ఎలాంటి వివక్షత చూపదు.

**2. వివక్షతలు లేకపోవడం (15వ నిబంధన) :-** 15వ, నిబంధన ప్రకారం, రాజ్యం పౌరుల మధ్య జాతి, కుల, మత, వర్ణ, లింగ ప్రాతిపదికలపై ఎటువంటి విచక్షణ చూపరాదు. అనగా పౌరులకు షాపులు, హోటళ్ళు మరియు బావులు, చెరువులు, స్నానశాలలు, రోడ్లు వంటి బహిరంగ ప్రదేశాలలో ప్రవేశము నిషేదించరాదు. రాజ్య నిధులతో నిర్వహింపబడుతున్న మంచినీటికుళాయిలు, బావులు వంటివి కొద్దిమందికే పరిమితం కారాదు. అయితే దేశంలో సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలైన యస్.సి, యస్.టి, బి.సి. మహిళలకు విద్య, ఉద్యోగాలలో ప్రత్యేక సౌకర్యాలు కల్పించుట, ఫీజులలో రాయితీని కల్పించుట ఈ నిబంధనకు వ్యతిరేకమేమికాదు.

**3. సమాన అవకాశాలు (16వ నిబంధన) :-** రాజ్యాంగము ప్రభుత్వోద్యోగాల విషయాలలో కనీస విద్యార్హతలున్న పౌరులందరకు సమానమైన అవకాశాలనిస్తుంది. ఉద్యోగాల నియామకాల విషయంలో ప్రభుత్వం వ్యక్తుల మధ్య, కుల, మత, ప్రాతిపదికగా ఎలాంటి వివక్షత చూపదు. కనీస విద్యార్హతలున్న ప్రతి పౌరుడు ప్రభుత్వోద్యోగం పొందేందుకు అందరికి సమాన అవకాశాలు కల్పించబడినాయి. అయితే ఈ హక్కు అమలు విషయంలో కొన్ని పరిమితులు విధించబడినాయి.

**4. అంటరానితనం నిషేధం (17వ నిబంధన) :–** భారతరాజ్యాంగం 'జాతీయ సమైక్యతకు, సాంఘిక సమానత్వానికి గొడ్డలిపెట్టు అయినటువంటి అంటరానితనాన్ని రద్దుచేసినది. దానిని పాటించడాన్ని శిక్షింపదగిన నేరముగా ప్రకటించినది. దీనిననుసరించి దేశంలో అన్నిరకాల అస్పృశ్యతలను నిషేదించినది. అంతేగాక హోటళ్ళు, సినిమా హాళ్ళు, పార్కులు వంటి బహిరంగ ప్రదేశాలలో అంటరానితనాన్ని పాటించడాన్ని కూడా నిషేదించినది. అట్లాగే అస్పృశ్యతను ప్రచారంచేసి, లేదా కులం పేరిట దూషించినా ప్రభుత్వం వీటిని నేరంగా పరిగణిస్తుంది. ఈ మేరకు యస్.సి., యస్.టి., అట్రాసిటీ చట్టాలను కూడా రూపొందించింది.

**5. బిరుదుల నిషేధం (18వ నిబంధన) :–** వ్యక్తుల మధ్య కృత్రిమ అసమానతలు సృష్టించే బిరుదులను ప్రధానంచేయడాన్ని నిషేధించింది. ప్రజాస్వామ్య, గణతంత్రదేశంలో బిరుదులను అనుమతించడం విచక్షణకు దారితీస్తుంది. రాజ్యాంగము జాతీయ మరియు విదేశీ ప్రభుత్వాలు ఇచ్చేటటువంటి బిరుదులను భారతీయ పౌరులు స్వీకరించడాన్ని నిషేదించింది. రాష్ట్రపతి అనుమతి లేకుండా విదేశీ బిరుదులను ఎవ్వరూ స్వీకరించరాదు. అయితే బ్రిటీష్‌పాలనలో వారి ప్రభుత్వానికి సహకరించిన కొద్దిమంది భారతీయులకు 'రావ్‌సాహెబ్, రావు బహదూర్' వంటి బిరుదులు బ్రిటీష్‌వారు ప్రధానంచేశారు. అయితే నేడు పౌర, సైనిక, కళారంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి భారతప్రభుత్వం భారతరత్న, పద్మవిభూషణ, పద్మశ్రీ, పరమవీరచక్ర మొదలగు అవార్డులను ప్రధానంచేస్తుంది. వీటిని బిరుదులుగా పరిగణించరాదు.

**3. వ్యక్తి స్వాతంత్ర్యపు హక్కులోని 'ఆరు ప్రాథమిక స్వేచ్ఛలను (స్వాతంత్ర్యాలు) వివరింపుము**

**జ.** స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్యానికి మౌలిక లక్షణముగా గుర్తించవచ్చు. మన రాజ్యాంగం పౌరులకు 19వ నిబంధనలో స్వాతంత్ర్యపు హక్కును పొందుపరచి, ఆరు స్వేచ్ఛ లేక స్వాతంత్ర్యాలకు హామీ ఇచ్చింది. అవి:

1. వాక్ స్వాతంత్ర్యం మరియు భావప్రకటనా స్వాతంత్ర్యం.
2. ఎటువంటి ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సభలు, సమావేశాలు జరుపుకొనే స్వాతంత్ర్యం
3. సంఘాలను ఏర్పరచుకొనే స్వాతంత్ర్యం
4. దేశంలో వివిధ ప్రాంతాలలో సంచరించే స్వాతంత్ర్యం
5. దేశంలో ఎక్కడైనా స్థిరనివాసాన్ని ఏర్పరచుకొనే స్వాతంత్ర్యం
6. ఇష్టమొచ్చిన వృత్తిని లేదా వ్యాపారాన్ని చేసికొనే స్వాతంత్ర్యం

**వాక్, భావప్రకటనా స్వాతంత్ర్యాలు :–** పై వాటిలో వాక్ మరియు భావప్రకటనా స్వాతంత్ర్యం చాలా ముఖ్యమైనది. వ్యక్తులు స్వేచ్ఛగాను, నిర్మొహమాటంగాను మాట్లాడుకొనుటకు, తమ అభిప్రాయాలను పరస్పరం తెలుపుకొనేందుకు ఈ స్వతంత్ర్యం అవకాశాన్ని కల్పిస్తుంది. అయితే ఈ ఆరు స్వాతంత్ర్యాలు భారత పౌరుల వ్యక్తిగత ప్రగతికి, ప్రజాస్వామ్య విజయానికి అవసరమని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ దృక్కోణాలలో భారత సమాజం అభివృద్ధి పథంలో పయనించడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయి. అయితే ఈ స్వాతంత్ర్యాలన్ని నిరాపేక్షము కావు. రాజ్యాంగం వీటిపై కొన్ని పరిమితులను విధించింది. ప్రభుత్వ ఉత్తర్వులు, రాజ్యరక్షణ, ప్రజల భద్రత, నైతిక దృష్ట్యా వీటిపై సహేతుకమైన ఆంక్షలను విధించవచ్చు.

**జాతీయ అత్యవసర పరిస్థితి :–** జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నపుడు ఈ స్వాతంత్రాలన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేయబడతాయి. 352వ నిబంధన ప్రకారం దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నపుడు 'వ్యక్తి జీవనం' స్వాతంత్ర్యాల హక్కు' తప్ప మిగిలిన స్వాతంత్ర్యాలన్ని వాటంతటవే సస్పెండ్ అవుతాయి. అత్యవసర పరిస్థితి రద్దయిన వెంటనే ఈ స్వాతంత్ర్యాలన్ని తిరిగి పునరుద్దరించబడతాయి.

**4. వ్యక్తి స్వాతంత్ర్యపు హక్కులోని అంశాలను వివరింపుము**

**జ.** స్వేచ్ఛ లేదా స్వాతంత్ర్యము ప్రజాస్వామ్యానికి మౌలిక లక్షణము, భారతరాజ్యాంగంలో 19 నుండి 22 వరకు గల నిబంధనలు వ్యక్తి స్వాతంత్ర్యపు హక్కును గూర్చి వివరించెను.

19వ నిబంధన మొదటి భాగంలో ఆరు ప్రాథమిక స్వాతంత్ర్యాలకు ఈ హక్కు హామీ ఇచ్చింది అవి:

**1. ఆరు స్వాతంత్ర్యాలు:**

1. వాక్ మరియు భావ ప్రకటనా స్వాతంత్ర్యము.
2. ఎటువంటి ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సభలు, సమావేశాలు, జరుపుకొనే స్వాతంత్ర్యం.
3. సంఘాలను ఏర్పరచుకొనే స్వాతంత్ర్యం.
4. దేశంలో వివిధ ప్రాంతాలలో సంచరించే స్వాతంత్ర్యం.
5. దేశంలో ఎక్కడైనా స్థిర నివాసాన్ని ఏర్పరచుకొనే స్వాతంత్ర్యం.
6. ఇష్టమొచ్చిన వృత్తిని లేదా వ్యాపారాన్ని చేసికొనే స్వాతంత్ర్యం.

పై వాటిలో వాక్ మరియు భావ ప్రకటనా స్వాతంత్ర్యము చాలా ముఖ్యమైనది. 20 నుండి 22 వరకు గల నిబంధనలు దేశంలో శాసన పాలనను రూపొందించేందుకు పొందుపరచబడినవి.

**2. నేర నిర్ధారణ విషయంలో రక్షణ (20వ నిబంధన):** ఈ నిబంధన ప్రకారం, ఒక వ్యక్తి అమలులో ఉన్న శాసనాన్ని ఉల్లంఘించాడని న్యాయస్థానంలో ఋజువైనప్పుడు మాత్రమే రాజ్యం ఆ వ్యక్తిని శిక్షించాలి. ఒక నేరానికి వ్యక్తి ఒకటి కంటే ఎక్కువసార్లు శిక్షించబడకూడదు.

**3. వ్యక్తి ప్రాణం, స్వేచ్ఛలకు రక్షణ (21వ నిబంధన) :-** ఈ నిబంధన ప్రకారం, చట్టం నిర్ణయించిన పద్ధతి, న్యాయోచిత ప్రక్రియ ద్వారతప్ప, మరియే ఇతర పద్ధతిలో వ్యక్తి స్వేచ్ఛను హరించకూడదు. అనగా ఏ ఒక్క వ్యక్తిని చట్టం పేర్కొన్న పద్దతిలో తప్ప, మరో విధంగా వ్యక్తి జీవనానికి, స్వాతంత్ర్యానికి ప్రభుత్వం భంగం కలిగించకూడదు. అదే విధంగా అనవసరంగా ఎవ్వరిని నిర్భందించి శిక్షించకూడదు.

**4. విద్యా హక్కు (21 నిబంధన):-** 2002 సంవత్సరంలో చేయబడిన 86వ రాజ్యాంగ సవరణ చట్టం 21(ఎ) నిబంధనను చేర్చినది. ఆ చట్టం అమలులోకి వచ్చినవాటి నుండి విద్యా హక్కు ఆదేశక సూత్రాల నుండి తొలగించబడి, ప్రాథమిక హక్కులలో చేర్చబడినది. ఈ హక్కు ప్రకారం రాజ్యాం ఒక చట్టం ద్వారా ఈ అంశాన్ని నిర్ణయించింది. అదే మనగా 6 నుండి 14 సంవత్సరాల బాల బాలికలకు తల్లిదండ్రులుగాని లేదా సంరక్షకులుగాని తమ పిల్లలకు లేదా తమ సంరక్షణలో ఉండే పిల్లలకు విధిగా విద్యావకాశాలను కల్పించాలి.

**5. అక్రమ నిర్భంధం నుంచి రక్షణ (22వ నిబంధన) :-** ఈ నిబంధన నేరారోపణ క్రింద అరెస్టు అయిన వ్యక్తుల హక్కులకు రక్షణ కల్పిస్తుంది. అనగా తగిన కారణాలు లేనిదే ఎవ్వరిని నిర్భంధించరాదు. ఒక వేళ నిర్భంధిస్తే, నిర్భందానికి గల కారణాలను తెలపడంతోపాటు, వ్యక్తికి తగిన ఉచిత న్యాయసహాయాన్ని కూడా అందివ్వాలి. అరెస్టయిన వ్యక్తిని 24 గంటలలోపు సమీపంలో గల మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి. ఆ వ్యక్తికి ఇష్టమైన న్యాయవాదిని సంప్రదించేందుకు తన రక్షణకై న్యాయసేవలు వినియోగించుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించింది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కుల ప్రాధాన్యతను వివరింపుము?**

**జ.** భారత రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను ప్రాథమిక హక్కులంటారు. ఇవి తప్పనిసరిగా పౌరులు అనుభవించవలసినవి. పౌరుల, శారీరక, మానసిక, భౌతిక వికాసానికి ఇవి ఎంతైనా అవసరము. రాజ్యాంగ నిర్మాతలు అమెరికా రాజ్యాంగం వలన ప్రభావితం చెంది ప్రాథమిక హక్కులను భారత రాజ్యాంగంలో మూడవ భాగంలో 12-35 నిబంధనల మధ్య పొందుపరచారు. వీటికి న్యాయస్థానాల రక్షణ కలదు. పౌరులు ఉన్నత విలువలతో జీవించడానికి అవసరమైన నిబంధనలు ప్రాథమిక హక్కులలో పొందుపరచబడినవి.

**ప్రాథమిక హక్కుల ప్రాధాన్యత :**

1. దేశంలోని అల్పసంఖ్యాక వర్గాలవారికి, మైనార్టీలకు భద్రత కల్పించాలనే భావనను ప్రాథమిక హక్కులు కల్పించాయి.
2. ప్రజాస్వామ్యానికి మూలమైనటువంటి 'వాక్ స్వాతంత్ర్యము మరియు భావప్రకటనా స్వాతంత్ర్యాలను' ప్రాథమిక హక్కులు కల్పించాయి.
3. ప్రాథమిక హక్కులు పౌరులలో సత్ప్రవర్తనను, ఉత్తమ పౌరసత్వ భావనను, న్యాయాన్ని మరియు నిజాయితీ గల జీవితాన్ని పెంపొందిస్తాయి.
4. ప్రజల ఆర్థిక, సాంఘిక, మతపరమైన, రాజకీయ సమస్యలకు ప్రాథమిక హక్కులే పరిష్కారాన్ని సూచిస్తాయి.
5. పార్లమెంటు చట్టం ద్వారా గాని, కార్యనిర్వాహక శాఖ ఆర్డినెన్స్ ద్వారా గాని ప్రాథమిక హక్కులను నిషేధించడాన్ని రాజ్యాంగం అనుమతించదు.
6. అదే విధంగా ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా రూపొందించే ఏ చట్టాన్నైనా ఉన్నత న్యాయస్థానాలు కొట్టివేస్తాయి.
7. వ్యక్తి స్వేచ్ఛలో శాసన, కార్యనిర్వాహక శాఖల జోక్యాన్ని ఇవి పరిమితం చేస్తాయి.
8. ప్రాథమిక హక్కులలోని సమానత్వపు మరియు మతస్వాతంత్ర్యపు హక్కులను భారతీయులతో పాటు కొంతవరకు విదేశీయులు కూడా అనుభవించవచ్చు.
9. ప్రాథమిక హక్కులను కాపాడేందుకై న్యాయస్థానాలు రిట్‌లను జారీచేసి, న్యాయాన్ని ప్రసాదిస్తాయి.
10. మహిళల, బలహీనవర్గాల, చిన్నపిల్లల ప్రయోజనాలను కాపాడేందుకును, అంటరానితనం వంటి సాంఘిక దురాచారాలను నిర్మూలించేందుకును ఇవి ఎంతగానో దోహదపడతాయి. ప్రాథమిక హక్కుల ప్రాధాన్యతను యం.వి.పైలీ ఈ విధంగా వర్ణించాడు. "ఇవి వ్యక్తి స్వేచ్ఛ రక్షణగాను, ప్రవర్తనా నియమావళిగాను, ప్రజాస్వామ్య పరిరక్షణగాను వ్యవహరిస్తాయి".

**2. పీడనను నిరోధించే హక్కును గూర్చి క్లుప్తంగా వివరింపుము?**

**జ.** ప్రాథమిక హక్కులలో 'పీడనను నిరోధించే హక్కు మూడవది'. ఈ హక్కును గూర్చి రాజ్యాంగంలోని 23, 24 నిబంధనలు వివరిస్తాయి.

**పీడనను నిరోధించే హక్కు :-** వ్యక్తి ఆత్మగౌరవాన్ని, హుందాతనాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ హక్కును రాజ్యాంగంలో పొందుపరచారు.

భారతదేశ ప్రజలు కేవలం బ్రిటీష్‌వారి చేతనే దోపిడికి గురికాబడలేదు. దేశంలోని వడ్డీవ్యాపారులు, జమీందారుల

చేత కూడా దోపిడీకి గురయ్యారు. ఈ హక్కు మానవ సంబంధమైన అన్ని రకాల దోపిడీలను నిషేధించింది. 23వ నిబంధన అన్ని రకాల శ్రమను, బానిసత్వాన్ని, వెట్టిచాకిరిని మరియు మనుషుల నిర్బంధ అమ్మకం, కొనుగోళ్ళను నిషేధించింది. ఈ నిబంధనను ఎవరైనా ఉల్లంఘించిన ఎడల వారు చట్టబద్ధంగా శిక్షించబడతారు. అయితే ప్రభుత్వం ప్రజాసంక్షేమం కొరకు, వరదలు, తుఫాన్లు, అడవుల ధ్వంసం, విదేశీ దండయాత్రలు వంటి ఉపద్రవాలు వచ్చినపుడు, రాజ్యాన్ని రక్షించుకొనుటకు పౌరుల నుండి సేవలు కోరవచ్చు.

24వ నిబంధన చిన్న పిల్లలకు తగిన రక్షణ కల్పించింది. 14 సంవత్సరాల లోపు వయసు గల చిన్నపిల్లలు వారి ఆరోగ్యానికి సరిపడని ప్రదేశాలైన గనులు, ఫ్యాక్టరీలు వంటి అపాయకరమైన చోట పనులు చేయడాన్ని నిషేధించింది. వారికి నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టింది.

**3. భారతదేశంలో లౌకిక భావాలను పెంపొందింపచేయడానికి మతస్వాతంత్ర్యపు హక్కు ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరింపుము?**

**జ.** రాజ్యాంగంలోని మూడవ భాగంలోని 25 నుండి 28 వరకు గల నిబంధనలు మతస్వాతంత్ర్యాన్ని గూర్చి వివరించాయి.

**లౌకిక భావాలు – మతస్వాతంత్ర్యపు హక్కు :–** భారతదేశంలో వివిధ మతాలకు చెందిన వారు నివసిస్తున్నారు. హిందువులతో పాటు మహమ్మదీయులు, సిక్కులు, క్రైస్తవులు ఇంకా అనేక మతాలవారు ఉన్నారు. భారత రాజ్యాంగం ప్రజలకు పూర్తి మతస్వాతంత్ర్యాన్ని ప్రసాదించింది. దీని ప్రకారం ప్రజలు తమ అంతరాత్మ చెప్పినట్లు నడుచుకోవచ్చు. ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించి, ఆరాధించుటకు, ప్రచారం చేసికొనుటకు పూర్తి స్వాతంత్ర్యం కల్పించబడినది. అందుకు రాజ్యంకూడా పూర్తిగా హామీ ఇచ్చింది.

మత వ్యవహారాలలో రాజ్యం తటస్థంగా ఉంటుంది. దేశ పరిపాలన కూడా ఏ మతానికి అనుకూలంగా జరుగదు. మతం రాజ్యం నుండి వేరుచేయబడినది. ప్రభుత్వం ఎవ్వరి వద్ద నుండి మతపరంగా పన్నులను కూడా వసూలు చేయదు.

అయితే మతస్వాతంత్ర్యపు హక్కు ప్రకారం ఏ మతానికి చెందినవారైనా తమ మత వ్యవహారాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు. వివిధ మతసముదాయాలు తమ మత ప్రచారానికి చట్ట పరిధిలో చర, స్థిరాస్తులను సంపాదించుకొని, వినియోగించుకోవచ్చు.

**4. రిట్ లేదా ఆజ్ఞ అనగానేమి? రిట్స్ జారీచేసే అధికారం ఎవరికి కల్పించబడినది?**

**జ.** ప్రాథమిక హక్కులన్నింటిలో అత్యంత విశిష్టమైనది రాజ్యాంగ పరిరక్షణ హక్కు, ఇది మిగిలిన ప్రాథమిక హక్కులను కాపాడుటకు ఉద్దేశించబడినది. ఉన్నత న్యాయస్థానాలు జారీచేయు 'రిట్ల' ద్వారా ప్రాథమిక హక్కులు పరిరక్షించబడతాయి.

**రిట్లు :–** ప్రాథమిక హక్కులను కాపాడుటకు ఉన్నత న్యాయస్థానాలకున్న ప్రత్యేక న్యాయాధికారం లేదా ఉత్తర్వులే రిట్లు.

పౌరులు తాము అనుభవిస్తున్న ప్రాథమిక హక్కులకు ఇతరుల వలన గాని, సంస్థల వలనగాని లేదా ప్రభుత్వం వలనగాని భంగం కలిగినట్లయితే వాటి పరిరక్షణకై పౌరులు సుప్రీంకోర్టు, హైకోర్టులకు అప్పీలుచేసికోవచ్చు. అప్పుడు ఈ ఉన్నత న్యాయస్థానాలు రిట్లను జారీచేస్తాయి. సుప్రీంకోర్టు 32వ నిబంధన ద్వారాను, హైకోర్టులు 226వ నిబంధన ద్వారాను ఈ రిట్లను జారీచేస్తాయి. ప్రభుత్వం వాటిని తప్పక పాటించాలి, లేని యెడల న్యాయస్థానాల ధిక్కారణ క్రింద నేరారోపణలను ఎదుర్కోవలసి ఉంటుంది.

ఈ క్రిందివి ఉన్నత న్యాయస్థానాలు జారీచేయు రిట్లు

1. **హెబియస్ కార్పస్ :-** అనగా శరీరంతో కనబడుట అని అర్థం. అనగా నిర్బంధంలోకి తీసుకోబడిన వ్యక్తిని విచారణ కొరకు న్యాయస్థానంలో హాజరుపరచాలి.
2. **మాండమస్ :-** ఉన్నత న్యాయస్థానం క్రింది న్యాయస్థానానికి గాని లేదా క్రింది అధికారికి గాని 'తాను నిర్వర్తించవలసిన విధిని' నిర్వర్తించమని ఆదేశించడానికి ఇచ్చే ఉత్తర్వే మాండమస్.
3. **ప్రొహిబిషన్ :** ఒక ఉన్నత న్యాయస్థానం క్రింది న్యాయస్థానానికి విచారణ నిలుపుచేయమని ఇచ్చే ఆదేశమే ప్రొహిబిషన్.
4. **సెర్షియోరారి :** అనగా 'ఏమి జరుగుతుందో తెలియజేయడం' అని అర్థం. ఈ రిట్ ప్రకారం క్రింది న్యాయస్థానం తాను విచారిస్తున్న కేసును విచారణ ఆపివేసి, దానిని మరో న్యాయస్థానానికి బదిలీచేయడం.

ఈ రిట్లు ప్రభుత్వంలోని శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖలు మరియు ఉన్నతాధికారులు పౌరుల హక్కులను అతిక్రమించకుండా కాపాడుటకు రాజ్యాంగంలో పొందుపరచబడినవి.

**5. ప్రాథమిక హక్కులు న్యాయ సమ్మతమైనవనే వాదనను వివరింపుము?**

**జ.** భారత రాజ్యాంగ ముఖ్య లక్షణము ప్రాథమిక హక్కులు. ఇవి వ్యక్తి తప్పనిసరిగా అనుభవించవలసినవి. అంతేగాక పౌరుల శారీరక, మానసిక, నైతిక వికాసానికి ఇవి ఎంతైనా అవసరము. పౌరులు ఉన్నత విలువలతో జీవనాన్ని కొనసాగించడానికి, మైనార్టీ, అల్పసంఖ్యాక వర్గాలకు భద్రత కల్పించేందుకు ప్రాథమిక హక్కులు ఎంతగానో దోహదపడతాయి. ఇవి పౌరులకు రాజకీయ ప్రజాస్వామ్య జీవితాన్ని కల్పిస్తాయి. ప్రాథమిక హక్కులు పౌరులకు లేకుంటే ప్రజాస్వామ్యం పనిచేయలేదు. ప్రజల ఆర్థిక, సాంఘిక, రాజకీయ, మతపరమైన సమస్యలకు ప్రాథమిక హక్కులే పరిష్కారాన్ని సూచిస్తాయి.

అట్టి ప్రాధాన్యత సంతరించుకున్న ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించుట ఎంతైనా అవసరం.

**ప్రాథమిక హక్కులు న్యాయ సమ్మతమైనవి :-** ప్రాథమిక హక్కులు న్యాయసమ్మతమైనవి. పౌరులు అనుభవిస్తున్న ప్రాథమిక హక్కులకు ప్రభుత్వం, సంస్థలు లేదా వ్యక్తుల వల్ల ఎవరివల్లనైనా భంగంవాటిల్లితే, పౌరులు ఉన్నత న్యాయస్థానాలకు అప్పీలు చేసుకోవచ్చును. సుప్రీంకోర్టు 32వ నిబంధన ద్వారా, హైకోర్టులు 226 వ నిబంధన ద్వారా పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పిస్తాయి. ముఖ్యంగా పార్లమెంటు రూపొందించే చట్టాలు, కార్యనిర్వహక శాఖ జారీచేసే ఆర్డినెన్స్‌లు ప్రాథమిక హక్కులకు భిన్నంగా ఉంటే, వాటిని ఉన్నత న్యాయస్థానాలు కొట్టివేస్తాయి.

అయితే ప్రాథమిక హక్కుల న్యాయ సమ్మతమైనవేగాని, నిరాపేక్షమైనవి కావు. ప్రజా సంక్షేమము దృష్ట్యా ప్రభుత్వం కొన్ని పరిమితులను విధించుట సమంజసమే.

**6. 86వ, రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలో పొందుపరచబడిన 'విద్యాహక్కు'ను వివరింపుము?**

**జ.** 'విద్యాహక్కు' చట్టం ద్వారా దేశంలో పిల్లలందరకు నిర్భంద ఉచిత ప్రాథమికవిద్యను కల్పించాలనే సంకల్పముతో, కేంద్రప్రభుత్వం 2002 వ సంవత్సరములో చేసిన 86వ, రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 21ఎ నిబంధనను ప్రాథమిక హక్కులలో చేర్చినది. ఈ చట్టం అమలులోకి వచ్చిన నాటినుంచి 'విద్యాహక్కు' ఆదేశక సూత్రాల నుండి తొలగించబడి, ప్రాథమిక హక్కులలో చేర్చబడినది. దీని ప్రకారం రాజ్యం ఒక చట్టం ద్వారా 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నిర్భంద ఉచిత విద్యను అందించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు గాని సంరక్షకులు తమ సంరక్షణలో ఉండే పిల్లలకు విధిగా విద్యావకాశాలు కల్పించాలి. ఈ హక్కు 2010 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చినవి.

**విద్యా హక్కు చట్టం లక్ష్యాలు :-**

1. 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలందరూ బడిలోనే ఉండాలి.
2. ప్రైవేటు పాఠశాలలు తమ మొత్తం విద్యార్థుల సంఖ్యలో 25 శాతం సీట్లు బలహీనవర్గాలకు కేటాయించాలి. అందుకయ్యే వ్యయాన్ని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు 65 : 35 నిష్పత్తిలో భరిస్తాయి.
3. ఇప్పటికి బడిలో లేని పిల్లలు అందరిని బడిలో చేర్పించాలి.
4. పిల్లల నివాసానికి కిలోమీటరు దూరంలో ప్రాథమిక పాఠశాలు, 3 కిలోమీటర్ల దూరంలో ప్రాథమికోన్నత పాఠశాల ఉండాలి.
5. అంగవికలురు, బలహీనవర్గాల పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటుచేయాలి.
6. ప్రాథమిక విద్య (8 తరగతులు) పూర్తయ్యేదాక పిల్లలు బడిలోనే ఉండాలి.
7. అందరికి సమానమైన, న్యాయమైన విద్యను అందించాలి.
8. ప్రాథమిక విద్య పూర్తవగానే పరీక్ష పెట్టి సర్టిఫికెట్ ఇవ్వాలి.
9. పిల్లల్ని శిక్షించడం, దండించడం, వివక్షత చూపడం వంటివి చెయ్యకూడదు.

**7. భారత రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక విధులను తెల్పుము?**

**జ.** 1950 లో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినపుడు దీనిలో 'ప్రాథమిక విధుల' ప్రస్తావన లేదు. ఎందుకంటే భారత ప్రభుత్వం వీటిని ప్రజలు ఉద్దేశపూర్వకంగా నెరవేరుస్తారని భావించింది. అయితే కాలక్రమంలో భారతీయుల ఆలోచనా ధోరణులలో సమైక్యభావాలు వెల్లడికాలేదు. స్వర్ణసింగ్ కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వం 1976లో చేసిన 42 రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక విధుల శీర్షిక పేరుతో రాజ్యాంగంలో 4ఎ భాగంలో, 51ఎ నిబంధన క్రింద 10 ప్రాథమిక విధులు చేర్చబడినవి.

**ప్రాథమిక విధుల అవతరణ :**

1. భారత రాజ్యాంగంపట్ల, జాతీయపతాకం, జాతీయగీతం పట్ల ప్రతిపౌరుడు విధేయత చూపాలి.
2. స్వాతంత్ర పోరాట లక్ష్యాల సాధన కోసం ప్రతిపౌరుడు కృషిచేయాలి.
3. భారతదేశం యొక్క సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను, సమైక్యతను కాపాడాలి.
4. దేశ రక్షణకు కృషిచేయవలె. అవసరమైతే జాతీయ సేవలో పాల్గొనాలి.
5. భారతదేశ ప్రజలందరి మధ్య సోదర భావాన్ని పెంపొందించాలి. మహిళల గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే చర్యలను విడనాడాలి.
6. సుసంపన్నమైన వారసత్వాన్ని, జాతీయ భిన్న సంసృతిని ప్రతి పౌరుడు కాపాడాలి.
7. సహజ వాతావరణాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, వాటిని పరిరక్షించవలె. తోటి ప్రాణికోటి పట్ల భూతదయ చూపాలి.
8. వైజ్ఞానిక, మానవతాదృక్పధాలను అలవర్చుకోవాలి. సంస్కరణలతో ప్రోత్సాహకవైకరితో ఉండవలెను.
9. ప్రజల, ప్రభుత్వ ఆస్థులను కాపాడాలి. హింసాయుత చర్యలను విడనాడాలి.
10. వ్యక్తిగత, సామాజిక వికాసానికి కృషిచేయాలి.

**క్రొత్తగా చేర్చబడినది:**

11. 2002 వ సంవత్సరములో చేయబడిన 86వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 21ఎ నిబంధనల్లో క్లాజు (కె) పొందుపరచబడింది. 6 నుండి 14 సంవత్సరాల వయస్సున్న బాలబాలికలకు వారి తల్లిదండ్రులు, సంరక్షకులు తగిన విద్యాసదుపాయాలు కల్పించాలి. ప్రాథమిక విధులు 1977 జనవరి 3వ తేదీ నుండి అమలులోకి వచ్చాయి.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. హెబియస్ కార్పస్ :–** అనగా శరీరముతో కనబడుట అని అర్థము. అనగా నిర్భంధంలోకి తీసికోబడిన వ్యక్తిని విచారణ కొరకు న్యాయస్థానంలో హాజరుపరచాలి.

**2. మాండమస్ :–** ఉన్నత న్యాయస్థానం క్రింది న్యాయస్థానానికి లేదా క్రింది అధికారికి గాని తాను నిర్వర్తించవలసిన విధిని నిర్వర్తించమని ఆదేశించడానికి ఇచ్చే ఉత్తర్వే మాండమస్.

**3. రిట్లు లేదా న్యాయస్థానం ఆజ్ఞలు అంటే ఏమిటి?**

పౌరుల ప్రాథమిక హక్కులకు హానిజరగకుండా ఉన్నత న్యాయస్థానాలు ప్రత్యేక రిట్లు జారీచేస్తాయి. ఈ మేరకు 32వ రాజ్యాంగ నిబంధననుసరించి సుప్రీంకోర్టు హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కోవారంటో సెర్షియోరారి వంటి రిట్లను జారీచేసి, పౌరుల హక్కులకు రక్షణ కల్పిస్తుంది. అదే విధంగా హైకోర్టు 226 నిబంధననుసరించి రిట్లు జారీచేస్తుంది.

**4. ప్రస్తుతం ఆస్థిహక్కు స్వభావాన్ని తెలపండి?**

రాజ్యాంగం రూపొందించినపుడు 'ఆస్థిహక్కు' ప్రాథమిక హక్కులలో ఒకటిగా ఉండేది. అయితే రాజ్యాంగంలోని ఈ హక్కు అనేక సమస్యలను సృష్టించింది. అందువలన దీనిని అనేక పర్యాయాలు సవరించారు. చివరకు 1978 సంవత్సరంలో చేసిన 44వ రాజ్యాంగసవరణ చట్టం ద్వారా దీనిని ప్రాథమిక హక్కుల జాబితా నుండి, తొలగించి XII భాగంలో 300A నిబంధన క్రింద చట్టబద్ధమైన హక్కుగా రూపొందించారు.

**5. రాజ్యాంగ పరిరక్షణ హక్కును గూర్చి వివరింపుము?**

రాజ్యాంగం పరిరక్షణ హక్కు మిగిలిన ప్రాథమిక హక్కులను కాపాడుటకు ఇది ఉద్దేశించబడినది. పౌరులు తమ పౌరహక్కులకు ఇతరుల వలన గాని, ప్రభుత్వం వలన గాని భంగం కలిగినపుడు ఉన్నత న్యాయస్థానాలైన సుప్రీంకోర్టు, హైకోర్టులకు అప్పీలు చేసుకోవచ్చును. అప్పుడు ఈ న్యాయస్థానాలు హెబియస్ కార్పస్, మాండమస్, కోవారంటో వంటి రిట్లను జారీచేసి, పౌరుని ప్రాథమిక హక్కులను కాపాడును.

**6. పీడనను నిరోధించే హక్కును వివరింపుము?**

వ్యక్తుల ఆత్మగౌరవాన్ని, హుందాతనాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ హక్కును రాజ్యాంగంలో పొందుపరచారు. 23వ నిబంధన పిల్లలు, అనాధల చేత వెట్టిచాకిరి, బానిసత్వాన్ని చేయించడాన్ని నిషేదించింది. 24వ నిబంధన ప్రకారం, పారిశ్రామికవేత్తలు 14 సంవత్సరాలలోపు పిల్లల చేత గనులు కర్మాగారాలు మొదలైన ప్రమాదకరమైన పరిశ్రమలలో పనిచేయించడాన్ని నిషేధించినది. వారికి నిర్భంద ఉచిత ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టినది.

**7. ప్రివెంటివ్ డిటెక్షన్ చట్టం అనగానేమి?**

ఒక వ్యక్తి నేరం చేస్తాడు అని గాని లేదా దేశభద్రతకు ముప్పు కలిగిస్తాడని గాని రాజ్యం ముందుగా తలంచినట్లయితే,

అట్టి వ్యక్తిని ఎటువంటి విచారణ లేకుండా, పరిమిత కాలం వరకు నిర్భందంలోకి తీసుకొవచ్చు. అయితే హైకోర్టు న్యాయమూర్తులతో కూడిన ఒక ప్రత్యేక సలహా కమిటీ చేసే సిఫారసులు మేరకు వారిని విడుదల చేయవచ్చు. లేని యెడల మూడు నెలల కాలపరిమితి వరకు వారిని నిర్భందంలో ఉంచవచ్చు. అయితే ఈ విధమైన సలహా కమిటీకి హైకోర్టు సింగిల్ జడ్జి అధ్యక్షతన వహించాలి.

**8. 19వ నిబంధనలోని ఆరు ప్రాథమిక స్వాతంత్ర్యాలను పేర్కొనుము?**

భారత రాజ్యాంగం భారత పౌరులకు 19వ, నిబంధన క్రింద ఆరు ప్రాథమిక స్వాతంత్ర్యాలకు హామి ఇచ్చింది. అవి:

1) వాక్ స్వాతంత్ర్యము మరియు భావప్రకటనా స్వాతంత్ర్యము

2) ఎటువంటి ఆయుధాలు లేకుండా శాంతియుతముగా సభలు, సమావేశాలు జరుపుకొనే స్వాతంత్ర్యం

3) సంఘాలను ఏర్పరచుకొనే స్వాతంత్ర్యం

4) దేశంలో వివిధ ప్రాంతాలలో సంచరించే స్వాతంత్ర్యం

5) దేశంలో ఎక్కడైనా స్థిరనివాసమేర్పరచుకొనే స్వాతంత్ర్యం

6) ఇష్టమైన వృత్తిని లేదా వ్యాపారాన్ని నిర్వహించుకొనే స్వాతంత్ర్యం

**9. వ్యక్తి స్వేచ్ఛ - స్వాతంత్ర్యాల హక్కును గూర్చి వివరింపుము?**

19వ నిబంధన మొదటి భాగంలో ఆరు ప్రాథమిక స్వాతంత్ర్యాలను పొందుపరచారు. ఉదా: వాక్ స్వాతంత్ర్యం ఎటువంటి ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సభలు, సమావేశాలు జరుపుకొనే స్వాతంత్ర్యం మొదలగునవి. 20 నుండి 22 వరకు గల నిబంధనలు దేశంలో శాసనపాలనను రూపొందించేందుకు పొందుపరచబడినవి. ఏ వ్యక్తి అయినను చట్టాన్ని ఉల్లంఘించినాడని న్యాయస్థానంలో ఋజువైనపుడు మాత్రమే శిక్షించవలసి ఉంటుంది. తనకు తాను నిర్ధోషిగా నిరూపించుకొనే హక్కు ప్రతిపౌరునికి అంది చట్టపరిధిలోనే వ్యక్తి శిక్షించవలసి ఉంటుంది. నిర్భందించబడిన 24 గంటలలోపు సమీపంలో ఉన్న మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచవలెను.

**10. ఏవైనా ఐదు ప్రాథమిక విధులను పేర్కొనుము?**

ఈ క్రిందివి భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక విధులు.

1) భారత రాజ్యాంగం పట్ల, జాతీయ పతాకం, జాతీయ గీతం పట్ల ప్రతిపౌరుడు విధేయత చూపాలి.

2) స్వాతంత్ర్య పోరాట లక్ష్యాల సాధన కోసం ప్రతిపౌరుడు కృషిచేయాలి.

3) భారతదేశం యొక్క సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను, సమైక్యతను కాపాడాలి.

4) దేశరక్షణకు కృషిచేయవలెను. అవసరమైతే జాతీయసేవలో పాల్గొనవలెను.

5) ప్రజల, ప్రభుత్వ ఆస్థులను కాపాడాలి. అహింసాయుత చర్యలను విడనాడాలి.

**11. విద్యాహక్కు గూర్చి వివరింపుము?**

విద్యాహక్కు చట్టం ద్వారా దేశంలో పిల్లలందరకు నిర్భంద ఉచిత ప్రాథమిక విద్యను కల్పించాలనే సంకల్పముతో కేంద్రప్రభుత్వం 2002వ సంవత్సరములో చేసిన 86వ, రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 21(ఎ), నిబంధనను ప్రాథమిక హక్కులలో చేర్చినది. దీని ప్రకారం రాజ్యం ఒక చట్టం ద్వారా 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నిర్భంద ఉచిత విద్యను అందించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు గాని లేదా సంరక్షకులు తమ సంరక్షణలో ఉండే పిల్లలకు విధిగా విద్యావకాశాలు కల్పించాలి. ఈ హక్కు 2010 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చింది.

# ఒక్కమార్కు ప్రశ్నలు - జవాబులు

**I. A) ఖాళీలను పూరింపుము.**

1. ఆస్థి హక్కు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుండి తొలగించబడినది ................ (42వ సవరణ చట్టం / 44వ సవరణ చట్టం / 43వ సవరణ చట్టం)

2. రాజ్యాంగంలోని 3వ భాగంలో పొందుపరచిన హక్కులను ఏమని పిలుస్తారు ................ (చట్టబద్ధమైన హక్కులు / ఆర్థికపరమైన హక్కులు / ప్రాథమిక హక్కులు)

**B) ఖాళీలను పూరింపుము.**

1. ................... తరహా విపక్షతను అంతమొందించుటయే సమానత్వపు హక్కు ఆశయము (నైతిక / సాంఘిక / రాజకీయ)

2. సమానత్వపు హక్కులో ................... రకాలు సమానత్వాలు పొందుపరచబడినవి (3/4/5)

3. ................... హక్కు అంటరాని తనాన్ని నిషేధిస్తుంది (సమానత్వపు / స్వాతంత్ర్యాలు/ మత)

4. రాజ్యాం ................... నిబంధనలను, స్త్రీలను, చిన్న పిల్లలను, దోపిడికి గురికాకుండా ఏర్పరచినది. (సాధారణ / ప్రత్యేక / సామాన్య)

5. సమానత్వపు హక్కు ప్రధాన ఆశయము .......... సమానత్వాన్ని స్థాపించడం. (సాంఘిక / నైతిక / రాజకీయ)

**C) ఖాళీలను పూరింపుము**

1. వ్యక్తి స్వాతంత్ర్యం హక్కులో ఎన్నిరకాల స్వాతంత్ర్యాలకు రక్షణ కల్పించబడింది.

   ఎ) 5 బి) 6 సి) 7 డి) 8 (బి)

2. పోలీసులు అరెస్టు చేసిన వ్యక్తిని ఎన్ని గంటలలో సమీప న్యాయమూర్తి ముందు హాజరుపరచాలి.

   ఎ) 12 గం॥లు బి) 24 గం॥లు సి) 36 గం॥లు డి) 48 గం॥లు (బి)

3. ఒక వ్యక్తిని ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చేసినప్పుడు, అతనిని ఎంత కాలంపాటు జైల్లో నిర్బంధించవచ్చును.

   ఎ) 3 నెలలు బి) 6 నెలలు సి) 12 నెలలు డి) 18 నెలలు (ఎ)

4. విద్యా హక్కు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కుగా రూపొందించబడినది.

   ఎ) 84వ, సవరణ చట్టం బి) 86సవరణ చట్టం సి) 88వసవరణ చట్టం (బి)

**D) ఖాళీలను పూరించుము.**

1. ....................... సంవత్సరాలలోపు పిల్లలను గనులు, ఫ్యాక్టరీలలో పనిచేయడాన్ని చట్టబద్ధంగా నిషేధించడమైనది. (14/16/18)

**E) ఖాళీలను పూరించుము.**

1. లౌకిక రాజ్యాంలో మతం ఈ క్రింది వానిలో దేనికి సంబంధించినది (వ్యక్తి సంబంధించినది / సమాజానికి సంబంధించినది / రాజ్యాంగానికి సంబంధించినది)
2. పూర్తిగా లేదా పాక్షికంగా రాజ్యాం ఆర్థిక సహాయం పొందుతున్న విద్యా సంస్థలో ........................ బోధన జరుపరాదు. (నైతిక సంబంధమైన / మత సంబంధమైన / రెండింటిలో ఏదీకాదు)

**F) ఖాళీలను పూరించుము.**

1. మతప్రాతిపదికన లేదా భాషా ప్రాతిపదికన గల .................. వారు తమ అభివృద్ధి కై స్వంత విద్యా సంస్థలను ఏర్పాటు చేసికోవచ్చు. (మైనార్టీ వారు / మెజార్టీ వర్గాల వారు)
2. భారతదేశంలో ఏ న్యాయస్థానాలు రిట్లు జారీచేస్తారు (దిగువ కోర్టు / సబార్డినేట్ కోర్టు/ ఉన్నత న్యాయస్థానాలు)
3. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిర్బంధంలోకి తీసికోబడిన వ్యక్తిని న్యాయస్థానం ముందు హాజరుపరచవలెనని చెప్పే రిట్ ఏది? (మాండమాస్ / ప్రోహిబిషన్ / హెబియస్ కార్పస్)
4. ఒక వ్యక్తిని ఏ అధికారం కింద తాను ఆపదవిలో కొనసాగుతున్నాడో తనకు చూపమని పేర్కొనే రిట్ ఏది?

   (కోవారంటో / సెర్షియోరారి / మాండమాస్)
5. కింద న్యాస్థానం తాను విచారిస్తున్న కేసు విచారణను ఆపివేసి, దానిని మరో న్యాస్థానానికి బదిలీ చేయవలసిందని ఉన్నత న్యాయస్తానం దిగువ న్యాయస్థానాలకు జారీచేసే రిట్ పేరేమిటి?

   (హెబియస్ కార్పస్ / ప్రొహిబిషన్ / సెర్షియోరారి)

**G) తప్పు / ఒప్పులను వ్రాయుము.**

1. హక్కులు, విధులు అనేవి ఒక నాణ్యానికి ఉండే బొమ్మ, బొరుసు లాంటివి ఒప్పు/తప్పు
2. ప్రాథమిక హక్కులు రాజ్యాంగం ప్రాంరభంలోనే పొందుపరుచబడ్డాయి ఒప్పు/తప్పు
3. ప్రాథమిక హక్కులతోపాటే ప్రాథమిక విధులు ఒకేసారి రాజ్యాంగంలో పొందుపరచబడినవి ఒప్పు/తప్పు
4. ప్రస్తుతం రాజ్యాంగంలో 10 ప్రాథమిక విధులే ఉన్నాయి ఒప్పు/తప్పు

**H) ఖాళీలను పూరింపుము**

1. ప్రాథమిక విధులు న్యాయ సమ్మతమైనవా / న్యాయ సమ్మతమైనవి కావా?

   (న్యాయ సమ్మతమైనవి కావు)
2. ప్రాథమిక విధులు స్పష్టమైనవా / అస్పష్టమైనవా (స్పష్టమైనవి)

# 7

# ఆదేశిక సూత్రాలు

భారత రాజ్యాంగ ప్రధాన ధ్యేయం భారతదేశంలో రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం మాత్రమే కాదు. ప్రజలకు ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని కల్పించే "సంక్షేమ రాజ్యాన్ని స్థాపించటం". ఈ ఉద్దేశాన్ని మనసులో ఉంచుకొనే మన రాజ్యాంగ నిర్మాతలు 'ప్రజలు ఆశించ దగ్గ నియమాలను, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు పాటించదగ్గ మార్గదర్శకాలను ఐర్లాండు రాజ్యాంగము వలన ప్రభావితం చెంది, రాజ్యాంగంలోని నాల్గవ భాగంలో పొందుపరిచారు. ఈ నిబంధనలే ఆదేశిక సూత్రాలుగా పిలవబడుతున్నవి.

**లక్ష్యాలు (Objectives):**

- ఆదేశిక సూత్రాల అర్థాన్ని గూర్చి తెలుసుకోగలరు;
- ఆదేశిక సూత్రాలు నాలుకు భాగాలుగా వర్గీకరించబడినవి. అవి:
    1. ఆర్థిక, సాంఘిక సూత్రాలు
    2. గాంధేయ సిద్ధాంతాలకనుగుణమైన సూత్రాలు;
    3. పరిపాలనా సంబంధమైన సూత్రాలు మరియు అంతర్జాతీయ శాంతికి సంబంధించిన సూత్రాలు;
- సార్వత్రిక విద్యా విధానాన్ని పెంపొందించడంలోను, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించుటలోను మరియు స్త్రీల హోదాను పెంపొందించుటలోను ఆదేశిక సూత్రాల పాత్రను గుర్తించడం;
- భారతదేశంలో ఆచరణాత్మక 'సంక్షేమ రాజ్య స్థాపన'కు ఆదేశిక సూత్రాలు ఏ విధంగా దోహదం చేస్తాయో వివరించవచ్చు;
- ఆదేశిక సూత్రాల ధ్యేయం దేశంలో ఆర్థిక, సాంఘిక ప్రజాస్వామ్య వ్యవస్థను స్థాపించుటయేనని విశదీకరించడం;
- ఆదేశిక సూత్రాలను వివిధ స్థాయిలలో అమలు పరుచుటలో ప్రభుత్వం పాత్రను విశదీకరించడం;
- ప్రాథమిక విధుల భావనను ప్రశంసించడం;
- రాజ్యాంగంలోని ప్రాథమిక విధులను గుర్తించడం;
- ప్రాథమికవిధులు న్యాయసమ్మతమైనవి కాకపోయినప్పటికీ, వాటిని రాజ్యాంగంలో పొందుపరచుట వలన, ప్రశంసించడం;

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. ఆదేశిక సూత్రాల వర్గీకరణను వివరింపుము లేదా భారతరాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను వివరింపుము?**

భారత రాజ్యాంగంలోని 4వ భాగంలో 36 నుంచి 51 వరకు గల ప్రకరణములు ఆదేశిక సూత్రాలను గురించి వివరించాయి. దేశంలో ఆర్థిక, సాంఘిక సమానత్వాన్ని సాధించి, సంక్షేమ రాజ్యాన్ని ఏర్పాటుచేయుటయే వీటి ప్రధాన ధ్యేయం. వీటిని నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి : 1) ఆర్థిక, సాంఘిక సూత్రాలు (సామ్యవాద సూత్రాలు) 2) గాంధేయ సూత్రాలు, 3) అంతర్జాతీయ శాంతి, భద్రతలకు సంబంధించిన సూత్రాలు 4) ఇతర ఆదేశిక సూత్రాలు.

**ఆర్థిక, సాంఘిక సూత్రాలు లేదా సంక్షేమ సూత్రాలు :**

ఈ క్రింది వివరించబడిన సూత్రాల ద్వారా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో ఆర్థిక, సాంఘిక సంక్షేమాన్ని పెంపొందించుటకు కృషిచేస్తాయి. అవి:

1. స్త్రీ, పురుషులందరికి జీవనోపాధిని కల్పించుట
2. జాతీయ సంపదను కొద్దిమంది చేతులలో కేంద్రీకరింపబడకుండా చూసి, దానిని న్యాయసమ్మతముగా ప్రజలందరి మధ్య పంపిణీచేయుట.
3. స్త్రీ-పురుషులకు సమానవేతనాలను కల్పించుట
4. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషిచేయుట, వారికి తగిన ఉపాధిని కల్పించుట
5. బాల, బాలికలను, యువకులను దోపిడికి గురికాకుండా చూడడం.
6. కార్మికుల ఆరోగ్యం, శక్తి దుర్వినియోగం కాకుండా చూడటం.
7. నిరుద్యోగులకు, వ్యాధిగ్రస్తులకు, వికలాంగులకు, అనాథలకు, ఆదరణలేని వృద్ధులకు ఆర్థిక సహాయం అందించడం.
8. గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సౌకర్యాలను మరియు మాత-శిశు సంరక్షణాలయాలను ఏర్పాటుచేయుట.
9. కార్మికులకు పని గంటలు నిర్ణయించుట మరియు యాజమాన్యంలో భాగస్వామ్యంను కల్పించుట.
10. షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రజల అభ్యున్నతికి అవసరమైన ఆర్థిక, విద్యా ప్రయోజనాలను కల్పించుట మొదలగునవి.

**2. గాంధేయ సూత్రాలు :-**

గాంధీజి ఆదర్శాల కనుగుణంగా ఉండే కొన్ని సూత్రాలు ఆదేశిక సూత్రాలలో చేర్చబడినవి. అవి:

1. తగినన్ని అధికారాలనిచ్చి గ్రామ పంచాయితీలను ఏర్పాటుచేయడం, వాటి ద్వారా స్థానికులకు పరిపాలనలో శిక్షణ ఇచ్చుట.
2. గ్రామీణ ప్రాంతాలలో కుటీర పరిశ్రమలను స్థాపించి, సమర్ధవంతముగా నిర్వహించుట.
3. ఆరోగ్యానికి హానికలిగించే మత్తుపానీయాలను, మాదక ద్రవ్యాలను నిషేధించడం.
4. గోవులు, దూడలు, ఇతర పాడి పశువుల వధను నిషేధించుట.
5. వ్యవసాయం, పశుపోషణలను, శాస్త్రీయ పద్ధతులలో పెంపొందించాలి.
6. బలహీనవర్గాల ప్రజల విద్యా, సామాజిక ప్రగతికి రాజ్యం ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

**3. అంతర్జాతీయ శాంతికి సంబంధించిన సూత్రాలు :-**

అంతర్జాతీయ స్థాయిలో శాంతి, భద్రతల స్థాపనకు భారతదేశం కృషిచేయవలెను.

1. అంతర్జాతీయ శాంతి, భద్రతలను కాపాడటం.
2. వివిధ దేశాలమధ్య గౌరవప్రదమైన దౌత్య సంబంధాలను నెలకొల్పడం.
3. అంతర్జాతీయ స్థాయిలో రూపొందించబడే చట్టాలను, ఒప్పందాలను గౌరవించడం.
4. అంతర్జాతీయ వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడాన్ని ప్రోత్సహించడం.

**4. ఇతర ఆదేశిక సూత్రాలు :-**

1. దేశంలోని పౌరులందరికి ఉమ్మడి పౌరస్మృతిని అమలుపరచుట
2. చారిత్రక కట్టడాలను, స్మారక చిహ్నాలను పరిరక్షించుట
3. పర్యావరణాన్ని పరిరక్షించి, అడవులు-వన్యప్రాణులను కాపాడులకు రాజ్యం కృషిచేయవలెను.

**5. అదనపు సూత్రాలు :-**

42, 44 రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా ఆదేశికసూత్రాలకు కొన్ని అదనపు సూత్రాలు చేర్చబడినవి. అవి:

1. బాల, బాలికల వికాసానికి తగిన అవకాశాలను కల్పించుట
2. పేదలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించుట.

3. కర్మాగార నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించుట

4. పర్యావరణ, అటవీ సంపదల పరిరక్షణకు కృషిచేయడం

5. భిన్న ప్రాంతాల వృత్తులలోని వ్యక్తుల మధ్య, వ్యక్తుల సమూహాల మధ్య ఉండే అంతస్తులు, అవకాశాలు, ఆదాయాలలోని అసమానతలను తొలగించవలెను.

**2. (ఎ) బాలకార్మిక వ్యవస్థ మరియు (బి) సమాజంలో స్త్రీ స్థాయిని పెంపొందించే విషయాలపై ఆదేశక సూత్రాలను గూర్చి వివరించండి.**

**జ. (ఎ) బాలకార్మికులు :–** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకై ఆదేశక సూత్రాల ద్వారా చిన్నపిల్లల అభివృద్ధి కోసం అనేక సదుపాయాలు కల్పించబడ్డాయి. అదే విధంగా ప్రాథమిక హక్కులలోని 'పీడనను'నిరోధించే హక్కు' ద్వారా చిన్నపిల్లలు గనులు, పరిశ్రమలు వారి ఆరోగ్యానికి సరిపడని ప్రమాదకరమైన పనులను చేయడాన్ని నిషేధించినది.

**బాలకార్మిక వ్యవస్థకు గల కారణాలు :–** రాజ్యాంగం ఇన్ని నిబంధనలు పొందుపరచినప్పటికిని, బాలకార్మిక వ్యవస్థలో ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాము. అందుకుగల కారణం :

1) అనేక కుటుంబాలలోని పేదరికము మరియు తల్లిదండ్రుల ఆలోచనధోరణి మారకపోవడమే.
2) కుటుంబ ఆదాయాన్ని పెంచే ప్రయత్నంలో భాగంగా తల్లిదండ్రులే తమ పిల్లలను ఎదో ఒక వృత్తిచేసి, ఆదాయాన్ని సంపాదించి తెమ్మని వత్తిడి చేస్తున్నారు.
3) బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించబడకపోవడానికి కారణం ప్రధానంగా తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల శ్రద్ధ చూపకపోబడమే.
4) పేదరికము అధికంగా ఉండటం,సామాజిక సమస్యలు బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించలేకపోవడానికి ప్రధాన కారణము.
5) అధికంగా ప్రభుత్వంచేసే ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయి.
6) దేశంలో ఎదురౌతున్న అనేక సామాజికరుగ్మతలు కూడా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించబడలేకపోవడానికి కారణమౌతున్నాయి.

కాబట్టి భావిభారత పౌరులైన చిన్నారులు వెట్టిచాకిరి దోపిడి నుండి విముక్తిగావించబడినపుడే, మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె. అబ్దుల్ కలాం కన్న కలలు '2020' భారతాభివృద్ధిని సాధించగలము. పిల్లలు చిన్నవయస్సులో పొందాల్సిన ఆనందం, విద్యాహక్కుకు దూరంగా జీవించకూడదు. వీటిని ప్రతి పిల్లవాడు అనుభవించాల్సిందే.

**(బి) సమాజంలో స్త్రీలు – వారి హోదా :–** స్త్రీ, పురుషులిద్దరు అన్ని విషయాలలో సమానులే. వారిరువురికి సమానమైన శక్తి సామర్థ్యాలున్నాయి. కాని మన సమాజం పురుషాధిక్యత కలిగిన సమాజం. అందులో తండ్రి కుటుంబ యజమాని అయితే, తల్లిది ద్వితీయ స్థానము. ఇలాంటి సమాజంలో స్త్రీ సహజంగా బలహీనురాలు. దీనితోపాటు వరకట్నం, పరదా పద్ధతి వంటి సాంఘిక దురాచారాలను మత సాంప్రదాయాలను స్త్రీ ఎదుర్కొనవలసి వస్తుంది.

**స్త్రీ హోదాను పెంచే విషయాలు :**

1) రాజ్యాంగంలో పొందుపరచిన 'ప్రాథమిక హక్కులు మరియు ఆదేశిక సూత్రాల ద్వారా భారతదేశంలో స్త్రీ హోదాను పెంచే ప్రయత్నాలు జరిగినవి.
2) స్త్రీ విద్య తప్పనిసరిగా సాధించబడాలని భావించబడింది.
3) పురుషులతోపాటు స్త్రీలకు జీవనోపాధి మరియు సమాన వేతనాలు కల్పించబడ్డాయి.
4) స్రీ కార్మికులకు ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచుట
5) గర్భిణీస్త్రీలకు ప్రసూతి సౌకర్యాలు మరియు మాత–శిశు సంరక్షణాలయాలను ఏర్పాటుచేయాలని ఆదేశిక

సూత్రాలలో వివరించబడినవి.

6) ప్రాథమిక విధులలో కూడా స్త్రీల గౌరవ, ప్రతిష్టలకు భంగం కలిగించే చర్యలను విడనాడాలని వివరించబడింది.
7) దేశంలో అనేక శాసనాలు, న్యాయస్థానాల తీర్పులు సమాజంలో పురుషులతోపాటు స్త్రీల స్థాయిని పెంపొందించాలని వివరించాయి.
8) కుటుంబ ఆస్థిలో కూడా స్త్రీలకు పురుషులతో సమానహక్కు కల్పించబడింది.
9) వరకట్నపు హత్యలు, పురుషులు స్త్రీలను హింసించడం, సతీసహగమనం, గృహహింసలకు వ్యతిరేకంగా అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి.
10) స్త్రీ శిశుహత్యలు, భ్రూణ హత్యలు, బాలికల పట్ల వివక్షత, బాల్య వివాహాలు మొదలగు వాటిని నివారించుటకు అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి.

**మహిళా సాధికారికత :–** దేశంలో మహిళా సాధికారికతను సాధించేందుకు భారత ప్రభుత్వం 1992, 1993 సంవత్సరాలలో 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా మహిళలకు స్థానిక స్వపరిపాలన సంస్థలలో 33 శాతం సీట్లు కేటాయించబడ్డాయి. అదే విధంగా పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**3. ఆదేశిక సూత్రాలను అమలు పరచుటలో రాజ్యం పాత్రను పరిశీలించండి?**

'ఆదేశిక సూత్రాలు' నూతన సంవత్సర ఆరంభంలో చెప్పుకునేటువంటి 'శుభాకాంక్షలు' కన్న మెరుగైనవేమి కాదని కొందరి విమర్శకుల భావన. ప్రజలను అల్పసంతోషులుగా చేయుటకే వీటిని రాజ్యాంగంలో పొందుపరచారని మరికొందరి భావన. వీటికి న్యాయస్థానాల రక్షణ కూడా లేదు. అయినను ఆదేశక సూత్రాల ప్రాముఖ్యతను తక్కువగా అంచనా వేయరాదు. ఇవి పూర్తిగా నిరుపయోగమని చెప్పడానికి వీలు లేదు. వీటి వలన ఎన్నో ఉపయోగాలు కలవు. ఇవి రాజ్యాంగంలో ఇతర భాగాల కన్న శక్తివంతమైనవి. 'శ్రేయోరాజ్య' నిర్మాణానికి మూలస్థంభాల్లాంటివి. ఒక రకంగా దేశ దశ దిశలను నిర్దేశించే ధృవతారలాంటివి ఆదేశక సూత్రాలు.

**ఆదేశక సూత్రాల అమలులో రాజ్యం పాత్ర :** కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు సాధ్యమైనంతవరకు తమ వద్ద ఉన్న పరిమితమైన ఆర్థిక వనరులతో ప్రజలకు ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని కల్పించుటే వీటి ప్రధాన ఆశయము. వీటిలో చాలావరకు ప్రభుత్వంచే విజయవంతంగా అమలుపరచబడినవి. క్రింది విధంగా ఆదేశక సూత్రాలను అమలుపరచుటకు కొన్ని చర్యలు తీసుకోనబడినవి. అవి :

1) భూసంస్కరణ చట్టాలను రూపొందించి, జాగీర్‌దార్ మరియు జమిందారీ వ్యవస్థలను రద్దుచేశారు
2) దేశంలో పారిశ్రామికీకరణ మరియు హరిత విప్లవం ద్వారా వ్యవసాయ రంగంలో ఉత్పత్తులు బాగా పెరిగినవి.
3) స్త్రీ సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో కమీషన్ ఏర్పాటుచేయబడింది.
4) వ్యక్తిగత ఆస్థిపై పన్ను, భూమిపై పరిమితులు విధించబడ్డాయి.
5) స్వదేశీ సంస్థానాధీశులకు అమలులో ఉన్న రాజాభరణాలు రద్దుచేయబడినవి.
6) లైఫ్ ఇన్సురెన్స్, జనరల్ ఇన్సురెన్స్ వంటి ఆర్థిక సంస్థలు మరియు బ్యాంకులు జాతీయంచేయబడినవి.
7) ఆర్థిక అసమానతలను తొలగించేందుకై, ఆస్థిహక్కును ప్రాథమిక హక్కుల జాబితానుండి తొలగించారు.
8) దేశంలో పేద ప్రజలను ఆదుకోవడానికి సబ్సిడీలను ప్రవేశపెట్టారు.
9) స్త్రీ, పురుషులిద్దరికి సమాన వేతనాలు కల్పించబడ్డాయి.
10) దేశంలో అంటరానితనం నిషేధించబడింది. అదే విధంగా యస్.సి., యస్.టి., బి.సి. వర్గాల అభివృద్ధికి అనేక పథకాలు రూపొందించబడ్డాయి.

11) 73, 74 రాజ్యాంగ సవరణా చట్టాల ద్వారా గ్రామీణ, పట్టణపాలనా సంస్థలకు ఎక్కువ అధికారాలు కల్పించబడ్డాయి. వీటికి రాజ్యాంగ ప్రతిపత్తి కూడా కల్పించబడింది.

12) గ్రామీణ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం చిన్నతరహా మరియు గ్రామీణ పరిశ్రమలు మరియు ఖాదీ వంటివి ప్రోత్సహించబడ్డాయి.

13) అంతర్జాతీయ శాంతిభద్రతల స్థాపనకు ఇండియా ఐక్యరాజ్యసమితితో అనేక విధాలుగా సహకరించాల్సి ఉంది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. ఆదేశిక సూత్రాల స్వభావాన్ని వివరించి, వాటిని ఏ విధంగా అమలుపరచవచ్చునో వివరించండి?**

భారతరాజ్యాంగం మరో ముఖ్య లక్షణం 'ఆదేశిక సూత్రాలు'. వీటిని భారత రాజ్యాంగంలో 4వ భాగంలో, 36-51 నిబంధనల మధ్య పొందుపరచారు. ఐర్లాండు రాజ్యాంగము వలన ప్రభావితం చెంది, రాజ్యాంగనిర్మాతలు వీటిని భారత రాజ్యాంగంలో పొందుపరచారు. ఆదేశిక సూత్రాలు దేశంలో ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించుటకు ఉద్దేశించబడినవి. అదేవిధంగా ప్రజలకు ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని కల్పించు 'సంక్షేమ రాజ్యాన్ని స్థాపించుటయే వీటి యొక్క ముఖ్య ఉద్దేశము.

దేశ సంపద కొద్ది మంది చేతులలో కేంద్రీకరింపబడకుండా చూసి దేశంలో ఆర్థిక సమానత్వాన్ని సాధించుటకోసం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం ఇచ్చిన ఆదేశాలే ఈ ఆదేశిక సూత్రాలు. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు శాసనాల ద్వారా వీటిని అమలుపరచుటకు కృషిచేయవలెను. వీటికి న్యాయస్థానాల రక్షణ లేకపోయినప్పటికి సమాజం గుర్తింపు ఉంటుంది. ప్రభుత్వపాలనలో ఆదేశిక సూత్రాలకు ప్రథమస్థానం ఇవ్వబడింది.

**ఆదేశిక సూత్రాల వర్గీకరణ:-** సౌలభ్యంకోసం ఆదేశిక సూత్రాలను నాలుగు రకాలుగా వర్గీకరించారు. అవి : 1) ఆర్థిక, సాంఘిక సూత్రాలు (సామ్యవాద సూత్రాలు) 2) గాంధేయ సూత్రాలు, 3) అంతర్జాతీయ శాంతి భద్రతలకు సంబంధించిన సూత్రాలు 4) ఇతర సూత్రాలు

**2. ఆదేశిక సూత్రాలు 'సార్వత్రిక విద్యా విధానాన్ని' ఏ విధంగా అమలుపరుస్తాయో విశ్లేషించండి?**

దేశంలో ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని మరియు సంక్షేమ రాజ్యస్థాపన వంటి ఆశయాల సాధనకు 'నిరక్షరాస్యత' పెద్ద అవరోధము.

**సార్వత్రిక విద్య:-** వ్యక్తులు, సమాజాభివృద్ధిలో 'అక్షరాస్యత' ప్రధానపాత్ర వహిస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలో అక్షరాస్యత కేవలం 14 శాతం మాత్రమే. అప్పటినుండి సామాన్య ప్రజలలో విద్యావశ్యకతను పెంపొందించేందుకు భారత ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్నది. ఈ మేరకు రాజ్యాంగంలోని ఆదేశక సూత్రాలలో 45వ నిబంధనను పొందుపరచి 'నిర్బంద ఉచిత ప్రాథమిక విద్య' ను ప్రవేశపెట్టినది. అంతేగాక కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యాప్తి కోసం, విద్యావాకాశాన్ని పెంచేందుకును ప్రయత్నిస్తూనే ఉన్నాయి. అయినను దేశంలో నిరక్షరాస్యత ఎక్కువ శాతంలోనే ఉన్నది. అందుకై నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రభుత్వం వివిధ పథకాలను ప్రారంభించింది.

1) 1986 వ సంవత్సరంలో స్థాపించిన 'జాతీయ అక్షరాస్యత ప్రచార దళం' అక్షరాస్యత ప్రచారోద్యమము మరియు 'ఆపరేషన్ బ్లాక్ బోర్డు' వంటి పథకాల ద్వారా సామాన్య ప్రజలలో అక్షరాస్యతను పెంచే ప్రచారాన్నే ప్రభుత్వం చేపట్టింది.

2) విద్యార్థి దశలో (చిన్నపిల్లల వయస్సులో) ఎవరైతే విద్యా విధానాల వలన ఫలితాలను పొందలేక పోయారో, వారికోసం ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు విద్యనభ్యసింపచేయుటకు, అక్షరాస్యతను పెంచేందుకు

కృషిచేస్తున్నాయి. అందుకోసం 1) రాత్రిపూట నిర్వహించే బదులు 2) వయోజన విద్యాకేంద్రాలను ఏర్పాటుచేశాయి.

3) కరస్పాండెంట్ కోర్సుల ద్వారా దేశంలో దూర విద్యా కేంద్రాలు నిర్వహించబడుచున్నవి.

4) సార్వత్రిక విద్యాసాధనకై జాతీయ ఓపెన్ స్కూల్స్ మరియు ఓపెన్ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి.

5) ఆదేశక సూత్రాలలో ఉన్న నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య హక్కును 2002 లో చేయబడిన 86వ రాజ్యాంగ సవరణ ద్వారా, దానిని ప్రాథమిక హక్కులలో 21 ఎ నిబంధన క్రింద చేర్చబడినది.

**3. ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాల మధ్య గల సంబంధాన్ని గూర్చి క్లుప్తంగా వివరించండి?**

భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాలైన ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. దేశంలో రాజకీయ ప్రజాస్వామ్యం. ఆర్థిక - సాంఘిక ప్రజాస్వామ్య స్థాపనకు ఈ రెండూ ఎంతగానో దోహదపడతాయి. సామాజికపరంగా ఈ రెండు విశేష ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. అయితే వీటి మధ్య కొన్ని తేడాలు కూడా కలవు. అవి:

**ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాల మధ్యగల తేడాలు :-**

1. ప్రాథమిక హక్కులు ప్రజలకు ఉద్దేశించబడినవి. వాటిని రాజ్యం గుర్తించింది. అవి రాజ్య కార్యకలాపాల పరిధిని పరిమితం చేస్తాయి. అవి సంరక్షక స్వభావాన్ని కలిగి ఉంటాయి.
2. ప్రాథమిక హక్కులు న్యాయసమ్మతమైనవి. వీటికి న్యాయస్థానాల రక్షణ కలదు. ఆదేశిక సూత్రాల న్యాయసమ్మతమైనవి కావు, వాటికి న్యాయస్థానాల రక్షణ లేదు.
3. ప్రాథమిక హక్కుల పరిరక్షణకై సుప్రీంకోర్టు, హైకోర్టు వంటి ఉన్నత న్యాయస్థానాలు కొన్ని రిట్లను జారీచేస్తాయి. అట్టి రక్షణ ఆదేశక సూత్రాలకు లేదు.
4. ప్రాథమిక హక్కులు వ్యక్తి వికాసానికి దోహదం చేస్తే, ఆదేశిక సూత్రాలు సమాజ వికాసానికి ఉద్దేశించబడినవి.
5. ఏ చట్టం రూపొందించకుండానే ప్రాథమిక హక్కులు అమలులో ఉంటాయి. కొన్ని చట్టాల రూపకల్పన ద్వారానే ఆదేశిక సూత్రాలు అమలులోకి వస్తాయి.

**ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాల మధ్య గల సంబంధం :-** ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య పై తేడాలున్నను, వీటి మధ్య చాల సన్నిహిత సంబంధం ఉంది. రెండూ పరస్పర పోషకాలు, పూరకాలు, ప్రాథమిక హక్కులు రాజకీయ ప్రజాస్వామ్యానికి దోహదం చేస్తే, ఆదేశిక సూత్రాలు ఆర్థిక, సాంఘిక ప్రజాస్వామ్యానికి దోహదం చేస్తాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశిక సూత్రాలను ప్రాతిపదికగా తీసికొని ప్రణాళికలను, విధానాలను రూపొందిస్తాయి. ఆదేశిక సూత్రాలకు న్యాయస్థానాల రక్షణ లేకపోయినప్పటికి, ప్రజల సమ్మతి ఉంది. ఆదేశిక సూత్రాలను అమలుపరచలేని ఏ ప్రభుత్వాన్నైనా ప్రజలు మరలా జరిగే ఎన్నికలలో ఓడిస్తారు. రెండూ రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉంటాయి.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. ఆదేశిక సూత్రాలను వర్గీకరించండి?**

భారత రాజ్యాంగంలో, 4వ భాగంలో 36 నుంచి 51 నిబంధన మధ్య ఆదేశిక సూత్రాలు పొందుపరచబడినవి. వాటిని క్రింది విధముగా వర్గీకరించవచ్చును. 1) సామ్యవాద సూత్రాలు, 2) గాంధేయవాద సూత్రాలు 3) ఉదారవాద సూత్రాలు 4) అదనపు సూత్రాలు

**2. ఆదేశిక సూత్రాల స్వభావమును తెల్పుము?**

ఇవి వ్యక్తి ప్రయోజనాల కంటే, సమాజ శ్రేయస్సుకే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తాయి. సమసమాజ స్థాపనయో వీటి లక్ష్యము. ఇవి సమాజ, ఆర్థిక, సాంఘిక ప్రగతికి ఎంతో దోహదం చేస్తాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం వీటిని అమలుచేయాలని సూచించింది.

**3. ఆదేశిక సూత్రాలు న్యాయపరమైనవి వివరింపుము?**

ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల వలె న్యాయస్థానాల రక్షణ లేదు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరంగా వీటిని అమలుపరచవలెననే నిబంధన ఏదీ లేదు. వీటి అమలు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థికస్థోమత మీద ఆధారపడి ఉంటుంది. వీటిని అమలుచేయడం లేదని ఏ వ్యక్తి ఉన్నత న్యాయస్థానాలలో కేసు వేయడానికి వీలు లేదు.

**4. ఆదేశిక సూత్రాలలో సామ్యవాద సూత్రాలేవి?**

1) పౌరులందరికి జీవనోపాధిని కల్పించుట
2) పురుషులతో పాటు స్త్రీలకు సమానమైన వేతనాలను కల్పించుట
3) జాతీయ సంపదను వ్యక్తుల మధ్య న్యాయసమ్మతముగా పంపిణీ చేయుట
4) నిరుద్యోగులకు, వృద్ధులకు, వికలాంగులకు జీవన భృతిని కల్పించుట మొదలగునవి.

**5. స్త్రీ - శిశు సంక్షేమానికి సంబంధించిన విధులేవి?**

1) స్త్రీ - పురుషులందరికి సమానవేతనాలు కల్పించుట.
2) బాల, బాలికల వికాసానికి ఇతోధికంగా అవకాశాలను కల్పించుట
3) స్త్రీలకు ప్రసూతి సౌకర్యాలను కల్పించుట
4) హేతబద్ధమైన పనిగంటలను నిర్ణయిచడం
5) మాత - శిశు సంరక్షణకై చర్యలు గైకొనడం

**6. క్రొత్తగా చేర్చబడిన ఆదేశిక సూత్రాలను తెల్పుము (42, 44 రాజ్యాంగ సవరణచట్టాల ద్వారా)**

1) బాల, బాలికల వికాసానికి తగిన అవకాశాలను కల్పించడం
2) పేదలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం
3) పర్యావరణాన్ని పరిరక్షించి, అటవీ సంపదను కాపాడటం
4) కర్మాగార నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యాన్ని కల్పించడం.
5) ఆదాయం, హోదా, సదుపాయాలు, అవకాశాల విషయంలో అసమానతలను తగ్గించడం

**7. ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాల మధ్యగల తేడాలను మూడింటివి తెల్పుము?**

1. ప్రాథమిక హక్కులు ప్రజలకు ఉద్దేశించబడినవి. వాటిని రాజ్యం గుర్తించింది. అవి రాజ్య కార్యకలాపాల పరిధిని పరిమితం చేస్తాయి. అవి సంరక్షక స్వభావాన్ని కలిగి ఉంటాయి. కాని ఆదేశిక సూత్రాలు సంవర్ధకమైనవి. అవి రాజ్య కార్యకలాపాల పరిధిని విస్తృతల చేస్తాయి.
2. ప్రాథమిక హక్కులు న్యాయతమైనవి. వాటికి న్యాయస్థానాల రక్షణ కలదు. ఆదేశిక సూత్రాలు న్యాయ సమ్మతమైనవి కావు. వాటికి న్యాయస్థానాల రక్షణ లేదు.
3. ప్రాథమిక హక్కులు వ్యక్తి వికాసానికి దోహదం చేస్తే, ఆదేశిక సూత్రాలు సమాజ వికాసానికి ఉద్దేశించబడినవి.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము**

1. ఈ క్రింది ఇవ్వబడిన ఆదేశిక సూత్రాలను ఏ భాగానికి చెందినవో గుర్తించండి.
(గాంధేయ సూత్రాలు / ఆర్థిక - సాంఘిక సూత్రాలు / అంతర్జాతీయ శాంతి సూత్రాలు మరియు ఇతర సూత్రాలు)
2. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించుట ................................ (గాంధేయ సూత్రాలు)
3. స్త్రీ - పురుషులందరికి జీవనోపాధిని కల్పించుట ................................ (ఆర్థిక, సాంఘిక సూత్రం)

4. కార్మికులకు తగిన వేతనాలను కల్పించుట ................................ (ఆర్థిక, సాంఘిక సూత్రం)
5. 6 సంవత్సరాల వయస్సు నిండేంత వరకు చిన్న పిల్లలందరికి వారి వికాసానికి తగిన జాగ్రత్తలు, విద్య సౌకర్యాలను కల్పించుట ................................ (సాంఘీక, ఆర్థిక సూత్రం)
6. చారిత్రక కట్టడాలను, స్మారక చిహ్నాలను పరిరక్షించుట .......................... (ఇతర అంశాలు)
7. పర్యావరణాన్ని పరిరక్షించుట, అడవులు వన్య ప్రాణులను కాపాడుటకు కృషి చేయుట ................................ (ఇతర అంశాలు)

**2. క్రింది ఇవ్వబడిన ప్రశ్నలకు, ఇవ్వబడిన జవాబులలో సరియైనదానిని గుర్తించండి**

1. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలో అక్షరాస్యత శాతమెంత? ( )
ఎ) 12% బి) 14% సి) 16% డి) 18%
2. జాతీయ విద్యా విధానం ఏ సంవత్సరములో ప్రారంభించబడింది? ( )
ఎ) 1984 బి) 1986 సి) 1988 డి) 1989
3. రాజ్యాంగంలో ఏ బాగంలో పీడనను నిరోధించే నిబంధన పొందుపరచబడింది ( )
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు సి) ఆదేశిక సూత్రాలు
4. ఈ క్రింది వానిలో పురుషులతో పాటు స్త్రీలకు సమానవేతనాలు కల్పించాలని చెప్పింది( )
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు సి) ఆదేశక సూత్రాలు
5. భారతదేశంలో ఏ సంవత్సరంలో సమగ్ర స్త్రీ – శిశు సంక్షేమాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయబడింది
ఎ) 1978 బి) 1985 సి) 1992 డి) 1995

**3. ఖాళీలను పూరింపుము?**

1. ఏ తరహా ........................ రాజ్యం సమాజంలోని బడుగు, బలహీన వర్గాలకు ఉచితంగా వస్తువులు మరియు సేవలను అందించే బాధ్యత స్వీకరిస్తుంది. (సామ్యావాద / దాతృత్వంగల/సంక్షేమం)
2. ప్రభుత్వం జాతీయ సంపదను ........................ పంపిణీ చేయడానికి ప్రయత్నిస్తుంది. (సమానమైన / సమానంకాని / న్యాయమైన)
3. దేశ వ్యాప్తంగా ........................ వ్యవస్థ నిషేధించబడింది (పెట్టుబడిదారి / జమిందారి / కుల వ్యవస్థ)
4. ఏ తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ........................ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు ఏర్పాటు చేయబడింది. ( చిన్న తరహా / మధ్యతరగతి / కుటీర పరిశ్రమ)
5. ఏ రాజ్యాంగ సరవణ చట్టం ద్వార పంచాయితీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించబడింది........ (72వ సంవరణ చట్టం / 73వ సవరణ చట్టం / 71 వ సవరణ చట్టం)

**4. ఖాళీలను పూరింపుము?**

1. ఆదేశిక సూత్రాలు ......................... స్వభావాన్ని కలిగి ఉన్నవి. ( సంరక్షక / సంవర్ధక / తటస్థ)
2. ప్రాథమిక హక్కుల ఆశయం ప్రతి .................. అభివృద్ధి కాంక్షించుట (కుటుంబం / సమూహం / వ్యక్తి)
3. ఆదేశిక సూత్రాల ఉద్దేశం ............... ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేస్తాయి (రాజకీయ / సాంస్కృతిక / ఆర్థిక – సాంఘీక)
4. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య పరస్పర ............ సంబంధం ఉంది (సన్నిహిత / పరోక్ష)

# 8

# భారత సమాఖ్య వ్యవస్థ

సమాఖ్య వ్యవస్థలో రెండు భిన్నమైన ప్రభుత్వ వ్యవస్థలు ఉంటాయి. అవి: కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో ఏర్పడి, రాజ్యాంగ పరిధిలో తన అధికార విధులను నిర్వహిస్తుంటాయి. అవి రెండూ ఒకదానికొకటి పరస్పరం సహకరించుకుంటూ స్వతంత్ర అధికారాలను కలిగి ఉంటాయి. భారత సమాఖ్య వ్యవస్థ దేశంలో ఏకత్వాన్ని సాధించడానికి, జాతీయ సమైక్యతా లక్ష్యాల సాధనకు కృషి చేస్తుంది.

**లక్ష్యాలు (Objectives):**

1. సమాఖ్య వ్యవస్థ స్వభావాన్ని గుర్తించి, వివరించడం;
2. భారతదేశం సమాఖ్య వ్యవస్థను ఎందుకు ఏర్పాటు చేసుకొన్నదో వివరించడం;
3. భారత రాజ్యాంగం యొక్క సమాఖ్య లక్షణాలను గుర్తించడం;
4. భారత సమాఖ్య వ్యవస్థలోని ఏకకేంద్ర లక్షణాలను గుర్తించి వివరించడం;
5. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం ఆధిపత్యాన్ని కలిగి ఉందని గుర్తించడం;
6. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పద్ధతిని పేర్కొనడం;

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. "భారత రాజ్యాంగం సమాఖ్య వ్యవస్థను ఏర్పాటుచేసింది, అయినను అది ఏకకేంద్ర స్ఫూర్తిని కలిగి ఉంది" వివరించండి.**

భారత రాజ్యాంగము భారతదేశంలో 'సమాఖ్య వ్యవస్థను' ఏర్పాటుచేసింది. అయితే వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని సమాఖ్య రాజ్యాంగాల జాబితాలో చేర్చలేము. ఎందుకంటే మన రాజ్యాంగ నిర్మాతలు మన సమాఖ్యలో కొన్ని 'సమాఖ్యేతర లేక ఏకకేంద్ర ప్రభుత్వ లక్షణాలను పొందుపరచారు.

**భారత సమాఖ్య స్వభావం :-** భారత రాజ్యాంగములో 'సమాఖ్య' అనుపదం ఎక్కడా వాడబడలేదు. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లోని మొదటి నిబంధన భారతదేశాన్ని "యూనియన్ ఆఫ్ స్టేట్స్" (రాష్ట్రాల కలయికగా) అభివర్ణించింది.

పై వివరించిన ప్రకటనలో రెండు విషయాలు ఇమిడి ఉన్నాయి. అవి:

1. భారతదేశం వివిధ రాష్ట్రాల మధ్య కుదిరిన ఫలితంగా ఏర్పడలేదు.

2. భారతదేశంలోని రాష్ట్రాలకు సమాఖ్య నుండి విడిపోయే స్వాతంత్ర్యం లేదు. అంతేగాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికి ఒకే రాజ్యాంగం అమలులో ఉంది. ఈ రాజ్యాంగం ప్రకారం ఏ రాష్ట్రప్రభుత్వం కూడ దేశం నుండి బయటకు వెళ్ళకుండా, రాజ్యాంగ పరిధిలోనే తమ విధులు నిర్వర్తిస్తాయి. మన సమాఖ్య వ్యవస్థ రాజ్యాంగబద్ధంగా ఏర్పడినందున, కేంద్ర-రాష్ట్రాలు విడాపోవడానికి వీలు లేదు.

**భారతదేశంలో సమాఖ్య లక్షణాలు :-**

1. భారత రాజ్యాంగం లిఖితమైనది
2. రాజ్యాంగంలోని కొన్ని అంశాలను సవరించేటప్పుడు దృఢంగా ఉంటుంది
3. కేంద్ర-రాష్ట్రాల మధ్య అధికారులను మూడు జాబితాలుగా విభజించబడినది.
4. స్వతంత్ర్య ప్రతిపత్తిగలిగిన న్యాయశాఖ ఏర్పాటుచేయబడినది.
5. ద్విశాసన సభా విధానము

**భారతదేశంలో ఏకకేంద్ర స్వభావం - లక్షణాలు :-**

1. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్లను నియమిస్తుంది. గవర్నర్ల సూచనల మేరకే కేంద్రం రాష్ట్రపాలనా వ్యవహారాలలో జోక్యం చేసుకొంటుంది. గవర్నర్ రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వాహకుడిగా కంటే, రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరిస్తాడు. దీనివలన కేంద్రం ఎక్కువ అధికారాలను చెలాయించే అవకాశం ఉంది.
2. జాతీయ అత్యవసర పరిస్థితులలో కేంద్రం రాష్ట్రాలపై అధిపత్యాన్ని కలిగి ఉంటుంది.
3. సాధారణంగా సమాఖ్య రాజ్యాలలో ద్విశాసన సభావిధానం ఏర్పడి, ఎగువసభలో అన్ని రాష్ట్రాలకు సమానమైన ప్రాతినిధ్యం కల్పించబడుతుంది. రాష్ట్రాల హక్కులు పరిరక్షించబడతాయి. కాని మన రాజ్యసభలో అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించబడలేదు.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. భారత రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాలను వివరింపుము?**

భారత రాజ్యాంగంలో ఏకకేంద్ర లక్షణాలతో కూడిన సమాఖ్య వ్యవస్థ ఏర్పాటుచేయబడింది. భారత రాజ్యాంగం సాధారణ పరిస్థితులలో సమాఖ్యగాను, అత్యవసర పరిస్థితులలో ఏకకేంద్ర వ్యవస్థగా కొనసాగుతుంది. సమాఖ్య అనగా, "కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన జరిగి, రాజ్యాంగ పరిధిలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు స్వతంత్రంగా అధికారాలను చెలాయిస్తూ, రాజ్యపాలన చేయడమే".

**1. లిఖిత రాజ్యాంగము :-** సమాఖ్య వ్యవస్థకు లిఖిత రాజ్యాంగం తప్పనిసరి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నిర్మాణ, నిర్వహణలను నిర్దేశించేది లిఖిత రాజ్యాంగమే. భారత రాజ్యాంగం లిఖిత పూర్వకమైనది. ప్రపంచంలోకెల్లా సుదీర్ఘమైనది. దీనికి రాజ్యాంగ ఔన్నత్యం కూడా ఆపాదించబడినది. దేశంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికార పరిధులను రాజ్యాంగం నుంచే పొంది, స్వతంత్రంగా అధికార, విధులను చెలాయిస్తాయి.

**2. దృఢ రాజ్యాంగము :-** సమాఖ్య రాజ్యంలో దృఢ రాజ్యాంగం అమలులో ఉంటుంది. దీనిని సులభంగా మార్చుటకు వీలుండదు. భారత రాజ్యాంగంలోని కొన్ని రాజ్యాంగ నిబంధనలను సవరించుటకు పార్లమెంటులో ఒక ప్రత్యేకమైన పద్ధతి సూచించబడినది. రాజ్యాంగ సవరణా బిల్లుకు పార్లమెంటు ఉభయ సభలలో హాజరయి, ఓటు వేసిన వారిలో 2/3 వంతు మెజార్టీ సభ్యుల ఆమోదం అవసరం. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడుతుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత రాజ్యాంగ సవరణ అమల్లోకి వస్తుంది. కాబట్టి భారత రాజ్యాంగాన్ని కొంతవరకు దృఢ రాజ్యాంగముగా పేర్కొనవచ్చును.

**3. అధికార విభజన :-** సమాఖ్య ప్రభుత్వానికి మూలం అధికార విభజన. భారత రాజ్యాంగంలో అధికార విభజన స్పష్టముగా పేర్కొనబడింది. భారత రాజ్యాంగం పాలనాంశాలను మూడు జాబితాలుగా విభజించింది. అవి 1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా 3) ఉమ్మడి జాబితా. (నోట్ : 3వ జవాబులో వీటి వివరణ కలదు)

**4. న్యాయశాఖ స్వతంత్ర ప్రతిపత్తి :-** స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయశాఖ మాత్రమే సమాఖ్య వ్యవస్థను

సంరక్షించగలదు. అది రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించి, దాని పవిత్రతను కాపాడుతుంది. మన సుప్రీంకోర్టుకు ప్రాథమిక విచారణాధికార పరిధి కలదు. దానితోనే కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వచ్చే వివాదాలను సుప్రీంకోర్టు పరిష్కరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శాసనాలు మరియు ఆర్డినెన్స్‌లు రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే, అవి చెల్లవని చెప్పు న్యాయసమీక్షాధికారం కూడా మన ఉన్నత న్యాయస్థానాలకు కలదు.

**2. భారత రాజ్యాంగంలోని 'ఏకకేంద్ర లక్షణాలను' వివరింపుము?**

జ. భారత రాజ్యాంగ నిర్మాతలు భారత సమాఖ్యలో ఏకకేంద్ర ప్రభుత్వ లక్షణాలను కూడా పొందుపరచారు. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లోని మొదటి నిబంధన 'ఇండియాను యూనియన్ ఆఫ్ స్టేట్స్' అని అభివర్ణించింది. కాబట్టి దేశం అత్యవసర పరిస్థితులలో ఏకకేంద్ర స్వభావాన్ని, సాధారణ పరిస్థితులలో సమాఖ్య స్వభావాన్ని సంతరించుకుంది.

**భారత రాజ్యాంగంలో ఏకకేంద్ర ప్రభుత్వ లక్షణాలు :-** మన రాజ్యాంగం ప్రకారం మన రాజకీయ వ్యవస్థలో ఈ క్రిందివి ఏకకేంద్ర ప్రభుత్వ లక్షణాలు అవి:

1. భారతీయులందరికి దేశంలో ఏ ప్రాంతంలో నివసించినప్పటికి ఒకే పౌరసత్వం కల్పించబడింది.
2. భారతదేశమంతటికి ఒకే రాజ్యాంగం అమలులో ఉంది.
3. ప్రధాన ఎన్నికల కమీషనర్, కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వంటి జాతీయస్థాయి అధికారులు కేంద్ర ప్రభుత్వంచే నియమించబడుచున్నారు.
4. దేశం మొత్తానికి ఏకీకృత న్యాయవ్యవస్థ ఏర్పాటయింది.
5. పార్లమెంటుకు ఎక్కువ శాసన నిర్మాణాధికారాలు కలవు.
6. అధికార విభజనలో కేంద్రానికి ఎక్కువ పాలనాంశాలు కేటాయించబడ్డాయి. ఫలితంగా బలమైన కేంద్ర ప్రభుత్వం ఏర్పాటయింది.
7. రాష్ట్ర గవర్నర్లు కేంద్రంచే నియమించబడతారు.
8. రాష్ట్రాలలో పనిచేసే అఖిల భారత సర్వీసు ఉద్యోగులైన IAS, IPS వంటి అధికారాలు కేంద్రంచే నియమించబడతారు. వారు కేంద్రం నియంత్రణలోనే పనిచేస్తారు.
9. రాజ్యాంగ సవరణా బిల్లులను ప్రతిపాదించే విషయంలో రాష్ట్రాలకు చొరవలేదు. రాజ్యాంగ సవరణా తీర్మానాలను పార్లమెంట్ మాత్రమే చేయాలి.
10. ఆర్థిక అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నపుడు, పూర్తిగా రాష్ట్రాల ఆర్థిక నిధులపై కేంద్రం నియంత్రణ ఉంటుంది.
11. ఏదైనా ఒక రాష్ట్రంలో లేదా దేశంలో ఒక ప్రాంతంలోగాని అలజడులు సంభవించినపుడు కేంద్రం ఆ ప్రాంతానికి కేంద్ర రిజర్వు బలగాలను పంపిస్తుంది.
12. పార్లమెంటు ఒక ప్రత్యేక చట్టం ద్వారా రాష్ట్రాల భౌగోళిక సరిహద్దులను తగ్గించవచ్చును లేదా పెంచవచ్చును. అంతేగాక రాష్ట్రాల పేర్లలో కూడా మార్పులు చేయవచ్చు.
13. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండే తన విధులు నిర్వహిస్తుంది.

పై వివరించబడిన అంశాలను బట్టి, భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికే ఎక్కువ అధికారాలను కల్పించింది. దాంతో రాష్ట్రాలు కేంద్రం మీద ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. అటువంటి పరిస్థితులలో రాష్ట్రాలు కేంద్రంతో సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుచేత కొందరు రాజ్యాంగ నిపుణులు భారత సమాఖ్యను 'పాక్షిక సమాఖ్య' గా అభివర్ణించారు(Semi Federal).

**3. కేంద్ర - రాష్ట్రాల మధ్యగల శాసన సంబంధాలను క్లుప్తంగా వివరింపుము?**

**శాసన సంబంధాలు :-** భారత రాజ్యాంగంలోని 11వ భాగంలో, 245-255 మధ్యగల నిబంధనలు కేంద్ర-రాష్ట్రాల మధ్యగల శాసన సంబంధాలను గురించి వివరించాయి. కేంద్ర-రాష్ట్రాల మధ్యగల శాసన సంబంధాలకు సంబంధించి ప్రభుత్వాధికారాలు మూడు జాబితాలుగా విభజించబడ్డాయి. అయితే శాసనాధికారాలకు సంబంధించి రెండు జాబితాలు ప్రధానంగా ఉన్నాయి. ఒక జాబితా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది. రెండవది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది. వీటితోపాటు మూడవ జాబితా కూడా కలదు. అదే ఉమ్మడి జాబితా. ఈ అధికార విభజనకు సంబంధించిన అంశాలను రాజ్యాంగ నిర్మాతలు 1935 భారత ప్రభుత్వ చట్టం నుండి గ్రహించారు.

**1. కేంద్ర జాబితా :-** కేంద్ర జాబితాలో 97 పాలనాంశాలను పొందుపరచారు. (ప్రస్తుతం 99) వీటిలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన రక్షణ, ఆర్థిక, రైల్వే, విదేశీ వ్యవహారాలు, తంతీ-తపాలా మొదలగు పాలనాంశాలు కలవు. వీటిపై కేవలం పార్లమెంటుకు మాత్రమే శాసన నిర్మాణాధికారం కలదు. ఈ శాసనాలు దేశవ్యాప్తంగా అమలులో ఉంటాయి.

**2. రాష్ట్ర జాబితా :-** రాష్ట్ర జాబితాలో ప్రాంతీయ ప్రాముఖ్యత కలిగిన 66 పాలనాంశాలు (ప్రస్తుతం 61) కలవు. వీటిపై రాష్ట్ర శాసనసభలకు శాసన నిర్మాణాధికారం ఉంది. రాష్ట్ర జాబితాలో వ్యవసాయము. శాంతిభద్రతలు, పోలీసులు, జైళ్ళు మొదలైనవి ఉన్నాయి. సాధారణ పరిస్థితులలో కేంద్రం వీటిపై జోక్యం చేసుకోదు.

**3. ఉమ్మడి జాబితా :-** ఉమ్మడి జాబితాలో 47 పాలనాంశాలు (ప్రస్తుతం 52) కలవు. వీటిపై శాసననిర్మాణం చేసే అధికారం ఉమ్మడిగా పార్లమెంటు, రాష్ట్రశాసన సభలకు ఉంది. ఈ జాబితాలో వివాహము, విడాకులు, విద్యుచ్ఛక్తి, వార్తాపత్రికలు మొదలగునవి. అయితే ఒకానొక అంశముపై కేంద్ర-రాష్ట్ర శాసనాల మధ్య వివాదం ఏర్పడితే, కేంద్ర ప్రభుత్వ శాసనమే చెల్లుతుంది.

**4. అవశిష్టాధికారాలు :-** పై మూడు జాబితాలో చేర్చగా మిగిలిపోయిన పాలనాంశాలను అవశిష్టాధికారాలు అంటారు. ఉదా: అంతరిక్ష పరిశోధన శాఖ మొదలగునవి. 248వ నిబంధన ప్రకారం అవశిష్టాధికారాలు కేంద్రానికి చెందుతాయి. వీటిపై శాసనం చేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే కలదు.

రాష్ట్ర జాబితాలో పాలనాంశాలపై పార్లమెంటు శాసననిర్మాణం చేసే అధికారం కలదు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో రాష్ట్ర జాబితాలోని పాలనాంశాలపై పార్లమెంటు శాసనాలు చేస్తుంది.

**4. కేంద్ర - రాష్ట్రాల మధ్య గల పరిపాలనా సంబంధాలను క్లుప్తంగా వివరింపుము?**

**పరిపాలనా సంబంధాలు :-** భారత రాజ్యాంగంలోని 256-263 మధ్యగల నిబంధనలు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గల పాలనా సంబంధాలను గురించి వివరించాయి. అవి.

1. కేంద్ర ప్రభుత్వ శాసనాలకు అనుగుణంగా రాష్ట్రాలు తమ పరిపాలనను నిర్వహించుకోవాలి. కేంద్ర అవసరమని భావించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు పాలనా సంబంధమైన ఆదేశాలనిస్తుంది. కేంద్ర ప్రభుత్వ చట్టాలకు విరుద్ధంగా రాష్ట్రాలు తమ కార్యనిర్వహణాధికారాలను చెలాయించరాదు.
2. జాతీయ భద్రతా, రైల్వే ఆస్థులు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఆకాశవాణి, దూరదర్శన్ మొదలగు వాటికి సంబంధించి కేంద్ర విధులకు రాష్ట్రాలు అడ్డంకులు కలుగజేయకుండా, కేంద్రం రాష్ట్రాలకు ఆదేశాలనిస్తుంది.
3. అంతర్ రాష్ట్ర నదీ జలాల వినియోగం, పంపిణీ లేదా నియంత్రణకు సంబంధించి రాష్ట్రాల మధ్య వివాదం ఏర్పడితే, అవసరమైన శాసనాన్ని పార్లమెంటు రూపొందించవచ్చు.
4. రాష్ట్రాల మధ్య వచ్చే వివాదాలను పరిష్కరించేందుకై రాష్ట్రపతికి తగు సలహాలిచ్చేందుకు అంతర్ రాష్ట్ర మండలిని నియమించే అధికారం కేంద్రానికి ఉంది. (1991 లో అంతర్ రాష్ట్రమండలి ఏర్పాటయింది).
5. రాష్ట్రపాలనాంశాలపై నిర్ధిష్ట కాలపరిమితి వరకు అమలులో ఉండే విధంగా శాసనాలు చేయమని రాష్ట్రాలు

కేంద్రాన్ని కోరితే ఆ మేరకు పార్లమెంటు రాష్ట్ర జాబితాపై శాసనాలు చేస్తుంది.

6. కేంద్ర ప్రభుత్వం అవసరమని భావించినప్పుడు రాష్ట్రలకు తగు ఆదేశాలను జారీచేస్తుంది.
7. రాష్ట్ర గవర్నర్లు, హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్రాలలో పనిచేసే అఖిల భారత సర్వీసుల ఉన్నతాధికారులను నియమించేందుకు, తొలగించేందుకు రాష్ట్రపతికి అధికారం ఉంది.
8. రాజ్యసభ విజ్ఞప్తి మేరకు పార్లమెంటు నూతనంగా అఖిల భారత సర్వీసులను సృష్టించే అవకాశం రాజ్యాంగం కల్పించింది.

**5. కేంద్ర - రాష్ట్రాల మధ్య గల ఆర్థిక సంబంధాలను క్లుప్తంగా వివరింపుము?**

రాజ్యాంగంలోని 264-300 వరకు గల నిబంధనలు కేంద్ర-రాష్ట్రాల మధ్యగల ఆర్థిక సంబంధాలను వివరించెను. ఇతర విషయాలలో కన్న ఆర్థిక విషయాలలోనే కేంద్ర-రాష్ట్రాల మధ్య సంబంధాలు క్లిష్టమైనవి. రాజ్యాంగం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు స్వతంత్రమైన ఆర్థిక వనరులను కల్పించిన, వాటిపై పన్నులను ద్వారా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం సమకూరుతుంది.

1. కొన్ని పన్నులను కేంద్రం విధిస్తుంది. రాష్ట్రాలు మొత్తాలను వసూలు చేసికొని, వినియోగించుకొంటాము. వీటిలో స్టాంపు పన్ను, ఎక్సైజ్ బిల్లులపై వచ్చే ఆదాయం, మందుల తయారీపై విధించే సుంకాలు మొదలగునవి.
2. కొన్ని రకాల పన్నులు కేంద్రం విధించి, వసూలుచేసి రాష్ట్రాలకు అప్పగిస్తుంది. ఉదా: రైల్వే చార్జీలపై పన్ను, సముద్ర రవాణా సాధనాలపై, విమాన సర్వీసులపై విధించే పన్నులు.
3. కొన్ని రకాల పన్నులను కేంద్రం విధించి వసూలుచేసి, పార్లమెంటు ఒక చట్టం ఆమోదించడం ద్వారా ఈ రాబడిని పూర్తిగా గాని లేదా కొంత భాగాన్ని కేంద్ర-రాష్ట్రాల మధ్య విభజిస్తుంది. ఉదా: ఎక్సైజ్ సుంకాలు, సౌందర్య సాధనాలపై విధించే సుంకాలు మొదలగునవి.
4. కేంద్ర ప్రభుత్వం పన్నులు విధించి, వసూలు చేసుకొని, వాటిని తన వద్దే ఉంచుకొనే అధికారం కలిగి ఉంది. అవి: కస్టమ్స్, ఆదాయం పన్నుపై సుంకాలు మొదలగునవి.
5. కొన్ని పన్నులు కేంద్రం విధించి, వసూలు చేస్తుంది. ఆ విధంగా వచ్చిన మొత్తం రాబడి కేంద్ర-రాష్ట్రాల మధ్య పంపిణి చేయడం జరుగుతుంది. ఉదా: వ్యవసాయేతర ఆదాయంపై పన్ను.
6. రాష్ట్ర ప్రభుత్వాలకు భూమి శిస్తు, అమ్మకపు పన్ను, వినోదపు పన్ను, మత్తు పానీయాలపై పన్ను మొదలగు వాటిపై పన్నులను విధించి, వసూలు చేసుకొనే అధికారం ఉంది.

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గల సంబంధాలలో ఆర్థిక సంబంధాల్లో కూడా కేంద్రానికే ఎక్కువ అధికారాలు కల్పించబడ్డాయి. కేంద్రం రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలను నియంత్రిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే అభివృద్ధి పథకాలకు కేంద్రమే గ్రాంటులను మంజూరుచేస్తుంది. దేశంలో ఆర్థిక అత్యవసర పరిస్థితులు అమలులో ఉన్నపుడు రాష్ట్రపతి కేంద్ర-రాష్ట్రాల మధ్య ఆదాయ పంపిణీ పద్ధతిని మార్చవచ్చు.

**6. కేంద్ర-రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగుపరచేందుకు సర్కారియా కమీషన్ చేసిన సిఫారసులను తెలపండి?**

మారుతున్న పరిస్థితులకనుగుణంగా కేంద్ర-రాష్ట్రాల సంబంధాలను మెరుగుపరచేందుకు కేంద్ర ప్రభుత్వం పాలనా సంస్కరణల సంఘాన్ని మరియు కొన్ని ఇతర సంఘాలను నియమించింది. అంతేగాక కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను మెరుగుపరచేందుకు తగిన సూచనలను సూచించవలసిందిగా కేంద్రం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా అధ్యక్షతన ఒక కమిటీ వేసింది.

**సర్కారియా కమీషన్ చేసిన కొన్ని సూచనలు :-** కేంద్ర-రాష్ట్రాల మధ్య శాసన, పరిపాలక, ఆర్థిక సంబంధాలను

మెరుగుపరచేందుకే సర్కారియా కమీషన్ తగు ప్రాధాన్యతనిచ్చింది. సమాఖ్య వ్యవస్థలో కేంద్ర-రాష్ట్రాల స్వతంత్రంగా అధికారాలను చలాయించే కంటే, సహకారభావంతో కలిసి పనిచేస్తే బాగుంటుందని కమీషన్ భావించింది.

1. దేశంలో శాశ్విత ప్రాతిపదికన అంతర్‌రాష్ట్ర మండలిని ఏర్పాటుచేయాలని కమీషన్ సూచించింది. (1991 లో అంతర్ రాష్ట్రమండలిని ఏర్పాటుచేయబడింది)
2. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా దేశంలో వెనుకబడ్డ ప్రదేశాలు మరియు ప్రాంతాల అభివృద్ధికి కృషిచేయాలని సూచించింది.
3. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకడ్డ ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తే, దేశంలో అనేక ప్రాంతాలలో ఉన్న వేర్పాటుధోరణులు తొలగిపోతాయని సూచించింది.
4. వేర్పాటు ధోరణులు వృద్ధిచెందడానికి మూలం ఆర్థికాభివృద్ధి లేకపోవడమేనని కమీషన్ భావించినది.
5. కేంద్ర-రాష్ట్రాల మధ్య గల వ్యత్యాసాలను కూడా పరస్పరం చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కమీషన్ సూచించింది.
6. చివరగా దేశంలో కేంద్ర-రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగుపరచే బదులు 'ఆర్థికపరమైన సరళీకరణ విధానాన్ని' అనుసరించడానికి అందుకవసరమైన రాజ్యాంగ సవరణలు తీసుకొస్తే బాగుంటుందని కమీషన్ సూచించింది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. కేంద్ర జాబితాను గూర్చి వివరింపుము.**

కేంద్రజాబితాలో 97 పాలనాంశాలను పొందుపరిచారు (ప్రస్తుతం 99 అంశాలు). వీటిలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన రక్షణ, ఆర్థిక, రైల్వేస్, విదేశీవ్యవహాలు, పోస్టల్స్ మొదలగు పాలనాంశాలు కలవు. వీటిపై కేవలం పార్లమెంటుకు మాత్రమే శాసన నిర్మాణాధికారం కలదు. ఈ శాసనాలు దేశవ్యాప్తంగా అమలులో ఉంటాయి.

**2. రాష్ట్ర జాబితాను గూర్చి వివరింపుము?**

రాష్ట్ర జాబితాలో ప్రాంతీయ ప్రాముఖ్యత కలిగిన 66 పాలనాంశాలు (ప్రస్తుతం 61 అంశాలు) కలవు. వీటిపై రాష్ట్ర శాసనసభలకు శాసన నిర్మాణాధికారం ఉంది. రాష్ట్ర జాబితాలో వ్యవసాయం, శాంతి భద్రతలు, పోలీసులు, జైళ్లు మొదలగునవి ఉన్నాయి. సాధారణ పరిస్థితులలో కేంద్రం వీటిపై జోక్యం చేసుకోదు.

**3. ఉమ్మడి జాబితాను గూర్చి వివరింపుము?**

ఉమ్మడి జాబితాలలో 47 పాలనాంశాలు (ప్రస్తుతం 52 అంశాలు) కలవు. వీటిపై శాసన నిర్మాణం చేసే అధికారం ఉమ్మడిగా పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది. ఈ జాబితాలో వివాహము, విడాకులు, విద్యుచ్ఛక్తి, వార్తాపత్రికలు మొదలగునవి కలవు. అయితే ఒకకానొక అంశంపై కేంద్ర - రాష్ట్ర శాసనాల మధ్య వివాదం ఏర్పడితే, కేంద్ర ప్రభుత్వ శాసనమే చెల్లుతుంది.

**4. అవిశిష్ట అధికారాలను గూర్చి వివరింపుము?**

పై మూడు జాబితాల్లో చేర్చగా, మిగిలిన పాలనాంశాలను అవశిష్ట అధికారాలు అంటారు. ఉదా: అంతరిక్ష పరిశోధన శాఖ, మొదలగునవి. 248వ నిబంధన ప్రకారము, అవిశష్ట అధికారాలను కేంద్రానికే చెందుతాయి. వీటిపై శాసనం చేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే కలదు.

**5. సర్కారి కమీషనర్ నిర్మాణమును తెల్పుము?**

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, కేంద్ర-రాష్ట్రాల సంబంధాలను మెరుగుపరచేందుకు తగిన సూచనలను

సూచించి వలసినదిగా కేంద్రం 1983, జూన్9న రంజిత్ సర్కారి అధ్యక్షతన ఒక కమిటీ వేసింది. ఈ కమిటీలో ఇతర సభ్యులు: బి. శివరామన్, యస్. సేన్‌లు. 179 సిఫారసులతో కమిటీ ఒక నివేదికను రూపొందించినది.

**6. సర్కారియా కమీషన్ సిఫారసులను పేర్కొనుము?**

1. దేశంలో శాశ్వత ప్రాతిపదికన అంతరాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలని కమీషన్ సూచించినది. (1991 లో మండలి ఏర్పాటు చేయడమైనది)
2. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడ్డ ప్రదేశాలు మరియు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించింది.
3. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా కృషి చేస్తే, దేశంలో అనేక ప్రాంతాలలో ఉన్న వేర్పాటుధోరణలు తొలగిపోతాయని సూచించింది.
4. వేర్పాటు ధోరణులు వృద్ధి చెందడానికి మూలం ఆర్థికాభివృద్ధి లేకపోవటమేనని కమీషన్ సూచించినది, మొదలగునవి.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము**

1. సమాఖ్య వ్యవస్థలో ప్రభుత్వాధికారులు ........................ కి చెందుతాయి. (కేంద్రానికి / రాష్ట్రానికి / కేంద్ర - రాష్ట్రాలరెండింటికి)
2. సమాఖ్య వ్యవస్థలో ........................ రాజ్యాంగం అమలులో ఉంటుంది. (లిఖిత / అలిఖిత / పరిమాణాత్మక)
3. భారత రాజ్యాంగంలో ప్రభుత్వాధికారాలు ........................ జాబితాలుగా విభజించబడినాయి (2/3/4)
4. 66 పాలనాంశాలు ........................ జాబితాలో పొందుపరచబడినవి. (కేంద్ర / రాష్ట్ర / ఉమ్మడి)
5. ఉమ్మడి జాబితాలో ........................ పాలనాంశాలు కలవు. (97/47/66)

**2. ఖాళీలను పూరింపుము**

1. ................. చట్టం ద్వార రాష్ట్ర విస్తీర్ణాన్ని మార్చగలదు. (పార్లమెంటు / రాష్ట్రశాసనసభ / నగరపాలక సంస్థ)
2. అఖిల భారత సర్వీసులు ఏ ప్రభుత్వం నియంత్రణలో పనిచేస్తుంటాయి ........................ (కేంద్ర ప్రభుత్వం / రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా ప్రభుత్వం)
3. సమాఖ్య వ్యవస్థలో ఎగువ సభలో ........................ తరహా ప్రాతినిధ్యం కల్పించబడుతుంది. (అసమానమైన / సమానమైన / నైష్పత్తిక)

**3. ఖాళీలను పూరింపుము**

1. కేంద్ర జాబితాలో ...................... పాలనాంశాలు కలవు. (97/66/47)
2. తంతి - తపాలా శాఖ ఏజాబితాలో పొందుపరచబడినవి ...................... (కేంద్ర / రాష్ట్ర / ఉమ్మడి జాబితా)
3. రాష్ట్రాలలో రాష్ట్రపతిపాలన అమలులో ఉన్నప్పుడు రాష్ట్ర జాబితాలపై శాసనం చేసే అధికారం ఎవరికి కలదు .............................. (రాష్ట్రశాసన సభకు / పార్లమెంటు / పైరెండింటికి)
4. వ్యాపారం, వాణిజ్య శాఖ (ట్రేడ్ మరియు కామర్స్) ఏ జాబితాలో పొందుపరచబడినవి ...................... (కేంద్ర జాబితా / రాష్ట్రజాబితా / ఉమ్మడి జాబితా)

**4. ఖాళీలను పూరింపుము**

1. రాజ్యాంగ సవరణ ప్రతిపాదనను మొదట ...................... ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది (కేంద్ర)
2. భారత రాజ్యాంగం ...................... సమాఖ్య (అర్థ / పాక్షిక)
3. రాష్ట్రాలు ...................... కొరకు ఎక్కువుగా విజ్ఞప్తి చేస్తున్నాయి (ఎక్కువ అధికారాల)

# 9

# అత్యవసర అధికారాలు

రాజ్యాంగ నిర్మాణ సమయంలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొంది. దేశ విభజన, మత ఘర్షణలు, స్వదేశీ సంస్థానాలను భారత్‌లో విలీనం చేసే సమస్య, ముఖ్యంగా కాశ్మీరు సమస్య మొదలగునవి. వీటిని దృష్టిలో పెట్టుకొని కేంద్రానికి ఎక్కువ అధికారాలుండాలని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. అందుకు కారణం అత్యవసర పరిస్థితుల సమయంలో దేశ భద్రతకు, స్థిరత్వానికి అంతరంగిక, బాహ్య కారణాల వలన ముప్పు వాటిల్లుతుందని రాజ్యాంగ నిర్మాతలు గ్రహించి, కేంద్రానికి ఎక్కువ అధికారాలను కట్టబెట్టారు. కాబట్టి దేశభద్రతను, సమగ్రతను, స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా పనిచేయడానికి, రాజ్యాంగంలో "అత్యవసరాధికారాలు" పొందపరచబడినవి. ఇలాంటి అసాధారణ పరిస్థితులలో రాష్ట్రపతి కేంద్ర మంత్రిమండలి సలహా ప్రకారం ఈ అధికారాలను చెలాయిస్తారు. అట్టి సమయంలో దేశం ఏక కేంద్ర రాజ్యములాగా పనిచేస్తుంది.

**లక్ష్యాలు (Objectives):**

1. దేశం అసాధారణ పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో కేంద్రానికి అత్యవసర పరిస్థితులను ప్రకటించడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదు అని గుర్తిస్తారు;
2. ఎట్లాంటి పరిస్థితులలో రాష్ట్రపతి 352వ నిబంధన ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తారో గుర్తించడం;
3. జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించినపుడు దాని ప్రభావం కార్యనిర్వాహక శాఖ, శాసన నిర్మాణ శాఖ మరియు ఆర్థిక విషయాలు ముఖ్యంగా ప్రాథమిక హక్కులపై ఎలాంటి ప్రభావం ఉంటుందో వివరించడం;
4. జాతీయ అత్యవసర పరిస్థితి ఇప్పటికి ఎన్నిసార్లు ప్రకటించబడినదో, వాటి కాలపరిమితి, ప్రభావాలను ఉదాహరణలతో వివరించడం;
5. కేంద్ర - రాష్ట్రాల సంబంధాల్లో 'రాష్ట్రపతి పాలనా' విధింపు ప్రకటించడానికిగల కారణాలను వివరించడం;
6. ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రభావాలను వివరించడం.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. భారత రాజ్యాంగంలో పొందుపరచిన అత్యవసరాధికారాలను గూర్చి క్లుప్తంగావివరించండి?**

దేశంలో అసాధారణ పరిస్థితులు ఏర్పడి, దేశ భద్రతకు, శాంతికి, సమగ్రతకి, సార్వభౌమాధికారానికి ముప్పు ఏర్పడినప్పుడు మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా పనిచేయలేని పరిస్థితులు ఏర్పడినప్పుడు రాష్ట్రపతికి మూడు రకాల అత్యవసర పరస్థితులను ప్రకటించే అధికారం రాజ్యాంగం కల్పించింది. అవి:

1. **జాతీయ అత్యవసర పరిస్థితి (352):-** దేశంలో యుద్ధ పరిస్థితి, విదేశీదాడులు లేదా అంతరంగిక తిరుగుబాటు వలన దేశ సమగ్రతకు, సార్వభౌమాధికారానికి భంగం వాటిల్లిందని రాష్ట్రపతి భావించేపక్షంలో 352వ నిబంధన ద్వారా జాతీయ అత్యవసర పరిస్థితిని రాష్ట్రపతి ప్రకటించవచ్చు. అయితే 1978లో చేసిన 44వ రాజ్యాంగ సవరణ ప్రకారం, రాష్ట్రపతి ఈ అత్యవసర పరిస్థితిని మంత్రిమండలి ఇచ్చే లిఖిత పూర్వక సూచన మేరకే ప్రకటించవలసి

ఉంటుంది. ఈ అత్యవసర పరిస్థితి దేశ వ్యాప్తంగా గానీ, ఒక ప్రాంతంలో గాని ప్రకటించవచ్చు. తరువాత మరో 6 నెలల వరకు పొడిగించవచ్చు.

ఇప్పటి వరకు ఈ జాతీయ అత్యవసర పరిస్థితి మూడు సార్లు ప్రకటించబడింది. అవి:

**1. మొదటిది :-** 1962లో చైనా భారత్ పై దండయాత్ర చేసినప్పుడు ప్రకటించబడింది. అది 1968 జనవరి 10 వరకు అమలులో ఉంది. ఈ మధ్యలో 1965 లో కాశ్మీరు సమస్యకు సంబంధించి ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం సంభవించినప్పుడు ఈ అత్యవసర పరిస్థితే అమలులో ఉంది.

**2. రెండవది :-** బంగ్లాదేశ్ విమోచనకు సంబంధించి, 1971లో ఇండియా - పాకిస్తాన్ మద్య యుద్ధం సంభవించినప్పుడు ప్రకటించబడింది.

**3. మూడవది:-** అంతరంగిక కారణాల వలన అత్యవసర పరిస్థితి 1975 జూన్‌లో దేశ వ్యాప్తంగా అమలులో ఉండే విధంగా ప్రకటించబడింది. ఈ అత్యవసర పరిస్థితి 'అంతరంగిక కల్లోలాలు' వలన ప్రకటించబడింది.

వీటిలో మొదటిది, రెండవది బాహ్యకారణాల వలన ప్రకటించబడగా, మూడవది అంతరంగిక కారణాల వలన ప్రకటించబడింది.

**2. రాష్ట్రపతి పాలన లేదా రాష్ట్రాలలో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైన ప్రకటించే అత్యవసర పరిస్థితి (356) :-**ఒక రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధంగా పరిపాలన కొనసాగించడానికి అవకాశం లేదని గవర్నర్ పంపిన నివేదిక ఆధారంగా గాని, మరో విధంగా గాని రాష్ట్రపతి భావించినప్పుడు, 356వ నిబంధన ప్రకారం రాష్ట్రంలో 'రాష్ట్రపతి పాలన విధించవచ్చు. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రపతి ప్రకటించే అత్యవసర పరిస్థితి' రాజ్యాంగ యంత్రాంగం విఫలమైనందు వలన ప్రకటించే అత్యవసర పరిస్థితి అని అంటారు.

రాష్ట్రపతి పాలనా ప్రకటనను పార్లమెంటు మూడు నెలలోపు ఆమోదించవలె. ఈ ప్రకటనను 6 నెలలకొకసారి పొడిగిస్తూ ఒక సంవత్సరం కాలంపాటు అమలులో ఉంటుంది. లేదా ఆ రాష్ట్రంలో మామూలు పరిస్థితులు ఏర్పడకపోతే, గవర్నర్ సిఫారును మేరకు మూడు సంవత్సరాలపాటు ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కొనసాగించవచ్చు. ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాలలో 100 సార్లకు పైగా రాష్ట్రపతి పాలన విధించబడింది.

రాష్ట్రపతి పాలనను ఒక రాష్ట్రంలో విధించినప్పుడు, ఆ రాష్ట్ర పాలనా బాధ్యతను గవర్నర్ స్వీకరిస్తాడు.

**3. ఆర్థిక అత్యవసర పరిస్థితి (360):-** మూడవ రకం అత్యవసర పరిస్థితి, ఆర్థిక అత్యవసర పరిస్థితి. ఇది 360వ నిబంధన ప్రకారం ప్రకటించబడుతుంది. భారతదేశం మొత్తం లేదా ఏదో ఒక ప్రాంతం యొక్క ఆర్థిక 'స్థిరత్వానికి లేదా పరపతికి ముప్పువాటిల్లిందని రాష్ట్రపతి భావించే పక్షంలో, ఆయన ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. ఈ ఆర్థిక అత్యవసర పరిస్థితిని పార్లమెంటు రెండు నెలలోగా ఆమోదించాలి. దేశంలో ఆర్థిక పరిస్థితులు చక్కదిద్దబడే వరకు ఆర్థిక అత్యవసర పరిస్థితి అమలులో ఉంటుంది. తరువాత మరొక ప్రకటన ద్వారా ఈ ఆర్థిక అత్యవసర పరిస్థితి రద్దు చేయబడుతుంది.

ఆర్థిక అత్యవసర పరిస్థితి అమలులో ఉన్న కాలంలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీత భత్యాలను తగ్గించడానికి, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల జీత భత్యాలను తగ్గించవలసిందని రాష్ట్రపతి ఆదేశించవచ్చు.

అయితే దేశంలో ఇంతవరకు ఎక్కడ ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటించబడలేదు.

**2. జాతీయ అత్యవసర పరిస్థితి ఏ విధంగా విధించబడుతుంది. అది పౌరుల జీవితంపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుంది. వివరించండి?**

దేశం అసాధారణ పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో కేంద్రం అత్యవసర పరిస్థితులను ప్రకటించే అవకాశం రాజ్యాంగం కల్పించింది.

**జాతీయ అత్యవసర పరిస్థితి (352):-** దేశంలో యుద్ద పరిస్థితి, విదేశీదాడులు లేదా అంతరంగిక తిరుగుబాటు వలన దేశ సమగ్రతను, సార్వభౌమాధికారానికి భంగం వాటిల్లిందని రాష్ట్రపతి భావించేపక్షంలో 352వ నిబంధన ద్వారా జాతీయ అత్యవసర పరిస్థితిని రాష్ట్రపతి ప్రకటించవచ్చు. అయితే 1978లో చేసిన 44వ రాజ్యాంగ సవరణ ప్రకారం, రాష్ట్రపతి ఈ అత్యవసర పరిస్థితిని మంత్రిమండలి ఇచ్చే లిఖిత పూర్వక సూచన మేరకే ప్రకటించవలసి ఉంటుంది.

ఈ జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటన అవసరమని రాష్ట్రపతి భావించే పక్షంలో దేశం మొత్తానికి వర్తించే విధంగా గాని లేదా ఒక ప్రాంతానికి వర్తించే విధంగా రాష్ట్రపతి ప్రకటించవచ్చును. ఇది రెండు రకాలుగా ప్రకటించబడుతుంది.

1. మన దేశం వేరొక దేశంతో యుద్ధం చేయవలసిన పరిస్థితులు ఏర్పడినా లేదా మన దేశం విదేశీ దురాక్రమణకు గురైన, దేశ భద్రతకు ముప్పు వాటిలుల్లతుందని రాష్ట్రపతి భావించినప్పుడు దీనిని ప్రకటించవచ్చును. ఇది బాహ్య కరణాల వలన ప్రకటించే అత్యవసర పరిస్థితి.
2. దేశంలో సాయుద తిరుగుబాటు పరిస్థితులలో కూడా రాష్ట్రపతి ఈ అత్యవసర పరస్థితిని ప్రకటించవచ్చును. ఇది అంతరంగిక కల్లోలాలు సంభవించినప్పుడ ప్రకటించే అత్యవసర పరిస్థితి.

ఈ జాతీయ అత్యవసర పరిస్థితిని పార్లమెంటు ఒక నెలలోపు ఆమోదించవలె. దీనిని 6 నెలల కాలపరిమితి ప్రకటించవచ్చు. తరువాత మరో 6 నెలల వరకు పొడిగించవచ్చు.

ఇప్పటి వరకు ఈ జాతీయ అత్యవసర పరిస్థితి మూడుసార్లు ప్రకటించబడింది. అవి:

**1. మొదటిది :-** 1962లో చైనా భారత్ పై దండయాత్ర చేసినప్పుడు ప్రకటించబడింది. అది 1968 జనవరి 10 వరకు అమలులో ఉంది. ఈ మధ్యలో 1965 లో కాశ్మీరు సమస్యకు సంబంధించి ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం సంభవించినప్పుడు ఈ అత్యవసర పరిస్థితే అమలులో ఉంది.

**2. రెండవది :-** బంగ్లాదేశ్ విమోచనకు సంబంధించి, 1971లో ఇండియా - పాకిస్తాన్ మద్య యుద్ధం సంభవించినప్పుడు ప్రకటించబడింది.

**3. మూడవది:-** అంతరంగిక కారణాల వలన అత్యవసర పరిస్థితి 1975 జూన్‌లో దేశ వ్యాప్తంగా అమలులో ఉండే విధంగా ప్రకటించబడింది. ఈ అత్యవసర పరిస్థితి 'అంతరంగిక కల్లోలాలు' వలన ప్రకటించబడింది.

వీటిలో మొదటిది, రెండవది బాహ్యకారణాల వలన ప్రకటించబడగా, మూడవది అంతరంగిక కారణాల వలన ప్రకటించబడింది.

**జాతీయ అత్యవసర పరిస్థితి ప్రభావం:-** జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటన ప్రజల హక్కులపైన, రాష్ట్రాల అధికారులపైన విస్తృత ప్రభావాన్ని చూపిస్తుంది.

1. జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటన వలన భారత రాజకీయ వ్యవస్థలో సమాఖ్య స్వరూపం మారిపోయి ఏక కేంద్ర స్వరూపాన్ని సంతరించుకుంటుంది.
2. కేంద్ర ప్రభుత్వ కార్య నిర్వాహణాధికారం ఇంకా విస్తృతం చేయడుతుంది. రాష్ట్ర కార్య నిర్వహణాధికారంపై కేంద్రం అధిపత్యం చెలాయిస్తుంది. రాష్ట్ర పాలనాంశాలపై కేంద్రమే చట్టాలు చేస్తుంది.
3. రాష్ట్రపతి ఆదేశాలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వాలు తమ కార్యనిర్వాహణాధికారాలను చెలాయించవలసి ఉంటుంది.
4. జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు లోకసభ పదవీకాలాన్ని ఒక్కసారిగా ఒక సంవత్సరకాలం పాటు పొడిగించవచ్చు. (ఉదా: 5వ లోక్‌సభ)
5. ఈ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు కేంద్ర - రాష్ట్రాల మధ్య ఆదాయ పంపిణీ పథకాన్ని రాష్ట్రపతి మార్పువేయవచ్చు లేదా సవరించవచ్చు.

6. జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు ప్రాథమిక హక్కులలోని 19వ నిబందన క్రింద చేర్చబడిన 6 ప్రాథమిక స్వాతంత్ర్యాలు వాటంతటవే సస్పెండ్ చేయబతాయి. అయితే జీవించే హక్కు మాత్రం సస్పెండ్ కాదు.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. ఎలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించబడుతుంది.**

రాష్ట్రాలలో రాజ్యాంగ బద్దంగా పాలన కొనసాగేటట్లు చూడవలసిన బాధ్యత కేంద్రానిదే.

**రాష్ట్రపతి పాలన ప్రకటన (356):–** ఒక రాష్ట్రంలో రాజ్యాగంగబద్దంగా పరిపాలన కొనసాగించడానికి అవకాశంలేదని గవర్నర్ పంపిన నివేదిక ఆధారంగాగాని, మరో విధంగా గాని రాష్ట్రపతి భావించినప్పుడు, 356వ నిబంధన ప్రకారం ఆ రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించవచ్చు. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రపతి ప్రకటించే అత్యవసర పరిస్థితిని రాజ్యాంగ యంత్రాంగం విఫలమైనందు వలన ప్రకటించే అత్యవసర పరిస్థితి అని అంటారు.

కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం పాటించుటకు నిరాకరించనప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర శాంతి, భద్రతలను నెలకొల్పుటలో విఫలమైనప్పుడు కూడా రాష్ట్రపతి ఈ చర్యలు తీసికొంటారు.

రాష్ట్రపతి పాలనను ఒక రాష్ట్రంలో విధించినప్పుడు, ఆ రాష్ట్రపాలనా బాధ్యతలను గవర్నర్ స్వీకరిస్తాడు. రాష్ట్రపతి పాలనా ప్రకటనను పార్లమెంటు రెండు నెలలలోపల ఆమోదించవలసి ఉంది. పార్లమెంటు ఆమోదంపొందిన రాష్ట్రపతి పాలన ఒక పర్యాయానికి ఆరుమాసాల చొప్పున ఒక సంవత్సర కాలం పాటు అమలులో ఉంటుంది. అయితే దీనిని ఒక సంవత్సర కాలపరిమితి కంటే ఎక్కువ కాలానికి పొడిగించకూడదు. ఒక వేళ పొడిగించాలంటే ఆ రాష్ట్రంలో క్రింద పరిస్థితులుండాలి అవి:

1. ఒక వేళ ఆ రాష్ట్రంలో జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు లేదా,
2. ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరుపుటకు అవరోధాలున్నాయని ఎన్నికల సంఘం ధృవీకరించినప్పుడు పార్లమెంటు ఆరు నెలలకొకసారి పొడిగిస్తే, మూడు సంవత్సరాల కాలం వవరకు పొడిగించవచ్చు.

ఈ రకమైన అత్యవసర పరిస్థితి ఇప్పటి వరకు అనేక రాష్ట్రాలలో కనీసం ఒక్కసారైన విదించబడింది. ఏదో ఒక కారణం చేత ఈ అత్యవసర పరిస్థితి దేశంలో అనేక రాష్ట్రాలలో 100 సార్లకు పైగా ప్రకటించబడింది. ఏది ఏమైనప్పటికీ 1995 తరువాత ఈ అత్యవసర పరిస్థితి రాష్ట్రాలలో అరుదుగా మాత్రమే ప్రకటించబడుతుంది.

ఈ నిబంధనను అధికార పార్టీ తన రాజకీయ ప్రయోజనాల కొరకు దుర్వినియోగం చేస్తుందని ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సహజమైంది.

**రాష్ట్రంలో ప్రకటించే రాష్ట్రపతి పాలన – దాని ప్రభావం:–** 356వ, నిబంధన ప్రకారం ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించినప్పుడు అక్కడ క్రింది పరిణామాలు సంభవిస్తాయి.

1. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినప్పుడు, ఆ రాష్ట్ర పాలనా బాధ్యతలన్నింటిని లేదా కొన్నింటిని రాష్ట్రపతి ఆ రాష్ట్ర గవర్నవర్‌కి అప్పగిస్తాడు.
2. ఆ సమయంలో రాష్ట్రపతి ఆ రాష్ట్ర శాసన సభను రద్దుచేయవచ్చు లేదా సస్పెండ్ చేస్తాడు. ఆ రాష్ట్రం తరుపున పార్లమెంటు నిర్వహిస్తుంది. బడ్జెట్టును కూడా పార్లమెంటు ఆమోదిస్తుంది.
3. ప్రకటన తాలూకా ఉద్దేశాలను అమలు పరచడానికి కావలసిన ఉత్తర్వులను కేంద్రం రాష్ట్రాలకు జారీచేస్తుంది.

**2. ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమలులో ఉన్నప్పుడు, ఆ రాష్ట్ర శాసన, కార్యనిర్వహణాధికారాలు ఏ విధంగా చెలాయించబడతాయి?**

రాష్ట్రాలలో రాజ్యాంగబద్ధపాలన కొనసాగేటట్లు చూడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధంగా పరిపాలన కొనసాగించడానికి అకాశం లేదని గవర్నర్ పంపిన నివేదిక ఆధారంగా రాష్ట్రపతి 356వ నిబంధన ప్రకారం ఆ రాష్ట్రంలో రాష్రపతి పాలనను విధించవచ్చును.

రాష్ట్రపతి పాలనను ఒక రాష్ట్రంలో విధించినప్పుడు, ఆ రాష్ట్రపాలనా బాధ్యతలను రాష్ట్రపతి గవర్నర్‌కి అప్పగిస్తాడు.

**రాష్ట్రంలో పరిణామాలు:**

1. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమలులో ఉన్నప్పుడు ఆ రాష్ట్ర శాసన సభను పనిచేయకుండా తాత్కాలికంగా నిలివేయవచ్చును. లేదా శాసన సభను రద్దుచేయవచ్చును.
2. అప్పుడు ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కొనసాగినంత కాలం ఆ రాష్ట్ర అవసరాలకు శాసనాలను పార్లమెంటు చేస్తుంది.
3. ఆ రాష్ట్ర బడ్జెట్టును కూడా పార్లమెంటు ఆమోదిస్తుంది.
4. రాష్ట్ర జాబితాలోని ఏ అంశంమీదనైన పార్లమెంటు శాసనం చేసి, ఆ రాష్ట్రానికి వర్తింపచేస్తుంది.
5. రాష్ట్ర జాబితాలోని అంశాలపై రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయవచ్చు.
6. రాష్ట్రాన్ని సమర్ధవంతంగా పాలించుటకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేక అధికారాల్వివచ్చు.

**3. ఆర్థిక అత్యవసర పరిస్థితి, ప్రభావాలను పేర్కొనుము?**

మూడవరకం అత్యవసర పరిస్థితి ఆర్థిక అత్యవసర పరిస్థితి ఈ అత్యవసర పరిస్థితి 360వ నిబంధన ప్రకారం ప్రకటించబడుతుంది. దేశం మొత్తం లేదా ఏదో ఒక ప్రాంతం యొక్క ఆర్థిక స్థిరత్వానికి లేదా పరపతికి ముప్పువాటిల్లిందని రాష్ట్రపతి భావించే పక్షంలో, ఆయన ఈ ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. దీనిని కూడా పార్లమెంటు రెండు నెలలోపు ఆమోదించవలసి ఉంటుంది. దేశంలో ఆర్థిక పరిస్థితులు చక్కబడే వరకు ఆర్థిక అవ్యవసర పరిస్థితి అమలులో ఉంటుంది.

**ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రభావం వలన క్రింది పరిణామాలు సంభివిస్తాయి.**

1. ఆర్థిక వ్యవహారాలలో ఖర్చుకు సంబంధించి పొదుపు చేయమని కేంద్రం ఏ రాష్ట్రానికైనా ఆదేశాలివ్వవచ్చు.
2. రాష్ట్రపతి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులందరికి జీత భత్యాలను మరియు ఇతర సిబ్బంది జీతాలను తగ్గించమని రాష్ట్రాలను కోరవచ్చును.
3. రాష్ట్రశాసన సభలు ఆమోదించిన ఆర్థిక బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపమని కేంద్రం కోరవచ్చు.
4. ఆర్థిక క్రమశిక్షణను పాటించవలసినదిగా కేంద్రం రాష్ట్రాలను కోరవచ్చు.
5. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయాల పంపిణి పద్ధతిని రాష్ట్రపతి మార్చవచ్చు. అయితే అదృష్టం కొద్దీ దేశంలో ఎక్కడ ఇంతరవకు ఆర్థిక అత్యవసర పరిస్తితి ప్రకటించడలేదు.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. భారత రాష్ట్రపతి అత్యవసరాధికారాలను పేర్కొనుము?**

1. జాతీయ అత్యవసర పరిస్థితి (352)
2. రాష్ట్రపతి పాలన లేదా రాష్ట్రాలలో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైనప్పుడు ప్రకటించే అత్యవసర పరిస్థితి (356)
3. ఆర్థిక అత్యవసర పరిస్థితి (360)

**2. జాతీయ అత్యవసర పరిస్థితిని వివరింపుము (352)**

దేశంలో యుద్ధ పరిస్థితి, విదేశీదాడులు లేదా అంతరంగిక తిరుగుబాటు వలన దేశ సమగ్రతను, సార్వభౌమాధికారానిక భంగం వాటిల్లిందని రాష్ట్రపతి బావించే పక్షములో 352వ నిబంధన ద్వారా జాతీయ అత్యవసర పరిస్థితిని రాష్ట్రపతి ప్రకటించవచ్చు. ఈ అత్యవసర పరిస్థితిని దేశ వ్యాప్తంగాని, ఒక ప్రాంతంలో గాని ప్రకటించవచ్చు. ఈ అత్యవసర పరిస్థితిని పార్లమెంటు ఒక నెలలోపు ఆమోదించవలె. దీనిని 6 నెలల కాలపరిమితికి ప్రకటించవచ్చు. తరువాత మరో 6 నెలల వరకు పొడిగించవచ్చు.

**3. రాష్ట్రపతిపాలన లేదా రాష్ట్రాలలో రాజ్యాంగయంత్రాంగం విఫలమైన ప్రకటించే అత్యవసర పరిస్థితి (356):**

ఒక రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధంగా పరిపాలన కొనసాగించడానికి అవకాశం లేదని గవర్నర్ పంపిన నివేదిక ఆధారంగాని, మరో విధంగాని రాష్ట్రపతి భావించినప్పుడు 356 నిబంధన ప్రకారం రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించవచ్చు. రాష్ట్రపతి పాలనా ప్రకటనను పార్లమెంటు రెండు నెలలోపు ఆమోదించవలెను. ఈ ప్రకటనను 6 నెలలకొకసారి పొడిగిస్తూ ఒక సంవత్సరం కాలంపాటు అమలులో ఉంటుంది. రాష్ట్రపతిపాలన విధించినప్పుడు, గవర్నర్ రాష్ట్రపతి వాస్తవ పాలకుడిగా వ్యవహిరిస్తాడు.

**4. ఆర్థిక అత్యవసర పరిస్తితిని వివరింపుము (360):**

దేశమంతాగాని లేదా కొన్ని రాష్ట్రాలు గాని ఆర్థిక సంక్షోభానికి గురి అయితే, రాజ్యాంగంలోని 360వ నిబందన ప్రకారం రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. ఈ పరిస్తితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీత భత్యాలను తగ్గించే అధికారం రాష్ట్రపతికి ఉంది. ఇప్పటి వరకు ఈ ఆర్థిక అత్యవసర పరిస్థితిని ఎప్పుడు ప్రకటించలేదు.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము.**

1. జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటిన ఈ క్రింది వానిలో ఎవరికి ఎక్కువ అధికారాలను కల్పించినది .................. (కేంద్ర ప్రభుత్వం / రాష్ట్రపతి / సుప్రీంకోర్టు)
2. జాతీయ అత్యవసర పరిస్థితి క్రింద వానిలో ఏ నిబంధన ప్రకారం ప్రటకించబడుతుంది. .................. (232 / 352 / 360)
3. జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు లోక్‌సభ, తన పదవీకాలాన్ని ఎంతకాలం వరకు పొడిగించుకోవచ్చు........................ (1 సంవత్సరం / 3 సంవత్సరాలు / 5 సంవత్సరాలు)
4. జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు ఏ హక్కుపై పరిమితులు విదించబతాయి.................. (సమానత్వపు హక్కు / స్వాతంత్ర్యపు హక్కు / రాజ్యాంగ పరిరక్షణ హక్కు)

5. 1975, జూన్ 25న జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ కారణాల వలన ప్రకటించబడింది. ..........................
(విదేశీదాడులు / అంతరంగిక కల్లోలాలు / ఆర్థిక ఇబ్బందులు వల్ల)

6. భారత రాష్ట్రపతి క్రింది వానిలో ఎవరి సలమా ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తాడు.

ఎ) ప్రధానమంత్రి లిఖిత పూర్వక సలహాతో

బి) కేంద్ర మంత్రి మండలి లిఖిత పూర్వకంగా ఇచ్చిన సలహాతో

సి) రాష్ట్రపతి తనకుతానుగా సంతృప్తిచెందిన తరువాత

7. జాతీయ అత్యవసర పరిస్థితి ఒకసారి పార్లమెంటు ఆమోదం పొందిన తరువాత, ఎంతకాలం అది అమలులో ఉంటుంది...................... (6నెలలు / 1 సంవత్సరము / 2 సంవత్సరాలు)

**2. ఖాళీలను పూరింపుము.**

1. రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైందని కేంద్రం ఏ నిబంధన ప్రకారం రాష్ట్రపతి పాలన విధిస్తుంది ............................ (352 / 356 / 360)

2. రాష్ట్రాలలో విదించబడిన రాష్ట్రపతి పాలన పార్లమెంటు ఆమోదం లేకుండా ఎన్ని నెలలు కొనసాగవచ్చు...........
(1 నెల / 2 నెలలు /3 నెలలు)

3. ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను గరిష్టంగా ఎంతకాలం వరకు పొడిగించవచ్చు.....................................
(1 సంవత్సరం / 2 సంవత్సరాలు / 3 సంవత్సరాలు)

4. రాష్ట్రపతి పాలన విధింపును ఎవరి సలహా మేరకు రాష్ట్రపతి ఒక రాష్ట్రంలో ప్రకటించును. .......................
(ముఖ్యమంత్రి / శాసనసభస్పీకర్ / గవర్నర్)

5. రాష్ట్రపతి పాలనా తీర్మానంను పార్లమెంటు ఎంతకాలం వరకు అది అమలలో ఉండే విధంగా ఆమోదించ వచ్చును........................ (3నెలలు/ 6నెలలు/ 9నెలలు)

**3. ఖాళీలను పూరింపుము.**

1. ఏ నింబధన ద్వారా ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటించబడుతుంది............................(352 / 356 / 360)

2. ఆర్థిక అత్యవసర పరిస్థితి దేశంలో ఇప్పటికి ఎన్నిసార్లు ప్రకటించబడినది..................................
(ఒకసారి / రెండు సార్లు / ఇంతవరకు ఎప్పుడు ప్రకటించబడలేదు)

3. ఆర్థిక అత్యవసర పరిస్థితి ఒకేసారి ఎంతకాలం వరకు ప్రకటించవచ్చు..........................
(రెండు నెలలు / ఆరు నెలలు / అవసరమున్నంతవరకు)

4. ఆర్థిక అత్యవసర పరిస్థితిని పార్లమెంటు .......................... కాలపరిమితి లోపల ఆమోదించవలసి ఉంటుంది.
(2 నెలలు / 4 నెలలు / 6 నెలలు

5. ఆర్థిక అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు, రాష్ట్రపతి ఎవరెవరి జీత భత్యాలు తగ్గించమని ఆదేశాలు జారీ చేయవచ్చును. .......................... (కేంద్ర ప్రభుత్వోద్యోగులు /కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల మరియు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల జీత భత్యాలు

# 10

# కేంద్ర కార్య నిర్వాహక శాఖ

భారతదేశం ఒక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం. ఇందులో ప్రభుత్వం పార్లమెంటరీ విధానాన్ని అవలంభిస్తోంది. కేంద్రస్థాయిలో ప్రభుత్వాన్ని "కేంద్ర ప్రభుత్వంగాను", రాష్ట్రస్థాయిలో "రాష్ట్ర ప్రభుత్వంగాను" పిలుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంలో కార్యనిర్వాహక శాఖ, శాసనశాఖ, న్యాయశాఖ అని మూడు అంగాలు వున్నాయి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి అతని మంత్రివర్గ సభ్యులను ఉమ్మడిగా కేంద్ర కార్యనిర్వాహకశాఖగా పరిగణిస్తారు.

ఈ పాఠంలో మీరు కార్యనిర్వాహకశాఖ నిర్మాణాన్ని, విధులను, పని తీరును, చదువుతారు.

**లక్ష్యాలు (Objectives):**

ఈ పాఠం చదివినాక మీరు ఈ క్రింది విషయాలను గ్రహిస్తారు:

1. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో నామమాత్రపు మరియు వాస్తవ కార్యనిర్వాహక శాఖల మధ్య తేడాలను గుర్తిస్తారు;
2. భారతదేశం ఒక గణతంత్ర రాజ్యమని, నామమాత్రపు కార్యనిర్వాహకశాఖ అధిపతియైన రాష్ట్రపతి ఎన్నిక ద్వారా పదవిలోకి వస్తాడని తెలుసుకుంటారు;
3. రాష్ట్రపతి పదవికి వుండవలసిన అర్హతలు, ఎన్నికల విధానం గురించి తెలుసుకుంటారు;
4. రాష్ట్రపతికి గల కార్యనిర్వాహక, శాసన, ఆర్థిక, న్యాయపరమైన అధికారాలను తెలుసుకుంటారు;
5. రాష్ట్రపతి స్థాయిని గురించి వివరించగలుగుతారు;
6. భారత రాజకీయ వ్యవస్థలో ఉపరాష్ట్రపతి పాత్రను గురించి వర్ణించగలుగుతారు;
7. ప్రధాన మంత్రి ఏవిధంగా నియమించబడుతాడో అతని మంత్రివర్గ సహచరులు ఏ విధి విధానాల ద్వారా రూపొందించబడతారో వివరిస్తారు;
8. ప్రధానమంత్రి అతని మంత్రివర్గ సహచరుల అధికారాలను, విధులను వివరించగలుగుతారు;
9. ప్రధానమంత్రి, మంత్రిమండలి యొక్క వ్యక్తిగత / సమిష్టి భాద్యతల గురించి విశ్లేషించగలుగుతారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. రాష్ట్రపతి అధికారాలు మరియు పాత్రను వివరింపుము.**

**జ:** భారతదేశం ఒక సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పిలుస్తారు. దేశాధిపతిని రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు. ఇతను పరోక్షంగా ఎన్నుకోబడతాడు.

భారత రాజ్యాంగం రాష్ట్రపతికి విస్తృత అధికారాలను కల్పించింది. రాష్ట్రపతి అధికారాలు రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:

**I. సాధారణ అధికారాలు :**

1) కార్యనిర్వాహణ అధికారాలు
2) శాసన అధికారాలు
3) ఆర్థిక అధికారాలు
4) న్యాయాధికారాలు.

**II. సాధారణ అధికారాలు :**

1) జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటన (352 నిబంధన)
2) రాజ్యాంగ అత్యవసర పరిస్థితి ప్రకటన (356 నిబంధన)
3) ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటన (360 నిబంధన)

**I. సాధారణ అధికారాలు :**

1. **కార్యనిర్వాహక అధికారాలు :** రాష్ట్రపతి దేశాధినేత, కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వాహణ అధికారాలన్ని రాష్ట్రపతి గారి పేరు మీద గానే నిర్వహిస్తారు. విధి నిర్వహణలో తాను క్రింది అధికారాల సహాయాన్ని తీసుకుంటారు. వాస్తవానికి రాష్ట్రపతి గారికి ఉన్న అన్ని కార్యనిర్వాహణ అధికారాలను ప్రధానమంత్రి మరియు ఆయన మంత్రిమండలి సలహాపై రాష్ట్రపతి నిర్వహిస్తారు.

   రాష్ట్రపతి, ప్రధానమంత్రిని నియమిస్తారు. ఆయన సలహాపై ఇతర మంత్రి మండలి సభ్యులను నియమిస్తారు. వారికి శాఖలను కేటాయిస్తారు. ప్రధాని సలహాపై మంత్రులను తొలగించటం, వారి శాఖలను మార్చటం చేస్తారు.

   రాష్ట్రపతి సుప్రీంకోర్టు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులను, ఇతర న్యాయమూర్తులను నియమిస్తారు. అటార్నీ జనరల్‌ను, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ను నియమిస్తారు.

**2. శాసన అధికారాలు**

1. పార్లమెంటును సమావేశపరుస్తారు లేదా వాయిదా వేస్తారు.
2. అవసరం అనుకుంటే లోక్‌సభను రద్దు చేస్తారు.
3. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఉభయసభల సంయుక్త సమావేశాలను ఏర్పాటు చేస్తారు. పార్లమెంటును ప్రత్యేక సమావేశాలకు ఆహ్వానిస్తారు.
4. లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేస్తారు.
5. రాజ్యసభకు 12 మందిని, వివిధ కళలలో నిష్ణాతులను నియమిస్తారు.
6. బడ్జెట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.
7. నూతన లోక్‌సభనుద్దేశించి ప్రసంగిస్తారు.
8. పార్లమెంటు ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి అనుమతి తరువాతనే చట్టాలుగా అమలులోకి వస్తాయి.
9. కొత్తగా ఎన్నుకోబడిన లోక్‌సభ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించటానికి ప్రొటెం స్పీకర్‌ను నియమిస్తారు.
10. ఆర్డినెన్స్‌ను జారీ చేస్తారు.

**3. ఆర్థికాధికారాలు**

రాష్ట్రపతి భారత సంఘటిత నిధిని, ఆగంతుక నిధిని నిర్వహిస్తారు. రాష్ట్రపతి పూర్వానుమతితోనే ఆర్థిక బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెడతారు. కేంద్ర బడ్జెట్, రైల్వే బడ్జెట్‌లను రాష్ట్రపతిగారి ముందు అనుమతితోనే పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఆర్థిక బిల్లులను రాష్ట్రపతి గారు పున:సమీక్ష చేయమని కోరలేరు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్ట్‌లను పరిశీలిస్తారు.

**4. న్యాయాధికారాలు**

రాష్ట్రపతి, సుప్రీంకోర్టు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులను, ఇతర న్యాయమూర్తులను నియమిస్తారు. అటార్నిజనరల్‌ను నియమిస్తారు.

సుప్రీంకోర్టు, హైకోర్టులు ఇచ్చిన శిక్షలపై క్షమాభిక్ష పెడతారు. ఉరిశిక్షలను కూడా రద్దు చేయగలరు. శిక్షను శిక్షా కాలాన్ని తగ్గించగలరు. వాయిదా వేయగలరు మరియు శిక్షలను మార్చగలరు.

**రాష్ట్రపతి స్థానం :**

మన రాజ్యాంగం బ్రిటీష్ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతిని అనుసరించడం వల్ల రాష్ట్రపతి నామమాత్రపు కార్యనిర్వాహణ అధికారిగా వ్యవహరిస్తాడు. ఆయనకు / ఆమెకు బ్రిటిష్‌రాణిలాగే ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న

కేంద్ర మంత్రి మండలిని హెచ్చరించేందుకు, ప్రోత్సహించేందుకు, సంప్రదించేందుకు అధికారాలు ఉన్నాయి. ఇక రాష్ట్రపతి పాత్ర స్థానాల గురించి రాజ్యాంగ పరిషత్ సమావేశాల సమయంలోనూ తరువాత కాలంలోనూ సుదీర్ఘ చర్చ జరిగింది.

నెహ్రూ, అంబేద్కర్ వంటి నాయకులు రాష్ట్రపతికి కేవలం నామ మాత్రపు అధికారాలు ఉంటాయని భావించారు. అందుకు విరుద్ధంగా రాజేంద్రప్రసాద్, అలెన్‌గ్లెడ్‌హిల్, కె.ఎం. మున్షీ వంటి ప్రముఖులు కేంద్రమంత్రి మండలి సలహాతో నిమిత్తం లేకుండా రాష్ట్రపతికి కొన్ని విచక్షణాధికారాలు ఉంటాయని పేర్కొన్నారు.

లోక్‌సభలో ఏ పార్టీకి మెజార్టీ రానప్పుడు లేదా కొన్ని పార్టీలు సంకీర్ణ మంత్రి మండలిని ఏర్పాటు చేయడం సాధ్యం కానప్పుడు, కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలలో తనకు సలహా సహాయాలు అందించేందుకు అవసరమైన ప్రధాన మంత్రి నియామకంలో రాష్ట్రపతి విచక్షణాధికారాలు వినియోగిస్తాడు. జాతీయస్థాయిలో రాజకీయ సంక్షోభం కొనసాగుతున్న సమయంలో రాష్ట్రపతి పాత్ర, స్థానం ఎంతో ప్రధానమైనవి. కీలకమైనవి అని చెప్పవచ్చు. రాజ్యాంగపరమైన యంత్రాంగం అదుపు తప్పినప్పుడు రాష్ట్రపతి ఎంతో శక్తివంతమైన వ్యక్తిగా రూపొందుతాడు.

42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రపతి ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రి మండలి సలహాను తప్పనిసరిగా ఆమోదించాల్సి ఉంటుంది. అయితే 44వ రాజ్యాంగ సవరణ ద్వారా పై విషయంలో కొంత మార్పు చేశారు. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రి మండలి సలహాను, రాష్ట్రపతి ఒక సారి పున:పరిశీలించమని కోరవచ్చు. అయితే రాష్ట్రపతి కోరిక మేర మంత్రి మండలి పున:సమీక్షించవచ్చు లేదా అదే విషయాన్ని తిరిగి పంపవచ్చు. ఇటువంటి సందర్భంలో రాష్ట్రపతి రెండవసారి అట్టి విషయాన్ని తిప్పి పంపించే అధికారం లేదు.

**2. ఉపరాష్ట్రపతి అధికారాలు తెలపండి.**

జ. భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రపతి తర్వాత ఉపరాష్ట్రపతి ప్రతిష్ఠాత్మకమైన హోదాను కలిగి ఉంటాడు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయసభ సభ్యులందరు కలిసి ఎన్నుకుంటారు. నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి ఒక ఓటు బదలాయింపు సూత్రం ప్రకారం, రహస్య బ్యాలెట్ ఓటింగ్ విధానంలో ఎన్నిక జరుగుతుంది. ఉపరాష్ట్రపతి పార్లమెంటు ఉభయసభలలో కాని, రాష్ట్రాల శాసన సభలలో కాని సభ్యుడు కాదు. ఉపరాష్ట్రపతి నెలకు రూ. 1,40,000/-ల వేతనం ఇతర జీతభత్యాలు రాజ్యసభ ఎక్స్-అఫిషియో అధ్యక్షుడి హోదాలో ఇవ్వడం జరుగుతుంది.

### అర్హతలు:

1. భారత పౌరుడై ఉండాలి.
2. 35 సం॥లు పౌరుడై ఉండాలి.
3. లాభసాటి ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఉండరాదు.
4. రాజ్యసభ సభ్యుడికి ఎన్నుకోవలసిన అర్హతలు ఉండాలి.

### ఉపరాష్ట్రపతి పదవీకాలం :

ఉపరాష్ట్రపతి పదవీకాలం 5సం॥రాలు పదవిలో కొనసాగడం ఇష్టం లేకపోతే రాజీనామా చేయవచ్చు. తన రాజీనామాను రాష్ట్రపతికి అందజేయాలి. ఉపరాష్ట్రపతి రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లయితే పార్లమెంటు ఉభయసభలు మెజారిటీ నిర్ణయంతో తొలగించవచ్చు. వీరి తొలగింపు తీర్మానాన్ని మొదట రాజ్యసభ ఆమోదించిన తరువాత, లోక్‌సభలో ప్రవేశపెట్టుతారు.

ఉపరాష్ట్రపతి అధికారాలు రెండు రకాలుగా ఉంటాయి. అవి:

1. రాజ్యసభ అధ్యక్షుడుగా వ్యవహరించడం
2. తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేయటం

**1. రాజ్యసభ అధ్యక్షుడుగా వ్యవహరించడం**

ఉపరాష్ట్రపతి పదవిరీత్యా రాజ్యసభ అధ్యక్షుడు, ఆయన రాజ్యసభ సమావేశాలను హుందాగా, గౌరవంగా నిర్వహిస్తాడు. వివిధ బిల్లుల అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించడానికి అనుమతిస్తాడు.

వివిధ బిల్లులపై చర్యలు పూర్తయిన తరువాత ఓటింగ్ జరిపి ఫలితాలను ప్రకటిస్తాడు, రాజ్యసభ ఆమోదించిన బిల్లులపై సంతకంచేసి లోక్‌సభకు పంపుతాడు.

రాజ్యసభ సభ్యుల ప్రత్యేక హక్కులు, సౌకర్యాలను కాపాడతాడు. స్పీకర్‌లాగే ఆయనకు అనేక అధికారాలుంటాయి.

సభలో ఏదైనా ఒక బిల్లును ఆమోదించే విషయంలో సమస్య ఏర్పడితే, తమ అంతిమ నిర్ణయక ఓటును వినియోగించి బిల్లు భవితవ్యాన్ని నిర్ణయిస్తాడు. అయితే రాజ్యసభ సభ్యుడు కానందువల్ల సాధారణంగా ఆయన సభలోని బిల్లులపై జరిగే ఓటింగ్‌లో పాల్గొనడు.

**2. రాష్ట్రపతిగా వ్యవహరించడం :**

రాష్ట్రపతి పదవిలో ఉండే వ్యక్తి మరణించినా, రాజీనామా చేసినా లేదా తొలగించబడినా లేదా మరొక కారణం వల్ల ఆ పదవిలో ఖాళీ ఏర్పడితే ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా వ్యవహరిస్తాడు.

ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా వ్యవహరించే కాలపరిమితి 6 నెలలకు మించకూడదు. కానీ నూతన రాష్ట్రపతి పదవీ బాధ్యతలు చేపట్టే వరకు ఆయన రాష్ట్రపతిగా పదవిలో కొనసాగుతాడు. అలాగే, రాష్ట్రపతి అస్వస్థుడైన సందర్భంలో రాష్ట్రపతి తిరిగి ఆరోగ్యవంతుడై విధులను నిర్వహించే వరకు ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా వ్యవహరిస్తాడు.

ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా వ్యవహరించే సమయంలో ఆయనకు రాష్ట్రపతికి గల జీతభత్యాలు, అధికారాలు, సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. ఈ విషయంలో పార్లమెంటు ఎప్పటికప్పుడు తగిన నిబంధనలను రూపొందిస్తుంది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. రాష్ట్రపతి ఎన్నిక విధానాన్ని తెలుపుము.**

**జ:** భారతదేశం ఒక సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పిలుస్తారు. దేశాధిపతిని రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు. ఇతను పరోక్షంగా ఎన్నుకోబడతాడు.

**ఎన్నిక విధానం :** రాష్ట్రపతి ఎన్నిక ఎలక్టోరల్ కాలేజీ ద్వారా జరుగుతుంది. లోక్‌సభ, రాజ్యసభల సభ్యులు, రాష్ట్ర శాసన సభలలోని విధానసభ సభ్యులు ఎలక్టోరల్ కాలేజిలో సభ్యులుగా ఉంటారు. ఈ ఎలక్టోరల్ కాలేజీని ఎన్నికల గణం అని అంటారు. ఓటు బదిలీ సూత్రాన్ని అనుసరించి నైష్పత్తిక ప్రాతినిథ్య విధానం క్రింద, రహస్య బాలెట్ ద్వారా రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.

ఓటు విలువను నిర్ధారించే పద్ధతిని, ఓటు విలువ ఫార్ములా ఈ క్రింది విధంగా ఉంది.

ఉదా: 1. శాసనసభకు ఎన్నికైన సభ్యుల సంఖ్య (మొత్తం శాసనసభ్యులు) ÷ 1000 వచ్చే మొత్తమును ఒక్కొక్క శాసనసభ్యుని ఓటు విలువగా నిర్ధారించబడుతుంది.

2. దేశంలోని అన్ని రాష్ట్రాల మొత్తం శాసనసభ్యుల ఓట్లు :
లోక్‌సభ, రాజ్యసభలకు ఎన్నికైన సభ్యుల మొత్తం సఖ్య. వచ్చినదాన్ని పార్లమెంటు సభ్యుని ఓటు విలువగా నిర్ధారించబడుతుంది.

**2. రాష్ట్రపతి తొలగింపు విధానము.**

**జ:** రాష్ట్రపతిని పదవి నుంచి తొలగించే ప్రక్రియను మహాభియోగ తీర్మానం అంటారు. "మహాభియోగ తీర్మానం" అంటే అత్యున్నత పదవిలో ఉన్న రాష్ట్రపతి మీద నిందారోపణ చేసి, దానిని పరిశీలించి పరిశోధించి పదవి నుంచి తొలగించటం.

ఈ తీర్మానాన్ని పార్లమెంటు ఉభయ సభలలో ఏ సభలోనైనా ప్రవేశ పెట్టవచ్చు. ఈ తీర్మానాన్ని ఏ సభలోనైతే ప్రవేశపెట్టదలుచుకున్నారో ఆ సభలోని మొత్తం సభ్యులలో 1/4 వంతు సభ్యులు ఆ తీర్మాన ప్రతిపై సంతకం చేసి సభాధ్యక్షుడికి ముందుగా నోటీసు ఇవ్వాలి. అట్టి తీర్మానాన్ని ఆ సభ చర్చకు చేపట్టి, సభకు హాజరైన మొత్తం సభ్యులలో 2/3 వంతు సభ్యులు అంగీకరిస్తే దానిని తదుపరి విచారణకు రెండవ సభకు పంపిస్తారు. అట్టి తీర్మానాన్ని రెండవ సభ చర్చకు చేపట్టినపుడు రాష్ట్రపతి తాను గాని, లేక తన దూత ద్వారా గాని రెండవ సభకు వివరణ ఇవ్వవచ్చు. అట్టి వివరణతో సంతృప్తి చెందక రెండవ సభ కూడా 2/3 వంతు మెజారిటీతో ఆమోదిస్తే మహాభియోగ తీర్మాన ప్రక్రియ పూర్తి అయినట్లు. అప్పుడు రాష్ట్రపతి తన పదవి నుండి తొలగిపోవాలి. ఇంతవరకు మనదేశంలో రాష్ట్రపతులపై ఇటువంటి తీర్మానం రాలేదు. ఈ పద్ధతిని మన రాజ్యాంగ నిర్మాతలు అమెరికా రాజ్యాంగం నుండి స్వీకరించారు.

**3. రాష్ట్రపతి శాసనాధికారాలను తెలుపుము.**

**జ:** భారత రాజ్యాంగం రాష్ట్రపతికి విస్తృత అధికారాలను పేర్కొనినది. వీటిని సాధారణ అధికారాలు, అసాధారణ అధికారాలు (అత్యవసర అధికారాలు) అని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

**I. సాధారణ అధికారాలు :** 1) కార్యనిర్వహణ అధికారాలు, 2) శాసన అధికారాలు, 3) ఆర్థిక అధికారాలు, 4) న్యాయాధికారాలు.

**శాసనాధికారాలు :**

రాష్ట్రపతి భారత పార్లమెంటులో అంతర్భాగం. వీరికి చాలా శాసనాధికారాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి:

1. పార్లమెంటును సమావేశపరుస్తారు లేదా వాయిదా వేస్తారు.
2. అవసరం అనుకుంటే లోక్‌సభను రద్దు చేస్తారు.
3. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఉభయసభల సంయుక్త సమావేశాలను ఏర్పాటు చేస్తారు. పార్లమెంటును ప్రత్యేక సమావేశాలకు ఆహ్వానిస్తారు.
4. లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేస్తారు.
5. రాజ్యసభకు 12 మందిని, వివిధ కళలలో నిష్ణాతులను నియమిస్తారు.
6. బడ్జెట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.
7. నూతన లోక్‌సభనుద్దేశించి ప్రసంగిస్తారు.
8. పార్లమెంటు ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి అనుమతి తరువాతనే చట్టాలుగా అమలులోకి వస్తాయి.
9. కొత్తగా ఎన్నుకోబడిన లోక్‌సభ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించటానికి ప్రొటెం స్పీకర్‌ను నియమిస్తారు.
10. ఆర్డినెన్స్‌ను జారీ చేస్తారు.

పార్లమెంటు సమావేశాలలో లేనపుడు రాష్ట్రపతి ఆర్డినెన్స్‌ను జారీ చేస్తారు. అట్టి ఆర్డినెన్సు చట్టంవల్లనే చలామణి అవుతుంది. ఆర్డినెన్స్ పదవీకాలం 6 నెలలు. రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్స్‌ను పార్లమెంటు 6నెలలలోపు ఆమోదించాల్సి ఉంటుంది. ఆమోదిస్తే చట్టం అవుతుంది లేకపోతే రద్దవుతుంది.

**3. ప్రధానమంత్రిని ఎవరు నియమిస్తారు? ఎలా?**

**జ.** భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి ప్రధానమంత్రిని నియమిస్తారు. మంత్రుల జట్టుతో కూడుకున్న ప్రధానమంత్రి, రాష్ట్రపతికి కేంద్ర ప్రభుత్వ అధికార, విధుల నిర్వహణలో సహాయకుడిగానూ, సలహాదారుడిగానూ వ్యవహరిస్తాడని రాజ్యాంగం పేర్కొంటుంది.

సాధారణంగా లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలు జరిగిన తరువాత, సభలో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న పార్టీ

నాయకున్ని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్రపతి ఆహ్వానిస్తాడు. ఒకవేళ లోక్‌సభలో ఏ ఒక్క పార్టీకి మెజారిటీ స్థానాలు లభించని పక్షంలో, సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుకు గల అవకాశాలన్నింటినీ రాష్ట్రపతి అన్వేషిస్తారు. సంకీర్ణ మండలి నాయకత్వం వహించిన వ్యక్తిని ప్రభుత్వ ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానిస్తారు. ఈ సందర్భంలో రాష్ట్రపతి తన విచక్షణాధికారాలు ఉపయోగిస్తారు.

సంకీర్ణ కూటమి నాయకున్ని ప్రధానమంత్రిగా నియమించే సందర్భంలో, లోకసభలో నిర్ణీత గడువులోగా మెజారిటీ సభ్యుల మద్దతు నిరూపించుకోవాల్సిందిగా రాష్ట్రపతి షరతులు విధిస్తారు. ఆర్. వెంకటరామన్, శంకర్ దయాల్ శర్మ, కె.ఆర్. నారాయణ, ఎ.పి.జె. అబ్దుల్ కలాంలు ఇటువంటి విషయాన్ని తమ హయాంలో ప్రధాన మంత్రులను నియమించే సందర్భంలో పరిష్కరించారు.

ప్రధానమంత్రి మరియు మంత్రి మండలి సభ్యులుగా నియమించబడటానికి కావలసిన కనీస అర్హత వారు పార్లమెంటులో ఏదో ఒక సభలో సభ్యులై ఉండాలి. ఒకవేళ మంత్రిగా నియమించే నాటికి సభ సభ్యులు కానట్లయితే, మంత్రిగా నియమించబడిన రోజు నుండి 6 నెలల లోపు ఖచ్చితంగా సభ సభ్యుడిగా ఎన్నుకోబడాలి లేకపోతే మంత్రి పదవి నుండే తొలగిపోవాలి.

**2. మంత్రిమండలి, క్యాబినెట్‌కు మధ్య ఉన్న తేడా తెలుపుము?**

**జ.** భారత రాజ్యాంగంలో 'క్యాబినెట్' అనే పదాన్ని మొదటిసారిగా 44వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు. దీని ద్వారా మంత్రి మండలిలో 'క్యాబినెట్'కు అత్యంత ప్రాధాన్యత వచ్చింది. నిజానికి క్యాబినెట్ మంత్రి మండలిలో భాగమే కాని క్యాబినెట్ మంత్రులు అత్యంత ముఖ్యమైన శాఖలను నిర్వహిస్తారు. వీరు మంత్రిమండలిలో సీనియర్ మంత్రులు. మొత్తం మంత్రిమండలిలో సుమారుగా 70 ఉన్నట్లయితే క్యాబినెట్ మంత్రుల సంఖ్య సుమారుగా 15 నుండి 30 వరకు ఉంటుంది.

భారత ప్రభుత్వ అంతర్గత, బహిర్గత విధాన నిర్ణయాలను క్యాబినెట్ రూపొందించి, అమలు జరిగేటట్లు చూస్తుంది. దేశ భద్రతకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తు, అవసరమైన రెవెన్యూను పెంచు విధానాలను రూపొందిస్తుంది. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందేటట్లు చూస్తుంది. ఆర్డినెన్స్ జారీ చేయటము, తిరిగి అది పార్లమెంట్ ఆమోదం పొందేటట్లు చేస్తుంది. పార్లమెంటు సమావేశాలలో రాష్ట్రపతి ప్రసంగ పాఠాన్ని నిర్ణయిస్తుంది. పార్లమెంటు సమావేశాల ఎజెండాను రూపొందిస్తుంది.

**3. మంత్రిమండలి యొక్క సమిష్టి బాధ్యత మరియు వ్యక్తిగత బాధ్యతలను వివరింపుము.**

**జ.** ప్రధానమంత్రి నాయకత్వాన ఉన్న మంత్రి మండలి సలహాపై రాష్ట్రపతి తన అధికారాలను నిర్వహిస్తారు. అయితే రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతకాలం మంత్రి మండలి పదవిలో కొనసాగుతుంది.

మంత్రి మండలి రెండు రకాల భాధ్యతలను కలిగి ఉంటుంది. అవి. 1) సమిష్టి బాధ్యత సూత్రం, 2) వ్యక్తిగత బాధ్యత సూత్రం.

**1. సమిష్టి బాధ్యత :**

పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాలలో సమిష్టి బాధ్యత సూత్రం ప్రధానమైనది. కేంద్రమంత్రి మండలి సమిష్టిగా లోక్‌సభకు బాధ్యత వహించాలి. కేంద్రమంత్రి మండలి ప్రధానమంత్రి ఆధ్వర్యంలో ఒక జట్టుగా వ్యవహరించాలి. మంత్రులు అధికారంలో ఉండగా తమ చర్యలకు, కార్యాకలాపాలకు, విధానాలకు సమిష్టిగా పార్లమెంటుకు బాధ్యత వహించటాన్ని సమిష్టి బాధ్యత అంటారు.

సమిష్టి బాధ్యత సూత్రాన్ని ప్రధానమంత్రి ఆచరణలో ఉంచుతారు. మంత్రివర్గ సమావేశాలలో ఆమోదించిన నిర్ణయాలను ప్రతి ఒక్క మంత్రి గౌరవించేటట్లు అమలులో ఉంచేటట్లు ప్రధానమంత్రి చర్యలు తీసుకుంటారు. మంత్రివర్గం

తీసుకున్న నిర్ణయానికి ప్రతి మంత్రి కట్టుబడి ఉండాలి. లేకపోతే రాజీనామా సమర్పించవలసి ఉంటుంది. పార్లమెంటు సభ్యులు ప్రశ్నలు లేవనెత్తినప్పుడు సమాధానం చెప్పటానికి మంత్రిమండలి సిద్ధంగా ఉండాలి.

**2. వ్యక్తిగత బాధ్యత**

మంత్రిమండలి సమిష్టి బాధ్యతే కాకుండా వ్యక్తిగత బాధ్యత కూడా వహించాల్సి ఉంటుంది. తన మంత్రిత్వశాఖకు సంబంధించిన ప్రశ్నలు వచ్చినప్పుడు సమాధానాలు చెప్పి సభ్యులను సంతృప్తిపరచాలి. తన శాఖలో తప్పు జరిగితే అట్టి తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి. అలా కానపుడు తానే స్వయంగా తన పదవికి రాజీనామా చేయాలి. లేనట్లయితే అట్టి మంత్రిని ప్రధాని తొలగిస్తారు.

**4. ప్రధానమంత్రి అధికారాలు, విధులను వివరింపుము.**

**జ.** ప్రధానమంత్రి కేంద్ర మంత్రివర్గం అనే సౌధానికి పునాది వంటివాడు. ఆయన విశేషమైన అధికారాలతో విస్తృతమైన విధులను నిర్వర్తిస్తాడు. లార్డ్ మోర్లే "ప్రధానమంత్రి కేంద్ర మంత్రిమండలికి కీలకమైన వ్యక్తి" అని వర్ణించాడు.

1. **మంత్రివర్గ నాయకుడు :** రాజ్యాంగం ప్రకారం ప్రధానమంత్రి సలహాపైనే రాష్ట్రపతి ఇతర మంత్రులను నియమిస్తాడు. కానీ మంత్రిమండలి నిర్మాణం విషయంలో ప్రధానమంత్రికి సర్వాధికారాలున్నాయి. తనకు విశ్వాసపాత్రులైన వ్యక్తులను మంత్రివర్గ సభ్యులుగా నిర్ణయించుకొని, అట్టి జాబితాను ప్రధానమంత్రికి రాష్ట్రపతికి సమర్పిస్తాడు.
2. **మెజార్టీ పార్టీ నాయకుడు :** ప్రధానమంత్రి అధికార పార్టీ అధినేత. లోక్‌సభ నాయకుడు. అధికార పార్టీ అనుసరించే వ్యూహంతో, అమలుచేసే విధానాలతో అతని ప్రమేయం ఉంటుంది. అధికార పార్టీ సమావేశాలలో పాల్గొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో ప్రభుత్వం చేసే కృషిని తెలుపుతాడు. పార్టీలోని సీనియర్ నాయకుల సేవలను ప్రభుత్వ నిర్వహణలో వినియోగించుకొంటాడు. పార్టీకి, ప్రభుత్వానికి వారధిగా ఉంటాడు.
3. **పార్లమెంటు నాయకుడు :** పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో పార్లమెంటుకు ప్రధానమంత్రి నాయకుడు. లోక్‌సభ నాయకుడిగా ప్రధాని సభాపతికి అవసరమైన సహాయాన్నీ, సహకారాన్నీ అందిస్తాడు. ప్రధానమంత్రికి లోక్‌సభలో ఉన్న తన పార్టీ సభ్యుల మీద నియంత్రణ ఉంటుంది. లోక్‌సభ సమావేశ కాలంలో మంత్రివర్గ నిర్ణయాలన్నింటినీ ప్రధాని పార్లమెంటుకు తెలియజేస్తాడు. రాష్ట్రపతికి లోక్‌సభను రద్దు చేయమని సలహా ఇచ్చే అధికారం కూడా ప్రధానికి ఉంది.
4. **రాష్ట్రపతికి, మంత్రిమండలికి మధ్య సంధాకర్త :** ప్రధానమంత్రి మంత్రిమండలికి, రాష్ట్రపతికి మధ్య వారధిగా ఉంటాడు. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలన్నింటిని రాష్ట్రపతికి తెలిపే బాధ్యత ప్రధానమంత్రిది. దేశ పరిపాలన, శాసన నిర్మాణ ప్రతిపాదనల గురించి రాష్ట్రపతి అడిగిన సమాచారాన్ని కూడా ప్రధానమంత్రి రాష్ట్రపతికి నివేదిస్తాడు. ప్రధానమంత్రి రాష్ట్రపతికి ప్రధాన రాజ్యాంగ సలహాదారునిగా వ్యవహరిస్తాడు. ప్రధానమంత్రి లాంఛనప్రాయమైన అంగీకారంతోనే మంత్రులు రాష్ట్రపతిని కలుసుకోవలసి ఉంటుంది.
5. **ప్రభుత్వాధినేత :** ప్రధానమంత్రి ప్రభుత్వాధినేతగా వ్యవహరిస్తాడు. అతని అధికారం తిరుగులేనిది. కేంద్ర ప్రభుత్వంలో మంత్రిమండలి ప్రధానమంత్రి వల్లనే నిర్మితమవుతుంది. అధికారంలో కొనసాగుతుంది. ఆయన రాజీనామాతోనే మంత్రిమండలి రద్దవుతుంది. కేంద్ర ప్రభుత్వ స్వరూప-స్వభావాలు ఆయన వల్లనే ప్రభావితం అవుతాయి. కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలపై అవగాహన, అజమాయిషీ అధికారాలు ఉంటాయి. అట్లాగే ప్రధానమంత్రి పార్లమెంటులో మెజార్టీ పార్టీ నాయకుడిగా, లోక్‌సభ నాయకుడిగా తన విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తాడు.
6. జాతి నాయకుడు : ప్రధానమంత్రి జాతి నాయకుడిగా పరిగణించడం జరుగుతుంది. లోక్‌సభా నాయకుడు కావడం వల్ల ఆయన అభిప్రాయాలను జాతి అభిప్రాయాలుగా పరిగణించడం జరుగుతుంది. పార్లమెంటులోనూ వెలుపలా కూడా ఆయన చేసే ప్రకటనలకు, చెప్పే మాటలకు విశేష ప్రాముఖ్య ఉంటుంది. ప్రజాభిప్రాయాన్ని ప్రధానమంత్రి ప్రభావితం చేస్తాడు.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. భారత రాష్ట్రపతి పదవికి కావలసిన కనీస వయస్సు ( డి )
   ఎ) 21 సం॥లు బి) 25 సం॥లు సి) 30 సం॥లు డి) 35 సం॥లు
2. రాష్ట్రపతి పదవికి పోటీ చేయు అభ్యర్థి ఈ క్రింది సభలలో ఒకదానికి ఎన్నికయ్యే అర్హత కలిగి ఉండాలి.
   ఎ) లోక్‌సభ బి) రాజ్యసభ సి) విధాన పరిషత్ డి) జిల్లా పరిషత్ ( ఎ )
3. ఈ క్రింది సభలోని సభ్యులు ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు కారు. ( డి )
   ఎ) రాజ్యసభ బి) లోక్‌సభ సి) విధాన సభ డి) విధాన పరిషత్
4. రాష్ట్రపతి పదవి ఎంతకాలం ( సి )
   ఎ) 3 సం॥రాలు బి) 4 సం॥రాలు సి) 5 సం॥రాలు డి) 6 సం॥లు
5. మహాభియోగ తీర్మానాన్ని ముందుగా ఏ సభలో ప్రవేశపెడుతారు? ( డి )
   ఎ) లోక్‌సభ బి) రాజ్యసభ సి) రెండు సభలలో డి) ఏదైన ఒక సభలో
6. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవిలో ఖాళీ ఏర్పడినపుడు ఎవరు రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు? ( బి )
   ఎ) ప్రధానమంత్రి బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సి) లోక్‌సభ స్పీకర్
   డి) ఎన్నికల సంఘం ప్రధాన అధికారి

**II. అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు**

1. భారత త్రివిధ దళాధిపతి ఎవరు?
2. ఎవరి సలహాపై మంత్రిమండలి నిర్మాణం జరుగుతుంది?
3. రాష్ట్రపతిని తొలగించే పద్ధతి ఏది?
4. రాష్ట్రపతి, రాజ్యసభకు ఎంతమందిని నామినేట్ చేస్తారు?
5. ఉపరాష్ట్రపతిని ఎవరు ఎన్నుకుంటారు?
6. రాష్ట్రపతి న్యాయాధికారాలను పేర్కొనుము.
7. రాష్ట్రపతి ముందు అనుమతితో లోక్‌సభలో ప్రవేశపెట్టే బిల్లులు ఏవి?

1. భారత ప్రభుత్వాధినేత ......................... (రాష్ట్రపతి / ప్రధాని / ప్రధాన న్యాయమూర్తి)
2. మంత్రులకు శాఖలు కేటాయించేది, శాఖలను మార్చె అధికారం ..................
   (ప్రధానమంత్రి / రాష్ట్రపతి / ఉపరాష్ట్రపతి)
3. క్యాబినెట్ సమావేశాలకు ఎవరు అధ్యక్షత వహిస్తారు ................ (స్పీకర్ / ప్రధాని / రాష్ట్రపతి).
4. రాష్ట్రపతి కార్యనిర్వాహణ అధికారాలు ఎవరు నిర్వహిస్తారు ..........................
   ( కేంద్రమంత్రి మండలి / ప్రధాని కార్యాలయం / క్యాబినెట్ సెక్రటరీ)
5. ఎవరి వ్రాత పూర్వక సలహాపై రాష్ట్రపతి లోక్‌సభను రద్దు చేస్తారు ............................
   ( క్యాబినెట్ / రాజ్యసభ / సుప్రీంకోర్టు)
6. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగాన్ని ఎవరు రూపొందిస్తారు ..........................
   ( ఉపరాష్ట్రపతి / క్యాబినెట్ / ప్రధాని కార్యాలయం)
7. కేంద్ర మంత్రి మండలి ఎవరికి భాద్యత వహించాలి .......................
   ( లోక్‌సభ / రాజ్యసభ / పార్లమెంటు)

# 11



# భారత పార్లమెంటు

భారతదేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వం అందులో ప్రధానమంత్రి మరియు అతని మంత్రిమండలి పార్లమెంట్ దిగువసభ అనగా లోక్‌సభకు సమిష్టి బాధ్యత వహిస్తారు. పార్లమెంటు తరహా ప్రభుత్వంలో పార్లమెంటు అతి ముఖ్యమైన అంగము (Most important organ) ప్రజలు తమ ప్రతినిధులను పార్లమెంటు సభ్యులుగా ఎన్నుకొంటారు. ఈ ప్రతినిధులు ప్రజల తరఫున శాసనాలు చేస్తారు మరియు కార్యనిర్వాహక వర్గంపై నియంత్రణ కల్గి ఉంటారు.

**లక్ష్యాలు (Objectives) :**

* భారత పార్లమెంటు రాష్ట్రపతి మరియు రెండు సభలను కల్గి ఉంటుందని జ్ఞప్తికి తెచ్చుకుంటారు;
* రాజ్యసభ మరియు లోక్‌సభ నిర్మాణము (Composition)ను వర్ణిస్తారు;
* భారత పార్లమెంటు విధులను వివరిస్తారు;
* భారత పార్లమెంటులో శాసనము రూపొందించు విధానమును విశదీకరిస్తారు;
* రెండు సభల అధికారాలు మరియు విధులను పోల్చుతారు మరియు లోక్‌సభ శక్తివంతమైనదని తెలుపగల్గుతారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. పార్లమెంటు విధులను చర్చించండి.**

**జ.** భారత పార్లమెంటు రాజ్యాంగం ప్రకారం సర్వోన్నత శాసన వ్యవస్థగా వ్యవహరిస్తుంది. పార్లమెంటు రూపొందించే చట్టాలు దేశం మొత్తానికి లేదా దేశంలో ఏ ప్రాంతానికైనా వర్తిస్తాయి. భారత ప్రభుత్వానికి సంబంధించిన శాసన, న్యాయ, పాలన, ఆర్థిక, రాజ్యాంగ సంబంధమైన వ్యవహారాలలో కాలానుగుణంగా వచ్చే మార్పులను బట్టి శాసనాలను పార్లమెంటు రూపొందిస్తుంది. పార్లమెంటు అధికారాలను ఈ విధంగా పేర్కొనవచ్చు.

**1. శాసనసంబంధ విధులు :**

భారత పార్లమెంటు యూనియన్ జాబితా, ఉమ్మడి జాబితాలలోని అంశాలపై బిల్లులను ఆమోదిస్తుంది. జాతీయ ప్రయోజనా పరిరక్షణకు లేదా పెంపొందించేందుకు పార్లమెంటుకు స్వయంగా ఆ విధమైన అధికారాలు, విధులు ఉన్నాయి. అయితే ప్రత్యేక సందర్భాలలో రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు బిల్లులను ఆమోదిస్తుంది.

**2. కార్యనిర్వాహక సంబంధమైన విధులు :**

భారత పార్లమెంటుకు భారత ప్రభుత్వం తీసుకునే కార్యనిర్వాహక నిర్ణయాలపై నియంత్రణ ఉంటుంది. కార్యనిర్వాహక వర్గం అంటే కేంద్ర మంత్రిమండలి సభ్యులు వ్యక్తిగతంగాను, సమిష్టిగాను శాఖాపరమైన బాగోగులకు పార్లమెంటు జవాబుదారీగా ఉంటారు.

ఎ. పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించి ఏ అంశంపైనైనా ప్రశ్నలు మరియు అనుబంధ ప్రశ్నలను అడుగవచ్చు. పార్లమెంట్ పనిచేయు దినాలలో ప్రతి మొదటి గంట ప్రశ్నా సమయంగా కేటాయించబడుతుంది. అందులో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రులు సమాధానము చెప్పవలసి ఉంటుంది.

బి. ఒకవేళ ప్రభుత్వం ఇచ్చే సమాధానంపై సంతృప్తి చెందకపోతే, అప్పుడు సభ్యులు ఆ అంశంపై ప్రత్యేకంగా చర్చ జరుగుటకు డిమాండు చేయవచ్చు.

సి. పలు తీర్మానాల ద్వారా కూడా పార్లమెంటు కార్యనిర్వాహక శాఖను నియంత్రించుటకు చర్యలు చేపడుతుంది. ఉదా: అటెన్షన్ నోటీసు లేదా వాయిదా తీర్మానము (adjournment motion).

**సెన్సూర్ తీర్మానము (Censure Motion):** ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలకు సంబంధించిన తీర్మానము. కానీ దీనివల్ల మంత్రి మండలి రాజీనామా చేయవల్సిన పని లేదు.

డి. లోక్‌సభ, బడ్జెట్ లేదా ఆర్థిక బిల్లు లేదా ఒక సాధారణ బిల్లును కూడా ఆమోదించకుండా కార్య నిర్వాహక వర్గంపై విశ్వాసరాహిత్యాన్ని వ్యక్తపరుస్తుంది.

**3. ఆర్థిక సంబంధమైన విధులు**

పార్లమెంటు ఆర్థిక విధులను నిర్వర్తిస్తుంది. ఇది ప్రజాధనాన్ని కాపాడటం అందులో మొదటిది. కేంద్ర ప్రభుత్వంపై దీనికి సంబంధించి పార్లమెంటుకు పూర్తి నియంత్రణ ఉంటుంది. పార్లమెంట్ ఆమోదం లేకుండా ఒక్క పైసా కూడా ఖర్చు చేయడానికి వీలులేదు. వాస్తవంగా ఖర్చు చేసే ముందు ఆమోదం పొందాలి లేదా అరుదైన సంఘటనలలో ఖర్చు చేసి తర్వాత కూడా ఆమోదం పొందవచ్చు. ప్రబుత్వ బడ్జెట్ పార్లమెంట్‌చే ప్రతి సంవత్సరము ఆమోదం పొందుతుంది.

**4. ఎన్నిక సంబంధమైన విధులు**

పార్లమెంటుకు ఎన్నికైన ప్రతి సభ్యుడు రాష్ట్రపతి ఎన్నిక కొరకు ఎన్నికల గణంలో (electoral college) లో సభ్యులుగా ఉంటారు. అందువల్ల భారత రాష్ట్రపతి ఎన్నికలో వారు పాలుపంచుకుంటారు. భారత ఉపరాష్ట్రపతిని కూడా వారు ఎన్నుకొంటారు. లోక్‌సభ సభాపతి మరియు ఉప సభాపతిని ఎన్నుకొంటారు. రాజ్యసభ తన డిప్యూటీ ఛైర్మన్‌ను ఎన్నుకుంటుంది.

**5. తొలగించు అధికారం**

పార్లమెంటు సభ్యుల చొరవవల్ల కొంతమంది ఉన్నత అధికారులను తమ పదవులనుండి తొలగించవచ్చు. మహాభియోగ ప్రక్రియ ద్వారా భారత రాష్ట్రపతిని తొలగించవచ్చు. సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల న్యాయమూర్తులను రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా తొలగించవచ్చు.

**6. రాజ్యాంగ సవరణ మార్చిన విధులు**

368వ అధికరణల ప్రకారం భారత రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు ఉంది. రాజ్యాంగం మౌళిక స్వరూపానికి సంబంధించిన అంశాలను మార్చాలంటే పార్లమెంటు ఆమోదం తప్పనిసరి. అట్లాగే అన్ని రకాల రాజ్యాంగ సవరణ బిల్లులను మొదట పార్లమెంటులోనే ప్రవేశపెట్టవలసి ఉంటుంది. పార్లమెంటు ఆమోదించిన రాజ్యాంగ సవరణ బిల్లులను రాష్ట్ర శాసనసభలు కూడా ఆమోదించవలసి ఉంటుంది.

**7. చర్చా సంబంధమైన విధులు**

పార్లమెంటు మన దేశంలోకెల్లా అత్యున్నత చర్చా వేదికగా వ్యవహరిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ

పరిణామాలకు సంబంధించిన పలు అంశాలు పార్లమెంటుకు చర్చకు వస్తాయి.

**8. ఇతర విధులు :**

పార్లమెంటు రాష్ట్రాల సరిహద్దులు, శాసనమండలుల ఏర్పాటు లేదా రద్దుకు సంబంధించిన బిల్లులను చర్చిస్తుంది. కొత్తగా ఎన్నికైన సభ్యులకు సభా వ్యవహారాలపట్ల అవగాహన పెంచేందుకు అధ్యయన కేంద్రంగా వ్యవహరిస్తుంది. అత్యవసర పరిస్థితి ప్రకటించే అధికారం రాష్ట్రపతికి ఉన్నప్పటికీ పార్లమెంటు అన్నిరకాల అత్యవసర పరిస్థితులను ఆమోదిస్తుంది.

**2. భారతదేశంలో చట్టం రూపొందించబడే విధానాన్ని వివరించండి.**

**జ.** పార్లమెంటు చట్టాలను రూపొందించే ఒక వ్యవస్థ. ఏదైనా ఒక ప్రతిపాదిత చట్టం బిల్లు రూపంలో పార్లమెంటులో మొదట ప్రవేశపెట్టబడుతుంది. పార్లమెంటుచే ఆమోదం పొందిన పిదప మరియు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసిన తర్వాత బిల్లు చట్టంగా రూపొందుతుంది. పార్లమెంటు ముందుకు వచ్చే బిల్లులు రెండు రకాలు 1) సాధారణ బిల్లు మరియు 2) ఆర్థిక బిల్లు.

**1. సాధారణ బిల్లులు ఆమోదించే ప్రక్రియ**

పార్లమెంట్‌లోని ప్రతి సభ్యునికి సాధారణ బిల్లును ప్రవేశపెట్టే హక్కు ఉంది. మరియు ఈ విషయములో, రెండు రకాల బిల్లులుంటాయి. ప్రభుత్వ బిల్లుల మరియు ప్రైవేటు బిల్లులు. మంత్రి ప్రభుత్వ బిల్లును ప్రవేశపెట్టును. సభ్యులు ప్రవేశపెట్టే బిల్లులను ప్రైవేటు బిల్లులు అంటారు. బిల్లులు అనేక దశలు/స్థాయిలు పూర్తి చేసుకొని ఆమోదం పొందుతాయి. ప్రతీ బిల్లు, ఆర్థిక బిల్లులు మినహా, పార్లమెంటులోని ఏదో ఒక సభలో ప్రతిపాదించవచ్చు.

**ఎ) ప్రథమ పఠనము :–** బిల్లు ప్రవేశపెట్టడంతోనే బిల్లు ప్రథమ పఠనం ప్రారంభమవుతుంది. ఇది సులభమైన దశ. మంత్రి బిల్లును ప్రవేశపెట్టే యోచన ఉందని, సభాధ్యక్షునికి తెలుపుతాడు. అప్పుడు సభాధ్యక్షుడు బిల్లును ప్రవేశపెట్టేందుకు సభ ఆమోదం కోరతాడు. సభ్యులు మౌఖిక ఓటు ద్వారా ఆమోదం తెలిపితే బిల్లును ప్రవేశపెట్టుటకు మంత్రి అనుమతించబడును.

**బి) ద్వితీయ పఠనము :–** ఇది చాలా కీలకమైన దశ సాధారణ చర్చ తర్వాత సభలో నాలుగు పద్ధతులు ఉంటాయి.

1) నేరుగా బిల్లు వివరంగా (క్లాజువారిగా) ఆమోదించబడుట. లేదా

2) సభ యొక్క సెలక్ట్ కమిటీకి పరిశీలనకై పంపించబడుట. లేదా

3) రెండు సభలలోని సంయుక్త కమిటీకి రెఫర్ చేయుట. లేదా

4) ప్రజాభిప్రాయం కోసం ప్రజలకు సమర్పించుట.

ప్రతి ఒక క్లాజు పరిశీలించబడుతుంది. కమిటీ నిపుణుల మరియు న్యాయవేత్తల యొక్క అభిప్రాయాన్ని కూడా తీసుకుంటారు. సంప్రదింపుల తర్వాత కమిటీ తన నివేదికను సభకు సమర్పిస్తుంది.

**సి) తృతీయ పఠనము :–** రెండవ పఠనము పూర్తయిన తర్వాత, మంత్రి ఆ బిల్లును ఆమోదించమని సభకు ప్రతిపాదిస్తాడు. ఈ దశలో సాధారణంగా చర్చ ఏమి జరుగదు. సభలో హాజరైన సభ్యులు సాధారణ మెజారిటీలే వోటింగ్ ద్వారా బిల్లును వ్యతిరేకించవచ్చును మరియు బలపరచవచ్చును.

**రెండవ సభలో బిల్లు :–**

ఎ) ఒక సభలో ఆమోదం పొందిన తర్వాత, బిల్లు మరొక సభకు పంపించబడుతుంది. ఇచ్చటకూడా ఇదే విధమైన మూడు పఠనాల విధానం అనుసరించబడుతుంది. బిల్లు యొక్క పరిణామ క్రమం ఈ క్రింది విధంగా ఉండవచ్చు.

బి) రెండవ సభ కొన్ని సవరణలతో బిల్లును ఆమోదించవచ్చు. ఆ సందర్భంలో బిల్లు తిరిగి మొదటి సభకు పంపించబడును. అట్టి పరిస్థితులలో మొదటి సభ రెండవ సభ యొక్క సవరణలను చేర్చి ఆ బిల్లును అంగీకరిస్తే అప్పుడు ఆ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపించబడుతుంది. ఒకవేళ ఆమోదించకుంటే ఆ బిల్లు ప్రతిష్టంభనలో పడినట్లని అర్థము.

సి) బిల్లుపై ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు రాష్ట్రపతి ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తాడు. భారత దేశంలో సంయుక్త సమావేశం అరుదైన విషయం. ఇప్పటి వరకు మూడుసార్లు మాత్రమే అటువంటి సమావేశాలు జరిగాయి. అవి:

1) వరకట్న నిషేద బిల్లు 1959,

2) బ్యాంకింగ్ సర్వీస్ కమీషన్ (రద్దు) బిల్లు 1978

3) టెర్రరిజమ్ నిరోధక బిల్లు – 2002

డి) **బిల్లుకు రాష్ట్రపతి ఆమోదము :–** రెండు సభలలో బిల్లు ఆమోదం పొందిన పిదప లేక సంయుక్త సమావేశాల అనంతరం ఆమోదం పొందిన తర్వాత బిల్లు రాష్ట్రపతి ఆమోద ముద్రకై పంపబడుతుంది. ఈ విషయంలో రాష్ట్రపతి కూడా కొన్ని అవకాశాలు ఉంటాయి.

i) బిల్లుకు వెంటనే ఆమోదం తెలుపవచ్చు ఈ ఆమోదంవల్ల బిల్లు చట్టంగా రూపొందుతుంది.

ii) రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా కొన్ని మార్పులను/ సవరణలను సూచించవచ్చు. అలాంటి విషయంలో బిల్లు ఎక్కడ ప్రవేశపెట్టబడిందో ఆ సభకు తిప్పి పంపబడుతుంది. కాని ఒకవేళ పార్లమెంటు రాష్ట్రపతి సిఫారసులను అంగీకరించో లేక అంగీకరించకుండానో బిల్లును ఆమోదించి, తిరిగి రాష్ట్రపతికి పంపితే అప్పుడు ఆ బిల్లును రాష్ట్రపతి తప్పనిసరిగా బిల్లును ఆమోదించాలి.

**ఆర్థిక బిల్లును ఆమోదించే ప్రక్రియ :**

ఈ బిల్లు కేవలం లోక్‌సభలో మాత్రమే ముందుగా ప్రవేశపెట్టబడతాయి. ఆర్థికబిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి ముందస్తు అనుమతి తప్పనిసరి. ఆర్థిక బిల్లులు అన్ని ద్రవ్య అంశాల గూర్చి అనగా పన్నుల విధింపు, ప్రభుత్వ ఖర్చులు మరియు అప్పులు మొదలగు వాటి గూర్చి వివరిస్తాయి. ఆర్థిక బిల్లు చట్టరూపం దాల్చడానికి ఈ క్రింది పద్ధతులు పాటించబడతాయి:

i) ఆర్థిక బిల్లు కేవలం లోక్‌సభలోనే ప్రవేశపెట్టబడుతుంది కాని రాజ్యసభలో కాదు. అది కూడా రాష్ట్రపతి ముందస్తు అనుమతి మరియు రాష్ట్రపతి పేరు మీదుగా ప్రవేశపెట్టబడుతుంది.

ii) లోక్‌సభచే ఆమోదం పొందిన పిదప, బిల్లు రాజ్యసభకు చేరుతుంది. రాజ్యసభ 14 రోజులలోగా తన నిర్ణయాన్ని తెలియజేస్తూ నివేదికను పంపించాలి.

iii) రాజ్యసభ ఆర్థిక బిల్లు తిరస్కరించదు. అయితే అంగీకరించాలి లేక సిఫారస్‌లను చేయాలి.

iv) రాజ్యసభ ఒకవేళ సిఫారస్‌లు చేయడానికి అంగీకరిస్తే అంగీకరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. ఏది ఏమైనా బిల్లు రాజ్యసభకు తిరిగి పంపించబడదు. నేరుగా రాష్ట్రపతి ఆమోదానికి పంపించబడుతుంది.

v) రాజ్యసభ ఒకవేళ 14 రోజులలో బిల్లును తిప్పి పంపకుంటే, కేంద్రంలోని రెండు సభలలో ఆమోదం పొందినట్లుగా భావించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించబడుతుంది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. రాజ్యసభ నిర్మాణము మరియు దాని సభ్యుల ఎన్నిక విధానాన్ని వివరించండి.**

**జ.** పార్లమెంటులోని ఎగువ సభ లేదా రాజ్యసభయే శాశ్వత సభ. ఇది రద్దు కాదు. రాజ్యసభలో గరిష్ఠంగా 250 మంది సభ్యులుంటారు. వారిలో 12 మంది సభ్యులను, సాహిత్యం, శాస్త్రవిజ్ఞానం, కళలు, సామాజిక సేవారంగాలలో విశిష్ట సేవలందించిన వారి ఆధారంగా రాష్ట్రపతి నామినేట్ చేస్తారు. మరియు మిగతా వారు తిరిగి ఎన్నుకోబడుతారు. ప్రస్తుతము సభలోని మొత్తం సభ్యత్వం 245.

**ఎన్నిక విధానము :**

రాజ్యసభ ఇండియన్ యూనియన్‌లోని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే ఒక వ్యవస్థ (body).

రాష్ట్ర శాసనసభలకు ఎన్నికైన సభ్యులు నైష్పత్తిక ప్రాతిపదికన ఒక ఓటు బదిలీ విధానం ద్వారా రాజ్యసభ సభ్యులను ఎన్నుకొంటారు. కానీ అన్ని రాష్ట్రాలు సమాన సంఖ్యలో రాజ్యసభ సభ్యులను పంపించవు. ఆయా రాష్ట్రాల జనాభా ఆధారంగా వారి ప్రాతినిధ్యం నిర్ణయించబడుతుంది. పెద్ద రాష్ట్రాలు ఎక్కువ ప్రాతినిధ్యాన్ని మరియు చిన్న రాష్ట్రాలు తక్కువ ప్రాతినిధ్యాన్ని వహిస్తాయి. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రానికి 31 మంది సభ్యులుంటే, చిన్న రాష్ట్రాలైన సిక్కిం మరియు త్రిపుర, కేవలం ఒక్కొక్క సభ్యుడిని మాత్రమే పంపిస్తాయి. ఢిల్లీ శాసనసభ ముగ్గురు రాజ్యసభ సభ్యులను మరియు పాండిచ్చేరి ఒక సభ్యుడిని పంపించును. ఇతర కేంద్రపాలిత ప్రాంతాలు రాజ్యసభలో ప్రాతినిధ్యం వహించవు.

**2. లోక్‌సభ సభాపతి (స్పీకర్) అధికారాలను వివరించండి.**

**జ. సభాపతి (స్పీకర్) అధికారాలు :**

లోక్‌సభ అధ్యక్షుణ్ణి సభాపతి (స్పీకర్)గా పేర్కొంటారు. లోక్‌సభ సభ్యులు అతనిని ఎన్నుకొంటారు. లోక్‌సభ రద్దయినప్పటికి అతని స్థానంలో తర్వాత సభకు నూతన సభాపతిని ఎన్నుకునేవరకు అతడు సభాపతిగా కొనసాగుతాడు. సభాపతి మరియు ఉపసభాపతి, సభలో గల సభ్యులలోని మెజారిటీ సభ్యులు తీర్మానాన్ని ఆమోదిస్తే తొలగింపబడుతారు.

1. సభాపతి ప్రాథమిక విధి సభకు అధ్యక్షత వహించుట మరియు సభాసమావేశాలను సజావుగా నడిపిస్తారు.
2. వివిధ బిల్లులపై అధికార, ప్రతిపక్షాల సభ్యులు ప్రసంగించేందుకు తగిన సమయాన్ని కేటాయించును. అవసరమైన బిల్లులపై ఓటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించును.
3. లోక్‌సభ ఆమోదించిన బిల్లులను రాజ్యసభకు పంపును. రాజ్యసభ ఆమోదించిన బిల్లులను పార్లమెంటు అనుమతి పొందినట్లు ధృవపరుస్తూ రాష్ట్రపతికి పంపును.
4. ఒక బిల్లు ఆర్థిక బిల్లు అవునా కాదా అనే విషయాన్ని స్పీకరే నిర్ణయించును.
5. సభ్యుల యొక్క హక్కులకు మరియు విశేష అధికారాలకు సభాపతి పరిరక్షకుడుగా వ్యవహరిస్తాడు.
6. వివిధ సభాసంఘాలను ఏర్పరచి అధ్యక్షులను నియమిస్తాడు. కొన్ని సభాసంఘాలకు అధికారిక ఛైర్మన్‌గా ఉంటాడు.
7. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి సభాపతి అధ్యక్షత వహిస్తారు.

**3. పార్లమెంటు ఉభయసభల మధ్యగల సంబంధాన్ని విశ్లేషించండి.**

**జ.** పార్లమెంటులోని రెండు సభలు వాటి నిర్మాణంలో వేరువేరుగా ఉన్నాయి. సమాఖ్య దృష్ట్యా రాజ్యసభ ఇండియన్

యూనియన్‌లోని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తే, లోక్‌సభ భారత ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఎన్నికల పద్ధతిలో కూడా లోక్‌సభ రాజ్యసభకు వేరువేరుగా ఉండటానికి ఇది ఒక కారణం అని చెప్పవచ్చు. రాజ్యసభ శాశ్వతసభ అయితే లోక్‌సభ ప్రత్యేకంగా 5 సం॥ల కాలానికి ఏర్పడుతుంది. రాజ్యాంగం దృష్ట్యా ఈ రెండు సభల నిర్మాణంలో వేరుగా ఉన్నప్పటికీ ఈ రెండు సభల మధ్య సంబంధాలు ఎంతగానో ఉన్నాయని చెప్పవచ్చు. అవి:

1) కొన్ని అధికారాలు, విధులు లోక్‌సభ రాజ్యసభ కంటే ఉన్నత అధికారాలను కలిగి ఉంటుంది. ఉ॥ ఆర్థిక బిల్లుల సమర్పణ మరియు ఆమోదం అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించడం ద్వారా క్యాబినెట్‌ని తొలగించడం మొ॥ ఉన్నవి.
2) కొన్ని రంగాలలో రాజ్యసభకు ప్రత్యేక అధికారాలు కలవు. ఆ అధికారాలు లోక్‌సభతో పంచుకోజాలవు. ఉదా॥ జాతీయ ప్రాధాన్యత దృష్ట్యా రాష్ట్రంలోని ఒక విషయంపై రాజ్యసభ ప్రకటన చేయవచ్చు. కేంద్రస్థాయిలో శాసన నిర్మాణానికి వీలు కలిగించవచ్చు.
3) చాలా రంగాలలో రెండు సభలు సమాన అధికారాలు కలిగి ఉంటాయి. ఆర్థికేతర బిల్లుల ఆమోదం అత్యవసర పరిస్థితి ఆమోదం, వాయిదా తీర్మానం మొ॥నవి ఉదాహరణలుగా చెప్పవచ్చు.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. రాజ్యసభ సభ్యుని ఎంపికకు గల అర్హతలు?**

జ. 1) భారతీయ పౌరుడై ఉండాలి.
2) 30 సం॥ వయస్సు నిండినవారై ఉండాలి.
3) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఎలాంటి లాభదాయక పదవిని చేపట్టి ఉండరాదు.
4) పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

**2. ద్వితీయ పట్టణం**

జ. పార్లమెంటులో శాసన నిర్మాణ ప్రక్రియలో ఒక భాగమే ద్వితీయ పట్టణం. ఇందులో నాలుగు పద్ధతులు ఉంటాయి. అవి:
1) నేరుగా బిల్లు వివరంగా క్లాస్‌వారీగా ఆమోదించబడుట.
2) బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకై పంపించడం.
3) రెండవ సభలోని సంయుక్త కమిటీకి రిఫర్ చెయ్యడం.
4) బిల్లుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడం.

**3. బడ్జెట్**

జ. బడ్జెట్ అనగా ఒక వార్షిక ఆర్థిక స్టేట్‌మెంట్. ప్రజలకు సంబంధించిన ఆదాయ మరియు వ్యయాల అంచనాల గూర్చిన స్టేట్‌మెంట్‌ను కల్గి ఉంటుంది. ప్రతి సంవత్సరం ఈ బిల్లు లోక్‌సభలో ఆర్థికమంత్రిచే సమర్పించబడుతుంది. బడ్జెట్ తయారీ ఒక పెద్ద ప్రక్రియ. ఆర్థికమంత్రి బడ్జెట్‌ను తయారు చేసినప్పటికి మొత్తం ప్రభుత్వం పాలు పంచుకుంటుంది. భారతదేశంలో బడ్జెట్ రెండు భాగాలుగా సమర్పించబడుతుంది. రైల్వే బడ్జెట్ మరియు సాధారణ బడ్జెట్.

**4. ఆర్థిక బిల్లు**

జ. ఒక బిల్లుకు సంబంధించిన ఆర్థికాంశాలు అనగా ఏదైనా పన్ను విధింపు, తొలగింపు మార్పు లేదా డబ్బు రుణాన్ని (Borrowing of money) క్రమబద్ధీకరించుట లేదా భారత ప్రభుత్వంచే ఏదైనా గ్యారంటీ ఇచ్చుట లేదా ఏదైనా ఆర్థిక అంశం (Financial obligation) గూర్చి చట్టానికి సవరణలు చేయుట లేదా సంఘటిత నిధికి సంబంధించి లేదా భారత ప్రభుత్వ సంచిత నిధికి సంబంధించి వివరించే బిల్లును ఆర్థిక బిల్లు అంటారు.

**5. లోక్‌సభ, రాజ్యసభ ఫోరం అంటే ఏమిటి?**

జ. ఫోరం అనగా లోక్‌సభ/రాజ్యసభ సమావేశాలను నిర్వహించేందుకు అవసరమైన కనీస సభ్యుల హాజరు సంఖ్యనే ఫోరం అని అంటారు. సమావేశాల నిర్వహణకు మొత్తం సభ్యుల సంఖ్యలో 1/10 వంతు సభ్యుల సంఖ్య ఉండాలి. అప్పుడు సమావేశాలు జరుగుతాయి. దీనినే ఫోరం అంటారు.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. రాజ్యసభయొక్క గరిష్ట సంఖ్య ఎంత ?**

జ. 250

**2. రాజ్యసభలో రాష్ట్రపతి ఎంతమంది సభ్యులను నామినేట్ చేయవచ్చును ?**

జ. 12

**3. రాజ్యసభ సభ్యులను ఎన్నుకొనుటకు ఎవరు ఓటు వేస్తారు ?**

జ. రాష్ట్రాల శాసనసభల సభ్యులు

**4. రాజ్యసభ సభ్యుని పదవి కాలమెంత ?**

జ. 6 సం॥లు మూడో వంతు ప్రతి 2 సంవత్సరాలుకు.

**5. రాజ్యసభ సభ్యుడు కావడానికి కనీస వయస్సు ఎంత ?**

జ. 30 సం॥లు

**6. రాజ్యసభ యొక్క ఎక్స్ ఆఫీషియో ఛైర్మన్ ఎవరు ?**

జ. ఉపరాష్ట్రపతి

**7. లోక్‌సభ అనుమతించే గరిష్ట సభ్యుల సంఖ్య ఎంత ?**

జ. 550

**8. ఏ రాష్ట్రము అత్యధిక సంఖ్యలో సభ్యులను లోక్‌సభకు పంపిస్తుంది ?**

జ. ఉత్తరప్రదేశ్

**9. లోక్‌సభలో ఎంతమంది ఆంగ్లో ఇండియన్ సభ్యులు రాష్ట్రపతిచే నామినేట్ చేయబడుతారు.**

జ. ఇద్దరు

**10. సమాజంలో ఏ వర్గానికి లోక్‌సభ లో సీట్లు రిజర్వు చేయబడినాయి ?**

జ. ఎస్‌సి, ఎస్‌టి (షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు)

**11. లోక్‌సభ ఎన్నికలలో ఎవరు ఓటు వేస్తారు ?**

జ. 18 సం॥ల పైబడినవారు

**12. లోక్‌సభను ఎవరు రద్దు చేస్తారు ?**

జ. రాష్ట్రపతి

**13. లోక్‌సభ స్పీకరును ఎవరు ఎన్నుకొంటారు ?**

జ. లోక్‌సభ

**14. కేవలం పార్లమెంటు మాత్రమే చట్టాలు చేయగల జాబితా ఏది ?**

జ. కేంద్ర జాబితా

**15. రాష్ట్ర జాబితాలో గల అంశాలపై చట్టాలను ఎవరు చేస్తారు ?**

జ. రాష్ట్రాల శాసనసభలు

**16. రాష్ట్ర జాబితాలో గల కొన్ని అంశాలపై చట్టం రూపొందించమని ఎన్ని రాష్ట్రాలు పార్లమెంట్‌ను కోరుతాయి?**

జ. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు

**17. ఇండియన్ యూనియన్‌లో ఒక కొత్త రాష్ట్రాన్ని ఎవరు ఏర్పరచగలరు?**

జ. పార్లమెంటు

**18. ప్రభుత్వ బిల్లు అనగానేమి ?**

జ. ప్రభుత్వంలోని ఒక మంత్రిచే ప్రవేశపెట్టబడిన బిల్లును ప్రభుత్వ బిల్లు అంటారు.

**19. ప్రైవేట్ బిల్లు అనగానేమి ?**

జ. మంత్రి కాకుండా ఇతర పార్లమెంటు సభ్యునిచే బిల్లు ప్రవేశ పెడితే, దాన్ని ప్రయివేటు బిల్లు అంటారు.

**20. ప్రయివేట్ వ్యక్తుల బిల్లులను ఎప్పుడు చర్చిస్తారు ?**

జ. ప్రైవేటు బిల్లులు కేవలం శుక్రవారాలు మాత్రమే చర్చించబడుతాయి.

**21. ఏ బిల్లు రాజ్యసభలో సమర్పించబడదు ?**

జ. ఆర్థిక బిల్లులు

**22. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశం ఎప్పుడు ఏర్పాటు చేయబడుతుంది ?**

జ. ఉభయ సభల సంయుక్త సమావేశాలు ఆర్థికేతర బిల్లుపై రెండు సభలలోని ప్రతిష్టంభనను తొలగించుటకు నిర్వహించబడుతాయి.

**23. పార్లమెంటులోని ఏ సభలోనైన కోరమ్ అంటే ఏమిటి ?**

జ. సభలో మొత్తం సభ్యులలో 1/10వ వంతు.

24. బడ్జెట్ ఏ సభలో చర్చించబడుతుంది?

జ. లోక్‌సభ

25. నూతన ఆల్ ఇండియా సర్వీసును ఎవరు ఏర్పాటు చేస్తారు?

జ. రాజ్యసభ

26. ప్రతి పార్లమెంటు సభ్యుడు నియోజకవర్గ అభివృద్ధి క్రింద ప్రతి సం॥రము ఎంత డబ్బు ఖర్చు చేయును.

జ. రూ.2 కోట్లు



# 12
# భారతదేశ సుప్రీంకోర్టు

సుప్రీంకోర్టు భారతదేశపు అత్యున్నత న్యాయస్థానము. భారతీయ న్యాయవ్యవస్థలో ఇది ఒక అత్యున్నత వ్యవస్థ ఇది వివాదాలను పరిష్కరిస్తుంది. చట్టాలపై వ్యాఖ్యానిస్తుంది, ప్రాథమిక హక్కులను కాపాడుతుంది మరియు రాజ్యాంగ సంరక్షకునిగా పని చేస్తుంది. భారతదేశంలో ఏకీకృత, సమైక్య న్యాయవ్యవస్థ ఉంది. అందులో సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం.

**లక్ష్యాలు:-**

* భారతదేశంలో ఏకీకృత సమైక్య న్యాయవ్యవస్థ ఉందని గుర్తిస్తారు.
* భారత సుప్రీం కోర్టు యొక్క నిర్మాణము మరియు నిర్వహణ విధానము గూర్చి వర్ణిస్తారు.
* సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా అధికారాలు మరియు పరిధిని వివరిస్తారు.
* సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా రాజ్యాంగ సంరక్షణ మరియు ప్రాథమిక హక్కుల పరిరక్షకుడి పాత్రను గ్రహిస్తారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. సుప్రీంకోర్టు యొక్క స్వతసిద్ధ మరియు అప్పిలేట్ పరిధులను తెలపండి.**

**జ.** కేసులను విచారించి నిర్ణయాలను తీసుకునే అధికారం కల్గి ఉండడాన్ని సుప్రీంకోర్టు యొక్క తన అధికార పరిధి (Jurisdiciton)గా పిలుస్తారు. సుప్రీం కోర్టు మూడు రకాల అధికారాలను అనగా స్వతసిద్ధ, అప్పీళ్ల సంబంధమైన మరియు సలహా పూర్వక అధికారాలను కల్గి ఉంది. ఆ మూడింటిని మనమిప్పుడు పరిశీలిద్దాం.

**1 స్వత సిద్ధ అధికార పరిధి**

కొన్ని కేసులు ప్రత్యేకించి సుప్రీంకోర్టు అధికార పరిధిలోకి వస్తాయి. అనగా అలాంటి అన్ని కేసులు సుప్రీంకోర్టులోనే విచారించడం ప్రారంభమవుతుంది. అటువంటి కేసులు ఇతర కోర్టులేవి విచారించరాదు. స్వత సిద్ధ అధికారంలోకి వచ్చే కేసులు లేదా వివాదాలు ఈ క్రింద పేర్కొనబడినవి.

i) ఎ) భారత ప్రభుత్వం ఒకవైపు మరియు ఒకటి అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు ఇంకొకవైపు మధ్యగల ఉత్పన్నమయ్యే వివాదాలు;

బి) భారత ప్రభుత్వం ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఒకవైపు, వేరొక రాష్ట్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు మరొకవైపు ఉన్నపుడు ఉత్పన్నమయ్యే వివాదాలు;

సి) రెండు లేదా అంతకు మించిన రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉత్పన్నమయ్యే వివాదాలు;

ii) సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులను అమలుపరుచుటలో ప్రత్యేక అధికారాలను వినియోగిస్తుంది. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు రిట్స్‌ను లేదా మార్గదర్శకాలను జారీ చేయు అధికారం కల్గి ఉంది.

iii) ప్రజాప్రయోజనవ్యాజ్యం (PIL) క్రింద కేసులను నేరుగా విచారించగలదు. (ఇది రాజ్యాంగ, అదనపు ఆచరణ, రాజ్యాంగంలో PIL గూర్చి ఎక్కడ పేర్కొనబడలేదు)

**2. అప్పీళ్ల విచారణ పరిధి**

అత్యున్నత అధికారాలుగల కోర్టు, దిగువ కోర్టుల తీర్పులకు వ్యతిరేకంగా అప్పీళ్ళపై నిర్ణయం తీసుకోవడాన్ని అప్పీళ్ల విచారణ పరిధిగా పేర్కొంటారు. సుప్రీంకోర్టు విస్తృత అప్పీళ్ల విచారణ పరిధిని కల్గిఉంది. హైకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా అప్పీళ్ళను విచారిస్తుంది. అంతిమ అప్పీళ్ళ న్యాయస్థానంగా సుప్రీంకోర్టు వ్యవహరిస్తుంది. అప్పీళ్ళను మూడు రకాలుగా i) సివిల్ వివాదాలు ii) క్రిమినల్ వివాదాలు మరియు iii) రాజ్యాంగంతో ముడిపడిఉన్న వివాదాలు.

**i) సివిల్ వివాదాలలో అప్పీళ్లు:**

ఆస్తులు, వివాహము, ద్రవ్యము (Money), కాంట్రాక్టు మరియు సేవలు మొదలగు వాటికి సంబంధించిన వివాదాలను సివిల్ కేసులుగా పేర్కొంటారు. ఒకవేళ సివిల్ కేసు ప్రజాప్రాముఖ్యత కల్గి చట్టం లేదా రాజ్యాంగ వ్యాఖ్యానం అవసరమైనపుడు, హైకోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో అప్పీలు చేయవచ్చు. ఇంతకుమునుపు సివిల్ కేసుల ఆర్థిక విలువ రూ॥లు 20 వేలకు పరిమితమయ్యేది. కానీ 1972 నాటి 30వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఇప్పుడు సుప్రీం కోర్టుకు అప్పీలు చేయడానికి కనీస మొత్తం అనేది లేదు.

**ii) క్రిమినల్ వివాదాల అప్పీళ్ళు :**

(1) క్రింది న్యాయస్థానాలు ప్రకటించిన తీర్పులపై వచ్చిన అప్పీళ్ళను స్వీకరించి, క్రింది న్యాయస్థానాలు విముక్తి చేసిన నిందితునిపై తీర్పుకు వ్యతిరేకంగా హైకోర్టు మరణశిక్షను ప్రకటించినపుడు, అతడు సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు;

(2) క్రిమినల్ కేసుల విషయంలో అనేకసార్లు హైకోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అప్పీళ్ళను స్వీకరించవచ్చు;

(3) కింది న్యాయస్థానాల తీర్పులపై వచ్చే అప్పీళ్ళ విచారణను హైకోర్టు ప్రారంభించి, పున:సమీక్షించి నిందితునికి మరణ శిక్షను ఖరారు చేసినపుడు, అతడు సుప్రీంకోర్టుకు అప్పీలు చేయవచ్చు. ఈ పరిస్థితిలో అప్పీలు చేయడం ఒక హక్కు మరియు దీనికి హైకోర్టు నుండి ధృవీకరణ అవసరం లేదు.

**iii) రాజ్యాంగ వివాదాల్లో అప్పీళ్లు:**

రాజ్యాంగపర వివాదం ఇటు సివిల్ కేసుగా గాని, లేదా క్రిమినల్ కేసుగా గాని పరిగణించబడదు. ఇలాంటి కేసు రాజ్యాంగంపై చేసే వాఖ్యానాలకు సంబంధించి ముఖ్యంగా ప్రాథమిక హక్కులకి సంబంధించినదై ఉంటుంది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. సుప్రీంకోర్టు నిర్మాణమును వర్ణించుము.**

**జ.** భారత రాజ్యాంగం లక్షణాలలో దేశము మొత్తానికి ఒక ప్రత్యేకమైన ఏకీకృత, సమైక్య న్యాయవవస్థను పొందుపర్చబడినది. ఏకీకృత న్యాయ వ్యవస్థలో సుప్రీంకోర్టు అత్యున్నత స్థాయిలోను దానికి దిగువన హైకోర్టులు, జిల్లా స్థాయిలో పలు సబార్డినేట్ కోర్టులు ఉన్నాయి. జిల్లా కోర్టులు సివిల్ కేసుల గూర్చి విచారిస్తాయి మరియు సెషన్స్ కోర్టులు క్రిమినల్ కేసులను నిర్ణయిస్తాయి.

భారత సుప్రీంకోర్టు

↓

రాష్ట్ర హైకోర్టులు

సబ్ ఆర్డినేట్ కోర్టులు లేక దిగువస్థాయి కోర్టులు.

నిర్మాణం : భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సమయంలో సుప్రీంకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, ఏడుగురు ఇతర న్యాయమూర్తులు ఉన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో (1+30) ఒక ప్రధాన న్యాయమూర్తి. 30 మంది సాధారణ న్యాయమూర్తులు ఉన్నారు.

సుప్రీంకోర్టులోని అన్ని వివాదాలను ఇద్దరు లేదా అంతకుమించిన న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారిస్తుంది. సుప్రీంకోర్టు ప్రకటించిన తీర్పులు భారత భూభాగం మొత్తానికి వర్తిస్తాయి.

సుప్రీంకోర్టులో ఖాళీ ఏర్పడితే లేదా ఏర్పబోతుందంటే ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర నలుగురు సీనియర్ న్యాయమూర్తులు కలిసి "కోలీడియమ్" ఏర్పడి న్యాయమూర్తుల పేర్లను పరిగణనలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించే వ్యక్తుల పేర్లను సిఫార్సు చేస్తారు. ఆ పేర్లను రాష్ట్రపతి కొలీజియమ్ నామినీలను తప్పనిసరిగా నియమించవలసి ఉండును.

**2. ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి తన పదవి నుండి ఎలా తొలగించబడతాడు?**

**జ.** భారత ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఒకసారి పదవి చేపట్టిన పిదప 65 సం॥ల వయస్సు వరకు తమ పదవులలో కొనసాగుతారు. ఒక న్యాయమూర్తి తన పదవీకాలం పూర్తికాకముందే స్వచ్ఛందంగా రాజీనామా చేయవచ్చు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో (exceptional cases), రాజ్యాంగంలో సూచించబడిన పద్ధతి ప్రకారం, పదవి విరమణ వయస్సు కంటే ముందే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవినుండి తొలగించవచ్చు.

పార్లమెంట్‌లోని ప్రతి సభలో తీర్మానం ప్రవేశపెట్టబడి ఆ సభలోని మొత్తం సభ్యులలో మెజారిటీ సభ్యులు అనగా మూడింట రెండువంతులు హాజరై వోటు వేయగల తీర్మానం ఏక సెషన్‌లో ఆమోదించబడాలి. తరువాత దానిని రాష్ట్రపతికి పంపించాలి. అప్పుడే రాష్ట్రపతి ఆ న్యాయమూర్తి తొలగింపునకై ఉత్తర్వులు జారీ చేయగలడు. ఇంతవరకు ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తికి వ్యతిరేకంగా తొలగింపు ప్రక్రియ చేపట్టబడింది. కానీ పార్లమెంట్‌లో తీర్మానం ఆమోదం చెందకపోవడం వల్ల తొలగింపబడలేదు. అందువల్ల సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పూర్తి పదవీ కాలాన్ని అనుభవించవచ్చు మరియు కార్యనిర్వాహక శాఖ అంత తేలికగా వారిని తొలగించడం అంత సులభం కాదు.

ఒక వ్యక్తి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవి చేపట్టిన తరువాత భారతదేశంలోని కోర్టులలోగాని, అధికారుల వద్ద గాని న్యాయవాదిగా పని చేయుటకు అనుమతి ఇవ్వబడదు.

**3. "సుప్రీంకోర్టు భారత రాజ్యాంగ మరియు ప్రాథమిక హక్కుల పరిరక్షణ సంస్థ" వ్యాఖ్యానించండి.**

**జ.** ప్రాథమిక హక్కులను కాపాడుటకు రిట్స్‌ను మరియు ఉత్తర్వులను / మార్గదర్శకాలను జారీ చేయుటకు గాను, సుప్రీంకోర్టు హైకోర్టులకు హక్కులు ఉన్నాయి. అవి హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సర్షియోరారై మరియు కోవారంటో అను రిట్స్ రూపంలో ఉంటాయి. ఈ రిట్స్ సుప్రీంకోర్టును ప్రాథమిక హక్కుల పరిరక్షకకర్త మరియు హామీదారుగా రూపొందించినాయి. ఈ విధంగా భారత పౌరునికి ప్రాథమిక హక్కులు భద్రపరచబడ్డాయి.

శాసన నిర్మాణశాఖ ప్రాథమిక హక్కులను అతిక్రమించే చట్టాలను రూపొందిస్తే, సుప్రీంకోర్టుకు ఆ శాసనాలు చెల్లవని ప్రకటించే హక్కు కలదు. గతంలో ప్రాథమిక హక్కులను అతిక్రమించిన అనేక శాసనాలను సుప్రీంకోర్టు తిరస్కరించింది. అందువలన సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కుల పరిరక్షణ కర్తగా ఎల్లవేళలా ఎలా పని చేస్తుందని చెప్పవచ్చును.

**4. మన నిత్యజీవితంలో ప్రజాప్రయోజనవ్యాజ్యం యొక్క ప్రాధాన్యతను వివరించండి.**

**జ.** గతంలో న్యాయవ్యవస్థ, పార్టీలనుంచి వచ్చే వ్యాజ్యాలను (కేసులను) విచారించి నిర్ణయాలు తీసుకొనేది. కానీ, కాలక్రమేణా కోర్టు ప్రజా ప్రయోజన వాజ్యం (పిల్) క్రింద కేసులను అనుమతించసాగింది.

ప్రజాప్రయోజన వ్యాజ్యం అనగా కేసులో ప్రజలు ప్రత్యక్షంగా భాగస్వాములు కాకపోయినా, జర్నలిస్టులు, న్యాయవాదులు మరియు సామాజిక కార్యకర్తలు మరియు న్యూస్ పేపర్లలోని రిపోర్టుల ఆధారంగా కూడా ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను స్వీకరించి విచారిస్తుంది. దీనివల్ల సమాజంలోని పేద, బలహీనవర్గాల ప్రజలకు సులభంగా న్యాయం అందించబడుతుంది.

ఉదా : వెట్టిచాకిరి చేస్తున్నవారు, ఆదిమజాతులు, మురికివాడలలో నివసించువారు, సంరక్షణ వసతి గృహాలలో గల స్త్రీలు, బాల నేరస్థుల పునరావాస వసతి గృహాలలో గల పిల్లలు, బాల కార్మికులు మొదలగు వారిని స్వేచ్ఛగా జీవితం గడుపుటకు సుప్రీంకోర్టు పిల్ ద్వారా తగిన చర్యలు తీసుకొంటుంది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. న్యాయ సమీక్ష అనగానేమి?**

జ. న్యాయసమీక్ష అనగా శాసనసభచే రూపొందించబడిన చట్టం రాజ్యాంగబద్ధంగా ఉన్నదా, లేదా మరియు కార్యనిర్వాహకశాఖ చేసే పనులు రాజ్యాంగపరంగా ఉన్నవా లేవా అని పరిశీలించడమే న్యాయ సమీక్ష అంటారు.

**2. ప్రజాప్రయోజనవ్యాజ్యం (పిల్) అంటే ఏమిటి?**

జ. కోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) కింద కేసులను ప్రజలు ప్రత్యక్షంగా భాగస్వాములు కాకపోయినా, న్యూస్ పేపర్లలోని రిపోర్టుల ఆధారంగా కేసులను స్వీకరించి విచారించడాన్ని పిల్ అంటారు.

**3. ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడుటలో సుప్రీంకోర్టుకు గల అధికారం ఏది?**

జ. సుప్రీంకోర్టు, హైకోర్టులు ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడుటకు రిట్స్‌ను జారీచేస్తాయి. ఉదా: హెబియస్ కార్పస్, మాండమస్.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎవరిచే నియమించబడతారు?**

జ. రాష్ట్రపతి

**2. భారతదేశంలోని సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తుల సంఖ్య ఎంత?**

జ. 1 + 25

**3. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పదవీ విరమణ వయస్సు ఎంత?**

జ. 65 సం॥లు

**4. రాష్ట్రపతి అభిప్రాయంలో ఎలాంటి వ్యక్తిని సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించబడతాడు?**

జ. మంచి న్యాయవేత్త

**5. రెండు, అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు వివాదాన్ని సుప్రీంకోర్టు ముందుకు ......................... పరిధికింద తీసుకొని రావచ్చు.**

జ. స్వతసిద్ధ అధికార పరిధి

**6. సుప్రీంకోర్టు భారత రాష్ట్రపతికి సలహాను .................................... ఇవ్వాలి**

జ. విధిగా

**7. భారత రాజ్యాంగమును వ్యాఖ్యానించు అధికారము ................................కు కలదు.**

జ. సుప్రీంకోర్టు

# 13

# రాష్ట్రాలలో కార్య నిర్వాహక శాఖ

భారతదేశము ఇరవై ఎనిమిది (29) రాష్ట్రాల మరియు ఏడు (7) కేంద్రపాలిత ప్రాంతాల కలయిక అని, అదేవిధంగా, భారత రాజ్యాంగ నిర్మాతలు సమాఖ్య వ్యవస్థ (Federal system) ను అనుసరించారని మీరు ఇదివరకే అధ్యయనం చేశారు. సమాఖ్య వ్యవస్థలో కార్యనిర్వాహక వర్గం రెండు స్థాయిలలో ఏర్పాటు చేయబడింది. అవి కేంద్రము మరియు రాష్ట్రాలు మీరు పాఠ్యాంశం 10 లో కేంద్ర కార్యనిర్వాహకవర్గం గురించి తెలుసుకున్నారు.

కేంద్రంలో వలె రాష్ట్రస్థాయిలో ఒకే విధమైన పరిపాలన యంత్రాంగం ఏర్పాటయింది. భారత రాష్ట్రపతి వలె రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర స్థాయిలో నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు. వాస్తవంగా అధికారాలను ముఖ్యమంత్రి అధినేతగా గల మంత్రిమండలి అనుభవిస్తుంది. రాష్ట్రస్థాయిలో మంత్రిమండలి (Council Ministers) సభ్యులు సమష్టిగా మరియు వ్యక్తిగతంగా రాష్ట్ర శాసనసభలోని దిగువ సభ (Lower House) కు వారు చేపట్టే చర్యలకు బాధ్యత వహిస్తారు.

**లక్ష్యాలు (Objectives):**

- గవర్నర్ ఎన్నికకు కావల్సిన అర్హతలు, పదవీకాలం మరియు ప్రత్యేక సౌకర్యాలను గురించి తెలుసుకుంటారు;
- గవర్నర్ యొక్క అధికారాలు, విచక్షణాధికారలతో సహా వర్ణిస్తారు;
- ముఖ్యమంత్రి, మంత్రిమండలి ఎన్నిక లేదా నియామకం గురించి తెలుసుకుంటారు;
- ముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి అధికారాలు, విధులను గూర్చి వివరిస్తారు;
- రాష్ట్రస్థాయిలో గవర్నర్ మరియు మంత్రిమండలికి మధ్యగల సంబంధాన్ని విశ్లేషించగలుగుతారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. గవర్నర్‌కు గల అధికారాలు ఏవి?**

**జ.** 1. కార్యనిర్వాహక అధికారాలు

2. శాసనసంబంధ అధికారాలు

3. ఆర్థికాధికారాలు

4. క్షమాభిక్ష అధికారం

5. విచక్షణాధికారాలు

**1) కార్యనిర్వాహక అధికారాలు**

రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కార్యనిర్వాహక అధికారాలన్నీ గవర్నర్ పేరుమీదుగా నిర్వహించబడతాయి. గవర్నర్ రాష్ట్రంలోని మెజారిటీ పార్టీ నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు. అయితే, ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రిమండలిని, మరియు వివిధ శాఖలను సభ్యులకు కేటాయిస్తాడు.

– గవర్నర్ రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ మరియు సభ్యులను నియమిస్తాడు.

– హైకోర్టు మినహా దిగువ కోర్టు న్యాయమూర్తులను నియమించే అధికారం కలదు.

– గవర్నర్ రాష్ట్ర కార్యనిర్వాహక అధినేతగా తన అధికార విధులను మంత్రిమండలి సభ్యుల సహాయ సహకారాల ద్వారా నిర్వహిస్తాడు.

**2) శాసనసంబంధ అధికారాలు**

గవర్నర్‌కు రాష్ట్ర శాసనసభకు విడదీయరాని సంబంధముంది.

– రాష్ట్ర శాసనసభను సమావేశపర్చే లేదా వాయిదా వేసే అధికారం వుంది.

– గవర్నర్ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహా మేరకు రాష్ట్ర శాసనసభను రద్దు చేయవచ్చును.

– ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఏ ఒక్క సభ్యుడు కూడా విధాన సభకు ఎన్నిక కానట్లయితే, ఆ తెగకు చెందిన ఒకరిని విధాన సభకు గవర్నర్ నామినేట్ చేస్తాడు.

– విధానపరిషత్‌లోని 1/6వ వంతు సభ్యులను గవర్నర్ నామినేట్ చేస్తాడు. విధాన పరిషత్‌లో నామినేట్ చేయబడేవారు ముఖ్యంగా, సాహిత్యం, విజ్ఞానం, కళలు, సమాజసేవ, సహకారోద్యమం మొదలైన రంగాలలో నిష్ణాతులైన 12 మంది ప్రముఖ వ్యక్తులను నామినేట్ చేస్తాడు.

– రాష్ట్ర శాసనసభ సమావేశాలు జరగని కాలంలో గవర్నర్‌కు ఆర్డినెన్స్‌లు జారీచేయు అధికారం కలదు.

**3. ఆర్థికాధికారాలు :**

గవర్నర్ అనుమతితోనే బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెడతారు. ప్రతి సంవత్సరం అకౌంటెంట్ జనరల్ రాష్ట్ర ఆర్థిక నివేదికను గవర్నర్‌కు సమర్పిస్తాడు. ఆయన దాన్ని శాసనసభ ముందు ఉంచాల. ఆర్థిక బిల్లును గవర్నర్ పూర్వ అనుమతితోనే శాసనసభలో ప్రవేశపెట్టడం జరుగుతుంది.

**4. క్షమాభిక్ష అధికారం**

రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వాహక విస్తృత అధికారాలకు సంబంధించి, న్యాయస్థానంలో విధించే మరణశిక్షలను, తదితర శిక్షలను రద్దు చేయడానికి, మార్చడానికి, తగ్గించటానికి లేదా తాత్కాలికంగా నిలిపివేయడానికి గవర్నర్ అధికారాన్ని కలిగి ఉంటాడు.

**5. విచక్షణాధికారాలు**

1. ముఖ్యమంత్రి నియామకం
2. విధాన సభ రద్దు
3. రాష్ట్రపతి పాలన విధించాల్సిందిగా రాష్ట్రపతిని కోరటం

**2. ముఖ్యమంత్రి విధులను వివరించండి.**

**జ.** ముఖ్యమంత్రి ఎన్నో అధికారాలను, విభిన్నమైన విధులను నిర్వహిస్తాడు. వాటిని క్రింది విధంగా పరిశీలించవచ్చు.

1. మంత్రిమండలి ఏర్పాటు
2. మంత్రి మండలి సమావేశాలకు అధ్యక్షత వహించడం
3. గవర్నర్, మంత్రిమండలి మధ్య వారధి
4. విధానసభ నాయకుడు
5. రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి
6. అధికార పార్టీ నాయకుడు

7. ప్రజల నాయకుడు

8. గవర్నర్ ముఖ్య సలహాదారుడు

9. విధానసభ రద్దుకు సలహా

10. కేంద్ర–రాష్ట్ర సంబంధాలలో పాత్ర

**1. మంత్రిమండలి ఏర్పాటు**

ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ నిజమైన కార్యనిర్వహణ అధిపతి. మంత్రిమండలిని ఏర్పాటులో ముఖ్యమంత్రికి విశేషమైన అధికారం ముఖ్యమంత్రి అభీష్టం మేరకు రాష్ట్ర మంత్రిమండలి సభ్యులను గవర్నర్ నియమిస్తాడు. ముఖ్యమంత్రి విశ్వాసం ఉన్నంతవరకే మంత్రిమండలి పదవిలో కొనసాగుతారు. ఎవరినైనా మంత్రిమండలి నుంచి తొలగించవలసిందిగా ముఖ్యమంత్రి గవర్నర్‌కు సలహా ఇస్తాడు.

**2. మంత్రి మండలి సమావేశాలకు అధ్యక్షత వహించడం**

ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రిమండలి అధ్యక్షుడు. అతడు రాష్ట్ర మంత్రిమండలి సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు. మంత్రిమండలి సమావేశాల అజెండాను నిర్ణయిస్తాడు. మంత్రిమండలి విధానాలను ప్రభావితం చేస్తాడు.

**3. గవర్నర్, మంత్రిమండలి మధ్య వారధి**

**4. విధానసభ నాయకుడు**

ముఖ్యమంత్రి విధానసభ నాయకుడుగా వ్యవహరిస్తాడు. రాష్ట్ర విధానసభలో మెజార్టీ పార్టీ సభ్యుల నాయకుడిగా ఉంటాడు. రాష్ట్రప్రభుత్వం అమలుచేసే వివిధ పథకాలు, కార్యక్రమాలను విధానసభలో తెలుపుతాడు. ప్రభుత్వ పథకాలపై మంత్రులు ఇచ్చిన సమాధానాల పట్ల ప్రతిపక్ష సభ్యులు అసంతృప్తి చెందితే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని తగిన సమాధానమిస్తాడు.

**5. రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తాడు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్య విధానాలు కార్యక్రమాలు ప్రకటిస్తాడు. శాసనసభ సమావేశాలలోను, శాసనసభ వెలుపలా ఆయన చేసే ప్రకటనకు ఎంతో ప్రభావం, చట్టబద్ధత ఉంటుంది.

**6. అధికార పార్టీ నాయకుడు**

రాష్ట్రంలో అధికారపార్టీ నాయకుడిగా ముఖ్యమంత్రి కొనసాగుతాడు. పార్టీ సమావేశాలో ఆయన పాల్గొంటాడు. ప్రభుత్వం అమలుచేసే వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి పార్టీ సభ్యుల సహకారం, మద్దతును కోరుతాడు. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం చేకూరుస్తాడు.

**7. ప్రజల నాయకుడు**

రాష్ట్ర ప్రజలకు అభిమాన నాయకుడిగా ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తాడు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో తరచుగా పర్యటించి, ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొంటారు.

**8. గవర్నర్ ముఖ్య సలహాదారుడు**

రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణలో ముఖ్యమంత్రి గవర్నర్‌కు ముఖ్య సలహాదారుగా సహాయపడతాడు. మంత్రిమండలి నిర్మాణం, శాఖల కేటాయింపు మంత్రిమండలి పునర్వ్యవస్థీకరణ. అసెంబ్లీ రద్దు, ఆర్డినెన్స్‌ల జారీ మొదలైన అంశాలు వీటిలో ప్రధానమైనవి.

**9. విధానసభ రద్దుకు సలహా**

రాష్ట్ర విధానసభ రద్దు చేయవలసిందిగా గవర్నర్‌ను కోరే విశేషాధికారం రాజ్యాంగరీత్యా ముఖ్యమంత్రికి ఉంది. రాజ్యాంగ సూత్రాల ప్రకారం రాష్ట్రప్రభుత్వ నిర్వహణ సాధ్యం కాదనీ లేదా విధానసభలో మంత్రిమండలి మెజారిటీ సభ్యుల విశ్వాసం కోల్పోయినట్లయితే ముఖ్యమంత్రి విధానసభ రద్దు చేయవలసిందిగా, ఎన్నికలను నిర్వహించవలసిందిగా గవర్నర్‌ను కోరవచ్చు.

**10. కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో పాత్ర**

రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు నిరాటంకంగా కొనసాగటానికి కేంద్రంతో సన్నిహిత సంబంధాన్ని కొనసాగిస్తాడు. ఇతర ప్రాజెక్టులను సాధించడానికి కృషి చేస్తాడు. ఈ విధంగా ముఖ్యమంత్రి కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో ముఖ్య పాత్రను పోషిస్తాడు.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. గవర్నర్‌కు విచక్షణాధికారాలు ఉన్నాయా? ఉంటే వాటిని సోదహరించండి.**

**జ.** రాష్ట్రస్థాయిలో కార్యనిర్వాహక, శాసన సంబంధ, ఆర్థిక మరియు న్యాయాధికారాలను నిర్వహించే సందర్భంగా ముఖ్యమంత్రి అధినేతగా గల మంత్రిమండలి సలహా-సహకారాన్ని పొందుతాడు. అయితే, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా, కొన్ని అసాధారణ పరిస్థితులలో గవర్నర్ రాజ్యాంగరీత్యా తనకు సంక్రమించిన అధికారాలను స్వయంగా, స్వీయ వివేచనతో వినియోగించుకొనే అవకాశం ఉంది. ఇటువంటి అధికారాలను విచక్షణాధికారాలు అంటారు.

ఉదా: 1. ముఖ్యమంత్రి నియామకం

2. విధాన సభ రద్దు

3. రాష్ట్రపతి పాలన విధించాల్సిందిగా రాష్ట్రపతిని కోరటం

సాధారణ ఎన్నికల అనంతరం ఏ ఒక్క పార్టీ విధానసభ ఎన్నికలలో స్పష్టమైన మెజారిటీ సీట్లు పొందలేకపోతే, గవర్నర్ ముఖ్యమంత్రి నియామకంలో తన విచక్షణాధికారాన్ని వినియోగించాల్సిన అవసరం ఏర్పడుతుంది.

భారత రాజ్యాంగం ప్రకారం విధాన సభను సమావేశపర్చేందుకు, వాయిదా వేసేందుకు అదేవిధంగా రద్దు చేసేందుకు గవర్నర్‌కు అధికారం కలదు.

విధాన సభలో రాష్ట్ర మంత్రిమండలి మెజారిటీ సభ్యుల విశ్వాసాన్ని పొందలేకపోయినపుడు, ప్రత్యామ్నాయ సుస్థిర ప్రభుత్వ స్థాపన సాధ్యం కానపుడు గవర్నర్ విధాన సభను రద్దు చేయవచ్చును.

రాజ్యాంగ సూత్రాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించటంలో రాష్ట్ర మంత్రిమండలి విఫలమైందని భావిస్తే, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించాల్సిందిగా రాష్ట్రపతిని గవర్నర్ ఒక నివేదిక ద్వారా కోరవచ్చు.

**2. గవర్నర్ స్థానాన్ని మరియు పాత్రను తెలపండి.**

**జ.** రాష్ట్ర పాలనలో గవర్నర్ అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా చెప్పవచ్చును. పార్లమెంటరీ వ్యవస్థలో శాసనసభలకు మంత్రిమండలి పూర్తి బాధ్యత వహిస్తుంది. రాష్ట్రస్థాయిలో గవర్నర్ ముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి సలహా మేరకు అధికార నిర్వహణ కొనసాగిస్తాడు. ఒక విధంగా చెప్పాలంటే, గవర్నర్ నామమాత్రపు రాజ్యాంగబద్ధ అధికారిగా వ్యవహరిస్తాడు.

సాధారణ పరిస్థితులలో మాత్రమే గవర్నర్ నామమాత్రపు అధికారిగా, కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో తన వివేచనాధికారాన్ని వినియోగిస్తాడు. 1967 సాధారణ ఎన్నికల నాటి నుండి– అనేక రాష్ట్రాలు సంకీర్ణ ప్రభుత్వాలను కోరుకున్నాయో అప్పటినుండి గవర్నర్ పదవి వివాదాస్పదంగా మారింది. ఎందుకంటే, చాలామంది గవర్నర్లు తమను నియమించిన కేంద్ర ప్రభుత్వాలను సంతృప్తిపరిచేందుకు ప్రయత్నించారు.

రాజ్యాంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం గవర్నర్ మూడు ప్రధాన విషయాలకు సంబంధించి విశిష్టతను కలిగి ఉన్నాడు. అవి:

1. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని విధించుటకై రాష్ట్రపతికి సిఫారసు చేయటం.

2. ఏ పార్టీకి విస్పష్టమైన మెజారిటీ లభించనపుడు ముఖ్యమంత్రిని నియమించడం.

3. రాష్ట్రంలో అంతర్గత కలహాలవల్ల ముఖ్యమంత్రి భవితవ్యాన్ని నిర్ణయించటం లాంటి అంశాలు వివాదాస్పదంగా మారాయి.

పై అంశాలను దృష్టిలో ఉంచుకొని పరిపాలనా సంస్కరణల కమిషన్ సూచనలు, సిఫారసులు అలాగే సర్కారియా కమిషన్ సిఫారసులు గవర్నర్ విధులు నిర్వర్తించటంలో పాక్షికతను తగ్గించడానికి సహాయపడగలిగినా కేవలం కాగితాలకే పరిమితమైనాయని చెప్పవచ్చు.

**3. రాష్ట్రంలో మంత్రిమండలి ఏ విధంగా ఏర్పాటవుతుంది?**

**జ.** రాష్ట్ర శాసనసభలో (విధానసభ) మెజారిటీ పార్టీ నాయకున్ని గవర్నర్ ముఖ్యమంత్రిగా నియమిస్తాడు. ముఖ్యమంత్రి సలహాను అనుసరించి గవర్నర్ ఇతర మంత్రులను నియమిస్తాడు. మంత్రిమండలిలోని మంత్రులు రాష్ట్ర ఉభయ సభలలోని ఏ సభకైనా సంబంధించిన వారై ఉండవచ్చు. రాష్ట్ర శాసనసభలో సభ్యుడు కాని వ్యక్తి కూడా మంత్రిగా నియమింపబడవచ్చు కాని, మంత్రిగా నియామకం అయిన నాటి నుండి ఆరు నెలలలోపు రాష్ట్ర శాసనసభకు ఎన్నిక కావాల్సి ఉంటుంది. ఆ విధంగా ఎన్నిక కాని పక్షంలో మంత్రి పదవిని కోల్పోతాడు. ముఖ్యమంత్రి విశ్వాసం పొందినంతకాలం మంత్రులందరూ అధికారంలో కొనసాగుతారు.

**4. గవర్నర్–ముఖ్యమంత్రి సంబంధాలను తెలపండి.**

**జ.** రాష్ట్రానికి రాజ్యాంగబద్ధ అధిపతి గవర్నర్. రాష్ట్రంలో కార్యనిర్వాహక అధికారాలన్నీ గవర్నర్ పేరుమీదుగా నిర్వహించబడతాయి. ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తాడు. అదేవిధంగా అతని సలహా మేరకు ఇతర మంత్రివర్గ సభ్యులను నియమిస్తాడు. గవర్నర్ రాష్ట్ర పాలన రాజ్యాంగబద్ధంగా జరిగేటట్లు చూస్తాడు.

రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన కొనసాగుతుందని గవర్నర్ భావిస్తే రాష్ట్రపతి పాలన విధించాలని గవర్నర్ రాష్ట్రపతిని కోరవచ్చును. గవర్నర్ నివేదికతో సంతృప్తి చెందినట్లయితే 356 అధికరణ క్రింద రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. ఈ సందర్భంగా మంత్రిమండలిని, రాష్ట్ర శాసనసభను (విధానసభ) రద్దు చేయటం జరుగుతుంది.

గవర్నర్ రెండు రకాల అధికార పాత్రను పోషిస్తాడు. అవి: 'ఒకటి' మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్ర పాలనలో ప్రథమ కార్యనిర్వహణ అధికారిగా, 'రెండు' కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా (ఏజెంట్) వ్యవహరిస్తారు. ముఖ్యంగా గవర్నర్ మరియు ముఖ్యమంత్రి మధ్యగల సంబంధాలు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను ప్రభావితం చేస్తాయి.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. గవర్నర్ ఎలా నియమింపబడతాడు?**

**జ.** భారత రాజ్యాంగంలోని 153వ అధికరణ ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఒక గవర్నర్ ఉంటాడు. రాష్ట్ర అధినేతనే గవర్నర్. అతడు కేంద్ర కేబినెట్ సిఫారసుల మేరకు రాష్ట్రపతిచే నియమించబడతాడు. అవసరాన్నిబట్టి ఒకే వ్యక్తి రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు గవర్నర్‌గా నియమించబడతాడు. రాష్ట్ర గవర్నర్ పదవీకాలం 5 సం॥లు. కానీ పదవీకాలం పూర్తికాకముందే పదవి నుండి తొలగించవచ్చు.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. రాష్ట్ర గవర్నర్‌ను ఎవరు నియమిస్తారు.

జ. రాష్ట్రపతి

2. గవర్నర్ ఏ పదవీకాలానికి నియమింపబడతాడు

జ. 5 సం॥లు

3. ముఖ్యమంత్రి రాష్ట్రమంత్రి మండలితో సహా, దేనికి సమిష్టి బాధ్యత వహిస్తారు.

జ. శాసనసభ

4. రాష్ట్రాలలో, ఒక ఆర్డినెన్స్, ఎవరిచే జారీ చేయబడును.

జ. గవర్నర్

5. గవర్నర్ ఎవరి సిఫారస్‌లకు అనుగుణంగా రాష్ట్ర శాసనసభను రద్దు చేస్తాడు

జ. ముఖ్యమంత్రి అధిపతిగాగల మంత్రి మండలి

6. ముఖ్యమంత్రి ఎలా నియమింపబడతాడు ?

జ. గవర్నర్ సాధారణ ఎన్నికల అనంతరం రాష్ట్ర శాసనసభలో మెజార్టీకి లేదా కొన్ని పార్టీ సమ్మేళనానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

7. రాష్ట్రంలో మంత్రుల నియామకమునకు ఎవరు ఎంపిక చేస్తారు?

జ. ముఖ్యమంత్రి

8. గవర్నర్ ఎవరి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

జ. ముఖ్యమంత్రి

9. రాష్ట్ర క్యాబినెట్ సమావేశాలకు అధ్యక్షత వహించేది ఎవరు?

జ. ముఖ్యమంత్రి

10. రాష్ట్ర మంత్రిమండలి ఎవరికి బాధ్యత వహిస్తుంది?

జ. ముఖ్యమంత్రి

11. ముఖ్యమంత్రి

జ. రాష్ట్రానికి నిజమైన ప్రభుత్వ అధినేత



# 14

# రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ

భారతదేశం వివిధ రాష్ట్రాల యూనియన్‌గా ఏర్పడింది. అంటే భారతదేశంలో ఒక యూనియన్ ప్రభుత్వం పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. మరో విధంగా చెప్పాలంటే, యూనియన్ (కేంద్రము) రాష్ట్రాలకంటే శక్తివంతమైనది. ప్రస్తుతం భారత యూనియన్‌లో ఇరువై ఎనిమిది (29) రాష్ట్రాలున్నాయి. రాష్ట్రస్థాయిలో శాసన నిర్మాణశాఖ చట్టాలను రూపొందించే వ్యవస్థ అని, అది రెండు సభలను (విధానసభ – విధాన పరిషత్) కలిగి ఉంటాయి. ఒకవేళ రెండు సభలున్నట్లయితే వాటి అధికారాలను తులనాత్మకంగా పరిశీలిస్తారు. రాష్ట్ర శాసన నిర్మాణశాఖను 'శాసనసభ' అని, విధాన సభ అని, అసెంబ్లీ అని, విధాన పరిషత్‌ను కౌన్సిల్ అని పిలుస్తారు.

**లక్ష్యాలు (Objectives):**

- రాష్ట్ర శాసన నిర్మాణశాఖ అధికారాలు మరియు విధులను వివరిస్తారు;
- రాష్ట్రంలోని ఉభయ సభల (విధానసభ – విధాన పరిషత్) మధ్యగల సంబంధాలను తెలుసుకుంటారు;
- విధాన సభ, విధాన పరిషత్ కంటే శక్తివంతమైనదని చెప్పగల్గుతారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. రాష్ట్ర శాసన నిర్మాణశాఖ అధికారాలు మరియు విధులను వివరింపుము.**

జ. **1. శాసనాధికారాలు :** రాష్ట్రశాసన నిర్మాణ శాఖ ప్రాథమిక విధి పార్లమెంట్ లాగా శాసనాలను రూపొందించటం. ఈ శాఖ రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలలోని అంశాలపై శాసనాలను రూపొందించే అధికారాన్ని కలిగి ఉంటుంది. ఉమ్మడి జాబితాలోని ఆంశాలపై పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ ఒకేసారి చట్టం రూపొందించినట్లయి, పార్లమెంటు చేసిన శాసనమే చెల్లుబాటు అవుతుంది.

బిల్లులు రెండు రకాలు : సాధారణ బిల్లులు మరియు ఆర్థిక బిల్లులు (ద్రవ్యబిల్లులు). సాధారణ బిల్లులను ఉభయ సభలలో దేనిలోనైనా ప్రవేశపెట్టవచ్చు. కాని ద్రవ్య బిల్లును మొదటి సభలోనే (విధానసభలోనే ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయిలో గవర్నర్ శాసనసభ సమావేశాలలో లేని సమయంలో మంత్రిమండలి సలహా మేరకు ఆర్డినెన్స్ జారీ చేస్తాడు.

**2. ఆర్థిక అధికారాలు**

రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలను శాసనసభ నియంత్రిస్తుంది. ద్రవ్య బిల్లు స్పీకర్ అనుమతితో మొదటగా విధాన సభలోనే ప్రవేశపెడతారు. రాష్ట్ర బడ్జెట్‌ను (రాష్ట్ర ప్రభుత్వం యొక్క రాబడి, ఖర్చు పట్టిక) ఆమోదించటం, కొత్త పన్నులు

విధించటం, ఉన్న వాటిని రద్దు చేయటం, ఋణాలను తీసుకోవడం మొదలైనవన్నీ ద్రవ్య బిల్లులో భాగమే. ఈ బిల్లులను గవర్నర్ ముందస్తు అనుమతితోనే శాసనసభలో ప్రవేశపెట్టాల్సి ఉంటుంది.

**3. కార్యనిర్వాహక శాఖపై నియంత్రణ**

రాష్ట్ర మంత్రివర్గ సభ్యులపై విధాన సభ అజమాయిషీ కలిగి ఉంటుంది. విధాన సభ సభ్యులు ప్రశ్నలు, అనుబంధ ప్రశ్నలు వేయటం ద్వారా, వాయిదా తీర్మానాలు ప్రవేశ పెట్టడం ద్వారా, అవసరమనిపిస్తే అవిశ్వాస తీర్మానం ద్వారా నాయకత్వంలో మంత్రిమండలి సభ్యులు బాధ్యతతో ప్రవర్తించేటట్లు చేస్తారు. ముఖ్యమంత్రి రాష్ట్రమంత్రి మండలి సభ్యులు వ్యక్తిగతంగాను, సమిష్టిగాను విధాన సభకు బాధ్యత వహిస్తారు.

**4. ఎన్నికల సంబంధమైన విధులు**

రాష్ట్ర విధాన సభకు కొన్ని ఎన్నికల సంబంధమైన ఆధికారాలు – విధులు కూడా ఉన్నాయి. రాష్ట్రపతి ఎన్నికలో విధాన సభ సభ్యులు ఎలక్టోరల్ కాలేజీలో ఓటర్లుగా నమోదై రాష్ట్రపతిని ఎన్నుకోవటంలో కీలక పాత్ర పోషిస్తారు.

విధాన సభ సభ్యులు తమ రాష్ట్రాల నుండి రాజ్యసభ సభ్యులను ఎన్నుకొంటారు. ఒక వేళ రాష్ట్రంలో విధాన పరిషత్ ఉన్నట్లయితే, పరిషత్‌కు మూడో వంతు సభ్యులను సైతం విధాన సభ సభ్యులు ఎన్నుకొంటారు. ఈ ఎన్నికలలో విధాన సభ సభ్యులు ఒక ఓటు బదిలీ సూత్రము ఆధారంగా తమ ఓటు హక్కును వినియోగించుకొంటారు.

**5. రాజ్యాంగపరమైన విధులు**

విధాన సభకు రాజ్యాంగ సంబంధమైన అధికారాలు కూడా ఉన్నాయి. రాజ్యాంగం 368వ అధికరణం ప్రకారం పార్లమెంటు ఆమోదించే కీలక రాజ్యాంగ సవరణ బిల్లులన్నీ విధాన సభ పరిశీలన, ఆమోదాలకై పంపించబడతాయి. అటువంటి బిల్లులను విధాన సభ సాధారణ మెజారిటితో ఆమోదిస్తుంది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. శాసనసభ (విధానసభ) నిర్మాణమును వర్ణించుము.**

**జ.** ప్రతి రాష్ట్రంలో శాసనసభ (విధాన సభ) తప్పనిసరిగా ఉంటుంది. అది రాష్ట్ర ప్రజల ప్రతినిధి సభగా వ్యవహరిస్తుంది. విధాన సభ సభ్యులు వయోజన ఓటింగ్ ద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. 18సం॥రాలు నిండిన స్త్రీ, పురుషులందరు ఈ సభ్యులను ప్రాదేశిక నియోజక వర్గాల వారీగా ఎన్నుకుంటారు. లోక్‌సభలో రిజర్వేషన్ సదుపాయం కల్పించబడినట్లు రాష్ట్రాలలో సైతం కొన్ని స్థానాలు షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, రాష్ట్రంలో వారి జనాభా నిష్పత్తిని బట్టి రిజర్వు చేయబడతాయి.

విధాన సభ సభ్యునికి కావలసిన అర్హతలు :

1. భారతదేశ పౌరుడై ఉండాలి.
2. 25 సం॥రాల వయస్సు నిండి ఉండాలి.
3. అభ్యర్థి పేరు ఓటర్ల జాబితాలో నమోదై ఉండాలి.
4. ఆదాయాన్నిచ్చే పదవిలో ఉండరాదు అనగా ప్రభుత్వ ఉద్యోగి కారాదు.

విధాన సభ సభ్యుల సంఖ్య 60 – 500 వరకు ఉంటుంది. అయితే కొన్ని చిన్న రాష్ట్రాలలో కనిష్ట సభ్యుల సంఖ్య విషయంలో కొంత సడలింపు ఉంది. ఉదాహరణకు గోవా రాష్ట్ర ఆసెంబ్లీ సభ్యుల సంఖ్య కేవలం 40 మాత్రమే. మనదేశంలో గరిష్ట శాసన సభ్యుల సంఖ్య 403. శాసనసభకు ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఎవరూ లేకపోతే ఆ తెగకు చెందిన ఒకరిని గవర్నర్ విధానసభకు నామినేట్ చేస్తారు.

విధానసభ కాలపరిమితి 5సం॥రాలు. కాని కాలపరిమితి కంటే ముందే ముఖ్యమంత్రి సలహామేరకు గవర్నర్ సభను రద్దు చేయవచ్చు. రాజ్యాంగ అధికరణం 356 ప్రకారం అత్యవసర పరిస్థితిని (Emergency) విధిస్తూ రాష్ట్రపతి రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేస్తారు.

**2. శాసన నిర్మాణశాఖ అధికారాల పరిమితులను పేర్కొనుము.**

జ. 1. రాష్ట్ర శాసన సభలు కేంద్ర జాబితాలోని అంశాలపై గాని, అవశిష్టాధికారాలపై గాని తీర్మానాలు ఆమోదించరాదు.

2. రాష్ట్రశాసన సభలు రాష్ట్ర జాబితా మరియు ఉమ్మడి జాబితాలోని అంశాలపై తీర్మానాలు ప్రవేశ పెట్టవచ్చు. ఒకవేళ ఉమ్మడి జాబితాలోని ఏదైనా ఒక అంశం పై పార్లమెంటు, అసెంబ్లీ చట్టాలు చేసినట్లయితే అవి పరస్పర విరుద్ధంగా ఉన్నట్లయితే, పార్లమెంటు చేసిన చట్టమే చెల్లుబాటు అవుతుంది.

3. విధాన సభ ఆమోదించిన కొన్ని బిల్లులు రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరంగా ఉన్నాయని గవర్నర్ భావిస్తే వాటిని రాష్ట్రపతి పరిశీలన, ఆమోదం కొరకు గవర్నర్ రిజర్వ్ చేస్తాడు.

4. కొన్ని బిల్లులను రాష్ట్ర శాసన సభలలో ప్రవేశ పెట్టాలంటే రాష్ట్రపతి యొక్క ముందస్తు అనుమతి అవసరం.

5. అంతర్ రాష్ట్ర వర్తకం, వ్యాపారం, వాణిజ్యం వంటి అంశాలపై చట్టాలు చేయాలంటే రాష్ట్ర శాసనసభలకు ఆమోదం తప్పనిసరి అవుతుంది.

6. 356 అధికరణం ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నపుడు, రాష్ట్ర జాబితాలోని అన్ని అంశాలపై అజమాయిషీ కేంద్రానికే ఉంటుంది.

7. అంతర్జాతీయ ప్రయోజనాలను ఆశించి పార్లమెంటు రాష్ట్ర జాబితా అంశాలపై చట్టాన్ని చేయవచ్చు.

8. రాజ్యసభ 2/3వ వంతు మెజారిటితో గాని, రెండు లేదా అంతకు మించిన రాష్ట్రాలు గాని కోరినట్లయితే పార్లమెంటు రాష్ట్ర జాబితాలోని అంశాలపై చట్టాన్ని చేయవచ్చు.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. భారత్ యూనియన్ ఎన్ని రాష్ట్రాలను కలిగి ఉంది?**

జ. 28 రాష్ట్రాలు

**2. విధానసభ సభ్యుడిగా ఎంపికయ్యే వ్యక్తి కనీస వయస్సు?**

జ. 21 సం॥లు

**3. రాష్ట్ర గవర్నర్ విధాన సభకు ఎవరిని నామినేట్ చేస్తాడు?**

జ. ఆంగ్లో–ఇండియన్ తెగకు చెందిన వ్యక్తిని.

**4. విధానసభ కాలపరిమితి?**

**జ.** 5 సం॥లు

**5. సభా ఓటింగ్ సమయంలో ప్రతిష్ఠంభన ఏర్పడినట్లయితే స్పీకర్ వినియోగించే ఓటు?**

**జ.** నిర్ణయాత్మక ఓటు

**6. విధాన పరిషత్ సభ్యత్వానికి కనీస వయస్సు?**

**జ.** 30 సం॥లు

**7. విధానపరిషత్ సభ్యుల కాలపరిమితి?**

**జ.** 6 సం॥లు

**8. విధానపరిషత్ సభ్యులు ఎన్ని సం॥లకు ఒకసారి పదవి విరమణ చేస్తారు?**

**జ.** 2 సం॥లు

**9. విధానపరిషత్‌ను ఎవరు రద్దు చేస్తారు?**

**జ.** పార్లమెంటు

**10. రాష్ట్ర శాసన నిర్మాణశాఖ ఏ అంశాలపై చట్టాలను రూపొందించదు?**

**జ.** కేంద్ర జాబితా

**11. ద్రవ్యబిల్లు, రాష్ట్ర శాసనసభలో ఎవరి సిఫారసు ఆధారంగా ప్రవేశపెట్టబడును?**

**జ.** గవర్నర్

**12. విధానపరిషత్ ద్రవ్య బిల్లును ఎన్ని రోజులలో తిరిగి పంపాలి?**

**జ.** 14 రోజులు

**13. రాష్ట్ర మంత్రిమండలి విశ్వాసమున్నంత వరకు పదవిలో కొనసాగుతారు?**

**జ.** విధానసభ

**14. రాష్ట్రంలో ఒక బిల్లును ద్రవ్య బిల్లుగా ధృవీకరించేదెవరు?**

**జ.** స్పీకర్

**15. రాష్ట్రంలో ఆర్డినెన్స్ జారీచేసే అధికారం ఎవరు కలిగి ఉన్నారు?**

**జ.** గవర్నర్

**16. ఎవరిని ఎన్నుకొనుటకు కొరకు రాష్ట్ర శాసనసభ సభ్యులు ఓటు వేస్తారు?**

**జ.** రాష్ట్రపతి




# 15

# హైకోర్టులు మరియు దిగువ స్థాయి కోర్టులు

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టుకు దిగువన రాష్ట్రాలలో అత్యున్నత న్యాయస్థానాలుగా హైకోర్టులుంటాయి. హైకోర్టులు భారత న్యాయ వ్యవస్థలో అంతర్భాగము, అందువలన సుప్రీంకోర్టు పర్యవేక్షణ, నియంత్రణ మరియు సూచనల మేరకు హైకోర్టులు విధులు నిర్వహిస్తాయి. రాష్ట్రంలో అత్యున్నత న్యాయస్థానంగా హైకోర్టు తన దిగువస్థాయి కోర్టులను పర్యవేక్షిస్తుంది. హైకోర్టులు ప్రధానంగా అప్పిలేట్ (అర్జీలు స్వీకరించే) కోర్టులు. ఈ కోర్టులు జిల్లాస్థాయిలో పనిచేయుచున్న అనేక దిగువ స్థాయి కోర్టుల నుండి వచ్చేటటువంటి అప్పీళ్లను (అర్జీలను-విన్నపాలను) విచారిస్తాయి. న్యాయమూర్తుల నియామక ప్రక్రియ, వారి అర్హతలు మరియు దిగువస్థాయి కోర్టుల పనితీరు రాష్ట్ర హైకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణ, నియంత్రణలో ఉంటాయి.

**లక్ష్యాలు (Objectives):**

- హైకోర్టుల నిర్మాణము మరియు నిర్వహణను గురించి అవగాహన చేసుకొంటారు;
- హైకోర్టుల అధికారాలు మరియు వాటి పరిధులను గూర్చి వివరించగలుగుతారు;
- ప్రాథమిక హక్కుల పరిరక్షణలో హైకోర్టుల పాత్రను అభినందిస్తారు;
- దిగువ స్థాయి లేదా దిగువ కోర్టుల పనితీరును వివరించగలుగుతారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. జిల్లాలోని దిగువ కోర్టులు ఎలా నిర్వహించబడతాయి?**

**జ.** దిగువస్థాయి కోర్టుల న్యాయమూర్తులు, సంబంధిత రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించిన పిమ్మట గవర్నర్‌చే నియమింపబడతారు. ఇటీవల కాలంలో అనేక రాష్ట్రాలలో న్యాయసేవాధికారులు మెజిస్ట్రేట్‌లతో సహా రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్‌చే నిర్వహించబడు పోటీ పరీక్షల ద్వారా ఎంపిక చేయబడుతున్నారు.

**1. సివిల్ కోర్టులు :**

జిల్లాలో ఉన్నతమైన సివిల్ కోర్టు 'జిల్లా జడ్జి కోర్టు'. జిల్లా జడ్జి కోర్టుకు దిగువన జిల్లాలో ఒకటి అంతకంటే ఎక్కువ సబ్ జడ్జిల కోర్టులు ఉండవచ్చు. కుటుంబ వివాదాలను, విడాకులు, పిల్లల కస్టడీ మొదలగునవి విచారించుటకు ప్రత్యేకంగా జిల్లాలలో సబ్ జడ్జి కోర్టులతో సమానంగా గల ఫ్యామిలీ కోర్టులు వేరుగా ఉంటాయి.

చిన్నకారణాల కోర్టుల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎలాంటి అప్పీలు చేయరాదు. ఈ కోర్టులన్నీ సివిల్ తగాదాలను విచారించి పరిష్కరిస్తాయి.

జిల్లా కోర్టు సబ్ జడ్జి కోర్టులకు వ్యతిరేకంగా అప్పీళ్లను విచారించడమే కాకుండా అన్ని కేసులను జిల్లా జడ్జి కోర్టులోనే నేరుగా విచారణ ప్రారంభించును. ఈ కోర్టు నిర్ణయాలతో వ్యతిరేకంగా గల అప్పీళ్ళను రాష్ట్ర హైకోర్టు విచారిస్తుంది.

**2. క్రిమినల్ కోర్టులు:**

జిల్లా స్థాయిలో క్రిమినల్ కోర్టుల విషయమై జిల్లా స్థాయిలో ఉన్నతమైన కోర్టు 'సెషన్స్ కోర్టు'. ఈ కోర్టుకు దిగువన ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ మరియు థర్డ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులుంటాయి.

మెట్రోపాలిటన్ పట్టణాలలో ఢిల్లీ, కలకత్తా, ముంబాయి మరియు చెన్నైలలో గల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌లను మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌లుగా పేర్కొంటారు. ఇవన్నీ క్రిమినల్ కోర్టులే. ఈ కోర్టులలో నేరస్థుడు చట్టాన్ని ఉల్లంఘించినట్లు ఋజువైతే నిందితునికి చట్టం ప్రకారం శిక్షను ఖరారు చేయటానికి అర్హత కలిగి ఉంటాయి.

క్రిమినల్ కోర్టులు, క్రిమినల్ కేసులు అనగా దొంగతనం, దోపిడీ, రేప్, లూటీ, పిక్ పాకెటింగ్, శారీరక హింస, హత్య మొదలగునవి. ఈ కేసులలో నేరస్థునికి శిక్ష విధించబడును. ఆ శిక్ష జరిమానా లేదా జైలు లేదా మరణశిక్ష కావచ్చు.

సాధారణంగా నిందితుడిని పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చుతారు. మెజిస్ట్రేట్ కేసులు చిన్నవైతే వాటిని కొట్టివేస్తాడు. ఎప్పుడైతే ఆ కేసు తీవ్ర నేరానికి సంబంధించినదిగా భావించబడితే ఆ నిందితుడిని సెషన్స్ కోర్టుకు అప్పగిస్తారు. సెషన్స్ కోర్టులు వాటిపై తీర్పులు వెలువరిస్తాయి. నిందితుడికి సెషన్స్ కోర్టు మరణ శిక్షను విధిస్తే అతనిని ఉరి తీయడం, హైకోర్టు ఆ శిక్షను నిర్ధారించిన తరువాతనే అమలు జరుపుతారు.

**3. రెవెన్యూ కోర్టులు**

జిల్లాలో రెవెన్యూ బోర్డు ఉన్నతమైన రెవెన్యూ కోర్టు. దీని క్రింద కమీషనర్ కోర్టు, కలెక్టర్లు, తహశీలుదారులు మరియు అసిస్టెంట్ తహశీలుదారులుంటారు. రెవెన్యూ బోర్డు దిగువస్థాయి రెవెన్యూ కోర్టుల అప్పీళ్ళను విచారించి తుది నిర్ణయం చేస్తాయి.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. హైకోర్టు నిర్మాణమును వర్ణించుము?**

**జ.** ప్రతి రాష్ట్రానికి ఒక హైకోర్టు ఉంటుంది. అదేవిధంగా, రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు కలిపి ఉమ్మడి హైకోర్టు ఉండవచ్చు. ప్రతి హైకోర్టు ఒక ప్రధాన న్యాయమూర్తి మరియు కొంతమంది ఇతర న్యాయమూర్తులను కలిగి ఉంటుంది. న్యాయమూర్తుల సంఖ్య విషయంలో రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఒక హైకోర్టులో ఎంతమంది న్యాయమూర్తులు ఉండాలనే విషయాన్ని రాష్ట్రపతి నిర్ధారిస్తాడు.

హైకోర్టు న్యాయమూర్తులు రాష్ట్రపతిచే నియమించబడతారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించే సందర్భంగా రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మరియు ఇతర న్యాయమూర్తులను నియమించే సందర్భంగా

రాష్ట్రపతి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మరియు రాష్ట్ర గవర్నర్‌ను "సుప్రీంకోర్టు కొల్లీజియం" న్యాయమూర్తుల బృందాన్ని సంప్రదించి న్యాయమూర్తులను నియమిస్తాడు.

**2. హైకోర్టు జడ్జి తన పదవి నుండి ఎలా తొలగించబడతాడు?**

**జ.** హైకోర్టు న్యాయమూర్తులు 62 సంవత్సరాలు నిండే వరకు పదవిలో కొనసాగుతారు. కానీ 62 సం॥లు నిండకముందే పార్లమెంటు సూచనపై తొలగించవచ్చు. చెడు ప్రవర్తన, అసమర్థత వంటి నిర్ధిష్ట ఆరోపణలు న్యాయమూర్తులపై వచ్చినప్పుడు వారిని పదవి నుండి తొలగించాల్సిందిగా రాష్ట్రపతిని కోరుతూ పార్లమెంటు ఉభయసభలు 2/3 వ వంతు మెజారిటీ సభ్యులు ఒక తీర్మానాన్ని ఆమోదించవచ్చు. సాధారణ పరిస్థితులలో న్యాయమూర్తులను పదవీకాలం పూర్తికాకముందు తొలగించడం సాధ్యం కాదు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగించటానికి అనుసరించే పద్ధతినే హైకోర్టు న్యాయమూర్తుల తొలగింపుకు సంబంధించి కూడా పాటిస్తారు.

**3. హైకోర్టు ఒరిజినల్ అధికార పరిధిని వివరింపుము?**

**జ.** హైకోర్టుల ఒరిజినల్ అధికారాల పరిధి చాలా పరిమితమైంది. ప్రాథమిక హక్కులకు భంగం కలిగిన సందర్భంగా విచారణ హైకోర్టులలో లేదా సుప్రీంకోర్టులో ప్రారంభమవుతుంది. పౌరుల ప్రాథమిక హక్కులను పునరుద్ధరించాలని ఆదేశిస్తూ జారీచేసే ఆజ్ఞలను 'రిట్స్' (writs) అంటారు.

**రిట్లను జారీచేసే అధికారం :** ప్రభుత్వం ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే సందర్భంగా, రాజ్యాంగం ప్రత్యేకంగా హైకోర్టులకు రిట్లను మంజూరు చేసే అధికారాన్నిచ్చింది. హైకోర్టులు ఇచ్చే రిట్లు హెబియస్‌కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కోవారంటో మరియు సెర్షియోరరి లాంటి వాటి రూపంలో పౌరుల హక్కులను ఆచరణయోగ్యం చేస్తాయి. ఇటువంటి అధికారం హైకోర్టులకు గల ఒరిజినల్ అధికారాల పరిధిలోకి వస్తాయి. ఉదా:

1. హైకోర్టు ఎన్నికల పిటిషన్‌ను తన ఒరిజినల్ అధికారాల పరిధి కింద స్వీకరించి విచారించవచ్చును.
2. హైకోర్టులు, దిగువ కోర్టుల తీర్పులకు వ్యతిరేకంగా వచ్చే అప్పీళ్ళను విచారణకు స్వీకరిస్తాయి.
3. క్రిమినల్ కేసులకు సంబంధించి సెషన్స్ కోర్టులు ఇచ్చిన తీర్పులకు వ్యతిరేకంగా వచ్చే అప్పీళ్ళను సైతం హైకోర్టు విచారణకు స్వీకరిస్తుంది. ఈ విధంగా పై అంశాలను దృష్టిలో ఉంచుకొని హైకోర్టు తన ఒరిజినల్ అధికార పరిధి క్రింద స్వీకరించి విచారించవచ్చు.

**4. హైకోర్టు యొక్క అప్పిలేట్ అధికార పరిధిని పేర్కొనుము?**

**జ.** భారతదేశంలోని ప్రతి జిల్లాలో అనేక రకాల దిగువస్థాయి కోర్టులు ఉన్నాయి. అవి: సివిల్ అప్పీళ్ళు, క్రిమినల్ అప్పీళ్ళు మొ॥నవి.

**1. సివిల్ అప్పీళ్ళు :** ఆస్థుల గురించి ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తుల మధ్య వివాదాల గురించి, ఒడంబడిక (agreement) లేదా కాంట్రాక్ట్ ఉల్లంఘన (breach), విడాకులు, భూస్వామి – కౌలుదారు వివాదాలు మొదలగు వాటి గురించి ఉంటాయి. సివిల్ కోర్టు ఈ వివాదాలను పరిష్కరిస్తుంది. సివిల్ కేసులలో చట్టం అతిక్రమణ ఉండదు కనుక అవి ఎలాంటి శిక్షను అవార్డు చేయవు.

**2. క్రిమినల్ అప్పీళ్ళు :** చట్టాల అతిక్రమణలకు సంబంధించినవి. ఈ కేసులు దొంగతనం, దోపిడీ, అత్యాచారం, జేబుదొంగతనాలు, శారీరక హింస, హత్య మొదలగునవి క్రిమినల్ కేసులు. ఈ కేసులు దిగువ కోర్టులలో

పోలీసులచే రాష్ట్రం తరుపున నిందితునికి వ్యతిరేకంగా నమోదు చేయబడతాయి. ఈ కేసులలో నిందితుడు నేరస్థునిగా ఋజువైతే అపరాధ రుసుము, జైలు లేదా మరణ శిక్ష ఖరారు చేయబడతాయి.

**3. రెవిన్యూ కేసులు:** జిల్లాలోని వ్యవసాయ భూమిపై భూమి శిస్తుకు సంబంధించినవి.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్ని హైకోర్టులు ఉన్నాయి?**

**జ.** 21

**2. కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటూ స్వతహాగా వేరుగా హైకోర్టు కలిగి ఉన్న రాష్ట్రం ఏది?**

**జ.** ఢిల్లీ

**3. హైకోర్టు న్యాయమూర్తులు ఎవరిచే నియమింపబడతారు?**

**జ.** రాష్ట్రపతి

**4. హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు ఎంత?**

**జ.** 62 సంగులు

**5. జిల్లాలో ఉన్నతమైన సివిల్ కోర్టు ఏది?**

**జ.** జిల్లా సివిల్ జడ్జి కోర్టు

**6. జిల్లాలో ఏది ఉన్నతమైన క్రిమినల్ కోర్టు?**

**జ.** సెషన్స్ కోర్టు

**7. ఏ కోర్టుల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇక అప్పీలు ఉండదు?**

**జ.** చిన్న కారణాల కోర్టులు (న్యాయ పంచాయతీలు)

**8. రాష్ట్రంలో ఉన్నతమైన రెవెన్యూ కోర్టు ఏది?**

**జ.** బోర్డు ఆఫ్ రెవెన్యూ

**9. రాష్ట్రం కాకున్నను హైకోర్టును కలిగి ఉన్న ప్రాంతం ఏది?**

**జ.** ఢిల్లీ

**10. హైకోర్టు నిర్ధారణ లేకుండా దిగువ కోర్టులు ఏ శిక్షను అవార్డు చేయలేవో తెలపండి?**

**జ.** మరణశిక్ష (ఉరిశిక్ష)



# 16

# పట్టణ-గ్రామీణ స్థానిక ప్రభుత్వాలు

నిత్య జీవితములో మనకు త్రాగునీటి సరఫరా, మురుగునీటిపారుదల, వ్యర్థాల తొలగింపు, ప్రజారోగ్యం, పారిశుధ్యం వంటి కనీస అవసరాలు అవసరము. వీధి దీపాలు అమర్చుట లేక వాటి మరమ్మత్తు, రహదార్ల నిర్మాణము, మరమ్మత్తు లేదా గ్రామ వాటర్ ట్యాంకుల నిర్మాణము వంటి పనులను ఎవరు చేస్తారు? అవి స్థానిక ప్రభుత్వాలే.

**లక్ష్యాలు** (Objectives) **:**

- స్థానిక ప్రభుత్వాలనేవి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రధాన పాత్ర వహిస్తాయని గ్రహిస్తారు;
- భారత రాజ్యాంగం 73వ మరియు 74వ సవరణ చట్టాల ప్రధాన అంశాలను వివరిస్తారు;
- స్థానిక సంస్థల (పట్టణ మరియు గ్రామీణ) నిర్వహణ మరియు విధులను పేర్కొంటారు;
- స్థానిక సంస్థల ఆర్థిక వనరులను గుర్తిస్తారు;
- స్థానిక సంస్థల విధులను విశదీకరిస్తారు;
- పంచాయతీరాజ్ సంస్థలనేవి ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సాధనాలుగా వాటి పనితనాన్ని మదింపు చేస్తారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. పంచాయతీరాజ్ వ్యవస్థ యొక్క మూడంచెల నిర్మాణాన్ని సంక్షిప్తంగా వివరించండి.**

**జ. మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ :**

III. పై స్థాయిలో జిల్లాపరిషత్

|

II. మధ్యస్థాయిలో మండల పరిషత్

|

I. దిగువస్థాయి గ్రామ పంచాయితీ

**i) గ్రామస్థాయిలో పంచాయతీ :**

ఇది పంచాయతీరాజ్ యొక్క ప్రాతిపదిక లేదా దిగువ స్థాయి (gross root) సంస్థ. ఒక గ్రామం లేదా కొన్ని గ్రామాల కొరకు ఏర్పాటయ్యే పంచాయతీలో (ఎ) గ్రామ సభ, (బి) గ్రామ పంచాయతి మరియు (సి) న్యాయ పంచాయతీలు కలిపి ఉంటాయి.

**ఎ) గ్రామ సభ:-** రాజ్యాంగం 73వ సవరణ చట్టం ప్రకారం ప్రత్యక్ష ప్రజాస్వామ్య వ్యవస్థగా గ్రామ సభ గుర్తించబడింది.

దానిలో గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ ఓటర్లు సభ్యులుగా ఉంటారు. సాధారణంగా ప్రతి సంవత్సరం రెండుసార్లు గ్రామసభ సమావేశాలు జరుగుతాయి. ఇందులో వార్షిక పద్దులు ఆడిట్ లేదా పంచాయితీ నివేదికలను పరిశీలించడమవుతుంది. వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితాను ఖరారు చేస్తుంది. వాటికి రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తాయి.

**బి) గ్రామ పంచాయతీ:-** గ్రామపంచాయితీ అనేది గ్రామస్థాయిలో గ్రామ సంబంధ విషయాలపై చర్చావేదికగా వ్యవహరిస్తుంది. దీనిలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఉంటారు. వీరందరినీ ఆ గ్రామంలోని రిజిష్టర్ ఓటర్లచే ఎన్నిక చేయబడతారు. పంచాయితీ సభ్యత్వ సంఖ్య 5కి తగ్గకుండా 21 మించకుండా ఉంటుంది. సర్పంచ్ పదవులలో కొన్నింటిని షెడ్యూల్డు కులాలకు/షెడ్యూల్డు తెగలకు, బలహీనవర్గాలకు మరియు మూడింట ఒక వంతు మహిళలకు రిజర్వు చేయబడతాయి.

**సి) న్యాయ పంచాయతి :-**

న్యాయ పంచాయతీలనేవి స్థానిక ప్రాంతాలలో తలెత్తే వివాదాలను పరిష్కరించేందుకు ఏర్పడిన పురాతన గ్రామ పంచాయతీలు. అవి న్యాయాన్ని వేగవంతంగా, తక్కువ ఖర్చుతో అందిస్తాయి. రాష్ట్ర శాసనసభ నిర్ధారించిన చట్టం ప్రకారం వాటి కాలపరిమితి 3 సం॥ నుండి 5 సం॥లు. న్యాయ పంచాయతీలు సివిల్ మరియు క్రిమినల్ కేసులను విచారిస్తాయి మరియు రూ॥లు 100 వరకు అపరాధ రుసుము విధిస్తాయి.

**II) పంచాయతీ సమితి**

పంచాయతీరాజ్ వ్యవస్థలో ద్వితీయ లేదా మధ్యస్థ అంచెయే పంచాయతీ సమితి. అది గ్రామ పంచాయతీ మరియు జిల్లా పరిషత్ మధ్య అనుసంధానాన్ని కలిగి ఉంటుంది. పంచాయతీ సమితిలో సభ్యులలో కొందరు ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. గ్రామపంచాయతీల సర్పంచ్‌లు పంచాయతీ సమితిలో ఎక్స్-అఫిషియో సభ్యులుగా ఉంటారు. సమితి పరిధిలోని పార్లమెంట్ సభ్యులతో పాటు శాసన సభ సభ్యులు మరియు శాసన మండలి సభ్యులు సమితి సభ్యులుగా కో ఆప్ట్ (coopted) చేయబడతారు.

**iii) జిల్లా పరిషత్ :-**

జిల్లా పరిషత్ జిల్లా స్థాయిలో అత్యున్నత పంచాయతీరాజ్ వ్యవస్థ. దీనిలో కొంత మంది నేరుగా ఎన్నుకొనబడు సభ్యులు ఉంటారు. వారి సంఖ్య వివిధ రాష్ట్రాలలో వివిధ రకాలుగా ఉంది. పంచాయతీ సమితుల ఛైర్ పర్సన్‌లు, జిల్లా పరిషత్‌లోని ఎక్స్-ఆఫిషియో సభ్యులు. జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి మరియు శాసనసభ సభ్యులు కూడా జిల్లా పరిషత్ సభ్యులుగా నామినేట్ చేయబడుతారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌ను అధ్యక్షులు లేదా ప్రెసిడెంట్‌గా పిలుస్తారు. ఇతనిని ప్రత్యక్షంగా ఎన్నుకొనబడిన సభ్యుల నుండి ఎన్నుకుంటారు. వైస్ ఛైర్‌పర్సన్ కూడా ఇదే విధంగా ఎన్నుకోబడతాడు.

జిల్లా పరిషత్ సమావేశాలు ప్రతి నెలకొకసారి నిర్వహించబడును. ప్రత్యేకాంశాలు చర్చించుటకు ప్రత్యక్ష సమావేశాలు ఏర్పాటు చేయబడతాయి.

**2. 73వ రాజ్యాంగ చట్ట సవరణ యొక్క లక్షణాలను సంక్షిప్తంగా చర్చించండి.**

**జ.** 1992వ సం॥లో చేయబడిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం పంచాయతీరాజ్ సంస్థల స్థాపన, విధులు మరియు సాధికారత కోసం చట్టబద్ద అవకాశాలను కల్పించింది. రాజ్యాంగ సవరణ లక్షణాలు ఈ విధంగా ఉన్నాయి.

1. గ్రామ సభ్యుల నిర్వహణ
2. జిల్లా– సమితి మరియు గ్రామ స్థాయిలలో మూడంచెల పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు
3. దాదాపు అన్ని పదవులను అన్ని స్థాయిలలో ప్రత్యక్ష ఎన్నికల ద్వారా భర్తీ
4. పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు అభ్యర్థుల కనీస వయసు 21 సం॥లు ఉండాలి.
5. జిల్లా మరియు సమితి స్థాయిలలోని ఛైర్మెన్ పదవులను పరోక్ష ఎన్నిక ద్వారా భర్తీ చేయాలి.
6. పంచాయతీలలో షెడ్యూల్డు కులాలు/షెడ్యూల్డు తెగలకు జనాభా ప్రాతిపదికన స్థానాలను రిజర్వు చేయాలి.
7. గ్రామ పంచాయతీలలో మూడింట ఒకటవ వంతు సీట్లను మహిళలకు రిజర్వు చేయాలి.
8. పంచాయతీరాజ్ సంస్థల కాల పరిమితి 5 సం॥లు. ఒకవేళ ఆ వ్యవధి కంటే ముందుగానే అవి రద్దయితే, వాటికి ఆరు నెలల లోపు ఎన్నికలు నిర్వహించాలి.
9. రాష్ట్ర ఆర్థిక కమీషన్ ప్రతి ఐదు సంవత్సరములకొకసారి ఏర్పాటు అవుతుంది.
10 కేంద్ర, రాష్ట్ర శాసన నిర్మాణ శాఖల సభ్యులకు ఈ సంస్థలలో ఓటు హక్కును కల్పించడం.
11. బలహీన వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం
12 పంచాయతీరాజ్ సంస్థలకు పన్నులు, ఫీజులు వంటి వాటిని విధించుటకు సంబంధించి ఆర్థికాధికారాలను ఇవ్వడం.
13. పంచాయతీలు స్వతంత్ర సంస్థలుగా రూపొందించేందుకై కృషి చేయాలి.

**3. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫారసులకు విశ్లేషించండి.**

**జ. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ (1957) సిఫారసులు :**

పంచాయతీ రాజ్ నిర్మాణంలో బల్వంతరాయ్ మెహతా కమిటీ (1957) మూడంచెల ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానాలను సూచించింది. అనగా పంచాయతీరాజ్ మూడు స్థాయిలలో స్థాపించాలనీ, వాటికి తగినన్ని అధికారాలు మరియు వనరులు కల్పించాలని పేర్కొన్నది. మూడంచెల పంచాయతీరాజ్ క్రింది విధంగా ఉంటుంది.

- జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్
- మధ్య లేదా బ్లాక్ స్థాయిలో పంచాయతీ సమితి
- గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ

మూబంచెల వ్యవస్థలో పంచాయతీ సమితి అతి ప్రధానంగా ఉంటుంది. పంచాయతీరాజ్ విధానము బల్వంతరాయ్ మెహతా కమిటీ సూచనల ప్రకారం మొట్టమొదటిసారిగా 1959లో రాజస్థాన్‌లో ప్రవేశపెట్టబడింది. తరువాత మన ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించాయి.

**4. అట్టడుగుస్థాయి (గ్రామపంచాయతీ) ప్రజాస్వామ్య పంచాయితీ సంస్థల విధులను విశ్లేషించండి.**

**జ.** అట్టడుగుస్థాయి గ్రామపంచాయితీ విధులు :

గ్రామపంచాయితీ రెండు రకాల విధులను నిర్వహిస్తుంది. అవి:

1. కరణీయ విధులు **(Essential Functions)**
2. వివేచనాత్మక లేదా ఐచ్ఛిక విధులు **(Discretionary Functions)**

**1. కరణీయ విధులు (Essential Functions)**

కరణీయ విధులను గ్రామపంచాయితీ తప్పనిసరిగా, ఎలాంటి జాప్యం లేకుండా, ఆర్థిక వనరుల లభ్యతతో ప్రమేయం లేకుండా నిర్వహించవలసి ఉంటుంది. అవి:

1. రహదార్లు వంటి ప్రజాపయోగ స్థలాలను నిర్మించడం, మరమ్మతులు గావించి నిర్వహించడం.
2. డ్రైనేజి కాల్వలను నిర్మించడం, మరమ్మత్తులు చేయించడం, వాటిని నిర్వహించడం.
3. శ్మశాన వాటికలను నిర్మించడం, నిర్వహించడం.
4. విద్యుత్ స్తంభాలను ఏర్పరచడం, నిర్వహించడం.
5. జనన మరణాల రిజిష్టర్‌లను నిర్వహించడం.
6. అంటురోగాల బారినుంచి ప్రజలను కాపాడడానికి తగిన టీకాలు వేయించడం.
7. తాగునీటి సౌకర్యాలను సమకూర్చడం.
8. పశుగ్రాసానికి తగిన ఏర్పాట్లు చేయడం.
9. ప్రాథమిక వయోజన విద్యను ఏర్పాటు చేయడం.

**2. వివేచనాత్మక లేదా ఐచ్ఛిక విధులు (Discretionary Functions)**

గ్రామపంచాయితీ వివేచనాత్మక లేదా ఐచ్ఛిక విధులను ఆర్థిక వనరుల లభ్యత మేరకు నిర్వహిస్తుంది. అవి:

1. విశ్రాంతి మందిరాల నిర్మాణం, నిర్వహణ
2. ప్రాథమిక పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, గ్రంథాలయాలు, పఠన మందిరాల నిర్మాణం.
3. మాతా-శిశు సంక్షేమ మందిరాల నిర్మాణం, నిర్వహణ
4. సమాజాభివృద్ధి పథకాల అమలులో స్వచ్ఛంద శ్రామిక శిబిరాల నిర్వహణ.
5. ఆధునిక సేద్య పద్ధతుల ప్రచారం.
6. భూసంస్కరణలు అమలు.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. పట్టణ స్థానిక ప్రభుత్వమనగానేమి?**

**జ.** పట్టణాలు మరియు నగరాలలో పురపాలక సంస్థలు (municipalities) మరియు నగరపాలక సంస్థలు (Municipal Corporation) గా పిలువబడే స్థానిక సంస్థలను మనము కలిగి ఉన్నాము. ఇవి పట్టణ ప్రజల యొక్క మౌలిక పౌర అవసరాలైన మంచినీటి సరఫరా, మురుగునీటిపారుదల, వ్యర్థాల తొలగింపు, ప్రజారోగ్యం, ప్రాథమిక విద్య, రహదార్లు మరియు మురుగునీటి కాల్వల నిర్మాణం నిర్వహణలకోసం తప్పనిసరిగా అవసరం. ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టణ స్థాయిలో దిగువన ఉన్న పురపాలక సంస్థలు ఆయా స్థానికులచే ఎన్నుకోబడతాయి. అవి పన్నులను విధించేందుకు, పన్నులు సవరించేందుకు అధికారం కలిగి ఉంటాయి.

**2. 74వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశపెట్టబడిన ప్రధాన సంస్కరణలు ఏవి?**

**జ.** 1992 సం॥లో 74వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పట్టణ స్థానిక ప్రభుత్వ సంస్థల స్థాపన, అధికారము మరియు విధులకు చట్టబద్ధత కల్పించింది. ఆ చట్టంలో క్రింద పేర్కొన్న ప్రధాన అంశాలు ఉన్నాయి:

1) నగర పంచాయితీలు, పురపాలక సంస్థలు మరియు నగరపాలక సంస్థలు వరుసగా చిన్న, పెద్ద మరియు అతిపెద్ద నగర ప్రాంతాలలో ఏర్పాటు చేయుట.
2) జనాభా నిష్పత్తి ఆధారంగా షెడ్యూల్డు కులాలు/ షెడ్యుల్డు తెగలకు పట్టణ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ స్థానాలు కల్పించుట.
3) మూడింట ఒక వంతు (1/3) స్థానాలు మహిళలకు రిజర్వు చేయుట.
4) రాష్ట్ర ఎన్నికల కమీషన్‌ను పట్టణ స్థానిక ప్రభుత్వాలకు ఎన్నికలు నిర్వహించుటకు ఏర్పాటు చేయబడినది.
5) పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక వ్యవహారాలను చూడడం కోసం ఏర్పాటు చేయబడినది.
6) పట్టణ స్థానిక స్వపరిపాలన సంస్థల కాలపరిమితి 5 సం॥లుగా నిర్ణయించబడినవి. మరియు కాలపరిమితి కంటే ముందుగానే రద్దు చేయబడినట్లయితే ఆరు నెలలలోగా మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి.

పై అంశాలతో పాటుగా క్రింది అంశాలు కూడా ఈ చట్టంలో ఉన్నాయి. అవి:

1) ఈ సంస్థలలో యూనియన్ మరియు శాసన నిర్మాణ శాఖ సభ్యులకు ఓటు హక్కు ఇచ్చుట.
2) బలహీన వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించుట.
3) పన్నులు, డ్యూటీలు, టోల్స్ (tolls) మరియు ఫీజులు మొదలగు వాటికి సంబంధించి ఆర్థిక అధికారాలు ఇచ్చుట.
4) రాజ్యాంగంలో అదనంగా చేరిన 12వ షెడ్యూలులో పొందుపరచిన కొన్ని మొత్తం విధులను, ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలను రూపొందించుటకుగాను మున్సిపల్ సంస్థలను స్వతంత్ర సంస్థలుగా రూపొందించి మరియు అధికారాలను ఈ సంస్థలకు బదిలీ చేయుట.

**3. పట్టణ స్థానిక సంస్థల ప్రధాన విధులను గుర్తించండి.**

**జ.** పట్టణ స్థానిక సంస్థలు ఆవశ్యకత విధులు, వివేచనాత్మక విధులు అనే రెండు రకాల విధులను నిర్వర్తిస్తుంది. వాటిని కింది విధంగా వివరించవచ్చు.

**1. ఆవశ్యక విధులు (Essential Functions) :**

1. జనన మరణ రిజిష్టర్లను నిర్వహించడం.
2. ప్రాథమిక, మాధ్యమిక, సెకండరీ పాఠశాలలను స్థాపించి నిర్వహించడం.
3. పౌరులకు పరిశుభ్రమైన నీరు, వీధి దీపాలను సమకూర్చడం.
4. ప్రజారోగ్యం, పరిశుభ్రతలను నిర్వహించడం.
5. రహదార్లు, భవనాలను నిర్మించి, నిర్వహించడం.
6. పురపాలక సంస్థ ఆస్తులను సంరక్షించడం.

**2. వివేచనాత్మక విధులు (Discretionary Functions) :**

1. మాతా-శిశు సంరక్షణ కేంద్రాల స్థాపన, నిర్వహణ.
2. ఔషధ పరీక్షా కేంద్రాల ఏర్పాటు నిర్వహణ.
3. ఆడిటోరియంలు, వ్యాయామ కేంద్రాలు, పార్కులు, తోటలు విశ్రాంతి గృహాలు మొదలైన వాటి నిర్మాణం, నిర్వహణ.
4. నగరపాలక ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దటం మొదలైనవి.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. పట్టణ స్థానిక, సంస్థల ప్రధాన ఆదాయ వనరులను పేర్కొనండి.**

**జ.** పట్టణ స్థానిక సంస్థలు అనేక విధాలుగా మున్సిపల్ చట్టాలలో కల్పించిన విధంగా తమ సొంత వనరులను పెంచుకొంటాయి. వాటిలో ముఖ్యమైనవి కొన్ని:

1. ప్రజలపై వేసే పన్నులు
2. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే గ్రాంట్లు.
3. ఫీజులు, అద్దెలు
4. ప్రజలు, సంస్థలు నుంచి సేకరించే రుణాలు మొ॥వి.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**I. ఖాళీలను పూరించుము.**

1. మెట్రోపాలిటన్ (పెద్ద) నగరాలైన ఢిల్లీ, ముంబైలకు ...................................................... అనే పట్టణ స్థానిక సంస్థలను కలిగి ఉన్నాయి. (నగరపాలక సంస్థ / నగర పాలక కమిటీ / నగర పంచాయతీ)
2. ........................................ సీట్లు ప్రస్తుతము స్థానిక సంస్థలలో స్త్రీలకు రిజర్వు చేయబడినవి. (సగం/మూడింట ఒక వంతు / నాల్గింట ఒక వంతు)
3. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ........................................ నకు ఎన్నికలను నిర్వహించును. (రాష్ట్ర గవర్నర్/విధానసభ/మున్సిపల్ కార్పొరేషన్స్ మరియు కమిటీలు)
4. పట్టణ స్థానిక సంస్థల సాధారణ కాల పరిమితి ........................ సం॥లు (మూడు/నాలుగు/ఐదు)
5. మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిపాలనాధిపతిని ................................ గా పిలవబడును. (ఛైర్మన్ / మేయర్ / మున్సిపల్ కమీషనర్)
6. ........................................................ అనునది పట్టణ స్థానిక సంస్థల ఆవశ్యక విధి. (అనాధాశ్రమాల నిర్వహణ / తక్కువ ఆదాయ వర్గాలకు గృహనిర్మాణము / త్రాగునీటి సరఫరా)
7. ........................................................ అనునది పట్టణ స్థానిక సంస్థల ప్రధాన ఆదాయ వనరు. (ఆస్థి పన్ను / అగ్నిమాపక పన్ను / విద్యా సెస్)

**II. ఖాళీలను పూరింపుము:**

1. పంచాయతీరాజ్ భావన ................................................ చే ప్రబోధించబడింది. (మహాత్మాగాంధి/జవహర్‌లాల్ నెహ్రూ/సర్దార్ పటేల్)
2. మూడంచెల వ్యవస్థను మొట్టమొదటిసారిగా ప్రతిపాదించిన కమిటీకి అధ్యక్షత వహించినది ...................... (అశోక్ మెహతా/బల్వంతరాయ్ మెహతా/ సురేష్ మెహతా)
3. పంచాయతీరాజ్‌లోని మధ్యస్థ అంచె ........................................................ (జిల్లా పరిషత్/ పంచాయతి సమితి/గ్రామపంచాయతి)
4. 73వ రాజ్యాంగ సవరణ చట్టం, స్థానిక సంస్థల ఆర్థిక వనరుల క్రమబద్దీకరణకు ............................ను ఏర్పరచింది. (రాష్ట్ర ప్రణాళికాబోర్డు/రాష్ట్ర ఎలక్షన్‌కమీషన్/రాష్ట్ర ఆర్థిక కమీషన్)

5. పంచాయతీ సమితీల పరిధిలో అభివృద్ధి కార్యకలాపాల సమన్వయానికి .................................... బాధ్యత వహించును. (జిల్లా మెజిస్ట్రేట్/సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ / బ్లాక్ అభివృద్ధి అధికారి)

6. గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న వివాదాలను పరిష్కరించునది ........................................ (గ్రామ పంచాయతి / న్యాయ పంచాయతి / పంచాయతీ సమితి)

7. .................................................. అనునది ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి చిహ్నం. (గ్రామ సభ / గ్రామ పంచాయతి / జిల్లా పరిషత్)

8. పంచాయతీ సమితుల ఛైర్‌పర్సన్స్ ................................................ లో ఎక్స్ అఫిషియో సభ్యులు (న్యాయపంచాయతి / గ్రామ సభ / జిల్లా పరిషత్)

**III. క్రింది ప్రశ్నలకెదురుగా ఉన్న బ్రాకెట్లనుండి సరియైన సమాధానమును ఎన్నుకోండి.**

1) పశువుల పేడ, చనిపోయిన జంతువుల అమ్మకాల ద్వారా ఆదాయాన్ని ఎవరు పొందుతారు? (జిల్లా పరిషత్/పంచాయతీ సమితి / గ్రామ పంచాయతి)

2) టోల్ పన్ను (toll tax) అనగానేమి? (పబ్లిక్ ఆస్తుల అమ్మకంపై పన్ను / వంతెనలు లేదా రోడ్లు ఉపయోగంపై పన్ను / విద్యుత్తుపై పన్ను)

3) కమీషన్ ఏజెంట్‌లపై పన్ను ఏ సంస్థచేత విధించబడును? (జిల్లా పరిషత్ / పంచాయతి సమితి / న్యాయ పంచాయతి)

4) స్త్రీలకు, షెడ్యూలు కులాలు / తెగలు మరియు ఇతర బలహీన వర్గాలకు స్థానాలను రిజర్వేషన్ చేయుట ఉద్దేశ్యమేమిటి? (ఆర్థిక అభివృద్ధి పరచుట / గ్రామాల సామాజిక నిర్మితం మార్చుట / సహకారాన్ని పెంపొందించడం)

5) స్వపరిపాలనా సంస్థలుగా పంచాయతీలు తమ పాత్రను ఎందుకు పూర్తిగా పోషించలేకపోతున్నాయి? (వనరుల కొరత / యువకుల భాగస్వామ్యలోపం / రాజకీయ పార్టీ, సంస్థల అనవసర చొరవ)

6) ఏ సంస్థ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికై భాగస్వామ్య ప్రాతినిథ్యం వహింపజేస్తుంది? ( రాష్ట్ర అసెంబ్లీ / జిల్లా పరిషత్ / గ్రామ సభ)

**జవాబులు**

**I.** 1) మున్సిపల్ కార్పొరేషన్ 2) మూడింట ఒక వంతు 3) మున్సిపల్ కార్పొరేషన్‌లు మరియు కమిటీలు 4) ఐదు 5) మున్సిపల్ కమీషనర్ 6) త్రాగునీటి సరఫరా 7) ఆస్థి పన్ను

**II.** 1) మహాత్మాగాంధీ 2) బల్వంతరాయ్ మెహతా 3) పంచాయతి సమితి 4) రాష్ట్ర ఆర్థిక కమీషన్ 5) బ్లాక్ అభివృద్ధి అధికారి 6) న్యాయ పంచాయతి 7) గ్రామ సభ 8) జిల్లా పరిషత్

**III.** 1) గ్రామ పంచాయతీ 2) వంతెనలు మరియు రోడ్లు ఉపయోగించినందుకు పన్ను 3) జిల్లా పరిషత్తు 4) గ్రామాల సామాజిక నిర్మాణాన్ని మార్చుటకు 5) వనరుల కొరత 6) గ్రామ సభ



# 17

# సార్వజనీన వయోజన ఓటు హక్కు మరియు ప్రాతినిధ్య పద్ధతులు

ప్రజల అభిప్రాయాలకు, కోరికలకు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం తరపున విధులు నిర్వహిస్తారు. ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రజలు తమను తామే పరిపాలించుకోవడం జరుగుతుంది. భౌగోళికంగాను, జనాభా రీత్యాను పెద్ద పెద్ద దేశాలలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం సాధ్యం కాదు. కేవలం కొన్ని స్థాయిలలోని స్థానిక సంస్థలలో మాత్రమే పాలనలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొంటారు. ఆధునిక ప్రజాస్వామ్య దేశాలన్నింటిలో పరోక్ష ప్రభుత్వాలున్నాయి అంటే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలున్నాయి. ఆధునిక ప్రజాస్వామ్య దేశాలలో వయోజనులందరికీ ఓటు హక్కు ఉన్నది. దీనినే అడల్ట్ ఫ్రాంఛైజ్ అని లేక సఫ్రేజ్ అని అంటారు.

**లక్ష్యాలు (Objectives):**

1. సార్వజనీన ఓటు హక్కు అర్థం గురించి సమగ్రంగా తెలుసుకుంటారు;
2. సార్వజనీన ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకుంటారు;
3. ఓటు హక్కు అన్ని దేశాలలో ఒకే వయసున్న వారికి లేదు అనే అంశాన్ని తెలుసుకుంటారు;
4. భారతదేశంలో 18 సం॥ నిండిన వయోజనులు ఓటు హక్కు కల్గి ఉన్నారనేది గ్రహిస్తారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. సార్వజనీన వయోజన ఓటుహక్కు అర్థం, ప్రాధాన్యత వివరింపుము.**

జ) ప్రజలు తమ ఓటు ద్వారా ప్రతినిధులను ఏన్నుకోవడాన్ని ప్రాంచైజ్ ( **Franchisa** ) అంటారు. ఈ **Franchisa** అనే పదము "ఫ్రాంచ్" లనే ఫ్రెంచ్ పదం నుండి పుట్టినది. ఫ్రాంచ్ సమానమైన ఆంగ్లపదం ఫ్రీ( **Free**.) అంటే ఎటువంటి నిర్బంధాలు లేకుండా స్వేచ్ఛగా తమకు ఇష్టమైన ప్రతినిధిని ఓటు ద్వారా ఎంపిక చేసుకోవడమే. వయోజన ఓటుహక్కు అంటే ఓటు హక్కును వయోజనులందరకు ఎటువంటి విచక్షణ లేకుండా కల్పించడమే. కుల, మత, లింగ, వర్ణ, వివక్షత లేకుండా వయోజనులందరికి ఓటు హక్కును కలిస్తారు.

ప్రజాస్వామ్యంలో సమానత్వాన్ని ప్రాతిపదికగా తీసుకొని వయోజనులందరికి ఎటువంటి విచక్షణ లేకుండా ఓటు హక్కును కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అనేది అందిరికి సమానంగా ఉండాలి. ఓటు హక్కు ద్వారా పౌరులు ఆత్మగౌరవం, హోదా, బాధ్యతలు, రాజకీయ చైతన్యం, పౌరనీతి పెరుగుతుంది. ప్రజల చేతిలోనే రాజకీయ సార్వభౌమాధికారం ఉంటుంది. ప్రజలు తమకు ఇష్టమైన వారిని అధికారానికి ఎక్కిస్తారు. ఇష్టంలేకపోతే అధికారం నుండి దించేస్తారు. అందుకనే కొన్ని సార్లు ప్రజాస్వామ్యము ప్రభుత్వాలను నియమింస్తుందని, నియంత్రిస్తుందని, డిస్మిస్

చేస్తుందిని వివరిస్తారు. భారత రాజ్యాంగం ప్రకారము మన దేశంలో ఓటర్లు నిర్ణీత సమయాలలో పార్లమెంటు సభ్యులను రాష్ట్ర విధాన సభల సభ్యులను మరియు స్థానిక సంస్థల సభ్యులను ఎన్నుకొంటారు. అందు వల్ల ఈ సంస్థలను ప్రాతినిధ్య సంస్థలని పిలుస్తారు. ప్రజాప్రతినిధులు ప్రజల ఇష్టానికి అనుగుణంగా ప్రాతినిధ్యం వహించి పనిచేస్తారు.

చారిత్రకంగా పరిశీలిస్తే ప్రపంచ వ్యాప్తంగా వయోజన ఓటు హక్కు సార్వజనీన మైన చట్టంగా అమలులోని రావడానికి చాలా కాలం పట్టింది. రాజకీయ, మతాధిపతులు వలసపోయి ప్రజాస్వామ్య వ్యవస్థలు ఏర్పడ్డాయి. కానీ చాలా ప్రజాస్వామ్య దేశాలు మొదట వయోజన ఓటు హక్కును పురుషులకే పరిమితం చేశారు. బ్రిటన్ లాంటి అభివృద్ధి చెందిన రాజ్యాలలో కూడా ఆస్తి, విద్య, ఇతర అర్హతలు ఉన్న పురుషులకు మాత్రమే ఓటు హక్కు కల్పించారు. జర్మని దేశంలో 1919లొ వయోజన ఓటు హక్కు ప్రవేశ పెట్టారు. బ్రిటన్ మొదట 21 సంవత్సరాలునిండిన పురుషలకు ఓటు హక్కును , స్త్రీలకు 30 సంవత్సరాలు నిండినవారికి కల్పించి, 1928లో ఈ వివక్షత తొలగించి, స్త్రీ , పురుషులకు సమానంగా నిర్గిణ వయసు కలిగిన వారికి కల్పించారు. స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం అనే నినాదంతో ముందుకు వచ్చిన ఫ్రాన్స్ దేశంలో కూడా 1945లో ఓటు హక్కును ప్రసాదించారు. ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతికి ప్రతీకగా పేర్కొంటున్నా స్విట్జర్లాండ్‌లో 1973వరకు స్త్రీలకు ఓటు హక్కులేదు. కానీ భారతదేశంలో భారత రాజ్యాంగం రచించినపుడే స్త్రీ, పురుషులకు సమానంగా వయోజన ఓటు హక్కును కల్పించారు.

ఓటు వేయడానికి నిర్ణీత వయసు అనేది అన్ని దేశాలలో ఒకే విధంగా లేదు. జపాన్, డెన్మార్క్ దేశాలలో 25సంవత్సరాలు నిండిన వారికి, నార్వేదేశంలో 23 సంవత్సరాలకు, గ్రేట్ బ్రిటన్ , రష్యా, యు.యస్.ఎ. ,టర్కి దేశాలలో 18 సంవత్సరాలు నిండిన వారికి ఉంటుంది. స్విట్లర్లాండ్‌లో 20 సంవత్సరాలు నిండినవారువయోజన ఓటు హక్కుకు అర్హులు. భారతదేశంలో మొదట 21 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులందరికి ఓటు హక్కుండేది. 1989లో చేసిన 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటుహక్కును 21 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు.

**2. అల్ప సంఖ్యాకులకు ప్రాతినిధ్యం కల్పించే పద్ధతులను వివరింపుము ?**

జ) ప్రజాస్వామ్యంలో అధిక సంఖ్యాకులతోపాటు అల్ప సంఖ్యాకులకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వనిదే ఆ వ్యవస్థ పరిపూర్ణమైనది కాజాలదు. అది లోపభూయిష్టమై అల్ప సంఖ్యాకుల అసంతృప్తికి, అవిధేయతకు దారితీస్తుంది. కావుననే ఆధునికి ప్రజారాజ్యంలో అల్ప సంఖ్యాకులకు ప్రాతినిధ్యం ఇచ్చుటలో అనేక పద్ధతులు ఆచరణలోకి వచ్చాయి.

అల్ప సంఖ్యాక వర్గాలు భాషకు, జాతీయతకు, మాతానికి, తెగకు సంబంధించనవై ఉండవచ్చు. ముఖ్యంగా భాషా మతం, తెగకుసంబందించిన అల్ప సంఖ్యాక వర్గాలు తమ సాంస్కృతిక, సాంఘీక వ్యవస్థలను నిలబెట్టుకోవడానికి ప్రయత్నం చేస్తాయి.

**నైష్పత్తిక ప్రాతినిధ్యము :** ఈ పద్ధతి ప్రకారము శాసనసభ రాజకీయ పార్టీ సంపాదించిన స్థానాల శాతం ఆ పార్టీ సంపాదించిన ఓట్ల సంఖ్యకు నైష్పత్తికంగా ఉంటుంది. ఈ విధానంలో ఏ ఓటు వృధాకాదు. రాజ్యంలోని అన్ని వర్గాలకు వారి ఓటర్ల సంఖ్యను బట్టి శాసన సభలో ప్రాతినిధ్యం లభించవలెను. **J.S.**మిల్, లెక్కీలు ఈ రకమైన ప్రాతినిధ్యం అవసరమన్నారు. ఈ విధానాన్ని ప్రధానంగా **J.S.** మిల్ బలపరిచాడు. ఈ విధానంలో 1.పార్టీల మనుగడకు రాజకీయంగా గుర్తింపు లభిస్తుంది. 2. సభ్యుని ఎన్నక ఓట్లను బట్టిగాక " కోటా"ను బట్టి ఉంటుంది. 3. దీనికి బహు సభ్య నియోజక వర్గం అవసరము.

**నైష్పత్తిక ప్రాతినిధ్య విధానము – రెండు రకాలు :** అల్ప సంఖ్యాక వర్గ ప్రాతినిధ్యానికి సంబంధించిన నైష్పత్తిక ప్రాతినిధ్య విధానాలలో రెండు రకాలు ముఖ్యమైనవి.

1. హేర్ పద్ధతి లేక సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు పద్దతి.

2. జాబితా పద్దతి ( **List system** )

**హేర్ పద్ధతి** : ఈ పద్ధతిని గురించి 1851 వ సంవత్సరములో థామస్ హేర్ తన **"Electroral Representa-**

**tives"** అను గ్రంథములో వివరించాడు. దీనిని 1855 సంవత్సరము ఆంద్రే ( **Andre)** అనుమంత్రి డెన్మార్క్ దేశంలో ప్రథమంగా ప్రవేశపెట్టడం వలన దీనిని **Andre System** అని కూడా అంటారు.

దీనినే ఓటును బదిలి చేసే విధానమని కూడా అంటారు. కారణమేమనగా దీని ప్రకారం గెల్చిన అభ్యర్థుల మిగుల ఓట్లను, మరీ తక్కువ వచ్చిన అభ్యర్థుల ఓట్లను ఇతర అభ్యర్థులకు బదిలీచేస్తారు.

దీనిని **Preferential Vote system** అని కూడా అంటారు . ఇందులో ఓటరు తనకు ఇష్టమైన అభ్యర్థులకు వరుస క్రమంలో వారి పట్ల తనకున్న అభిమానం యొక్క గాఢత్వాన్ని బట్టి ఓట్లు వేస్తారు.

**ఎన్నిక విధానం :** ఈ విధానం ప్రకారము ప్రతి నియోజక వర్గానికి కనీసం మూడుస్థానాలు ఉండాలి. దీనికి గరిష్ట పరిమితి అంటూ ఏమీ లేదు. ఆ నియోజక వర్గంలో ఎన్నికకు నిలబడే అభ్యర్థులందరి పేర్లతో ఒక "బ్యాలెట్ పత్రము "ప్రతి ఓటరుకు ఇవ్వబడుతుంది. ఆ బ్యాలెట్ పత్రం మీద తనకు ఇష్టమైన అభ్యర్థుల పేర్లకు ఎదురుగా వారికి తాను ఇచ్చే ప్రాధన్యతను బట్టి 1,2 అను అంకెలు వేస్తారు.ఎన్ని స్థానాలు భర్తీ కావలసి ఉన్నయో అంతమంది అభ్యర్థులకు ఓటు వేయవచ్చును.

**కోటా :** ఎన్ను కొనబడటానికి అభ్యర్థికి కోటా ప్రకారం ఓట్లు రావాలి.

$$\frac{\text{మొత్తం పోలు అయిన ఓట్లు}}{\text{భర్తీ కావలసిన స్థానాలు} + 1} + 1 = \text{కోటాగా నిర్ణయించబడుతుంది.}$$

$$= \frac{1000 \text{ ఓట్లు}}{9 \text{ స్థానాలు} + 1} + 1 = 101$$

ఎన్నుకొనబడవలసిన అభ్యర్థికి కనీసం 101 ఓట్లు రావాలి. మొదటి లెక్కింపులోకోటా ఓట్లు వస్తే, అభ్యర్థి ఎన్నుకొబనబడినట్లు ప్రకటన చేస్తారు.

**ఫ్రిపరెన్షియల్ విధానము** : మొదటి ప్రాధాన్యత ప్రకారం మొదటి లెక్కింపులో ఎన్నుకోబడిన అభ్యర్థి మిగులు ఓట్లను ఆయా ఓటర్లు వెలిబుచ్చిన ప్రాధాన్యత వరుసక్రమంలో ఇతర అభ్యర్థులకు బదిలీ చేస్తారు. భర్తీ కావలసిన స్థానాలు పూర్తి అయ్యే వరకు అదనపు ఓట్లు బదిలి చేయబడుతు ఉంటాయి. గెలుపొందిన వారి మిగులు ఓట్లు మాత్రమే గాక తక్కు ఓట్లు వచ్చి గెలిచే అవకాశం లేని అభ్యర్థులకు వచ్చిన ఓట్లను గెల్చుటకు అవకాశం ఉన్న అభ్యర్థులకు వరుస క్రమంలోనే పంచుతారు. దీని ప్రకారం ఏ ఒక్క ఓటు వృధాకాదు. తన మొదటి ఓటు గెల్పు అభ్యర్థికి అవసరం లేకపోతే కనీసం రెండవ, మూడవ ప్రాధాన్యత ఓట్ల వలన అయినా ఇతర అభ్యర్థులు గెలుస్తారు.

**2. జాబితా పద్ధతి :** నైష్పత్తిక ప్రాతినధ్య పద్దతిలో జాబితా పద్ధతి రెండవది. దీని ముఖ్య లక్షణాలు.

జాబితాలకు ఓటు : ఈ పద్ధతితో ఓటర్లు ప్రత్యేకంగా అభ్యర్థులకు ఓటు వేయరు. రాజకీయ పార్టీలు ప్రకటించిన అభ్యర్థు జాబితాలకు ఓటువేస్తారు. కాబట్టి ఓటర్లు ఒక జాబితాకు ఓటువేస్తే, ఆ జాబితాలో గల అభ్యర్థులందరికి వేసినట్లే లెక్క.

కోటా నిర్ధారణ : శాసన సభ్యుని ఎన్నికకు అవసరమైన ఓట్ల సంఖ్య = $\frac{\text{పోలైన మొత్తం ఓట్ల సంఖ్య}}{\text{కోటా భర్తీ కావలసిన స్థానాలు.}}$

భిన్నాంకాల మిగులు : కోటా అంటే కనీసపు ఓట్లను పొందిన పార్టీ గెలుపొందినట్లుగా ప్రకటిస్తారు. అయితే ఏ పార్టీ. ఇతర పార్టీలకంటే ఎక్కువ మిగులు ఓట్లను భిన్నాంకంతో పొందుతుందో దాన్ని బట్టి అది అదనంగా మరో స్థానాన్ని పొందే అర్హతను పొందుతుంది.

జాబితా పద్ధతి ఎంతో సులభమైనది. ఓటరు తన ఇష్టమైన పార్టీని ఎన్నుకోవచ్చు. ప్రతినిధితో ఓటరుకు సంబంధం ఉండదు. పార్టీకి ప్రాముఖ్యం ఉంటుంది. ఈ పద్ధతి స్విట్జర్‌లాండ్ దేశంలో అమలులో ఉంది.

# లఘు ప్రశ్నలు - జవాబులు

**1. సాధారణ మెజారిటి పద్ధతి అంటే ఏమిటి ? వివరించండి .**

జ) మన దేశంలో ఇప్పుడు సాధారణ మెజారిటి పద్ధతి అమలులోఉన్నది. ఈ పద్ధతి ప్రకారము ఒక ఏక సభ్య నియోజక వర్గంలో పోటీచేస్తున్న అభ్యర్థులలో ఎవరు ఎక్కువ ఓట్లు సంపాదించుకుంటే అతడు గెలిచినట్లుగా భావించడం జరుగుతుంది. ఉదా. ఒక నియోజక వర్గం నుంచి ముగ్గురు అభ్యర్థులు **A.B.C.**లు అనేవారు పోటీ చేస్తున్నారు అని అనుకుందాము.ఆ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సభ్య 5000 ఉండి ప్రతి అభ్యర్తి సంపాదించిన ఓట్ల సంఖ్య **A** అను అభ్యర్థికి ఓట్లు -2300, **B** అను అభ్యర్థికి ఓట్లు -2200, **C** అను అభ్యర్థికి ఓట్లు -500. అయితే **A** అను అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటించడం జరుగుతుంది. అంటే మొత్తం పోలైన ఓట్లలోకనీసం సగం ఓట్లు కూడా సంపాదించని అభ్యర్తిని గెలిచినట్లు ప్రకటిస్తారు. భారతదేశం, బ్రిటన్, అమెరికా, కెనడా దేశాలో ఈ పద్ధతే అమలులో ఉన్నది.సాధారాణ మెజారిటి ప్రాతినిధ్య పద్ధతిని ఫస్ట్‌పాస్ట్ ది పోస్ట్ సిస్టమ్ అంటారు. మనదేశంలో లోక్‌సభ, రాష్ట్ర విధాన సభకు ఈ సాధారణ మెజారిటి పద్ధతినే అనుసరిస్తున్నారు.

**2. నియోజక వర్గం అనగానేమి ?**

జ) పరిపాలనా సౌకర్యం కోసం రాష్ట్రాన్ని జిల్లాలు, తాలుకాలు, లేక మండలాలుగా విభజించినట్లే ఎన్నికల నిర్వాహణలో సౌలభ్యం కోసం ఓటర్ల సంఖ్యను ప్రాతిపదికగా రాష్ట్రాన్ని ప్రాదేశికంగా విభజించడం జరుగుతుంది. ఇలా విభసించిన ప్రదేశాన్ని ఎన్నికల పరిభాషలో నియోజక వర్గం అని పిలుస్తారు.

**నియోజకవర్గాలు రెండు రకాలు 1. ఏక సభ్య నియోజకవర్గం 2. బహు సభ్య నియోజక వర్గం**

1. ఏక సభ్య నియోజక వర్గం : ఒక్కొక్క నియోజకవర్గం నుండి ఒక ప్రతినిధిని ఎన్నుకొంటారు. ఈ పద్ధతిలో నియోజక వర్గాల సంఖ్య ప్రతినిధుల సంఖ్య సమానంగా ఉంటుంది.

2. బహుసభ్య నియోజక వర్గం : దేశాన్ని ప్రతినిధుల సంఖ్యను బట్టి నియోజక వర్గాలుగా విభజిస్తారు. అనగా దేశమును తక్కువ సంఖ్యలో నియోజక వర్గాలను ఏర్పాటుచేసి ఒక్కొక్క దాని నుండి ఎక్కువమండి ప్రతినిధులను ఎన్నుకొంటారు. నియోజక వర్గం నుండి ఎంత మంది ప్రతినిధులను ఎన్నుకోవాలో, పౌరునికి అన్ని ఓట్లు ఉంటాయి.

**3. పరిమిత ఓటు పద్ధతి అనగానేమి ?**

జ) అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించటానికి ఈ పద్ధతి కొంతవరకు ఉపయోగపడుతుంది. ఈ పద్ధతి అమలుకు తప్పనిసరిగా బహు సభ్య నియోజకవర్గం అవసరమౌతుంది. ప్రతి నియోజక వర్గం కనీసం 3 కంటే తక్కువ స్థానాలుండరాదు. ఎక్కువ ఉండవచ్చు. ప్రతి ఓటరుకు నియోజక వర్గం నుంచి భర్తీ కావలసిన స్థానాల కంటే తక్కువ ఓట్లు ఇస్తారు. ఉదా. ఒక నియోజక వర్గంలో 5 స్థానాలు భర్తీ చేయవలసి ఉంటే ఓటరుకు 4 ఓట్లు ఇస్తారు. ఓటరు విచక్షణతో ప్రతి అభ్యర్థికి ఒక ఓటు చొప్పు ఓటు వేస్తాడు. 5 స్థానాలు భర్తీ కాలసి ఉండగా ఒక్కొక్క అభ్యర్థికి ఒక్క ఓటు చొప్పున నలుగురు అభ్యర్థులకు నాలుగు ఓట్లు వేస్తాడు.

**4. సంచిత ఓటు పద్ధతి అనగానేమి ?**

జ) అల్ప సంఖ్యాకులకు ప్రాతినిధ్యాన్ని కల్పించే పద్ధతిలోసంచిత ఓటు పద్ధతి కూడా ఒకటి. దీనిని ప్లంపింగ్ పద్ధతి **(Plumping System)** లేక పుష్టీకరణ పద్ధతి అని కూడా అంటారు. ఈ పద్ధతిలో కూడా బహు సభ్యనియోజకవర్గం అవసరము. ఒక నియోజక వర్గం నుంచి ఎన్ని స్థానాలను భర్తీ చేయాల్సి ఉంటే అన్ని ఓట్లు ఓటరుకు ఇస్తారు. ఓటరు తన ఇష్టం వచ్చినట్లు

ఒక అభ్యర్థికి ఒక ఓటు చొప్పున అందరూ అభ్యర్థులకు ఓటు వేయవచ్చు లేదా తన ఇష్టమైన అభ్యర్థులకు కొందరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు వేసి, ఇష్టంకాని వారికి అసలే ఓట్లు వేయకపోవచ్చు. లేదా తన మొత్తం ఓట్లను అత్యంత అభిమాన పాత్రుడైన ఒకే ఒక అభ్యర్థికి వేయవచ్చును.

**5. రెండో బ్యాలెట్ పద్ధతి అనగానేమి ?**

జ) అల్ప సంఖ్యాకులకు ప్రాతినిద్యాన్ని కల్పించే పద్ధతులలో ఇది కూడా గుర్తింపును పొందింది. ఈ విధానము కనీసం ముగ్గురు సభ్యులు ఎన్నికయ్యే నియోజకవర్గాలలో అమలు పరచవచ్చును. ఉదా**ABC** లు నిలబడినపుడు **A**.కు 10 వేలు, **B** కి 9 వేలు, **C** కి 6 వేలు వచ్చినపుడు **A** మాములుగా ఎన్నికగాడు. **BC** లకు కల్పిన ఓట్లు 15 వేటు అయ్యాయి. గాని అది అన్యాయం. అందువలన రెండు బ్యాలెట్ విధానం ప్రకారము ఓటర్లు మొదటి ఇద్దరుఅభ్యర్థులకు తమ రెండవ బ్యాలెట్‌ను ఇస్తారు. ఎవరెక్కువ సంపాదించుకుంటే అతడే గెల్చుకోవచ్చు. రెండవ బ్యాలెట్‌లో ఎక్కువ ఒట్లు తెచ్చుకోని రెండవ వాడే గెల్చుకోవచ్చు.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. ఎన్నికల సంఘం గురించి వ్రాయండి,**

జ) భారత రాజ్యాంగము 15వ విభాగంలో 324వ అధికరణ ఎన్నికల సంఘ నిర్మాణము, అధికారాలు, విధులను ప్రస్తావించింది.

ప్రస్తుతం ఎన్నికల సంఘంలో ముగ్గురు సభ్యులున్నారు. వారిలో ఒకరు ప్రధాన ఎన్నికల కమీషనర్ మిగిలిన ఒద్దరు సాధారణ కమీషనర్లు. వారిని రాష్ట్రపతి నియమిస్తాడు. వారు పదవిలో ఆరేళ్ళుగాని లేదా 65 సంవత్సరాలు వయస్సు నిండే వరకు గాని కొనసాగుతారు.

**2. ప్రధాన ఎన్నికల కమీషనర్ పాత్ర ఏమిటి ?**

జ) ప్రధాన ఎన్నికల కమీషనర్‌మొత్తం మీద ఎన్నికల కమీషనర్ల బృందానికి సమన్వయ కర్తగాను, సహాయకుడిగాను వ్యవహరిస్తాడు. ఐతే రాజ్యాంగ రీత్యా అతడికి ఎటువంటి ప్రత్యేక అధికారాలు లేవు. అయినప్పటికి పదవి సంప్రదాయాల రీత్యా ప్రధాన ఎన్నికల కమీషనర్‌కు ఎన్నికల సంఘం అధికారిక ప్రధాన ప్రకటన కర్తగా ఎంతో విశేషమైన హోదా స్థానం ఉంటుంది.

**3. ఎన్నికల రకాలు గురించి తెలపండి.**

ఎన్నికలు మూడు రకాలు అవి. 1. సాధారణ లేక సారస్వత ఎన్నికలు 2. మధ్యంతర ఎన్నికలు 3. ఉప ఎన్నికలు, ఒక నిర్ణీత కాలవ్యవధి అనంతరం ప్రాతినద్య సంస్థలకు దేశ వ్యాప్తంగానో లేక రాష్ట్ర వ్యాప్తంగానో జరిగే ఎన్నికలను సాధారణ ఎన్నికలు అంటారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా శాసన సభ పదవీ కాలం పూర్తి కాకుండానే రద్దు అయితే తిరిగి జరిపించే ఎన్నికలను మధ్యంతర ఎన్నికలు అంటారు. శాసన సభ సభ్యుడు తన సభ్యత్వానికి రాజీనామా చేసినపుడు గాని మరణించినపుడు గాని ఖాళీ అయ్యే ఆ స్థానానికి జరిగే ఎన్నికలను ఉప ఎన్నికలు అంటారు.

**4. చిహ్నములు అనగా నేమి ? వాటిని ఎవరు కేటాయిస్తారు ?**

జ) ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలకు చిహ్నము లేక గుర్తులు అవసరము. ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్ధులు ఆయాపార్టీ చిహ్నాలతో ప్రచారం చేసుకుంటారు. నిరక్షరాస్యులు ఎక్కువగా ఉన్న ప్రజాస్వామ్య దేశాలలో చిహ్నములు ఆధారంగానే అభ్యర్థులకు ఓట్లు వేయడం జరుగుతుంది. పార్టీలకు చిహ్నములను ఎన్నికల సంఘం కేటాయిస్తుంది.

**5. ఏవైన నాలుగు ఎన్నికల సంస్కరణలను వ్రాయుము.**

జ) 1. స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల్లో పోటీచేయడాన్ని అనుమతించరాదు.

2. అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థులకు ఇంటర్మీడియట్ పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయం డిగ్రీ పూర్తి చేసిన వారై వుండాలి.
3. ఎన్నికల్లో పోటచేసే అభ్యర్థులు ప్రచారానికి అయ్యే వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలి.
4. పార్టీల ఆదాయ వ్యయాలను ఆడిట్ చేయించాలి.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. సార్వజనీన వయోజన ఓటు హక్కు అంటే ఓటు హక్కును కల్గి ఉన్నవారు ఎవరు. ( ఎ )

   ఎ) వయోజనులందరూ స్త్రీలు మరియు పురుషులు (బి) పురుషులు మాత్రమే

   సి) స్త్రీలు మాత్రమే ( డి) మైనర్లు

2. ఓటు హక్కులేనివారు ఏవరు ?

   ఎ) మైనర్లు (బి) కాందిశీకులు (సి) మతిస్థిమితం లేనివారు (డి) పై వారందరూ ( డి )

3. ప్రస్తుతం భారతదేశంలో ఏ వయస్సు వారికి ఓటు హక్కు ఉన్నది. ( బి )

   ఎ) 16 (బి) 18 (సి) 21 (డి) 25

4. స్విట్జర్లాండ్ దేశంలోవయోజన ఓటు హక్కును ఎపుడు ప్రవేశపెట్టారు ( డి )

   ఎ) 1914 (బి) 1915 (సి) 1920 (డి) 1971

5. బహు సభ్య నియోజక వర్గానికి బదులుగా ఉపయోగించే మరొక పేరు అని అంటారు.

   జ) జనరల్ టిక్కెట్ పద్దతి.

6. భారతదేశంలో లోక్‌సభకు మరియు రాష్ట్ర శాసన సభలకు జరిగే ఎన్నికలు ప్రాతినిధ్య పద్ధతి ఏది ?

   జ)సార్వజనీన వయోజన ఓటు హక్కు.

7. ఏక ఓటు బదలాయింపు పద్ధతిని గురించి మొదట వివరించినది ఎవరు.

   జ) 1851 సంవత్సరంలో థామస్ హేర్.

8. బహు సభ్య నియోజకవర్గ సద్ధతి అములులో ఉన్న దేశాలు ఏవి ?

   జ) స్విట్జర్‌లాండ్, డెన్మర్క్, స్వీడెన్, ఇటలీ దేశాలు.

**ఖాళీలను పూరింపుము.**

1. ది ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్ సిస్టమ్ అంటే........................................( సాధారణ మెజారిటీ ప్రాతినిధ్య పద్ధతి)
2. బహుసభ్య నియోజకవర్గాన్ని......................అంటారు. ( రెండో బ్యాలెట్ పద్దతి)
3. భారతదేశంలో లోక్ సభ, రాష్ట్ర శాసన సభల ఎన్నికలు ఏ పద్ధతి ఆధారంగా నిర్వహిస్తారు . ( ప్రదేశికం )
4. నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఉండే పద్ధతులు....................( ఏక ఓటు బదిలి పద్దతి మరియు జాబితా పద్దతి)
5. మైనారిటి గ్రూపులకు సరిపడ ప్రాతినిధ్య పద్దతులు....................( సంచిత ఓటు పద్దతి, పరిమిత ఓటు పద్దతి)




# 18
# భారతదేశంలో ఎన్నికల పద్ధతి

భారతదేశంలో ఎన్నికల్లో పాల్గొనడం ద్వారా ప్రతి పౌరుడు ప్రభుత్వం ఏర్పాటులో భాగస్వామ్యం కల్గి ఉంటాడు. ప్రజాస్వామ్య రాజ్యాలలో ఎన్నికలు నిర్ణీత వ్యవధుల్లో జరుగుతుంటాయి. తరచు ఏవో ఒక ఎన్నికల నిర్వహణ దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉంటుంది. ఉదా:– లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, రాష్ట్ర శాసన సభలు, స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు మరియు పంచాయితీరాజ్ సంస్థలకు ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. నీకు 18 సంవత్సరాలు నిండినట్లైతే నీవు ఓటు హక్కును వినియోగించుకొని ఉంటావు. లేనిచో వచ్చే ఎన్నికల్లో నీవు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం వస్తుంది. మనదేశంలో 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ జాతి, మత, లింగ, ప్రాంత, వర్ణ, కుల వివక్ష లేకుండా సార్వజనీన వయోజన ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ప్రజలు సమర్ధవంతమైన ప్రతినిధులను ఎన్నుకుంటే ప్రజాస్వామ్యం సరిగా పనిచేసి విజయవంతమవుతుంది. ఎన్నికలు నిర్వహించడమనేది ఒక సంక్లిష్టమైన ప్రక్రియ. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా, నిష్పక్షపాతంగా నిర్వహించవలసి ఉంటుంది. పౌరులకు రాజకీయ స్వేచ్ఛ ఉన్నపుడే వారు తమ ఓటును బాధ్యతతో వినియోగిస్తారు. ఎన్నికల నిర్వహణకు నియమ నిబంధనలు, షెడ్యూల్స్‌తో కూడిన యంత్రాంగం అవసరం ఉంటుంది.

**లక్ష్యాలు (Objectives) :**

1. ఎన్నికల సంఘ నిర్మాణం, అధికారాలు, విధులు తెలుసుకుంటారు;
2. ఎన్నికల నిర్వహణలో ఉన్న వివిధ స్థాయిలను తెలుసుకుంటారు;
3. ఎన్నికల నిర్వహణలో ఉన్న లోపాలను గమనిస్తారు. ఎన్నికల సంస్కరణల అవసరాన్ని తెలుసుకుంటారు;

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

### 1. భారతదేశంలో ఎన్నికల సంఘము అధికారాలు – విధులు వ్రాయుము ?

జ) రాజ్యాంగంలోని 15వ భాగం ఎన్నికల సంఘం గురించి తెలియజేస్తుంది. ఇది రాజ్యాంగ వ్యవస్థ. పార్లమెంటుకు, రాష్ట్రాల శాసన సభలకు ఎన్నికలు నిర్వహించడంలో ప్రధానపాత్ర నిర్వహిస్తుంది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టత కొరకు ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛగా నిర్వహిచడం ఎంతో అవసరము. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికలను నిర్వహిస్తుంది. అంతేగాక ఓటరు జాబితా తయారుచేయుట, సరిదిద్దుట, మార్చుట బాధ్యతను కూడా ఎన్నికల సంఘం కలిగి ఉంది.

**నిర్మాణము** : భారత ఎన్నికల సంఘం భారత రాష్ట్రపతి చేత నియమింపబడుతుంది. ఎన్నికల సంఘంలో ఎంత మంది సభ్యులుగా ఉండాలి అనేది రాష్ట్రపతి నిర్ణయిస్తాడు. 1950 నుండి 1989వరకు భారత ఎన్నికల సంఘం ఒక్క ప్రధాన

ఎన్నికల కమీషనర్‌తోనే పని చేసింది. 1989 నుండి ఒక ప్రధాన ఎన్నికల కమీషనర్‌తోపాటు ఇద్దరు కమీషనర్‌లను నియమించడం మొదలైంది. అప్పటి నుండి ఒక ప్రధాన ఎన్నికల కమీషనర్ మరియు ఇద్దరు ఎన్నికల కమీషనర్లగా వ్యవహరిస్తారు. ఇది బహు సభ్య కమీషన్‌గా మారింది.

**పదవికాలం మరియు పదవి నుండి తొలగించే పద్ధతి**: ప్రధాన ఎన్నికల కమీషనర్, ఇద్దరు కమీషనర్‌లు వారి నియామక తేదీ నుండి ఆరేళ్ళ వరకు గాని, 65 సంవత్సరాలు వయస్సు నిండేవరకు గాని పదవిలో ఉంటారు. సాధారణ పరిస్థితుల్లో వారిని పదవి నుండి తొలగించటం సాధ్యం కాదు. పార్లమెంటు 2/3 వంతు మెజారిటి సభ్యులు ఆమోదంలో ఒక తీర్మానం ద్వారా వారిని తొలగించవలసిందిగా కోరితే రాష్ట్రపతి వారిని తొలగిస్తారు. పదవీకాలం ముగిసే ముందే సభ్యులు తమ పదవులకు రాజీనామా చేయవచ్చు .

**ఎన్నికల సంఘం అధికారాలు – విధులు :** ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న సంస్థ. దానిని ఈ క్రింది పేర్కొన్న అధికారాలు, విధులు ఉన్నాయి.

1. నియోజక వర్గాల పునర్వ్యవస్థీరణ సంఘం సూచనల ప్రకారము నియోజక వర్గాల భౌగోళిక పరిధులను ఎన్నికల సంఘం నిర్ణయిస్తుంది.
2. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాను సవరణ చేసి తాజాగా రూపొందింస్తుంది.
3. ఓటర్ల జాబితాను ప్రచురించి దానిపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యారులను విచారిస్తుంది.
4. రాష్ట్రపతి ,ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుంది.
5. పార్లమెంటు ఉభయ సభలు, రాష్ట్ర శాసన సభలు, విధాన పరిషత్ సభ్యుల ఎన్నికలు నిర్వహిస్తుంది.
6. ఎన్నికలను నిష్పక్షపాతంగా , స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలకులను, వ్యయ పరిశీలలకును నియమిస్తుంది.
7. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ల నియామకంలో రాష్ట్రపతికి సలహాలిస్తుంది.
8. ఉప ఎన్నికలు, మధ్యంతర ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది.
9. ఎన్నికల్లో పోటీ చేసే పార్టీలకు, అభ్యర్ధులకు చిహ్నాలు కేటాయిస్తుంది. ఎన్నికల సమయంలో పార్టీలు ,అభ్యర్ధులు, ప్రజలు, ఎన్నికల సిబ్బంది అనుసరించవలసిన నిమయ నిబంధనలను నిర్ణయిస్తుంది.
10. రేడియో, దూరదర్శన్‌ల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని చేసుకొనేందుకు తగినంత వ్యవధిని కేటాయిస్తుంది.
11. ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగితే వాటిపై సమగ్ర విచారణ జరుపుతుంది.
12. ఎన్నికల్లో రిగ్గింగ్, పోలింగ్ కేంద్రాల ఆక్రమణ వంటి అక్రమ చర్యలను అరికట్టేందుకు పోలీసు, పారామిలటరీ దళాల సహాయాన్ని తీసుకుంటుంది.
13. ఎన్నికల్లో పార్టీలు, అభ్యర్ధులు చేసే వ్యయ పరిమితులు నిర్ణయిస్తుంది.
14. అసాధరణ పరిస్థితుల్లో ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఎన్నికలను వాయిదావేస్తుంది.
15. రాష్ట్రపతి, గవర్నర్లకు ఎన్నికల్లో గెలచిన అభ్యర్ధుల జాబితాను సమర్పిస్తుంది.

పైన పేర్కొన్న అధికారాల విధుల నిర్వహణలో ఎన్నికల సంఘానికి సహాయపడేందుకు ఒక కార్యదర్శి,డిప్యూటి కార్యదర్శి, ప్రాంతీయ ఎన్నికల అధికారులు ఉంటారు.

**2. లోక్‌సభకాని, రాష్ట్ర విధాన సభ ఎన్నికలో అనుసరించే ఎన్నికలు ప్రక్రియను చర్చించంది.**

జ) భారతదేశంలో ఎన్నికల నిర్వహణకు చట్టాలు ఉన్నాయి. వాటిని ఆధారంగా చేసుకొని ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ క్రింది పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తారు.

**1. ఎన్నికల ప్రకటన :** ఎన్నికల సంఘం సూచనలతో లోకసభ ఎన్నికలైతే రాష్ట్రపతి, రాష్ట్ర శాసన సభల ఎన్నికలైతే గవర్నర్ ఎన్నికల నోటీఫికేషన్ జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుంది.

**2. నామినేషన్‌లు వేయడం** : ఎవరైతే ఎన్నికల్లో పోటీచేయాలనుకుంటారో ఆ అభ్యర్థిపేరు, వయస్సు, పోస్టల్ అడ్రసు ఓటరు లిస్టులో వారి సీరియల్ నెంబరును వ్రాసి నామినేషన్ సమర్పించాలి. ఈ నామినేషన్‌ను నియోజక వర్గంలో ఇద్దరు ఓటర్లు ప్రతిపాదించాలి. దీనిని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్‌తో పాటు లోక్ సభకు రు. 10,000/–లు రాష్ట్ర శాసన సభకు రు. 5,000/–లు యస్.సి. యస్.టి. అభ్యర్థులైతే రు.5,000/–లోక్ సభకు, రు. 2,500/–లు శాసన సభకు సెక్యూరిటీ డిపాజిట్ చేయాలి. పోలైన ఓట్లలో 1/6వంతు ఓట్లకంటే తక్కువ వచ్చిన అభ్యర్థులు డిపాజిట్ కోల్పోతారు.

**3. స్క్రూటిని మరియు విత్‌డ్రాయల్ :** రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించిన తర్వాత అవి నిబంధనలకు అనుగుణంగా లేని అభ్యర్థులను ఉన్నవా లేదా అని పరిశీలించడం జరుగుతుంది. నియమ నిబంధలకు అనుగుణంగా లేని అభ్యర్లు నామినేషలన్ రిటర్నింగ్ అధికారి తిరస్కరిస్తాడు. స్క్రూటిని అయిన రెండవ రోజు పోటీ చేయటానికి ఇష్టంలేని అభ్యర్థులు పోటీ నుంచి విరమించుకోవచ్చు. విత్‌డ్రాయల్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి.

**4. ఎన్నికల ప్రచారం :** ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు తమను గెలిపించమని ప్రచారం చేసుకుంటారు. ఎన్నికల్లో విజయం సాధించటానికి అభ్యర్థులు చాలా ప్రచార పద్ధతులు పాటిస్తారు. 1. బహిరంగ సభలు పెట్టడం 2) కరపత్రాలు పంపిణీ చేయడం, 3. ఇంటి ఇంటికి తిరిగా ప్రచారము చేయడం 4. రేడియో, దూరదర్శన్‌లలోవివిధ పార్టీల నాయకుల ప్రసంగాలను ప్రసారం చేయడం మొదలగునవి.

**5. ప్రవర్తనా నియమావళి :** ఎన్నికల సంఘంచే రూపొందించబడిన ప్రవర్తనా నియమావళిని ప్రచార సమయంలో ప్రతి అభ్యర్థి గౌరవించాలి. ఎన్నికల సంఘం, ఎన్నికల సమయాన్ని షెడ్యూలు ప్రకటించిన రోజు నుండే ఈ ప్రవర్తనా నియామావళిని పాటించడం మొదలవుతుంది.

**6. ప్రచారానికి ఖర్చును స్క్రూటిని చేయడం :** వివిధ రాజకీయ పార్టీలు, పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార సమయంలో డబ్బు ఖర్చు పెడతారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల ప్రచారానికి ఎంత డబ్బు ఖర్చు పెట్టాలి అనేది ఎన్నికల సంఘం నిర్ణయిస్తుంది. దీనికి లోబడి మాత్రమే పార్టీలు , అభ్యర్థులు ఖర్చు పెట్టాలి. ఈ విధంగా పెట్టేరా లేదా అని ఎన్నికల సంఘం పరిశీలిస్తుంది. ఒకవేళ అభ్యర్థి, పరిమితికి మించి ఖర్చు పెట్టినట్లయితే అతనిపై క్రమశిక్షణా చర్య ఎన్నికల సంఘం తీసుకుంటుంది.

**7. ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల ప్రకటన :** ప్రతి నియోజక వర్గంలో ఎన్నికలు నిర్వహించడానికి పోలింగ్ బూతులను ఏర్పాటు చేస్తారు. ప్రతి పోలింగ్ బూతుకు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్ అతనికి సహాయంగా ముగ్గురు లేదా నలుగురు పోలింగ్ ఆఫీసర్లు ఉంటారు. ప్రతి ఓటరు పోలింగ్ బూతులో ఏర్పాటు చేసిన కంపార్ట్‌మెంటులో రహస్యంగా ఓటువేస్తాడు. దీనినే రహస్య బ్యాలెట్ అంటారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత ఆ బాక్స్‌లను పోలింగ్ ఎజంట్ల సమక్షంలో సీలు చేస్తారు.

**8. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు EVMS :** భారతదేశంలో స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడానికి

ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు ఉపయోగిస్తుంది. ప్రతి మిషన్‌లో ఆ నియోజక వర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు, దానికి ఎదురుగా వారికి కేటాయించిన గుర్తు ఉంటుంది **EVMS** లో ఓటరు తన ఇష్టమైన అభ్యర్థి ( పార్టీ) ఎదురుగా బటన్ వత్తాలి. **EVM** లు ఉపయోగించినపుడు కౌంటింగ్ చాలా సులభమవుతుంది. 2004,2009 సాధారణ ఎన్నికలలో **EVM** లను ఉపయోగించారు.**EVM** లను భారీ భద్రతలో కౌంటింగ్ సెంటర్‌లకు చేరుస్తారు. రిటర్నింగ్ అధికారి పోటీచేసిన అభ్యర్థులు వారి ఏజంట్‌ల సమక్షంలో కౌంటింగ్ జరుగుతుంది. కౌంటింగ్ పూర్తి అయినాక రిటర్నింగ్ అధికారి గెలిచిన అభ్యర్థి పేరు ప్రకటిస్తారు.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. ఎన్నికల పద్ధతిలో లోపాలు తెల్పుము.**

జ) భారతదేశంలో నిర్వహించే ఎన్నికల పట్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తునే ఉన్నాయి. అయినప్పటికి కొన్ని బలహీనతలు చోటుచేసుకుంటున్నాయి. వాటిలో కొన్ని లోపాలు.

**1. డబ్బు ( అర్ధబలము)** : ఎన్నికల సమయంలో లెక్కకు రాని డబ్బు ఖర్చు పెడతారు. రాజకీయ పార్టీలు, కంపెనీలు మరియు వాణిజ్య సంస్థల నుంచి చందాలు వసూలు చేసి ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. రిగ్గింగ్‌కు పాల్పడటం, దొంగ ఓట్లు వేయటం, మద్యాన్ని పంచడం లాంటి అవినీతికరమైన వాటికి పాల్పడుతున్నారు.

**2. అంగబలం :** ఎన్నికలలో నేర చరిత్రగలవారు అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. వారి గెలవడానికి నేరాలకు పాల్పడుతున్నారు. దానితో పోలింగ్ సమయంలో హింస పెరుగుతుంది.

**3. కులం మరియు మతం :** కులపరంగా మతపరంగా ఎక్కువమంది ఓట్లు సంపాదించే వాళ్ళను రాజకీయు పార్టీలు అభ్యర్థులుగా నిలబెడతారు. ఓటర్లు కూడా కుల మతాలను దృష్టిలో పెట్టుకొని ఓట్లు వేస్తున్నారు.

**4. ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం:** అధికారంలో రాజకీయ పార్టీలు ఎన్నికలు ప్రచారంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎన్నికలలో హింస, బూతు క్యాప్చరింగ్, రిగ్గింగ్ , బోగస్ ఓట్లు, బ్యాలెట్ బాక్స్‌లను పాడుచేయటం లాంటిచర్యలు వల్ల ప్రజలు ఎన్నికల పట్ల విశ్వాసం కోల్పోతున్నారు.

**2. ఎన్నికల సంస్కరణలను తెల్పుము ?**

జ) ఎన్నికల సంస్కరణలు : ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంబంధమైన పద్ధతిలో నమ్మకం కల్పించడానికి చాలా కమిటీలు ఎన్నికల సంస్కరణలను సూచించారు. ఎన్నికల సంస్కరణలు తేవడానికి తార్కొండే కమిటి, గోస్వామి కమిటీని నియమించడం జరిగింది. ఈ రెండు కమిటీల ఇచ్చిన సూచనలను కొన్నింటిని అమలు చేయడం జరుగుచున్నది.

1. ఓటు వేయడానికి గల అర్హత వయస్సును 21 సంవత్సరాల నుండి 18సంవత్సరాలకు తగ్గించారు. దీనివల్ల చాలామంది యువత ఎన్నికలలో పాల్గొనే అవకాశం లభించింది.
2. పోటీచేసే అభ్యర్థులు చేయవలసిన సెక్యూరిటి డిపాజిట్‌ను పెంచడం వల్ల కావాలని పోటీచేసే అల్లరి, చిల్లర అభ్యర్థుల సంఖ్య తగ్గుతుంది.
3. ఓటరు గుర్తింపు కార్డులను ప్రవేశపెట్టడం వల్ల బోగసు ఓట్లను తగ్గించగల్గుతున్నారు.
4. **EVM** వాడటం వల్ల చాలా వరకు బోగసు ఓట్లను రిగ్గింగ్‌ను తగ్గించవచ్చు.
5. పోలైన ఓట్లు సంఖ్యను, లెక్కపెట్టిన మొత్తం ఓట్లకు మధ్య తేడా వస్తే ఎన్నికల సంఘం ఆ ఎన్నిక రద్దుచేసి మళ్ళీ

ఆ పోలింగ్ బూత్‌లో పోలిగ్ నిర్వహిస్తుంది.

భారతదేశంలో స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు విజయవంతంగా నిర్వహిస్తున్నప్పటికి, ఇంకా మరిన్ని ఎన్నికల సంస్కరణలు తేవలసిన అవసరం ఉంది. అప్పుడే ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా గౌరవం లభిస్తుంది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. ఎన్నికల సంఘం నిర్మాణము.**

జ) భారత ఎన్నికల సంఘం భారత రాష్ట్రపతి చేత నియమింపబడుతుంది. రాజ్యాంగంలోని 15వ భాగంలో 324 అధికరన ఎన్నికల సంఘ నిర్మాణం, అధికారులు, విధులు గురించి పేర్కొంది. ప్రస్తుతం ఎన్నికల సంఘంలో ముగ్గురు సభ్యులున్నారు. వారిని రాష్ట్రపతి నియమిస్తాడు. ప్రధాన ఎన్నికల కమీషనర్, ఇద్దరుకమీషనర్‌లు వారి నియామక తేది నుండి ఆరేళ్ళవరకు గాని, 65 సంవత్సరాలు వయస్సు నిండేవరకు గాని పదవిలో ఉంటారు.పార్లమెంట్ 2/3 వంతు మెజారిటి తీర్మానం రాష్ట్రపతి వారిని తొలగిస్తాడు.

**2. ఎన్నికల సంఘ విధులేవి ?**

జ) 1. నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ సంఘం సూచనల ప్రకారం నియోజకవర్గాల పరిధిలను నిర్ణయిస్తుంది.
2. ఎన్నికల ముందు ఓటర్ల జాబితాను సవరణ చేసి తాజాగా రూపొందింస్తుంది.
3. పార్లమెంటు ఉభయసభలు, రాష్ట్ర శాసనసభలు, విధాన పరిషత్ సభ్యుల ఎన్నికలు నిర్వహిస్తుంది.
4. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుంది.
5. ఉప ఎన్నికలు, మధ్యంతర ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది.

**3. నియోజక వర్గాల పున:వ్యవస్థీకరణ అనగానేమి ?**

జ) నియోజకవర్గగం అంటే ఒక అభ్యర్తి పోటీ చేసే భౌగోళిక ప్రదేశం, నియోజకవర్గాల పురరీవ్యవస్దీకరణ , సంఘ సిఫారసుల మేరక ఎన్నికల సంఘం నియోజక వర్గాల భౌగోళిక పరిమితులను నిర్ణయిస్తుంది. నియోజకవర్గ పునరీవ్యవస్దీకరణ సంఘంలో ఐదుగురు సుప్రీం కోర్టు జడ్జీలు ( పదవిలో ఉన్నవారుగాని, పది విరమణ చేసిన వారుగాని) సభ్యులుగా ఉంటారు. ఈ సంఘానికి కేంద్ర,రాష్ట్ర, జిల్లా స్దాయిలో కావలసిన సచివాలయ సహయం అంతా ఎన్నికల సంఘమే చూస్తుంది. ఈ సంఘాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఏర్పాటు చేస్తుంది.

**4. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు(.EVM) గురించి తెల్పుము.**

జ) భారతదేశంలో స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు ఉపయోగిస్తుంది. ప్రతి మిషన్‌లో ఆ నియోజవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు, దానికి ఎదురుగా వారకి కేటాయించబడిన గుర్తు ఉంటుంది. **EVM** లో ఓటరు తన ఇష్టమైన అభ్యర్ధి ( పార్టీ) ఎదురుగా బటన్ వత్తాలి **EVM**ఉపయోగించినపుడు కౌంటింగ్ చాలా సులభమౌతుది. 2004,2009 సాధరణ ఎన్నికల్లో **EVM**.అను ఉపయోగించారు.

**5. ఎన్నికల సంస్కరణలు వివరింపుము.**

జ) 1. ఓటు వేయడానికి గల అర్హత వయసు 21 సం. నుండి 18 సం.లకు తగ్గించారు.
2. పోటీ చేసే అభ్యర్థుల సెక్యూరిటి డిపాజిట్‌ను పెంచారు.
3. ఓటరుగుర్తింపు కార్డులను ప్రవేశ పెడుతున్నారు.
4. **EVM** లను వాడటం వల్ల బోగస్ ఓట్లను, రిగ్గింగ్‌ను తగ్గించవచ్చు, మొదలగు సంస్కరణలను అనేక కమీటిలు సిఫార్సుల మేరకు రూపొందిస్తున్నారు.

**6. భారతదేశంలో ఎన్నికల పద్ధతిలో ఉన్న 4 లోపాలు ఏవి ?**

జ) 1. అంగబలం (2) ఆర్థిక బలం (3)కులం మరియు మతం (4) ప్రభుత్వయంత్రాంగ దుర్వినియోగం

**7. భారతదేశంలో అమలులోకి తెచ్చిన ఎన్నికల సంస్కరణలె ఏవి ?**

జ) 1. ఓటరు వయోపరిమితి తగ్గించడం.

2. సెక్యూరిటి డిపాజిట్ పెంచడం.

3. ఓటరు గుర్తింపు కార్డులు ప్రవేశ పెట్టడం

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. స్వేచ్ఛగా నిజాయితీగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎవరిది.

ఎ) సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (బి) ప్రధాన ఎన్నికల కమీషనర్

సి) రాష్ట్రపతి (డి) కంట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్

2. ప్రధాన ఎన్నికల అధికారిని ఎవరు నియమిస్తారు.

ఎ) సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (బి) భారత రాష్ట్రపతి (సి) న్యాయశాఖ మంత్రి (డి) ప్రధానమంత్రి

3. ప్రధాన ఎన్నికల అధికారి ఎన్ని సంవత్సరాలు పదవిలో ఉంటారు. ( )

ఎ) 6 సంవత్సరాలు లేక 65 సంవత్సరాలు వరకు.

**ఈ క్రింది వాటిని పూరింపుము.**

4. ప్రధాన ఎన్నికల అధికారిని తొలగించే పద్ధతి..........................పద్ధతిని పోలి వున్నది. ( )

ఎ) లోక్‌సభ స్పీకరును తొలగించే పద్ధతి (బి) సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే పద్ధతి.

5. ఓటర్‌కు తప్పనిసరిగా ఉండాల్సిన అర్హత.......................... ( )

ఎ) 21 సం.లు (బి) భారతీయ పౌరుడూ ఉండాలి (సి) పదవతరగతిపాపై వుండాలి

6. మధ్యంతర ఎన్నికలంటే............

ఎ) సంవత్సరంలో మధ్యలో వచ్చే ఎన్నికలు (బి) షెడ్యూల్ ప్రకారం జరిగే ఎన్నికలు

సి) ప్రభుత్వం మధ్యలోనే విశ్వాసాన్ని కోల్పోవట వల్ల లోక్ సభ రద్దవుతుంది. అప్పుడు జరిగే ఎన్నిక.

7. భారతీయ జనతా పార్టీ ఎన్నికల చిహ్నం................ ( కమలం)

భారత జాతీయ కాంగ్రెస్ ఎన్నికల చిహ్నం............ ( హస్తం )

1. ఎన్నికల ప్రకటన (.....................) అధికారికంగా జారీచేసిది ఎవరు ? ( )

ఎ) ఎన్నికల సంఘం (బి) రిటర్నింగ్ అధికారి (సి) రాష్ట్రపతి

2. ఎన్నికల ప్రకటన విడుదల అయ్యాక ఎన్ని రోజులలోపు నామినేషన్ వెయ్యాలి. ( )

ఎ) 7 రోజులు (బి) 20 రోజులు (సి) ఒక నెల

3. నామినేషన్ పత్రాలను ఎంతమంది ఓటర్లు ప్రతిపాదించాలి ( )

ఎ) ఇద్దరు ఓటర్లు (బి) ముగ్గురు ఓటర్లు (సి) నలుగురు ఓటర్లు

4. ఎన్నికలు ప్రచారం పోలింగ్‌కు ఎన్నిగంటల ముందు ఆపివేయాలి ( )

ఎ) 12 గంటలు (బి) 24 గంటలు (సి) 48 గంటలు

5. పోలింగ్ బూతు అధికారి ఎవరు ( )

ఎ) రిటర్నింగ్ అధికారి (బి) ప్రిసైడింగ్ అధికారి (సి) పోలింగ్ అధికారి

# 19

# రాజకీయ పార్టీలు

ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు తప్పనిసరి, అనివార్యం. ప్రజలను చైతన్యవంతులను చేయడానికి, ప్రజా ప్రతినిధులను వారు ఎంపిక చేసుకోవడంలో సహాయ పడడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రత్యామ్నాయాలను చర్చించడానికి ప్రజల ఇబ్బందులను, వారికి జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి రాజకీయ పక్షాలు ముఖ్య సాధనాలు. మరో మాటలో చెప్పాలంటే రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటివి.

**లక్ష్యాలు (Objectives):**

1. రాజకీయ పార్టీ ప్రాముఖ్యతను గుర్తిస్తారు;
2. రాజకీయ పార్టీల రకాలను, వాటి పాత్రను తెలుసుకుంటారు;
3. జాతీయ పార్టీలకు, ప్రాంతీయ పార్టీలకు మధ్య భేదాలను గుర్తిస్తారు;
4. ముఖ్యమైన జాతీయపార్టీల, లక్ష్యాలు, ఆదర్శాలు, ఉద్దేశాలు తెలుసుకుంటారు;
5. భారతదేశంలో ప్రజాస్వామ్య సుస్థిరతను రాజకీయ పార్టీలు పాత్ర చాలా అవసరం అనే అంశాన్ని అర్ధం చేసుకుంటారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. భారతదేశంలో రాజకీయ పార్టీల ఆవిర్భావం వివరింపుము ?**

జ) భారతదేశంలో రాజకీయ పార్టీలు జాతీయోద్యమకాలంలో అవతరించాయి. 1885వ సంవత్సరంలో ఆరంభమైన భారతజాతీయ కాంగ్రెస్ భారతదేశంలో అవతరించిన మొదటి రాజకీయ పార్టీ. తర్వాత ముస్లింలీగ్ (1906) హిందు మహాసభ (1916) స్వరాజ్ పార్టీ (1922) భారత కమ్యూనిస్ట్ పార్టీ (1925) కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ (1934) మొదలైన పార్టీలు స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో స్థాపితమయ్యాయి.

ఇతర రాజకీయ పార్టీలు చాలా వరకు స్వాతంత్ర్యం వచ్చాక ఏర్పడినవే. భారతీయ జనసంఘ్ (1951) రిపబ్లికన్ పార్టీ (1957) స్వతంత్రపార్టీ (1959) మొదలైన పార్టీలు ప్రధాన రాజకీయ అంశాలపై భారత జాతీయ కాంగ్రెస్‌తో విభేదాల ఫలితంగా ఏర్పడ్డాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక రాజకీయ పార్టీ పద్దతిలో వివిధ దశలు చోటు చేసుకున్నాయి. మొదటి దశలో ఒకే పార్టీ అధిక్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉండేది. రెండో దశలో (1967–1975) భారతదేశం రాజకీయాలలో బహుళపార్టీ పద్దతి మొదలైంది.

1977 లోకసభకు సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయి జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. 1980లో జరిగిన సాధారణ ఎన్నికలలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 1989 వరకు కాంగ్రెస్ పార్టీ

కేంద్రంలో అధికారంలో ఉంది. 1989 ఎన్నికల్లో బి.జె.పి. లెఫ్ట్ ఫ్రంట్‌లతో కలిపి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. మళ్ళీ 1991లో ఎన్నికలు జరిగినపుడు కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1996 ఎన్నికల్లో B.J.P. Single larget party గా ఏర్పడింది. ఇతర పార్టీల సపోర్టుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికి ఆ ప్రభుత్వం ఎక్కువ రోజులు నిలువలేదు. 1999లో నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ( NDA ) అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వం కూడా బహుళ పార్టీలతో కలిపి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2004లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ Single largerst party గా ఏర్పడింది. ఇతర భావసారూప్యం ఉన్న పార్టీలతో పొత్తు పెట్టుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2009లో జరిగిన ఎన్నికల్లో కూడా కాంగ్రేస్ పార్టీ, భావ సారూప్యంగల పార్టీలతో పొత్తు పెట్టుకొని యునైటెడ్, ప్రొగ్రెసివ్ అలయెన్స్ (UPA ) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాలే ఇప్పటివరకు పనిచేస్తున్నాయి.

**2. భారతదేశంలో ప్రధానమైన జాతీయ పార్టీలపై వ్యాసం వ్రాయుము.**

జ) భారతదేశంలో రాజకీయ పార్టీలను 1. అఖిల భారత (జాతీయ) పార్టీలు 2) ప్రాంతీయ పార్టీలు అని రెండు దశలుగా వర్గీకరించవచ్చు. దేశంలోని నాలుగు లేక అంతకు మించిన రాష్ట్రాలలో జరిగే ఎన్నికలలో పాల్గొని పోలైన ఓట్లలో 6% ఓటు పొందిన పార్టీలను అఖిల భారత పార్టీలుగా పిలుస్తారు. ఏదో ఒక రాష్ట్ర అసెంబ్లి ఎన్నికల్లో పాల్గోని రెండు అసెంబ్లీ స్థానాలుగాని, మొత్తం పోలైన ఓట్లలో 6 % ఓట్లను గాని పొందిన పార్టీలను ప్రాంతీయ పార్టీలు అంటారు. 2006 సంవత్సరంలో ఎన్నికల సంఘంచేత గుర్తించబడిన రాజకీయ పార్టీలు 1) భారత జాతీయ కాంగ్రేస్ 2) భారతీయ జనతాపార్టీ 3) భారత కమ్యూనిస్టు పార్టీ 4) భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్కిస్ట్) 5. బహుజన సమాజ్ పార్టీ 6)నేషనల్ కాంగ్రెస్ పార్టీ.

**ప్రాంతీయ పార్టీలు :** భారత రాజకీయ వ్యవస్థలో ప్రాంతీయు పార్టీలకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. అవి మన దేశంలో అనేక రాష్ట్రాలలో తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ప్రధానంగా అవి రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణకు కృషిచేస్తాయి. ముఖ్యమైన ప్రాంతీయు పార్టీలు 1A.I. ADMK . 2) DMK తమిళనాడులో, తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్‌లో, అకాళిదళ్ పంజాబ్‌లో, నేషనల్ కాన్పరెన్స్ జమ్ము కాశ్మీర్‌లో, జార్ఖండ్ ముక్తి మోర్చా జార్ఖండ్‌లో, అసోంగణపరిషత్ అస్సాంలో, శివసేన మహారాష్ట్రలో ఉన్నాయి.

**జాతీయ పార్టీలు :**

**1. భారత జాతీయ కాంగ్రెస్ :** మన దేశంలో సుదీర్ఘ చరిత్ర కలిగి, స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి పనిచేస్తున్న పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ . దీనిని. AO హ్యూమ్ అనే రిటైర్డ్ బ్రిటీష్ అధికారి 1885 డిసెంబరు 28న బొంబాయిలో స్థాపించాడు. దీని మొట్టమొదటి అధ్యక్షుడు ఉమేష్ చంద్ర బెనర్జి. భారతదేశంలో బ్రిటీష్ ప్రభుత్వానికి సామాజిక, సాంస్కృతికి, ఆర్థిక అంశాల్లో సలహాలిచ్చేందుకు పాలనలో లోపాలను తెలియజేసేందుకు ఇది ఏర్పడింది.

భారత దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత కాంగ్రేస్ సంస్థను రద్దు చేయమని గాంధి సలహా ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ భారత పౌరుల సేవా సమితిగా రూపొందాలని ఆయన అభిప్రాయము.కాని అది ఒక రాజకీయు పార్టీగా రూపుదాల్చింది. కాంగ్రెస్ పార్టీ తన విధానాలను మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అనుసరిస్తూ వచ్చింది. అయితే లౌకిక వాదం, దేశ ఆర్థికాభివృద్ధి. అలీన విధానం సూత్రాలను నేటికి కట్టుబడి ఉన్నది.

**2. భారతీయ జనతా పార్టీ :** మనదేశంలోని అఖిల భారత పార్టీలలో భారతీయ జనతా పార్టీ ఒకటి. ఈ పార్టీ 1980 ఎప్రియల్ 6వ తేదిన స్థాపితమయ్యింది. అంతకు పూర్వం ఈ పార్టీని భారతీయ జన సంఘ్ అనే పేరుతో శ్యామ్ ప్రసాద్

ముఖర్జీ1951 అక్టోబరు 21వ తేదీన ప్రారంభించారు. దీనదయాళ్ ఉపాధ్యాం, అటల్ బిహారీ వాజ్‌పాయ్, లాల్‌క్రిష్ణ, అద్వాని, మురళి మనోహర్‌జోషి, వెంకయ్య నాయుడు వంటి రాజకీయ నాయకులు ఈ పార్టీకి అధ్యక్షులుగా వ్యవహరించారు. 8వ లోక్ సభలో ఈ పార్టీ సభ్యులు సంఖ్య రెండుకాగా 13వ లోక్ సభలో 182కి పెరిగింది. ఈ పార్టీ నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ (NDA ) ప్రధాన భాగస్వామిగా ఉండి, కేంద్రంతో ప్రభుత్వాన్ని ఏర్పరచింది. 14వ లోక్ సభలో 138 స్థానాలు గెలిచి ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ వచ్చినది. 15వ లోక్ సభలో 116 స్థానాలు గెలుచుకుంది.

**3. భారత కమ్యూనిష్టు పార్టీ** ( CPI. ) మనదేశంలో రెండో అతి ప్రాచీన జాతీయ పార్టీయే భారత కమ్యూనిస్ట్ పార్టీ. N.M..రాయ్. S.A. డాంగే మొదలగు నాయకులు ఈ పార్టీని 1925న స్థాపించారు. 1967–59 మధ్యకాలంలో ఈ పార్టీ కేరళలో E.M.S.నంబూద్రిపాద్ నాయకత్వంలో తొలి కాంగ్రేసేతర ప్రభుత్వాన్ని ఏర్పరచింది. 1964లో భారత –చైనా సంబంధాలు, భారత –రష్యా సంబంధాలు, భారత జాతీయ కాంగ్రెస్ పట్ల అనసరించవలసిన వ్యూహం అనే మూడు ప్రధాన అంశాలపై నాయకులలో అభిప్రాయ భేదాలు ఏర్పడి. ఈ పార్టీ చీలిపోయింది. కేంద్రంలోని నేషనల్ ఫ్రంట్ ( 1989–90) ప్రభుత్వానికి ఈ పార్టీ వెలుపలనుంచి మద్దతు ఇచ్చింది. కేరళ, పశ్చిమ బెంగాల్, బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఈ పార్టీకి గణనీయమైన మద్దతు ఉంది. 14వ లోక్ సభలో 10 స్థానాలు, 15వ లోక్ సభలో 4 స్థానాలు గెలిచింది.

**4. భారత కమ్యూనిస్ట్ పార్టీ ( మార్కిస్టు):** భారత కమ్యూనిష్ట్ పార్టీలో ఏర్పడిన చీలిక ఫలితంగా ఈ పార్టీ 1964 జూలైలో స్థాపితమైనది. పి. సుందరయ్య, జ్యోతిబసు. E.M.S.నంబూద్రి పాద్, రణదిలే, హరికిషన్ సింగ్ సుర్జీత్ మొదలగునవి వామపక్షనాయకులు ఈ పార్టీ స్థాపకులలో ప్రముఖులు. మావోసెటుంగ్ ఆధ్వర్యంలోని చైనా కమ్యూనిష్టు పార్టీతో సంబంధాలు కొనసాగించేందుకు ఈ పార్టీ నాయకులు సముఖత వ్యక్తం చేశారు. ఈ పార్టీ స్థానాలు 14వ లోక్ సభలో 43కి పెరిగాయి. పశ్చిమ బెంగాల్, త్రిపుర, కేరళలో ఈ పార్టీకి చెప్పుకోదగ్గ మద్దతు ఉంది. ఈ పార్టీ ప్రముఖ నాయకులు సోమనాధ్ చటర్జి 14వ లోకసభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 15వ లోక్‌సభలో ఈ పార్టీ 16స్థానాలు గెలుచుకుంది.

**5. బహుజన సమాజ్ పార్టీ :** మనదేశంలోని ప్రముఖ పార్టీలలో బహుజన సమాజ్ పార్టీ ఒకటి. 1996లో జాతీయ పార్టీ హోదాను సంపాదించింది. దీన్ని కాన్షీరామ్ 1984లో స్థాపించారు. అణగారిన వర్గాల ప్రజల ప్రయోజనాల పరిరక్షణయే ఈ పార్టీ ప్రధాన ఆశయము. ఉత్తర ప్రదేశ్‌లో మాయావతి నాయకత్వాన ఈ పార్టీ 3 సార్లు అధికారంలో వచ్చింది. అ4వ లోక్‌సభలో ఈ పార్టీ 19 స్థానాలను గెలుచుకుంది. 15వ లోక్‌సభలో ఈ పార్టీ స్థానాలు గెలుచుకుంది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. రాజకీయ పార్టీల లక్షణాలేవి ?**

**జ)** రాజకీయ పార్టీ ఒక మానవ సముదాయము. కొన్ని రాజకీయ సిద్ధాంతాల ప్రాదిపదికలపై అందరి అంగీకారంతో జాతి ప్రయోజనాల కోసం సమైక్య కృషిని కొనసాగించే జన సముదాయం రాజకీయ పార్టీ అంటారు. రాజకీయ పార్టీని ఈ విధంగా నిర్వచించవచ్చు. అది పౌర సముదాయంతో కూడిన ఒక వ్యవస్థ. ఒకే విధమైన రాజకీయ భావాలు ఉండి, అది సంఘటితంగా ప్రభుత్వాన్ని నియంత్రించేందుకు ప్రయత్నిస్తుంది. ఏ రాజకీయ పార్టీ అయితే ప్రభుత్వాన్ని నడిపిస్తుందో ఆ రాజకీ పార్టీని అధికార పార్టీ అంటారు. ఒకటి కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే దాన్ని సంకీర్ణ ప్రభుత్వం అంటారు. ప్రతిపక్షంలో కూర్చొని నిర్మాణాత్మక విమర్శలు చేసే రాజకీయ పార్టీని ప్రతిపక్ష పార్టీలంటారు.

రాజకీయ పార్టీ – లక్షణాలు : రాజకీయ పార్టీలు ఈ క్రింది లక్షణాలు కలిగి ఉండాలి. అవి.

1. లాంచన ప్రాయంగా సభ్యత్వం కలిగిన వ్యవస్థీకృతమైన ప్రజాసమూహమై ఉండాలి.
2. రాజకీయు పార్టీలు తమ పార్టీ విధానాలను, కార్యక్రమాలను పార్టీ ప్రణాళికలో తెలియజేయాలి.
3. ఒక రాజకీయ పార్టీలోని సభ్యులు, ఆ రాజకీయ పార్టీ సిద్ధాంతాలతో, విధానాలతో ఏకీభవించాలి.
4. ప్రజాస్వామ్య పద్ధతిలో అధికారంలోకి రావాలను కోవాలి.
5. పార్టీలోని సభ్యులందరూ ఒప్పుకొనే విధంగా నాయకత్వం ఉండాలి.
6. ప్రభుత్వ విధానాలను తెలిపే విధంగా రాజకీయ పార్టీల విధానాలుండాలి.

**2. భారత జాతీయ కాంగ్రెస్‌ను గురించి వివరించండి?**

**జ):** మన దేశంలో సుదీర్గ చరిత్ర కలిగి, స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి పనిచేస్తున్న పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ . దీనిని. AO హ్యూమ్ అనే రిటైర్డ్ బ్రిటీష్ అధికారి 1885 డిసెంబరు 28న బొంబాయిలో స్థాపించాడు. దీని మొట్టమొదటి అధ్యక్షుడు ఉమేష్ చంద్ర బెనర్జి. భారతదేశంలో బ్రిటీష్ ప్రభుత్వానికి సామాజిక, సాంస్కృతికి, ఆర్ధిక అంశాల్లో సలహలిచ్చేందుకు పాలనలో లోపాలను తెలియజేసేందుకు ఇది ఏర్పడింది.

భారత దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత కాంగ్రేస్ సంస్థను రద్దు చేయమని గాంధి సలహా ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ భారత పౌరుల సేవా సమితిగా రూపొందాలని ఆయన అభిప్రాయము.కాని అది ఒక రాజకీయు పార్టీగా రూపుదాల్చింది. కాంగ్రెస్ పార్టీ తన విధానాలను మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అనుసరిస్తూ వచ్చింది. అయితే లౌకిక వాదం, దేశ ఆర్ధికాభివృద్ధి. అలీన విధానం సూత్రాలను నేటికి కట్టుబడి ఉన్నది.

**3. భారత కమ్యూనిస్ట్ పార్టీ ( మార్కిస్టు) గురించి వివరించండి.**

భారత కమ్యూనిష్ట్ పార్టీలో ఏర్పడిన చీలిక ఫలితంగా ఈ పార్టీ 1964 జూలైలో స్థాపితమైనది. పి. సుందరయ్య, జ్యోతిబసు. E.M.S.నంబూద్రి పాద్, రణదివే, హరికిషన్ సింగ్ సుర్జీత్ మొదలగునవి వామపక్షనాయకులు ఈ పార్టీ స్థాపకులలో ప్రముఖులు. మావోసెటుంగ్ ఆధ్వర్యంలోని చైనా కమ్యూనిష్టు పార్టీతో సంబంధాలు కొనసాగించేందుకు ఈ పార్టీ నాయకులు సముఖత వ్యక్తం చేశారు. ఈ పార్టీ స్థానాలు 14వ లోక్ సభలో 43కి పెరిగాయి. పశ్చిమ బెంగాల్, త్రిపుర, కేరళలో ఈ పార్టీకి చెప్పుకోదగ్గ మద్దతు ఉంది. ఈ పార్టీ ప్రముఖ నాయకులు సోమనాధ్ చటర్జి 14వ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 15వ లోక్‌సభలో ఈ పార్టీ 16స్థానాలు గెలుచుకుంది.

**4. భారతీయ జనతా పార్టీ గురించి వివరించండి ?**

**జ)** మనదేశంలోని అఖిల భారత పార్టీలలో భారతీయ జనతా పార్టీ ఒకటి. ఈ పార్టీ 1980 ఎప్రియల్ 6వ తేదిన స్థాపితమయ్యింది. అంతకు పూర్వం ఈ పార్టీని భారతీయ జన సంఘ్ అనే పేరుతో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ1951 అక్టోబరు 21వ తేదీన ప్రారంభించారు. దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహరీ వాజ్‌పాయ్, లాల్‌క్రిష్ణ, అద్వాని, మురళి మనోహర్‌జోషి, వెంకయ్య నాయుడు వంటి రాజకీయ నాయకులు ఈ పార్టీకి అధ్యక్షులుగా వ్యవహరించారు. 8వ లోక్ సభలో ఈ పార్టీ సభ్యులు సంఖ్య రెండుకాగా 13వ లోక్ సభలో 182కి పెరిగింది. ఈ పార్టీ నేషనల్ డెమక్రటవక్ అలయెన్స్ ( NDA ) ప్రధాన భాగస్వామికి ఉండి, కేంద్రంతో ప్రభుత్వాన్ని ఏర్పరచింది. 14వ లోక్ సభలో 138 స్థానాలు గెలిచి ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ వచ్చినది. 15వ లోక్ సభలో 116 స్థానాలు గెలుచుకుంది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. రాజకీయ పార్టీ అంటే ఏమిటి ?**

జ) జాతీయ ప్రయోజనాల నిమిత్తం కొన్ని ముఖ్య సూత్రాలకు కట్టుబడి, కొందరు వ్యక్తులు ఏక జట్టుగా వ్యవహరిస్తే ఆ వ్యక్తుల సమూహాన్ని రాజకీయ పార్టీ అంటారు – ఎడ్మండ్ బర్క్.

**2. అఖిల భారత పార్టీలు అంటే ఏవి ?**

జ) ఏవైన నాలుగు లేదా అంతకు మించిన రాష్ట్రాల్లో పార్లమెంటు లేదా రాష్ట్ర అసెంబ్లీలకు జరిగే ఎన్నికల్లో ఆరుశాతం ఓట్లను పొందిన పార్టీలను అఖిలభారత పార్టీలు లేదా జాతీయ పార్టీలు అంటారు. ఇవి జాతీయ స్థాయిలో ఏర్పడతాయి. ఉదా. కాంగ్రెస్, బి.జె.పి. మొదలగునవి.

**3. భారతదేశంలో రాజకీయ పార్టీలను ఏ విధంగా వర్గీకరించడం జరిగింది ?**

జ) భారతదేశంలో రాజకీయు పార్టీలను అఖిత భారత పార్టీలు, ప్రాంతీయ పార్టీలు అని రెండు రకాలుగా వర్గీకరించడమైనది. అఖిల భారత పార్టీలు జాతీయ స్థాయిలో ఏర్పడి, జాతీయ రాజకీయాలో కీలకపాత్ర నిర్వహిస్తాయి. ఎదో ఒక రాష్ట్రంలో అసెంబ్లి ఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాలు, ఆరు శాతం ఓట్లుగాని పొందిన పార్టీలను ప్రాంతీయ పార్టీలు అంటారు. ప్రాంతీయ పార్టీలు తమ కార్యకలాపాలు ఒకటి లేదా రెండు రాష్ట్రాల్లో నిర్వహిస్తుంటాయి.

**4. భారతదేశంలో ప్రాంతీయ పార్టీల పెరుగుదలకు కారణాలు తెల్పుము.**

1. జాతీయ పార్టీల వైఫల్యంవల్ల ప్రాంతీయ పార్టీలు అవతరించి అభివృద్ధి చెందాయి.
2. జాతీయ స్థాయిలో ధృడమైన ప్రతిపక్ష పార్టీ లేకపోవడం వల్ల ప్రాంతీయ పార్టీలు ప్రాచుర్యంలోకి వచ్చాయి.
3. రాష్ట్రాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు కూడా ప్రాంతీయ పార్టీల పెరుగుదలకు దోహద పడ్డాయి.
4. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకూడా ప్రాంతీయ పార్టీల పెరుగుదలకు ఒక కారణంగా పేర్కొనవచ్చును.

**5) ప్రాంతీయ పార్టీల గురించి వ్రాయండి?**

**జ)** భారత రాజకీయ వ్యవస్థలో ప్రాంతీయు పార్టీలకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. అవి మన దేశంలో అనేక రాష్ట్రాలలో తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ప్రధానంగా అవి రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణకు కృషిచేస్తాయి. ముఖ్యమైన ప్రాంతీయు పార్టీలు 1A.I. ADMK .2) DMK తమిళనాడులో, తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్‌లో, అకాళిదళ్ పంజాబ్‌లో, నేషనల్ కాన్ఫరెన్స్ జమ్ము కాశ్మీర్‌లో, జార్ఖండ్ ముక్తి మోర్చా జార్ఖండ్‌లో, అసోంగణపరిషత్ అస్సాంలో, శివసేన మహారాష్ట్రలో ఉన్నాయి.

**6. బహుజన సమాజ్ పార్టీ .**

**జ)** మనదేశంలోని ప్రముఖ పార్టీలలో బహుజన సమాజ్ పార్టీ ఒకటి. 1996లో జాతీయ పార్టీ హోదాను సంపాదించింది. దీన్ని కాన్షేరామ్ 1984లో స్థాపించారు. అణగారిన వర్గాల ప్రజల ప్రయోజనాల పరిరక్షణయే ఈ పార్టీ ప్రధాన ఆశయము. ఉత్తర ప్రదేశ్‌లో మాయావతి నాయకత్వాన ఈ పార్టీ 3 సార్లు అధికారంలో వచ్చింది. 14వ లోక్‌సభలో ఈ పార్టీ 19 స్థానాలను గెలుచుకుంది. 15వ లోక్‌సభలో ఈ పార్టీ స్థానాలు గెలుచుకుంది.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. రాజకీయ పార్టీ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి ? ( అధికారంలోకి రావటం)
2. రాజకీయ పార్టీలు ఎవరెవరి మధ్య వారధిగా పనిచేస్తాయి ( పౌరులు - ప్రభుత్వం )
3. ఒక రాజకీయ పార్టీలోని సభ్యులకు ఉమ్మడి సూత్రాలు, లక్షాలు, సిద్దాంతాలను ( పంచుకోవాలి)
4. భారతదేశంలో ఏ పార్టీ వ్యవస్థయున్నది? ( బహుళ పార్టీ వ్యవస్థ)
5. బ్రిటన్ దేశంలో ఏ పార్టీ వ్యవస్థయున్నది ? ( రెండు పార్టీల వ్యవస్థ)
6. యుగోస్లేవియాలో ఏ పార్టీ పద్ధతి యున్నది ? ( ఏక పార్టీ)
7. భారతదేశ పార్టీ పద్ధతిలో మొదటి దశ 1952-1967 వరకు ఉన్న పద్ధతిని ఏమంటారు? (ఒక పార్టీ అధిపత్యం)
8. 1975 నుండి 1977 వరకు దేశంలో విధించిన అత్యవసర పరిస్థితి ఏది ? (జాతీయ అత్యవసర పరిస్థితి)
9. 1977-1988 వరకు జనతా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉన్న రాజకీయ దశను ఏమంటారు? (సంకీర్ణ రాజకీయాలు)
10. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఎన్ని పార్టీలు కలసి ఉన్నాయి ? (13 రాజకీయ పార్టీలు)

# 20

# ప్రాంతీయ వాదం మరియు ప్రాంతీయ పార్టీలు

భారతదేశంలోని పార్టీ వ్యవస్థకు గల ప్రత్యేకతలలో ప్రాంతీయ పార్టీలు ఉండడం ఒకటి. ప్రాంతీయ పార్టీ అంటే, ఒక నిర్ధిష్ట ప్రాంతంలో మాత్రమే పనిచేసే పార్టీ అని, ఒకటి లేదా రెండు రాష్ట్రాలకు మాత్రమే పరిమితమై పనిచేసే పార్టీ అని అర్థం. జాతీయస్థాయిలో ఆసక్తులు కలిగి ఉన్న జాతీయ పార్టీలకు భిన్నంగా ప్రాంతీయ పార్టీలు, ప్రాంతీయ స్థాయిలోని అంశాలకే పరిమితమై పనిచేస్తాయి. వీరి కార్యకలాపాలు, రాజకీయ ఆసక్తులు; ఎన్నికలలో పోటీ చేయడం, వారి భౌగోళిక పరిధి అన్నీ కూడా ఒకటి లేదా రెండు రాష్ట్రాలకు పరిమితమై ఉంటాయి.

**లక్ష్యాలు (Objectives):**

1. ప్రాంతీయతత్వం పెరగడానికి కారణాలు, పాత్ర తెలుసుకుంటారు;
4. జాతీయ పార్టీ, ప్రాంతీయ పార్టీల మధ్య భేదాలు తెలుసుకుంటారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. భారతదేశంలో ప్రాంతీయ వాదం పెరుగుదలకు కారణాలు తెల్పుము.**

జ) భారతదేశంలో ప్రాంతీయ వాదం పుట్టుక, పెరుగుదలకు గల కారణాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు. అవి.

1. కేంద్రప్రభుత్వం తన ప్రత్యేకమైన ఆదర్శాలను, భాషను సంస్కృతిని దేశవ్యాప్తంగా రుద్దే ప్రయత్నం చేయడం వల్ల ప్రాంతీయ వాదం మొదలైంది. హిందీ భాషను అధికార భాషగా దక్షిణాది రాష్ట్రాలలో బలవంతంగా విధించడం వల్ల ఉత్తరాధి అధిక్యత పెరుగుతుందిని హిందీ భాష వధింపును వ్యతిరేకించారు.
2. ఆర్థిక ఆసమానతల వల్ల ఆయా ప్రాంతాలు అభివృద్ధికాకపోవడము వల్ల నిరుద్యోగం, పేదరికం ప్రబలి కొన్ని సందర్భాలలో అవకాశాలన్ని స్థానికులకే పరిమితం చేయాలన్న ఆందోళన ఏర్పడింది. దీన్నే మహరాష్ట్రలో శివసేన భూమి పుత్రులు సిద్ధాంతంగా ప్రచారం చేసింది.
3. భారత సమాఖ్యలోని వివిధ రాష్ట్రాలు వారి ఉపప్రాంతీయ సంస్కృతికి ప్రాముఖ్యతనిచ్చి స్వపరిపాలన కావాలనుకోవడం వల్ల ప్రాంతీయ వాదం ప్రబలుతుంది. వారు అధిక స్వతంత్ర ప్రతిపత్తిని కోరుకుంటారు.
4. కొందరు ప్రాంతీయ నాయకులు వ్యక్తిత్వము, పలుకబడి కూడా ప్రాంతీయ వాదం పెరుగుదలకు కారణమైంది. ప్రాంతీయ పార్టీలైన **DMK, AI ADMK** అకాలీదళ్, తెలుగుదేశం, అసోంగణపరిషత్ మొదలగునవి అధికారం కోసం ప్రాంతీయ వాదాన్ని ప్రోత్సహించాయి.
5. ప్రాంతీయ ధోరణులు ప్రబలటానికి గల కారణాలలో ఆధునికీకరణ పట్ల ఆశక్తి గల వర్గాలు, చైతన్యవంతమైన ప్రజా సమూహాలు రాజకీయాలలో పాల్గోనాలనే వర్గాలు తమ కుల, మత, ప్రాంతీయ ప్రయాజనాలకుజాతీయ ప్రయోజనాలలో సంధానించలేక పోతున్నారు. ఈ కారంణంగా ప్రాంతీయ ప్రయోజనాలు బలపడుతున్నాయి.

6. అనేక వివక్షతలకు గురి కాబడ్డ ప్రజలలో చైతన్యం రావడంవల్ల ప్రాంతీయవాదం భావన ఏర్పడినది. ప్రాంతీయ అసమానతలు చూపడంవలన, సాంఘీక, ఆర్థికాభివృద్ధి సమానంగా జరగడంలేదన్న విషయాన్ని స్థానిక రాజకీయ నాయకులు గ్రహించి, ప్రజలలో ప్రచారం చేస్తారు. దీనివల్ల ప్రజలలో ప్రాంతీయ వాదం పెరుగుతుంది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. ప్రాంతీయ వాదం అంటే ఏమిటి ? దానివల్లఉన్న ప్రమాదాలు తెలపండి ?**

జ) ప్రాంతీయ వాదం అనేది రెండు అర్థాలను తెలియచేస్తుంది. ప్రతికూల అర్థంలో ప్రాంతీయాభిమానం విశేషంగా పెరిగినప్పుడు ప్రత్యేక దేశం కోసమో, రాష్ట్రం కోసం ఏర్పాటు వాదానికి దారితీస్తుంది. అనుకూల అర్థంలో ప్రాంతీయ వాదం అంటే ఒక ప్రాంతంలో గుర్తింపు పొంది, ఆ ప్రాంతానికి తాము చెందినవారిని, చారిత్రకంగా, సాంఘీకంగా ఇతరులు అంటే ఆ ప్రాంతానికి చెందని వారు అక్కడ ఎటువంటి ప్రయోజనాలను పొందరాదని స్థూలంగా భావిస్తారు. అయితే అనుకూల ప్రాంతీయ వాదం వల్ల ప్రజలలో ఉన్న ఒకే భాష చారిత్రక నేపథ్యం వల్ల వారిలోసోదర భావం, ఉమ్మడి భావన అభివృద్ధి చెందుతుంది. ప్రతికూల ప్రాంతీయ వాదం వల్ల జాతీయ సమైకత్యతకు విఘాతం కలుగుతుంది. సాధారణంగా మనదేశంలో ప్రాంతీయ వాదం అనే పదాన్ని ప్రతికూల భావంతోనే ఉపయోగిస్తారు.

ప్రాంతీయ వాదంలో కొన్ని ప్రమాదకర ధోరణులు కూడా ఉన్నాయి. భారతదేశం నుంచి రాష్ట్రాలు విడిపోయి వాటి ప్రత్యేక గుర్తింపు కోసం ప్రయత్నం చేస్తాయి. స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పడటాన్ని కోరుకుంటాయి. నదీ జలాలు పంపిణీ విషయంలో , ఒకే భాష మాట్లాడు వారు ఎక్కువ మంది ఒకే ప్రాంతంలో ఉన్నప్పుడు, నిరుద్యోగం ఎక్కువగా ఉన్నప్పుడు, అవకాశాలన్ని స్థానికులకే పరిమితం చేయాలన్న ప్రాంతీయ వాదంతొ ఆందోళన ఏర్పడుతుంది. వెనుకబడిన రాష్ట్రాలనుంచి ప్రజలు అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు వలస వెళ్ళినపుడు ఆ ప్రాంతంలోని ప్రజలకు వలస వాదుల పట్ల ప్రతికూల ధోరణి ఏర్పడుతుంది.

2) **భారతదేశంలో ప్రాంతీయ వాదం – పరిణామక్రమం వివరింపుము.**

జ) భారతదేశ రాజకీయ వ్యవస్థలో ప్రాంతీయ వాదం కొత్తగా కనబడే విషయం కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ సామ్రాజ్య వాదులు ప్రజలను ప్రాంతీయ తత్వంతో ఆలోచించేటట్లు చేశారు. భారతదేశంపై వారు పట్టు నిలుపుకోవటానికి ప్రాంతీయతత్వాన్ని ప్రోత్సహించారు. ఆ తర్వాత స్వాతంత్ర్యానంతరం భారతీయులందరూ ఒకటే అనే భావాన్ని ప్రజలందరి మధ్య కల్గించడానికి ప్రయత్నించారు. ఒకే దేశానికి చెందిన వారమనే భావాన్ని కల్గించే ప్రయత్నం చేశారు. రాజ్యాంగ నిర్మాతలు, భారతీయులందరికి ఏక పౌరసత్వాన్ని అందించారు. అంతే కాకుండ, సమీకృత న్యాయవ్యవస్థను, అఖిల భారత సర్వీసులను ధృఢమైన కేంద్ర ప్రభుత్వాన్ని రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేశారు. అయిప్పటికి భారతదేశం విశాలదేశం మరియు వివిధ సంస్కృతులు కలిగి ఉండటం వలన ప్రాంతీయ వాదం వేగంగా పుంజుకుంది.

ప్రాంతీయ వాదం భాషల ఆధారంగా రాష్ట్రాల పునర్వవస్థీకరణతో మొదట ప్రారంభమైనది. 1960లో కాంగ్రెస్ పార్టీ మీద. **DMK** ప్రాంతీయ పార్టీ తమిళనాడులో విజయం సాధించడంతో ప్రాంతీయు వాదం మొదలైంది. ప్రారంభంలో కేంద్ర నాయకత్వం ఈ ప్రాంతీయ పార్టీ విజయాన్ని ఆ తమిళనాడు రాష్ట్రానికి పరిమితమైందని భావించారు. కానీ వారి అంచనాలు తారుమారైయ్యాయి. వెనువెంటనే పజాబ్‌లో అకాలీల ఉద్యమం, జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ ప్రాంతీయ వాదంతో మొదలైనాయి. ప్రారంభ దశలో ప్రాంతీయ వాదంతో ఏర్పడ్డ ప్రాంతీయ రాజకీయ పార్టీలను తమ వ్యవస్థలతో కలుపుకోవాలని అన్ని జాతీయ పార్టీలు భావించాయి. 1947 నుండి 1967 వరకు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా ఏక చక్రాధిపత్యం కల్గి ఉన్నది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలోని ఒడిదుడుకుల వల్ల ప్రాంతీయ వాదం పెరిగింది. కేంద్రానికి, ప్రాంతీయ నాయకత్వానికి మధ్య సన్నిహిత సంబంధం పెరిగింది. ఆ సన్నిహిత సంబంధమే ప్రాంతీయ వాదాన్ని ప్రోత్సహించింది.

**3.ప్రాంతీయ వాదం పెరుగుటలో ప్రాంతీయ పార్టీల పాత్ర చర్చించండి.**

జ) ప్రాంతీయ పార్టీలు పరిమితమైన లక్ష్యాలతో, పరిమిత ప్రాంతానికే పరిమిమైనప్పటికీ, రాష్ట్ర , కేంద్ర రాజకీయాలలో అవి కీలకపాత్రను పోషిస్తున్నాయి. ప్రాంతీయు పార్టీలు చాలా రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏర్పాటుచేసి, అనేక కార్యక్రమాలతోవిధానాలతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసినాయి. తమిళనాడులో **DMK** మరియు **AI ADMK** జమ్ము కాశ్మీర్‌లోనేషనల్ కాన్ఫరెన్స్ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, అస్సోంలో అసోం గణపరిషత్ మిజోరంలో మిజోనేషనల్ ఫ్రంట్, సిక్కింలో సిక్కిం సంగ్రామ పరిషత్, హర్యానాలో ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ మొదలగునవి. 1967 సాధారణ ఎన్నికలు తర్వాత చాలా రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలతో కలసి జాతీయ పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు దేశం పార్టీ కేంద్ర ప్రభుత్వంలో నేషనల్ ఫ్రంట్‌ను బలపరిచిన నేషనల్ డమోక్రటిక్ అలయన్స్‌ని అధికారంలో నిలబెట్టటానికి కారణమైంది. ప్రాంతీయ పార్టీల మద్దతుతో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడతున్నాయి. ప్రాంతీయ పార్టీల ప్రతినిధులు , పార్లమెంట్‌లో తమ ప్రాంత విషయాలకు ప్రధాన్యత లభించే విధంగా ప్రభావితంచేసి తమ ప్రాంత ప్రయోజనాలను ప్రభావతం చేస్తాయి. ప్రాంతీయ పార్టీలు ప్రాంతీయ రాజకీయాలను ప్రభావితం చేయడమే కాకుండ జాతీయ రాజకీయాలలోకూడా కీలక పాత్ర పోషిస్తున్నారు.

**4.ప్రాంతీయ అసమతౌల్యాన్ని నివారించడానికి మార్గాలను వివరింపుము ?**

జ) భారతదేశ రాజకీయాలలో ప్రాంతీయ వాదం ముఖ్యమైన అంశంగా ఉంది. కొన్న పార్టీలు ప్రాంతీయ వాదం పట్ల భారతదేశ ఐక్యత దెబ్బతినే ప్రమాదం వుంది. కాబట్టి ఈ ప్రాంతీయ ధోరణులను తగ్గించడానికి తప్పనిసరిగా చర్యలు చేపట్టాలి. వాటిలో కొన్ని.

1. అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను అభివృద్ధి చేయడంవల్ల ఆ ప్రాంతాలవారు దేశంలో భాగంగా భావించుకుంటారు.
2. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా అవసరమైనపుడు తప్ప కేంద్రప్రభుత్వం రాష్ట్ర పాలనలో జోక్యం చేసుకోరాదు.
3. ప్రజలయొక్క డిమాండ్‌లను, రాజ్యాంగపరంగా, శాంతియుత పద్దతిలో పరిష్కరించాలి. రాజకీయ నాయకలు తమ అధికారాలను దుర్వినియోగం చేసి ప్రాంతీయ వాదాన్ని ప్రోత్సహించకూడదు.
4. జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలలో తప్ప , రాష్ట్ర పాలనలో కేంద్రం జోక్యం చేసుకోరాదు.
5. రాష్ట్రప్రభుత్వాలకు ప్రాధాన్యత కల్పించే విధంగా కేంద్ర రాష్ట్ర సంబంధాలలోమార్పు అవసరం ఉన్నది. జాతీయ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం వలన రాష్ట్రాలలో ప్రాంతీయవాదం దాన్ని అధిగమించి జాతిపట్ల సంబంధాలు పెరుగుతాయి.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. ప్రాంతీయ వాదం అంటే ఏమిటి ?**

జ) ప్రాంతీయ వాదం అనేది ప్రాంతీయాభిమానం విశేషంగా పెరిగనపుడు ప్రత్యేక దేశం కోసమో, రాష్ట్రం కోసమో ఏర్పాటు వాదానికి దారితీస్తుంది. ప్రాంతీయ వాదం అంటే ఒక ప్రాంతంలో గుర్తింపు పొంది, ఆ ప్రాంతానికి తాము చెందిన వారమని, సాంఘీకంగా ఇతరులు అంటే ఆప్రాంతానికి చెందినవారు ఎటువంటి ప్రయోజనాలను పొందరాదని భావిస్తారు. ప్రాంతీయవాదం వల్ల ప్రజలలో ఉన్న ఒకే బాష, సోదరభావం, ఉమ్మడి భావన అభివృద్ధి చెందుతుంది.

**2. ప్రాంతీయ వాదం వివిధ రూపాలు తెల్పుము ?**

జ) భారత దేశంలో ప్రాంతీయ వాదం వివిధ రూపాలలో ఉన్నట్లు భావిస్తున్నారు. అవి. 1) రాష్ట్రాల విషయాలలో

కేంద్రప్రభుత్వ జోక్యం తగ్గించుకొని రాష్ట్రాలకు ఎక్కువ స్వయం ప్రతిపత్తి ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటాయి. 2) కేంద్రం నుండి విడిపోవుటకు, ప్రత్యేక గుర్తింపు కోసం ప్రయత్నం చేస్తాయి.

**3. ప్రాంతీయ అసమతౌల్యాన్ని నివారించే మార్గాలు తెల్పుము ?**

భారత రాజకీయాలలో ప్రాంతీయ వాదం ముఖ్యమైన అంశంగా ఉన్నది. ప్రాంతీయ ధోరణిలను నివారించడానికి చర్యలు చేపట్టాలి. అవి.

1. అభివృద్ధికి నోచుకోని ప్రాంతాతలను అభివృద్ధి చేయాలి.
2. జాతీయ ప్రయాజనాల దృష్ట్యా తప్ప కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పాలనలో జోక్యం చేసుకోరాదు.
3. ప్రజల యొక్క డిమాండ్ లను రాజ్యాంగ పరంగా, శాంతియుత పద్ధతిలో పరిష్కరించాలి.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. అనుకూల భావనలో ప్రాంతీయ వాదం, కలిగిఉన్న ప్రజలు.................మరియు..........భాష కలిగి ఉంటారు. ( ప్రాంతం, సంస్కృతి )
2. ప్రాంతీయ పార్టీ అంటే ఒక ప్రాంతంలో .................పనిచేస్తుంది. ( భౌగోళికంగా)
3. భారతదేశంలో....................ప్రాంతీయ వాదం వల్ల జాతీయసమైక్యతకు విఘాతం కలుగుతుంది .( ప్రతికూల)
4. ప్రాంతీయ వాదం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ స్వతంత్ర ప్రతిపత్తిని కోరుకుంటాయి. (తప్పు/ఒప్పు)
5. ప్రాంతీయ వాదం పెరగటానికి రాష్ట్రాల మధ్య జలవనరుల పంపిణి వివాదాలు, భాషా వివాదాలు కారణము. (తప్పు/ఒప్పు)
6. ..........................భారత రాజకీయ వ్యవస్థలో కొత్తగా కనబడే విషయమేమీ కాదు. ( ప్రాంతీయవాదం).
7. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని ఏక ఛత్రాధిపత్యంలో ఏ సంవత్సరం నుంచి ఏ సంవత్సరము వరకు ఏలింది. (1947-67)
8. భూమి పుత్రుల సిద్ధాంతాన్ని పేర్కొన్నది ఏ పార్టీ..........................(శివసేన)
9. ఒక పరిమిత భూభాగానికి మాత్రమే పరిమితమై పనిచేసే రాజకీయ పార్టీ ఏది? ( సి )

   ఎ) రాజకీయ పార్టీ (బి) జాతీయ పార్టీలు (సి) ప్రాంతీయ పార్టీ (డి) పై వన్ని
10. ప్రాంతీయ పార్టీలు పెరగడానికి దోహదపడిని అంశాలు ఏవి? ( డి )

    ఎ) సాంఘిక అంశాలు (బి) నీతికి సంబంధించి అంశాలు

    సి) సాంస్కృతిక మరియు భౌగోళిక అంశాలు (డి) పైవన్నీ

# 21

# ప్రజాభిప్రాయం - ప్రభావ వర్గాలు

ప్రజల అభిప్రాయాలు, అభిరుచులు, అభిలాషలతో రూపొందించబడినదే ప్రజాస్వామ్య విధానం. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు ప్రజాభిప్రాయం మూలాధారం. ప్రభుత్వంపై ప్రత్యక్ష అజమాయిషి లేకుండానే పరిపాలన, శాసన సంబంధమైన వ్యవహారాలను ప్రభావితం చేయడంలో కృషి చేసే సంఘాలను, సమూహాలను ప్రభావ వర్గాలు అంటారు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తుంది.

**లక్ష్యాలు (Objectives) :**

1. ప్రజాభిప్రాయం అర్థం మరియు లక్ష్యాలను చెప్పగలుగుతారు;
2. ప్రభావ వర్గాల ప్రాధాన్యతను గుర్తిస్తారు;
3. ప్రభావ వర్గాలకు, రాజకీయ పార్టీలకు మధ్య తేడాలు గుర్తిస్తారు;
4. భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా, ప్రజాభిప్రాయాన్ని ప్రభావ వర్గాలు గురించి మూల్యాంకనం చేస్తారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. ప్రజాభిప్రాయాన్ని నిర్వచించండి ? లక్షణాలు తెల్పండి.**

జ) రాజనీతి శాస్త్ర పరిభాషలో ప్రజలు అంటే సముదాయము అని అర్థము. అభిప్రాయము అంటే హేతు బద్ధమైన అభిప్రాయము కావచ్చు లేక హేతు విరుద్ధమైన అభిప్రాయము కావచ్చు. లార్డ్‌బ్రైస్ తాను వ్రాసిన **Modern Democracy** అమెరికన్ కామన్ వెల్త్ " అనే గ్రంథాలలో ప్రజాభిప్రాయాన్ని గురించి విస్తృతంగా చర్చించారు. అతని అభిప్రాయంలో ప్రజలు వాస్తవంగా ప్రభుత్వ విధానాలను ఎక్కువగా పట్టించుకోరు. నిత్యగృహ సమస్యలతో సతమతమయ్యే నిరక్షరాస్యులైన ప్రజలు ప్రభుత్వ విధానాలను అవగాహన చేసుకొని, తమ అభిప్రాయాలను వెలిబుచ్చే సామర్థ్యంగాని, సావకాశంగాని ఉండదు. అందువలనే ఒక ప్రముఖ రచయిత ప్రజాభిప్రాయం అనే దానిలో ప్రజలు లేరు. అభిప్రాయము లేదు అని వాఖ్యానించారు.

ప్రభుత్వ విధానాలు, ప్రజల సమస్యలపై ప్రతినిధులు , మేధావులు తమ అభిప్రాయాలను ప్రకటిస్తారు. ఆ అభిప్రాయలను వార్త ప్రసార సాధనాలు ప్రజలలో ప్రచారం చేస్తాయి. అట్టి అభిప్రాయాలు ప్రజామోదాన్ని పొందుతాయి. అదే ప్రజాభిప్రాయము .

**నిర్వచనాలు:**

1. "ఒక సమాజానికి సంబందించిన విషయాలపై వ్యక్తులు ప్రకటించే అభిప్రాయాల సమాహారమే ప్రజాభిప్రాయము. దీని ప్రకారము విభిన్న దృక్పథాలు, విశ్వాసాలు, ఊహలు, పూర్వనిర్ధారణలు, ఆశయాలు లేదా ఆకాంక్షలు ప్రజాభిప్రాయంలో సమ్మిళితమై ఉంటాయి. – లార్డ్ జేమ్స్ బ్రైస్.

2. జాతి సంక్షేమం దృష్ట్యా ప్రజలు ఏర్పరుచుకొనే అభిప్రాయమే ప్రజాభిప్రాయము – లోవెల్.

3. "ప్రజలకు సంబంధించిన విషయాల్లో వారు ఏర్పరుచుకొనే నిర్ణయాలు ప్రజాభిప్రాయం అనడం జరుగుతుంది " జాన్‌డ్యూయీ.

4. ప్రజాభిప్రాయం ఒక నిర్దిష్టమైన వాస్తవాన్ని తెలుపుతుంది. ఒక విశ్వాసాన్ని ప్రకటించవచ్చు. ప్రజలు సంకల్పాన్ని వ్యక్తపరస్తుంది. – ప్రొ. ఫైనర్.

**ప్రజాభిప్రాయము లక్షణాలు :**

1. ప్రజాభిప్రాయం అనేది ఏకగ్రీవ అభిప్రాయం కాదు. కాని ఒక విషయంమీద సాధారణ అభిప్రాయంగా భావిస్తారు.
2. పరిస్థితులకు అనుగుణంగా, నూతన సమాచారాన్ని బట్టి కాలాన్ని బట్టి ప్రజాభిప్రాయం మారుతుంది.
3. ప్రజాభిప్రాయం అనేది ఎల్లప్పుడు రాజకీయాలతో సంబంధం ఉండదు. సాంఘీక, ఆర్థిక, సాంస్కృతికి విషయాలపై కూడా ప్రజాభిప్రాయం రూపొందించవచ్చు.
4. ప్రజాభిప్రాయం తార్కికమైనదికాదు. సమాజంలో ఒకవర్గం యొక్క భానవగా చెప్పవచ్చు.
5. ప్రజాభిప్రాయంకు ఒక రూపం వచ్చేవరకు, ప్రజాభిప్రాయానికి మార్పులు, చేర్పులు, వివరణలు, క్రోడీకరణలు చేయవచ్చు.
6. ప్రజాభిప్రాయాన్ని విభన్న అభిప్రాయాలు ప్రతిబింబిస్తాయి.
7. ప్రజాభిప్రాయం ఒక నిర్ణీత ప్రదేశానికి మాత్రమే పరిమితం కాదు.
8. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజాభిప్రాయం కట్టుదిట్టం చేయబడుతుంది.

**2) ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాభిప్రాయం పాత్రను వివరించండి.**

జ) ప్రజాభిప్రాయం ప్రజాస్వామ్యానికి ఊపిరి వంటిది. రాజ్యానికి సంబందించిన రాజకీయు వ్యవహారాల రూపకల్పనలో ప్రజాభిప్రాయమనేది కీలక పాత్ర అవుతుంది. ప్రజాస్వామ్యానికి అది ప్రాతిపదిక అవుతుంది. ఎంతటి శక్తివంతమైన ప్రభుత్వమైన ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేయ జాలదు. ప్రజాభిప్రాయం ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తుంది. ప్రజాభిప్రాయాన్ని కాలన్నే ప్రభుత్వాలు పతనమవుతాయి. ప్రజాస్వామ్య రాజ్యాలలో ప్రజాభిప్రాయం ప్రభుత్వ విధానలను నియంత్రిస్తుంది. స్వేచ్ఛాయుత వాతావరణంలో హేతుబద్ధం అవుతుంది. విషయాలను వివిధ కోణాల నుండి పరిశీలించడానికి ప్రజాభిప్రాయం ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తుంది. ప్రజాభిప్రాయ ప్రాధాన్యత మరియు పాత్రను ఈ క్రింది అంశాలద్వారా చెప్పవచ్చు.

**1. ప్రభుత్వానికి మార్గదర్శకం చేస్తుంది :** ప్రభుత్వం తన విధానాలను రూపొందించడంలో ప్రజాభిప్రాయాన్ని మార్గదర్శకంగా తీసుకుంటుంది. సాధారణంగా ప్రభుత్వాలు కూడా ప్రజల యొక్క ఓట్లతో గెలిచినపుడు ప్రజాభిప్రాయాలను

గౌరవించి తాను చేసిన ప్రమాణాలను నిలబెట్టు కుంటాయి.

2. చట్టాలను రూపొందించడంలో సహాయము : ఉమ్మడి ప్రయోజనాలకోసం చట్టాలను రూపొందించినపుడు ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని తప్పనిసరిగా గౌరవిస్తుంది. వివిధ అంశాలు మీద ప్రభుత్వాలు రూపొందించే విధానాలు ప్రజాభిప్రాయంలో తప్పనిసరిగా ప్రభావితమవుతాయి. ప్రభుత్వం ఉన్న పరిస్థితులలో చట్టాలు చేయడానికి ప్రజాభిప్రాయం సహాయపడుతుంది.

3.ప్రభుత్వం పై నిఘా : ప్రజాభిప్రాయం ప్రభుత్వంపై నిఘా కలిగి ఉంటుంది. ప్రజాభిప్రాయం నిరంతరం పర్యవేక్షకుడులాగా పనిచేస్తుంది. ప్రభుత్వం బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించకుండా నిరోధిస్తుంది. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు విధానాలు రూపొందిస్తే తిరిగి అధికారంలోకి రావడానికి ప్రజలు ఓటు వేయరు.

4. పౌరుల హక్కులను స్వేచ్ఛను పరిరక్షిస్తుంది : ప్రజాభిప్రాయం ప్రజల యొక్క హక్కులను, స్వేచ్ఛను పరిరక్షిస్తుంది. ప్రజలు వారికి తోచినట్లు ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు లేదా మద్దతు పలుకవచ్చు.

5. అంతర్జాతీయ రంగంలో శక్తివంతమైన ఒత్తిడిగా పనిచేయడం : ప్రజాభిప్రాయానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యత ఉంది. అంతర్జాతీయ సంబంధాలు ప్రజాభిప్రాయంలో ప్రభావితం చేయబడతాయి. ప్రపంచతీకరణ నేపధ్యంలో, మానవ హక్కుల రక్షణ పర్యావరణ పరిరక్షణ, జాతి వివక్షత, మతం, మరియు లైంగిక అంశాలు బాల కార్మికుల వ్యవస్థను అరికట్టడం, ఉగ్ర వాదం మొదలైన అంశాలపై ప్రజాభిప్రాయానికి అంతర్జాతీయు సమాజం సమాధానం చెప్పవలసి ఉంటుంది.

**3) ప్రజాభిప్రాయ సాధనాలను వివరించండి.**

జ) ప్రజలలో రాజకీయ పరిజ్ఞానాన్ని పెంపొందించి, ప్రభుత్వ విధానాలను, ప్రజాసమస్యలను వారికి వివరించి , ప్రజాభిప్రాయ నిర్మాణానికి తోడ్పడే అనేక సాధనాలు ఉన్నాయి. అవి:

**1. రాజకీయ సామాజికరణ** : ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో అనేక ఉత్పాదకాలు దోహదం చేస్తాయి. ఒక వ్యక్తి వ్యక్తిత్వం ఏర్పడటానికి అతని కుటుంబం, పరిసరాలు , విశ్వాసాలు, ఉద్వేగాలు మొదలగునవి సహాయపడతాయి. కుటుంబం పాఠశాల, స్నేహితులు, సాంఘీక, ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక మత సంస్థలు, స్థానిక, రాష్ట్ర లేక జాతీయ వాతావరణ మొదలగునవి వ్యక్తిని సామాజికరిస్తాయి. ఈ కారణంచేతనే ప్రభుత్వాలు , బుద్ధి పూర్వకంగానే వీటిని ప్రభావిత చేసి తమకు అనుకూలంగాఉండేటట్లు మలచుకోవటానికి ప్రయత్నం చేస్తుంటాయి.

**2. ప్రచార , ప్రసారమాధ్యమాలు :** అమెరికాకు చెందిన పాత్రికేయులు పత్రికలను **Bible of Democracy** అని కొనియాడారు. ప్రచార సాధనాలలో పత్రికలకు ఉన్నంత ప్రాముఖ్యత ఇతర సాధనాలకు లేదని చెప్పవచుఇ్చ. పత్రికలు అనేక రకాలు, దినపత్రికలు, వారపత్రికలు, పక్షపత్రికలు, మాసపత్రికలు, త్రైమాసిక పత్రికలు మొదలైనవి. నేడు బహుళ ప్రచారంలో ఉన్న పత్రికలలో కొన్ని అంతర్జాతీయ స్థాయిని, మరికొన్నిజాతీయ స్థాయిని అందుకున్నాయి. ప్రాంతీయ భాషా పత్రికలు విభన్న ప్రాంతీయ సమాచారాన్ని అందిస్తున్నాయి. కొన్ని పత్రికలు మాత్రం ప్రత్యేక వృత్తి వర్గాల ప్రయోజనాల పరిరక్షణ నిమిత్తం చెలామణి అవుతున్నాయి. నిజానికి ప్రభుత్వాలు తమ విధానాలను కార్యక్రమాలను పత్రికలద్వారా ప్రజలకు తెలియజేస్తాయి. నేడు దిన పత్రికలు వివిధ రంగాలకు చెందిన సామాజిక, ఆర్థిక సమస్యల విశ్లేషణలో నిపుణులైన ప్రసిద్ధి రచయితల ప్రత్యేక వ్యాసాల సరళ సుందరమైన వ్యవహారశైలిలో ప్రకటిస్తున్నాయి. తద్వారా ప్రజలను చైతన్యవంతులుగా చేస్తున్నాయి.

3. రేడియో, టెలివిజన్, సినిమాలు మొదలగునవి. రేడియో, టెలివిజన్‌లు కూడా ప్రజలను విజ్ఞానవంతులుగా చేస్తాయి. నేడు టెలివిజన్ ద్వారా దేశం ఎదుర్కొంటున్నసమస్యలు ప్రత్యేకంగా నిపుణులచే చర్చిస్తున్నారు. సినిమాలలో న్యూస్‌రీల్స్‌ప్రభుత్వ విధానాలను వివరిస్తుంటాయి. అదే విధంగా ఇతర రకాలైన వినోద, విజ్ఞాన సాధనాల ద్వారా ప్రభుత్వ విధానాల వివరణ జరుగుతుంది. అవి సామాన్య ప్రజలలో ప్రభుత్వాన్ని గూర్చిన అభిప్రయామేర్పడటానికి దోహదం చేస్తాయి.

**4. వేదికలు** :ప్రముఖ వ్యక్తులు, రాజకీయు నాయకుల వేదిక, ఉసన్యాసాల ద్వారా ప్రభుత్వ విధానాలను ప్రజలకు విమర్శనాత్మకంగా వివరస్తారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో వేదిక ఉపన్యాసాలు ఎక్కువగా ఉంటాయి. ఈ ఉపన్యాసాలు విని ప్రజలు ఒకానొక సమస్యను గూర్చి ఏదో ఒక అభిప్రయాన్ని ఏర్పరుచుకుంటారు.

**5. రాజకీయపార్టీలు :** ప్రజాస్వామ్య సౌధానికి రాజకీయ పార్టీల ప్రధాన సాధనాలుగా పనిచేస్తాయి. ప్రముఖ రచయిత లారెల్ అభిప్రాయంలో రాజకీయ పార్టీలు జనాలలో భావాలను అభిప్రాయలను ప్రతిబింబించే ప్రధాన సాధనాలు, ప్రభుత్వ, ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తు ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తుంటాయి. రాజకీయు పార్టీలు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాయి. ఈ విధంగా ప్రజలలో రాజకీయు పరిజ్ఞానాన్ని పెంపొందించి, ప్రజాభిప్రాయ నిర్మాణానికి దోహదం చేస్తాయి.

**6. శాసనసభలో చర్చలు :** వివిధ బిల్లులపై జరిగే చర్చలు, బడ్జెట్‌పై జరిగే చర్చల సందర్భాలలో శాసన సభ్యులు ప్రభుత్వ విధానాలను గూర్చి విమర్శిస్తూ ఉంటారు. ఈ శాసన సభల చర్చల సారాంశము ఎప్పటికప్పుడు వార్తా ప్రచార సాధనాల వలన ప్రజలకు అందుతుంది. ఇవి కూడా ప్రజాభిప్రాయమేర్పటానికి తోడ్పడతాయి.

**7. విద్యాలయాలు :** కళాశాలలు, విద్యాలయాలలో అధ్యాపకులు వారు చేసే విద్యాభోధనతోపాటు విద్యార్థులకు ప్రభుత్వ విధానాలను, ప్రజా సమస్యలను వివరిస్తు ఉంటారు. అట్టి సమస్యలపై గోష్టుల, సెమినార్‌లు నిర్వహించబడతాయి. అదీగాక దేశ సమస్యలపై ప్రముఖులు వ్రాసిన గ్రంధాలు కూడా వుంటాయి. వాటిని చదువుకొనుట ద్వారా భావిపౌరులైన విద్యార్థులలో ప్రభుత్వాన్ని గూర్చిన అభిప్రాయమేర్పడుతుంది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

### 1) ప్రజాభిప్రాయాన్ని రూపొందించండంలో ఉన్న అడ్డంకులను విశ్లేషించండి.

జ) ప్రజాభిప్రాయ వ్యక్తీకరణలో ఆటంకాలు :

**1. నిరక్షరాస్యత :** ప్రజాస్వామ్య రాజ్యాలలో పౌరులు ఎక్కువశాతం నిరక్షరాస్యులు. అజ్ఞానులు, ఈ రెండు వారికి శాపంలాంటివి. వీటి మూలంగా వారు జాతి ప్రయోజనాలను అర్ధంచేసుకోలేరు. ప్రజాసామ్యం వారికి అందించే ఫలాలలను అనుభవించలేరు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోలేరు. విటన్నింటికి బలమైన కారణం పెరుగుతున్న నిరక్షరాస్యత అని చెప్పవచ్చు.

**2. పెరుగుతున్న దారిద్ర్యం :** మనదేశంలో అధిక సంఖ్యాకులు దారిద్ర్యరేఖకు దిగువన నివశిస్తున్నారు. పెరుగుతున్న ఆర్థిక, సామాజిక అసమానతలు, పేదరికం ప్రజలను నిరాశ నిస్పృహలకు గురిచేస్తున్నాయి. దారిద్ర్యంతో సతమతమవుతున్న నిరక్షరాస్యులైన పేద ప్రజలు ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరచడంలో విఫలం అవుతున్నాయి.

**3. సంకుచిత భావాలు :** కులం, మతం, ప్రాంతీయతత్వం వర్గాలు, తెగలు మొదలైన సంకుచిత భావాలు నిష్పాక్షిక ప్రజాభిప్రాయావ్యక్తీకరణకు ఆటంకం కలుగచేస్తున్నాయి.

**4. రాజకీయ పార్టీల కుతంత్రాలు :** రాజకీయ పార్టీలు వేటికవే ప్రాబల్యాన్ని పొందాలని ప్రయత్నం చేస్తుంటాయి. అవి ప్రజాభిప్రాయాన్ని తమకు అనుకూలంగా మలచుకొనే నిమిత్తం కుతంత్రాలు పన్ని అయోమయ వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఈ కారణంవల్ల నిర్దష్టమైన ప్రజాభిప్రాయం వ్యక్తం కావడం కష్టమవుతుంది.

**5. అనాసక్తి:** చాలా మందికి సామాజిక స్పృహ ఉండదు. వారిలో సామాజిక విషయాలపట్ల అనాసక్త ఉంటుంది. మేధావులుగా పేరు గడించిన వారిలో కూడా ఈ విధమైన అనాసక్తి చోటు చేసుకుంటుంది. ఈ పరిస్థితులలో ప్రత్యేక సమస్యలపై వారు తమ అభిప్రాయలను వ్యక్తం చేయలేరు.

**2. ప్రభావ వర్గాల రకాలను వివరించండి.**

జ) ప్రభుత్వమై ప్రత్యక్ష అజమాయిషీ లేకుండా పరిపాలన, శాసన సంబంధమైన వ్యవహారాలను ప్రభావితం చేయడంలో పాత్రవహించే వాటిని ప్రభావ వర్గాలు అంటారు. అవి కొన్ని నిర్దిష్ట సామాజికి, రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తాయి. పరిపాలన వ్యవస్థకు వెలుపల ఉంటూ ప్రభుత్వంలోని ముఖ్య అధికారుల నియామకంలో సాధారణ విధానాల రూపకల్పన అమలును ప్రభావిత పరిచే స్వచ్ఛంధ సంస్థలనే ప్రభావ వర్గాలుగా పరిగణిస్తారు.

**ప్రభావ వర్గాల లక్షణాలు:**

1. ప్రభావ వర్గాలు అనేవి రాజకీయేతర సంస్థలు.
2. ప్రభుత్వ విధానపాలను ప్రభావితం చేయడంలో వాటికి పరిమితమైన లక్ష్యాలు, ఆశయాలు ఉంటాయి.
3. అవి ప్రత్యక్షంగా ఎన్నికల్లో పాల్గోనవూ.
4. తమ సభ్యుల ప్రయోజనాల పరిరక్షణకు అవి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తాయి.
5. శాసన సంస్థల వెలుపల అవి పనిచేస్తుంటాయి.

**ప్రభావ వర్గాల రకాలు : భారతదేశంలో క్రింది పేర్కొన్న ప్రభావ వర్గాలున్నాయి.**

1. ప్రత్యేక ప్రభావ వర్గాలు : కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, సాంస్కృతిక సంస్థలు మొదలైనవి.

2. వ్యాపార ప్రభావ వర్గాలు : ఆల్ ఇండియా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, పెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఆలిండియా మాన్యుఫార్చ్యరర్స్ అసోసియేషన్ మొదలైనవి.

3. కార్మిక సంఘాలు : ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రేస్, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రేస్, సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్, హింద్ మజ్దూర్ సభ,భారతీయ మజ్దూర్ సంఘ్ మొదలైనవి.

4. వృత్తిపరమైన యూనియన్‌లు : ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్, ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ , ఆల్ ఇండియా రైల్వేమాన్స్ అసేసియేషన్ మొదలైనవి.

5. విద్యార్థి సంఘాలు : నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (**N.S.U.I.**) స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (**S.F.I.**) అఖిల భారత విద్యార్థి పరిషత్ (**ABVP.**) మొదలగునవి.

**3. ప్రభావ వర్గాల పాత్రను చర్చించండి.**

జ) ప్రభావ వర్గాలను 'లాబీ' (**Lobby**)గా చెపుతారు. లాబి అనేది స్వతహాగా అమెరికా పదం. కానీ దీన్ని ఐరోపా

ప్రజాస్వామ్య దేశాలలోను, జపాను లాంటి దేశాలలో మరియు ప్రపంచంలోని ఇతర దేశాలలోకూడా వాడుతున్నారు. భారతదేశ రాజకీయ విధానంలో ప్రభావ వర్గాలు చాలా ప్రముఖమైన పాత్రను పోషిస్తున్నాయి. ప్రజలకు, రాజకీయ పార్టీలకు మధ్య ఈ ప్రభావ వర్గాలు వారధిలాగా పనిచేస్తాయి. ఈ ప్రభావ వర్గాలు ప్రజలను సామాజిక, ఆర్థిక విషయాల మీద అర్థ వివరణచేసి వారిలో రాజకీయ చైతన్యం కల్గిస్తున్నాయి. ప్రజలలో నాయకత్వ లక్షణాలు పెంచి, భవిష్యత్తులోరాజకీయ నాయకులుగా ఎదగటానికి ప్రభావ సంఘాలు తోడ్పడుతున్నాయి. సమాజంలో ఉన్న వివిధ సాంప్రదాయాల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించడానికి ప్రజా సంఘాలు ప్రయత్నిస్తాయి. భిన్నత్వంలో ఏకత్వం సాధించడానికి కూడా ప్రభావ వర్గాలు తోడ్పడతాయి. దీనిని బట్టి ప్రభావ వర్గాలు ప్రభుత్వాన్ని మరియు పాలనా విధానాలను ప్రభావితం చేస్తాయని అర్థమవుతుంది. బ్రిటన్ అమెరికా, ఫ్రాన్స్ దేశంలలో ఈ ప్రభావత వర్గాలు ప్రభుత్వ నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయి.

**4. ప్రభావ వర్గాలు అనుసరించే పద్ధతులను వివరించండి.**

జ) ప్రభావ వర్గాలు ప్రభుత్వ అధికారుల మరియు మంత్రులలో సన్నిహిత సంబంధాలు పెట్టుకునే ప్రయత్నాలు ఎప్పటికి చేస్తుంటాయి. ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయడానికి వివిధ పద్దతులను ఈ ప్రభావ వర్గాలు ఎంచుకుంటాయి. ప్రభావ వర్గాల తమ కోరికలను సాధించుకోవటానికి అర్జీలు, మనవి పత్రాలను ప్రభుత్వానికి సమర్పిస్తాయి. ప్రజాభిప్రాయం కూడా వారికి అనుకూలంగా ఉండేటట్లు చేస్తాయి. సాముహిక ప్రసార సాధనాలైన పత్రికలు , రేడియో, దూరదర్శన్‌లను తమ అభిప్రాయాలను, భావిలను తెలియజేయడానికి అ ప్రభావ వర్గాలు ఉపయోగించుకుంటాయి. ప్రజాభిప్రాయాన్ని తమ వైపు తిప్పుకోవడానికి వివిధ ప్రచార సాధనాలను ఉపయోగించుకుంటాయి. ప్రభుత్వాన్ని లాబీయింగ్ ద్వారా కూడా ప్రభావిత చేస్తారు. కొన్నిసార్లు న్యాయ వ్యవస్థను కూడా ప్రభావితం చేసే ప్రయత్నాలు ఈ ప్రభావ వర్గాలు చేస్తాయి. ఈ ప్రభావ వర్గా ప్రజాస్వామ్య పద్ధతులను పాటిస్తూ, నైతిక విషయాలకు ప్రాముఖ్యత ఇస్తారు. ఒక ప్రభావ వర్గం యొక్క సంఖ్య, క్రమశిక్షణ, సభ్యుల నిబద్ధత, ప్రజలనుంచి లభించే సానుభూతి, మద్దతు మరియు ఆర్థికస్థాయి, అంతకు మించి నిర్ణయీకరణచేసే మండలితో ఉన్న సన్నిహిత సంబంధం మొదలైన అంశాలు పైన ప్రభావ వర్గాల యొక్క పలుకబడి మరియు ఎంత వరకు ప్రభావితం చేయగలుగుతాయనేది ఆధారపడి ఉంటుంది.

రాజకీయ కారణాలకోసం పనిచేసే ప్రభావ వర్గాల ర్యాలీలు, ధర్నాలు, ప్రదర్శనలు, నిరాహారదీక్షలు చేస్తాయి. మానవతా, విలువలకు ప్రాముఖ్యం ఇచ్చే ప్రభావ వర్గాల శాంతికోసం, పర్యావరణ పరిరక్షణ మరియు మానవహక్కులకోసం పనిచేస్తు, ప్రజాభిప్రాయాన్ని ఆ దిశగా కూడగడతాయి. ఈ తరహా ప్రభావ వర్గాలు జాతీయ అంతర్జాతీయ ఏకతా భావాన్ని పెంపొందించే ప్రచారాలు చేస్తాయి. ఉదా. ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారాలు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రచారాలు.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. ప్రజాభిప్రాయం అనగానేమి ?**

జ) ప్రజాభిప్రాయం అంటే సాధారణంగా ప్రజలయొక్క అభిప్రాయంగా అర్థం చేసుకుంటారు. జాతి సంక్షేమం దృష్ట్యా ప్రజలు ఏర్పరుచుకునే అభిప్రాయలకు ప్రజాభిప్రాయం అని లోవెల్ నిర్వచించెను.

ఒక సమాజానికి సంబంధించిన విషయాలపై వ్యక్తులు ప్రకటించే అభిప్రయాల సమాహారమే ప్రజాభిప్రాయం. దీని ప్రకారం విభిన్న ధృక్పదాలు, విశ్వాసాలు, ఉహాలు, పూర్వనిర్ధారణలు, ఆశయాలు లేదా ఆకాంక్షలు ప్రజాభిప్రాయాలలో

సమ్మిళతమై ఉంటాయి " అని లార్డ్ జేమ్స్ బ్రైస్ నిర్వచించాడు.

**2. ప్రజాభిప్రాయ లక్షణాలు తెల్పుము.**

1.ప్రజాభిప్రాయం అనేది ఏకగ్రీవ అభిప్రాయం కాదు. కానీ ఒక విషయం మీద సాధారణ అభిప్రాయంగా భావిస్తారు.

2. పరిస్థితులకు అనుగుణంగా, నూతన సమాచారాన్ని బట్టి కాలాన్ని బట్టి ప్రజాభిప్రాయం మారుతుంది.

3. ప్రజాభిప్రయం అనేది ఎల్లప్పుడు రాజకీయాలతో సంబంధం ఉండదు. సాంఘీక, ఆర్థిక, సాంస్కృతిక విషయాలపై ప్రజాభిప్రాయం రూపొందించవచ్చు.

**3. ప్రజాభిప్రాయ ప్రాధాన్యత తెల్పుము.**

జ) ప్రజాస్యామ్యంలో ప్రజాభిప్రాయం ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తుంది. ప్రజాభిప్రాయ ప్రాధాన్యతను ఈ క్రింది అంశాల ద్వారా చెప్పవచ్చు. అవి 1. ప్రభుత్వానికి మార్గదర్శకం చేస్తుంది. 2) చట్టాలను రూపొందించడంలో సహాయం పడుతుంది. 3. ప్రభుత్వంపై నిఘా కలిగి ఉంటుంది. 4. పౌరులు హక్కులను స్వేచ్ఛలను పరిరక్షిస్తుంది.

**4. రాజకీయ సామాజికరణ అనగా నేమి ?**

జ) ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో అనేక ఉత్పాదకాలు దోహదం చేస్తాయి. ఒక వ్యక్తికి, వ్యక్తిత్వం ఏర్పడటానాకి అతని కుటుంబం, పరిసరాలు విశ్వాసాలు, ఉద్వేగాలు, మొదలగునవి సహాయ పడుతాయి. కుటుంబం, పాఠశాల, స్నేహితులు, సాంఘీక, ఆర్థిక , రాజకీయ , సాంస్కృతిక, మత సంస్థలు, స్థానిక, జాతీయ లేక రాష్ట్ర వాతావరణం మొదలగునవి వ్యక్తిని సామాజీకరిస్తాయి. ఈ కారణం చేతనే ప్రభుత్వాలు బుద్ధి పూర్వకంగా విటిని ప్రభావితం చేసి తమకు అనుకూలంగా ఉండేటట్లు మలుచుకోవడానికి ప్రయత్నం చేస్తుంటాయి.

**5) ప్రజాభిప్రాయ సేకరణ( Opinion polls ) అనగా నేమి ?**

జ) ఒక విషయంపై కొంత ప్రజానీకాన్ని నమూనాగా తీసుకొని ప్రజాభిప్రాయాన్ని తీసుకొని తెలయజేయడమే ప్రజాభిప్రాయ సేకరణ అవుతుంది. ప్రజాభిప్రాయాన్ని అర్థం చేసుకోవడానికి, విశ్లేషించండానికి, ఇది ఒక ప్రజామోదమైన పద్ధతిగా చెప్పవచ్చు. ఎన్నికల ముందు సేకరించిన ప్రజాభిప్రయా సేకరణ కొన్నిసార్లు నిజం కాలేదు. అయినప్పటికి ప్రజాభిప్రాయాన్ని **Opinion poll** ప్రభావితం చేస్తాయి.

**6. ప్రజాభిప్రాయ సాధనలో శాసన సభల ప్రాముఖ్యత తెల్పండి.**

జ) శాసన సభలు, సభాకార్యక్రమాలు, చర్చలు కూడా ప్రజాభిప్రాయం కల్పనకు సాధనాలుగా ఉపయోగపడుతున్నాయి. పార్లమెంట్ లేదా అసెంబ్లీ సమావేశాలలో జరిగే చర్చలు విజ్ఞాన దాయకంగా ఉంటాయి. అధికార పార్టీ సభ్యులు ప్రతిపక్ష

సభ్యులు ఒక బిల్లును గురించి లేదా ప్రజాసమస్యలను గురించి చర్చించేటపుడు విమర్శలు, ప్రతివిమర్శలు జరుగుతూ ఉంటాయి. ప్రతినిధులు ఆ బిల్లుపై చర్చించడానికి పూర్తిగా సన్నద్ధులై హేతు బద్ధంగా, ప్రమాణ పూర్వకంగా ఉపన్యసిస్తారు.

**7. పత్రికలు, ప్రజాభిప్రాయం.**

ప్రచార సాధనాలలో పత్రికలకు ఉన్నంత ప్రాధాన్యత మరే ఇతర సాధనాలకుండదు. పత్రకలు అనేక రకాలు, దినపత్రికలు, వారపత్రికలు, పక్ష పత్రికలు, మాసపత్రికలు, త్రైమాసిక పత్రికలు మొదలగునవి . నేడు బహుళ ప్రచారంలో

యున్న పత్రికలలో కొన్ని జాతీయస్థాయికా, మరికొన్ని అంతర్జాతీయ స్థాయిని అందుకొన్నాయి. ప్రాంతీయ భాషా పత్రికలు ఉదా. ఆంధ్రజ్యోతి, ఈనాడు, వార్త, సూర్య, సాక్షి మొదలగునవి. ఒకదానితో మరొకటి పోటీ పడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మారుమూల గ్రామీణ ప్రజలను సైతం చైతన్యం చేస్తున్నాయి.

**8. ప్రభావ వర్గాలు అనగా నేమి.**

జ) ప్రభుత్వలపై ప్రత్యక్ష అజమాయిషి లేకుండా పరిపాలన, శాసనసంబంధమైన వ్యవహారాలను ప్రభావితం చేయడంలో పాత్ర వహించే వాటిని ప్రభావ వర్గాలు అంటారు. అవి కొన్ని నిర్ధిష్టసామాజిక, రాజకీయు ప్రయోజనాలను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తాయి.

**9. ప్రభావ వర్గాల లక్షణాలు తెల్పుము.**

1. ప్రభావ వర్గాలు అనేవి రాజకీయేతర సంస్థలు.
2. ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయడంలో వాటికి పరిమితమైన లక్ష్యాలు, ఆశయాలు ఉంటాయి.
3. అవి ప్రత్యక్షంగా ఎన్నికల్లో పాల్గోనవు.
4. శాసన సంస్థల వెలుపల అవి పనిచేస్తుంటాయి.

**10. ప్రభావ వర్గాల రకాలను తెల్పుము.**

జ) 1. ప్రత్యేక ప్రభావ వర్గాలు. ఉదా: కార్మికసంఘాలు, రైతు సంఘాలు మొదలగునవి.

2. వ్యాపార ప్రభావ వర్గాలు ఉదా: ఆల్ ఇండియా చాంభర్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీస్, ఆల్‌ఇండియా మాన్యుఫాక్చరర్స్ అసోసియెషన్ మొదలగునవి.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. పాఠ్యాంశ ప్రశ్నలు.**

1. ప్రజా అంటే సమాజంలో.........................అభిరుచులు కల్గిఉన్న వర్గం. ( సాధారణమైన / ప్రత్యేకమైన)
2. ప్రజలందరికీ సంబంధించిన ఒక అంశంమీద ఒక వర్గం మరియు చాలా వర్గాల అభిప్రాయంగా చెప్పవచ్చు. ( వ్యవస్థీకరించిన మరియు ఆమోదించిన /ప్రవేట్ మరియు నిపుణులు)
3. ప్రజాభిప్రాయం అనేది మొత్తం ప్రజలకు సంబంధించిన ఏకగ్రీవ అభిప్రాయం. (అవును /కాదు)
4. ప్రజాభిప్రాయం ఒక నిర్ణీత ప్రదేశానికి మాత్రమే అనేది ఏమి (లేదు /ఉన్నది)
5. ప్రభుత్వం విధానాలను రూపొందిచేటప్పుడు దీనికి ప్రాధాన్యత ఇస్తంది . ( ప్రజాభిప్రాయినికి/రాజకీయ పార్టీలకు
6. ప్రభుత్వానికి ప్రజాభిప్రాయం ఏ విధంగా పనిచేస్తుంది. (నిరంతర పర్యవేక్షకుడు / స్నేహితుడు )
7. ప్రభుత్వాలు ఇప్పుడు అంతర్జాతీయ ప్రజాభిప్రాయానికి విలువ ఇస్తున్నాయి (అవును / కాదు)

2. తప్పు /ఒప్పు

1. ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేస్తుంది. ( తప్పు/ఒప్పు)
2. ప్రభుత్వం ఇష్టానుసారంగా పనిచేయకుండా ప్రజాభిప్రాయం సరిచూస్తుంది. తనిఖీ చేస్తుంది (తప్పు/ఒప్పు)
3. అంతర్జాతీయ సంబంధాలు, ప్రజాభిప్రాయంతో ప్రభావితం అవుతాయి (తప్పు/ఒప్పు)

4. ఇల్లు మరియు కుటుంబం ప్రజాభిప్రాయం సాధించడానికి లాంఛనప్రాయమైన సంస్థలు (తప్పు/ఒప్పు)

5. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారా ? అని తెలుసోవడానికి ఒపీనియన్ పోలో ఉపయోగపడుతుంది. (తప్పు/ఒప్పు)

6. ఎలక్ట్రానిక్ మీడియా అనేది సామాజిక జీవనానికి అర్ధం పడుతుంది. (తప్పు/ఒప్పు)

7. స్థానిక, జాతీయ విషయాలపై ప్రజలు ఇష్టత చూపరు. (తప్పు/ఒప్పు)

**3. ఈ క్రింది ఖాళీను పూరింపుము.**

1. రేడియో, దూరదర్శన్‌లు ఎవరి ప్రజాభిపాయాన్ని మలచడంలో తోడ్పడతాయి. (అక్షరాస్యులు /నిరక్షరాస్యులు)
2. ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో......................ఉపన్యాసాల మూలంగా సామాన్య ప్రజలు ప్రభావితులవుతుంటారు. ( మహానాయకులు/పౌరులు)
3. సినిమా మరియు డాక్యుమెంటరీలు................ప్రజల ఆలోచలన మీద ప్రభావం చూపుతుంది. (సహజ/అసహజ)
4. నిజమైన ప్రజాభిప్రాయం సాధించడానికి పత్రికలు.....................ఉండాలి (నిష్పక్షపాతంగా /పక్షపాతంగా.
5. పెరుగుతున్న..........................ప్రజాస్వామ్య మనుగడకు గొడ్డలిపెట్టువంటిది. (నిరక్షరాస్యత, అజ్ఞానం/ అక్షరాస్యత , విజ్ఞానం.
6. పటుత్వం కలిగిన, పరిపుష్టమైన ప్రజాభిప్రాయం..................సమాజాన్ని కోరుకుంటుంది. ( సమతౌల్య/అసమతౌల్య)
7. ప్రభావ వర్గాలను ప్రభావ వర్గాలని పిలవడానికి కారణం అవి ప్రభుత్వంపై తెస్తాయి. (వత్తిడి / విమర్శ)
8. ప్రభావ వర్గాలు ................లుగా ఎన్నికలలో పాల్గొనవు ( రాజకీయపార్టీలు/నాన్ వాలెంటర్ గ్రూప్స్)
9. ప్రభావ వర్గాలు..........................సేకరించడానికి సహాయపడతాయి. ( ప్రజాభిప్రాయం /రాజకీయ పార్టీలు)
10. ప్రభావ వర్గాల పనితీరు..........................వివిధ రాజకీయ పద్ధతిలో ఉంటుంది. ( వేరుగా /ఒకేలాగా)
11. నాయకలు మరియు ప్రజలు యొక్క రాజకీయ సంస్కృతి, ధృక్పధంప్రభావ వర్గాలు................. ( ప్రభావితం చేస్తుంది /ప్రభావితం చేయదు)
12. ప్రభావ వర్గాల, ప్రజలను వివిధ..................విషయాలను తేటతెల్లపరుస్తాయి. ( ప్రభుత్వ / ప్రవేటు)
13. ప్రభావ వర్గాలు................కు......................కు మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తాయి. ( ప్రభుత్వ , పౌరుల/ప్రభుత్వం, రాజకీయపార్టీల)
14. ప్రభావ వర్గాల పనులకు ముఖ్య లక్ష్యాలను..............నిర్ణయిస్తాయి. ( రాజకీయ సంస్థలు /సాంఘీక సంస్థలు)
15. తాత్కాలిక ప్రభావ వర్గాలకు ఉదాహరణ............................................ (వరదబాధిత సంఘాలు)
16. ప్రభావ వర్గాలు.....................పద్ధతులతో ప్రభుత్వంపై వత్తిడి తెస్తాయి. (ఉదారమైన/తీవ్రవాద)
17. .......................ప్రభావ వర్గాలు తమ పనులను, హక్కులను సాధించుకుంటాయి. ( బలమైన /బలహీనమైన)
18. ప్రజాభిప్రాయాన్ని తమకు అనుకూలంగా మలుచుకోడానికి..........................సాధనాలను ప్రభావ వర్గాలు ఉపయోగించుకుంటాయి. ( ప్రచార/రహస్య )

# 22

# మతతత్వము, కులము, రిజర్వేషన్లు

ప్రజాస్వామ్య విధానములో ప్రజలు సాధారణంగా విభిన్న పద్ధతులను అనుసరించి సంఘటితముగా రాజకీయాధికారమును పొందుతారు. భారతదేశ రాజకీయాలలో మతతత్వము, కులతత్వము ఆధిపత్యము వహిస్తున్నాయి. భారతదేశ సామాజిక భిన్నత్వము మరియు వైరుధ్యాలను అర్థం చేసుకోవాలంటే కులాలు లేదా మతాలతో ఏర్పడిన వివిధ సమూహాల అస్థిత్వాన్ని అవగాహన చేసుకోవాలి. భారతీయ సమాజంలో ఎంతో కాలంగా నెలకొన్న అసమానతలు, ఆర్థిక దోపిడి, సామాజిక వెలివేత వలన ఎన్నో అలజడులు ఏర్పడి కొనసాగుతూనే ఉన్నాయి.

**లక్ష్యాలు (Objectives):**

1. భారత రాజకీయాలలో మతతత్వ ప్రభావాన్ని వర్ణించగలరు;
2. భారతదేశ ఎన్నికల వ్యవస్థలో కులతత్వం ప్రభావాన్ని వర్ణించగలరు;
3. రిజర్వేషన్ విధానాన్ని, దాని వెనుక ఉన్న హేతువును అర్థము చేసుకోగలరు.
4. ఎన్నికల రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్ విధానాన్ని విశ్లేషించగలరు.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

**1. భారత రాజకీయాలలో కులపాత్రను చర్చించండి?**

స్వాతంత్ర్యానంతరం కులం ప్రాబల్యం పెరగడంతో రాజకీయాలను కుల రాజకీయాలుగా నిర్వచించడం ప్రారంభమైంది.

భారత రాజకీయాలలో జాతీయ స్థాయికంటే రాష్ట్రస్థాయిలో, రాష్ట్ర స్థాయి కంటే స్థానిక స్థాయిలో కులం పాత్ర ఎక్కువగా ఉన్నది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో కంటే గ్రామీణ ప్రాంతాలలో దీని ప్రభావం ఎక్కువ. ఆచార్య మైకేల్ బ్లీచర్ అభిప్రాయంలో "కులం రాష్ట్ర, స్థానిక రాజకీయాలందు ప్రముఖ పాత్ర వహించుచున్నది."

వాస్తవానికి కుల సమూహాలను రాజకీయ పార్టీలు గుర్తించి వాటిని రాజకీయ సమూహాలుగా తయారు చేసుకొని ఓట్లను రాబట్టుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజకీయ పార్టీలు కులాలను తమ ఎన్నికల ప్రయోజనాలకోసం వినియోగిస్తున్నాయి. కులం – రాజకీయాలు రెండూ పరస్పరంగా ఆధారపడి తమ ప్రక్రియలను కొనసాగిస్తున్నాయి.

ఎన్నికల రాజకీయాలలో కుల రాజకీయాల పాత్ర చాలా శక్తివంతమైనది. దేశ ప్రక్రియలో అన్ని స్థాయిలలో కుల ప్రాబల్యాన్ని చూడవచ్చు. అవి:

1. భారతదేశంలో వివిధ స్థాయిలలో జరిగే ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థుల ఎంపిక నియోజక వర్గాలలోని కులప్రాతిపదికగానే జరుగుతుంది.
2. వివిధ నియోజక వర్గాలలో కొన్ని కులాల ఓటర్లు తమ కులానికి చెందిన అభ్యర్థులకే ఓటు చేయుచున్నారు.
3. వివిధ రాష్ట్రాలలో మంత్రవర్గ నిర్మాణంలో ప్రతిభకంటే కులానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతుంది
4. రాజకీయ పార్టీల నిర్మాణం వంటివి కూడా కుల ప్రాతిపదికపైననే జరుగుచున్నవి.
5. గ్రామీణ స్థాయిలో, చిన్న నియోజక వర్గంలో కులాల మధ్య పోటీ చాలా తీవ్రస్థాయిలో ఉంటుంది. అంతేకాక స్థానిక రాజకీయాలలో కులం బలమైన శక్తి ప్రదర్శిస్తుంది.

ఆ విధంగా దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయాలలో కుల ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. కుల వ్యవస్థ సమాజంలో ప్రజలను భిన్న వర్గాలుగా చీల్చి, వారిలో సంకుచితత్వాన్నిపెంచి, పోషిస్తుంది. వయోజన ఓంటింగు హక్కు, వెనుకబడిన కులలను రిజర్వేషన్స్ మొదలగు అనివార్య చర్యలు కులతత్వాన్ని పెంచినవి.

స్వాతంత్ర్యానంతరం కుల రాజకీయాలను రెండు రకాలుగా గుర్తించవచ్చు. మొదటి రకం కుల సంఘాలు ఓబిసి కోటాను గుర్తించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభావితం చేశాయి. రెండవ రకం కుల రాజకీయాలు కేంద్ర ప్రభుత్వ రిజిర్వేషన్ విధానాన్ని ప్రతిఘటించే ప్రయత్నం చేశాయి. మొత్తం మీద రిజర్వేషన్ అంశాలు కుల రాజకీయాలను పెంచి, పోషించి రాజకీయాలలో క్రియాశీలక పాత్రను పోషించడానికి పునాది వేశాయి.

**2. భారతదేశంలో రిజర్వేషన్ విధానాన్ని చర్చించండి?**

**రిజర్వేషన్లకు హేతుబద్ధ కారణాలు :-** దేశంలో సాంఘికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల వెనుకబాటు తనాన్ని దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగ నిర్మాతలు వారిని అభివృద్ధిపరచేందుకై విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలో కొన్ని ప్రత్యేక నిబంధనలను ప్రవేశపెట్టారు. ఆదేశిక సూత్రాలలోని 38, 46 నిబంధనలు ప్రజాసంక్షేమం గురించి, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం పట్ల రాజ్యం నిర్వర్తించవలసిన బాధ్యతలను పేర్కొన్నాయి.

రిజర్వేషన్లు అమలును క్రింది విధంగా పరిశీలిద్దాం.

**1. యస్.సి. మరియు యస్.టి. లకు రిజర్వేషన్లు :-** రాజ్యాంగం వెనుకబడిన వర్గాలను మూడు కేటగిరీలుగా గుర్తించింది. వాటిలో షెట్యూల్ కులాలు, తెగలకు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలను ఇక్కడ పరిశీలిద్దాం. రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు మూడు రకాల రిజర్వేషన్లు కల్పించబడినవి. 1) ప్రభుత్వ మరియు ప్రభుత్వ సంబంధిత ఉద్యోగాలలో రిజర్వేషన్లు, 2) విద్యాసంస్థలలో రిజర్వేషన్లు 3) శాసనసభలలో రిజర్వేషన్లు. 16(ఎ), 320(4) మరియు 333 నిబంధనల ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు 15% మరియు షెడ్యూల్డ్ తెగలకు 7% రిజర్వేషన్లను అన్ని రకాల ప్రభుత్వ సర్వీసులలో ఉద్యోగాలు కల్పించడమైనది. 15(4) నిబంధన ప్రకారం విద్యాసంస్థలలో కల్పించడమైనది. అట్లాగే 29(2) నిబంధన ప్రకారం సాంఘికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలు లేదా యస్.సి., యస్.టి., లకు విద్యాసంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలి.

**2.ఇతర వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు :-** రాజ్యాంగం ఇతర వెనుకబడిన వర్గాలను ప్రత్యేకంగా గుర్తించి, వారికి

రిజర్వేషన్లు కల్పించే విధానాన్ని కేంద్ర, రాష్ట్రాలకు అప్పగించింది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, గుజరాత్, బీహార్ వంటి రాష్ట్రాలలో వెనుకబడిన వర్గాల ఉద్యమాలు బలంగా ఉన్నందున, ఆ రాష్ట్రాలలో విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాయి. కేంద్ర ప్రభుత్వం కొద్దిగా ఆలస్యంగానైనా, మండల కమీషన్ సిఫారసుల ప్రాతిపదికన, దేశంలో 3943 OBC కులాలలను గుర్తించి, కేంద్రప్రభుత్వ మరియు ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే ఉద్యోగాలలో, విద్యా సంస్థలలో 27% రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించినది. తరువాత 1993 నుండి కేంద్ర సర్వీసులలో OBC రిజర్వేషన్ అమలులోకి వచ్చింది.

**3. మహిళా రిజర్వేషన్ ప్రాధాన్యత :–** దేశజనాభాలో మహిళలు సగభాగం ఉన్నారు. కాని మహిళల పరిస్థితులు చాలా బాధాకరంగా ఉన్నాయి. అందుకు కారణం మహిళల్లో ఉన్న నిరక్షరాస్యత, దారిద్ర్యము మరియు వారి పట్ల సామాజిక విలువలు లేకపోవడం. ఈ పరిస్థితులలో కఠినమైన ఇంటి పనుల నుండి వారిని విముక్తిగావించుటకు కొన్ని ప్రయత్నాలు జరిగినవి. మహిళలకు భారత ప్రజాస్వామ్యంలో ప్రతిస్థాయిలో ప్రాతినిధ్యం కల్పించేందుకు రాష్ట్రపాలన సర్వీసులలో రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదనలు వచ్చాయి. ఈ మేరకు విద్యా, ఉద్యోగాలలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించబడినది. అదే విధంగా స్థానిక పాలనా సంస్థలైన పంచాయితీరాజ్ సంస్థలు, నగరపాలక సంస్థలలో కూడా మహిళకు 33% సీట్లు రిజర్వుచేయబడినాయి. చట్టసభలలో రిజర్వేషన్ బిల్లు మాత్రం పార్లమెంటులో పెండింగులో ఉంది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)

**1. మతతత్వము అనగానేమి?**

భారతదేశంలో భిన్నమతాల, నమ్మకాల ప్రజలు జీవిస్తున్నారు. ముఖ్యంగా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు మొదలగు మతాలవారు నివశిస్తున్నారు. వారి మధ్య తరచుగా హింసాత్మక సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. వారిలో ఒకరి విశ్వాసాలను మరొకరు అసహ్యించుకోవడం పరిపాటి అయ్యింది. మతపరమైన అలజడులను ప్రోత్సహించేవారు మతాన్ని ఒక నైతిక ధర్మంగా భావించకుండా, రాజకీయ ఆకాంక్షలను నెరవేర్చే సాధనంగా పరిగణిస్తున్నారు. మతతత్వాన్ని ప్రేరేపించుట వలన మత విద్వేషాలు పెరుగుతున్నాయి.

మతతత్వాన్ని అర్థంచేసుకోవాలంటే సామాజిక వ్యవస్థ మరియు మతవ్యవస్థ మధ్య తేడాను గుర్తించవలసి ఉంది.

1. మతతత్వం ఛాందస స్వభావలపై ఆధారపడి ఉంటుంది.
2. మతం బహిర్గతమైనది. మతవాది తన స్వంతమతమును మిగతా మతాలకన్నా ఉన్నతమైనదిగా భావిస్తాడు.
3. ఇతర మతాలను సహించే గుణము ప్రజలకు ఉండదు.
4. ఇతర మతాల పట్ల అయిష్టతను బహిరంగంగా వ్యక్తంచేస్తారు.
5. ఇతర మతాలు, మత విశ్వాసాలను అడ్డుకోవడానికి ప్రయత్నాలు జరుగుతాయి.
6. మతతత్వం గలవారు అతివాద ధోరణులను కలిగి ఉండి, ఇతర మతస్థులపై హింసను కొనసాగిస్తారు

**2. భారత రాజకీయాలపై లేదా పాలనపై మతతత్వ ప్రభావాన్ని వివరించండి?**

మతతత్వం భారతీయ సమాజాన్ని చాలాకాలం నుండి విభజిస్తూ వచ్చింది. ఛాందస భావాలపై విశ్వాసం, ఇతర మతాలను, మత సముదాయాలను సహించకపోవడం, చారిత్రక వాస్తవాల వక్రీకరణ, మతహింస మతతత్వానికి కారణాలుగా పేర్కొనవచ్చు.

**మతహింస:–** బ్రిటీష్ వలస పాలనాకాలంలో వారు అవలంబించిన 'విభజించు పాలించు' విధానం 1947కు ముందు మత అలజడులకు మూలమైంది. దేశ విభజన తరువాత రెండు మతాలకు చెందిన విశిష్ట వర్గాలు దేశ విభజనకు ఒకరినొకరు ఈ సమస్యకు కారకులని నిందించుకున్నారు. అంతేగాక స్వతంత్ర భారతావనిలో ఎన్నో మతఘర్షణలు జరిగాయి. సమాజంలోని వివిధ వర్గాల మధ్య వ్యత్యాసాలు విభజనలు పెరగటం, ఆర్థిక అసమానతలకు దారితీశాయి. రాజకీయాధికారం కూడా కొన్ని వర్గాలకు పరిమితమయింది.

మతతత్వపార్టీలు మత ప్రచారాన్ని విస్తృతం చేయడంతో మత ఘర్షణలకు కారణమయ్యింది. రాజకీయపార్టీలు అనుసరిస్తున్న విధానాలు కొన్ని సందర్భాలలో మతపరమైన హింసకు కారణమవుతుంది.

సాధారణ అంశాలు కాకుండా కొన్ని ప్రత్యేక స్థానిక అంశాలు కూడా దేశంలో మతహింసకు కారణాలుగా పేర్కొనవచ్చు. స్థానికంగా స్మగ్లర్ల మధ్య, నేర ముఠాల మధ్య, వ్యాపారస్తుల మధ్య అధికారం కోసం జరిగే పోరాటాలు కూడా మతహింసకు కారణమవుతున్నాయి. 1993లో బాబ్రిమసీదు కూల్చిన తర్వాత సంభవించిన మతఘర్షణలు ఇందుకు తార్కాణము. రెండవది కొన్ని పట్టణాలలో మతపరమైన కొట్లాటలు జరుగుతున్నాయి. ఉదా: ఆలీఘర్, హైదరాబాద్ మెదలైనవి. అల్పసంఖ్యాకవర్గాలు నివశిస్తున్న ప్రాంతాలలో ఇరువర్గాలలో వైరాలు పెరిగి, మతఘర్షణలు జరుగుట పరిపాటి. మతఘర్షణలకు కారణాలేమైన, మన సమాజంలో కుల, మతాల గుర్తింపులో వర్గాలు కలిసిపోయాయి. పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి ఎన్నో ప్రధాన సమస్యలు కొనసాగుతున్నప్పటికి, వాటిని కుల, మత సమస్యలుగా మార్చడానికి పాలకవర్గం ప్రయత్నిస్తుంది.

### 5. భారతసమాజంలో కులం పాత్రను చర్చించండి?

భారతదేశ సామాజిక లక్షణాలలో కులము ఒకటి. భారత సామాజిక వ్యవస్థ నిర్మాణానికి కులవ్యవస్థ ప్రాతిపదికకానుంది. భారతసమాజం కులవ్యవస్థ ద్వారా అర్ధమవుతుంది. అయితే కులవ్యవస్థ భారతసమాజంలో ఆర్థిక, సాంఘిక అసమానతలను సృష్టించింది. అధమకులాలు మరియు వెలివేయబడ్డ కులాలకు సంబంధించిన ప్రజలు ప్రయోజనాలకు దూరమై, నిరంతర దోపిడీకి గురవుతున్నారు. దళితుల జీవన పరిస్థితులు హృదయవిదారకంగా ఉన్నాయి. అస్పృశ్యత వీరి జీవనవిధానాన్ని దెబ్బతీసింది.

1. వర్ణవ్యవస్థ ప్రకారం నాలుగు వర్ణాలు ఉన్నాయి. అవి: 1) బ్రాహ్మణులు 2) క్షత్రియులు 3) వైశ్యులు మరియు 4) శూద్రులు. వీరిలో బ్రాహ్మణులు మేధావి వర్గముగాను, క్షత్రియులు పాలకులుగాను, వైశ్యులు ఉత్పాదక వర్గముగాను, శూద్రులు సేవకులు మరియు హీనమైన వృత్తిచేయువారుగాను రూపొందించబడ్డారు. వాస్తవానికి నాలుగు కులాలే కాకుండా వేయి రకాలకు పైగా కులాలు, జాతులతో కులవ్యవస్థ కొనసాగుతుంది. మొత్తంగా చూసినప్పుడు వర్ణవ్యవస్థ ప్రతి జాతిని ఏదో ఒక వర్గములో చేరుటట్లు చేస్తుంది.

2. కులం అనేది ఒకానొక ప్రాంతంలో సాంప్రదాయ వృత్తులను చేపట్టే ఒక జనసముదాయము. కాని పుట్టుక ఆధారంగా వ్యక్తి కులంలో సభ్యత్వం పొందుతున్నాడు. కాబట్టి వృత్తిని బట్టి గాక పుట్టుకే కులానికి ఆధారమవుతుంది. ఆహారము, వివాహమునకు సంబంధించి కొన్ని నియమాలను కులసంఘాలు రూపొందించి, అమలుపరుస్తున్నాయి. వాటిని ధిక్కరించిన వారిని కులం నుండి వెలివేయడం జరుగుతుంది.

ఆ విధంగా కులం ఒక సమూహ గుర్తింపును పొంది, నూతన ఆలోచనలను, సంస్థలు, పెంపొందించి, బలోపేతము అయ్యింది. భారత స్వాతంత్ర్య పోరాటంలోను, స్వాతంత్ర్యానంతరం కులాలు, జాతులు రాజకీయ సమీకరణకోసం ప్రయత్నించి, అనుకున్న లక్ష్యాలు సాధించుకున్నాయి. రాజ్యాంగ నిర్మాతలు కూడా వెనుకబడిన కులాల అభివృద్ధిని కాంక్షించి, షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించారు.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. భారతసమాజంలో కులం పాత్రను వివరించండి?**

భారతదేశ సామాజిక లక్షణాలలో 'కులము' ఒకటి. భారతసామాజిక వ్యవస్థ నిర్మాణానికి కులవ్యవస్థ ప్రాతిపదిక. అయితే కులవ్యవస్థ భారత సమాజంలో ఆర్థిక, సాంఘిక అసమానతలను సృష్టించింది. వర్ణవ్యవస్థ ప్రకారం నాలుగు వర్ణాలు ఉన్నాయి. అవి: 1) బ్రాహ్మణులు 2) క్షత్రియులు 3) వైశ్యులు మరియు 4) శూద్రులుగా సృష్టించబడ్డారు. అధము కులాలు మరియు వెలివేయబడ్డ కులాలకు సంబంధించిన వారు నిరంతరం దోపిడీకి గురవుతున్నారు.

**2. మతతత్వం అనగానేమి తెల్పుము?**

భారతదేశములో భిన్నమతాలు, నమ్మకాల ప్రజలు జీవిస్తున్నారు. ముఖ్యంగా హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, భౌద్దులు, జైనులు మొదలగు మతాలవారు నివసిస్తున్నారు. వారి మధ్య తరచుగా హింసాత్మక సంఘటనలు చోటుచేసుకొంటున్నాయి. మతతత్వాన్ని అర్థంచేసుకోవాలంటే క్రింది అంశాలను గుర్తించుకోవాలి. అవి:

1. మతతత్వం చాందస స్వభావాలపై ఆధారపడి ఉంటుంది.
2. మతం బహిర్గతమైనది. మతవాది తన స్వంతమతమును మిగతా మతాలకన్నా ఉన్నతమైనదిగా భావిస్తాడు.
3. ఇతర మతాల పట్ల అయిష్టతను వ్యక్తంచేయుట మొదలగునవి.

**3. భారతదేశం రిజర్వేషన్ విధానమును వివరించండి?**

దేశంలో సాంఘికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల వెనుకబాటుతనాన్ని దృష్టిలో ఉంచుకొని, రాజ్యాంగ నిర్మాతలు వారిని అభివృద్ధిపరచేందుకై, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలో కొన్ని ప్రత్యేక నిబంధనలను ప్రవేశపెట్టారు.

**4. మండల కమీషన్‌ను గూర్చి వ్రాయుము?**

1978లో బి.పి. మండల్ అధ్యక్షతన రెండవ జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్‌ను నియమించడం జరిగింది. ఇందిరాసహనికేసు, 1992 లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశం ప్రకారం 340నిబంధన ఆధారంగా 1992, పార్లమెంటు ఒక చట్టం ద్వారా ఈ కమీషన్‌ను ఏర్పాటుచేసింది. ఇది చట్టపరమైన కమీషన్, 1993 ఏప్రిల్ 2న, అమలులోకి వచ్చింది.

**నిర్మాణం:-** ఈ కమీషన్‌లో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మరియు నలుగురు సభ్యులుంటారు. సుప్రీంకోర్టు/హైకోర్టు మాజీన్యాయమూర్తి ఈ కమీషన్‌కు అధ్యక్షుడిగా ఉంటారు. వీరి పదవీకాలం 3 సంవత్సరాలు.

**విధులు:-** 1) ఏదైనా పౌరసమూహం నుండి తమను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చమని వచ్చే అభ్యర్థనను పరిశీలిస్తుంది. 2) వెనుకబడిన తరగతులకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలిస్తుంది. 3) వెనుకబడిన తరగతుల జాబితాల సవరణను చేపడుతుంది.

**5. యస్.సి., యస్.టి., లకు రిజర్వేషన్లు గూర్చి తెల్పుము?**

రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలలకు, తెగలకు మూడు రకాల రిజర్వేషన్లు కల్పించబడినవి. అవి: 1) ప్రభుత్వ మరియు ప్రభుత్వ సంబంధిత ఉద్యోగాలలో రిజర్వేషన్లు 2) విద్యా సంస్థలలో రిజర్వేషన్లు 3) శాసనసభలలో రిజర్వేషన్లు, షెడ్యూల్డ్ కులాలకు 15% మరియు షెడ్యూల్డ్ తెగలకు 7% రిజర్వేషన్లను అన్ని రకాల ప్రభుత్వ సర్వీసులలో ఉద్యోగాలు కల్పించడమైనది.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**I.A. ఖాళీలను పూరించుము.**

1. భారతదేశములో మతతత్వ ధోరణి ....................................... నుండి గుర్తించవచ్చును. ( A )
   A) బ్రిటీష్‌వారి విభజించుపాలించు విధానము B) స్వతత్ర్య పోరాటము C) భారత లౌకికివిధానము
2. మతతత్వము యొక్క ముఖ్య లక్షణాలు ....................మరియు ....................... (అసహనం, అతివాదం)
3. రాజకీయ వర్గము మరియు............................ కలసి దేశంలో మతఘర్షణలు సృష్టించాయి. (క్రిమినల్స్)
4. ......................... సమస్యల పరిష్కారమే మతతత్వ సమస్య సంపూర్ణ పరిష్కారానికి అవకాశముంటుంది.

**B. ఖాళీలను పూరించుము.**

1. .................................... సామాజిక నిర్మాణానికి పునాది. (కులాలు)
2. కులవ్యవస్థ ............................. నిర్మించబడినది. (క్రమానుగత శ్రేణిపై)
3. కులవ్యవస్థలో ............................ అని కూడా చెప్పవచ్చును. ఇది......................................... పని విభజన ద్వారా వివరించవచ్చును. (వర్ణ వ్యవస్థ, సాంఘిక)
4. కులవ్యవస్థను వృత్తి అవకాశమును బట్టి గాక ..................... ఆధారముగా నిర్ధారించబడుతుంది. (కులము)

**C. ఖాళీలను పూరించుము.**

1. భారతరాజ్యాంగం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు .................. మరియు .................. శాతము రిజర్వేషన్లు కల్పించినది. (15% 7%)
2. భారతరాజ్యాంగం ............................ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించలేదు. (ఇతర)
3. ................................. కమీషన్ OBC లకు రిజర్వేషన్లు కల్పించాలని సూచించింది. (మండల)
4. సుప్రీంకోర్టు ప్రకారం .............................. OBC రిజర్వేషన్‌కు అర్హులు కారు. (క్రిమిలేయర్)



# 23

# పర్యావరణ అవగాహన

మన చుట్టూ ఆవరించి ఉన్న ప్రతిదాన్ని సమిష్టిగా పర్యావరణము (ఎన్విరాన్‌మెంట్) అని పిలుస్తారు. మన చుట్టూ జీవులు, నిర్జీవులు ఆవరించి ఉంటాయి. జీవరాశిని ప్రభావితము చేసే సజీవ, భౌతిక మూల పదార్థాల కలయికయే 'పర్యావరణము' అని చెప్పవచ్చు.పర్యావరణములో మనము జీవిస్తాము. పర్యావరణ వనరులైన గాలి, భూమి, నీరు వంటివి మన అవసరాలకు ఉపయోగపడతాయి. ప్రజల అవసరాలను తీర్చడమే అభివృద్ధి లక్ష్యం. నిరంతరము పెరుగుతున్న మన అవసరాలను తీర్చుకొనుటకు పర్యావరణంపై ఒత్తిడి పెంచుతున్నాము. కనుక మనం వాటి రక్షణ పట్ల అవగాహన పెంచుకోవాల్సి ఉంటుంది. పర్యావరణ పరిరక్షణ కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయి. పర్యావరణ వనరులను చాలా జాగ్రత్తగా వినియోగించుకొంటూ వాటి తరుగుదలను ఆపడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ పాఠంలో పర్యావరణ అర్థం, పర్యావరణ తరుగుదలకు కారణాలను వివరించబడ్డాయి. అట్లాగే పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత గూర్చి చర్చించబడింది.

**లక్ష్యాలు (Objectives):**

1. పర్యావరణ తరుగుదలకు కారణమవుతున్న అంశాలను గుర్తించడం;
2. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన జాతీయ మరియు అంతర్జాతీయ ఒప్పందాలను తెలుసుకోవడం.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. పర్యావరణం మెరుగుపడటానికి భారతప్రభుత్వం చేపట్టిన వివిధ చర్యలను విశ్లేషింపుము?**

**జ: కాలుష్య నియంత్రణకు భారత ప్రభుత్వం చేపట్టిన చర్యలు:**

**1. పర్యావరణ న్యాయస్థానాలు:–** భారత ప్రభుత్వం న్యాయస్థానాలను ఏర్పాటు చేసి, కార్మాగారాల వల్ల పర్యావరణ కాలుష్యానికి వ్యతిరేకంగా సత్వర న్యాయాన్ని కల్పించి, పేదలకు న్యాయాన్ని చేయడం.

**2. పర్యావరణ అనుకూల ఉత్పత్తులు:–** మార్కెట్టులోకి వస్తున్న అన్ని వస్తువులు పర్యావరణానికి అనుకూలంగా ఉండేటట్లు తగిన చర్యలను చేపట్టినది. కొన్ని నిబంధనలను రూపొందించి, వాటిని పాటించడానికి ఐ.యస్.ఐ. మార్కు ఇవ్వబడినది.

**3. లీడ్ (సీసము) లేని పెట్రోలు :–** భారతదేశంలో పెట్రోల్ ఉత్పత్తి ఎక్కువ లీడ్ శాతాన్ని కలిగి ఉంది. కావున పెట్రోల్‌లో లీడ్ లేకుండా రిఫైనరీలలో జరుగుతున్న ఉత్పత్తికి తగిన చర్యలు తీసికొనబడినాయి.

**4. హానికరమైన పురుగు మందులపై నియంత్రణ :–** డి.డి.టి. బి.హెచ్.సి., ఆల్ట్రిన్, మలాథియన్ వంటి ఎనిమిది రకాల పురుగు మందులపై నియంత్రణ విధించింది. వాటి స్థానంలో జీవ సంబంధమైన పురుగుమందుల తయారీకి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**5. జాతీయ వ్యర్థ పదార్థాల నిర్వహణ మండలి:–** థర్మల్ పవర్ కేంద్రాలు, ఇటుక బట్టీలు, సిమెంటు కర్మాగారాల నుంచి విడుదలయ్యే దూళి, నగరాలలోని చెత్త, మురికి కాలువల నుండి విడుదలయ్యే వ్యర్ధపదార్థాలలో కనీసం 40 టన్నుల వ్యర్థ పదార్థాలను అదుపుచేయడానికి ఒక నియంత్రణ మండలి ఏర్పాటైంది.

**6. మోటారు వాహనాల కాలుష్యము:–** మోటారు వాహనాల ద్వారా వెటువడే కాలుష్యాన్ని నియంత్రించేందుకై కాలుష్య నివారణ చర్యలను ఖచ్చితంగా అమలు వరుస్తున్నారు. వాహనాలను వాడుతున్న వారిపై జరిమానాలు విధిస్తున్నారు.

**7. పబ్లిక్ లైయబిలిటీ ఇన్సురెన్స్ :–** అన్ని కర్మాగారాలకు ఇది చట్టబద్ధంగా వర్తిస్తుంది. ప్రజా కాలుష్యానికి కర్మాగారాల ద్వారా విడుదలయ్యే కాలుష్యాల వలన ప్రజలకు ఆపద ఏర్పడి, 48 గంటలలో బాధితులకు భీమా సౌకర్యాన్ని అందించేందుకు చర్యలు తీసికోబడినాయి.

**8. సముద్రం ఒడ్డున హోటళ్ళు రద్దు :–** సముద్రం ఒడ్డున ఎన్నో హోటళ్లు నిర్మాణం జరుగుతుంటాయి. అవి బీచ్‌లకు అడ్డం ఉండటాన్ని నివారించే ఎన్నో చర్యలను ప్రభుత్వం ఆరంభించింది.

**9. జాతీయ నదుల కార్యాచరణ ప్రణాళిక:–** జాతీయ స్థాయిలో నీటివాడకం, వ్యర్ధ పదార్థాల నిర్వహణ విధానానికి ఒక ప్రణాళికను రూపొందించాలని జాతీయ నదుల అథారిటీ ఒక విధానాన్ని ప్రతిపాదించింది.

**10. సౌరశక్తి కమీషన్ :–** భారత ప్రభుత్వం సౌరశక్తి కమీషన్ ఒకదానిని ఏర్పాటు చేసింది. దాని ద్వారా జాతీయ స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు గల కార్యకలాపాలను వికేంద్రీకరించాలని ప్రయత్నిస్తుంది.

**11. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం నిషేధం :–** బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగడాన్ని నిషేధించినది. ఈ విసయంలో ఢిల్లీ ప్రభుత్వం అందరికన్న ముందు కొన్ని చర్యలు తీసికొంది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. పర్యావరణం, పర్యావరణ క్షీణత అర్థాన్ని వివరించండి?**

మన చుట్టూ ఆవరించి ఉన్న ప్రతిదాన్ని సమిష్టిగా 'పర్యావరణము' అని అంటాము. పర్యావరణములో మనము జీవిస్తాము. పర్యావరణము మన జీవనానికి చాలా ప్రధానము. పర్యావరణంతో సంబంధం లేని వ్యక్తి జీవనాన్ని అవగాహన చేసుకోవడం అసాధ్యం.

**1. పర్యావరణము – అర్థం :–** మన చుట్టూ జీవులు, నిర్జీవులు ఆవరించి ఉంటాయి. "జీవరాశిని ప్రభావితం చేసే సజీవ, భౌతిక మూలపదార్థాల కలయికయే "పర్యావరణము" అని చెప్పవచ్చు. పర్యావరణ పరిరక్షణ తక్షణ అవసరమంటే మనం ఆపద నుండి విముక్తి పొందడమే. మనకు ప్రతిరోజు పర్యావరణ వనరులైన గాలి, భూమి, నీరు వంటివి మన అవసరాలకు ఉపయోగపడతాయి. ప్రజల అవసరాలను తీర్చడమే అభివృద్ధి లక్ష్యం. నిరంతరము పెరుగుతున్న మన అవసరాలను తీర్చుకొనుటకు పర్యావరణముపై ఒత్తిడి పెంచుతున్నాము.

**2. పర్యావరణ క్షీణత అనగానేమి?** పర్యావరణము మన జీవనానికి ప్రధానమనే విషయం తెలిసిందే. మనం ప్రతిరోజు పర్యావరణ వనరులను వినియోగిస్తాము. ఆ వనరులలో పునరావృత్తమయ్యేవి. పునరావృత్తంకానివి అని రెండు రకాలు. పునరావృత్తం కాని కొన్ని బొగ్గు, పెట్రోలు వంటివి అంతరించడానికి అవకాశముంది. కనుక వాటి వినియోగం పట్ల మనం ఎంతో జాగ్రత్తగా ఉండాలి. మానవ కార్యక్రమాలు కూడా పర్యావరణాన్ని ప్రభావితం చేస్తున్నాయి. శాస్త్ర, సాంకేతాకాభివృద్ధి కూడా పర్యావరణ నాణ్యతను తగ్గించడానికి దోహదపడుతున్నాయి.

పర్యావరణ క్షీణత మానవ ఉనికికే పెనుప్రమాదంగా మారింది. మానవ ఉనికి, మనగడలకు పర్యావరణ

పరిరక్షణ అత్యంత అవసరమనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలి. ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ, పర్యావరణ తరుగుదల క్రమంగా ఆరంభమైంది. ముఖ్యంగా భూగర్భజలాలు తిరిగిపొందే శక్తికి మించి మనం ఉపయోగించు కోవడం వలన భవిష్యత్తులో పూర్తిగా వాటిని కోల్పోయే ప్రమాదం ఉంది. కనుక వాటిపట్ల రక్షణ అవగాహన పెంచుకోవలసి ఉంది. అలాగే సహజ వనరులైన భూమి, గాలి, నీరు వంటి వాటిని మనం ఎంతో తెలివిగా, న్యాయబద్ధంగా వినియోగించుకోవాలి. అట్లాగే వర్తమాన, భావితరాలకు అందుబాటులో ఉండే ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని పెంపొందించేందుకు కృషిచేయాలి.

**2. ఏవైనా రెండు పర్యావరణ సమస్యలను చర్చించండి?**

మానవ జీవనానికి పర్యావరణం ప్రధానమనే విషయం తెల్సిందే. ఈ క్రిందివి కొన్ని పర్యావరణ సమస్యలుగా పేర్కొనవచ్చు. అవి:

**1. భూమి, గాలి, నీరు :-** భూమి, నీటి కాలుష్యాలు వృక్షాలు, జంతువులు మానవులు ప్రభావితం చేస్తున్నాయి. దాంతో భూసారం తగ్గిపోయి వ్యవసాయానికి పనికిరాకుండా పోతున్నాయి. ప్రతి సంవత్సరం 5 నుండి 7 హెక్టార్ల భూమి ఈ నష్టానికి గురౌతుంది. భూసార క్షీణత గాలి, నీరు వల్ల కూడా విపరీతంగా పెరుగుతుంది. తరచుగా సంభవించే వరదలు, అడవులు అంతరించడం, నదీ పరివాహక ప్రాంతాలలో ఇసుకమేట వేయడం, సరిగాలేని డ్రైనేజి వ్యవస్థ ప్రాణ మరియు ఆస్థి నష్టాలు వంటి ఎన్నో విపత్తులకు దారితీస్తుంది. సముద్రాలలో అణువ్యర్ధ పదార్ధాలను వేయడంతో సముద్ర జలాలు విషపూరితమై సహజవాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి.

**2. జనాభివృద్ధి :-** జనాభివృద్ధి చెందడంతో ప్రజలు తినడానికి, పీల్చడానికి కావలసిన వనరులైన భూమి, అడవులు, గాలిపై అధికవత్తిడి ఏర్పడి, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. పెరుగుతున్న జనాభా భూమిపై ఒత్తిడిని పెంచి, ఉత్పాదకశక్తి తగ్గుదలకు, అడవుల క్షీణతకు దారితీస్తుంది. అడవులు క్షీణత వల్ల అటవిక జంతువులు అంతరించడం, భవిష్యత్తులో వివిధ జాతులు కనబడకుండా పోతున్నాయి. తద్వారా మానవ జాతికి అది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎంతో నష్టాన్ని కలిగిస్తుంది. జనాభా పెరుగుదల సహజ పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా, ఆర్థిక, సాంఘిక, రాజకీయ అంశాలపై కూడా ఎంతో దుష్ప్రభావాన్ని చూపుతుంది.

**3. పట్టణీకరణ :-** పట్టణీకరణ కూడా కాలుష్యానికి మరో కారణము. పర్యావరణానికి అది ఎంతో ప్రమాదకరం. పట్టణీకరణ అనగా 'గ్రామాలనుండి పట్టణాలకు ప్రజలు వలసపోవడం'. అంటే పట్టణీకరణ వలన మురికి, రోగము మరియు విపత్తులు ఏర్పడుతున్నాయి. గృహాల ద్వారా డ్రైనేజి సమస్య, అనారోగ్యం, అతిగా నీటి, కరెంటు వాడకం జరుగుతున్నాయి. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో వంట చెఱకు అతిగా ఉపయోగించడం, పశుగ్రాసం మరియు ఇతర సహజవనరులు పర్యావరణ తరుగుదలకు కారణమవుతున్నాయి.

**4. పారిశ్రామికీకరణ :-** పారిశ్రామికీకరణ వలన రవాణా, సమాచార సౌకర్యాలు విస్తరించి పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుంది. అంతేకాకుండా సహజవనరులు విపరీతంగా తరిగిపోతున్నాయి. ఇవి రెండు రకాలుగా విపరీతమైన నష్టానికి దారితీస్తుంది. వేడి పెరగడము, కార్బన్ డై ఆక్సైడ్, రేడియో ఆక్టివ్, అణు వ్యర్ధ పదార్ధాలు మొదలైనవి పర్యావరణానికి ఆటంకంగా ఉన్నాయి. వేరొక విధంగా సాంప్రదాయ ఇంధన వనరుల వినియోగం సహజవనరుల నష్టానికి కారణమవుతున్నది. దాంతో భావితరాలను పట్టించుకోకుండా మనము ప్రపంచాన్ని నిర్మించినట్లయింది.

**3. నిరంతర అభివృద్ధి అనగా ఏమిటో వివరించండి?**

పర్యావరణ అంశాలు చాలా ముఖ్యమైనవి. వాటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించలేకపోతే మానవ జీవితమే దుర్భరమవుతుంది. వాస్తవానికి మానవ అవసరాలు పెరగటం, తద్వారా పర్యావరణం కొంత వరకు వారి అవసరాలను తీర్చగలిగినప్పటికి, జనాభా పెరుగుదల, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధిలో వచ్చిన మార్పుల వలన పర్యావరణం

తన శక్తిని కోల్పోతుంది. పర్యావరణ మార్పులకు అనుగుణంగా దాని కొనసాగింపు. పరిరక్షణ మరియు అభివృద్ధిని సాధించడమే మన తక్షణ అవసరం.

**నిరంతర అభివృద్ధి భావన :-** పర్యావరణం, అభివృద్ధికి సంబంధించిన విషయాలపై ఏర్పాటైన అంతర్జాతీయ కమీషన్ (బ్రంట్ లాండ్ కమీషన్) 1987లో "ఉమ్మడి భవిష్యత్తు" అనే శీర్షికతో ఒక నివేదికను రూపొందించింది. దానిలో "నిరంతర అభివృద్ధి భావన గురించి ప్రస్తావించింది. నిరంతర అభివృద్ధి భావన అంటే భవష్యత్ తరాలకు సంబంధించిన అవసరాలను తీర్చేవాటికి ఆటంకం ఏర్పడకుండా ఆధునిక అవసరాలను తీర్చుకోవడం. 'అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ' సమ్మిళితం చేయడమనేది ఆధునిక భావనగా ఉండాలి. ప్రజల సంక్షేమం, నిరంతర అభివృద్ధి కొనసాగే విధంగా ఉండాలి.

ప్రముఖ పర్యావరణ మేధావులైన కార్, బ్రౌన్, స్కూమాచర్ వంటివారు పర్యావరణం నిరంతర అభివృద్ధితో కూడుకొని ఉండాలని కోరుకున్నారు. వారు కాలుష్యానికి ప్రాధాన్యతనివ్వలేదు. అవి: 1) శక్తి సంబంధిత వనరులను పునరుత్పత్తిని పెంచడానికి కంటే, మానవ అవసరాలకు నిజంగా ఏవి సంతృప్తినిస్తాయో వాటి అభివృద్ధికి ప్రయత్నించడం. వారు కుటీర పరిశ్రమలను ఆమోదించి తద్వారా స్వయం సమృద్ధిని సాధించాలని భావించారు. వికేంద్రీకరణ విధానాన్ని కూడా ప్రతిపాదించారు.

నిరంతర అభివృద్ధి భావన అభివృద్ధి కంటే పర్యావరణానికి, మార్పు కంటే స్థిరత్వానికి, వ్యక్తి భౌతిక అభివృద్ధి కంటే వ్యక్తి కోరికల నియంత్రణకు, పర్యావరణ ధ్వంసం కంటే దోపిడి చేయకుండా ఉండటానికి అధిక ప్రాధాన్యతనిస్తుంది. ఇది పర్యావరణంతో కూడిన అభివృద్ధి కంటే, వృద్ధితో సంబంధం లేని పర్యావరణానకి అధిక ప్రాధాన్యత ఇస్తుంది.

వాస్తవంగా జీవావరణ క్షీణతను ఆపాలి. పర్యావరణ పరిస్థితులను మెరుగుపరచేందుకు అందరినీ భాగస్వామ్యులను చేసినప్పుడే పర్యావరణ క్షీణతను అదుపు చేయవచ్చునని మేధావులు, కార్యకర్తలు వాదిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరూ బాధ్యులుగా భావించాలి.

**4. భారత జాతీయ పర్యావరణ విధానము ముఖ్య లక్షణాలను పేర్కొనుము?**

1. సురక్షిత, ఆరోగ్యకరమైన, ఉత్పాదక శక్తితో కూడిన పర్యావరణాన్ని పరిరక్షించి అభివృద్ధి పరచడం.
2. గుణాత్మక జీవనాన్ని పెంపొందించే గ్రామీణ, పట్టణ వాసులను అభివృద్ధి చేయడం.
3. పర్యావరణ ప్రాధాన్యత జీవనాధార సూత్రాలను బేరీజు వేసి, పర్యావరణాన్ని పరిరక్షించే వాటిని చేర్చి, ప్రణాళికలను అభివృద్ధిపరచడం.
4. పర్యావరణ రక్షణ టెర్నాలజీని పెంపొందిచడం, వనరుల పునర్వియోగము మరియు వ్యర్ధపదార్థాలను ఉపయోగించడం.
5. సహజ సంపదను మరియు వన్యప్రాణుల సంరక్షణా కేంద్రాలను సృష్టించి, దేశంలో జీవ వైరుధ్యాలను సంరక్షించడము.
6. సహజసిద్ధమైన సముద్ర ప్రాంతాల ప్రత్యేక ఆర్థిక మండలిని స్థాపించి, పర్యావరణాన్ని కాపాడుట.
7. చారిత్రక, సాంస్కృతిక జ్ఞాపిక చిహ్నాలను కాలుష్యం నుండి రక్షించి, శాస్త్రీయంగా తీర్చిదిద్దడం.
8. పర్యావరణ నియమాలను రూపొందించి, వాటిని అందరికి అందుబాటులోకి తీసుకొనిరావడం.
9. పర్యావరణానికి సంబంధించిన విద్యను అన్ని స్థాయిలలో అందుబాటులో ఉంచడం.
10. పర్యావరణ వాస్త్ర, సాంకేతిక మరియు సామాజిక అంశాలపై పరిశీలనగావించి, పర్యావరణాన్ని రక్షించడం.
11. దేశంలో ఉన్న జీవశాస్త్రవేత్తలను, పర్యావరణవేత్తలను ప్లానర్స్‌ను, నిర్వాహకులను గుర్తించి, వారి శక్తిని, ఆలోచనలను జాతీయాభివృద్ధికి వినియోగించడం.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. పర్యావరణము అనగానేమి?**

మనచుట్టూ ఆవరించి ఉన్న ప్రతిదానిని సమిష్టిగా 'పర్యావరణము' అని అంటాము. మన చుట్టూ జీవులు, నిర్జీవులు ఆవరించి ఉంటాయి."జీవరాశిని ప్రభావితం చేసే సజీవ, భౌతిక మూలపదార్థాల కలయికయే పర్యావరణము" అని చెప్పవచ్చు. మనకు ప్రతిరోజు పర్యావరణ వనరులైన గాలి, భూమి, నీరు వంటివి మన అవసరాలకు ఉపయోగపడతాయి. నిరంతరము పెరుగుతున్న మన అవసరాలను తీర్చుకొనుటకు పర్యావరణముపై బత్తిడి పెంచుతున్నాము.

**2. పర్యావరణ క్షీణత అనగానేమి?**

మనం ప్రతిరోజు పర్యావరణ వనరులను వినియోగిస్తాము. ఆవనరులలో పునరావృత్తమయ్యేవి, పునరావృత్తం కానివి అని రెండు రకాలు. పునరావృత్తం కాని బొగ్గు, పెట్రోలు వంటివి అంతరించడానికి అవకాశముంది. కనుక వాటి వినియోగం పట్ల మనం ఎంతో జాగ్రత్తగా ఉండాలి. శాస్త్ర, సాంకేతికాభివృద్ధి పర్యావరణ నాణ్యతను తగ్గించడానికి దోహదపడుతున్నాయి. పర్యావరణ క్షీణత మానవ ఉనికికే పెనుప్రమాదంగా మారింది. ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ, పర్యావరణ తరుగుదల క్రమంగా ఆరంభమైంది.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**తప్పు, ఒప్పులను గుర్తించుము.**

1. బొగ్గు పునరుత్పత్తి గల వనరు (తప్పు, ఒప్పు)
2. శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి పర్యావరణ తరుగుదలను దోహదపడే ఒక ప్రధాన కారకము(తప్పు, ఒప్పు)
3. జనాభా పెరుగుదల భారతదేశములో పర్యావరణ క్షీణతకు దోహదపడదు. (తప్పు, ఒప్పు)
4. వృక్షాలు – పునరుత్పత్తి వనరులకు ఉదాహరణ. (తప్పు, ఒప్పు)

1. రెండు ముఖ్య అంతర్జాతీయ పర్యావరణ సమావేశాలను గుర్తించండి?

జ. స్టాక్‌హోమ్, రియో సమావేశాలు

2. ఏ ప్రపంచ కమీషన్ నిరంతర అభివృద్ధిని బహుళ ప్రచారం చేసినది?

జ. బ్రంట్ లాండ్ కమీషన్

3. ఏవేని మూడు భారత జాతీయ పర్యావరణ విధాన లక్ష్యాలను తెల్పండి?

జ. ఎ) సురక్షిత, ఆరోగ్యకరమైన, ఉత్పాదకశక్తితో కూడిన పర్యావరణాన్ని పరిరక్షించి అభివృద్ధి పరచడం.

బి) గుణాత్మక జీవనాన్ని పెంపొందించే గ్రామీణ, పట్టణ వాసులను అభివృద్ధి చేయడం.

సి) సహజసిద్ధమైన సముద్ర ప్రాంతాల ప్రత్యేక ఆర్థిక మండలిని సృష్టించే పర్యావరణాన్ని కాపాడటం.

4. పర్యావరణ కాలుష్యాన్ని అదుపుచేయడానికి భారత ప్రభుత్వం తీసుకొన్న మూడు చర్యలను గుర్తించండి?

జ. ఎ)పర్యావరణ న్యాయస్థానాలు

బి)పర్యావరణ అనుకూల ఉత్పత్తులు

సి)హానికరమైన పురుగు మందులపై నియంత్రణ

# 24

# సుపరిపాలన




మనమంతా మన ప్రభుత్వాన్ని మంచిదిగాను, సమర్థవంతమైనదిగా ఉండాలని కోరుకుంటాము మరియు ఊహిస్తాము. వాస్తవముగా సురక్షిత మరియు ఆనందదాయకమైన జీవన పరిస్థితులను కల్పించడము కోసము ఆవిర్భవించిన రాజ్యము ఉత్తమ జీవనము అందించడము కోసము కొనసాగుతుంది.

**లక్ష్యాలు (Objectives) :**

1. సుపరిపాలన లక్ష్యాలు లేదా ప్రధాన అంశాలైన జవాబుదారీ తనము, పారదర్శకత మొదలగునవి వర్ణించగలరు;
2. సుపరిపాలనకు ప్రధాన ఆటంకాలైన అవినీతి, అధిక జనాభా మరియు హింసా సంస్కృతి మొదలగునవి చర్చించగలరు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

1. **సుపరిపాలనకు మూడు ముఖ్య లక్షణాలను గుర్తించుము. సుపరిపాలనలో జవాబుదారితనం మరియు దాని ప్రాధాన్యతను చర్చించండి ?**

జ) సుపరిపాలన భవిష్యత్ సమాజ అవసరాలను తీర్చేదిగా ఉంటుంది. ఇది అవినీతిని అనవసర జాప్యాన్ని తగ్గిస్తుంది. అణగారిన, బలహీన వర్గాల, అల్ప సంఖ్యాక వర్గా ఆకాంక్షలను, నిర్ణయీకరణలో ప్రతిబింబించేలా చేయడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ప్రజాస్వామ్యా స్వశక్తీకరణ, సమత, సమన్యాయ పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి, ఆమోదయోగ్యత, సమత, కార్యసాధన సామర్థ్యం జవాబుదారీ తనం అనే పద్ధతులను కలిగి ఉంటుంది.

1. **భాగస్వామ్యము** – స్వశక్తీకరణ : సుపరిపాలనలో స్త్రీ, పురుష తారతమ్యం లేకుండా భాగస్వామ్యం కావడం అనేది కీలకాంశము. విధాన నిర్ణయాలలో సమాజంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతులు ద్వారా తీసుకోవడం జరుగుతుంది. కీలక నిర్ణయాలు ప్రజలు భాగస్వామ్య ఆమోదంతోనే సాధ్యమవుతాయి.

2. **సమ న్యాయం :** చట్టపాలన, వివక్షతలేని చట్టాలు,స్వతంత్ర న్యాయవ్యవస్థ, మానవ హక్కుల రక్షణ, మైనారిటీ హక్కులను కాపాడటము అనేవి సుపరిపాలనలో ముఖ్యమైనవి.

3. **పారదర్శకత :** నియమ నిబంధనల ఆధారంగా రహస్యాలకు తావులేకుండా నిర్ణయాలు తీసుకొని వాటిని అమలు చేయడమే పారదర్శకత, పాలనలో తీసుకున్న నిర్ణయాలను ప్రజలదరికి స్వేచ్ఛాయుత వాతావరణంలో అందుబాటులో ఉండాలి. సమాచారం తేలికైన భాషలో అందరికి అర్థమయ్యేలా ఉండాలి.

4. **బాధ్యతాయుత వైఖరి:** పాలనలోతీసుకున్న నిర్ణయాలు, వాటి ఫలితాలకు ఉద్యోగులు, రాజకీయ నాయకుల బాధ్యత వహించాలి, ప్రజలు, సంస్థలు కోరిన సేవలను నిర్ణీత సమయంలో జాప్యంలేకుండా అందించడమే సుపరిపాలన లక్ష్యం.

5. **అమోదయోగ్యత :** సుపరిపాలన వివిధ వర్గాల సంస్థల ఆకాంక్షలు, అభిప్రాయాలకు మధ్యగల వైరుధ్యాలను తొలగించి సహజ ఉమ్మడి శ్రేయస్సు అనే లక్ష్యంతోపరిష్కారాలను సూచించాలి. దానికి ప్రజల ఆమోదం ఉండేలా చూడాలి.

6. **సమత :** సమాజ శ్రేయస్సు ఆ సమాజ సభ్యులందరూ సమాజ కార్యక్రమాలలో తాము బయటవారం కాదనే భావంతో పాల్గొన్నప్పుడే సాధ్యమవుతుంది. ముఖ్యంగా అణగారిని వర్గాలను వారి అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం ద్వారా మాత్రవే సమత సిద్ధిస్తుందిని చెప్పవచ్చు.

7. **కార్యసాధకతతో – సామర్థ్యం :** వనరులు సద్వినియోగం, పర్యావరణానికి హానిచేయని పద్ధతిలో సహజ వనరులను సమర్ధవంతంగా కార్య సాధకతతో ఉపయోగించడమే సుపరిపాలన లక్ష్యం. సేవలో నాణ్యత, వేగవంతం వల్లనే ఇది సాధ్యమవుతుంది.

**2. సుపరిపాలన ప్రధాన ఆటంకాలను చర్చించండి.**

జ) జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక దేశాలలో సుపరిపాలనను అందించటానికి ప్రత్యేక శ్రద్ధను కనపర్చడం జరుగుతుంది. అదే సందర్భంలో ఆయా దేశాలు తమ పౌరులకు సమన్యాయాన్ని, సమానత్వాన్ని, స్వేచ్ఛాయుత సాంఘీక జీవనాన్ని కల్పించటం అంత సులువైన పనికాదని కూడా భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుపరిపాలన కల్పించే మార్గాలలో ఎదురయ్యే సవాళ్ళు, ఆటంకాలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అనేక రకాల ఆటంకాలున్నప్పటికి ఈ క్రింది వాటిని ప్రధానంగా చెప్పవచ్చు. అవి 1. అవినీతి 2. జనాభా పెరుగుదల 3. హింస సంస్కృతి.

**1. అవినీతి :** వ్యక్తిగత ప్రయాజనాల కోసం అధికారాన్ని చట్టవిరుద్ధ:గా ఉపయోగించడమే అవినీతి. అవినీతి సార్వత్రిక రోగము. ఇది ప్రపంచంలో ప్రతిచోట ప్రజలకు, ప్రభుత్వాలకు హానితలపెట్టడానికి కారణమవుతుంది. భారతదతేశంలో మాత్రమే ఇది ఒక కాన్సర్‌లా విస్తరించబడుతుంది. కౌటల్యుని కాలం నుండి ప్రభుత్వంలో నీతి, సమగ్రత ప్రధాన అంశాలుగా గుర్తింబడినవి. ఆధునిక కాలంలో రాజకీయ నాయకులు అవినీతిని తొలగించడంలో తమ నిస్సాయతను ప్రకటిస్తునారు. కుంభకోణాలను ప్రచారం గావిస్తు అవినీతి నిర్మూలన చర్యలపై రోజు రోజుకి వత్తిడి పెరుగుచున్నది. సుపరిపాలనను అందించుటకు ఈ క్రింది చర్యలు అవసరము.

1. రాజకీయ నాయకలు, ఉద్యోగిస్వామ్యము మరియు నేరస్తుల మధ్య సఖ్యతను విడగొట్టవలెను.
2. న్యాయపాలన అందించుటకు తక్కువ ఖర్చు చర్యలు తీసుకోవలెను.
3. సమాచార హక్కును సమర్ధవంతంగా అమలు చేయడము.
4. సమన్యాయపాలన విధానానికి సహకరించే విధంగా సమాజాన్ని సమీకృతం చేయవలెను.
5. ప్రభుత్వ సంస్థలలో బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతము లాంటి విధానానికి ముగింపు పలుకవలెను.

**2. జనాభా పెరుగుదల :** అధిక జనాభావలన పేదరిక నిర్మూలన, నిరుద్యోగం, నిరక్షరాస్యతలను తొలగించడంలోనూ మరియు ప్రాథమికి విద్య, ఆరోగ్యం, ఆహారము, గృహాలు మరియు నీరు అందరికి అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలంచెందింది. దేశానికి స్వాతంత్రం వచ్చినపుడు 35 కోట్లు ఉండగా నేడు అది 120 కోట్లకు పెరిగిపోయింది. జనాభా పెరిగిన నిష్పత్తిలో వనరులు పెంచటం సాధ్యం కాదు. సహజవనరులైన భూమి, నీరు, గాలికి విపరీతమైన వత్తిడి పెరిగి, పెరుగుతున్న జనాభాకు సరిపడ ప్రాథమిక సౌకార్యాలు కల్పించటం వంటివి ప్రభుత్వానికి కష్టతరమైనది. కావున విద్య, చైతన్యం, ఆరోగ్యం,ప్రజల భాగస్వామ్యం మరియు అభివృద్ధి వంటివి విస్తరించటం ద్వారా జనాభాను అరికట్టవచ్చు. ఫలితంగా సుపరిపాలనను అందించవచ్చు.

**3. హింసా సంస్కృతి :** చట్టవిరుద్ధ శక్తులు శాంతి భద్రతలకు ముప్పుకలిగస్తున్నాయి. సుపరిపాలన దృష్టిలో అభివృద్ధికి శాంతి, క్రమబద్ధమైన జీవనమే మొదటి మెట్టు, సమ్మెలు, దాడులు, మొదలగు భయ కల్పిత చర్యలు హింసా సంస్కృతికి దోహదపడుతున్నాయి. టెర్రరిజం సమన్యాయపాలనకు గొడ్డలి పెట్టువంటిది. అది అభివృద్ధికి కూడా అవరోధంగా తయారవుతుంది. ఏ ప్రాంతంలో టెర్రరిస్టు కార్యకలాపాలు, హింసకు తావిస్తాయో ఆ ప్రాంతంలో పారిశ్రామికి వేత్తలు పరిశ్రమలు నెలకొల్పుటకు వెనుకంజ వేస్తున్నారు. దీనివలన ప్రభుత్వం ప్రజలకు, విద్యా, ఉద్యోగ, ఆరోగ్య అవకాశాలను మెరుగుపరచలేక పోతుంది. హింస, టెర్రరిజం ప్రభావం ప్రజలకు తీవ్ర మానసిక వత్తిడికి గురిచేస్తున్నవి. ఫలితంగా మానవ హక్కుల సమస్య కూడా ఎదరవుతుంది. కావున ప్రభుత్వం టెర్రరిజాన్ని అంతమెందించి శాంతి, భద్రతలను కాపాడుటలో స్పష్టమైన అవగాహన, దూరదృష్టి పెంపొందించుకోవాలి. ప్రజా సమస్యలను అర్ధం చేసుకొని, నివారణ చర్యలను చేపట్టుటకు ప్రపంచ ప్రభుత్వాలను ఏకం చేసి ఉగ్రవాద వ్యతిరేక పోరాటమునకు ఆయా ప్రభుత్వాలు కృషిచేయాలి.

**3). భారత ప్రభుత్వం సుపరిపాలనకై తీసుకున్న చర్యలను వర్ణించండి.**

జ) సుపరిపాలన లక్ష్యాలను సాధించుటకు రెండు చర్యలు తీసకోబడినవి. అవి 1. ప్రజల భాగస్వామ్యము 2. కంప్యూటర్‌ల ఉపయోగం . సమాచార సాంకేతిక అంశాలు. వీటి ద్వారా సమర్ధవంతమైన, గౌరవమైన, పారదర్శకమైన, శాసన విధేయతతో కూడిన పాలనను అందించవచ్చును.

**1. సువరిపాలనలో ప్రజల భాగస్వామ్యము :** సుపరిపాలన లక్ష్యాల రూపకల్పనలో ప్రజల భాగాస్వామ్యానికి ఎంతో ప్రాధాన్యత గలదు. ప్రజల భాగస్వామ్యం విధాన నిర్ణయ సేకరణలో దాని అమలులో తగిన విధంగా గుర్తించాలి.

1. అసమర్ధ, అవినీతికర ఉద్యోగులపై ప్రజలు నిఘాపెట్టవలెను.
2. పాలన సరియైన సమయంలో సక్రమంగా నిర్వర్తించునట్లు ప్రజలు, ప్రభావ వర్గాలు ఎప్పటికప్పుడు వత్తిడి తీసుకురావాలి.
3. బాధ్యతాయుత, జవాబుదారి పాలనకు కావలసిన సాధనాలను ప్రజలు పెంపొందించుకోవాలి.
4. అభివృద్ధి పాలనకు, స్వయం పాలనకు మాధ్యమాలను రూపొందించవలెను.

స్ధానిక అభివృద్ది కోసం ప్రజలు స్ధానిక వనరులను సమీకరించకోవాలి. ప్రజలు పైన వివరించిన పద్దతులను నిర్వర్తించుటకు సామాజిక సంస్ధలలో, ప్రభావ వర్గాలలో , సంక్షేమ సంస్ధలలో, రాజకీయ పార్టీలలో అదే విధంగా స్ధానిక రాష్ట్ర , జాతీయ ప్రభుత్వాలలో సభ్యులుగా చేరవలెను. ప్రభుత్వం ప్రజలను ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో భాగస్వామ్యం చేస్తుంది. అనగా పంచాయతీ రాజ్, నగరపాలక సంస్ధలలో సలహాదారులుగా, సభ్యులుగా చేర్చుతుంది. ప్రజాసమూహాలు , సంఘాలు ప్రజల అనుకూల విధానాలను ప్రభుత్వము తీసుకున్నట్లయితే వాటికి సహాకారాలు అందిస్తు వాటిలో ప్రజలు వ్యతిరేక విధానాలు ఉన్నట్లయితే వ్యతిరేకిస్తు ఎన్నో ఉద్యమాలు చేపడుచున్నవి. ఉదా. నర్మదా బచావో ఆందోళన మొదలగునవి.

కనుక ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక, అనుకూఅ అభిప్రాయాలను కూడగట్టటానికి ప్రయత్నం చేస్తునే ప్రభుత్వ పాలనలో కీలకమైన పాత్రపోషిస్తున్నారు. వ్యక్తులు, ప్రజలకు మరియు ఉద్యోగ స్వామ్యానికి వారధిగా సమాచారాన్ని అందిస్తూ చర్య, ప్రతిచర్యలను ప్రభావితం చేస్తూ వివిధ పాత్రలు పోషిస్తున్నాయి. ఈ విధంగా వివిధ స్ధాయిలలో సమాచారము, ప్రభుత్వ పరిజ్ఞానాము, రాజకీయు ఆర్ధిక పరిస్ధితులను బట్టి ప్రజల భాగస్వామ్యము కొనసాగుతుంది.

ఈ మేరకు మనదేశంలో వెనుకబడిన వర్గాలను నిర్ణయాధికారంలోను, అభివృద్ధిలోను భాగస్వామ్యం కల్పించటానికి కొన్ని ప్రత్యేక చర్యలు చేపట్టాలి. స్ధానిక సంస్ధలలో 33.3% మహిళలకు రిజర్వేషన్‌లు , షెడ్యూలు కులాలు, తెగల జనాభా నిష్పత్తిని బట్టి స్ధానిక ప్రభుత్వాలలో రిజర్వేష్న్లు కల్పించబడినవి.

# లఘు ప్రశ్నలు - జవాబులు

**1. సుపరిపాలన అర్థం మరియు భావనగూర్చి చర్చించండి ?**

జ) మనమంతా మన ప్రభుత్వాన్ని మంచిదిగాను, సమర్ధవంతమైనదిగా ఉండాలని కోరుకుంటాము. ప్రజల ప్రయోజనాలను ముఖ్యముగా భౌతిక, మానసిక, నైతిక మరియు స్కాంస్కృతిక అంశాలను అందించుటకోసం ప్రభుత్వ గురుతర బాధ్యత అని భారత రాజనీతి తత్వవేత్త కౌటిల్యుడు పేర్కొన్నాడు. పరిపాలన అనగా శక్తితో కూడుకొని, వ్యూహాలు , విధానాలు, ప్రణాళికలు మరియు ప్రాజెక్టులను రూపొందించి తద్వారా ప్రామాణిక జీవనాన్ని పెంపొందించటము. ప్రజలు తమ ప్రభుత్వం నుండి తక్కువ ఖర్చుతో, ఎక్కువ ఫలితాలు సాధించే కార్యక్రమాలను కోరుకుంటారు. ప్రభుత్వ నిర్ణయాలు చర్యలు ప్రజాభీష్టం మేరకు, చట్టపరిధిలో, బాధ్యతయుతంగా కొనసాగినపుడే అది ఉత్తమ పాలన అవుతుంది. సుపరిపాలనలో ఎక్కువ నాణ్యతను పెంచుతుంది. 1989లోప్రపంచ బ్యాంకు సబ్– సహరన్ ఆఫ్రికన్ దేశాల పాలనపై ప్రచురించిన అధ్యయన పత్రంలో మొట్టమొదటిసారిగా సుపరిపాలన అనే పదాన్ని ప్రయోగించింది. అలాగే 1992లో **Governance and Development** అనే డాక్యుమెంటరీలో **Governance** ను ఈ విధంగా నిర్వచించింది. “ఒక దేశ, ఆర్థిక, సామాజిక వనరులను అభివృద్ధికోసం వినియోగించండంలో అధికారాన్ని వినియోగించే పద్ధతి ” ఆధునిక కాలంలో చైతన్యవంతమైన పౌరసత్వం మరియు బాధ్యతాయుత, రాజ్యాంగబద్ధ ప్రభుత్వమును కలిగి ఉండుటను సుపరిపాలనగా భావిస్తున్నారు. సుపరిపాలన ఆధునిక కాలంలో ఒక మౌళిక అభివృద్ధి సూచిక.

**సుపరిపాలన – ప్రధాన లక్షణాలు :** 1. పాలనకు చట్టబద్దత ఉండాలి 2. ప్రజలందరికి సమన్యాయాన్ని అందించడము 3. ప్రభుత్వ నిర్ణయాలలో హేతుబద్ధత, పారదర్శకత ఉండాలి. 4. మితిమీరిన జాప్యం లంచగొండితనం నియంత్రించడానికి కఠినమైన వ్యవస్థాపన, చట్టపరమైన చర్యలు చేపట్టడము 5. మానవ హక్కులపై గౌరవం, పరిరక్షణ వ్యవస్తులుండాలి 6. విస్రృత స్థాయిలోచేస్తున్న రక్షణ రంగ ఖర్చులను తగ్గించి ఆ వనరులను మానవాభావృద్ధి పథకాలపై మళ్ళించాలి.

**2. సుపరిపాలనలో జవాబుదారీతనం, దాని ప్రాధాన్యత తెల్పుము.**

జ) సుపరిపాలనలో జవాబుదారితనం కీలక భూమిక పోషించే అంశం. ప్రభుత్వపాలనలోనే కాకుండా ప్రవేట్ పాలనలో కూడా ఆయా సంస్థలు జవాబుదారి వహించవలసి ఉంటుంది. వివిధ సంస్థలలో ఎవరు, ఎవరికి జవాబుదారి అనే అంశం, విధాన నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడం అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. వివిధ విధాన నిర్ణయాలవల్ల, కార్యమాల అమలు వల్ల ప్రభావితులయ్యేవారికి ఆయా అంశాలపై బాధ్యత వహించడమే జవాబుదారితనం. ఇందుకోసం పారదర్శకత, సమన్యాయ పాలన ఉండాలి.

పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో ప్రశ్నలు, వాదాలు, చర్చలు, బడ్జెట్ ఆమోదం, కమిటీల లాంటి ఏన్నో పద్ధతులలో పార్లమెంటు ఎన్నో బాధ్యతాయుత చర్యలు చేపడుతుంది. రెండవది జవాబుదారితనం ప్రభుత్వ చట్టాలు మరియు నిర్ణయాలు న్యాయ సమీక్ష ద్వారా నిశ్చయింప బడుతుంది. ప్రతి దేశంలో బాధ్యతాయుత పాలనను అందించుటకు ఎన్నొ సంస్థాగతమైన మరియు చట్టబద్ధమైన చర్యలను చేపట్టారు. ఉదా: భారతదేశంలో సంస్థాగతంగా కేంద్ర విజిలెన్స్ కమీషన్ మరియు జాతీయ స్థాయిలో మహిళ, షెడ్యూలు కులాలు, తెగలు, అల్ప సంఖ్యాకులు మరియు వెనుకబడిన వర్గాల కమీషన్‌లు మొదలైన సంస్థలు ఏర్పాటు చేసి ఉద్యోగ స్వామ్యంలో నిబద్ధతను క్రమపద్ధతిలో పెంపొందింపచేస్తుంది. స్థానిక ప్రభుత్వ స్థాయిలో జవాబుదారితనాన్ని పెంపొందించడానికి, అణగారిన సమూహాలలో సాధికారిత పెంపొందిచడానికి 1992 సంవత్సరంలో చేపట్టిన 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణలు, తద్వారా 33.3 % స్త్రీల రిజర్వేషన్, యస్.సి. యస్.టి. వారికి రిజర్వేషన్ కల్పించడము. ఆర్థిక ప్రణాళికలు వికేంద్రీకరించి, ఆర్థిక శక్తి సామార్థ్యాలను

విస్తరింపచేసి స్థానికి సంస్థలకు ఆర్థిక సహకారాన్ని అందించే ఏర్పాటు జరిగాయి.

భారత పార్లమెంటు సమాచార హక్కు చట్టాన్ని ప్రభుత్వంలో బహిర్గత సౌకర్యాలను కల్పించడానికి ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, సమాచార హక్కుపై చాలా ప్రచారం గావించి సమాచారాన్ని ఆందించటానికి ఆరోపణలను స్వీకరించడానికి ప్రత్యేక చర్యలను తీసుకుంటుంది.

**3. సుపరిపాలనను అందించటంలో కంప్యూటర్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజి పాత్ర వివరింపుము?**

**జ:** కంప్యూటర్‌లను ఉపయోగించి సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడము సుపరిపాలనకు ఒక సాధనంగా చెప్పవచ్చు. దీని ద్వారా తక్కువ ఖర్చుతో ప్రజలకు సేవలందించవచ్చు, సమాచారాన్ని విస్తరింపచేయడం ద్వారా ప్రజలకు నియమ నిబంధనలు విధి విధానాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు, శీతోష్ణస్థితి, వాతావరణ సమాచారం మొదలగునవి తెలిసుకోవటమేగాక వాటికి అనుగుణంగా వృత్తుల వారి చర్యలు కొనసాగుతాయి. అలాగే ఒక రైతు తన భూమికి సంబంధించిన రికార్డు కంప్యూటర్ ద్వారా పొందగలగుతాడు. ఒక పౌరుడు తన టాక్స్‌లను ఆయా కౌంటర్‌లలో భారీ క్యూలో నిలబడి రోజంతా పనిని పోగోట్టుకొని చెల్లించడానికి బదులు కంప్యూటర్ ద్వారా నేరుగా చెల్లించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో రెవిన్యూ విధానంలో ఎన్నొ సంస్కరణలను తీసుకురావటతో సాధారణ రుసుముతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను, పట్టాపాస్ బుక్‌లు, వ్యవసాయ ఉత్పత్తికి సంబంధిచిన వేలంపాట మొదలగునవి తక్కువ ఖర్చుతో అందుబాటులోని తెచ్చినది. అంతేగాక వివిధ ఋణాలను పొందుటకు తగిన అర్హతలు, విత్తనాల రేట్లు, వివిధ పనిముట్లు, ఉపయోగం, పెట్రోలు, డీజిల్ రేట్లు మొదలగునవి కంప్యూటర్ సమాచార విప్లవం ద్వారా అందింపబడుతున్నది. ఈ విధానము పరిపాలనలో సోమరితనాన్ని, ఆలస్యాన్ని తొలగిస్తుంది. అనేక రాష్ట్రాల్లో విద్యా సంస్థలలో అడ్మిషన్‌లు మరియు ఉద్యోగవకాశాలు, బదిలీలు, జీతాల చెల్లింపులు మొదలగునవి ఆన్‌లైన్‌లో జరుగుచున్నవి. ఈ విధంగా కంప్యూటర్‌లను అన్ని శాఖలలో ప్రవేశపెట్టుట వలన సుపరిపాలనకు అవకాశం కలుగుతుంది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. సుపరిపాలన అనగా నేమి ?**

జ) మనమంతా మన ప్రభుత్వాన్ని మంచిదిగాను, సమర్ధవంతమైనదిగా ఉండాలని కోరుకుంటాము. పరిపాలనా అనగా శక్తితో కూడుకొని, వ్యూహాలు, విధానాలు, ప్రణాళికలు మరియు ప్రాజెక్టులను రూపొందించి తద్వారా ప్రామాణిక జీవనాన్ని పెంపొందించడము. ఒక దేశ ఆర్థిక, సామాజిక వనరులను అభివృద్ధి కోసం వినియోగించడంలో అధికారాన్ని వినియోగించే పద్ధతిని సుపరిపాలన అంటారు.

**2. సుపరిపాలన – ప్రధాన లక్షణాలు తెల్పుము.**

జ) 1. పాలనకు చట్టబద్ధత ఉండాలి.

2. ప్రజలందరికి సమన్యయాన్ని అందించాలి.

3. ప్రభుత్వ నిర్ణయాలలో హేతుబద్దత, పారదర్శకత ఉండాలి.

4. మితిమీరిన జాప్యం, లంచగొండి తనం నియంత్రించడానికి కఠినమైన వ్యవస్థ ఉండాలి.

5. మానవ హక్కులపై గౌరవం, పరిరక్షణ, వ్యవస్థలుండాలి. మొ. నవి.

**3. సుపరిపాలన లక్షణాలు తెల్పుము .**

జ) సుపరిపాలన భవిష్యత్ సమాజ అవసరాలు తీర్చేదిగా ఉంటుంది. సుపరిపాలనకు ఎన్నో అధ్యయనాలు, ఎన్నో

రిపోర్టులు, ఎన్నో లక్షణాలను గుర్తించినవి. కౌటిల్యుని ప్రకారము ఈ క్రింది క్షణాలు సుపరిపాలనలో భాగాలు. అవి: 1) శాంతి భద్రతలు, 2) ప్రజల రక్షణ కోసం పాలన, 3) నిర్ణయమును న్యాయముగా మరియు హేతు బద్దంగా తీసుకోవడము 4) అవినీతిరహిత పాలన మొదలగునవి.

**4. సుపరిపాలనకు ఆటంకాలు తెల్పుము.**

జ) జాతీయ, అంతర్జాతీయస్థాయిలో అనేక దేశాలలో సుపరిపాలనను అందివ్వటానికి ప్రత్యేక శ్రద్ధను కనపర్చటం జరుగుతూ ఉన్నది. ఈ నేపధ్యంలో సుపరిపాలన కల్పించే మార్గంలో అనేక ఆంటకాలు, ఎదుర్కొనవలసి వస్తుంది. వాటిని గుర్తించాల్సిన అవసరం ఉన్నది. అవి. 1. అవినీతి 2. జనాభా పెరుగుదల 3. హింసా సంస్కృతి మొదలగునవి.

5**. భారత ప్రభుత్వం సుపరిపాలనకై తీసుకున్న చర్యలు తెల్పుము.**

సుపరిపాలన లక్ష్యాలను సాధించుటకు రెండు చర్యలు తీసుకొనబడినవి. అవి 1) ప్రజల భాగస్వామ్యం 2) కంప్యూటర్‌ల ఉపయోగం, సమాచార సాంకేతిక అంశాలు. వీటి ద్వారా సమర్ధవంతమైన , గౌరవమైన , పారదర్శకమైన, శాసన విధేయతతలో కూడిన పాలన అందించవచ్చును.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. ఖాళీలను పూరించుము.

1. పరిపాలన..........................ను రూపొందించడానికి మరియు ప్రజల..............జీవనాన్నికల్పించడానికి ఎర్పడింది. ( వ్యూహము, శిస్తువసూలు పధకం, గుణాత్మక, కుటుంబ సంబంధాలు.)
2. కౌటిల్యుని సుపరిపాలనా విధానము..............పాలనపై ఆధారపడి ఉన్నది.
   ( ప్రజారక్షణ/అధికారక మరియు నియంతృత్య)
3. పాలనలో సుపరిపాలన అనే భావము.................పబ్లికేషనతో ఒక చర్చనీయాంశముగా బహుళ ప్రచారం గావించబడినది. ( 1989 & 1992 ప్రపంచ బ్యాంకు రిపోర్టు /మాకియావెల్లి యొక్క ప్రిన్స్ గ్రంధము)
4. పరిపాలన చాలా మందచిది అది ఎప్పుడైతే .............పై ఆధారపడి ఉంటుంది.
   ( ప్రజాసమ్మతి / ప్రభుత్వ ఉద్యోగుల పోషక స్వభావము)
5. స్వప్రయోజనానికి అధికారాన్ని.....................ఉపయోగించుటయే అవినీతి. ( చట్టపరంగా/చట్టవిరుద్దంగా)
6. అవినీతి ప్రజాజీవితంలో................కి సంబంధించినది. ( వెలికితీత)
7. అవినీతిని ......................ద్వారా తగ్గించవచ్చు. ( సాధారణీకరణం/నియమ నిబంధనలు మార్చడం)
8. జనాభా.....................లోస్థిరంగా ఉన్నది. ( ఉత్తరప్రదేశ్ / కేరళ)
9. హింస.....................పెద్ద బెదద. ( సమన్యాయము /పోలీస్)
10. సుపరిపాలన...............ద్వారా పొందవచ్చును. (ప్రజల భాగస్వామ్యము / ప్రభుత్వ ఉద్యోగులు).
11. కంప్యూటర్ల ఉపయోగముతో ప్రజలు సేవలు..................కూడుకొని ఉన్నవి. ( అధిక ఖర్చుతో /అతి చౌకతో).
12. కేరళలో ప్రజల పధకాలను అమలుచేసే కంప్యూటర్ విధానాన్ని.........అని పిలుస్తారు. ( స్థానదర్శన్ / ఫ్రెండ్స్)

# 25

# మానవ హక్కులు

మానవ హక్కులకు సంబంధించి తప్పనిసరిగా మనం గుర్తుంచుకోవల్సిందేమంటే అవి బహుమానంగా గానీ, ఔదార్యంతోగాని లేదా రాజకీయ సార్వభౌమాధికారి యొక్క శాసనము ద్వారాగాని ప్రసాదించబడినవికావు. అవి మానవుడికి స్వతసిద్ధంగా, పుట్టుకతో సంక్రమించినవి. మానవ హక్కులకు సంబంధించి చేసే ఎటువంటి శాసనమైనా వీటిని గుర్తించటం, అమలు పరచటానికి కావలసిన చర్యలను క్రమబద్దీకరించడం మాత్రమేనని చెప్పవచ్చు. అదేవిధంగా పౌరసమాజంలో మానవహక్కులను కాలరాయటం అంతమంచిది కాదు. మానవహక్కులు సార్వజనీనమైనవి, అంతేకాదు అవిభాజ్యమైనవి మరియు పరస్పర ఆధారితమైనవికూడా.

ఆచరణలో వున్న 'మానవహక్కుల'ను మానవ అస్థిత్వానికి సంబంధించిన అన్ని కోణాలలో నిర్వచించడం జరిగింది. ముఖ్యంగా మానవ కుటుంబంలో ప్రతివ్యక్తికి సమాన ప్రాతిపదికన సభ్యత్వముంటుంది. మానవుడికి గల గౌరవమే మానవహక్కులకు ప్రాతిపదిక. మానవుడికి గల గౌరవ మర్యాదలను బట్టి మానవహక్కులకు విస్తృతార్థాన్ని, ఖచ్చితమైన పరిధిని నిర్ణయించడం జరుగుతుంది.

**లక్ష్యాలు (Objectives):**

- మానవహక్కుల మూల భావనను వివరించగలగడము;
- మానవహక్కుల ప్రధాన రకాలను వర్గీకరించడము;
- మానవ హక్కుల అభివృద్ధిలో ప్రధాన ఘట్టాలను గుర్తుచేసుకోవడము;
- భారతదేశములో మానవహక్కుల ఆవిర్భావాన్ని గుర్తించటము;
- మానవహక్కుల విస్తరణ మరియు రక్షణకు తోడ్పడుతున్న ప్రభుత్వేతర సంస్థల పాత్రను గుర్తించడము.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. మానవ హక్కుల ఆరు ప్రధాన లక్షణాలను పేర్కొనుము?**

**జ:** మానవ హక్కులకు ఈ క్రింది ప్రధాన లక్షణాలు.

**1. ప్రజలు మాత్రమే కలిగిఉండే హక్కులు :-** ప్రజలందరూ గౌరవప్రదమైన జీవనాన్ని కొనసాగించే హక్కు కలిగి ఉన్నారు. అదే విధంగా తమ బాధ్యతలను నిర్వర్తించే అవకాశం ప్రజలకుంటుంది. కుల, మత, వర్గ, లింగ ప్రాతిపదికలుగా వ్యక్తులకు మానవ హక్కులను నిరాకరించకూడదు.

**2. మానవ హక్కులు సార్వత్రికమైనవి :-** జాతి, మతము, లింగ భేదము లేకుండా ప్రపంచంలో ఏ దేశంలో నివసిస్తున్నప్పటికి, ప్రపంచ ప్రజలందరూ ఒకే రకమైన హక్కులను కలిగి ఉంటారు. అందువలన వీటిని సార్వత్రికమైన హక్కులుగా చెబుతారు.

అభివృద్ధి చెందిన, చెందుతూ వున్న సమాజాలలో కూడా ప్రజలు అనుభవిస్తున్న ఈ హక్కులకు హామీ కల్పించబడుతుంది.

**3. మానవ హక్కులు ప్రజలందరిని సమానంగా చూస్తాయి :-** దీని సారాంశమేమనగా, 'మానవులంతా స్వేచ్ఛగా జన్మించి, సమాన గౌరవాన్ని పొందడంలో సమానత్వాన్ని కలిగి ఉంటారు. కాబట్టి మానవులు సమాన అవకాశాలను, గుర్తింపును పొందేందుకు సమాన అర్హులు. అనగా సమాజంలోని ప్రజలందరికి ప్రభుత్వం ఒకే రకమైన అవకాశాలను కల్పిస్తుంది. అయితే స్త్రీలకు, చిన్న పిల్లలకు మరియు వికలాంగులకు కొన్ని ప్రత్యేక పరిస్థితులు కల్పించబడటము దీనికి వ్యతిరేమమేమి కాదు.

**4. మానవ హక్కులు ప్రాథమికంగా వ్యక్తులకు సంబంధించినవి :-** దీని అర్థమేమనగా మానవ హక్కులు వ్యక్తులకు మరియు రాజ్యానికి మధ్య గల సంబంధాన్ని విశదపర్చుతాయి. కావున ప్రజలందరూ స్వేచ్ఛగా, సమానంగా హక్కులను అనుభవించేటట్లు సమాజాన్ని సృష్టించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**5. మానవత్వ సూత్రాలను ప్రతిబింబించేవే మానవ హక్కులు :-** మానవ హక్కులు మనిషి యొక్క మూర్తిమత్వాన్ని గౌరవ ప్రదమైన జీవనాన్ని ప్రతిబింబించే విధంగా ఉంటాయి. ఉదా: జీవించే హక్కు, బానిస విముక్తి పొందే హక్కు, పీడనను నిరోధించే హక్కు మొదలైనవి మానవతా సూత్రాల ఆధారంగా ఆవిర్భవించినవి.

**6. మానవ హక్కుల రక్షణ, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆదర్శాలకు సంబంధించినవి :-** మానవ హక్కుల పరిరక్షణ వాటి అమలును విస్తృతపరచడం వంటి విషయాలలో ఆయా దేశాలు బాధ్యులుగా వ్యవహరించేటట్లు మానవ హక్కులు కృషిచేస్తాయి.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. మానవ హక్కులను ఎలా వర్గాకరించవచ్చు?**

"ప్రతి మానవుడు వ్యక్తిత్వ వికాసానికి తప్పనిసరిగా అనుభవించవలసిన హక్కులను మానవ హక్కులుగా పేర్కొనవచ్చు". అవి మానవుడికి పుట్టుకతో స్వతసిద్ధంగా సంక్రమించినవి. పౌర సమాజంలో వీటిని కాలరాయడం అంతమంచిది కాదు.

ఆధునిక ప్రపంచంలో 'మానవ హక్కులకు' ఎంతో ప్రాధన్యత కలదు. మానవ హక్కుల ప్రధాన లక్ష్యం "మానవ పురోగతి, సంక్షేమమూ, అభివృద్ధి" ని సాధించుట. మానవ హక్కులుగా గుర్తింపు పొందిన ఈ హక్కులు అన్ని సమాజాల చట్టాల ద్వారా జాతీయ, అంతర్జాతీయ శాసనాల ద్వారా అమలు జరుపబడుచున్నవి.

మావన హక్కులు - వర్గీకరణ :- మానవ హక్కులు అనేక రకాలుగా వర్గీకరించబడినాయి. వాటిలో ఈ క్రిందివి కొన్ని రకాలు.

1. **సాంప్రదాయమైనవి :-** మానవ హక్కులను 'పౌర మరియు రాజకీయ' హక్కులుగా నిర్వచించడం జరిగింది. వ్యక్తి చర్యలకు భంగం కలిగించే రాజ్యాధికారంపై కొన్ని పరిమితులు విధించబడినాయి.

2. **ప్రాథమిక మరియు కనీస హక్కులు:-** ఇటీవల కాలంలో మానవ హక్కుల సంఖ్య పెరగడంతో, వాటికి సంబంధించి కొన్ని ప్రత్యేక శాఖలు గుర్తించబడినాయి. వాటిలో 'ప్రాథమిక హక్కులు' మరింత ప్రత్యేకతను సంతరించుకున్నాయి. కొన్ని హక్కులైతే జాతీయ, అంతర్జాతీయ రంగాలలో ముఖ్య భూమికను పోషిస్తున్నాయి. ముఖ్యంగా వ్యక్తి గౌరవానికి సంబంధించినవి.

3. **సమిష్టి మరియు వ్యక్తిగత హక్కులు:-** సాధారణంగా చాలా మానవ హక్కులు వ్యక్తికి సంబంధించినవవై ఉంటాయి. అందులో కొన్ని హక్కులను అందరూ సమిష్టిగా అనుభవించేదై ఉంటాయి.

**4. మొదటి, రెండవ, మూడవ తరము హక్కులు:-** చారిత్రకంగా మానవ హక్కుల అభివృద్ధి క్రమాన్ని బట్టి చూస్తే, వాటిని మొదటి, రెండవ, మూడవ తరము హక్కులుగా వర్గీకరించడం జరిగింది. మొదటి తరము హక్కులను పౌర, రాజకీయ హక్కులుగాను, సాంఘిక, ఆర్థిక మరియు సాంస్కృతిక హక్కులను రెండవ తరముగాను, సంఘీభావమునకు సంబంధించినవి మూడవ తరము హక్కులుగా పేర్కొంటారు. ఉదా: శాంతి హక్కు, అభివృద్ధి చేందే హక్కు మొదలైనవి. మానవ హక్కులు ప్రధానంగా ప్రగతిశీలమైనవి. హక్కులుగా పేర్కొంటారు. ఉదా: శాంతి హక్కు, అభివృద్ధి చెందే హక్కు మొదలైనవి. మానవ హక్కులు ప్రధానంగా ప్రగతిశీలమైనవి.

**2. భారత రాజ్యాంగంలో 'మానవ హక్కుల ప్రాధాన్యతను' చర్చించండి?**

భారత రాజ్యాంగము మానవ హక్కులను గుర్తించి, ప్రాథమిక హక్కుల పేరిట, రాజ్యాంగములో 3వ భాగంలో పొందుపరచబడినవి. అవి: 1) సమానత్వపు హక్కు 2) స్వేచ్ఛా-స్వాతంత్ర్యాల హక్కు 3) పీడనను నిరోధించే హక్కు 4) మత స్వాతంత్ర్యపు హక్కు 5) విద్యా-సాంస్కృతిక హక్కు 6) రాజ్యాంగ పరిరక్షణ హక్కు, రాజ్యాంగంలోని 32వ నిబంధన రాజ్యాంగ పరిరక్షణ హక్కు ద్వారా, సుప్రీంకోర్టు తన అధికార పరిధిలో ప్రాథమిక హక్కులు అమలయ్యేటట్లు చూస్తుంది. వాటికి భంగం వాటిల్లినట్లైతే రక్షిస్తుంది. ఈ విధంగా పౌరహక్కుల రక్షణలో మానవ హక్కులను కల్పించినట్లయింది.

రాజ్యాంగంలోని 4వ భాగంలో పొందుపరచిన ఆదేశక సూత్రాలు ప్రభుత్వ పాలనలో కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించాల్సిన ప్రాథమికసూత్రాలుగా గుర్తించబడినవి. ముఖ్యంగా ప్రజాసంక్షేమ పథకాలు, సామాజిక న్యాయము, పనిహక్కు, సామాజిక భద్రత, విద్య, న్యాయబద్ధత, బలహీనవర్గాల ప్రయోజనాల పరిరక్షణ మొదలగునవి ప్రభుత్వ బాధ్యతగా గుర్తించబడినవి.

వీటితో పాటు 1976 సంవత్సరంలో చేయబడిన 42వ, రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 10 ప్రాథమిక విధులను రాజ్యాంగంలోని 4(ఎ) భాగంలో, 51(ఎ) నిబంధన క్రింద చేర్చబడినవి. ప్రతి పౌరుడు వీటిని పాటించే విధంగా పొందుపరచబడ్డాయి.

అయితే ఆదేశిక సూత్రాలకు, ప్రాథమిక విధులకు న్యాయస్థానాల రక్షణ లేదు. ప్రాథమిక హక్కులకు మాత్రం 226 నిబంధన ప్రకారం హైకోర్టులు రక్షణ కల్పిస్తాయి. సుప్రీంకోర్టు మాత్రం 'మానవ హక్కుల పరిరక్షణ' జరిగేటట్లు చూస్తుంది. రాజ్యాంగంలోని 21 నిబంధన కూడా 'మానవహక్కులు' సంపూర్ణత్వాన్ని అందిస్తుంది. వ్యక్తి ఆత్మగౌరవం, సాంఘిక భద్రత వంటి అంశాలు కూడా ఈ నిబంధన పరిధిలోకి వచ్చేట్లు సుప్రీంకోర్టు ఎన్నో సందర్భాలలో తీర్పులను కూడా ఇచ్చింది.

1948లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన మానవ హక్కుల ప్రకటన వలన ప్రభావితం చెంది, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు భాతర రాజ్యాంగంలో పొందుపరచబడినవి. ఐక్యరాజ్యసమితి ఆమోదించిన రెండు మానవ హక్కుల ఒప్పందాలను కొన్ని మార్పులతో చాలా వరకు భారతదేశం అమలుచేస్తున్నది.

**3. సర్వవ్యాప్తమైన (విశ్వవ్యాప్తమైన) మానవ హక్కులు**

యూరప్‌లో 'హక్కుల పత్రాన్ని, జాతీయ చార్టర్స్, మరియు రాజ్యాంగాలలో పొందుపరచడంతో మానవ హక్కుల గుర్తింపు ఆరంభమైంది. ముఖ్యంగా 1215 మాగ్నాకార్టా చట్టం, 1579లో 'యూట్రెక్ట్ యూనియన్' 1689 నాటి బ్రిటీష్ హక్కుల పత్రం, మొదలైన వాటి ద్వారా 'మానవ హక్కులు ప్రస్తావించబడ్డాయి. అదే విధంగా 1776లో అమెరికా స్వాతంత్ర్య ప్రకటనలో 'సార్వత్రిక సమానత్వ భావన మరియు మానవుడి నుండి విడదీయలేమనే భావన పేర్కొనబడింది.

తరువాత కాలంలో దానిని బిల్ ఆఫ్ రైట్స్‌గా చేర్చారు. చివరకు అది 1789 మానవ హక్కుల ప్రకటనగా ఆమోదించబడినది.

18, 19 శతాబ్ధంలో ప్రసాదించబడిన హక్కులు సాంప్రదాయక హక్కులుగా, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి సంబంధించినవిగా గుర్తించి, దేశ రాజ్యాంగాలలో పొందుపరచారు. ఇటీవల కాలంలో ప్రభుత్వాలు విద్య, ఉద్యోగ, ఆరోగ్య, సంక్షేమ రంగాలలో అనేక హక్కులను కల్పిస్తున్నాయి. వీటిని 'సామాజిక హక్కులు'గా పిలుస్తారు. 1919లో I.L.O., నిబంధనలలో వీటిని చేర్చారు.

ఆ తరువాత సంభవించిన రెండవ ప్రపంచ యుద్ధ ఫలితంగా, U.N.O., చార్టర్ పీఠిక మానవహక్కులపై విశ్వాసాన్ని నొక్కి వక్కాణించింది. చార్టర్‌లోని 1వ నిబంధన, జాతి, మత, భాష, లింగ భేదము లేకుండా ప్రజలదరికి సమానంగా మానవ హక్కులు కల్పించడము మరియు ప్రాథమిక స్వాతంత్ర్యాలను గౌరవించాలని తెలియజేసింది. ఈ మేరకు 1948లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటనను ఆమోదించినది.

ఇటీవల కాలంలో అన్ని రకాల మానవ హక్కులు అందరికి వర్తించాలనే నినాదం బహుళ ప్రచారం పొందింది. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే భావన విశ్వవ్యాప్తమైంది. భారతదేశం కూడా అదే దారిలో కొనసాగుతుంది.

**4. భారతదేశంలో జాతీయ మానవ హక్కుల పాత్రను వివరించండి?**

1993 సంవత్సరంలో మానవ హక్కుల పరిరక్షణా చట్టాన్ని భారతపార్లమెంటు ఆమోదించి, కేంద్రస్థాయిలో 'జాతీయ మానవ హక్కుల కమీషన్'ను, రాష్ట్రస్థాయిలో రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ ఏర్పాటుచేసింది. పార్లమెంటు ఆమోదించిన చట్టప్రకారం, మానవ హక్కులు అనగా వ్యక్తి జీవనానికి స్వేచ్ఛ, సమానత్వము మరియు ఆత్మగౌరవానికి సంబంధించినవి. దేశంలో ఉన్నత న్యాయస్థానాల ద్వారా అమలుపరచబడుచున్నవి. చట్టంలో పేర్కొనబడినట్లుగా మానవ హక్కులు ఉల్లంఘన జరిగిన నిర్లక్ష్యము చేయబడిన జాతీయ, రాష్ట్రాల మానవ హక్కుల కమీషన్లు వాటిని పరిశీలిస్తాయి.

జాతీయ మానవ హక్కుల కమీషన్ ఏర్పడినప్పటి నుండి సుప్రీంకోర్టుకు అనుబంధంగా మానవ హక్కుల పరిరక్షణకు ఎన్నో చర్యలు చేపట్టింది. జాతీయ మానవ హక్కుల కమీషన్ చట్టంలోని 12వ సెక్షన్ ప్రకారం, ప్రభుత్వ పాలనకు సంబంధించిన వివిధ సంస్థలు, శాఖలు మానవహక్కులను అతిక్రమించకుండా నిరోధించడానికి, సమన్యాయపాలన అందివ్వడానికి తగిన సూచనలను అందిస్తుంది.

పరిశీలనానంతరము మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని భావించినట్లయితే క్రింది చర్యలు చేపడుతుంది.

1. మానవ హక్కుల ఉల్లంఘనకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కారకులైన అధికారులను శిక్షించుటకు కమీషన్ ఆదేశించవచ్చు.
2. సుప్రీంకోర్టు లేదా హైకోర్టులను వాటికి సంబంధించి ఆశ్రయించమని ఆదేశించవచ్చు.
3. సంబంధిత ప్రభుత్వాన్ని మానవ హక్కుల కమీషన్ న్యాయస్థానాల వలె నిర్ణయాలను తీసుకోలేదు. న్యాయస్థానాల వలె కమీషన్ తన ఆదేశాలను అమలుజరుపలేదు.

**5. ప్రభుత్వేతర సంస్థలు మానవహక్కులపై నిర్వహిస్తున్న పాత్రను వివరించండి?**

'మానవ హక్కుల పరిరక్షణ' ప్రభావం రాజ్య సార్వభౌమాధికారంపై అత్యంత గణనీయంగా పెరిగింది.

మానవ హక్కుల భావన ప్రపంచవ్యాప్తంగా విస్తరించబడినందువల్ల ఎక్కడైనా వాటి ఉల్లంఘన జరిగే ప్రమాదం ఉంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వేతర సంస్థలైన 'ఆమ్నెస్టి ఇంటర్‌నేషనల్, హ్యూమన్ రైట్స్ వాచ్' మరియ దేశీయ సంస్థ అయిన 'పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ మొదలగునవి. వివిధ దేశాలలో మానవ హక్కుల ఉల్లంఘనపై ప్రపంచ ప్రచారాన్నిగావించి, ఆయా దేశాలపై ఒత్తిడి తీసుకొస్తున్నది. అంతే గాక ఈ సంస్థలు ఐక్యరాజ్యసమితిలోని

మానవ హక్కుల కమీషన్ దృష్టికి హక్కుల ఉల్లంఘనలపై తమ నివేదికలను పంపిస్తూ, అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి తెస్తున్నది.

ఈ ప్రభుత్వేతర సంస్థల కార్యకలాపాల వలన ఆయాదేశాలు తమ దేశ పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలను రాజ్యాంగసంస్థలకు అందించి, తద్వారా మానవ హక్కులను తమ దేశాలు ఎంత బాగా అమలుపరుస్తున్నాయో తెలపడానికి ప్రయత్నిస్తున్నాయి.

ఆధునిక కాలంలో ప్రభుత్వేతర సంస్థల ప్రభావము తమ మానవ హక్కుల పరిరక్షణలో ప్రధానమైన అంశము కానప్పటికి, మానవ హక్కుల పరిరక్షణలో ఈ సంస్థల ప్రభావం ప్రధానంగా కనబడుతుంది. కొన్ని నిజమైన మానవ హక్కుల సంస్థల వలన ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల వలన భారతదేశంలో కూడా ఈ హక్కుల ఉద్యమం చాలా బలంగా ఉంది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. మానవ హక్కుల వర్గీకరణను తెల్పుము?**

మానవ హక్కులు అనేక రకాలుగా వర్గీకరించబడినాయి. వాటిలో ఈ క్రింది కొన్ని రకాలు.

1. సాంప్రదాయకమైనవి (ఉదా: పౌర, రాజకీయ హక్కులు)
2. ప్రాథమిక మరియు కనీసహక్కులు (ప్రాథమిక హక్కులు, ముఖ్యంగా వ్యక్తి గౌరవానికి సంబంధించినవి)
3. సమిష్టి మరియు వ్యక్తిగత హక్కులు
4. మొదటి, రెండవ, మూడవ తరము హక్కులు

**2. సర్వసమాన్యమైన మానవ హక్కులు ఏవి?**

1. 1215 మాగ్నాకార్టా చట్టం
2. 1579లోని 'యూట్రెక్ట్ యూనియన్'.
3. 1689 బ్రిటీష్ హక్కుల పత్రం మొదలగు వాటి ద్వారా మానవహక్కులు ప్రస్తావించబడ్డాయి.

అదే విధంగా 1776లో అమెరికా స్వాతంత్ర్య ప్రకటనలో "సార్వత్రిక సమానత్వ భావన మరియు మానవుడి నుండి హక్కులు విడదీయలేమనే భావన పేర్కొనబడింది. తరువాత కాలంలో దానిని బిల్ ఆఫ్ రైట్స్‌గా చేర్చారు. చివరకు అది 1789 మానవ హక్కుల ప్రకటనగా ఆమోదించిబడింది.

18, 19 వతాబ్దాలలో ప్రసాదించబడిన హక్కులు సాంప్రదాయహక్కులుగా, వ్యక్తిగత స్వాతంత్రానికి సంబంధించినవిగా గుర్తించి, దేశ రాజ్యాంగాలలో పొందుపరచారు.

**3. భారతదేశంలో మానవ హక్కుల పాత్రను తెల్పుము?**

భారత రాజ్యాంగము మానవ హక్కులను గుర్తించి, ప్రాథమిక హక్కుల పేరిట, రాజ్యాంగంలో 3వ భాగంలో, 6 హక్కులను పొందుపరచారు. అదే విధంగా 4వ భాగంలో ఆదేశిక సూత్రాలు పేరిట ప్రజాసంక్షేమ పథకాలు, సామాజిక న్యాయము, పనిహక్కు, సామాజిక భద్రత మొదలగునవి ప్రభుత్వ బాధ్యతగా గుర్తించబడినవి. వీటితో పాటు 42వ రాజ్యాంగ సవరణాచట్టం ద్వారా (1976లో) 10 ప్రాథమిక విధులను కూడా 4(ఎ) భాగంలో, 51ఎ నిబంధన క్రింద చేర్చబడినవి.

1948లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన మానవ హక్కుల ప్రకటన వలన ప్రభావితం చెంది ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు భారత రాజ్యాంగంలో పొదుపరచబడినవి. ఐక్యరాజ్యసమితి ఆమోదించిన రెండు మానవహక్కుల ఒప్పందాలను కొన్ని మార్పులతో భారతదేశం అమలుచేస్తున్నది.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. తప్పు, ఒప్పులను గుర్తించుము.**

1. మానవ హక్కులు స్వాభావికంగా మానవ ఆస్థిత్వానిక సంబంధించినవి. (తప్పు, ఒప్పు)
2. సాంప్రదాయ హక్కులలో పౌర మరియు రాజకీయ హక్కులు ఇమిడిఉన్నాయి. తప్పు, ఒప్పు)
3. మానవ హక్కులు జాతీయ సరిహద్దులకే పరిమితమైనవి. (తప్పు, ఒప్పు)

**2. ఖాళీలను పూరింపుము.**

1. మానవ హక్కులు ........................................................ (సార్వజనీనమైనవి)
2. మానవ హక్కులు.............................. స్వభావాన్ని కలిగిఉన్నాయి. (ప్రగతిశీలమైన)
3. మానవ హక్కులు మానవత్వానికి సంబంధించిన ....................................... సూత్రాలు.

3. సరియైన సమాధానాలను టిక్ ‘ ’ మార్క్‌ను పెట్టండి.

1. 1949 లో విశ్వమానవహక్కుల ప్రకటన ఆమోదించబడినది. (తప్పు, ఒప్పు)
2. ఆధునిక మానవహక్కుల శకము రెండవ ప్రపంచ యుద్ధంలో జరిగిన ఘోర మారణహోమ ఫలితము (తప్పు, ఒప్పు)
3. మానవ హక్కులు ప్రాథమిక హక్కులవలె అమలుపరచదగినవి. (తప్పు, ఒప్పు)

**4. ఖాళీలను పూరింపుము.**

1. ప్రస్తుతము మానవ హక్కులు ......................................................... (అంతర్జాతీయ)
2. ప్రపంచ నాయకులు.................... లో సమావేశమై మానవ హక్కులను ప్రపంచస్థాయిలో ఆమోదించారు. (వియన్నా)
3. 18వ మరియు 19వ శతాబ్దపు హక్కులు ........................................ హక్కులుగా వర్ణించబడినాయి. (సాంప్రదాయక)

# 26

# భారతదేశ విదేశాంగ విధానం

ప్రపంచంలోని సార్వభౌమాధికారంగల ప్రతి దేశానికి ఒక విదేశ విధానం ఉంటుంది. భారతదేశానికి కూడా ఒక నిర్దిష్టమైన విదేశాంగ విధానం ఉంది. ఒక రాజ్యం ఇతర రాజ్యాలతో గల సంబంధాలను క్రమబద్ధం చేసే సూత్రాలు, ప్రయోజనాలు మరియు లక్ష్యాల సముదాయమే ఆ రాజ్యం యొక్క విదేశాంగ విధానం. విదేశాంగ విధానం అనే దానికి కొన్ని మౌలిక లక్షణాలున్నప్పటికీ, అది ఒక నిర్ణీత భావన కాదు. విదేశాంగ విధానం ముఖ్యాంశాలు అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణ్యంగా ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. భారత విదేశాంగ విధానాన్ని రూపొందించేందుకు అనేక కారకాలున్నాయి. అవి చారిత్రక, సాంస్కృతిక, భౌగోళిక మరియు ఆర్థిక కారకాంశాలు. నాటి (అంటే 1947లో) మన దేశ ప్రధాని, జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ విదేశాంగ విధానానికి ఒక నిర్దిష్టమైన రూపాన్నిచ్చారు.

**లక్ష్యాలు (Objectives):**

- భారత విదేశాంగ విధాన మౌలిక సూత్రాలను కనుగొంటారు;
- అలీన విధానం అర్థం మరియు దాని ప్రాధాన్యతను విశదీకరించగలుగుతారు;
- ప్రచ్ఛన్న యుద్ధానంతరం ప్రపంచంలో అలీన విధానం అనుగుణ్యతను విశ్లేషించగలుగుతారు;
- ప్రచ్ఛన్న యుద్ధానంతరం భారత విదేశాంగ విధాన ప్రధాన సమస్యలను వివరించగలుగుతారు;
- ఐక్యరాజ్య సమితి శాంతి మరియు నిరాయుధీకరణ ప్రయత్నాలలో భారతదేశం అందించిన సేవలను గుర్తిస్తారు;
- ఐక్యరాజ్యసమితి శాంతి స్థాపనలో భారతదేశ భాగస్వామ్యం మరియు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి భారతదేశం ప్రయత్నాల గురించి వివరించగలుగుతారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. భారతదేశ విదేశాంగ విధాన ముఖ్య లక్షణాలను / సూత్రాలను వివరించండి?**

**జ:** స్వతంత్ర సార్వభౌమాధికారం కలిగిన ప్రతిదేశానికి ఒక విదేశాంగ విధానముంటుంది. భారతదేశానికి కూడా నిర్ధష్టమైన విదేశాంగ విధానముంది. మన విదేశాంగ విధానముపై తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విశేష ప్రభావాన్ని చూపాడు. జాతీయ ప్రయోజనాల పరిరక్షణ, ప్రపంచ శాంతిస్థాపన, నిరాయుధీకరణసాధన, ఆసియా – ఆఫ్రికా దేశాల స్వాతంత్ర్యాన్ని కోరడం వంటివి మన విదేశాంగ విధాన లక్ష్యాలు కాగా, వాటి సాధనకోసం మన విదేశాంగ విధానంలో క్రింది సూత్రాలు పాటించబడినవి.

**ముఖ్యలక్షణాలు (సూత్రాలు):–**

**1. వలస వాదానికి, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకము:–** భారత విదేశాంగ విధానము మొదటి నుండి వలస వాదాన్ని సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ వచ్చినది. వలస పాలిత ప్రాంతాలలో ఎక్కడ అన్యాయం తలెత్తినా, భారతదేశం వారికి మద్ధతుపలికేది. వలస పాలన నుంచి దేశాలకు విముక్తి కలిగించడానికి భారతదేశం చాలా కృషిచేసింది. ఉదా: 1947లో ఇండోనేషియా డచ్ వలసపాలనకు వ్యతిరేకంగా జరిపిన ఉద్యమానికి భారతదేశం మద్దతునిచ్చింది. అట్లాగే

సమీబియాలో దక్షిణాఫ్రికా దురాక్రమణను భారతదేశం వ్యతిరేకించింది. ఐక్యరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనా సభ్యత్వానికి ఇండియా పూర్తి మద్దతునిచ్చింది.

**2. జాతి విచక్షణ పట్ల వ్యతిరేకత:-** భారతదేశం మొదటి నుండి జాతి, తెగ, సంస్కృతి వంటి అంశాల ప్రాతిపదికపై చూపే వివక్షతలను వ్యతిరేకిస్తూ వచ్చినది. దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి ప్రభుత్వం పాటించిన జాతి విచక్షణా విధానాన్ని భారతదేశం తీవ్రంగా వ్యతిరేకించినది. అదే విధంగా అమెరికా, దక్షిణాఫ్రికాలోని నల్లజాతివారి ప్రయోజనాలకు భారతదేశం మద్ధతునిచ్చింది.

**3. పంచశీల:-** నెహ్రూ ప్రపంచ శాంతిని కాంక్షించారు. రెండు ప్రపంచ యుద్ధాల వల్ల కలిగిన నష్టాన్ని కళ్ళారచూసిన నెహ్రూ దేశాభ్యున్నతి దీర్ఘకాలికశాంతి వల్లే సాధ్యమని అభిప్రాయపడ్డాడు. అందువలన తన విదేశాంగ విధాన ప్రణాళికలో 'ప్రపంచశాంతికి' అధిక ప్రాధన్యతనిచ్చాడు. అగ్రరాజ్యాలతోను, పొరుగు రాజ్యాలతో స్నేహ సంబంధాలను కలిగి ఉండాలనేదే భారత విదేశాంగ విధాన మౌలిక లక్షణం.

1954, ఏప్రిల్ 28న భారత్-చైనాలు సమ్మతించిన ఒప్పందంలో భారతదేశం తన ద్వైపాక్షిక సంబంధాలలో ఐదు మార్గదర్శక సూత్రాలకు కట్టుబడి ఉంటామని ప్రకటించింది. ఈ ఐదు సూత్రాలనే 'పంచశీల' అని వ్యవహరిస్తారు. అవి:

1. ఇతర రాజ్యాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని పరస్పరం గౌరవించుట.
2. దురాక్రమణలకు పాల్పడకుండా ఉండటం.
3. ఇతర రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనకుండా ఉండడం.
4. మానవత్వానికి మరియు పరస్పర ప్రయోజనానికి కృషిచేయుట
5. శాంతియుత సహజీవనం.

**4. అలీన విధానము:-** భారత విదేశాంగ విధాన ముఖ్య లక్షణం 'అలీన విధానం'. అలీన విధానమంటే 'రెండవ ప్రపంచ యుద్ధానంతరము అమెరికా నాయకత్వంలో పాశ్చాత్యదేశాల సైనిక కూటమిలో గాని, సోవియట్ యూనియన్ నాయకత్వంలో ఏర్పడిన కమ్యూనిస్ట్ దేశాల సైనిక కూటమిలో గాని చేరకుండా, అంతర్జాతీయ రాజకీయాలలో స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించడమే". భారతదేశం తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూ అలీన విధానాన్ని పాటిస్తున్నది. అలీన విధానం ద్వారా భారతదేశం అన్ని రకాల 'సైనిక కూటమిలను వ్యతిరేకించడం, ఏ ఒక్క కూటమికి సన్నిహితంగా ఉండకుండా, అంతర్జాతీయ సమస్యలపై స్వతంత్ర వైఖరిని అవలంభిస్తూ, నిష్పాక్షికమైన, న్యాయబద్ధమైన అభిప్రాయాలను ప్రకటిస్తుంది.

**5. ఐక్యరాజ్యసమితి పట్ల విశ్వాసం:-** అంతర్జాతీయ స్థాయిలో శాంతిని స్థాపించగలదని ఐక్యరాజ్యసమితిపై భారతదేశం గట్టి నమ్మకాన్ని కలిగి ఉంది. ప్రపంచ దేశాల మధ్య వచ్చే విభేదాలను, వివాదాలను శాంతియుత పద్ధతుల ద్వారా, చర్చలు -సంప్రదింపుల ద్వారా పరిష్కరించడంలో సమితి ఎల్లప్పుడు జోక్యం చేసుకోవలని భారతదేశం భావించేది. తృతీయ ప్రపంచదేశాలన్ని సమితిలో ఒక సంఘటిత కూటమిగా ఏర్పడాలని భారతదేశం విజ్ఞప్తి చేసింది. అంతేగాక కొరియా, వియత్నాం, కంబోడియా, లెబనాన్, పశ్చిమాసియా సమస్యలను పరిష్కరించుటలో భారతదేశం ఎల్లప్పుడు నిరాయుధీకరణనే సమర్థించేది.

**2. అలీన విధానము ఆవశ్యకతను లేదా అనుగుణ్యతను చర్చించండి?**

అంతర్జాతీయ రాజకీయాలలో 'అలీనవిధానము' ఒక ముఖ్యమైన అంశము. యుగోస్లోవియా అధ్యక్షుడు మార్షల్‌టిటో, ఈజిప్ట్ అధ్యక్షుడు నాజర్, భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ ముగ్గురు అలీన ఉద్యమ సృష్టికర్తలు.

అలీన విధానమంటే, రెండవ ప్రపంచ యుద్ధానంతరము అమెరికా నాయకత్వంలో ఏర్పడిన పాశ్చాత్య దేశాల సైనిక కూటమిలో గాని, సోవియట్ యూనియన్ నాయకత్వంలో ఏర్పడిన కమ్యూనిస్ట్ దేశాల సైనిక కూటమిలో గాని చేరకుండా, తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూ అంతర్జాతీయ రాజకీయాలలో స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించడమే. అలాగని అలీన విధానం తటస్థ విధానం కాదు. అలాగే ఏకాకి విధానం కూడా కాదు. ప్రచ్ఛన్న యుద్ధ కారణంగా ఏర్పడిన నాటో, వార్సా కూటమిలకు దూరంగా ఉంటూ, ప్రపంచ సమస్యలపై స్వతంత్ర వైఖరిని అవలంభిస్తూ, నిష్పాక్షికంగా నిర్ణయాలను ప్రకటిస్తూ ఉండేదే అలీనవిధానము.

**అలీన ఉద్యమ నేపథ్యం :-** రెండవ ప్రపంచ యుద్ధానంతరము అలీనవిధానం ఉద్యమ రూపం సంతరించుకుంది. మొదటిగా 1947 నెహ్రూ న్యూఢిల్లీలో 'ఆసియా దేశాల సంబంధాల సమావేశాన్ని ఏర్పరచారు. తరువాత 1955లో ఇండోనేషియాలో జరిగిన బాండుంగ్ సమావేశానికి 29 ఆఫ్రికా – ఆసియా దేశాలు హాజరయ్యారు. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా, ఆసియా దేశాలు అగ్రరాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధ రాజకీయ పోరులో భాగంగా మారకుండా, జాతి సార్వభౌమత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నమే ఈ అలీన ఉద్యమ ఏర్పాటు. ఇది ప్రధానంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకము.

ఈ అలీన ఉద్యమ దేశాలన్నింటికి ప్రపంచ రాజకీయాలలో, ప్రపంచ విధాన నిర్ణయీకరణలో సమానమైన భాగస్వామ్యం కల్పించబడినది. 1961 నుండి, ఇప్పటివరకు అలీన దేశాల మధ్య అనేక శిఖరాగ్ర సదుస్సులు జరుపబడి, అనేక సమస్యల పట్ల విధాన నిర్ణయాలు తీసుకోబడినవి.

**అలీన ఉద్యమ అనుగుణ్యత లేదా ఆవశ్యకత :-** అయితే అలీన విధాన ఉద్యమం ప్రచ్ఛన్న యుద్ధ ఫలితంగా ఆవిర్భవించినది. ద్విధ్రువ ప్రపంచ వ్యవస్థ ఏర్పడినందున, ప్రచ్ఛన్న యుద్ధం అంతమవడంతోను మరియు సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమవడంతో అనేకమంది రాజనీతి పరిశోధకులు అలీనవిధానం అనుగుణ్యతను ప్రశ్నిస్తున్నారు. అయినప్పటికి ప్రస్తుత ప్రపంచంలో అలీనవిధానం ప్రధానమైన పాత్రను పోషించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ఎలా అంటే,

1. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తరువాత యావత్ ప్రపంచం ఏకధ్రువ వ్యవస్థ ముప్పును ఎదుర్కొంటున్న సమయంలో, అలీనోద్యమం అమెరికా అధిపత్యాన్ని నిరోధించవచ్చు.
2. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందిన దేశాలకు, అభివృద్ధి చెందుతున్న దేశాలకు మధ్య ఉన్న ఆర్థికపరమైన వైరుధ్యాలను రూపుమాపడానికి అలీనోద్యమం ఒక వేదికగా ఉపయోగపడుతుంది.
3. తృతీయ ప్రపంచదేశాలు (అభివృద్ధి చెందుతున్న దేశాలు) అభివృద్ధి చెందిన దేశాలతో సంభాషణలు కొనసాగించడానికి ఇది ఒక వేదికగా ఉపయోగపడుతుంది.
4. దక్షిణ దేశాల మధ్య (తృతీయ ప్రపంచదేశాలు) పరస్పర సహకారాన్ని పెంపొందించడానికి అలీనోద్యమము అత్యంత శక్తివంతమైన సాధనము.
5. తృతీయ ప్రపంచదేశాలు అభివృద్ధి చెందిన, సంపన్న దేశాలతో ఆర్థిక లావాదేవీలు జరిపేటప్పుడు తమ ప్రాబల్యాన్ని బట్టి శక్తిని పెంపొందించుకోవచ్చు.

ప్రచ్ఛన్న యుద్ధం అంతమైనప్పటికి భారతదేశం అలీనోద్యమంలో కీలకపాత్ర నిర్వహిస్తూనే ఉంది. తృతీయ ప్రపంచదేశాలన్ని సంఘటితమై, అలీనోద్యమాన్ని వేదికగా చేసుకొని, ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలకై పోరాడాలి. సమితిని 21వ, శతాబ్దానికి తగిన విధంగా అలీనదేశాలు మార్చుకోవాలి.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. భద్రతా మండలిలో భారతదేశం శాశ్వత సభ్యత్వం కోరడం ఎంతవరకు సమంజసమో వివరించండి?**

భారతదేశంలో ఐక్యరాజ్యసమితి ఒరిజినల్ సభ్యదేశాలలో ఒకటి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 'శాంతిస్థాపన' విషయంలో భారతదేశ భాగస్వామ్యం దీర్ఘకాలం నాటిది. ప్రపంచ శాంతిస్థాపనలో భారతదేశం అత్యున్నత సేవలు అందించిందని రాజకీయ పరిశీలకులు కూడా అభివర్ణించారు.

అయితే ప్రపంచ శాంతి భద్రతల స్థాపన అనేది భద్రతామండలి శక్తి సామర్థ్యాలపైనే ఆధారపడి ఉంటుంది. కాని మండలి సభ్యదేశాలలో మార్పు లేకపోవడం వల్ల 'శాంతి స్థాపన విషయంలో దాని సామర్థ్యం దెబ్బతిన్నది. నేటికి మండలిలో శాశ్వత సభ్యత్వం అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ మరియు చైనా దేశాలకే పరిమితమైంది. వీటిని 5 అగ్రరాజ్యాలంటారు.

ఈ దేశాలు శాశ్వత సభ్యత్వం పొందిన నాటి నుండి మారుతున్న పరిస్థితులను, ప్రస్తుత అంతర్జాతీయ స్థితిగతులను భద్రతామండలి పరిగణలోకి తీసుకోవడం లేదనిపిస్తుంది.

నేడు అతివేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం నాల్గవ స్థానంలో ఉంది. అనేక అంతర్జాతీయ సమావేశాల్లో భారతదేశం నాయకత్వం వహించింది. ఐక్యరాజ్యసమితి స్థాపనకై చేసిన సేవలు, తృతీయ ప్రపంచ దేశాల సమస్యలు పరిష్కారానికి చేసిన కృషిని బట్టి చూస్తే, భారతదేశం భద్రతామండలి శాశ్వత సభ్యత్వానికి అర్హురాలే. ఈ విషయంలో అనేక సభ్యదేశాలు మద్దతు కూడా పలుకుతున్నాయి.

అయితే భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం పొందడానికి ప్రయత్నించే దేశాలలో జర్మని, జపాన్, బ్రెజిల్ , భారతదేశం ఉన్నాయి. జర్మని, జపాన్ దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించే విషయంలో అమెరికా సుముఖంగా ఉన్న ఇండియాపట్ల అంత సముఖత లేదు. కాబట్టి ఇలాంటి క్లిష్టవిషయాలపై తుది నిర్ణయం కొరకు కొంతకాలం వేచి ఉండాల్సిందే.

**2. ప్రచ్ఛన్నయుద్ధానంతరము మరియు సోవియట్ విచ్ఛిన్నమైన తర్వాత భారతదేశ ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏమిటి?**

1989వ సంవత్సరంలో ప్రచ్ఛన్న యుద్ధం అంతమవడం, తరువాత సోవియట్ యూనియన్ పతనమవడంతో తృతీయ ప్రపంచ దేశాలలో అనేక సమస్యలు తలెత్తాయి. ముఖ్యంగా భారత విదేశాంగ విధానంలో అనేక అనిశ్చిత పరిస్థితులు ఏర్పడ్డాయి. అవి:

1. భారతదేశానికి ఆయుధాల సరఫరా, వాటికి సంబంధించి 'స్పేర్ పార్ట్స్' సరఫరాకి సంబంధించినవి.
2. కాశ్మీరు సమస్యకు సంబంధించి ఐక్యరాజ్యసమితి లోపల, వెలుపల ఉత్పన్నమయ్యే సమస్యలు.
3. కొన్ని రాజకీయ వ్యూహాత్మక విషయాలలో సోవియట్ యూనియన్ మద్ధతును కోల్పోవడం.
4. ఐక్యరాజ్య సమితిలో దక్షిణాసియా సమస్యపై అమెరికా ప్రతికూలంగా ఉండే మద్ధతుదారుని కోల్పోవడం జరిగింది.
5. గత దశాబ్దిన్నర నుండి అంతర్జాతీయ రాజకీయాలలో అనేక మార్పులు సంభవించాయి. ప్రచ్ఛన్న యుద్ధం అంతరించడం, ప్రపంచ వ్యవస్థ ఏకధృవంగా మారిపోవడం, ప్రపంచంలో ఎన్నో రాజ్యాలు విచ్ఛిన్నమవడం, సైనిక కూటములు ప్రాధాన్యత కోల్పోవడం, కొన్ని కూటములు రద్దవడం, కొన్ని క్రొత్త ప్రాంతీయ కూటములు ఆవిర్భవించడం జరిగింది.
6. ప్రపంచీకరణ కొన్ని క్రొత్త సమస్యలను ప్రపంచం ముందుకు తీసుకొచ్చింది. అవి: ఉగ్రవాదం, కుంభకోణాలు, అణ్వస్త్రాల వ్యాప్తి, గ్లోబల్ వార్మింగ్ మొదలైనవి. ఈ సమస్యలన్నీ ఏ ఒక్క దేశానికో పరిమితం గాక, అన్ని దేశాలపై ప్రభావాన్ని చూపుతున్నాయి.

7. కాశ్మీరులో సైనిక దళాల దుశ్చర్యలు భారత విదేశాంగ విధానానికి తలెత్తిన పెద్ద సవాలు. కాశ్మీరు వివాదం కారణంగా భారత్-పాకిస్తాన్ సంబంధాలు దిగజారాయి.
8. సీమాంతర ఉగ్రవాదం భారత విదేశాంగ విధానానికి అతిపెద్ద సమస్య.
9. పాకిస్తాన్‌తో సాధారణ సంబంధాలు నెలకొల్పడానికి నిర్మాణాత్మకమైన, సమగ్రమైన సంభాషణలు జరుపుట కూడా భారత విదేశాంగ విధానానికి పెద్ద సవాలు.
10. ప్రచ్ఛన్న యుద్ధానంతరం, అంతర్జాతీయ సంబంధాలలో పాత స్నేహాలను కొనసాగిస్తూనే, కొత్త స్నేహాలను పెంపొందించుకోవడం, భారత విదేశాంగ విధానానికి ఎదురవనున్న మరో సవాలు. ఉదా: దక్షిణాసియాలో ఇరుగు, పొరుగు దేశాలలో, చైనాలో, ఆగ్నేయాసియా దేశాలతో నూతనాంశాలలో సంబంధాలు.

**3. పంచశీల ఒప్పందం గురించి తెల్పుము?**

నెహ్రూ ప్రపంచశాంతిని కాంక్షించారు. ఈయన ఉద్దేశంలో శాంతి లేకుంటే, దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధి వెనుకబడుతుంది. అణ్వస్త్రాల ఉత్పత్తి, వ్యాప్తి, వాటి వలన కలిగిన విధ్వంసం చూసిన తరువాత నెహ్రూకి శాంతితత్వంపై విశ్వాసం బలపడింది. తత్ఫలితంగా తన విదేశాంగ విధాన ప్రణాళికలో 'ప్రపంచ శాంతికి' అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. ప్రత్యేకించి అగ్రరాజ్యాలతో, పొరుగు రాజ్యాలతో శాంతియుత స్నేహసంబంధాలను కలిగి ఉండాలనేదే భారత విదేశాంగ విధాన ముఖ్య లక్షణం.

ఈ మేరకు 1954, ఏప్రిల్ 28న భారతదేశం టిబెట్టుకు సంబంధించి చైనాతో తమ ద్వైపాక్షిక సంబంధాలలో 'పంచశీల సూత్రానికి' కట్టుబడి ఉంటామని ప్రకటించింది. ఈ ఒప్పందం ఫలితంగా ఆవిర్భవించిన పంచశీల సిద్ధాంతంలో ఐదు అంశాలున్నవి. అవి:

1. ఇతర రాజ్యాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని పరస్పరం గౌరవించుట.
2. దురాక్రమణకు పాల్పడకుండా ఉండటం.
3. ఇతర రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనకుండా ఉండటం.
4. మానవత్వానికి మరియు పరస్పర ప్రయోజనానికి కృషిచేయుట.
5. శాంతియుత సహజీవనం.

**4. ఐక్యరాజ్యసమితి చేపట్టిన నిరాయుధీకరణ చర్యలకు భారతదేశం చేసిన సేవలు ఎట్టివి?**

ఐక్యరాజ్యసమితి 1945 అక్టోబర్ 24న ఆవిర్భవించిన నాటి నుండి ప్రపంచశాంతి భద్రతల పరిరక్షణ మరియు మానవాళి అభ్యున్నతి సాధనకై ఎంతో కృషిచేస్తున్నది. విశ్వశాంతి స్థాపనకు 'నిరాయుధీకరణ దిశగా' ఐక్యరాజ్యసమితి చేసిన సేవలు గణనీయమైనవి.

ఐక్యరాజ్యసమితి నిరాయుధీకరణ ప్రయత్నాలలో భారతదేశం చేసిన సేవలు ప్రశంసనీయమైనవి. ముఖ్యంగా ఉపాయాలనివ్వడం, తీర్మానాలు చేయడం, అభిప్రాయాలను ప్రకటించడం మరియు దేశాల మధ్య వచ్చే వివాదాల తొలగింపుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం వంటివి.

**నిరాయుధీకరణకై భారతదేశం చేసిన సేవలు:**

1. 1948లో భారతదేశం అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే పరిమితం చేయాలని ప్రతిపాదించింది.
2. 'ఐక్యరాజ్యసమితి శాంతినిధి' అనే దానిని ఏర్పరచాలని 1950 లో భారతదేశం ప్రతిపాదించింది.
3. 1954 లో 'సమగ్ర అణుపరీక్ష నిషేద ఒప్పందం సంధి' కుదిరేటట్లు చేయాలని భారతదేశం ప్రతిపాదించింది.
4. 1963లో 'పాక్షిక అణ్వస్త్ర' నిషేద ఒప్పందం సంధి కుదిరేటట్లు చేసిన దేశాలలో భారతదేశం మొదటిది.

5. 1964లో, ఐక్యరాజ్యసమితి కార్యాచరణ ప్రణాళికలో 'ఆయుధాల విస్తరణ నివారణ' ముఖ్యాంశంగా ఉండాలని భారతదేశం తెలియజేసింది.
6. 1984 లో భారతదేశం 'ఐదు ఖండాలలోని ఆరు జాతి రాజ్యాల శాంతిచర్యల సమావేశాన్ని ప్రారంభించింది.
7. 1993 జనవరి 14 న జరిగిన 'రసాయనిక ఆయుధాల సమావేశంలో' కుదిరిన ఒప్పందంపై సంతకం చేసిన దేశాలలో భారతదేశం మొదటిది.
8. 1993 లోనే అమెరికాతో సహా భారతదేశం 'సమగ్ర అణ్వస్త్ర విస్తరణ నివారణకు తీర్మానాన్ని ప్రతిపాదించింది.

భారతదేశం సంపూర్ణ, వివక్షరహిత, అంతర్జాతీయ నిరాయుధీకరణ కోసం కృషి చేస్తానని ప్రమాణ పూర్వకంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నది.

**5. ఐక్యరాజ్యసమితి శాంతిస్థాపన చర్యలలో భారత భాగస్వామ్యం ఎట్టిది?**

**జ: ఐక్యరాజ్యసమితి శాంతిస్థాపన చర్యలలో భారత భాగస్వామ్యం :-** ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిస్థాపన చర్యలలో భారతదేశ భాగస్వామ్యం దీర్ఘకాలంనాటిది. సమితిలోని ఒరిజినల్ సభ్యదేశాలలో భారతదేశం ఒకటి. శాంతిస్థాపన అంటే, "దేశాల మధ్యనున్న ప్రతికూల వైఖరులను నివారించడం లేదా పూర్తిగా నిర్మూలించడం" అని అర్థం. కాబట్టి సమితి ఆధ్వర్యంలో శాంతిస్థాపనకై జరిగిన చర్యలలో భారత భాగస్వామ్యం క్రింది విధంగా ఉంది.

1. ఐక్యరాజ్యసమితి చేపట్టిన శాంతిస్థాపన చర్యలలో భారతదేశం 35 సార్లు పాల్గొన్నది.
2. ఆసియా, ఆఫ్రికా దేశాలలో సుస్థిరశాంతి స్థాపనకు భారతదేశం అనేక సేవలందించింది. ఈ మేరకు సమితికి అత్యధిక సంఖ్యలో సైనిక బృందాన్ని పంపేది భారతదేశము.
3. 'ఐక్యరాజ్యసమితి అత్యవసర దళం' అనే భావన ఏర్పాటులో భారతదేశం పాత్ర ప్రారంభమైంది.
4. 1956లో ఇస్రాయిల్ – ఈజిప్టుల యుద్ధానంతరం గాజా–సినాయ్ ద్వీపకల్పంలో అత్యవసర దళం ఏర్పాటులో భారతదేశం పాత్ర ఉంది.
5. ఆఫ్రికాలోని కాంగోదేశంలో ఈ శాంతి రక్షణ దళాల ఉనికి, శాంతిస్థాపనకు ఎంతో దోహదపడింది.
6. 1960 దశకంలో భారతదేశం ఐక్యరాజ్యసమితి ఐక్యతకు, సమగ్రతకు చాలా సేవచేసినది.
7. ప్రచ్ఛన్న యుద్ధానంతరం, సమితి ప్రధాన కార్యదర్శి సిఫారసుల మేరకు అంగోలా, కాంబోడియా, సోమాలియా, ఎల్‌సాల్వెడార్ మరియు సిరాలోన్ తదితర ప్రాంతాలలో అంతర్యుద్ధాలను ఆపేందుకు భారతదేశం సైనిక బృందాలను పంపి, శాంతిస్థాపనకు కృషిచేసింది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. పంచశీల ఒప్పందం గురించి తెల్పుము?**

1954 లో ఏప్రిల్ 28న టిబెట్‌పై భారత్–చైనా దేశాల మధ్య ఒక సంధి కుదిరింది. ఆ సంధిలో ఉదహరించబడిన 5 సూత్రాలను పంచశీల అంటారు.

1. ఇతర రాజ్యాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని గౌరవించుట
2. దురాక్రమణలకు పాల్పడకుండా ఉండటం.
3. ఇతర రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనకుండా ఉండటం.
4. మానవత్వానికి మరియు పరస్పర ప్రయోజనానికి కృషి చేయుట.
5. శాంతియుత సహజీవనం.

**2. అలీన విధానం వివరింపుము?**

అలీనవిధానమంటే "రెండవ ప్రపంచ యుద్ధానంతరము అమెరికా నాయకత్వంలో ఏర్పడిన పాశ్చాత్య దేశాల సైనిక కూటమిలో గాని, సోవియట్ యూనియన్ నాయకత్వంలో ఏర్పడిన కమ్యూనిస్ట్ దేశాల సైనిక కూటమిలో గాని చేరకుండా, అంతర్జాతీయ రాజకీయాలలో స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించడమే.

భారతదేశం తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూ అలీనవిధానాన్ని పాటిస్తున్నది.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము.**

1. ........................................ భారత విదేశాంగ విధాన ప్రధాన సృష్టికర్త. (నెహ్రూ)
2. 1955లో జరిగిన ఆసియా – ఆఫ్రికా సమావేశం ................ నగరంలో నిర్వహించబడింది. (బాండుంగ్)
3. ప్రప్రథమ అలీనోద్యమ సమావేశం ..................... సంవత్సరంలో .....................నగరంలో నిర్వహించబడింది. (1961, బెల్‌గ్రెడ్)

**2. సరియైన సమాధానానికి '✓' మార్క్‌ను పెట్టండి.**

1. అలీన విధానం, తటస్థత ఒకటేనని భావించవచ్చు. (తప్పు, ఒప్పు)
2. దక్షిణాఫ్రికాలో ప్రభుత్వం పాటించే జాతి వివక్షత విధానాన్ని భారతదేశం వ్యతిరేకించేది.(తప్పు, ఒప్పు)
3. టిటో, నాజర్‌లతో కలిసి నెహ్రూ అలీనోద్యమాన్ని ప్రారంభించడంలో ప్రధాన పాత్ర పోషించారు. (తప్పు, ఒప్పు)
4. ప్రచ్ఛన్న యుద్ధానంతర కాలంలో అంతర్జాతీయ సంబంధాలను ద్విధ్రువ రాజకీయాలు నిర్దేశిస్తున్నాయి. (తప్పు, ఒప్పు)
5. 1990 సంవత్సరములో భారత విదేశాంగ విధానములో కాశ్మీరు వివాదం అతి పెద్ద సమస్యగా తయారైంది. (తప్పు, ఒప్పు)
6. ప్రచ్ఛన్న యుద్ధానంతరం భారతదేశం అరబ్ దేశాలను నిర్లక్ష్యం చేసి, ఇజ్రాయిల్‌ను దగ్గరకు చేర్చుకోవాలనుకుంది. (తప్పు, ఒప్పు)
7. ఉగ్రవాదానికి ప్రతిచర్యగా, భారతదేశం ఇతర దేశాలతో కలిపి ఒక సంకీర్ణ కూటమి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నది. (తప్పు, ఒప్పు)
8. భారతదేశము ఎల్లప్పుడు సమర్థించేది. (అణ్వస్త్ర రహిత ప్రపంచము)
9. ఈ పొడి అక్షరాలను పూర్తిగా వ్రాయండి.
   ఎ) సి.బి.బి.టి. : సమగ్ర అణుపరీక్ష నిషేద ఒప్పందం.
   బి) యన్.పి.టి. : అణ్వస్త్ర విస్తరణ నిషేద ఒప్పందం.
10. భారత సైనిక బృందంతో ఏర్పడిన శాంతిస్థాపన దళం పంపబడిన మొదటిదేశం. (సినాయ్)
11. దిగువనున్న వాక్యాలలో ఏవి తప్పు?
    ఎ) కాంగోదేశ ఏర్పాటు కాకుండా పరిరక్షించడంలో భారతదేశం ప్రధాన పాత్ర నిర్వహించింది.
12. శాంతిస్థాపన భారతదేశ సేవలు ఇవి:
    ఎ) సైనిక మరియు పౌర సిబ్బందిని పంపడం
13. ఈ క్రింది వాటిలో ఏ దేశం భద్రతామండలిలో శాశ్వత సభ్యదేశం కాదు. (ఇండియా)
    ఎ) రష్యా బి) బ్రిటన్ సి) ఇండియా డి) చైనా

# 27

# అమెరికా, రష్యాలతో భారత సంబంధాలు

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా, రష్యాలు అత్యంత శక్తి వంతమైన అగ్ర రాజ్యాలుగా అవతరించాయి. ఇవి వాటి శక్తి సామర్థ్యాలను ప్రపంచ నలుమూలల విస్తరింప చేయటానికి కృషి చేసాయి. ఆసియా ఖండంలో భారత్ మొట్టమొదటి ప్రజాస్వామ్యదేశం. అమెరికా ప్రపంచంలోకెల్లా శక్తి వంతమైన పెద్ద ప్రజాస్వామ్య దేశం. అమెరికా, భారత్‌ల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడటానికి ప్రజాస్వామ్య సారూప్యత ఉపయోగపడింది. అదే సందర్భంలో రష్యాతో కూడా భారత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయిని చెప్పవచ్చు. ఈ రెండు దేశాల మధ్య సంబంధాల ఏర్పాటుకు చాలా విషయాలలో సారూప్యత ఉంది. కాబట్టి భారత్ ఈ రెండు దేశాలతో సత్ సంబంధాలను కొనసాగిస్తునే ఉంది.

**లక్ష్యాలు (Objectives):**

- భారత స్వాతంత్ర్య ఉద్యమానికి అమెరికా మద్దతు తెలిపింది;
- ప్రచ్ఛన యుద్ధ సందర్భంలో భారత్- అమెరికా సంబంధాలు;
- భారత్, రష్యాల మధ్య సహకార సంబంధాలు పెంపొందించగల అంశాలు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో భారత-అమెరికా రాజకీయ సంబంధాలపై ఒక వ్యాసం వ్రాయండి?**

**జ:** భారత-అమెరికా సంబంధాలు అనేక కారణాల వలన ఎప్పుడు స్థిరంగా లేవు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో భారతాదేశాభివృద్ధికి స్వాతంత్ర్యం అవసరమని అమెరికా గుర్తించి, ఇండియాకు స్వాతంత్ర్యం ఇవ్వవలెనని, అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ బ్రిటన్‌కు సలహా ఇచ్చాడు. హిట్లర్ సామ్రాజ్యవాదాన్ని భారత్ వ్యతిరేకించింది. అదే విధంగా అట్లాంటిక్ చార్టర్ నియమాలలోని, "ప్రపంచంలో వెనుకబడిన ప్రజల అభివృద్ధికి ఇతర దేశాలు కృషిచేయాలనే అంశం పట్ల భారత్ కూడా సంతోషాన్ని వ్యక్తంచేసింది.

**ప్రచ్ఛన్న యుద్ధకాలంలో భారత-అమెరికా రాజకీయ సంబంధాలు:-** ప్రచ్ఛన్న యుద్ధకాలంలో భారత-అమెరికా సంబంధాలు దెబ్బతిన్నాయి. అలీనవిధానాన్ని అవలంభించుట వలన భారత్‌కి అమెరికాతో సంబంధాలు దెబ్బతిన్నాయి.

1 అప్పుడే స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్న భారతదేశం అటు అమెరికా కూటమిలో గాని, ఇటు రష్యా కూటమిలో గాని చేరకుండా, అలీన విధానాన్ని అవలంభించుట వలన భారత్‌కి అమెరికాతో సంబంధాలు దెబ్బతిన్నాయి.

2. అమెరికా ప్రపంచ వ్యాప్తంగా సోవియట్ రష్యా ఆధ్వర్యంలోని కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టే ఉద్దేశంతో పాకిస్తాన్‌తో స్నేహం చేసింది. ఇది భారతదేశానికి మొదటి నుంచి ఇబ్బంది కలిగించిన అంశము.

3. 1962 అక్టోబరులో భారత్ - చైనాతో జరిగిన యుద్ధం ద్వారా భారత్-అమెరికా సంబంధాలలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. భారత్ కోరిక మేరకు అమెరికా అధ్యక్షుడు కెనడి ఆయుధాలను, యుద్ధసామాగ్రిని భారత్‌కు పంపించాడు. భారత్‌పై జరిగిన చైనా దాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది.

4. 1965 లో భారత్-పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధం తరువాత అంతర్జాతీయంగా పాకిస్తాన్‌కభారత్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేసినప్పుడు, అమెరికా ఆ విషయాలను పెద్దగా పట్టించుకోలేదు.

5. అమెరికా-వియత్నాం యుద్ధ సందర్భంగా భారత్-అమెరికా సంబంధాల మధ్య కొంత స్థబ్దత ఏర్పడింది.
6. 1971లో బంగ్లాదేశ్‌కు సంబంధించి, భారత్-పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం సంభవించినపుడు, దానిని అమెరికా వ్యతిరేకించింది. భారత్‌కు ఆర్థిక, ఆహారధాన్యాల ఎగుమతులను కూడా నిలిపివేసింది.
7. బంగాళాఖాతంలో అమెరికా యుద్ధనౌక మన సరిహద్దు జలాలలోకి ప్రవేశించడాన్ని భారత్ వ్యతిరేకించింది. అది పాకిస్తాన్ సహాయానికై అమెరికా ఏర్పాటు చేసినట్లుగా భారత్ భావించింది.
8. 1977 జనవరిలో అమెరికా అధ్యక్షుడు జిమ్మికార్టర్ భారత్‌ను సందర్శించి, భారత్‌లో సంబంధాలను మెరుగుపరచాలని కోరాడు.

**భారత్‌కు అమెరికా సహకారం :-** భారత్ స్వాతంత్ర్యానంతరం అమెరికా మన దేశానికి ఆర్థిక, ఆహారధాన్యాల సరఫరాలో గణనీయమైన సహకారాన్ని అందించింది. అప్పట్లో పారిశ్రామిక, సేవ, సాంకేతిక రంగాలలో వెనుకబడిన మన దేశం మన అవసరాలకు ఇతర దేశాలపై ఆధారపడవలసివచ్చింది.

1. 1951 లో అమెరికా భారత్‌కు ఆహారధాన్యాలను సరఫరా చేసినది.
2. 1954 లో అమెరికన్ కాంగ్రెస్ పబ్లిక్‌లా 480 (P.L.480) జారీచేసింది. దీని ప్రకారం భారత్‌కు సరిపడేంత గోధుమలను అమెరికా పంపించింది. ఈ చట్టప్రకారం 1970 వరకు అమెరికా భారత్‌కు అహారధాన్యాలను సరఫరాచేసినది.
3. వ్యవసాయరంగం, ముడిసరుకుల అభివృద్ధి గనుల, ఖనిజాల మరియు భారీపరిశ్రమల నిర్మాణానికి కూడా అమెరికా భారత్‌కు ఎంతో సహకారం అందించింది.
4. 1962 లో 500 మిలియన్ల డాలర్లు వివిధ రంగాల అభివృద్ధికి అమెరికా భారత్‌కు అందించినది.
5. 1980 లో అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (IDA) ప్రపంచ బ్యాంకు నుండి భారత్‌కు ఆర్థిక సహాయం అందించడంలో అమెరికా పరోక్షంగా భారత్‌కు సహాయపడింది.
6. ప్రపంచ బ్యాంకు నుండి అత్యధికంగా 2 మిలియన్ డాలర్ల సహాయం భారత్ పొందింది.
7. 1981 లో అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి భారత్ 5.8 మిలియన్ డాలర్లను ఋణంగా పొందినప్పుడు అమెరికా ఎటువంటి వ్యతిరేకతను వ్యక్తపరచలేదు.

ప్రచ్ఛన్న యుద్ధకాలంలో భారత్ అమెరికాల మధ్య రాజకీయ విభేదాలున్నప్పటికిని, ఆర్థిక, ఆహారధాన్యాల విషయంలో అమెరికా తన సహాయాన్ని కొనసాగించింది.

**2. భారత్-అమెరికా ఆర్థిక సంబంధాల మీద వ్యాసం వ్రాయండి?**

1947 లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి ఇండియా-అమెరికాల మధ్య స్నేహపూర్వకంగానే ఉన్నాయి. రెండు దేశాలు బ్రిటీష్ సామ్రాజ్యవాదం నుంచి విముక్తి చెందిన దేశాలే. భారత జాతీయాభివృద్ధికి తగిన సహాయం చేయగలిగిన స్థితిలో ఆనాటికి ఒక్క అమెరికాయే మిగిలింది.

**భారత్-అమెరికాల మధ్య ఆర్థిక సంబంధాలు :-** స్వాతంత్ర్యం తరువాత అమెరికా మన దేశానికి ఆర్థిక, ఆహారధాన్యాల సరఫరాలో గణనీయమైన సహకారాన్ని అందించింది. అప్పట్లో పారిశ్రామిక, సేవా, సాంకేతిక రంగాలలో బాగా వెనుకబడిన భారత్ తన అవసరాలకు ఇతర దేశాలపై ఆధారపడవలసివచ్చింది.

1. భారతదేశానికి అమెరికా అనేక రూపాల్లో ధనసహాయం చేసింది. 1951 లో భారతదేశములో ఆహారధాన్యాల కొరత ఏర్పడినపుడు అమెరికా ఋణంగా ఇచ్చిన 190 మిలియన్ల డాలర్లతో భారతదేశం అమెరికా నుండి 2 మిలియన్ల టన్నుల గోధుమలను కొనగలిగింది.

2. 1954 లో అమెరికన్ కాంగ్రెస్ పబ్లిక్‌లా 480 (P.L.480) జారీచేసింది. దీని ప్రకారం భారత్‌కు సరిపడేంత గోధుమలను అమెరికా పంపించింది. ఈ (P.L.480) చట్ట ప్రకారం భారత్ అమెరికా నుండి 1970 వరకు ఆహారధాన్యాలను పొందింది.
3. క్షామ పరిస్థితులనెదుర్కొనడానికి అమెరికా ఎన్నోసార్లు భారతదేశానికి సహాయం చేసింది.
4. ఫోర్డ్ ఫౌండేషన్ ద్వారాను, ఇండియా-అమెరికా సాంకేతిక సహకార కార్యక్రమాల ద్వారాను అమెరికా భారతదేశానికి ఎంతో ద్రవ్యసహాయాన్ని అందజేసింది.
5. కమ్యూనిటి డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు, పంచవర్ష ప్రణాళికలకు కూడా అమెరికా విరివిగా ద్రవ్య సహాయం చేసింది.
6. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో భారత్, అమెరికా మధ్య రాజకీయ విభేదాలున్నప్పటికి ఆర్థిక మరియు ఆహార ధాన్యాల విషయంలో అమెరికా తన సహాయాన్ని కొనసాగించింది.
7. ఇతర రంగాలయిన, వ్యవసాయరంగం, ముడిసరుకుల అభివృద్ధి, గనుల, ఖనిజాల అభివృద్ధి మరియు భారీ పరిశ్రముల నిర్మాణానికి అమెరికా భారత్‌కి ఎంతో సహాయాన్నందించింది.
8. 1970 నుంచి భారతదేశం రష్యాతో స్నేహపూర్వకంగా ఉన్నప్పటికీ అమెరికా తన సహాయాన్ని అందించింది.
9. 1962 లో వివిధ రంగాల అభివృద్ధికి సంబంధించి అమెరికా భారత్‌కు 500 మిలియన్ డాలర్లు సహాయంగా అందించింది.
10. బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో అమెరికా భారత్‌కు సహాయాన్ని నిలిపివేసినా, తిరిగి 1978 తర్వాత తన సహాయాన్ని అందివ్వడం ప్రారంభించింది.
11. 1980 లో అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (IDA) ప్రపంచ బ్యాంకు నుండి భారత్‌కు ఆర్థిక సహాయం అందించడంలో అమెరికా పరోక్షంగా సహాయపడింది.
12. ప్రపంచ బ్యాంకు నుండి అత్యధికంగా 2 మిలియన్ డాలర్లు ఆర్థిక సహాయం పొందింది.
13. 1981 లో అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి 5.8 మిలియన్ డాలర్లను ఋణంగా పొందినప్పుడు అమెరికా ఎటువంటి వ్యతిరేకతను తెలియజేయలేదు.

1990 లో ప్రచ్ఛన్నయుద్ధం ముగియడంతో, భారత్-అమెరికా సంబంధాలలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. సైనిక, ఆర్థిక రంగాలలో కొత్త ఆధ్యాయం ప్రారంభమైంది. అమెరికా తన పెట్టుబడులను భారత్‌లో పెట్టింది. వివిధ రంగాలలో నైపుణ్యం పొందిన భారతీయులకు అమెరికాలో సాంకేతిక, సేవా రంగాలలో ఉపాధి అవకాశాలు మురుగుపడినాయి.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. అణుపరిజ్ఞానానికి సంబంధించిన అంశాలలో భారత్-అమెరికా సంబంధాలను వివరించండి?**

అణుపరిజ్ఞానానికి సంబంధించిన విషయాలలో కూడా భారత్- అమెరికా సంబంధాలు క్లిష్టమైనవి. అవి:

1. 1960 దశకంలో కెనడాతో పాటు అమెరికా కూడా భారతదేశానికి అణురియాక్టర్లు, అణు విద్యుత్ కేంద్రాలు స్థాపించుకోవడానికి సహాయం చేసింది.
2. అయితే 1974, మే 18న రాజస్తాన్ ఎడారిలోని 'పోఖ్రాన్' అను చోట భారతదేశం జరిపిన అనుపాటవ పరీక్షను అమెరికా విమర్శించింది. అదే విధంగా 'అణ్వస్త్ర విస్తరణ నివారణ సంధిపై (NPT) సంతకం చేయడానికి మనదేశం నిరాకరించడంతో అమెరికాతో భారత్ సంబంధాలు బెడిసికొట్టాయి.

3. మనదేశంలోని తారాపూర్ అణురియాక్టర్‌కు 'యురేనియమ్‌ను' సరఫరా చేయడానికి అమెరికా నిరాకరిస్తోంది.

4. 1968లో అమెరికన్ కాంగ్రెస్ అణ్వస్త్ర విస్తరణ నివారణ సంధిని (NPT) అమోదించింది. ఈ చట్టప్రకారం, అంతర్జాతీయ అణుఇంధన సంస్థ (IAEA) ద్వారా పర్యవేక్షణకు అంగీకరించిన దేశాలకు మాత్రమే యురేనియం ఎగుమతులు జరగాలని నిర్దేశించబడింది. అణ్వస్త్ర విస్తరణను నివారించడం అనేది అమెరికా విదేశాంగ విధాన ప్రధాన లక్షణం. అణుపరిజ్ఞానం విషయంలో పరస్పర విరుద్ధమైన ధోరణులు కలిగియున్న కారణంగా భారత్-అమెరికా సంబంధాలు సమస్యలనెదుర్కొన్నాయి.

5. 1990 లలో భారతదేశం సమగ్ర అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధ ఒప్పందంపై సంతకాలు చేస్తుందని అమెరికా ఆశించింది. కాని ఆ పని జరగలేదు. పైగా 1998 లో పోఖ్రాన్‌లో భారత్ మళ్ళీ అణుపాటవ పరీక్షలు నిర్వహించింది. ఫలితంగా అమెరికా మనదేశంపై శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, సైనిక అంశాలతో కూడిన ఆంక్షలను విధించింది.

6. 1998-2000 మధ్యకాలంలో, విదేశాంగ మంత్రుల స్థాయిలో జస్వంత్‌సింగ్, స్ట్రోబ్ టాల్ బట్‌ల మధ్య అనేక దఫాలుగా చర్చలు జరిగాయి. 1960 తరువాత రెండు దేశాల మధ్య ఇంత విస్తృతస్థాయిలో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించడమన్నది ఇప్పుడే జరిగింది.

7. 1999 నాటికి అమెరికన్ కాంగ్రెస్ భారత్‌పై విధించిన అనేక ఆంక్షలను సడలిస్తూ వచ్చింది. ప్రస్తుత కాలంలో అమెరికాలోని వివిధ వర్గాలు భారత్‌ను ఒక భాధ్యత గల అణ్వస్త్ర రాజ్యముగా గుర్తిస్తున్నాయి. 1990 దశకం నుంచి భారత ఆర్థిక వ్యవస్థ సరళీకరించబడింది. దేశంలోని యువత, ముఖ్యంగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన ఐ.టి. రంగ నిపుణులు భారత్-అమెరికా సంబంధాలు మరింత మెరుగుపడాలని భావిస్తున్నారు. అమెరికాలో స్థిరపడిన భారతీయులు రెండూ దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడటానికి, మరియు అమెరికన్లు భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి సహాయపడ్డారు.

**2. ఉగ్రవాదం అంశంలో భారత్-అమెరికా సంబంధాలను విశ్లేషించండి?**

భారత్-అమెరికా సంబంధాల్లో ఉగ్రవాదం-నిర్మూలన కూడా ప్రధానమైన అంశము. ఉగ్రవాదము నిర్మూలనకు చర్యలు తీసుకోవలసినదని భారత్ ఎన్నోసార్లు విజ్ఞప్తిచేసినది. ఉగ్రవాదం ప్రధానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రధానమైన సమస్యగా పరిణమించింది.

1. అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తోందని, ఉగ్రవాద నిర్మూలనకు చర్యలు తీసుకోవాల్సిందని భారత్ ఎన్నో సందర్భాలలో U.N.O. ను, ఆమెరికాను కోరింది. కాని అవి భారత్ మాటలను పట్టించుకోలేదు.

2. 2001 సెప్టెంబర్ 11వ, తేదీన అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్న 'ప్రపంచవాణిజ్య సంస్థ' (W.T.O.) పై దాడి జరగటంతో అమెరికా ఉగ్రవాద నిర్మూలనకు పూనుకొన్నది. ఈ సందర్భంలో ఉగ్రవాద నిర్మూలనకు అమెరికా తీసుకోబోయే ఏ చర్యలకైనా తన సహకారాన్ని అందిస్తానని భారతదేశం పేర్కొన్నది.

3. ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్లకు అక్కడి ప్రభుత్వం స్థావరం కల్పించింది. ఫలితంగా తాలిబన్ల నిర్మూలనకై అమెరికా పాకిస్తాన్ సహాయంతో అఫ్ఘనిస్తాపై దాడిచేసింది. ఈ సందర్భంగా ఉగ్రవాద సంస్థల దృష్టిలో భారత్ కూడా ఉగ్రవాదానికి ప్రధానమైన వ్యతిరేకదేశముగా ఉన్నదని అమెరికా గుర్తించింది.

4. 2001 అక్టోబర్-డిశంబర్ నెలలలో కాశ్మీరు అసెంబ్లీపైన, భారత్ పార్లమెంటుపైన మరియు సెప్టెంబర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని అమెరికా ఖండించింది.

5. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా-పాకిస్తాన్‌ల మధ్య ఉన్న సంబంధాలను పున:సమీక్షించి, అంతర్జాతీయ ఉగ్రవాద నిర్మూలనలో అమెరికాకు తన సహాయాన్ని అందిస్తానని పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ పర్వేజ్ ముషారఫ్

ప్రకటించడంతో అమెరికాతో పాక్ సంబంధాలు బలపడే ప్రయత్నం జరిగింది. ఈ చర్య భారత్‌కు ఇబ్బంది కలిగించేది.

6. ప్రపంచంపై ఉగ్రవాదులు పట్టుసాదిస్తే పరిస్థితి చేయిదాటిపోవచ్చని అమెరికా ఆందోళన చెందింది. భారతదేశం చేస్తున్నటువంటి సూచనలను తాము నిశితంగా గమనిస్తున్నామని, అవసరమైన తక్షణచర్యలు చేపడతామని ప్రకటిస్తూ, పాకిస్తాన్‌లో ఉన్న రెండూ ఉగ్రవాద సంస్థలను బహిష్కరణకు పిలుపునిచ్చింది.
7. భారతదేశంలో ఉగ్రవాద సంస్థలకి పాకిస్తాన్ ప్రభుత్వంతో సంబంధం ఉన్నదని, పాక్ ప్రభుత్వమే ఉగ్రవాదులకు తర్ఫీదు ఇస్తున్నను, అమెరికా తన స్వప్రయోజనాల దృష్ట్యా ఉగ్రవాద రాజ్యమని ప్రకటించలేదు. అయితే తరచుగా మాత్రం పాక్‌ని ఉగ్రవాదాన్ని ప్రోత్సహించవద్దని అమెరికా హెచ్చరిస్తుంది.

**3. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో భారత్–సోవియట్ యూనియన్ సంబంధాలలో సాధించిన విజయాలను తెలియజేయండి?**

భారతదేశానికి స్వతంత్ర్యం లభించిన తరువాత రష్యాతో దౌత్యసంబంధాలను ఏర్పాటుచేసుకొనుటకు ఇండియా ఎంతో కృషిచేసింది. రష్యాతో మైత్రికి నెహ్రూ ఎంతో ప్రాధాన్యతనిచ్చాడు. 1955 జూన్‌లో భారత ప్రధాని నెహ్రూ రష్యా సందర్శించాడు. 1955 నవంబర్–డిశంబర్‌లలో రష్యా అధినేతలు బుల్గానిన్, కృశ్చేవ్‌లు భారత్‌ను పర్యటించడంతో, రష్యాతో భారత్ సంబంధాలు మెరుగుపడినవి.

**4. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో భారత్–రష్యా సంబంధాలలో భారత్ సాధించిన విజయాలు:–**

1. కాశ్మీరు సమస్యకు సంబంధించి భద్రతా మండలిలో ఎప్పుడు ఓటింగ్ జరిగినా, భారత్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు ప్రతిపాదించినా సోవియట్ యూనియన్ తన వీటో అధికారాన్ని వినియోగించి, మనకు మద్దతు తెలిపేది. (గోవా, కాశ్మీరు, బంగ్లాదేశ్ సమస్యలపై)
2. భారత్‌లో అనేక భారీ పరిశ్రమల స్థాపనకు సోవియట్ యూనియన్ ఆర్థిక సహాయం చేసింది. స్టీలు, బొగ్గు, యంత్రపరికరాల ఉత్పత్తులకు సంబంధించిన అనేక (బిలాయ్, బోకోరా, ఉక్కు కర్మాగారాలు మొదలగునవి) ప్రభుత్వ రంగ పరిశ్రమలకు సోవియట్ మద్దతు పుష్కలంగా లభించింది. (అందుకు కారణం 1955లో జరిగిన ద్వైపాక్షిక ఒప్పందమే)
3. ఇతర రాజ్యాలు భారత్‌కు ఇచ్చే ఋణాలపై 6% వడ్డీ ఉండే సోవియట్ మాత్రం 1022 కోట్ల రూపాయలను 2.5% వడ్డీతో ఋణాలను మంజూరుచేసింది.
4. 1953 లో భారత్–సోవియట్ ఒప్పందం ప్రకారం భారత్ చేసుకొనే దిగుమతులు రూపాయలలో కొనుగోలు చేయవచ్చు.
5. 1962 లో భారత్–చైనాల మధ్య జరిగిన యుద్ధానికి ముందు సోవియట్ యూనియన్ మన వైమానిక దళాలకు మిగ్ విమానాలను ఎగుమతి చేసింది. స్వాతంత్ర్యం తరువాత దేశంలోని యుద్ధ విమానాలలో అధికశాతం సోవియట్ యూనియన్ నుంచి కొనుగోలు చేసినవి.
6. 1965 లో భారత్–పాకిస్తాన్ యుద్ధం తరువాత జరిగిన శాంతి సమావేశం సోవియట్ ఆధ్వర్యంలో 'తాష్కెంట్ నగరంలో' జరిగింది.
7. 1971 లో ఆగస్టులో భారత్–సోవియట్‌ల మధ్య చారిత్రాత్మక ద్వైపాక్షిక స్థాయి జరిగింది. శాంతి, స్నేహం, సహకారం ఇందులో ప్రధానాంశాలు. ముఖ్యంగా విపత్కర సమయంలో రెండూ రాజ్యాలు పరస్పర సహకారాన్ని అందజేస్తామని అంగీకరించబడింది.
8. 1973 వ సంవత్సరములో, నవంబర్ 29న ఢిల్లీలో భారత్–సోవియట్‌ల మధ్య పరస్పర సహకారానికి సంబంధించి ప్రకటన జరిగింది. దీని ప్రకారం చమురు, సహజ వాయువులు నెలకొని ఉన్న ప్రదేశాలను

కనుగొనడం, వాటి ఉత్పత్తిని పెంపొందించుటలో సోవియట్ భారతదేశానికి సాంకేతిక సహాయాన్ని అందించింది.

9. 1988లో గోర్బచేవ్ భారత అభివృద్ధి ప్రాజెక్టుల కోసం పెద్ద మొత్తంలో సోవియట్ యూనియన్ సహాయం చేస్తుందని తెలిపాడు.

**5. ప్రచ్ఛన్న యుద్ధానంతరం భారత్-రష్యా సంబంధాలను విశ్లేషించండి?**

1991 డిశంబర్‌లో సోవియట్ విచ్ఛిన్నం కావడంతో రష్యా దాని వారసత్వ రాజ్యంగా ఏర్పడింది. బోరిస్ ఎల్సిన్ రష్యాకు మొదటి అధ్యక్షుడు. ఇతడు కూడా భారత్‌తో సంబంధాల పునరుద్ధరణకు ఎంతో కృషిచేశాడు.

**ప్రచ్ఛన్న యుద్ధానంతరం భారత్-రష్యా సంబంధాలు :-**

1. 1993 లో ఎల్సిన్ భారత్ పర్యటించినప్పుడు, గతంలో కుదుర్చుకున్న ఒప్పందాన్ని మార్చి, కొత్తగా స్నేహ సహకారాలకు సంబంధించిన మరొక ఒప్పందం కుదుర్చుకోబడింది. దాని ప్రకారం విపత్తుకాలంలో పరస్పర సహకారాన్ని అందిపుచ్చుకోవాలనే నియమం తొలగించబడింది. ఋణసౌకర్యాల మీద రూపాయి-రూబుల్ మార్పిడి రేట్లమీద అంగీకారాలు కుదిరాయి. సైనిక అంశాలలో ఒప్పందం కుదుర్చుకోబడింది. క్రయోజనిక్ రాకెట్ పరిజ్ఞానాన్ని మనకు ఇవ్వడానికి రష్యా అంగీకరించింది.
2. ఎల్సిన్ తరువాత వ్లాదిమిర్ పుతిన్ రష్యా అధ్యక్షుడైనాడు. రెండు రాజ్యాల మధ్య కీలక భాగస్వామ్య ఒప్పందం ఇతని కాలంలోనే కుదిరింది.
3. 2001 నవంబర్‌లో ప్రధాని వాజ్‌పేయి రష్యా పర్యటన సందర్భంగా ఉగ్రవాదంపై రెండు రాజ్యాలు అంతర్జాతీయ స్థాయి ప్రకటనను వెలువరించాయి. ఉగ్రవాదంపై పశ్చిమ రాజ్యాల ద్వంద్వ వైఖరిని కూడా విమర్శించాయి.
4. కాశ్మీరు సమస్యకు, సీమాంతర ఉగ్రవాదానికి సంబంధించిన విషయాలలో భారత్‌కు – రష్యా మద్ధతు ఎంతైనా అవసరం ఉంది. దక్షిణాసియా, మధ్య ఆసియా ప్రాంతాలలో మతపరమైన, అతివాదానికి, ఉగ్రవాదానికి పాకిస్తాన్ కారణమౌతుందని విశ్వసించే రాజ్యాలలో రష్యా ఒకటి.
5. 2003 లో వాజ్‌పేయి మాస్కో పర్యటన సందర్భంగా 'కాశ్మీరు' పై ఒక సంయుక్త ప్రకటన చేయబడింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వాస్తవాధీన రేఖను తరచుగా పాకిస్తాన్ ఉల్లంఘించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. ఆక్రమిత కాశ్మీరులోని ఉగ్రవాద శిఖరాలను మూసివేయాలని కూడా ప్రకటన కోరింది.
6. భారతదేశానికి భద్రతామండలిలో శాశ్విత సభ్యత్వం ఇవ్వాలని సమర్ధించే రాజ్యాలలో రష్యా ముందున్నది.
7. ప్రచ్ఛన్న యుద్ధం తరువాత కూడా రష్యా మిగ్ విమానాలు T-72 యుద్ధ టాంకులు, హెలికాప్టర్లు, జలాంతర్గాములు, అణ్వస్త్ర పరిజ్ఞానం గల జలాంతర్గాములు మొదలగు అత్యాధునిక యుద్ధ పరికరాలను భారత్‌కు ఎగుమతి చేస్తూనే ఉన్నది.
8. 2004 లో రెండు రాజ్యాలు "ఎడ్మిరల్ గోర్షకోవ్' యుద్ధనౌకను కొనుగోలు చేయడానికే అంగీకరించాయి. మిగ్-27, సుకోయ్ 30 MK యుద్ధ విమానాలు, T-72 శకటాలు మొదలైన సామాగ్రిని సంయుక్తంగా ఉత్పత్తి చేసేందుకు రెండు రాజ్యాలు అంగీకరించాయి. అదే విధంగా శబ్దవేగాన్ని మించి ప్రయాణించే సూపర్ సానిక్ బ్రహ్మాస్ క్షిపణులు రెండు రాజ్యాలు ఉమ్మడిగా ఉత్పత్తి చేస్తున్నాయి.

రెండు రాజ్యాల మధ్య చాలా దశాబ్దాలుగా సత్‌సంబంధాలు ఉన్నాయి. ఆర్థిక, రక్షణ అంశాలలో రెండింటి ఆసక్తి ఒక్కటే. అయితే ద్వైపాక్షిక వాణిజ్యం తక్కువ స్థాయిలో ఉంది. ఇంధన భద్రతకై రెండు రాజ్యాలు విశేషంగా సహకరించుకుంటున్నాయి. రష్యాలో చమురు, సహజ వాయునిల్వలు, ధర్మల్ విద్యుత్, జల విద్యుత్ అణు విద్యుత్ రంగాలలో రష్యాకున్న సాంకేతిక నైపుణ్యం భారత్‌కు ఎంతో అవసరం. NPT పై సంతకం చేయకుండా అణువిద్యుత్ పరిజ్ఞానంలో భారత్ సహకరించాలని కోరే దేశాలలో రష్యా ముఖ్యమైనది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. ప్రచ్ఛన్న యుద్ధమును వివరింపుము?**

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో అమెరికా, రష్యాలు కుదుర్చుకొన్న స్నేహ, సహకార సంధులను ఉల్లంఘించి, ఫ్రాన్స్-పశ్చిమ సంఘర్షణలో ప్రతి శిబిరం తమ కూటమి బలపడేటట్లు, ఇతర కూటమి బలహీనపడేటట్లు ప్రచ్ఛన్న యుద్ధానికి దిగకుండా అవలంబించే విధానాల వల్ల వచ్చే ఉద్రిక్త పరిస్థితిని ప్రచ్ఛన్నయుద్ధం అంటారు. ప్రచ్ఛన్న యుద్ధం అనే పదాన్ని మొదట ఉపయోగించిన వ్యక్తి బెర్నార్డ్ బారుచ్.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము.**

1. భారత్-అమెరికాల మధ్య ఒప్పందాలు ఎప్పటి నుండి ప్రారంభమైనాయి .......................... (1941)
2. ఆసియాలో అమెరికా స్థాపించిన సైనిక ఒప్పందం ............................ (SEATO)
3. 1977 లో భారత్‌లో పర్యటించిన అమెరికా అధ్యక్షుడు (జిమ్మీకార్టర్)

**2. సరియైన సమాధానానికి ' ✓ ' మార్క్‌ను పెట్టండి.**

1. 1962 లో అమెరికా ఆయుధాలు భారత్‌కు ఏ విధమైన షరతులు లేకుండా లభ్యమైనాయి. (తప్పు, ఒప్పు)
2. బంగ్లాదేశ్ (1971) యుద్ధంలో భారత అమెరికా సంబంధాలు దెబ్బతిన్నాయి. (తప్పు, ఒప్పు)
3. క్లింటన్ ప్రభుత్వం అధికారంలో ఉండగా భారత అమెరికా సంబంధాలు మెరుగైనాయి. (తప్పు, ఒప్పు)
4. అణ్వస్త్రాల విస్తరణను అమెరికా వ్యతిరేకిస్తుంది. (తప్పు, ఒప్పు)
5. 1998 లో భారత్ చేసిన అణుపాటవ పరీక్షలను అమెరికా వ్యతిరేకించింది. (తప్పు, ఒప్పు)

**3. ఖాళీలను పూరించుము.**

1. అమెరికా చట్ట సభలు ................................... చట్టం ద్వారా భారత్‌కు గోధుమ ఎగుమతులను అనుమతించాయి. (P.L.480)
2. అణ్వస్త్ర విస్తరణ నివారణ సంధి ................................... సంవత్సరంలో ఆమోదించబడింది. (1968)

**4. ఖాళీలను పూరించుము..**

1. ఏ సంవత్సరంలో ప్రప్రథమంగా సోవియట్ నాయకులు భారత్‌లో పర్యటించారు....................... (1955)
2. ఏ సంవత్సరంలో భారత్ సోవియట్‌ల మధ్య శాంతి స్నేహం మరియు సహకార ఒప్పందం కుదిరింది ........................... (1971)
3. సోవియట్ విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పులు ఎవరికాలంలో జరిగాయి. (గోర్బచేవ్)
4. మొదటిసారిగా భారత్-సోవియట్ వాణిజ్య ద్వైపాక్షిక ఒప్పందం కుదిరింది. (1953)
5. భారత్-పాకిస్తాన్‌ల మధ్య సోవియట్ యూనియన్ సహకారంలో జరిగిన ఒప్పందం. (తాష్కెంట్)

# 28

# భారతదేశము - సరిహద్దు రాజ్యాలు చైనా, పాకిస్తాన్ మరియు శ్రీలంక

ప్రపంచంలో శాంతిని, సహకారాన్ని పెంపొందించడానికి భారతదేశం నిరంతరం ప్రయత్నిస్తోంది. పొరుగు రాజ్యాలతో ప్రత్యేకించి పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, భూటాన్, మాయన్మార్, చైనా, మాల్దీవులతో భారతదేశం స్నేహ సంబంధాలకై కృషి చేస్తోంది. చారిత్రక, సాంస్కృతిక అంశాల ప్రాతిపదికగా ఈ సంబంధాలు పెంపొందుతాయి.

**లక్ష్యాలు (Objectives):**

- భారత - చైనా ద్వైపాక్షిక సంబంధాలలో ఉద్రిక్తతలకు దారితీసిన అంశాలు.
- చైనాతో గల సరిహద్దు వివాదానికి పరిష్కార దిశగా ప్రారంభించిన ప్రోత్సాహక ప్రక్రియలు.
- కాశ్మీరు సమస్య నేపథ్యంలో భారత్ - పాకిస్తాన్ ద్వైపాక్షిక సంబంధాలను, చారిత్రక దృక్పథంతో అధ్యయనం చేయడం.
- అణ్వస్త్ర పరిజ్ఞానం విషయంలో భారత్ - పాకిస్తాన్‌ల మధ్య పోటీ
- భారత్, శ్రీలంక సంబంధాలను, చారిత్రక, సాంస్కృతిక, జాతుల ఆధారంగా అధ్యయనం
- భారత్ - శ్రీలంక సంబంధాలపై తమిళుల వేర్పాటువాద ఉద్యమం ప్రభావము.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. 1990 నుంచి భారత్-చైనాల మధ్య సంబంధాలు మెరుగవుతున్న ప్రక్రియలను తెలియజేయండి?**

భారత్-చైనా దేశాలు ఆసియా ఖండంలో అతిపెద్ద రాజ్యాలు. అత్యధిక జనాభా గల ఈ రెండు రాజ్యాలు ప్రాచీన నాగరికతలు కూడా కలిగిఉన్నాయి. అనేక చారిత్రక ఆధారాలను బట్టి క్రీ.పూ. 2వ శతాబ్దం నుంచి ఈ రెండు రాజ్యాల మధ్య సాంస్కృతిక సంబంధాలున్నాయని తెలుస్తుంది.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దౌత్య సంబంధాలను ఏర్పరచుకొన్న మొదటి దేశం చైనాయే. అదే విధంగా 1949 లో చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన తరువాత దానిని గుర్తించిన మొదటి కమ్యూనిస్టేతర రాజ్యం భారతదేశం. అట్లాగే ఐక్యరాజ్యసమితిలో చైనా సభ్యత్వం కోసం కృషిచేసిన రాజ్యాలలో భారతదేశం పాత్ర ప్రధానమైనది. రెండవ ప్రపంచ యుద్ధానంతరము జపాన్‌తో జరిగిన శాంతి ఒప్పందాలలో చైనా కూడా భాగస్వామి కావాలని భారత్ పట్టుబట్టింది.

అయితే 1962 లో అక్టోబర్, నవంబర్‌లలో రెండూ దేశాల మధ్య జరిగిన యుద్ధకారణంగా, భారత్-చైనాల మధ్య

సంబంధాలలో మూడు దశాబ్దాలపాటు స్థబ్దత ఏర్పడింది. తిరిగి 1990 తరువాత రెండూ దేశాల మధ్య సంబంధాలు పునరుద్ధరించబడ్డాయి.

**1990 నుంచి భారత్-చైనాల మధ్య సంబంధాలు :-** 1976 నాటికి ఉభయదేశాలు తిరిగి దౌత్యసంబంధాలను ఏర్పరచుకున్నాయి. 1977 లో భారత్‌లో జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాటి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అటల్‌బిహారి వాజ్‌పేయి చైనా పర్యటించి, ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడేందుకు కృషిచేశాడు.

1. 1988లో నాటి భారత ప్రధాని రాజీవ్‌గాంధీ 5 రోజుల అధికార పర్యటనకై చైనాకి ప్రయాణించడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగైనాయి. సరిహద్దు వివాదాన్ని సంభాషణల ద్వారా పరిష్కరించుకొనేందుకు ఇరుదేశాల నాయకులు భావించారు. అనేక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలు చర్చలు, సంప్రదింపులు చేశాయి.
2. 2003 లో భారత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి చైనాలో పర్యటించడం జరిగింది. సరిహద్దు వివాదాన్ని పక్కనబెట్టి, ఇతర రంగాలలో స్నేహ సంబంధాలకై ప్రయత్నాలు కొనసాగాలని ఇరుదేశాలు అంగీకరించాయి.
3. 1993 లో ప్రధాని పి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం రెండు రాజ్యాలు సరిహద్దులలో శాంతి, సంయమనం పాటించేందుకు వాస్తవాధీన రేఖను గౌరవించాలని అంగీకరించాయి.
4. 21వ శతాబ్ద ఆరంభం నుంచి భారత్ పట్ల చైనా ప్రవర్తనలో అనేక స్నేహపూర్వక మార్పులు కనిపించాయి.
5. 1975 తరువాత ప్రారంభమైన సరళీకృత ఆర్థిక విధానం వలన చైనాలో వస్తువుల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. దాంతో ఎగుమతులకు మార్కెట్లను వెతకవలసిన అవసరం చైనాకు ఏర్పడింది.
6. 1996 లో చైనా అధ్యక్షుడు జియాంగ్‌జెమిన్ భారతదేశ పర్యటన మార్కెట్టు ఏర్పాటుకు దారితీసింది. అంతేగాక ఆ పర్యటనలో నాగాలాండ్, మిజోరాంలోని పోరాట వర్గాలకు తన మద్ధతును ఉపసంహరిస్తున్నట్లు చైనా ప్రకటించింది. సిక్కిం విలీనం విషయంలో కూడా చైనా మౌనం వహించింది.
7. అదే విధంగా భారత్-పాక్‌లకు సంబంధించిన కాశ్మీరు వివాదం పట్ల తటస్థ వైఖరిని అవలంభించింది.
8. 1998 లో పోఖ్రాన్‌లో భారత్ జరిపిన అణుపాటవ పరీక్షల పట్ల చైనా అసంతృప్తిని ప్రదర్శించింది. ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థల సదస్సులలో చైనా మన దేశానికి వ్యతిరేకంగా తీర్మాలనాలను ప్రవేశపెట్టింది. అయితే 1999లో భారత్-పాక్‌ల మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో చైనా తటస్థ వైఖరిని అవలంభించింది.
9. 2003 లో ప్రధాని వాజ్‌పేయి చైనా పర్యటనతో ఇరుదేశాల మధ్య కుదిరిన ఒప్పందం ఫలితంగా చైనా 'నాథులా మార్గం' గుండా భారతదేశం వర్తకానికి అంగీకరించింది. దీని అర్థం సిక్కింను భారత్‌లో విలీనాన్ని అంగీకరించినట్లే. సరిహద్దు వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించాలని ఇరుదేశాలు సంయుక్త ప్రకటన ద్వారా అంగీకరించాయి.
10. చైనా వైస్ మినిస్టర్‌ను భారత్‌లో భద్రతామండలి సలహాదారుడును ఇందు నిమిత్తమై నియమించడం జరిగింది. అదే విధంగా వివిధ రకాల ప్రోత్సాహకర చర్యల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 10 బిలియన్ డాలర్లకు చేరింది.

**2. భారత్-పాకిస్తాన్‌ల మధ్య గల అన్ని సమస్యలకు మూలం కాశ్మీరు వివాదమేనా? మీ అభిప్రాయం ఏమిటి?**

భారత్-పాకిస్తాన్‌ల మధ్య ప్రపంచంలోని ఏ ఇతర రాజ్యాలకు లేనన్ని సామీప్యతలు, సారూప్యతలు ఉన్నాయి. కాని

ఈ రెండూ రాజ్యాల మధ్య స్వాతంత్ర్యం పొందిన (1947 ఆగస్టు 15) నాటి నుంచి అనేకసార్లు యుద్ధాలు, విభేదాలు సంభవించాయి. చివరిసారిగా 1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో రెండు రాజ్యాలు అణ్వస్త్రాలను ఉపయోగించే స్థాయికి చేరుకున్నాయి. దక్షిణాసియాలో భారతదేశం ఆదిపత్యం పెరగకూడదని, కాశ్మీరు పూర్తిగా తనలో విలీనం కావాలనే భావం పాకిస్తాన్‌కు ఏర్పడింది. అయితే కాశ్మీరు సంస్థానం భారతదేశంలో న్యాయబద్ధంగా విలీనమైనదని, అది భారత్‌లో అంతర్భాగమని భావించింది.

అయితే ఇరురాజ్యాల మధ్య తలెత్తిన అన్ని సమస్యలకు మూలం కాశ్మీరే.

**కాశ్మీరు సమస్య :-** దేశవిభజన నాటికున్న అనేక స్వదేశీ సంస్థానాలలో 'జమ్మూకాశ్మీరు' ఒకటి. అయితే అక్కడ ముస్లిం జనాభా అధికసంఖ్యలో ఉన్నందున, కాశ్మీరు తనలో విలీనం కావాలని పాకిస్తాన్ ఆశించింది. అందుకు నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నాయకులు పాకిస్తాన్ వైఖరిని వ్యతిరేకించారు. 1947 అక్టోబర్‌లో కాశ్మీరు ఆక్రమణకై తన సైన్యాలను పంపించింది. కాశ్మీరును ఎందులో (భారత్-పాక్‌లలో) విలీనం చేయాలనే మీమాంసలో పడిన రాజాహరిసింగ్, షేక్ అబ్దుల్లా సూచనపై జమ్మూకాశ్మీరును భారత్‌లో విలీనం చేశాడు. ఈ చర్య పాకిస్తాన్‌కు అసంతృప్తిని కల్గించింది. అయితే నెహ్రూ పాకిస్తాన్ సైన్యం ఆక్రమిత కాశ్మీరు నుంచి వైదొలగితే కాశ్మీరులో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ప్రకటించాడు.

పాకిస్తాన్‌తో 'భారత్' యుద్ధం ఆమోదించకుండా కాశ్మీరు అంశాన్ని ఐక్యరాజ్యసమితికి అప్పగించింది. కాశ్మీరు ఉత్తరభాగాలు పాకిస్తాన్ ఆధీనంలో ఉండగా, లోయప్రాంతము, శ్రీనగర్ పట్టణం భారతదేశంలో మిగిలిపోయాయి. కాశ్మీరులో పాకిస్తాన్ హింసాత్మక సంఘటనలు, అల్లర్లను ఎక్కువగా సృష్టించడంలో 1948 లో భారత్ ఐక్యరాజ్యసమితి జోక్యాన్ని కోరింది. ఫలితంగా 1949 జనవరి 1వ తేదీ నాటికి యుద్ధ విరమణ జరిగింది. భద్రతామండలి తీర్మానం ప్రకారం వివాద పరిష్కారానికి 1) పాకిస్తాన్ సైన్యాలు ఆక్రమిత కాశ్మీరు నుంచి వైదొలగాలి. 2) పాకిస్తాన్ సైనికచర్యకు ప్రతిచర్యగా వెళ్ళిన భారతసైన్యాలు తరువాత వైదొలగాలి. 3) కాశ్మీరులో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి. సూచనలు చేయబడినవి.

అయితే ఐక్యరాజ్యసమితి తీర్మానం కాని, ఇతర ప్రతిపాదనలు గాని అమలులోకి రాలేదు. కాశ్మీరులోని పరిస్థితి యధాతథంగానే కొనసాగుతుంది. అవి:

1. 1954 కాశ్మీరు అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కాశ్మీరు ప్రజలు భారతదేశానికి అనుకూలంగా తమ అభిప్రాయాలను వెల్లడించారని భారత్ ప్రకటించింది. అందుకు పాకిస్తాన్ సుముఖంగా లేదు.
2. 1962లో భారత్ - చైనా యుద్ధంలో భారతదేశం కొంత భూభాగాన్ని కొల్పోయింది. దానిని ఆసరాగా తీసికొని, కాశ్మీరును ఆక్రమించుకోవచ్చుననే ఉద్దేశంతో 1965లో పాకిస్తాన్ భారత్‌పై యుద్ధం చేసింది. కాని పాకిస్తాన్ ప్రయత్నం విఫలమైంది.
3. 1971 లో తూర్పు పాకిస్తాన్, పశ్చిమ పాకిస్తాన్ నుండి విడిపోయి స్వాతంత్ర్యాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నపుడు, భారతదేశం తూర్పుపాకిస్తాన్‌కి మద్ధతునిచ్చి, బంగ్లాదేశ్ అవతరణకు ఎంతో దోహదపడింది. భారత్-పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధాన్ని బంగ్లాదేశ్ యుద్ధంగా ప్రస్తావించారు. ఫలితంగా పాకిస్తాన్ తన భూభాగాన్ని కోల్పోయింది.
4. యుద్ధానంతరము రెండు రాజ్యాల మధ్య 1972 లో 'సిమ్లా ఒప్పందం' కుదిరింది. దీని ప్రకారం కాశ్మీరు సమస్యతోపాటు అన్ని ద్వైపాక్షిక సమస్యలను ఇతరుల ప్రమేయం లేకుండా ఇరుదేశాలు చర్చలు, సంప్రదింపులు, ద్వారా పరిష్కరించుకోవాలనుకుంటున్నారు.
5. అయితే పాకిస్తాన్ సిమ్లా ఒప్పందాన్ని నిర్లక్ష్యం చేసి, కాశ్మీరు గురించి సమయం వచ్చినపుడల్లా అంతర్జాతీయ సదస్సుల్లో ప్రస్తావించింది.

6. 1971 యుద్ధ సమయంలో భారతదేశం ఆక్రమించిన పాకిస్తాన్ భూభాగాన్ని తిరిగి పాకిస్తాన్‌కు ఇచ్చివేసింది. 1949 నాటి వాస్తవాధీన రేఖకు బదులుగా కొత్త రేఖను తీర్మానించింది. నాటి నుండి ప్రత్యక్ష యుద్ధం ద్వారా గాక, పరోక్ష యుద్ధం ద్వారా పాకిస్తాన్ భారత్‌ను చికాకుపెడుతున్నది.

7. 1980లలో పంజాబ్‌లోని ఉగ్రవాదానికి, 1990 నుంచి జమ్మూ-కాశ్మీరులోని అతివాదానికి, ఉగ్రవాదానికి పాకిస్తాన్ నిరంతరం మద్ధతునిచ్చింది. అదే విధంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగంలోని శిబిరాలలో ఉగ్రవాదులకు పాకిస్తాన్ తర్ఫీదునిచ్చి, భారత్‌లో అలజడులను సృష్టిస్తుందనే వాస్తవం అంతర్జాతీయంగా స్పష్టమైంది.

8. ఇటీవల కాలంలో 1999లో పాకిస్తాన్ వాస్తవాధీన రేఖను మళ్ళీ ఉల్లంఘించి, భారత్‌లోని కార్గిల్, డ్రాస్, బటాలిక్ సెక్టార్లలో పాకిస్తాన్ సైనిక శిబిరాలను మోహరించింది. ఈ కవ్వింపు చర్యల ద్వారా యుద్ధాన్ని విస్తరించి, అణుభీతిని కలిగించి, అమెరికా, చైనాల జోక్యంతో కాశ్మీర్ వివాదానికి తెరదించాలని పాకిస్తాన్ పన్నాగం పన్నింది. అయితే ఈ యుద్ధంలో పాకిస్తాన్ భారతదేశాన్ని ఓడించలేకపోయింది.

కాబట్టి ఇరుదేశాలకు అణుపరీక్షలు నిర్వహించుటకు గాని, ఉగ్రవాదానికి కాని, కార్గిల్ యుద్ధానికి గాని, వాణిజ్య సంబంధాలు మెరుగుపడలేకపోవుటకు గాని, మొదలగు సమస్యలకు కాశ్మీరు సమస్యే ప్రధానమైనది. కావున పరస్పర ద్వైపాక్షిక చర్చల ద్వారా ఇరుదేశాలు ఈ సమస్యను పరిష్కరించుకోవడం ఎంతైనా అవసరం.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. 1962లో భారత్-చైనాల మధ్య జరిగిన యుద్ధానికి గల కారణాలు ఏవి?**

భారత్-చైనా దేశాలు ఆసియా ఖండంలో అతిపెద్ద రాజ్యాలు. అత్యధిక జనాభా గల ఈ రెండు రాజ్యాలు ప్రాచీన నాగరికతలను కూడా కలిగిఉన్నాయి. చైనా 1949 నాటికి కమ్యూనిస్ట్ విప్లవం కారణంగా రిపబ్లిక్ ఆఫ్ చైనాగా అవతరించింది. కమ్యూనిస్ట్ చైనాను స్వతంత్ర రాజ్యంగా గుర్తించిన మొదటి కమ్యూనిస్టేతర రాజ్యం భారతదేశం. అంతేగాక ఐక్యరాజ్యసమితిలో 'చైనా సభ్యత్వం' కోసం కృషిచేసిన దేశాలలో భారతదేశం పాత్ర కీలకమైనది.

**భారత్-చైనాల మధ్య సరిహద్దు వివాదం:**

1. 1950 దశకం రెండవ భాగంలో టిబెట్టుకు సంబంధించి రెండు దేశాల సరిహద్దులు విషయంలో భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. దీంతో భారతదేశ భద్రతకు, సమగ్రతకు భంగం వాటిల్లే పరిస్థితులు ఏర్పడి, అది చివరకు 1962 లో యుద్ధానికి దారితీశాయి. సరిహద్దుల వివాదంలో చైనా మొదటగా భారతదేశంలోని నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ఏజెన్సీ లడక్‌ను (ఈశాన్య సరిహద్దు ప్రాంతం) తన దేశంలో భాగంగా మ్యాపులలో చైనా చూపించింది.

2. 1956-57 నాటికే చైనా 110 మైళ్ళ పొడవు గల రోడ్డును లడక్‌లోని అక్సాయిచిన్ ప్రాంతంలో నిర్మించింది.

3. 1959 నాటికి 5100 చ॥మైళ్ళు భారత భూభాగాన్ని చైనా తనదిగా ప్రకటించింది. మెక్‌మోహన్ రేఖను వ్యతిరేకించింది. మెక్‌మోహన్ రేఖ భూటాన్‌కి తూర్పున భారత్-చైనాల సరిహద్దు రేఖగా గుర్తించబడింది.

4. 1959 నాటికి టిబెట్ పూర్తిగా చైనా స్వాధీనంలోకి వెళ్ళింది. భారతదేశ సరిహద్దులలో చైనా సైన్యాలు మోహరించబడ్డాయి. మెక్‌మోహన్ సరిహద్దుపై రెండు రాజ్యాల మధ్య భేదాభిప్రాయాలు కొనసాగుతున్న సమయంలో 1962 అక్టోబర్‌లో చైనా లడక్ ప్రాంతాలపై దాడి చేసింది. ఈశాన్యప్రాంతం 200చ॥మైళ్ళు,

లడక్‌లో 15,000చ॥మైళ్ళు భారతభూభాగాన్ని చైనా ఆక్రమించి, ఏకపక్షంగా చైనా యుద్ధవిరమణకు ఆదేశించింది.

రెండు రాజ్యాల మధ్య శాంతియుత పరిష్కారానికై శ్రీలంక కృషిచేసినా, కొలంబో ప్రతిపాదనలను చైనా తిరస్కరించింది. అటు తరువాత భారత్-చైనా సంబంధాలలో మూడు దశాబ్దాలపాటు స్థబ్దత ఏర్పడింది. అకాలంలో చైనా పాకిస్తాన్‌తో మైత్రికి పునాది వేయడం, సన్నిహితంగా సైనిక ఒప్పందాలను ఏర్పాటుచేసుకోవడం, భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహిరంచడం వంటి చర్యలకు చైనా పాల్పడింది.

**4. శ్రీలంకలో ఏర్పాటువాదానికి గల కారణాలేమిటి? వివరించండి?**

సిలోన్‌గా ప్రసిద్ధి చెందిన శ్రీలంక హిందూ మహాసముద్రంలోని ఒక చిన్న దీవి. ఇది భారతదేశానికి దక్షిణాన 18 మైళ్ళ దూరంలో, 25,332 చ॥మై॥ విస్తీర్ణం గల చిన్న దేశం. భారత-శ్రీలంక మధ్య సాధారణంగా స్నేహపూర్వక సంబంధాలే ఉన్నాయి. కాని కొంతకాలంగా తమిళ, సింహళ జాతీయుల మధ్య వివాదాలు ఏర్పడటంతో, శ్రీలంకలో కొన్ని ఉద్రిక్తతలు తలెత్తాయి. తమిళుల కారణంగానే భారత-శ్రీలంక సంబంధాలు దెబ్బతిన్నాయి.

**తమిళ జాతీయుల సమస్య-వేర్పాటు వాదానికి గల కారణాలు :-** శ్రీలంకలో జాఫ్నా ప్రాంతంలో అధిక సంఖ్యలో తమిళులు నివసిస్తున్నారు. సింహళీయుల ఆధిపత్య ధోరణులను నిరసిస్తూ వారు 'ప్రత్యేక ఈలమ్' రాజ్యము కావాలని ఉద్యమించసాగారు. శ్రీలంకలోని తమిళులలో రెండు వర్గాలు వారు ఉన్నారు. వారిలో కొందరు శతాబ్దాలుగా వలస వెళ్ళి అక్కడ జన్మించి స్థిరపడిన మరికొందరు 19వ శతాబ్దంలో బ్రిటీష్‌వారిచే భారతదేశం నుండి శ్రీలంక తోటలలో పనిచేయడానికి పంపించబడ్డా భారతీయ తమిళులు. వీరిలో అధికసంఖ్యలో ఉన్న భారతీయ తమిళులకు పౌరసత్వం లేదు. స్వాతంత్ర్యానంతరం ఆ దేశంలోని తమిళ సంతతి సమస్య భారత్-శ్రీలంక ద్వైపాక్షిక సంబంధాలను విశేషంగా ప్రభావితం చేశాయి.

1. సింహళీయులలో మొదటి నుండి తమిళుల ఆధిపత్య ధోరణుల పట్ల భయం నెలకొని ఉంది. తమిళ, సింహళీయుల మధ్య గల విభేదాలను బ్రిటీష్ ప్రభుత్వం బాగా వాడుకొంది.
2. స్వాతంత్ర్యం నాటికి వారి ఆధిపత్యాన్ని గమనించిన సింహళీయులు అనేక శాసనాల ద్వారా తమిళుల ప్రాధాన్యతను తగ్గించేందుకు ప్రయత్నించారు. తమిళులకు పబ్లిక్ సర్వీసుల్లో ప్రాతినిధ్యం 5% తగ్గిపోయింది. (1975 నాటికి)
3. వివిధ రంగాలలో ఈ ప్రక్రియ ద్వారా నష్టపోయిన తమిళులు ప్రత్యేక రాజ్యం, తమ పౌరహక్కులకై పోరాడసాగారు. ఈ విధంగా తమిళ టైగర్లు, ఏర్పాటువాద ఈలమ్ సంస్థలు ఉద్భవించాయి.
4. 1960 లో తమిళనాడు ప్రభుత్వం చొరవతో భారతప్రభుత్వం శ్రీలంక ప్రభుత్వంతో తమిళుల హక్కులను గుర్తించే విషయంలో సానుకూల పరిస్థితుల ఏర్పాటుకై ప్రయత్నించింది. ఫలితంగా 1964లో నిర్వాసితులుగా ఉన్న లక్షలాది తమిళులకు ప్రోత్సాహంగా ఉండే ఒప్పందాన్ని రెండు రాజ్యాలు కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం 3 లక్షల మంది తమిళులకు శ్రీలంక పౌరసత్వం, 6 లక్షల మందికి భారతీయ పౌరసత్వం ఇవ్వాలని నిర్ణయించడమైనది.
5. 15 సంవత్సరాలలో భారతీయ సంతతివారు స్వదేశానికి తిరిగి రావాలని నిర్ణయించారు.
6. 1974 నాటికి మరో లక్ష మంది నిర్వాసితులకు చెరి సమానంగా భారత్, శ్రీలంక ఇచ్చి ఆదుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించారు.

7. 1968లో ఒక మైలు పొడవు, 800 గజాల వెడల్పు గలిగిన కచ్చతీవు దీవిపై ఆధిపత్యం కోసం భారతదేశం, శ్రీలంకలు పోటీపడ్డాయి. 1974 ఒప్పందం ప్రకారం ఇందిరాగాంధీ ప్రభుత్వం ఆ దీవిపై శ్రీలంక అధికారాన్ని ఆమోదించింది.

**3. శ్రీలంకలో తమిళ వేర్పాటు వాదం పరిష్కారానికి భారతదేశం చేసిన కృషి ఎట్టిది?**

తమిళ నిర్వాసితుల సమస్య కొంతమేరకు పరిష్కరించినప్పటికీ, సింహళీయుల ఆధిపత్యం తమిళుల సహనాన్ని పరీక్షించింది. 1980 నుండి వేర్పాటు ఉద్యమాలు, రెండు వర్గాల మధ్య తరచుగా ఘర్షణలు ప్రారంభమయ్యాయి. తమిళ ఈలమ్ ఉద్యమం బలపడింది. 1983, 86 సంవత్సరాలలో తమిళుల, శ్రీలంక ప్రభుత్వం వరుస దాడులు చేయడం వలన 2 లక్షల మంది తమిళులు నిర్వాసితులు కావడం జరిగింది. హింస క్రమేపి పెరిగింది. ప్రతిచర్యలో ప్రతిహింస ఎక్కువయ్యింది. తమిళ యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ (T.U.L.F.) లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలమ్ (L.T.T.E.) ఆధ్వర్యంలో తమిళులు హక్కుల సాధనకై పెద్ద ఎత్తున ఉద్యమించారు.

భారత ప్రభుత్వం మధ్యవర్తిత్వం చేయబోయింది. 1987 శ్రీలంక ప్రభుత్వం భారతదేశంలో ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం భారత శాంతిపరిరక్షక (ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్సెస్ (IPKF) దళం శ్రీలంకలో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకై ప్రయత్నించసాగాయి. 1987 ఒప్పందం ప్రకారం భారతదేశ వ్యతిరేక విదేశాంగ విధానాన్ని పాటించబోమని శ్రీలంక ప్రకటించింది. IPKF భారత్‌కు దౌత్యపరమైన కీర్తి దక్కినా నష్టం ఎక్కువగానే జరిగింది. 12 వేలకు పైగా భారతసైనికులు లంక పోరాటంలో మృతిచెందారు. రోజుకు 2 కోట్ల రూపాయలలో వ్యయం అయ్యింది. అన్నింటికి మించి తమిళ అతివాద వర్గాలు (IPKF) కు వ్యతిరేకంగా పోరాడాయి. రెండు వైపులా జరిగిన జననష్టానికి భారత్‌ను దోషిగా పరిగణించి, LTTE 1991 మే 19న, మాజీ ప్రదాని రాజీవ్‌గాంధీని హత్యచేసింది. దీనికి కారకుడు వేలు పిళ్లై ప్రభాకరన్.

1987 నుంచి శ్రీలంక ప్రభుత్వం LTTE పట్ల, ఇతర అతివాద వర్గాలపట్ల సైనికి చర్యలను ముమ్మరం చేసింది. కొన్నేళ్ళ భీకరపోరాటం తర్వాత ప్రభాకరన్‌ని హతమార్చి, జాఫ్నా ప్రాంతాన్ని శ్రీలంక ప్రభుత్వం స్వాధీనం చేసుకొంది. తరువాత క్రమేపి ఆ ప్రాంతంలోని అతివాద వర్గాలను జనజీవనంలోకి తీసుకొచ్చేందుకు శ్రీలంక ప్రభుత్వం కృషిచేసింది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. 1962 లో భారత్-చైనాల మధ్య జరిగిన యుద్ధానికి గల కారణాలు రెండింటిని వివరించండి?**

భారత్-చైనా దేశాలు ఆసియాఖండంలో అతిపెద్ద రాజ్యాలు. మొదట్లో ఈ రెండూ దేశాల మధ్య సన్నిహిత సంబంధాలుండినా, టిబెట్ సమస్య వలన రెండూ దేశాల మధ్య విభేదాలు వచ్చాయి.

1. 1950 దశకం రెండవ భాగంలో టిబెట్టుకు సంబంధించి రెండు దేశాల సరిహద్దులు విషయంలో భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. దీంతో భారతదేశ భద్రతకు, సమగ్రతకు భంగం వాటిల్లే పరిస్థితులు ఏర్పడి, అది చివరకు 1962లో యుద్ధానికి దారితీశాయి.
2. 1956-57 నాటికే చైనా 110 మైళ్ళ పొడవు గల రోడ్డును లడక్‌లోని అక్సాయిచిన్ ప్రాంతంలో నిర్మించింది.

**2. భారత్-పాకిస్తాన్‌ల మధ్య గల కాశ్మీర్ సమస్యను వివరింపుము?**

1947 ఆగస్టు 15న, బ్రిటీష్ ఇండియాకు స్వాతంత్ర్యం లభించిన కారణంగా, భారత్-పాకిస్తాన్‌లు స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పడ్డాయి. అయితే ఈ రెండు దేశాలకు ఉత్తర సరిహద్దులలో కాశ్మీరు స్వదేశీ సంస్థానంగా ఉంది. దానిని మహారాజా హరిసింగ్ పాలిస్తున్నాడు. జమ్మూ, కాశ్మీరు రాష్ట్రం అటు పాకిస్తాన్ గాని, ఇటు ఇండియాలో గాని చేరకుండా, స్వతంత్ర ప్రతిపత్తిగల రాజ్యముగా ఉండిపోయింది. పాకిస్తాన్ పాలకులు కాశ్మీరుపై కన్ను వేసి, పాక్‌చే ప్రేరితులైన ఆదిమజాతులు

కాశ్మీరుపై దండయాత్రచేసిరి. మహారాజా హరిసింగ్ సూచన ఆ మేరకు భారత ఉపప్రధాని, కాశ్మీరు ఇండియాలో విలీనం చేసినందున, పాకిస్తాన్‌కు అది అసంతృప్తి కలిగించి, ఫలితంగా పలుమార్లు రెండు దేశాల మధ్య అన్ని సమస్యలకు, యుద్ధాలకు కాశ్మీరు సమస్యే ప్రధానమైనది.

**3. శ్రీలంకలో తమిళ వేర్పాటువాదానికి గల కారణాలు ఏమిటి?**

శ్రీలంకలో జాఫ్నా ప్రాంతంలో అధికసంఖ్యలో తమిళులు నివశిస్తున్నారు. సింహళీయుల ఆధిపత్య ధోరణులను నిరసిస్తూ వారు ప్రత్యేక 'ఈలమ్' రాజ్యము కావాలని ఉద్యమించసాగారు. శ్రీలంకలోని తమిళులలో రెండువర్గాలు వారు ఉన్నారు. తమిళ ఏర్పాటువాదానికి క్రిందివి కారణాలు:

1. సింహళీయులలో మొదటి నుండి తమిళుల ఆధిపత్య ధోరణుల పట్ల భయం నెలకొనిఉంది.
2. స్వాతంత్ర్యం నాటికి వారి ఆధిపత్యాన్ని గమనించిన సింహళీయులు అనేక శాసనాల ద్వారా తమిళుల ప్రాధాన్యతను తగ్గించేందుకు ప్రయత్నించారు.
3. వివిధ రంగాలలో నష్టమయిన తమిళులు ప్రత్యేక రాజ్యం, పౌరహక్కులపై పోరాడసాగారు, మొదలైనవి.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము.**

1. చైనా............................... సంవత్సరంలో కమ్యూనిస్ట్ రాజ్యముగా ఏర్పడింది. (1949)
2. ఆఫ్రో-ఆసియా రాజ్యాల సమావేశము బాండుంగ్ ............................ సంవత్సరంలో జరిగింది. (1955)
3. ........................ రేఖ చైనా-భారత్‌ల మధ్య సరిహద్దుగా వ్యవహరించబడుతున్నది. (మెక్‌మోహన్)
4. చైనా తన ఆర్థిక వ్యవస్థను .......................... లో సరళీకరించింది. (1970ల చివరి)
5. భారతదేశంలో 1996 లో పర్యటించిన చైనా అధ్యక్షుడు ......................... (జియాంగ్‌జెమిన్)

**2. సరియైన సమాధానానికి '✓' మార్క్‌ను పెట్టండి.**

1. భారత జాతీయ కాంగ్రెస్ భారతదేశం హిందూ-ముస్లింలు అనే రెండు జాతులుగా విడిపోవడాన్ని సమర్థించింది. (తప్పు, ఒప్పు)
2. మహారాజా హరిసింగ్ భారత్, పాకిస్తాన్ రెండింటి నుంచి సైనిక సహాయం ఆశించాడు. (తప్పు, ఒప్పు)
3. పాక్ ఆక్రమిత కాశ్మీరును పాకిస్తానీలు అజాద్ కాశ్మీర్‌గా వ్యవహరిస్తారు. (తప్పు, ఒప్పు)
4. తూర్పు పాకిస్తాన్ తమని తాము 1971 లో స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకొంది. (తప్పు, ఒప్పు)
5. 1972 లో సిమ్లా ఒప్పందం భారత్ బంగ్లాదేశ్‌ల మధ్యన జరిగింది. (తప్పు, ఒప్పు)
6. కార్గిల్ యుద్ధం 1974లో భారత్ జరిపిన అణు పరీక్షల తరువాత జరిగింది. (తప్పు, ఒప్పు)

**3. ఖాళీలను పూరించుము.**

1. శ్రీలంకకు స్వాతంత్ర్యం ఎప్పుడు లభించింది. (1948, ఫిబ్రవరి 4న)
2. శ్రీలంకలోని తమిళ జాతీయులలో ఎన్ని ప్రధాన వర్గాలున్నాయి. (భారతీయ తమిళులు, సింహళ తమిళులు)
3. 1974లో ఏ దీవిపై భారత్ తన అధికారాన్ని వదిలివేసింది. (కచ్చాతీవు దీవి)
4. ఐ.పి.కె.ఎఫ్ ను భారతదేశం ఏ సంవత్సరంలో శ్రీలంకకు పంపింది. (1987)

# 29

# సమకాలీన అంతర్జాతీయ వ్యవస్థ

ప్రస్తుతం ప్రపంచంలో సుమారు 200 రాజ్యాలు ఉన్నాయి. వాటి మధ్య ఎన్నో పోలికలు ఉన్నాయి. ప్రతి స్వతంత్ర రాజ్యమూ స్వీయ సైన్యాన్ని, ప్రభుత్వాన్ని నిర్వహించుకొంటూ, విదేశీ దాడుల నుంచి తన భూభాగాన్ని సంరక్షించుకొనే ప్రయత్నం చేస్తూ ఉంటుంది. అయితే రాజ్యాల మధ్య భూపరిమాణం, జనాభా, ప్రకృతి వనరులు, ఆర్థిక పరిస్థితులు ప్రభుత్వ పద్ధతులు వంటి విషయాలలో వైవిధ్యం ఉంది. అయినప్పటికీ ఏ ఒక్క రాజ్యమూ, తమ బలాబలాలు, పరిమాణాలతో నిమిత్తం లేకుండా ఒంటరిగా ఉంటూ, వ్యవహారాలను కొనసాగించే స్థితిలో లేదు. అన్ని రాజ్యాలు ఉమ్మడి ప్రయోజనాల సాధనకై పరస్పరం ఆధారపడి ఉన్నాయి.

అంతర్జాతీయ వ్యవహారాలనేవి కేవలం రాజ్యాల మధ్య సంబంధాలకే పరిమితం కావు. రాజ్యాలలోని ప్రజల మధ్య ఇటీవల కాలంలో సంబంధాలు విస్తృతమవుతూ వచ్చాయి. దాంతో రాజ్యాల, ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడి కష్టమైన సమస్యలను కూడా సుహృద్భావ ధోరణులతో పరిష్కరించుకొనేందుకు వీలు ఏర్పడింది. సంఘర్షణ కంటే సహకారం వలన ప్రపంచంలోని రాజ్యాలు, ప్రజలు లాభిస్తారనే సత్యం స్పష్టమవుతుంది. దాంతో అంతర్జాతీయ వ్యవస్థ పనితీరును, అది ఎదుర్కొనే సమస్యలను తెలుసుకోవడం అనివార్యమవుతుంది.

**లక్ష్యాలు (Objectives):**

- ప్రచ్ఛన్నయుద్ధం ముగిశాక అంతర్జాతీయ వ్యవస్థ ఏకధృవ భావన వైపు మొగ్గు చూపినట్లు గుర్తిస్తారు;
- యుద్ధాలు, హింస, ఉగ్రవాదం వంటి పరిణామాల వలన సమకాలీన ప్రపంచంలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకుంటారు;
- ప్రపంచీకరణ అర్థం, ప్రపంచీకరణకు దోహదపడిన అంశాల గురించి వివరించగలుగుతారు;
- సమకాలీన అంతర్జాతీయ వ్యవస్థలో ధనిక, పేద దేశాల మధ్య ఆర్థిక అసమానతలు వృద్ధి చెందడాన్ని గమనిస్తారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. అంతర్జాతీయ వ్యవస్థ –అర్థం, ముఖ్య లక్షణాలను పేర్కొనండి?**

**అంతర్జాతీయ వ్యవస్థ - అర్థం :–** సాధారణంగా వ్యవస్థ అంటే నిర్ధిష్టమైన నియమ నిబంధనలు కల్గి, వానిపట్ల విధేయత, గౌరవం కల్గియుండుట. ఈ వ్యవస్థ ఏదైనా కావచ్చు. ఇది సాంఘిక, ఆర్థిక, రాజకీయ మరే ఇతర వ్యవస్థయైన కావచ్చు. 'అంతర్జాతీయ వ్యవస్థ' అనగా ప్రపంచంలోని వివిధ రాజ్యాల మధ్య నియమ నిబంధనలతో, అవగాహనతో కూడుకొనిన స్నేహసంబంధాలని అర్థం. ఇందులోకొన్ని అంశాలు ముడిపడియున్నాయి. అవి ఏమనగా ఎ) అన్ని రాజ్యాలు (దేశాలు) సమానము బి) ఒక రాజ్యం మరొక రాజ్యం యొక్క అంతరంగిక వ్యవహారాలలో జోక్యం

చేసుకోరాదు. సి) ఒక రాజ్యం మరొక రాజ్యంపై దురాక్రమణకు పాల్పడరాదు. డి) రెండు రాజ్యాల మధ్య వివాదాలను సంప్రదింపులు, దౌత్యనీతివంటి పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాలి ఇ) యుద్ధఖైదీలు, శరణార్థులు, ప్రకృతివైపరీత్యాల వంటి విషయాలలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలి.

**అంతర్జాతీయ వ్యవస్థ – ముఖ్య లక్షణాలు :–** అంతర్జాతీయ వ్యవస్థలో సమత్వం సిద్ధాంతాన్ని అందరూ అంగీకరించినా, వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నం. నేటి సమకాలీన ప్రపంచంలో పరస్పర విరుద్ధమైన వాస్తవాలు నెలకొన్నాయి. తత్ఫలితంగా అంతర్జాతీయ వ్యవస్థ స్వభావ స్వరూపం మారుతూఉంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ వ్యవస్థ లక్షణాలను విశ్లేషించాలి. ఆ అక్షణాలు ఏమనగా :

1. అంతర్జాతీయ సంస్థయైన ఐక్యరాజ్య సమితిలోనే సమత్వం లేదు. ఉదా: భద్రతామండలిలో శాశ్వత సభ్యదేశాలు, వాటికి గల వీటో అధికారం.
2. ప్రపంచ వ్యవస్థలో వివిధ రాజ్యాల మధ్య పోటీలు, వివాదాలు, సంఘర్షణలు జరుగుతున్నాయి. ఉదా: అరబ్, ఇజ్రాయిల్ సంఘర్షణ, ఇండో–పాక్ సంఘర్షణలు.
3. ఒక రాజ్యంలో అంతర్యుద్ధాలు జరుగుతున్నాయి. ఉదా: శ్రీలంకలో తమిళుల సమస్య (ఎల్.టి.టి.ఇ.) ఇరాక్‌లో సద్దాంహుస్సేన్ కుర్దులను, షియాలను హతమార్చిన వైనం. అంతర్జాతీయ జోక్యంతో సద్దాం హుస్సేన్ యొక్క సున్నీవర్గ అధికారాన్ని కోల్పోవడం.
4. ఈ మధ్యకాలంలో పశ్చిమ రాజ్యాల పోటీని తట్టుకోలేక మతఛాందసవాదంతో కూడిన ఉగ్రవాద సంస్థలు (లష్కర్–ఇ–తోయిబా, ముజాహిద్) ఉద్భవించి రాజకీయ లక్ష్యాల కంటే సామాన్యుడిని లక్ష్యంగా చేసుకొని మారణహోమం సృష్టిస్తున్నాయి.
5) ప్రపంచీకరణతో భాగంగా మైక్రోసాఫ్ట్, జనరల్ మోటార్స్, కోక్ వంటి బహుళజాతి సంస్థలు పరోక్షంగా ప్రభుత్వాలను నియంత్రిస్తున్నాయి.

**వైవిధ్యంలో క్రమబద్ధత :–** అంతర్జాతీయ వ్యవస్థలో ఎన్ని వైరుధ్యములున్నా అంతర్లీనంగా క్రమబద్ధతయుంది. ఆధునిక రవాణా సౌకర్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచీకరణ, విదేశీయుల వట్ల ఆదరణ, కరెన్సీల బదిలీలు, మున్నగు అంశాలు. అంతర్జాతీయ వ్యవస్థలో అంతర్భాగాలు. అంతర్జాతీయ వ్యవహారాలు అంతర్జాతీయ ఒప్పందాలు, సంధుల ద్వారా నియంత్రింపబడతాయి. ఇతర రాజ్యాల వివాదాలు యున్న రాజ్యాలు వాటిని పరిష్కరించు కొనేందుకు ఇతర దేశాల లేక అంతర్జాతీయ సంస్థల సాయాన్ని పొందేందుకు కృషిచేస్తున్నాయి. తుదకు తమ భద్రతకు సైతం ఇంకొక రాజ్యాంపై ఆధారపడుతున్నాయి. ఇట్లు అంతర్జాతీయ వ్యవస్థ ప్రపంచంలోని చిన్న, పెద్ద మార్పులను, మంచి వాటిని, చెడ్డవాటిని తనలో ఇముడ్చుకొని కాలానుగుణంగా మార్పు చెందుతూ కొనసాగుతుంది.

**2. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా, సోవియట్ యూనియన్లు ఏ విధంగా ఘర్షణలకు దిగాయి?**

రెండవ ప్రపంచ యుద్ధంలో మిత్రదేశాలుగా కొనసాగి విజేతలైన అమెరికా, సోవియట్ రష్యాలకు, యుద్ధానంతరం మధ్య ఐరోపాలో శాంతి, సుస్థిరతల విషయంలో భేధాభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఈ విభేదాలు రాజకీయ, సైద్ధాంతిక పరమైనవి. అమెరికా ప్రజాస్వామ్యాన్ని ప్రభోదిస్తూ, స్వేచ్ఛాయుత మార్కెట్టు ఆర్థికవ్యవస్థయే ప్రభుత్వ నిర్వహణకు నమూనాగా ఉండాలని భావించింది. దీనిని భిన్నంగా సోవియట్ రష్యా సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ, ఏకపార్టీ (కమ్యూనిస్టు పార్టీ) ఆధారిత ప్రభుత్వ విధానం ఉండాలని ఆకాంక్షించింది. ఇట్లు ప్రపంచం రెండు కూటములుగా అనగా అమెరికా కూటమి, రష్యా కూటములుగా విభక్తమగుటకు దోహదం చేసింది.

ఐరోపా రాజ్యాలు తమ భద్రతకు, స్వీయ ప్రయోజనాలకు ఏదో ఒక కూటమిలో చేరాయి. పశ్చిమ ఐరోపా రాజ్యాలైన ఇంగ్లండ్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, బెల్జియం, పశ్చిమ జర్మనీ మున్నగు దేశాలు అమెరికాతో కలిసి 1949 లో ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ (నాటో)ను స్థాపించాయి. దీనికి ప్రతిగా తూర్పు ఐరోపా రాజ్యాలైన హంగేరి, చెకోస్లోవేకియా, యుగోస్లోవియా మున్నగు రాజ్యాలు రష్యాతో కలిసి 1955 వార్సా రాజ్యకూటమిగా ఏర్పడ్డాయి. ఈ రెండు కూటములు తమపై దాడిచేస్తే ఎదుటివారిని ఎదుర్కోనడానికి సంసిద్ధమైనాయి. ఇదే తరుణంలో ఈ రెండు కూటములు ప్రత్యక్ష యుద్ధానికి దిగకుండా, తమ కూటమి బలపడేటట్లు ప్రత్యర్థి కూటమి బలహీనపడేటట్లు అవలంబించే విధానాల వలన ఏర్పడే ఉద్రిక్త పరిస్థితిని ప్రచ్ఛన్న యుద్ధంగా తొలిసారిగా అమెరికా ఆర్థికవేత్తయైన బెర్నార్డ్‌బారుచ్ అభివర్ణించాడు.

**ప్రచ్ఛన్న యుద్ధ కాలం 1949-1962 :-** ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా, రష్యాలు పశ్చిమాసియా తూర్పు ఆసియా దక్షిణాసియా, సెంట్రల్ అమెరికా, దక్షిణాఫ్రికా వ్యవహారాలలో జోక్యం చేసుకున్నాయి. వీనిలో అంతర్భాగమే క్యూబా సమస్య, బెర్లిన్ సమస్య, వియత్నాం సమస్య మున్నగునవి. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా, రష్యాలు అత్యంత ఆధునిక అణ్వాయుధాలను సమకూర్చుకున్నాయి. కాని ఈ రెండు రాజ్యాలు అణ్వాయుధ యుద్ధ ప్రమాదాన్ని గుర్తించి క్రమంగా శాంతియుత సహజీవనాన్ని కాంక్షించాయి. తత్ఫలితంగా 1968లో అమెరికా, రష్యాల మధ్య అణ్వస్త్ర నివారణ సంధి జరిగింది. 1971లో సముద్రగర్భంలో అణ్వాయుధాలు ఉంచడాన్ని నిషేదించడానికి రెండు రాజ్యాలు అంగీకరించాయి. ఏమైనా తూర్పు, పశ్చిమ రాజ్యాల కూటమిలలో చీలికలు రావడం, మూడవ ప్రపంచ దేశాలు అలీనోద్యమంలో చేరటం, రష్యా ముక్కచెక్కలవడం, చైనా ఆసియాలో శక్తివంతమైన దేశంగా మారడం, అరబ్‌దేశాలు చమురు గుత్తాధిపత్యంలో ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగటం మున్నగు కారణాల వలన ప్రచ్ఛన్నయుద్ధం ముగిసింది.

**ముగింపు :-** ప్రచ్ఛన్నయుద్ధం ముగిసినట్లు కన్పడినా అగ్రరాజ్యాలైన అమెరికాకు, రష్యా, చైనాలకు మధ్య అధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. ఉదా: ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా జోక్యాన్ని రష్యా, చైనాలు వ్యతిరేకిస్తున్నాయి.

**3. ద్విధృవ ప్రపంచ వ్యవస్థ క్రమేణా బహుళ ధృవ ప్రపంచ వ్యవస్థగా ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి?**

1970 నాటికి ప్రపంచ రాజకీయాలలో సంభవించిన పెనుమార్పులు కారణంగా ద్విధృవ బహుళ ధృవ ప్రపంచంగా రూపాంతరం చెందింది. ఆ పెనుమార్పులేమనగా

1) నాటోలోని సభ్యదేశాలు అమెరికా, ఆర్థిక, సైనిక సహాయ సహకారాలతో ఆర్థికంగా నిలదొక్కుకొని, క్రమంగా తమలో తాము పరస్పరము శాంతి పరిరక్షణ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో కలిసి పనిచేయడానికి 1954లో యూరోపియన్ యూనియన్‌గా ఏర్పడ్డాయి. ఈ యూనియన్‌లో 50 కోట్ల జనాభాకు ప్రాతినిధ్యం వహించే 27 దేశాలుండుట గమనార్హం. ఈ యూనియన్‌కు మండలి కమీషన్, పార్లమెంట్, న్యాయస్థానం వంటి యంత్రాంగం ఉంది.

2) 1987 లో బ్యాంకాక్ ప్రకటన ద్వారా ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్ దేశాలు ఆగ్నేయాసియా-ఆసియా దేశాల అసోసియోషన్‌గా ఏర్పడి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలలో పరస్పరం సహకరించుకోవడానికి అంగీకరించాయి. దీనితో ఈ ప్రాంతంపై విదేశాల ప్రభావం నామమాత్రమైంది.

3) బంగ్లాదేశ్ అధ్యక్షుడైన జియావుల్ రెహమాన్ చొరవ మేరకు దక్షిణాసియా రాజ్యాలైన భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మాల్దీవులు, పాకిస్తాన్ (7 దేశాలు) దక్షిణాసియా ప్రాంతీయ సహకార

సంఘాన్ని 1985లో నెలకొల్పుకున్నాయి.

4) మూడవ ప్రపంచ దేశాలు అలీనోద్యమంలో అగ్రరాజ్యాలపై ఆధారపడక పరస్పరం అన్ని రంగాలలో సహకరించుకొనుట ప్రారంభించాయి.
5) 1990 లో బెర్లిన్ గోడ కూల్చివేయడానికి రెండు జర్మనీలు సమైక్యమగుట.
6) వార్సా కూటమిలోని హంగేరి, బల్గేరియా, పోలండ్ మున్నగు తూర్పు ఐరోపా దేశాలలో ప్రజలు నియంతృత్వ వ్యవస్థలకు వ్యతిరేకంగా ఉద్యమించడం.
7) 1991 నాటికి స్వేచ్ఛా, స్వాతంత్ర్య ఉదార భావాలకు గురియై, రష్యా 14 ఇతర గణతంత్ర రాజ్యాలుగా ఆవిర్భవించాయి.
8) మధ్యప్రాచ్యంలోని అరబ్‌దేశాలు తమ స్వీయ ప్రయోజనాలకు ఇస్లామిక్ సమాఖ్యగా ఏర్పడటం.

ఈ పరిమాణాలవలన అగ్రరాజ్యాలుగా భాసిల్లిన అమెరికా, రష్యాలు తమ రాజకీయ, ఆర్థిక ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ఇతర దేశాలతో సహకరించక తప్పలేదు. ఉదా: 2009 లో అమెరికాలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం.

**4. ఏకధృవ ప్రపంచ లక్షణాలైన పౌర సంఘర్షణలు, తీవ్రవాదం గురించి వర్ణించండి?**

సోవియట్ రష్యా విచ్ఛిన్నం, సామ్యవాద వ్యవస్థ పతనంతో ప్రపంచంలో ద్విధృవ ప్రపంచం అంతరించి ఏకధృవ ప్రపంచం ఏర్పడింది. ఏకధృవ ప్రపంచం అనగా ప్రపంచంలో ఒకే దేశం ప్రాబల్యత, ఆధిక్యతను కల్గియుండుట, అటువంటి స్థానం నేడు ఒక్క అమెరికాకే దక్కుతుంది. మరో పరిస్థితుల దృష్ట్యా రష్యా అమెరికా మిత్రదేశమైంది. ఐరోపా దేశాలు తరచుగా అమెరికాతో విభేదాలు, పోటీ పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికి, వానిలో ఏ ఒక్క దేశం అమెరికాకు పోటీగా నిలవలేకపోయింది. చైనా అణ్వాయుధ ఆర్థికాభివృద్ధిని సాధించినా ప్రపంచంలో ప్రాబల్య తుల్యతను శాసించే స్థితిలో లేదు. ఇస్లామిక్ దేశాలు అంతర్గత సమస్యలతో సతమతమగుచున్నవి. ఇట్లు నేడు అమెరికా ఏకధృవ ప్రపంచంగా భాసిల్లుతుంది.

ఏకధృవ ప్రపంచవ్యవస్థ వలన అంతర్జాతీయ శాంతి, భద్రతలు సాధ్యం కాలేదు. ఏకధృవ ప్రపంచవ్యవస్థలో అనేక దేశాలు తమ మనుగడ విషయంలో అంతర్గతంగాను, బాహ్యంగాను అనేక సవాళ్ళు ఎదుర్కొన్నాయి. అనేక దేశాలలో భాషా, మత, జాతిపరమైన ఉద్యమాలు తలెత్తాయి. ఈ ఉద్యమాల అణచివేతలో అసంఖ్యాక అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఉదా:

1) అలీన ఉద్యమ వ్యవస్థాపక దేశాలలో ఒకటైన యుగోస్లోవియా ఐదు దేశాలుగా విచ్ఛిన్నమైంది. చెకోస్లోవియా, చెక్ రిపబ్లిక్, స్లోవేకియా రిపబ్లిక్‌గా చీలిపోయింది. ఇథోపియా నుండి ఎరిట్రియా విడివడి స్వతంత్రరాజ్యమైంది. అలాగే ఇండోనేషియా నుండి తూర్పు అమోర్ విడిపోయింది.
2) అనేక దేశాలలో ప్రభుత్వాలు అంతర్యుద్ధాలతో సతమతమగుతున్నాయి. ఉదా: ఆఫ్ఘనిస్తాన్ స్థానము, అంగోలా, బురండే, లిబియా, సోమాలియా, ఈజిప్టు మున్నగు దేశాలు ఇట్టి పరిస్థితులను ఎదుర్కొనుచున్నాయి. ప్రచ్ఛన్న యుద్ధకాలములో రాజ్యభద్రత ప్రధాన అంశము కాగా, ఏకధృవ ప్రపంచ వ్యవస్థలో మానవుల మనుగడే ప్రశ్నార్థకమైంది. తత్ఫలితమే 1) పౌరసంఘర్షణలు 2) ఉగ్రవాదం

ఎ) **పౌరసంఘర్షణలు :–** అంతరంగిక తిరుగుబాటులను, ఉద్యమాలను అణచివేయటానికి ప్రభుత్వాలు అనాగరిక, కర్కశ పద్ధతులను అవలంభిస్తున్నాయి. తత్ఫలితంగా గడచిన 15 సంవత్సరాలలో 20 మిలియన్ల ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

పౌర ఘర్షణలు జరిగిన సమయాలలో పట్టణాలలో నివసించే మైనారిటీ పౌరులు నానా హింసలకు గురియగుచున్నారు. దేశభద్రత, స్థిరత్వాల గురించి తపించే వారికి ప్రభుత్వ సైన్యాలు లేదా తిరుగుబాటుదారులు మానవహక్కులను హరించడం ఆందోళన కల్గిస్తుంది.

బి) **ఉగ్రవాదం :-** ఒకప్పుడు ఉగ్రవాదం జాతీయోద్యమాల లక్ష్యంతోయుండేవి. నాడు ఉగ్రవాదం అనేక రూపాలలో (ఆత్మాహుతి, మత, సైద్ధాంతిక, అణ్వస్త్ర, సైబర్ మున్నగు) నెలకొంది. ముఖ్యంగా మత మౌఢ్యం గల కొన్ని వర్గాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, మాఫియా ముఠాలతో సంబంధం పెట్టుకొని ఆయుధ సంపత్తిని, ఆర్థికవనరులను సమకూర్చుకొనుచున్నాయి. ఇట్టి మతమౌఢ్య ఉగ్రవాద సంస్థలలో ముఖ్యమైనవి ఒసామాబిన్ లాడెన్ నేతృత్వంలో ఏర్పడ్డ అల్‌ఖైదా ముఖ్యమైంది. తీవ్రవాద దాడులలో 2001 సెప్టెంబర్ 11న అమెరికాలోని వర్తక కేంద్రపై అల్‌ఖైదా దాడులు చేయటం ప్రపంచంలో ఉగ్రవాద తీవ్రతకస్పష్టంచేసింది. నేడు ఉగ్రవాదం ఒక దేశానికి సంబంధించిన సమస్య కాదు. ప్రపంచ సమస్య నేడు భారత్, పాకిస్తాన్, మలేషియా, ఇండోనేషియా, లెబనాన్, పాలస్తీనా, సూడాన్, రష్యావంటి దేశాలకు సైతం ఉగ్రవాదం విస్తరించింది.

**ముగింపు :-** మానవ మనుగడకు పెనుముప్పుగా మారిన ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలన్ని సంఘటితమై సమిష్టిగా ఎదుర్కొని అంతం చేసినపుడు విశ్వమానవ సంక్షేమం. దీనికి తోడు ఉగ్రవాద మూలాలను విశ్లేషించి అవి విజృంభించకుండా ముందుగానే వానిని పరిష్కరించే యత్నాలు ప్రతిరాజ్యం చేయాలి. తొలిదశలో నిర్లక్ష్యం చేసి అవి పెరిగి విషతుల్యంగా మారినపుడు మేల్కొనుట వలన ప్రయోజనం లేదు.

**5. ప్రపంచీకరణ దుష్ఫలితాలను చర్చించండి?**

20వ శతాబ్ది చివరిలో అంతర్జాతీయ వ్యవస్థలో సంభవించిన అనూహ్యామైన పరిణామం-ప్రపంచీకరణ. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రపంచీకరణను “వర్తకం, మూలధనం, సమాచారం, వ్యక్తుల గతిశీలతలలో కనిపించే పెరుగుదలకు సంబంధించిన విలక్షణత” గా నిర్వచించింది. వర్తక, వాణిజ్య రంగాలకు సంబంధించి జాతీయ అడ్డంకులను తొలగించేదే ప్రపంచీకరణ అని యన్.యస్.కె. వర్మ నిర్వచించాడు. ఇది ప్రపంచాన్ని, రాజ్యాల విదేశీ విధానాలను, అంతర్గత రాజకీయాలను, ప్రతి దేశానికి ఇతర దేశాలలో గల సంబంధాలను నిర్ణయాత్మకం చేయు ఒక చర్య.

**ప్రపంచీకరణకు దోహదం చేసిన అంశాలు :-** వివిధ దేశాల సరళీకృత విధానాలు, సాంకేతిక రంగంలో విప్లవం, పారిశ్రామిక వ్యవస్థలో వచ్చిన మార్పులు, సోషలిస్టు సిద్ధాంతాల వైఫల్యం, అమెరికా అనుసరించిన స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య మార్కెట్ మున్నగునవి ప్రపంచీకరణకు దోహదం చేశాయి.

**ప్రపంచీకరణసత్ఫలితాలు:-**

1) భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో విదేశీ మూలధనం తరలిరావడంతో ఉత్పత్తుల సామర్థ్యం పెరిగింది.
2) విజ్ఞానం వేగవంతంగా అన్ని దేశాలకు విస్తరించుటతో అన్ని రంగాలలో మార్పులు సంభవించి, మానవాళి శ్రేయస్సుకు దోహదం చేస్తుంది.
3) తక్కువ ఉత్పత్తి వ్యయాల ద్వారా వినియోగదారులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వస్తువులు, సేవలు అందుతాయి.
4) అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెందానికి దోహదం చేస్తుంది. తత్ఫలితంగా పేదరికం

తగ్గుముఖం పట్టింది.

5) భారత్ వంటి దేశాలలో సాఫ్ట్‌వేర్ రంగంలో నిష్ణాతులైన యువకులు తమ సేవల ద్వారా ప్రపంచ ఆర్థిక పురోగతికి దోహదపడుటకు వీలు కల్గించింది.

**ప్రపంచీకరణదుష్ఫలితాలు:-**

1) విదేశీ బహుళజాతి సంస్థల ధాటికి దేశీయ కంపెనీలు పోటీపడలేక మూతపడ్డాయి. తత్ఫలితంగా మిలియన్ల సంఖ్యలో నిరుద్యోగులు పెరిగారు.
2) ప్రపంచ బ్యాంకు, తదితర అంతర్జాతీయ సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఆయాదేశాల ఆర్థిక విధానాల రూపకల్పన జరుగుతుంది. తత్ఫలితంగా ఆ రాజ్యాలు తమ సార్వభౌమత్వాన్ని స్వతంత్రను కోల్పోయే ప్రమాదముంది.
3) ఎరువులు, విద్యుచ్ఛక్తి, అనేక నిత్యావసర సర్వీసుల రంగాలలో ప్రభుత్వాలు సబ్సిడీలు ఉపసంహరించుకోవడంతో గ్రామీణ, వ్యవసాయ రంగాలకు చెందిన ప్రజలు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నారు.
4) వర్ధమానదేశాల విదేశీ ఋణభారం పెరుగుతున్నాయి.
5) ప్రజల జీవనశైలి అనూహ్యంగా పెరిగి మితిమీరిన, అర్థరహితమైన వినియోగానికి దారితీశాయి.
6) వివిధ దేశాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు పెరిగిపోవుటతో ప్రపంచంలోని జనాభా దాదాపు సగం పేదరికంతో మ్రగ్గుతున్నారు.
7) ప్రాంతీయ అసమానతలు, వ్యక్తుల మధ్య ఆదాయాలలో అసమానతలు పెరుగుతున్నాయి.
8) ఉగ్రవాదం అంతర్జాతీయమై, ప్రపంచీకరణమౌతున్నది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. అంతర్జాతీయ వ్యవస్థ అర్థమును వివరింపుము?**

అంతర్జాతీయ వ్యవస్థ అనగా "ప్రపంచంలోని వివిధ రాజ్యాల మధ్య నియమనిబంధనలతో, అవగాహనతో కూడుకొనిన స్నేహసంబంధాలని అర్థం". ఇందులో కొన్ని అంశాలు చోటుచేసుకున్నాయి. అవి:

1) అన్ని రాజ్యాలు సమానము 2) ఒక రాజ్యం మరొక రాజ్య వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదు. 3) ఒక రాజ్యం వేరొక రాజ్యంపై దురాక్రమణకు పాల్పడరాదు. 4) రెండు రాజ్యాల మధ్య వివాదాలను సంప్రదింపులు, దౌత్యనీతి వంటి పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాలి. 5) యుద్ధ ఖైదీలు, శరణార్థులు, ప్రకృతివైపరీత్యాల విషయంలో మానవతాదృక్పథంతో వ్యవహరించాలి.

**2. ద్విధృవ ప్రపంచ వ్యవస్థను వివరింపుము?**

అంతర్జాతీయ వ్యవస్థలో రెండవ ప్రపంచయుద్ధం తరువాత ద్విధృవ ప్రపంచ వ్యవస్థకు అంకురార్పణ జరిగింది. అప్పటి వరకు మిత్రదేశాలుగా కొనసాగిన అమెరికా-సోవియట్ యూనియన్‌ల మధ్య ఐరోపాలో శాంతి, సుస్థిరత విషయంలో అనేక భేదాభిప్రాయాలు ఏర్పడినాయి. ఆ విభేదాలు రాజకీయ, సైద్ధాంతిక అంశాలకు సంబంధించినవి. అమెరికా ప్రజాస్వామ్యాన్ని ప్రభోదిస్తూ, స్వేచ్ఛా మార్కెట్టు ఆర్థికవ్యవస్థను అభిలాషించేది, సోవియట్ రష్యా సోషలిస్టు ఆర్థికవ్యవస్థ, ఏక కమ్యూనిస్టు పార్టీ ఆధారిత ప్రభుత్వ విధానాన్ని అనుసరించడం జరిగింది. దానిలో ఇరుదేశాల మధ్య స్పర్థలు ఏర్పడి, ఒకదానికొకటి సమాలు చేసుకొనే సరిస్థితి ఉత్పన్నమైనది. దానిలో ప్రపంచంలో ద్విధృవ ప్రపంచ వ్యవస్థ ఆవిర్భవించింది.

**3. ఏకధృవ ప్రపంచ వ్యవస్థను వివరింపుము?**

అంతర్జాతీయ రాజకీయాలలో ఏకధృవ వ్యవస్థఅనేది ఒకే ఒక దేశం ప్రాబల్యత, ఆధిక్యతలను కలిగి ఉండే పరిస్థితి. అట్టిస్థానం ఒక్క అమెరికాకే సంక్రమించినది. శత్రువుగా భావించబడిన సోవియట్ యూనియన్ వారసత్వ రాజ్యమైన 'రష్యా' కూడా అమెరికాకు మిత్రమైనది. దాంతో ఆయుధాల నియంత్రణ, అంతర్జాతీయ భద్రత, ప్రాంతీయ సంక్షోభాల పరిష్కారం, వర్తకం, పెట్టుబడి వంటి అనేక విషయాలలో అమెరికా వైఖరిని కొత్తగా ఏర్పడిన రష్యా అనుసరించసాగింది. ఐరోపాలో ఏ ఒక్క దేశం కూడా అమెరికాకు పోటీగా నిలవలేకపోయింది. ఫలితంగా అమెరికా ఏకధృవ వ్యవస్థను ఏర్పరచుకున్నది.

**8. ప్రపంచీకరణను వివరించండి?**

20వ శతాబ్ది చివరలో అంతర్జాతీయ వ్యవస్థలో సంభవించిన అనూహ్యమైన పరిణామం 'ప్రపంచీకరణ'.

1) అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రపంచీకరణను, "వర్తకం, మూలధనం, సమాచారం, వ్యక్తుల గతిశీలతలలో కనిపించే పెరుగుదలకు సంబంధించిన విలక్షణత"గా నిర్వచించింది.

2) "వర్తక వాణిజ్య రంగాలకు సంబంధించి జాతీయ అడ్డంకులను తొలగించేదే ప్రపంచీకరణ" అని యన్.యస్.కె. శర్మ నిర్వచించినాడు.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము.**

1. అంతర్జాతీయ వ్యవహారాలలో కీలకపాత్ర పోషిస్తున్నది ఎవరు? (అగ్ర రాజ్యాలు)
2. రాజ్యాలన్ని సమానమైన పరిమాణాన్ని, బలాన్ని కల్గి యుంటాయా? (ఉండవు)
3. రెండవ ప్రపంచ యుద్ధంలో విజయం సాధించిన దేశాలను తెలపండి? (అమెరికా, రష్యా, బ్రిటన్)
4. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా ప్రాధాన్యత క్షీణించిందని పేర్కొనడం సరియైనదా? (సరియైనదే)
5. ఏ రెండు రాజ్యాలను అగ్రరాజ్యాలని పిలుస్తారు? (అమెరికా, సోవియట్ రష్యా)
6. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో కుదిరిన రెండు సైనిక కూటములను పేర్కొనుము? (నాటో, వార్సా రాజ్యకూటమి)
7. ప్రచ్ఛన్న యుద్ధంలో ఏ దేశం ఓటమిపాలైంది? (సోవియట్ రష్యా)
8. ప్రచ్ఛన్న యుద్ధం పూర్తయిందని ప్రకటించిన సమయంలో సోవియట్ యూనియన్ అధినేత ఎవరు? (మిఖాయిల్ గోర్బచేవ్)
9. ప్రచ్ఛన్న యుద్ధం తరువాత ఏ దేశం అతి శక్తివంతమైన దేశంగా అవతరించింది? (అమెరికా)
10. ఏకధృవ ప్రపంచం అవతరణ, ఐక్యరాజ్యసమితి నిర్వహణకు దోహదం చేసిందా? (లేదు)
11. అంతర్జాతీయ వ్యవస్థలో స్థిరత్వానికి ఏకధృవశకం దోహదపడిందా? (లేదు)
12. ప్రాదేశికపరంగా విభజనకు గురియైన కొన్ని దేశాల పేర్లను తెలపండి? (యుగోస్లోవియా, చెకోస్లోవేకియా)
13. అంతరంగిక ఘర్షణలలో చిక్కుకున్న దేశాలు ఏవి? (ఆఫ్ఘనిస్తాన్, సోమాలియా, సియరా-లియోన్)
14. అమాయక ప్రజలకు యుద్ధాలు, హింసల వలన ఎటువంటి ప్రమాదం తలెత్తలేదు. ఈ విషయం నిజమా? (నిజం కాదు)
15. ప్రపంచీకరణ కేవలం ఆర్థిక విషయాలకు మాత్రమే సంబంధించినది? (తప్పు)
16. ప్రపంచీకరణ వలన పాశ్చాత్య ప్రైవేటు కంపెనీలు, విశేషంగా లబ్దిపొందాయి? (ఒప్పు)
17. ప్రపంచీకరణకు సమాచార, కమ్యూనికేషన్ పరిజ్ఞానాలు సహాయకారిగా ఉన్నాయి? (ఒప్పు)

# 30

# ఐక్యరాజ్య సమితి



ఐక్యరాజ్యసమితి సమకాలీన ప్రపంచంలో అంతర్జాతీయ సంస్థలలో అత్యంత ప్రధానమైనది. దానిని 1945 అక్టోబరు 24వ తేదీన యాభై దేశాలతో ప్రారంభించడమైనది. ప్రస్తుతం దాని సభ్యత్వం 192 కి పైగా ఉంది. ఈనాటి ప్రపంచంలో దాదాపు అన్ని రాజ్యాలు ఆ సంస్థలో సభ్యులుగా కొనసాగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి కార్యకలాపాలు ప్రభుత్వాల అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించడమే కాకుండా మొత్తం ప్రపంచ ప్రజల మనోభావాలకు చిహ్నంగా ఉంటాయి. అందుచేత ఐక్యరాజ్యసమితి అనేది అంతర్జాతీయ సంస్థగానూ, దాని కార్యకలాపాలు ప్రపంచ మంతటికీ వర్తించే విధంగా ఉంటాయి. సమితి కార్యకలాపాలు బహు విస్తృతమైనవి. దాంతో ఆ సంస్థ యొక్క ప్రభావం ప్రపంచంలో నివసించే ప్రతిఒక్క వ్యక్తిపై ఉందని చెప్పడం అతిశయోక్తి కాదు.

**లక్ష్యాలు (Objectives) :**

- ఐక్యరాజ్యసమితి ఆవిర్భావాన్ని తెలుసుకోగలుగుతారు;
- ఐక్యరాజ్యసమితి లక్ష్యాలు, ప్రధాన సూత్రాలను తెలుసుకోగలుగుతారు;
- ఐక్యరాజ్యసమితి ప్రధాన అంగాల నిర్మాణం, విధులను వర్ణించగలుగుతారు;
- వర్ణ వివక్షత, వలస విధానాల పట్ల వ్యతిరేకత, మానవ హక్కులను ప్రోత్సహించటం ఐక్యరాజ్యసమితి చేస్తున్న ప్రశంసనీయమైన కృషిగా గుర్తిస్తారు;
- భద్రతామండలి పునర్వ్యవస్థీకరించబడాలని భావిస్తారు;
- అంతర్జాతీయ శాంతికి, మెరుగైన ప్రపంచ స్థాపనకు ఐక్యరాజ్యసమితి ఒక చక్కని సాధనమని గుర్తిస్తారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. ఐక్యరాజ్యసమితి ఆశయాలు, ప్రధాన సూత్రాలను చర్చింపుము?**

జ: ప్రపంచ యుద్ధాల వలన ఎట్టి ధన, ప్రాణ నష్టం జరుగుతుందో గుర్తించి, రెండవ ప్రపంచ యుద్ధకాలంలోనే మిత్ర రాజ్యాలు (అమెరికా, బ్రిటన్, సోవియట్ రష్యా) అంతర్జాతీయ సంస్థను స్థాపించడానికి గట్టి ప్రయత్నం చేశాయి. దీనిలో భాగంగా అమెరికా అధ్యక్షుడైన రూజ్‌వెల్ట్, బ్రిటీషు ప్రధానియైన చర్చిల్ 1941 లో సమావేశమై యుద్ధానంతరము ఒక అంతర్జాతీయ సంస్థను స్థాపించాలని అట్లాంటిక్ చార్టర్‌లో నిర్దేశించారు. తదనంతరం ఈ సంస్థ ఆశయాలను, విధివిధానాలను నిర్ణయించుటకై మాస్కో, టెహ్రాన్, డంబర్టన్- ఓక్స్, యాల్టా సమావేశాలు జరిగాయి. తత్ఫలితంగా 1945, అక్టోబర్ 24వ తేదీన ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించింది. ఈ సంస్థ వ్యవస్థాపకులలో ముఖ్యులు రూజ్‌వెల్ట్, చర్చిల్, స్టాలిన్.

**సమితి ప్రధాన ఆశయాలు:**

1) ప్రపంచదేశాల మధ్య తలెత్తు వివాదములను శాంతియుతంగా పరిష్కరించి, వారు యుద్ధములకు దిగకుండా నిరోదించి, ప్రపంచశాంతిని కాపాడుట.

2) శాంతిని భంగపరచు రాజ్యముల దాడుల నుండి సభ్య రాజ్యాలను కాపాడుట

3) స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికగా ప్రపంచ దేశాల మధ్య సన్నిహితస్నేహ సంబంధములు నెలకొల్పుట

4) ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, మానవీయ రంగాలలో ఉత్పన్నమయ్యే సమస్యలను అన్ని దేశాల సహాయ, సహకారముతో పరిష్కరించుట

5) ఉత్తమ మానవ విలువలు ప్రసాదించు ప్రాథమిక హక్కులను అన్ని దేశాలచే గుర్తింపచేసి స్త్రీ, పురుష జాతి భేదము లేకుండా అందరూ అనుభవించునట్లు చేయుట మున్నగునవి.

**సమితి నియమావళి లేక ప్రధాన సూత్రాలు :** ఈ ఆశయ సిద్ధికై ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు పాటించ వలసిన కొన్ని నియమాలను నిర్దేశించింది. అవి ఏమనగా:

1) సభ్య రాజ్యములన్నియు సమానము,

2) శాంతి భద్రతలకు, న్యాయమునకు భంగము వాటిల్లకుండా సభ్యరాజ్యములు తమ విభేదములను శాంతియుతంగా పరిష్కరించుకొనవలెను.

3) ఏ ఒక్క సభ్యదేశం మరొక దేశంపై దురాక్రమణకు పాల్పడరాదు. బలప్రయోగము చేయరాదు.

4) ప్రతి సభ్యదేశం అంతర్జాతీయ శాంతిస్థాపనలో సమితి గైకొనే చర్యలకు సహకరించాలి.

5) ప్రతి సభ్యదేశం తన విధులను చార్టర్‌నందు చెప్పబడిన రీతిగా, మన:పూర్వకంగా నిర్వహించవలెను.

**2. ఐక్యరాజ్యసమితిలోని సాధారణ సభ, భద్రతా మండలి విధివిధానాలను పోల్చి చూపండి?**

**సాధారణ సభ :-** ఐక్యరాజ్యసమితి అంగాలలో ప్రధానమైనది సాధారణ సభ. ఇందు సభ్యదేశాలన్ని సభ్యత్వం కలిగి ఉంటాయి. ప్రస్తుతం 192 దేశాలు సభ్యత్వం కలిగియున్నాయి. ఆయా దేశాల పరిమాణం, జనాభా బలాబలాలతో నిమిత్తం లేకుండా ప్రతి సభ్యదేశానికి ఒక ఓటు మాత్రమే ఉంటుంది. సాధారణంగా సాధారణసభ సమావేశం సంవత్సరమునకు ఒకసారి తప్పనిసరిగా జరగాలి. అత్యవసర పరిస్థితులలో భద్రతాసమితి కోరికపై ప్రత్యేక సమావేశములను జరుపును. ఈ సభ కార్యక్రమాలను నిర్వహించుటకు సభ్యదేశాలుకు సంబంధించిన వ్యక్తిని అధ్యక్షునిగా ఎన్నుకొందురు.

**సాధారణసభ విధులు :-**

1)తన దృష్టికి తీసుకురాబడిన అంతర్జాతీయ శాంతి, భద్రతల అంశాన్ని పరిశీలించి చర్చలు జరుపుతుంది.

2) కొత్త దేశములకు సభ్యత్వమిచ్చుటకు, భద్రతాసమితి సిఫారసు, సాధారణసభలో మూడింటి రెండువంతుల సభ్యుల అంగీకారం అవసరం.

3) సభ్యదేశాలకు సంబంధించిన రాజకీయ, సాంఘిక, ఆర్థిక సమస్యలను కూలంకషంగా చర్చించి తగు నిర్ణయాలు గైకొంటుంది. తీర్మానాలు చేస్తుంది. ఉదా: విశ్వమానవ హక్కుల ప్రకటన (1948), వలసవాద నిర్మూలన ప్రకటన (1960), అంతర్జాతీయ ఉగ్రవాద నిర్మూలన ప్రకటన(1994) మున్నగునవి.

4) సమితి బడ్జెట్‌ను ఆమోదించును

5) ధర్మకర్తృత్వ, భద్రతా సమితి సంఘాల నివేదికలు పరిశీలించును.

6) భద్రతామండలిలోని 10 మంది తాత్కాలికసభ్యులను, ఆర్థిక, సాంఘిక మండలిలోని 54 మందిని, ధర్మకర్తృత్వ సంఘములోని కొంతమంది సభ్యులను ఎన్నుకొంటుంది.

7)అంతర్జాతీయ న్యాయమూర్తుల నియామకంలోను, ప్రధాన కార్యదర్శి ఎన్నికలలో పాల్గొనును. 1

**భద్రతామండలి:–** ఐక్యరాజ్యసమితిలో అత్యంత శక్తింవంతమైన అంగమే భద్రతామండలి. ఇందు 15 దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉంటాయి. ఇందులో అమెరికా, రష్యా, కమ్యూనిస్టు, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ (ఐదు దేశాలు) శాశ్వతసభ్యులు. మిగిలిన పదిదేశాల సభ్యులను తాత్కాలికంగా రెండు సంవత్సరములు కొకసారి సాధారణసభ ఎన్నుకొంటుంది. వీరు తమలో ఒకరిని అధ్యక్షునిగా ఎన్నుకొందురు. అతని పదవీకాలం ఒక సంవత్సరం.

1) ప్రపంచ శాంతిభద్రతలు కాపాడుట దీని ముఖ్య విధి.
2) సభ్యదేశముల మధ్య శాంతికి భంగం వాటిల్లు వివాదములేర్పడినపుడు వాటిని చర్చించి పరిష్కార మార్గములను సూచించును.
3) దురాక్రమణకు పాల్పడే దేశంపై సైనికచర్యలనే గాక, ఆర్థికపరమైన ఆంక్షలు కూడా విధించటం, భూ, వాయు, జల మార్గాలను మూసివేయటం వంటి చర్యలు గైకొను అధికారం కలదు.
4) వార్షిక నివేదికలు తయారుచేసి సాధారణసభకు సమర్పించును.
5) కొత్త సభ్యులను చేర్చుకొనుటకు, తొలగించటానికి సాధారణసభకు సిఫారసు చేయును.
6) ప్రధాన కార్యదర్శి పేరును కూడా సాధారణసభకు సిఫారసు చేయును.
7) అంతర్జాతీయ న్యాయస్థానమునకు న్యాయమూర్తులను ఎన్నుకొనును.
8) ఈ మండలిలోని శాశ్వత సభ్యులకు “వీటో” అధికారం కలదు. దీనిననుసరించి భద్రతామండలిలో చర్చకు వచ్చే విధానసరమైన అంశాలలో మూడింట రెండు వంతుల మెజారిటీ సభ్యుల ఆమోదంతో బాటు శాశ్వత సభ్యదేశాల ఆమోదం కూడా తప్పనిసరి. ఈ శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్క సభ్యదేశం తిరస్కరించినా ఆ తీర్మానములు చెల్లకుండా చేయు శాశ్వత సభ్యులకిచ్చిన ప్రత్యేక అధికారమునే “వీటో” అందురు.

**3. వలసవాద నిర్మూలనలో ఐక్యరాజ్యసమితి పాలనను వివరించండి?**

వలసవాదానికి గురియైన ఆఫ్రికా, ఆసియా దేశాలు (ముఖ్యంగా భారత్, ఆగ్నేయాసియా రాజ్యాలు) ఐక్యరాజ్యసమితి ఆవిర్భావానికి ముందే స్వాతంత్ర్యం పొందాయి. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శాంతి, సుస్థిరతల సాధనలో వలస పాలనకను అంతమొందించడం ముఖ్యమైన అంశంగా గుర్తించింది. దీనికనుగుణంగా సమితి 1960లో వలస నిర్మూలన తీర్మానం చేసింది. ఇందుకు సమితి ధర్మకర్తృత్వ పాలనా పరిధిలో అధిక ప్రాంతాల పాలన నిర్వహించి అవి స్వతంత్రమగుటకు కృషిచేసింది. కామరూన్, నేరు, న్యూగినియా, పసిఫిక్ ద్వీపాలు, రువాండా, బురుండే, సోమాలీలాండ్, టాంజానియా, టాంగోలాండ్–సమితి పర్యవేక్షణలో 1995 నాటి స్వాతంత్ర్య పొందాయి. అలాగే నమీబియా, ఎరిట్రియా, తూర్పు టిమోర్ వంటి దేశాలు వలస వాదాన్ని ఎదుర్కొనటంలో సమితి తన సహకారాన్ని అందించింది. ముఖ్యంగా దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి ప్రభుత్వ పాలన నుండి నల్లజాతీయులను విముక్తి చేయుటలో సమితి గణనీయమైన పాత్ర వహించింది. ఇది 1946 నుండి 1993 వరకు జరిగిన సుదీర్ఘ పోరాటం. ఈ పోరాటంలో నల్లజాతి ప్రజల ఆరాధ్య దైవమైన నెల్సన్‌మండేలా 27 ఏళ్ళు శిక్ష అనుభవించాడు. శ్వేతజాతీయుల పాలనను అంతం చేయటానికి సమితి ఆ దేశానికి ఆయుధాల సరఫరా, అమ్మకాలపై నిషేదం విధించింది. అంతర్జాతీయ ఒత్తిడులకు తలవొగ్గి 1994లో నెల్సన్‌మండేలాకు అధికారాన్ని అప్పగించుటతో దక్షిణాఫ్రికా శ్వేతజాతీయుల పాలన అంతమైంది. ఇట్టి సమితి కృషి వలన 60 దేశాలు పైగా స్వాతంత్ర్యం పొందాయి.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి పునర్ వ్యవస్థీకరణ ఆవశ్యకతను తెలియజేయండి?**

ఐక్యరాజ్యసమితి అంగాలలో శక్తివంతమైనది భద్రతామండలి. ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించిన నాడు సభ్యదేశాలు 50 నేడు ఆ సంఖ్య దాదాపు నాలుగు రెట్లకు పెరిగింది. దీనికనుగుణంగా భద్రతామండలిలో మార్పులు అవసరము. భద్రతామండలిలో ఐదు శాశ్వత సభ్యదేశాలు, పది తాత్కాలిక సభ్యదేశాలున్నాయి. తృతీయ ప్రపంచదేశాలు నేడు ఐక్యరాజ్యసమితి తన కార్యకలాపాలలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా భారత్ నిధులు అందించడటంతో, విధులు నిర్వహించుటలో విశిష్టపాత్ర వహిస్తుంది. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా, జనాభా విషయంలో రెండవ అతిపెద్ద దేశం భారత్ గుర్తింపు పొందింది. తన సుదీర్ఘ చరిత్రలో దురాక్రమణలకు గురియగుట తప్ప దురాక్రమణలకు పాల్పడని దేశం – భారత్. మారిన పరిస్థితుల దృష్ట్యా భద్రతామండలి పునర్వ్యవస్థీకరణ అత్యంత ఆవశ్యకం. భద్రతామండలి సభ్యులసంఖ్యను అనగా శాశ్వత, తాత్కాలిక సభ్యుల సంఖ్యను పెంచాలి. భారత్ వంటి పెద్ద దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించాలి.

**2. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి**

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం (సచివాలయం) న్యూయార్క్‌లో ఉంది. ఇందులో పదివేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. దీనిని పాలనాధిపతి సెక్రటర్ జనర్ లేక ప్రధాన కార్యదర్శి. ఇతనిని భద్రతామండలి సిఫారసులపై సాధారణ సభ నియమిస్తుంది. ఇతని పదవీకాలం – ఐదు సంవత్సరాలు.

**ప్రధాన కార్యదర్శి విధులు :–** సమితి యొక్క ముఖ్య పాలనాధ్యక్షుడిగా ఈ క్రింది విధులు నిర్వహిస్తాడు.

1. సమితి సచివాలయ ఉద్యోగులను నియమించి వారి కార్యకలాపాలను పర్యవేక్షిస్తాడు.
2. ప్రధాన పాలనాధికారి హోదాలో సాధారణసభ, భద్రతామండలి, ఆర్థిక, సాంఘిక సంఘం, ధర్మకర్తృత్వ సంఘం సమావేశాలన్నింటిలోను పాల్గొంటాడు. అవి అప్పగించిన విధులను కూడా నిర్వహిస్తాడు.
3. అంతర్జాతీయ శాంతిభద్రతలకు భంగం కలిగించే విషయాలను భద్రతామండలి దృష్టికి తేస్తాడు.
4. భద్రతామండలి కాని, మెజారిటీ సభ్యదేశాలు గాని కోరినట్లయితే ప్రత్యేక సమావేశాలను ఏర్పాటుచేస్తాడు.
5. సమితి బడ్జెట్‌ను తయారుచేసి సాధారణసభకు నివేదిస్తాడు.
6. సమితి కార్యకలాపాలపై వార్షిక నివేదికను సాధారణ సభకు సమర్పిస్తాడు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి యొక్క శక్తిసామర్థ్యం మీద, నిష్పక్షపాత వైఖరిపైన సమితి ఆధారపడియుంటుంది. తాను విధాన నిర్ణయ కర్తకానప్పటికి సమితి నిర్ణయాలను చిత్తశుద్ధితో, సమర్థవంతంగా అమలు జరిపి తద్వారా అంతర్జాతీయ ప్రయోజనాన్ని విశదం చేస్తాడు. సూయజ్, హంగేరి విషయాలలోను, లెబనాన్, జోర్డాన్, కాంగో సమస్యలలోను, ఇరాన్–ఇరాక్ యుద్ధాన్ని నిలుపుదల చేయుటలో వాటి ప్రధాన కార్యదర్శులు వహించిన పాత్ర ఆ పదవికి వన్నె తెచ్చింది. ఇప్పటి వరకు ఎనిమిది కార్యదర్శులు పనిచేశారు. తొలి ప్రధాన కార్యదర్శి ట్రైగ్వేలీ, తరువాత డాగ్ హేమర్‌జోల్డ్, ఉథాంట్, కుర్ట్‌వాల్డీమ్, ఫెరజ్ డిక్యూలర్, భౌత్రోస్‌ఘలి, కోఫీఅన్నన్, బాన్‌కీమూన్ ఈ పదవికి నిర్వహించారు.

**3. విశ్వమానవ హక్కుల ప్రకటన.**

విశ్వమానవ సంక్షేమానికే ఆవిర్భవించిన ఐక్యరాజ్యసమితి మానవహక్కులకు, గౌరవానికి, విలువలకు అత్యంత ప్రాముఖ్యాన్ని ఇచ్చింది. దీనికి అనుగుణంగానే 1948, డిసెంబర్ 10న సమితి విశ్వమానవ హక్కుల ప్రకటన చేసింది.

ఈ ప్రకటనలో మానవ హక్కుల విస్తృత జాబితాను ప్రపంచంలోని ప్రజలందరకూ జాతి, మత, వర్గ, లింగ, విభేదము లేకుండా వర్తించునట్లు ప్రకటించింది. 1966 డిసెంబర్, 16న సాధారణసభ ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులపై, పౌర, రాజకీయ హక్కులపై ఆమోదించిన ఒడంబడికతో ఈ హక్కులు అమలులోనికి వచ్చాయి.

ఐక్యరాజ్యసమితి ప్రకటన మానవ హక్కులను మూడు రకాల హక్కులుగా విభజించింది. ఈ వర్గీకరణ ప్రకారం పౌర రాజకీయ హక్కులు మొదటి తరం హక్కులుగా, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులు రెండవతరం హక్కులుగా, సమూహక హక్కులు మూడవతరం హక్కులుగా వర్గీకరించారు. మొదటి తరం హక్కులు వ్యక్తి స్వేచ్ఛకు, రెండవ తరం హక్కులు వ్యక్తి సంపూర్ణ వికాసానికి, మూడవ తరం హక్కులు యావత్ ప్రజానీకానికి సంబంధించినవి. ఈ హక్కులను సరియైన దృక్పథంతో అమలుపరచినపుడే మానవాళి మనుగడ సంక్షేమం సాధ్యమవుతుంది. మానవ హక్కుల అమలు పర్యవేక్షణకు సమితి ఒక ప్రత్యేక కమిటీని, మానవ హక్కుల హై కమీషనర్‌ను నియమించింది. బాలబాలికలు, మహిళలు, వర్ణ వివక్షతను నిర్మూలించడానికి సమితి చట్టాలను చేసింది.

**4. ధర్మకర్తృత్వ మండలి.**

వలసవాదం నుండి విముక్తి చెంది స్వపరిపాలనకు సిద్ధంగాలేని దేశాలను పరిపాలించడానికి ఆ దేశ ప్రజలు స్వతంత్ర్యంగా తమను తాము పాలించుకోవడానికి తగు శిక్షణనిచ్చుటకు ఏర్పడ్డదే - ధర్మకర్తృత్వమండలి. ఇందులో భద్రతామండలిలోని శాశ్వత సభ్యులు, సాధారణసభచే ఎన్నుకోబడిన 14 మంది తాత్కాలికసభ్యులు ఉంటారు. ఇది సాధారణసభ పర్యవేక్షణ క్రింద పనిచేయును. ఈ మండలి నేతృత్వంలోనే 1995 వరకు టాంజానియా, టోగోలాండ్, కామరూన్ మున్నగు దేశాలున్నాయి. నేడు ప్రపంచంలో ఏ ఒక్క దేశం వలస పాలన లేదు. అందువలన ఈ సంస్థ రద్దుకు సమితి తీర్మానించింది.

**5. ఆర్థిక సాంఘిక మండలి.**

ఐక్యరాజ్యసమితి అంగాలలో ఆర్థిక, సాంఘిక మండలి ఒకటి. ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక రంగాలలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ మండలి ఏర్పాటైంది. ఇందులో 54 మంది సభ్యులుంటారు. వీరిని సాధారణసభ ఎన్నుకుంటుంది. వీరి పదవీకాలము తొమ్మిది సంవత్సరాలు. మూడు సంవత్సరాలకొకసారి ఒక వంతు సభ్యులు పదవీ విరమణచేస్తారు. ఈ మండలి నిర్ణయాలను సాధారణ మెజారిటీతో ఆమోదించబడతాయి. ఇది అంతర్జాతీయ ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, మానవతా సంబంధమైన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తుంది. ఈ లక్ష్యసాధనలో ప్రపంచ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ విద్యా, వైజ్ఞానిక సంఘం మున్నగు ఏజెన్సీల సాయం తీసుకుంటుంది. ఈ సంస్థ చర్చలతో ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు పాల్గొనవచ్చును.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను వివరింపుము?**

ఐక్యరాజ్యసమితి రాజ్యాంగాన్ని 'చార్టర్' అంటారు. దీనిలో 19 అధ్యాయాలు, 111 నిబంధనలు కలవు. దీనికి పీఠిక కూడా కలదు. అందులో సమితి ఆశయాలు, లక్ష్యాలు, ప్రధాన సూత్రాలు వివరించబడినవి. సమితి చార్టర్‌పై 1945లో శాన్‌ఫ్రాన్సిస్‌కో సమావేశంలో 50 దేశాల ప్రతినిధులు సంతకం చేసి, ఆమోదించారు.

**2. ఐక్యరాజ్యసమితి ఆశయాలను నాలుగింటిని పేర్కొనుము?**

1) ప్రపంచదేశాల మధ్య తలయెత్తు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి, వారు యుద్ధాలకు దిగకుండా నిరోధించి, ప్రపంచశాంతిని కాపాడుట.

2) శాంతిని భంగపరచు రాజ్యాల దాడుల నుండి సభ్యరాజ్యాలను కాపాడుట.

3) స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం ప్రాతిపదికగా ప్రపంచదేశాల మధ్య సన్నిహిత, స్నేహ సంబంధాలు నెలకొల్పుట

4) ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, మానవీయ రంగాలలో ఉత్పన్నమయ్యే సమస్యలను అన్ని దేశాల సహాయ, సహకారాలతో పరిష్కరించుట

**3. ఐక్యరాజ్యసమితి ప్రధా సూత్రాలను నాలుగింటిని పేర్కొనుము?**

1) సమితిలో చేరిన సభ్యరాజ్యాలన్ని సమానమే.

2) శాంతిభద్రతలకు, న్యాయమునకు భంగము వాటిల్లకుండా సభ్యరాజ్యములు తమ విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనవలెను.

3) ఏ ఒక్క సభ్య దేశము మరొక సభ్య దేశముపై దురాక్రమణకు పాల్పడరాదు.

4) ప్రతి సభ్యదేశము అంతర్జాతీయ శాంతిస్థాపనలో సమితి గైకొనే చర్యలకు సహకరించాలి.

**4. వీటో అధికారమును వివరింపుము**

భద్రతామండలిలోని శాశ్వత సభ్యదేశాలకు 'వీటో అధికారము' ఇవ్వబడింది. దీనిననుసరించి భద్రతామండలిలో చర్చకు వచ్చే విధానపరమైన అంశాలలో రెండు వంతులు మెజార్టీ సభ్యుల ఆమోదంతో పాటు, శాశ్వత సభ్యదేశాల ఆమోదం కూడా తప్పనిసరి. ఈ శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్క దేశం తీర్మానాన్ని తిరస్కరించిన అది చెల్లదు. ఇట్టి తీర్మానాలు చెల్లకుండా చేయు శాశ్వతసభ్యులకిచ్చిన ప్రత్యేక అధికారాన్ని 'వీటోఅధికారం' అంటారు.

**5. విశ్వమానవ హక్కుల ప్రకటన తెల్పుము?**

విశ్వమానవ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఐక్యరాజ్యసమితి 1948, డిశంబర్, 10న విశ్వమానవ హక్కుల ప్రకటన చేసింది. ఈ ప్రకటనలో మానవ హక్కుల విస్తృత జాబితాను ప్రపంచంలోని ప్రజలందరూ జాతి, మత, వర్గ, లింగ విభేదము లేకుండా వర్తించునట్లు ప్రకటించినది. ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, పౌర, రాజకీయ హక్కులు ఇందులో పొందుపరచబడినవి.

**6. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిని గూర్చి తెల్పుము?**

ఐక్యరాజ్యసమితి పాలనాధిపతి ప్రధాన కార్యదర్శి. ఇతనిని భద్రతామండలి సిఫారసుపై సాధారణసభ నియమిస్తుంది. ఇతని పదవీకాలం 5 సంవత్సరాలు. ఇతను ఈ క్రింది విధులు నిర్వహిస్తాడు.

1) సమితి సచివాలయ ఉద్యోగులను నియమించి, వారి కార్యకలాపాలను పర్యవేక్షిస్తాడు.

2) అంతర్జాతీయ శాంతిభద్రతలకు భంగం కలిగించే విషయాలను భద్రతామండలి దృష్టికి తెస్తాడు.

3) సమితి బడ్జెట్‌ను తయారుచేసి, సాధారణసభకు నివేదిస్తాడు, మొదలగునవి.

**7. ఆర్థిక, సాంఘిక మండలిని గూర్చి వివరింపుము?**

ఐక్యరాజ్యసమితి అంగాలలో ఆర్థిక, సాంఘిక మండలి ఒకటి. ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక రంగాలలో అంతర్జాతీయ

సమకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ మండలి ఏర్పాటైంది. ఇందులో 54 మంది సభ్యులుంటారు. వీరిని సాధారణసభ ఎన్నుకుంటుంది. ఈ మండలి నిర్ణయాలను సాధారణ మెజారిటీతో ఆమోదించబడతాయి. ఇది అంతర్జాతీయ ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, మానవతా సంబంధమైన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తుంది. ప్రపంచ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునెస్కో వంటి సంస్థలు అనుబంధ సంస్థలుగా ఉంటాయి.

**8. ధర్మకర్తృత్వ మండలి గూర్చి వివరింపుము?**

వలసవాదం నుండి విముక్తి చెంది స్వపరిపాలనకు సిద్ధంగా లేని దేశాలను పరిపాలించటానికి, ఆ దేశప్రజలు స్వతంత్రంగా తమను తాము పాలించుకోవడానికి తగు శిక్షణ నిచ్చుటకు ఏర్పడ్డదే – ధర్మకర్తృత్వ మండలి. ఇందులో భద్రతామండలిలోని శాశ్వతసభ్యులు, సాధారణసభచే ఎన్నుకోబడిన 14 మంది తాత్కాలిక సభ్యులు ఉందురు. ఇది సాధారణసభ పర్యవేక్షణ క్రింద పనిచేయును. 1994 నవంబర్‌లో ధర్మకర్తృత్వ మండలిని రద్దుచేయబడినది. అందుకు కారణం వలస సాలన దేశాలు లేకపోవడం.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము.**

1. ఐక్యరాజ్యసమితి చార్టర్‌పై 1945లో ................ నగరంలో సంతకం చేయడమైనది. (శాన్‌ఫ్రాన్సిస్‌కో)
2. ఐక్యరాజ్యసమితి ప్రారంభంలో ఎన్ని దేశాలున్నాయి? (50)
3. ఐక్యరాజ్యసమితి ప్రధాన ఆశయమేమి? (ప్రపంచ శాంతిభద్రతల పరిరక్షణ)
4. భద్రతామండలిలో శాశ్వత సభ్యదేశాలకు............ నందు వీటో అధికారం ఉంటుంది. (భద్రతామండలి)
5. ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వమండలి ఎన్ని అధీన ప్రాంతాలను నిర్వహించింది. (11)
6. ఐక్యరాజ్యసమితిలోనే ప్రధాన అంశం అన్ని ప్రత్యేక ఏజెన్సీల కార్యకలాపాలను సమన్వయం చేస్తుంది. (ఆర్థిక, సాంఘిక మండలి)
7. ప్రస్తుత ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఎవరు? (బాన్‌కీమూన్)
8. అంతర్జాతీయ న్యాయస్థానంలోని న్యాయమూర్తులను ఎవరు ఎన్నుకొంటారు? (సాధారణసభ, భద్రతామండలి)
9. వలస నిర్మూలన ప్రకటన ఏ సంవత్సరంలో చేయబడింది? (1960)
10. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతకు వ్యతిరేకంగా సుదీర్ఘపోరాటం చేసిన నాయకుడు ఎవరు? (నెల్సన్‌మండేలా)
11. అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం ఏ రోజు పాటింపబడుతుంది? (డిసెంబర్, 10)
12. 1993 జరిగిన ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సమావేశం సిఫారసుల మేరకు ఏ పదవి ఏర్పాటైంది? (మానవహక్కుల హై కమీషనర్)

# 31

# ఐక్యరాజ్య సమితి - శాంతి ప్రక్రియలు

ప్రపంచ రాజ్యాలు శాంతి సాధనమే తమ అంతిమ ఆశయంగా భావిస్తున్నాయి. శాంతి లేనిచో ఆర్థికాభివృద్ధి, సామాజిక వికాసం, రాజకీయ స్వాతంత్ర్యాలు వంటి ఇతర ఆశయాలు సాఫల్యం చెందవని అవి విశ్వసిస్తున్నాయి. 20వ శతాబ్దంలో అత్యంత అధునాతన ఆయుధాల తయారీ వలన యుద్ధాలు సర్వ విధ్వంసానికి దారితీయగా, శాంతి అనేది అత్యంత ఆవశ్యకమైన అంశంగా గుర్తించబడింది. అటువంటి నేపథ్యంలో రెండో ప్రపంచ యుద్ధం ముగింపు నాటికి ఐక్యరాజ్యసమితి స్థాపించబడింది. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో శాంతి స్థాపనకు కృషి చేసే ఆశయంతో ఐక్యరాజ్య సమితి కొనసాగుతున్నది. రెండో ప్రపంచయుద్ధం తరువాత దాదాపు 300కిపైగా యుద్ధాలు సంభవించాయి. అయితే ఐక్యరాజ్యసమితి కృషి వలన మూడో ప్రపంచ యుద్ధ భీతి ఏర్పడలేదు.

**లక్ష్యాలు (Objectives):**

- దేశాల మధ్య వివాదాలు, ఉద్రిక్తతలు సంభవించినప్పుడు వాటిని నివారించేందుకు ఎటువంటి విధమైన మధ్యవర్తిత్వాన్ని ఐక్యరాజ్యసమితి అనుసరిస్తుందో తెలుసుకుంటారు;
- అంతర్జాతీయ శాంతి, భద్రతల నిర్వహణలో ఐక్యరాజ్యసమితి పనితీరుపై ప్రచ్ఛన్నయుద్ధ ప్రభావాన్ని గ్రహించగలుగుతారు;
- ఐక్యరాజ్యసమితి నిరాయుధీకరణ ప్రయత్నాల ప్రాముఖ్యతను వెల్లడించగలుగుతారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. నిరాయుధీకరణ విషయంలో ఐక్యరాజ్యసమితి చేసిన కృషిని చర్చించండి?**

జ: రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ రాజ్యాలన్ని ఆయుధాలను ఉత్పత్తి చేయటలో, సమకూర్చుకొనుటలో పోటీపడి అపార ధనాన్ని వెచ్చిస్తున్నాయి. దీని కొరకు 700 మిలియన్ డాలర్లు వెచ్చిస్తున్నాయని అంచనా, అణ్వస్త్ర రాజ్యాల విషయంలో చెప్పనక్కరలేదు. ఈ ఆయుధాల పోటీ తుదకు ప్రపంచ రాజ్యాల మనుగడకు ప్రశ్నార్థకం చేసాయి. ప్రపంచ దేశాల మధ్య అభద్రతాభావం పెరిగింది. యుద్ధం వస్తుందేమో, అది అణుయుద్ధంగా మారుతుందేమో, ఫలితంగా సర్వనాశనమౌతుందనే భీతి సర్వదా నెలకొంది. ఈ నేపథ్యంలో జనించిన భావమే నిరాయుధీకరణ. దీనికి తోడు ఆయుధాలకు వెచ్చించే ధనాన్ని తగ్గించుకొని ఆ ధనాన్ని ప్రజా సంక్షేమానికి ఎందుకు వినియోగించకూడదు? అనే భావం ఏర్పడింది.

**నిరాయుధీకరణ – అర్థము :–** నిరాయుధీకరణ అంటే రాజ్యాల సైనిక దళాల, ఆయుధాల తగ్గింపు, దాని నిర్మూలన లేదా వానిపై విధించే ఆంక్షలు అని అర్థం. నిరాయుధీకరణం అనేది ఏకపక్షం గాని, బహుళపక్షం గాని, ప్రాంతీయమైనదిగాని, పాక్షికమైనదిగాని, మరేదైనా కావచ్చు.

**నిరాయుధీకరణకు ఐక్యరాజ్యసమితి చేసిన కృషి :-**నిరాయుధీకరణ ఆవశ్యకతను ప్రపంచ దేశాలన్ని గుర్తించాయి. కాని ఆచరణలో ప్రతిదేశం తమ స్వీయ ప్రయోజనాలను కాపాడుకోవటానికే ప్రాధాన్యమిచ్చి, ఇతర రాజ్యాల ఆయుధాలపై ఆంక్షలు లేక పరిమితులు విధించటానికి యత్నిస్తుంది. తత్ఫలితంగా నిరాయుధీకరణ క్లిష్టమైన సమస్యగా పరిణమించింది. నిరాయుధీకరణకు నానాజాతిసమితి చేసిన యత్నాలు ఫలించలేదు. కాని ఐక్యరాజ్యసమితి నిరాయుధీకరణను సాధించడానికి చిత్తశుద్ధితో కృషిచేస్తుంది. ఈ కృషిలో భాగంగానే 1946లో అణుశక్తి సంఘాన్ని, 1954 నిరాయుధీకరణ కమీషన్ నియమించింది. 1955లో జెనీవా శిఖరాగ్ర సమావేశాన్ని ఏర్పాటుచేసింది. 1961 లో 18 రాజ్యాల నిరాయుధీకరణ కమిటీని నియమించింది. ఈ యత్నాలన్ని అగ్రరాజ్యాల ధోరణుల వలన విజయవంతం కాలేదు. అయినా నిరాయుధీకరణలో కొంత ప్రగతి సాధింపబడింది. అదెట్లనగా

**1.అణుపాటవ పరీక్షల నిషేధ సంధి -1963 :-** అమెరికా, రష్యా, బ్రిటన్‌లు వాతావరణంలోను, అంతరిక్షంలోను, సముద్రగర్భంలోను అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేదించే ముసాయిదా సంధిని అంగీకరించాయి.

**2. అణ్వస్త్ర విస్తరణ నివారణ సంధి :-** సాధారణ సభలోని 95 రాజ్యాల చొరవ మేరకు అణ్వస్త్ర నివారణ సంధి 1970లో అమలులోకి వచ్చింది. ఈ సంధిలోని ముఖ్యాశాలేమనగా:

ఎ) అణ్వస్త్ర రాజ్యాలు అణ్వస్త్రాలు లేని రాజ్యాలకు అణ్వస్త్రాలను అమ్మరాదు. వాటిని తయారు చేసు కొనుటలో సహకరింపరాదు.

బి) అణ్వస్త్రాలు లేని రాజ్యాలు అణు సామాగ్రిని శాంతియుత ప్రయోజనాలకే వినియోగించాలి. విశేషమంటే ఈ షరతులు నాటికే అణ్వస్త్రములు గల రాజ్యాలకు వర్తించవు. ఈ సంధిపై 102 అణ్వస్త్రరహిత రాజ్యాలు సంతకాలు పెట్టాయి. భారత్, ఇజ్రాయిల్ సంతకం చేయలేదు.

**3. 1994, మాస్కో డిక్లరేషన్ :-** 1994 మాస్కో డిక్లరేషన్‌లో అమెరికా, రష్యా, ఉక్రెయిన్ దేశాలు దేశాలు అణ్వాయుధాల నిర్మూలనపై సంతకాలు చేసాయి.

4. 1993లో రసాయనిక ఆయుధ నిల్వలపై, వాటి తొలగింపుపై అంతర్జాతీయ సమాజం పర్యవేక్షణలని అంగీకరించింది.

5. 1997లో లాండ్‌మైన్‌ల నిషేదాన్ని సమితి అంగీకరించింది.

**ముగింపు :-** ఏది ఏమైనా 1996 లో సాధారణసభలో ప్రవేశపెట్టిన సమగ్ర అణుపాటవ పరీక్షల నిషేద ఒప్పందం (Comprehensive Test Ban Treat) కార్యరూపం దాల్చనిదే నిరాయుధీకరణ సాధించుట కష్టం. ఆచార్య ష్లైచర్ (Shleicher) అనినట్లు, రాజ్యాల మధ్య పూర్తి విశ్వాసముంటే ఆయుధాలు అవసరంలేదు. అప్పుడు నిరాయుధీకరణ సమస్య కాదు. కనుక ప్రపంచ రాజ్యాలని శాంతిభద్రతల ప్రాతిపదికగా క్రమబద్ధం చేయుటే నేటి కర్తవ్యం.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. ప్రపంచంలో శాంతి నెలకొల్పడంలో ఐక్యరాజ్యసమితి చేపట్టిన నాలుగు ప్రధాన కార్యకలాపాలు ఏవి?**

ఐక్యరాజ్యసమితి ప్రపంచశాంతికి తన అంశాల ద్వారా, ఏజెన్సీల ద్వారా సర్వదా కృషిచేస్తుంది. సభ్యదేశాలు తమ వివాదాలకు సైనికశక్తితో గాక శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే తీర్మాలనాలను సమితి అనేకసార్లు ఆమోదించింది. అయితే ఈ తీర్మానాలకు, ప్రకటనలకు సభ్యదేశాలు విధిగా బద్దులైయుండాలనే నియమం లేదు. ఇది సభ్యదేశాల నైతికపరమైన అంశం. కొన్ని సందర్భాలలో సభ్యదేశాలు మధ్య వివాదాలు ముదిరి యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి శాంతిస్థాపనకు నాలుగు ప్రధాన కార్యకలాపాలకు ఎంచుకొంది. అవి ఏమనగా:

1. ఆయుధాల వాడకం జోలికి పోకుండా, దేశాల మధ్య సంప్రదింపులకు మధ్యవర్తిత్వానికి దోహదపడటం.

2. యుద్ధం చేస్తున్న దేశాలలోని వివిధ ప్రాంతాలలో కాల్పులు జరుగుతుండగా శాంతిసంబంధమైన కార్యకలాపాలు నిర్వహించడం.
3. కల్లోలిత ప్రాంతాలలో జోక్యం చేసుకొని శాంతి పునరుద్ధరణకై కొన్ని దేశాలు ప్రయత్నించేందుకు అవసరమైన అనుమతులను ఇవ్వడం.
4. లాండ్‌మైన్స్, రసాయనిక ఆయుధాలు వంటి యుద్ధపరికరాలను పూర్తిగా నిషేధించేందుకు లేదా పరిమితం చేసేందుకు ఉద్దేశించిన నిరాయుధీకరణను సాధించడం.

**2. ఐక్యరాజ్యసమితి ఏ ఏ దేశాల మధ్య ఘర్షణలను నివారించిందో ఉదాహరణలతో వివరించండి?**

ఐక్యరాజ్యసమితి వివిధ దేశాల మధ్య ఘర్షణలను నివారించటంలో చాలా విజయాలు సాధించింది.

1. 1947లో ఇండోనేషియాపై హాలండ్ దురాక్రమణను ఆపి, ఇండోనేషియా స్వతంత్రదేశంగా ఆవిర్భవించుటకు దోహదం చేసింది.
2. 1948లో పాకిస్థాన్ కాశ్మీర్‌పై దాడిచేసినపుడు, భారతదేశాన్ని ప్రతిఘటించినపుడు ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణకు ఆదేశించింది.
3. 1986లో ఈజిప్టు సూయజ్‌కెనాల్‌ను స్వాధీనం చేసుకున్నప్పుడే బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయిల్ సైన్యాలు కాలువ ప్రాంతాన్ని ఆక్రమించాయి. భద్రతామండలి జోక్యంతో సూయజ్ సమస్య పరిష్కారమైంది.
4. పశ్చిమాసియాలో అరబ్, ఇజ్రాయిల్ మధ్య సంఘర్షణలు జరిగినపుడు సమితి పరిశీలకులను పంపి కాల్పుల విరమణను పాటించేటట్లు చేసింది.
5. 1987లో ఆఫ్ఘనిస్తాన్ నుండి సోవియట్ సైనికదళాలను ఉపసంహరింపజేయకలిగింది.
6. ఇరాన్-ఇరాక్ యుద్ధాన్ని ఆపింది. వియత్నాం సమస్యను పరిష్కరించింది. 1990లో ఇరాక్ ఆక్రమణ నుండి కువైట్ విముక్తి కల్గించింది. ఇట్లు ఎన్నో విజయాలు సాధించినా, కాశ్మీర్ సమస్యను గాని, పాలస్తీనా సమస్యను గాని, దక్షిణాఫ్రికాలో సాగే జాతుల పోరాటాలను గాని పరిష్కరించుటలో విఫలమైంది. తత్ఫలితంగా ఆ ప్రాంతాలలో నేడు ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి.

**3. ఐక్యరాజ్యసమితి విధించిన వివిధ రకాల సైనికేతర ఆంక్షలు ఏవి?**

సాధారణంగా సమితి సభ్యదేశాల మధ్య వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని విజ్ఞప్తిచేసింది. ఒకవేళ సభ్యదేశం ఈ విజ్ఞప్తిని ఖాతరుచేయకుండా మరొక సభ్యదేశంపై దాడిచేస్తే సమితి నిస్సహాయంగా చూస్తూ ఊరుకోదు. దురాక్రమణకు పాల్పడ్డ దేశంపై భద్రతామండలి ఆంక్షలు విధించే అధికారం ఉంది. ఆంక్షలు అనేవి దురాక్రమణకు పాల్పడిన దేశాన్ని లేదా ప్రపంచశాంతికి భంగంగా వ్యవహరించే దేశాన్ని వెలివేసి, ఏకాకిగా చేసే కఠినమైన వ్యూహం. ఇందుకు భద్రతామండలి తొలుత సైనికేతర ఆంక్షలు విధిస్తుంది. ఈ సైనికేతర ఆంక్షలు అనేక రకాలు. అవి ఏమనగా: దురాక్రమణకు పాల్పడిన దేశంతో సభ్యదేశాలు దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోవడం, ఆయుధాలు, మందుగుండు సామాగ్రుల కోత, చమురు, ఔషధాలు, ఆహార పదార్థాలతో సహా అన్ని రకాల ఎగుమతులు, దిగుమతులపై నిషేదం, విదేశాలలోని బ్యాంకు ఖాతాల స్థంభన, కమ్యూనికేషన్, రవాణా సదుపాయాల తెగతెంపులు మున్నగునవి. ఒక విధంగా ఆర్థిక దిగ్బంధము విధించుట. ఇప్పటి వరకు సమితి 25 సార్లు సైనికేతర ఆంక్షలు విధించి విజయాన్ని సాధించింది. ఇందుకు ఉదాహరణలు: దక్షిణాఫ్రికాలోని శ్వేత ప్రభుత్వంపై, కువైట్‌పై దురాక్రమణకు పాల్పడిన ఇరాక్‌పై విధింపబడిన ఆంక్షలు. కాని ఉగ్రవాదంపై సమితి ఆంక్షలు విజయవంతం కాలేదు.

**4. ఐక్యరాజ్యసమితి తన సైనిక చర్యలను కొనసాగించే విషయంలో సొంత సైనికదళాలను ఎందుకు ఏర్పాటు చేసుకోలేకపోయింది?**

దురాక్రమణకు పాల్పడిన సభ్యదేశం సైనికేతర ఆంక్షలకు లొంగని పరిస్థితులలో సైనిక చర్యలను గైకొనే అధికారం

భద్రతామండలికి ఉంది. ఇట్టి దురాక్రమణకు పాల్పడిన దేశాలపై దాడి జరిపేందుకు సమితికి ప్రత్యేక సైన్యం లేదు. సమితి ప్రధాన కార్యదర్శి నియంత్రణలో సమితికి ప్రత్యేక సైన్యం ఉండాలనే ప్రతిపాదన ఉంది. కాని అగ్రరాజ్యాలైన అమెరికా, సోవియట్ రష్యాల మధ్య గల విభేదాలు, ప్రచ్ఛన్న యుద్ధం, వీటో అధికారం వలన ఇది కార్యరూపం దాల్చలేదు. అంతట సమితి సభ్యదేశాలు అందించే సైనిక దళాలను ఉపయోగించు కుంటుంది. కొన్ని సందర్భాలలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ మున్నగు దేశాలు సమితి అనుమతితో దురాక్రమణకు పాల్పడిన దేశాలపై సైనికచర్య గైకొంటుంది.

ఉదా: దక్షిణకొరియా పై ఉత్తరకొరియా దాడిచేసినపుడు సమితి సైనికచర్యలకు ఉపక్రమించింది. ఇరాక్ సైనికదళాలను కువైట్ నుండి ఖాళీచేయించడంలో (మొదటి గల్ఫ్ యుద్ధం-1991) అమెరికాకు అధికారం ఇచ్చింది. అటులనే సోమాలియా (1992), బోస్నియా(1994), లైబీరియా(2003) వంటి దేశాలలో అంతర్యుద్ధాలు ఏర్పడినపుడే అమెరికా దాని మిత్రదేశాల సైనికదళాలు రంగంలోకి దిగాయి. సమితి అనుమతితో ఫ్రాన్స్, ఆస్ట్రేలియా సైనికదళాలు తూర్పు తిమోర్, రువాండాలో శాంతిభద్రతల పునరుద్ధరణకు ముందుకు వచ్చాయి. అయితే ఆయాదేశాల సైనికచర్యలపై ఎన్నో విమర్శలు వచ్చాయి. కనుక సమితికి ప్రత్యేక సైన్యం లేకపోయినా సైనికచర్యలకు ప్రత్యామ్నాయం లభించింది. 2003లో ఇరాక్‌పై అమెరికా దాడిచేస్తే ఐక్యరాజ్యసమితి ఏమీ చేయలేకపోయింది. ఏకధృవ ప్రపంచాధినేతయైన అమెరికాను ఎట్లు కట్టడిచేయాలి అనేది ప్రశ్న.

**5. శాంతి నిర్వహణ అంటే ఏమిటి? శాంతి నిర్వహణ కార్యకలాపాలు ఏ ఉద్దేశంతో నిర్వహింపబడతాయి?**

శాంతినిర్వహణ అంటే ప్రపంచంలో యుద్ధాన్ని నివారించి శాంతిని నెలకొల్పడం. ఈ శాంతి నిర్వహణలో ఐక్యరాజ్యసమితి అనేక కార్యకలాపాలను చేపడుతుంది. ఈ కార్యకలాపాలు, మధ్యవర్తిత్వం, సైనికేతర ఆంక్షలు విధించడం, సైనిక చర్యలు గైకొనడం గాకుండా శాంతిపరిరక్షక దళాలను పంపడం. ఈ శాంతి స్థాపన కార్యకలాపాలను సమితి 1948లో అనగా అరబ్-ఇజ్రాయిల్ సంఘర్షణలోనే ప్రారంభించింది. నాటి నుండి నేటి వరకు దాదాపు 60కి పైగా సమితి శాంతిస్థాపన పరిరక్షక దళాలు ఆఫ్రికా, ఆసియా, ఐరోపా దక్షిణ అమెరికాలలో తమ కార్యకలాపాలను నిర్వహించాయి. భారత్ పాకిస్థాన్‌ల మధ్య కూడా 1949లో, 1965లో ఐక్యరాజ్యసమితి సైనిక పరిశీలన బృందాలను పంపింది. 1956లో సూయజ్‌కెనాల్ వివాదంలో ఆరువేల అత్యవసర దళాలను పంపి, యుద్ధం జరగకుండానే ఈజిప్టులోని విదేశీ సైన్యాలను ఉపసంహరింపచేసింది. 1960లో కాంగోలో విదేశీ రాజ్యాల జోక్యాన్ని నివారించి, అంతర్గత విచ్ఛిన్నకర శక్తుల ప్రమాదం నుండి కాపాడేందుకు పెద్ద ఎత్తున శాంతిపరిరక్షక దళాలను పంపింది. 1993లో కాంబోడియాలో ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపనకు సమితి పరిరక్షకదళాలు విశేష కృషిచేసాయి. అయినా అన్ని సందర్భాలలో సమితి పరిరక్షకదళాలు విజయాన్ని సాధించలేదు. ఉదా: పూర్వపు యుగోస్లోవియా, సోమాలియా, రువాండాలలో సమితి శాంతి పరిరక్షక దళాలు పూర్తిగా విఫలమైనాయి. ఏమైనా ఐక్యరాజ్యసమితి శాంతియత్నాలకు చేసిన కృషికి 1988లో నోబల్‌శాంతి బహుమతి లభించుట గర్వకారణం.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. నిరాయుధీకరణను వివరింపుము?**

ప్రపంచాన్ని యుద్ధ భయం నుండి రక్షించడానికి, శాంతిని నెలకొల్పడానికి నిరాయుధీకరణ పద్ధతి అవసరం. నిరాయుధీకరణ అంటే, "రాజ్యాల సైనికదళాల, ఆయుధాల తగ్గింపు, దానిని నిర్మూలన లేదా వాటిపై విధించే ఆంక్షలు అని అర్థం". సాధారణంగా రెండు లేదా అంతకన్నా ఎక్కువ రాజ్యాలు పరస్పరం ఆమోదంతో ఆయుధాలు కలిగిఉండే విధానాన్ని క్రమబద్ధం చేయడం. నిరాయుధీకరణ వలన యుద్ధ ప్రేరణ తగ్గుతుంది. నిరాయుధీకరణ రెండు రకాలు. అవి: 1) సాధారణ నిరాయుధీకరణ 2) విస్తృతమైన మరియు పటిష్టమైన నిరాయుధీకరణ

**2. యన్.పి.టి. లేదా అణ్వస్త్ర విస్తరణ నివారణ సంధిని వివరింపుము?**

ఐక్యరాజ్యసమితి సాధారణసభ 95 రాజ్యాల మద్దతుతో అణ్వస్త్ర విస్తరణ నివారణ సంధిని సిఫారసు చేసింది. 1968 జూలై 1న, మాస్కో, వాషింగ్టన్, లండన్ నగరాలలో "అణ్వస్త్ర విస్తరణ నివారణ సంధి" సభ్యరాజ్యాల సంతకాల కోసం సిద్ధం చేయబడింది. ఈ సంధిపై 102 రాజ్యాలు సంతకాలు చేసినవి. ఈ సంధి 1970 మార్చి 5న, అమలులోకి వచ్చింది. అణ్వస్త్రాలు లేని రాజ్యాలను వాటిని సమకూర్చుకోకుండా నిరోధించడమే ఈ సంధి ముఖ్య లక్ష్యము.

**3. సి.టి.బి.టి. లేదా అణుపరీక్ష నిషేధ ఒప్పందంను వివరింపుము?**

సి.టి.బి.టి. అనగా "సమగ్ర అణుపరీక్ష నిషేధ ఒప్పందం". అగ్రరాజ్యాలు ప్రపంచంలోని వర్ధమానదేశాలు అణుపరీక్షలు మరియు అణ్వాయుధాలను ఉత్పత్తి చేయకుండా నిరోధించడానికి రూపొందించిన పథకమే సి.టి.బి.టి. ఈ ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలు సి.టి.బి.టి.లోని నిబంధనలను ఉల్లంఘించరాదు. అయితే ఈ ఒప్పందం వివక్షతాపూరితంగా ఉందని భారత్ దైర్యంగా సి.టి.బి.టి. వ్యతిరేకించింది.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

**1. ఖాళీలను పూరింపుము.**

1. అంతర్జాతీయ శాంతిభద్రతలకు అంకితమైన అత్యంత ప్రధానమైన సంస్థ పేరు? (ఐక్యరాజ్యసమితి)
2. వివాదాల పరిష్కారం విషయంలో ఐక్యరాజ్యసమితి విధించే ఆంక్షలు సభ్యదేశాలన్నింటికీ వర్తిస్తాయా?(వర్తించవు)
3. వివాదానికి సంబంధించి మధ్యవర్తులు చేసే పరిష్కారాన్ని సభ్య రాజ్యాలన్ని విధిగా అనుసరిస్తాయని చెప్పలేము? (నిజం)
4. 2003లో పాలస్తీనా ఆక్రమిత ప్రాంతంలో ఇజ్రాయిల్ అడ్డుగోడ కట్టడాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం ఏమని తీర్పు ఇచ్చింది? (చట్టవిరుద్ధమని)
5. భద్రతామండలి విధించే సైనికేతర ఆంక్షలను సభ్యదేశాలు పాటించాలన్న నియమం ఉన్నదా? (లేదు)
6. అంతర్జాతీయ శాంతిభద్రతల నిర్వహణ ఐక్యరాజ్యసమితి వద్ద సభ్యదేశాలు సమకూర్చే............. ఉంటాయి. (సైనికదళాలపై)
7. ఐక్యరాజ్యసమితి ఉత్తరకొరియాపై సైనికచర్యను తీసుకొనే అవకాశాన్ని ఏ దేశానికిచ్చింది? (అమెరికా)
8. 2003లో ఇరాక్‌పై రెండవ గల్ఫ్ యుద్ధం చేయటానికి ఐక్యరాజ్యసమితి అమెరికాకు అనుమతి ఇచ్చిందా? (ఇవ్వలేదు)
9. ప్రపంచంలోని వివిధ దేశాలలో శాంతి స్థాపనకు, నిర్వహణకు ఐక్యరాజ్యసమితికి చెందిన ఎన్ని శాంతి పరిరక్షక దళాలు వినియోగింపబడ్డాయి? (60)
10. 1993లో ............... దేశంలో శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించేందుకు ఐక్యరాజ్యసమితి తరపున భారీ యుద్ధ కార్యక్రమం నిర్వహింపబడింది. (కాంబోడియా)
11. .......................... సంధి అణ్వస్త్ర రాజ్యాలకు, అణ్వస్త్ర రహిత రాజ్యాలకు మధ్య వివక్ష చూపింది. (సమగ్ర అణ్వస్త్ర నిషేధ)
12. ప్రపంచ మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన ఆయుధాలేవి? (అణ్వస్త్ర ఆయుధాలు)
13. సి.ఐ.బి.టి. ఒప్పందం ఐక్యరాజ్యసమితి సాధారణసభచే ఏ సంవత్సరంలో ప్రతిపాదించబడింది? (1996)

# 32

# ఐక్యరాజ్యసమితి - ఆర్థిక, సాంఘిక అభివృద్ధి

ఐక్యరాజ్యసమితి, దాని ఉప అంగాలు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఆర్థిక ప్రగతి, సాంఘిక సుస్థిరతలతోనే ప్రపంచశాంతి సాధ్యపడుతుందని సమితి విశ్వసిస్తుంది. సమితికి గల ఎక్కువ భాగం వనరులు ఈ రకంగానే వినియోగించబడుతున్నాయి. 1960ల తరువాత కొత్తగా స్వాతంత్ర్యం పొందిన రాజ్యాల సంఖ్య పెరిగిన నేపథ్యంలో, సమితి వనరులు ఈ రాజ్యాల అభివృద్ధికై వినియోగించబడుతున్నాయి. పేదరిక నిర్మూలన, గృహ వసతి, ఆహార భద్రత, వ్యాధి నివారణ మొదలైన అంశాలపై సమితి శ్రద్ధ వహిస్తోంది.

**లక్ష్యాలు (Objectives)**

ఈ పాఠం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలను గ్రహిస్తారు.

- ఐక్యరాజ్యసమితి చేపట్టిన సాంఘిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను గుర్తిస్తారు.
- సమితి ద్వారా ఏ సంస్థలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నాయో తెలుసుకుంటారు.
- అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సంస్థల, ఏజెన్సీల విధి నిర్వహణను తెలుసుకుంటారు.
- ఎన్నో అవరోధాలున్నా, సమితి జోక్యంతో సభ్యదేశాలు అభివృద్ధి దిశగా నడవగలగుతున్నవని గ్రహిస్తారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. ఆర్థిక, సాంఘిక ప్రగతికి సమితి చేసే ప్రయత్నాలను తెలియజేయండి?**

జ: ప్రపంచంలో శాంతిస్థాపన నెలకొల్పడానికి యుద్ధాన్ని నివారించాలి. యుద్ధానికి ముఖ్యకారణాలు కేవలం రాజకీయపరమైనవే కాదు. అవి సాంఘిక, ఆర్థిక పరమైనవి. సాంఘిక, ఆర్థిక అంశాలైన అసమానత్వం, పేదరికం, నిరక్షరాస్యతను నిర్మూలించినపుడే ప్రపంచశాంతికి సుగమమైన మార్గం ఏర్పడుతుంది. ఈ లక్ష్యసాధనకే సమితి అని ఆర్థిక, సాంఘిక మండలి ఏర్పడింది. నేటి ప్రపంచరాజ్యాలను వాని ఆర్థికవ్యవస్థను బట్టి అభివృద్ధి చెందిన లేక సంపన్నదేశాలుగా, అభివృద్ధి చెందుతున్న దేశాలుగా లేక పేదదేశాలుగా వర్గీకరిస్తున్నారు. అమెరికా, ఐరోపా రాజ్యాలు సంపన్న దేశాలు. ఈ దేశాల ప్రజల జీవనప్రమాణం, పారిశ్రామికవృద్ధి శాతం, విద్య, వైద్య పరిమాణాల స్థాయి ఎక్కువ. ఈ దేశాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థను శాసిస్తున్నాయి. పెక్కు ఆసియా, ఆఫ్రికా దేశాలు బడుగు లేక అభివృద్ధి చెందుతున్న దేశాలు. వీనిని తృతీయ ప్రపంచ దేశాలని కూడా పిలుస్తారు. ఈ దేశాలలో పేదరికం, నిరక్షరాస్యత, అనారోగ్యం తాండవిస్తుంది.

ఈ నేపథ్యంలో సమితి బడుగు లేక అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక, సాంఘిక, అభ్యున్నతి కృషిచేయుటకు అనేక చర్యలు గైకొన్నది. అవి ఏమనగా:

ఎ) 1960లో United Nations Development Programme (UNDP), United National Indusraial Development Organisation (UNIDO) సంస్థలు స్థాపించబడ్డాయి.

బి) 1964లో United Nations Conference on Trade and Development (UNCTAD) అను సంస్థను స్థాపించింది. ఈ సంస్థ అభివృద్ధి చెందుతున్న రాజ్యాల వాణిజ్య వ్యవహారాల పర్యవేక్షణకై ఏర్పాటుచేయడం జరిగింది. తృతీయ ప్రపంచ రాజ్యాల వర్తకం, వాణిజ్యం లాభసాటిగా వృద్ధిచెందేందుకు ఈ సంస్థ విశేషంగా కృషిచేసింది.

సి) అభివృద్ధిచెందుతున్న దేశాల ప్రయోజనాలను కాపాడటానికి UNCTAD, సమితి సాధారణసభ సంయుక్తంగా నూతన అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ ఏర్పడాలని 1974లో తీర్మానించింది. దీనినే New International Economic Order గా పిలిచారు. కాని అభివృద్ధి చెందిన రాజ్యాలు సహకరించక పోవుటతో ఈ సంస్థ కార్యరూపం దాల్చలేదు.

సి) సంపన్నదేశాలు తమ స్వీయప్రయోజనాలకే ప్రాముఖ్యతనిచ్చి అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వనరులను దోచుకొనే రీతిలో వ్యవహరిస్తున్నాయి. తత్ఫలితంగా తృతీయ ప్రపంచ రాజ్యాలు ఋణభారంతో సతమతమౌతూ IMF (International Monetary Fund), IBRD (International Bank for Reconstruction and Development) సంస్థల నుండి ఋణాలు స్వీకరించే స్థాయికి చేరుకున్నాయి.

**ముగింపు :-** ఆర్థిక వ్యత్యాసాలు ఎలాయున్నా ప్రపంచంలోని పెక్కు సామాజిక సమస్యలు ముఖ్యంగా పేదరిక నిర్మూలన, సార్వత్రిక ప్రాథమిక విద్య, స్త్రీ విముక్తి, ఆరోగ్యం, మాతశిశుపోషణ, సంరక్షణ, మానవ హక్కులు మున్నగు అంశాలపై గణనీయమైన ప్రగతినే సాధించింది. ఇందుకు U.N.E.S.C.O., W.H.O., U.N.I.C.E.F., I.L.O., వంటి సంస్థల ద్వారా సాంఘిక, ఆర్థిక మండలి కృషిచేస్తుంది.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. ప్రపంచ బ్యాంకు విధులను IBRD తెలియజేయండి?**

ప్రపంచ దేశాల ఆర్థికాభివృద్ధికి, ఆర్థిక పునర్నిర్మాణానికి 1946లో ఏర్పడినదే ప్రపంచబ్యాంక్. దీనిని IBRD అనగా International Bank for Reconstruction and Development కఅని కూడా పిలుస్తారు. ఇందులో 150కు పైగా దేశాలున్నాయి. దీని ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో కలదు. దీనికి అధ్యక్షుడు, పాలనా నిర్వహణాధికారి, పాలకమండలి ఉంటుంది. వీనిని సభ్యదేశాలు వాటి పెట్టుబడి వాటాల ప్రకారం వైయిటెడ్ ఓటింగ్ (Weighting Voting) ద్వారా ఎన్నుకొంటారు.

ఎ) ప్రపంచ ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరచుట

బి) యుద్ధంలో దెబ్బతిన్న రాజ్యాలకు సాయపడుట

సి) ఆర్థికంగా వెనుకబడిన సభ్య రాజ్యాలలో ఆర్థికాభివృద్ధిని సాధించటానికి అవసరమైన నిధులను, సాంకేతిక సహాయాన్ని సమకూర్చుట.

డి) ఉత్పత్తులను అధికం చేయడానికి పెట్టుబడులు పెట్టుట మున్నగునవి. ఈ విధుల నిర్వహణకు IDA (International Development Association) IFC (International Financial Corporation) లను సంస్థలు ఏర్పాటుచేయబడెను.

ప్రపంచ బ్యాంకు ఇచ్చే ఋణాలు రెండు రకాలు.

**1. దీర్ఘకాలిక ఋణాలు :–** మౌలికవసతులు, పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సదుపాయాల పాఠశాలల నిర్మాణం, పారిశుధ్యం, ఈ కోవకు చెందినవి.

**2. స్వల్పకాలిక ఋణాలు :–** ఇవి మార్కెట్ల పునర్వ్యవస్థీకరణకు, రాజకీయ, ఆర్థిక సంస్కరణలకు ఉపకరించేవి. ఇప్పటి వరకు ప్రపంచబ్యాంక్ 300 మిలియన్ డాలర్ల ఋణసహాయం అందచేసినట్లు అంచనా. ఇందులో అధిక పెట్టుబడులు సంపన్న దేశాలవే. కనుక వాని కనుసన్నలలో ఇది పనిచేస్తుంది. ఇది సమితికి జవాబుదారీకాదు. ఈ బ్యాంక్ నుండి అత్యధిక ఋణసహాయము పొందిన దేశం భారత్. దీనికొరకు ప్రపంచ బ్యాంక్ ఒక ప్రత్యే నిధిని "Aid India Club" ఏర్పాటుచేసింది.

## 2. U.N.D.P. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను గూర్చి వివరించండి?

సమితి అర్థిక, సాంఘిక మండలి తన విధి నిర్వహణలో అనేక కమీషన్‌లు, ప్రత్యే ఏజన్సీల ద్వారా పనిచేస్తుంది. ఉదా: ఐరోపా, ఆసియా – పసిఫిక్, లాటిన్, ఆఫ్రికా, పశ్చిమాసయా – ఆర్థిక కమీషన్‌లు (Economic Commission) ఇవికాక అనేక ప్రత్యేక ఏజెన్సీల ద్వారా కూడా పనిచేస్తుంది. ఈ ప్రత్యేక ఏజెన్సీలే UNDP, UNICEF, WHO, UNESCO మున్నగునవి.

**U.N.D.P.:–** ఈ ఏజెన్సీలలో ముఖ్యమైనవి 1965లో స్థాపించబడిన U.N.D.P. (United Nations Development Programme) ఇది ధన సహాయం చేయదు. కాని సాంకేతికపరమైన శిక్షణ ఇస్తుంది. U.N.D.P. చేపట్టిన ప్రాజెక్టులలో ముఖ్యమైనవి.

1) లింగవివక్షతను తగ్గించడం

2)ఆహార భద్రత, స్త్రీల సాధికారత

3)గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వైద్యసదుపాయాల విస్తరణ మున్నగునవి.

ఇంతవరకు ఈ సంస్థ 40 మిలియన్ డాలర్లు ఖర్చుపెట్టింది. 2001 లో U.N.D.P. ఒక కొత్త డెమోక్రటిక్ గవర్నెన్స్ ట్రస్ట్ ఫండ్‌ను మొదలుపెట్టింది. ఈ ఫండ్‌ను పబ్లిక్‌రంగ సంస్కరణలకు, పార్లమెంటరీ వ్యవస్థల మెరుగుదలకు, వివాదాల పరిష్కారానికి శాంతిని పెంపొందించేందుకు వినియోగిస్తారు. 2004 లో భారత ప్రభుత్వం U.N.D.P. తో కలిసి కచ్ ప్రాంతంలో ఇందన వనరుల వినియోగం కోసం ప్రయత్నించింది.

## 3. UNICEF లేదా అంతర్జాతీయ బాలల అత్యవసర నిధిని వివరింపుము?

UNICEF ప్రపంచంలోని బాలబాలికల, ముఖ్యంగా బడుగువర్గాల పిల్లల సంక్షేమం కోసం 1946 లో అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి ఏర్పడింది. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ పట్టణము. ప్రాథమిక ఆరోగ్యం, విద్య, మలేరియా వ్యాధి నిర్మూలన, పౌష్టికాహారం, గ్రామీణాభివృద్ధి, కుటుంబ, శిశు సంక్షేమం మొదలగునవి దీని కార్యక్రమాలు. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లలో ఫ్లోరైడ్ బారినుండి పిల్లలను కాపాడటానికి కూడా ఈ సంస్థ గణనీయమైన కృషిచేస్తుంది.

**4. W.H.O., లేదా ప్రపంచ ఆరోగ్య సంస్థను గూర్చి వివరింపుము?**

ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో స్థాపించబడింది. దీని ప్రధాన కార్యాలయము జెనీవా. దీని లక్ష్యాలు. 1) వ్యాధినివారణ, వ్యాధి నిర్మూలన 2) వ్యాధులు విస్తరించకుండా చర్యలు చేపట్టుట, ప్రపంచవ్యాప్తంగా ప్రబలే క్షయ, మలేరియా, పోలియో మున్నగునవి నివారణకు, నిర్మూలనకు అనేక చర్యలు గైకొంటున్నది. పొగాకు వాడకం కష్ట, నష్టాలపై ప్రజలను చైతన్యవంతులను చేస్తుంది. పరిశోధనల ఫలితంగా కనుగొన్న కొత్త వాక్సిన్‌ల గురించి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తుంది. గత 20 సంవత్సరాలుగా HIV (Human Immuno Deficiency) వ్యాధి ప్రబలటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రచారం ద్వారా అపోహలను తొలగించి తక్షణ చర్యలు చేపట్టటానికి ప్రపంచ దేశాలతో సహకరిస్తుంది.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1.ప్రపంచబ్యాంకు విధులను తెల్పుము?**

ప్రపంచదేశాల ఆర్థికాభివృద్ధికి, ఆర్థిక పునర్‌నిర్మాణానికి 1946లో ప్రపంచబ్యాంకు ఏర్పడినది. ఇందులో 150కు పైగా సభ్యదేశాలున్నాయి.

**విధులు :-**

1) ప్రపంచ ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరచుట

2) యుద్ధంలో దెబ్బతిన్న రాజ్యాలకు సాయపడుట

3) ఆర్థికంగా వెనుకబడిన సభ్య రాజ్యాలలో ఆర్థికాభివృద్ధిని సాధించడానికి అవసరమైన విధులను, సాంకేతిక సహాయాన్ని సమకూర్చుట, మొదలగునవి.

**2. U.N.D.P. లేదా యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను గూర్చి వివరించండి?**

U.N.D.P. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి సంస్థలలో ముఖ్యమైనవి. ఇది 1965లో స్థాపించబడినవి. ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలలో పనిచేస్తుంది. ఇది ధన సహాయం చేయదు. కాని సాంకేతికపరమైన శిక్షణ ఇస్తుంది. U.N.D.P. చేపట్టిన ప్రాజెక్టులలో ముఖ్యమైనవి.

1) లింగవివక్షతను తగ్గించడం

2)ఆహార భద్రత, స్త్రీల సాధికారత

3)గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వైద్యసదుపాయాల విస్తరణ మున్నగునవి.

**3. UNICEF లేదా అంతర్జాతీయ బాలల అత్యవసర నిధిని వివరింపుము?**

ప్రపంచంలోని బాలబాలికల, ముఖ్యంగా బడుగువర్గాల పిల్లల సంక్షేమం కోసం 1946 లో అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి ఏర్పడింది. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ పట్టణము. ప్రాథమిక ఆరోగ్యం, విద్య, మలేరియా వ్యాధి నిర్మూలన, పౌష్టికాహారం, గ్రామీణాభివృద్ధి, కుటుంబ, శిశు సంక్షేమం మొదలగునవి దీని కార్యక్రమాలు. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లలో ఫ్లోరైడ్ బారినుండి పిల్లలను కాపాడటానికి కూడా ఈ సంస్థ గణనీయమైన కృషిచేస్తుంది.

### 4. W.H.O., లేదా ప్రపంచ ఆరోగ్య సంస్థను గూర్చి వివరింపుము?

ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో స్థాపించబడింది. దీని ప్రధాన కార్యాలయము జెనీవా. ప్రపంచ ప్రజలందరికి అత్యున్నత స్థాయిని, ఆరోగ్యాన్ని చేకూర్చుటకు కృషిచేస్తుంది. దీని లక్ష్యాలు. 1) వ్యాధినివారణ, వ్యాధి నిర్మూలన 2) వ్యాధులు విస్తరించకుండా చర్యలు చేపట్టుట, ప్రపంచవ్యాప్తంగా ప్రబలే క్షయ, మలేరియా, పోలియో మున్నగునవి నివారణకు, నిర్మూలనకు అనేక చర్యలు గైకొంటున్నది. పొగాకు వాడకం కష్ట, నష్టాలపై ప్రజలను చైతన్యవంతులను చేయుట మొదలగునవి.

### 5. నూతన అంతర్జాతీయ ఆర్థిక విధానమును వివరింపుము? (NIEO)

ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక విధానములో "రాజ్యాల మధ్య తీవ్రమైన అసమానతలు నెలకొని ఉండటం వల్ల, ఆ వ్యవస్థలోని లోపాల కారణంగాను 'నూతన అంతర్జాతీయ ఆర్థికవిధానం ఆవశ్యకత ఏర్పడింది. 1974 ఏప్రిల్-మే నెలలో జరిగిన ఐక్యరాజ్యసమితి సాధారణసభ అసాధారణ సమావేశంలో "నూతన అంతర్జాతీయ ఆర్థిక వనరులను న్యాయబద్ధంగా పంపిణీ జరిగేటట్లు చేయడమే నూతన అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ ప్రధాన లక్ష్యము. అభివృద్ధి చెందిన దేశాలు వెనుకబడిన దేశాల అభివృద్ధికి నైతికంగా తోడ్పడటమే ఈ సంస్థ ప్రధాన ఆశయము.

### 6. అన్‌టాడ్ (UNCTAD) గురించి వ్రాయుము?

అనటాడ్ ఆర్థిక, సాంఘిక మండలి యొక్క లక్ష్యసాధనలో తోడ్పడటానికి ఏర్పడిన సంస్థ. ఇది 1946 డిశంబర్‌లో ఏర్పడింది. దీని ప్రధాన కార్యాలయం జెనీవా. దీని ప్రధాన విధులు.

సమితి ఆధ్వర్యాన అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు తమ సరుకుల మీద సంపాదనలు పెంచుకోవడానికి ఉత్పత్తి అయిన వస్తువుల మీద ఎగుమతులు అభివృద్ధి చేసుకోవడానికి తమ అభివృద్ధి ప్రణాళికలకు అవసరమైన పెట్టుబడులను సమకూర్చుకోవడానిక సంస్థ సహకరిస్తుంది.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. సమితి ప్రారంభించిన మొదటి అభివృద్ధి శకం ............ దశకంలో జరిగింది. (1960)
2. మొదటి UNCTAD సమావేశం ఏ సంవత్సరంలో జరిగింది. (1964)
3. గ్రూప్ ఆఫ్ 72 రాజ్యాలు అనేవి ఏ రాజ్యాల సంస్థ? (ధనికరాజ్యాలు)
4. ఆర్థిక, సాంఘిక అంశాలకు పాటుపడే సమితి ప్రధాన సంస్థలేవి? (సాధారణసభ, ఆర్థిక, సాంఘిక మండలి)
5. F.A.O., (Food and Agricultural Organisation) కేంద్రాలయం ఎచ్చట కలదు? (రోమ్)
6. IMF, IBRD లను ఏమని పిలుస్తారు? (కవలలు)
7. IBRD ని ..................... అని కూడా పిలుస్తారు. (ప్రపంచబ్యాంక్)
8. UN విశ్వవిద్యాలయం ఎచ్చట ఉంది? (టోక్యో)



# 33

# పబ్లిక్ సర్వీస్ కమీషన్లు

దేశ పరిపాలనా వ్యవస్థలో పబ్లిక్ సర్వీసులు కీలక స్థానాన్ని ఆక్రమిస్తాయి. పబ్లిక్ సర్వీసులు లేకుండా ఏ ప్రభుత్వం పనిచేయలేదు. పబ్లిక్ సర్వీసుకు సంబంధించి ఉద్యోగుల నియామకం, శిక్షణ, జీతభత్యాలు, సర్వీస్ నిబంధనలు, పదోన్నతి విధానాలు మొదలైన అంశాలు ప్రాముఖ్యత కలిగి ఉంటాయి. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌చే ఎంపిక చేయబడిన ఉద్యోగులనే సివిల్ సర్వెంట్స్ అంటారు. వీరినే సివిల్ సర్వీస్ సిబ్బంది లేదా అధికారులు అంటారు. సివిల్ సర్వీస్ అధికారులకు సంబంధించిన అంశాలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ అవసరమైంది. అదే "పబ్లిక్ సర్వీస్ కమిషన్". భారత రాజ్యాంగంలో కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో పనిచేసే పబ్లిక్ సర్వీసుల గురించి పేర్కొనడం జరిగింది. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (Union Public Service Commission), రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (State Public Service Commission) అనేవి రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేయబడిన రెండు సంస్థలు. పార్లమెంటు అవసరమైతే ఉమ్మడి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను చట్టం ద్వారా ఏర్పాటు చేయవచ్చు.

**లక్ష్యాలు (Objectives)**

- ♦ సివిల్ సర్వీసు అధికారులను భర్తీ చేయడానికి ఒక స్వతంత్ర సంస్థ (agency) అవసరమని గుర్తిస్తారు;
- ♦ కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ (UPSC) నిర్మాణం గురించి తెలుసుకొంటారు;
- ♦ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గురించి తెలుసుకొంటారు;
- ♦ ఉమ్మడి పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎవరిచే ఏర్పాటవుతుంది అనే అంశాన్ని గుర్తు తెచ్చుకొంటారు;
- ♦ పబ్లిక్ సర్వీస్ కమీషన్లకు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలను చర్చిస్తారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్మాణం, విధులను వివరించండి.**

జ) అఖిల భారతస్థాయిలో సివిల్ ఉద్యోగుల నియామకానికి భారత రాజ్యాంగం ఏర్పాటు చేసిన స్వయం ప్రతిపత్తి గల సంస్థ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్.

**యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్మాణం :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో ఎంతమంది సభ్యులుండాలనేది రాష్ట్రపతి నిర్ణయిస్తాడు. ప్రస్తుతం ఛైర్మన్ తో కలపి తొమ్మిది మంది సభ్యులున్నారు. వీరిని రాష్ట్రపతి నియమిస్తాడు. వీరు ఆ పదవిలో ఆరు సంవత్సరాలు లేదా 65 సం.లు నిండే వరకు గాని పదవిలో ఉంటారు. సభ్యులలో సగం మంది ప్రభుత్వ సర్వీసులలో కనీసం పదేళ్ళు అనుభవం ఉండాలి. పదవికాలం పూర్తయైన తరువాత వీరు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలలో ఎటువంటి ఉద్యోగాలు చేయరాదు. అయితే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ పదవికి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ పదవులను చేపట్టవచ్చు. వీరి జీతభత్యాలు భారతీయ సంఘటిత నిధి నుండి చెల్లిస్తారు.

**పదవి నుండి తొలగింపు :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ , సభ్యులపై ఏవైనా నిర్ణీత ఆరోపణలు అధికార దుర్వినియోగం, దివాళా, ఇతర లబ్ది చేకూరితే వానిని విచారించాల్సిందిగా రాష్ట్రపతి సుప్రీం కోర్టును కోరతాడు. సుప్రీం కోర్టు నివేదిక ఆధారంగా ఆరోపణలు ఋజువైతే వీరిని పదవి నుండి తొలగిస్తారు.

**యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ విధులు :**

1. అఖిత భారత సర్వీసులు, కేంద్ర యూనియన్ సర్వీసులు సిబ్బంది నియామకానికి సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తుంది.
2. ప్రత్యక్ష పరీక్ష ద్వారా ఎంపికైన నియామక పద్ధతులకు సంబంధించిన విషయాలపై కేంద్ర ప్రభుత్వానికి సలహాలిస్తుంది.
3. సివిల్ సర్వీసుల సిబ్బంది నియామక పద్దతులకు సంబందించిన విషయాలపై కేంద్ర ప్రభుత్వానికి సలహాలిస్తుంది.
4. సివిల్ సర్వీసుల సిబ్బంది పదోన్నతి, బదిలీలు, అర్హత గురించి కేంద్ర ప్రభుత్వానికి సలహాలిస్తుంది.
5. సిబ్బంది తాత్కాలిక నిమామకాలు. సర్వీసులు కాలం తొలగింపు, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పునర్నియామకం వంటి విషయాలపై కేంద్ర ప్రభుత్వానికి సలహాలిస్తుంది.
6. సివిల్ సర్వీసు సిబ్బందికి సంబంధించిన క్రమశిక్షణా విషయాలపై కేంద్ర ప్రభుత్వానికి సలహాలిస్తుంది.
7. సివిల్ సర్వీసు సిబ్బంది ప్రమబద్దీకరణ, పెన్షన్ చెల్లింపులు క్లెయిమ్‌లు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణలో భరించే న్యాయపరమైన వ్యయాలు లేదా విధి నిర్వహణలో వారికి తగిలిన గాయాలకు పరిహారం మున్నగు విషయాలలో కేంద్ర ప్రభుత్వానికి సలహాలిస్తుంది.
8. కేంద్ర ప్రభుత్వం కోరితే ఏ అంశముపైనైనా సలహాలిస్తుంది.
9. తాను నిర్వహించిన కార్యక్రమాలపై వార్షిక నివేదికలను రాష్ట్రపతికి సమర్పిస్తుంది. ఈ నివేదికలను రాష్ట్రపతి పార్లమెంట్ ముందు ఉండేట్లు చూస్తాడు.

**2. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్మాణం, విధులను వివరించండి.**

జ) భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఒక పబ్లిక్ కమీషన్ ఏర్పాటు చేయబడింది. ఇది కూడా స్వయం ప్రతిపత్తిగల సంస్థయే. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఉద్యోగుల నియామకంలో కీలక పాత్ర వహిస్తుంది.

నిర్మాణం : సాధారణంగా రాష్ట్ర పబ్లిక్ కమీషనలలో ఛైర్మన్‌తో సహా ఐదుగురు సభ్యులుంటారు. వీరిని రాష్ట్ర గవర్నర్ నియమిస్తాడు. ఈ సభ్యులలో సగం మంది ప్రభుత్వాలలో కనీసం ఐదు సంవత్సరాలు పాలనానుభవం ఉండాలి. వీరి పదవికాలం ఆరు సంవత్సరాలు లేక 62సం.రాలు నిండే వరకు ఆ పదవిలో ఉంటారు. పూర్తయిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలలో చేరరాదు. అయితే వారు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్, సభ్యులుగానియమింపబడుటకు అర్హులు. వీరి జీతభత్యాలు రాష్ట్ర ప్రభుత్వ సంచిత నిధి నుండి చెల్లిస్తారు.

**పదవి నుండి తొలగింపు :** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యులపై నిర్దిష్టమైన ఆరోపణలు వస్తే వానిని విచారించవలసినదిగా రాష్ట్రపతి సుప్రీం కోర్టును కోరతాడు. సుప్రీంకోర్టు నివేదిక ఆధారంగా ఆరోపణలు ఋజువైతే వీరిని పదవి నుండి తొలగిస్తారు.

**రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ విధులు.**

1. రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులు సిబ్బంది భర్తీకి అవసరమయ్యే రాతపూర్వక, మౌళిక పరీక్షలను నిర్వహిస్తుంది.
2. రాష్ట్ర సర్వీసులోని వివిధ రకాలు ఉద్యోగాల భర్తీకి తగిన అభ్యర్థుల పేర్లను సూచిస్తుంది.
3. రాష్ట్ర ప్రభుత్వానికి క్రింది విషయాలలోసలహాలిస్తుంది.
   1. రాష్ట్ర సర్వీసులకు సంబంధించిన భర్తీ పద్దతులు.

2.పదోన్నతి, బదిలీలతో ముడిపడిన సూత్రాలు.

3. సివిల్ సర్వీసు సభ్యులకు సంబంధించిన క్రమశిక్షణాంశాలు.

4) తాను నిర్వహించిన కార్యకలాపాల గురించి ఒక వార్షిక నివేదికను కమీషన్ గవర్నర్‌కు సమర్పిస్తుంది. గవర్నర్ ఆ నివేదికలను రాష్ట్ర శాసన సభ ముందుంచుతాడు. ఆ కమీషన్‌కు అయ్యే వ్యయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వ సంచిత నిధి నుంచి చెల్లించబడుతాయి. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ సలహా సంస్థ కాబట్టి ఆ సంస్థ సలహాలనురాష్ట్ర ప్రభుత్వం విధిగా పాటించాల్సిన అవసరం లేదు.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. సివిల్ సర్వీస్ సిబ్బందిని భర్తీ చేయడానికి సంస్థ యొక్క ఆవశ్యకతను వివరించండి ?**

జ) ప్రభుత్వ పాలనా వ్యవస్థలో కీలక పాత్ర వహించేవారు. సివిల్ సర్వీస్ అధికారులు. వీరి శక్తి సామర్థ్యాలపైనే పాలనాధ్యక్షత ఆధారపడి ఉంటుంది. అందువలన అట్టి వారి నియామకం రాజకీయాలకు అతీతంగా , నిష్పక్షపాతంగా ఉండాలి. కేవలం ప్రతిభను ప్రాతిపదిక చేసికొని వారి నియామకం జరగాలి. అందుకు స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ అవసరం. దీనిని గుర్తించే మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్రస్థాయిలో యు.పి.యస్.సి. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర కమీషన్‌లను ఏర్పాటు చేశారు. బహుళ సభ్య సంస్థయైన పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ల వృత్తిపరమైన, సాంకేతిక పరిజ్ఞానం గల నిపుణలు ఉండుటవలన సివిల్ సర్వీసు ఉద్యోగుల ఎంపికలో పారదర్శకతకు వీలుంటుంది. ఉద్యోగ స్వామ్యలోపాలైన జాప్యం,ధృథత్వం, అవినీతి మున్నగు వాటిని పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏర్పాటు ద్వారా నివారింపవచ్చును.

**2. పబ్లిక్ సర్వీస్ కమీషన్ స్వతంత్రతను సరిరక్షించే రాజ్యాంగ నిబంధనలను తెలపండి.**

**జ) నిబంధన అంశం.**

315– కేంద్ర , రాష్ట్రాలలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏర్పాటు.

316 – యు.పి.యస్.సి. సభ్యుల నియామకం, పదవీకాలం.

317 – యు.పి.యస్.సి. సభ్యుల తొలగింపు.

318 – యు.పి.యస్.సి. సభ్యుల ఉద్యోగులు సర్వీస్ విషయాలలో మార్పులు, చేర్పులు.

319– పదవి విరమణ చేసిన సభ్యులు ప్రభుత్వ ఉద్యోగాలలో చేరకపోవటం.

320– యు.పి.యస్.సి ల విధులు.

321 – యు.పి.యస్.సి. అధికారాల పొడగింపు.

322 – యు.పి.యస్.సి. ఖర్చులు.

323 – యు.పి.యస్.సి . నివేదికలు.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. పబ్లిక్ సర్వీసులు ప్రధాన లక్షణాలు ఏవి ?**

జ) 1)శాశ్వతత్వం (2) తాటస్థ్యం (3) అనామకత (4) వృత్తి నిబద్ధత (5) నిష్పాక్షికత.

2. భారతదేశంలో పబ్లిక్ సర్వీసుల నిర్మాణం ఎలా ఉంటుంది.

జ) భారత రాజ్యాంగం భారతదేశానికి సమాఖ్య ప్రభుత్వ పద్ధతిని సూచించడంతో రెండు రకాల పబ్లిక్ సర్వీసులు ఏర్పాటయ్యాయి. వాటిలో మొదటిది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సర్వీసులు కాగా, రెండవది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది . పై రెండింటిలో బాటుగా కేంద్ర, రాష్ట్రాలకు ఉమ్మడిగా వర్తించేటట్లు అఖిల భారత సర్వీసులు కూడా మన దేశంలో ఏర్పాటయ్యాయి..

**3. యూనియన్ పబ్లిక్ సర్వీస్ నిర్మాణం గురించి వ్రాయిండి.**

జ) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ భారత రాజ్యాంగం ద్వారా ఏర్పాటైన స్వతంత్ర సంస్థ. ఈ సంస్థలో ఛైర్మన్‌తో సహా పది మంది సభ్యులు ఉంటారు. వీరందరూ రాష్ట్రపతి ద్వారా నియమితులవుతారు. తమ పదవులు స్వీకరించిన రోజు నుండి 6 సం.రాలు వరకుగానీ, 65 సం.రాలు వయస్సు నిండే వరకుగానీ, వారు తమ విధి నిర్వహణలో ఉంటారు. సభ్యుల సంఖ్యను నిర్ణయించే అధికారం రాష్ట్రపతికి ఉంది. ఈ సంఘం ఛైర్మన్, సభ్యుల జీతాలకు , ఇతర సర్వీసు నిబంధనలను నిర్ణయించే అధికారం కూడా రాష్ట్రపతికి ఉంది.

**4. ఎటువంటి పరిస్థితులల్లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ , సభ్యులను తొలగిస్తారు.**

జ) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ లేదా సభ్యులు 1) దావాలా తీశారని నిర్ధారితమైతే 2) పదవిలో ఉంటూ ఏదైనా జీతం వచ్చే బయట పనిని నిర్వహించినా 3) మతిస్థిమితం కోల్పోయినా లేదా శారీరకంగా బలహీనపడినా 4) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఏదైనా ఒక ఒప్పందం లేదా పనివల్ల లబ్ది పొందినా రాష్ట్రపతి వారిని పదవి నుండి తొలగించవచ్చు.

**5. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వర్తించే ఏవైన రెండు విధులను పేర్కొనండి.**

జ) 1. అఖిల భారత సర్వీసులు, కేంద్ర/యూనియన్ సర్వీస్ సిబ్బంది నియామకానికి సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తుంది.

2) ప్రత్యక్ష భర్తీ ద్వారా ఎంపికైనా అభ్యర్ధులకు ఇంటర్వూలు నిర్వహిస్తుంది.

3) సివిల్ సర్వీసులు సిబ్బంది పదోన్నతి, బదిలీల అర్హత గురించి కేంద్ర ప్రభుత్వానికి సలహాలిస్తుంది.

**6. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్మాణం గురించి వ్రాయిండి.**

జ) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో ఛైర్మన్‌తో సహా అయిదుగురు సభ్యులుందురు. ఛైర్మన్, సభ్యులను గవర్నర్ నిమయిస్తాడు. మొత్తం సభ్యులలోసగానికి పైగా సభ్యులు రాష్ట్ర ప్రభుత్వంలోగానీ, భారత ప్రభుత్వంలోగానీ వివిధ పదవులను కనీసం 5 సంవత్సరాలు నిర్వహించిన అనుభవం ఉన్నవారై ఉంటారు. ఛైర్మన్, సభ్యులు 6 సం. రాలు పాటు లేదా అరవై రెండేళ్ళు వయస్సు నిండే వరకు తమ పదవులలో కొనసాగుతారు.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం ఎవరి చేత నడుపబడుతుంది. జ) సివిల్ సర్వీసులు అధికారులు.
2. సివిల్ సర్వీసు అధికారులను నియమించే స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన సంస్థ పేరేమిటి? జ) పబ్లిక్ సర్వీస్ కమీషన్.
3. సివిల్ సర్వీసు అధికారల ఎంపికలో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ ఎందుకు అవసరం. జ) యోగ్యత, ప్రతిభ ఆధారంగా నిర్ణయించుటకు.
4. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎలా ఏర్పాటైంది. జ) రాజ్యాంగ బద్ధంగా.
5. యు.పి.యస్.సి. రాష్ట్ర కమీషన్ ఛైర్మన్, సభ్యులను తొలగించే అధికారం ఎవరికి ఉంది? జ) రాష్ట్రపతికి.
6. భారత రాష్ట్రపతి యు.పి.యస్.సి. నివేదికను ఎవరి ముందు ఉంచుతాడు? జ) పార్లమెంట్.
7. భారత రాజ్యాంగం 321 నిబంధన ప్రకారం యు.పియస్.సి. లో అదనపు అధికారాలను ఇచ్చే అధికారం ఎవరికి ఉంటుంది? జ) రాష్ట్రపతి.
8. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యుల పదవీ కాలం ఎంత ? జ) 62 సం.లు లేక ఆరు సంవత్సరాలు.
9. యు.పి.యస్.సి. సభ్యుల పదవి కాలం ఎంత ? జ) 65 సం.లురాలు లేక ఆరు సంవత్సరాలు.



34

# కేంద్ర, రాష్ట్ర స్థానిక స్థాయిలలో పాలనా యంత్రాంగం

భారత రాజ్యాంగంలో సమాఖ్య వ్యవస్థ గురించి ఎక్కడా ప్రత్యేకంగా పేర్కొనలేదు. కానీ భారత రాజకీయ వ్యవస్థకు సమాఖ్య విధానమే ప్రాతిపదికయని రాజ్యాంగం సూచించింది. దాని ప్రకారం కేంద్రం, రాష్ట్రాలు రెండూ రాజ్యాంగం ద్వారా తమ అధికారాలను పొందాయి. సమాఖ్యలో రెండు స్థాయి ప్రభుత్వాలుంటాయి. కానీ భారతదేశంలో మూడవ స్థాయి ప్రభుత్వాలు కూడా రాజ్యాంగం ద్వారా ఏర్పాటయ్యాయి. అదే స్థానిక ప్రభుత్వాలు. 73,74వ రాజ్యాంగ సవరణల చట్టాల ద్వారా భారతదేశంలో పట్టణ, గ్రామీణ, స్థానిక సంస్థల గురించి రాజ్యాంగ నిబంధనలను చేర్చటమైనది. వాటికి రాజ్యాంగ హోదా ద్వారా సాధికారత లభించింది. భారతదేశంలో 28 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. మొత్తం మీద భారత భూభాగంలో గల వ్యక్తులు, ఆస్తులు, సంస్థలన్నిటిపై కేంద్ర ప్రభుత్వం పూర్తి అధికారాలను చెలాయిస్తుంది. భారతదేశ పాలనను అధ్యయనం చేయడం అంటే స్థానిక, జిల్లా, రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలలో పాలనను అధ్యయనం చేయడంగా పేర్కొనవచ్చు. పై మూడు ప్రభుత్వాలలో కేంద్ర ప్రభుత్వమే శక్తివంతమైన వ్యవస్థగా చెప్పవచ్చు. కేంద్ర, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో ఉన్న పాలనా యంత్రాంగాన్ని వివరించడమే ఈ పాఠం ముఖ్య ఉద్దేశ్యం. ప్రభుత్వ పాలనా యంత్రాంగం ఎలా ఉండాలి అనే అంశాలు రాజ్యాంగంలో పొందు పరచబడలేదు. సచివాలయం అనే పదం రాజ్యాంగంలో ఎక్కడా లేదు. భారత రాష్ట్రపతికి పాలనా యంత్రాంగానికి సంబంధించిన నియమాలను రూపొందించే అధికారం ఉందనే నిబంధన మాత్రమే రాజ్యాంగంలో ప్రస్తావించబడింది.

**లక్ష్యాలు (Objectives):**

- కేంద్ర, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో ఉన్న పాలనా యంత్రాంగాన్ని అర్థం చేసుకొంటారు;
- కేంద్ర స్థాయిలో సచివాలయం, దానిలోని మంత్రులు, శాఖలు, స్వతంత్ర సంస్థలు, బోర్డులు, కమీషన్‌లు, మంత్రిమండలి సచివాలయం మరియు ప్రధానమంత్రి కార్యాలయం గురించి సమగ్రంగా అవగాహన చేసుకొంటారు;
- రాష్ట్ర స్థాయిలో గల రాష్ట్ర సచివాలయం, ప్రధాన కార్యదర్శి కార్యాలయం గురించి తెలుసుకొంటారు;
- జిల్లా పాలనకు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయం, అతని హోదా, మారుతున్న కాలంలో అతని పాత్ర, జిల్లా కంటే కింది స్థాయి పాలన గురించి తెలుసుకుంటారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

### 1. కేంద్ర  సచివాలయ వ్యవస్థ గురించి తెలపండి ?

జ)  కేంద్ర ప్రభుత్వ పాలనాధికారమంతా కేంద్ర సచివాలయంలో కేంద్రీకృతమైంది. కేంద్ర సచివాలయంలో వివిధ శాఖలకు నేతృత్వం వహించే మంత్రులు, వాని పాలనాధిపతులు ( సెక్రటరీ) లేక కార్యదర్శులు  ఉంటారు. భారత ప్రభుత్వ విధానాలకు, కార్యక్రమాలకు కేంద్ర సచివాలయం జన్మస్థానం. ఇందు మంత్రులు, పాలనాధికారులు ప్రత్యక్ష సంబంధం కల్గి యుంటారు. ఇది పాలనా సంబంధమైన సమస్యలను తీర్చే ఒక సమన్వయ సంస్థగా పనిచేస్తోంది. ఇంకా వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని చేయకూర్చడమేగాకుండా, మంత్రిత్వ శాఖలు పార్లమెంట్‌కు బాధ్యత వహించేటట్లు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వంలో జాతీయ స్థాయిలో కాబినెట్ మంత్రులు విధానాలను నిర్ణయిస్తారు.  ఆ విధాన నిర్ణయాలను తీసుకోవడానికి కావలసిన సలహాలు, సమాచారాన్ని అందించటంలో సచివాలయం కీలక పాత్ర వహిస్తుంది.

కేంద్ర సచివాలయ విధులు.

1. ప్రభుత్వ విధాన రూపకల్పనలో మంత్రులకు సాయపడటం, విధానాలలో అవసరమైనపుడు మార్పు చేయడం.
2. శాసనాలకు సంబంధించిన నియమ నిబంధనలను రూపొందించటం.
3. సెక్టోరల్ ప్రణాళిక రచన కార్యక్రమాల రూపకల్పన.
4. మంత్రిత్వ శాఖల బడ్జెట్ తయారీ మరియు వాటి వ్యయాలపై నియంత్రణ.
5. అమలులో ఉన్న ప్రణాళికలు  కార్యక్రమాలకు పాలన, ఆర్థికపరమైన ఆమోదం పొందుట మరియు అవసరాన్ని బట్టి మార్పులు.
6. సమన్వయం, విధానాల వివరణ, ఇతర ప్రభుత్వ శాఖలకు సహాయం చేయడం, రాష్ట్ర ప్రభుత్వ పాలనతో సంబంధాలు నెలకొట్టుకోవటం.
7. మంత్రిత్వ శాఖలకు సంబంధించిన క్యానిర్వాహకసంస్థలు, ఉద్యోగ బృంద పాలనకు సంబంధించిన నిమయాలను మెరుగు పరచేందుకు తగిన చర్యలు తీసుకోవటం మున్నగునవి.

**విమర్శ :** కేంద్ర సచివాలయమంలో విధాన రచనలో ప్రముఖ పాత్ర వహించే అధికారులకు క్షేత్ర స్థాయి పరిజ్ఞానం లేకపోవుట, శాఖల సంఖ్య పెరిగి వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించటం క్లిష్టమగుట, అవసరాన్నిమించి ఉద్యోగుల వుండుట  ముఖ్య లోపాలు. దానికి తోడు ఆచరణ సాధ్యంకాని నిబంధనలు పాటించటం, నిర్ణయాలకు వాయిదా వేయడం, నిర్ణయికరణలో అనేక స్థాయిలు ఉండటం, పాలనలోజాప్యానికి కారణమై ప్రజలకెట్టి మేలు సమకూరుటలేదు.

### 1. మంత్రి మండలి సచివాలయ విధులేవి ?

జ) కేంద్ర ప్రభుత్వ పాలనాయంత్రాంగానికి కీలకమైంది మంత్రిమండలి సచివాలయం. దీనికి రాజకీయ అధిపతి ప్రధానమంత్రికాగా, పాలనాధిపతి కాబినెట్ సెక్రటరీ, మంత్రి మండలి సచివాలయంలో మూడు విభాగాలున్నాయి. అఫీ సివిల్, మిలటరీ,రహస్య సమాచార విభాగాలు.  1988లో (**Director of Public grievances** ) అనే మరొక విభాగం ఏర్పాటైంది. మంత్రి మండలి సచివాలయం ప్రధాన మంత్రి సలహాలిచ్చే సంస్థగా పనిచేస్తుది.  ఇది మూడు రకాలైన విధులను నిర్వహిస్తుంది. అవి ఏమనగా. 1) మంత్రి మండలికి సంబంధిచంచిన విధులు 2) కార్య నిర్వాహక విధులు 3. సాధారణ విధులు.

**మంత్రిమండలికి సంబంధించిన విధులు.**

1. మంత్రి మండలి సమావేశాల చర్చనీయాంశాలను(ఎజెండా) మంత్రి మండలి సచివాలయం రూపొందిస్తుంది.
2. మంత్రి మండలి సమావేశాల వివరాలను రికార్డు చేసి భద్రపరుస్తుంది. పార్లమెంటు సమావేశాల వ్యవధిని పొడిగించే

విషయంలో ప్రధానమంత్రి, మంత్రి మండలులకు సహాయపడుతుంది.

3. కార్యనిర్వాహక ఏజెన్సీలలోని పనులను సమీక్షించి వాటిపై తీసుకోవాల్సిన చర్యలను కాబినెట్ ముందు ఉంచుతుంది. కార్యనిర్వాహక ఏజెన్సీల చర్యలలోని బాగోగులను పరిశీలించి వాటి అమలుకు తోడ్పడుతుంది.
4. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఉత్తర్వులు, ఆకాంక్షలను, పార్లమెంట్ మంత్రిమండలులకు తెలియజేసే ప్రధాన సమాచాల కేంద్రంగా పనిచేస్తుంది.
5. ప్రభుత్వం జారీచేసే ఆర్డినెన్స్‌ల ప్రక్రియకు సంబంధించిన విషయాలపై దృష్టిపెడుతుంది.
6. విదేశాలతో ఒడంబడికల విషయమై అవసరమైన సమాచారాన్నిసేకరించి మంత్రి మండలికి అందజేస్తుంది.

**2. కార్యనిర్వాహక విధులు.**

1 వివిధ శాఖల ప్రణాళికలు, కార్యక్రమాలను తగు రీతిగా అమలులో ఉంచుటకు ఆయాశాఖలకు సలహాలిస్తుంది.
2. ఆర్థిక సంబంధమైన నియంత్రణకై కార్యనిర్వాహన ఏజెన్సీలకు అప్పగించబడిన అంశాలపై తగిన సలహాలు మార్గదర్శకాలను అందిస్తుంది.
3. ప్రభుత్వ వ్యయంపైనియంత్రణ, కాబినెట్ సమావేశాల చర్చలు వంటి అంశాలపై సమాచారాన్ని వివిధ శాఖలకు పంపేందుకు ఏర్పాటు చేస్తుంది.
4. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల పునర్వ్యవస్థీకరణలో ముఖ్యపాత్ర వహిస్తుంది.

**3. సాధారణ విధులు :**

1. వివిధ మంత్రిత్య శాఖల కార్యక్రమాల పంపిణీలో ప్రధాన మంత్రికి సాయపడుతుంది.
2. ఏ మంత్రిత్వ శాఖ పరిధిలో లేని లేదా ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తుంది.
3. కేంద్రప్రభుత్వ ఉద్యోగ బృందపాలనకు సంబంధించిన సంస్కరణలు అమలులో కీలకపాత్ర పోషిస్తుంది.
4. కేంద్ర ప్రభుత్వం తరుపున విదేశాలలోపర్యటించే ఉద్యోగ బృందాల ఎంపికలో సహాయపడుతుంది.
5. అంతర్‌రాష్ట్ర మండలి సమావేశాల నిర్వహణకు సంబంధించిన విషయాలను నిర్వహిస్తుంది.

**3. ప్రధాన మంత్రి కార్యాలయం గురించి వివరింపుము.**

జ) భారతదేశ రాజకీయ పాలనా వ్యవస్థలో వాస్తవ నిర్వహణాధికారి ప్రధానమంత్రి పాలన నిర్వహణలో ప్రధాన మంత్రికి సచివాలయ సహాయంతోబాటు నేరుగా సాయపడటానికి ఏర్పడినదే – ప్రధాన మంత్రి సచివాలయం. ఇదే 1977 తరువాత ప్రధాన మంత్రి కార్యాలయంగా పిలువబడుతుంది. ప్రధానమంత్రి కార్యాలయానికి ప్రధాన మంత్రి రాజకీయాధిపతి. పాలనాధిపతి కార్యదర్శి (సెక్రటరీ) ఇతడు ప్రభుత్వంచే నియమింపబడతాడు.

**ప్రధానమంత్రి కార్యాలయ విధుల.**

1. కేంద్ర ప్రభుత్వ పైళ్ళను పరిశీలించడం.
2. ముఖ్యమైన పత్రాలను ప్రధానమంత్రి ముందు ఉంచి వాటి విషయంలో ప్రధానమంత్రి ఇచ్చే ఆదేశాలను పాటించడం.
3. ప్రధానమంత్రి పర్యవేక్షణలోని మంత్రిత్వశాఖలనేగాక, ఏ మంత్రిత్వ శాఖకు కేటాయించని శాఖల పనులు పరిశీలించుట, నిర్వహించుట.
4. విదేశ వ్యవహారాలలో పరిపాలనకు సంబంధించిన సలహాలు ఇవ్వడం.
5. ప్రణాళికా సంఘం, జాతీయాభివృద్ధి మండలి వ్యవహారల నిర్వహణల విషయంలో ప్రధానికి సహకరించడం.
6. రాష్ట్రపతి, గవర్నర్లు, విదేశీ ప్రముఖులతో సంప్రదింపులు జరపటం.
7. కేంద్ర రాష్ట్రప్రభుత్వ పాలనా శాఖల మధ్య సంధానకర్తగా వ్యవహరించడం, మున్నగునవి.

**సమీక్ష** : ప్రధానమంత్రి కార్యాయాన్ని **Think - tank** గా వ్యవహరిస్తారు. **Think - tank** అంటే సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారాలు సూచించే నిపుణుల బృందం అని అర్థం. ప్రధాన మంత్రి కార్యాలయం, మంత్రి మండలి సచివాలయానికి సమాంతరంగా పనిచేస్తుందనే విమర్శ ఉంది. శ్రీమతి ఇందిరా గాంధీ కాలం నుండి ప్రధానమంత్రి కార్యాలయం శక్తివంతమై అధికార కేంద్రంగా మారింది. కనుకనే ప్రధానమంత్రి కార్యాలయాన్ని " సూపర్ సెక్రటరియట్ "అని "సూపర్‌మినిస్ట్రీ " అని " గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు గవర్నమెంట్ " అని విమర్శిస్తున్నారు.

**4. రాష్ట్ర సచివాలయ ప్రాధాన్యతను వివరింపుము.**

జ) ప్రతి రాష్ట్రానికి రాష్ట్ర సచివాలయం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ఇది ఆయువుపట్టు. కేంద్ర బిందువు. సచివాలయం సామర్థ్యంపైనే రాష్ట్రప్రభుత్వ పాలనా యంత్రాంగ పటిష్టత, శక్తిసామర్థ్యాలు ఆధారపడి ఉంటాయి.

**నిర్మాణం :** ఇందు వివిధ మంత్రత్వ శాఖలుంటాయి. ప్రతి మంత్రత్వ శాఖకు రాజకీయాధిపతిగా మంత్రి, పాలనాధిపతిగా సెక్రటరీ (కార్యదర్శి) ఉంటారు. పాలనా సౌలభ్యం కోసంరాష్ట్ర సచివాలయం కొన్ని శాఖలుగా విభజింపబడుతుంది. ఈ శాఖల సంఖ్య అన్ని రాష్ట్రాలలో ఒకే విధంగా ఉండదు. ప్రస్తుత మన రాష్ట్రంలో 20 శాఖలున్నాయి. సచివాలయ మాన్యువల్ ప్రకారం ప్రభుత్వ నియమాలు, నిర్దేశాలు వివిధ శాఖలకు కేటాయింపబడతాయి. ఒక్కొక్క శాఖ ప్రభుత్వ నిమయాలు, నిర్ధేశాలు వివిధ శాఖలకు కేటాయింపబడతాయి. ఒక్కొక్క శాఖ ప్రభుత్వం కేటాయించిన నిర్ణీత పాలనాంశాలకు బాధ్యత వహిస్తుంది. కేంద్ర మంత్రిమండలి సచివాలయంలో మాదిరిగా రాష్ట్ర సచివాలయంలో మంత్రిత్వాలు శాఖలు అను రెండు రకాలుండక మొత్తం ఏకీకృత వ్యవస్థగా పనిచేస్తుంది. రాజ్యాంగ నిబంధన 166 క్లాజ్ 3 అనుసరించి గవర్నర్ ద్వారా కేటాయించినతొమ్మిది అంశాలకు ప్రతి మంత్రి బాధ్యత వహిస్తాడు. ఇందులో విశేషమేమంటే.

ఎ) ఒక మంత్రికి కేటాయించిన అంశాలు ఒకే ( సచివాలయ) శాఖకు సంబంధించినదై యుండాలని నిబంధన లేదు. అవి రెండు, మూడు ఆపైన శాఖలలో సంబంధించి ఉండవచ్చు అంటే ఒకే శాఖ పరదిధిలో ఉండే అంశాలన్న ఒకే మంత్రి ( పోర్టుఫోలియో) ఆధీనంలో ఉండకపోవచ్చు.

బి) అలాగే ఒక కార్యదర్శి తమ శాఖకు సంబంధించిన అంశాల విషయంలో ఎక్కువ మంది మంత్రులకు బాధ్యత వహించాలి. అలాగే ఒక మంత్రి కూడా ఒకరికంటే ఎక్కువ శాఖల కార్యదర్శుల సలహా, సహకారాలపై ఆధారపడాల్సి వస్తుంది.

**సచివాలయ విధులు :**

1. శాసన నిర్మాణం, శాసనాల సవరణలకు సంబంధించిన విషయాలలోమంత్రులకుమరియు ప్రభుత్వానికి తోడ్పటం.
2. ప్రభుత్వ విధానాల రూపకల్పనలోమంత్రులకు సహాయ పడటం, కార్య క్రమాల అమలును పర్యవేక్షించటం.
3. ప్రభుత్వం రూపొందించే అనేక విధానాలు, కార్యక్రమాలను సమన్వయ పరచడం.
4. ప్రభుత్వ విధానాలను ఆచరణలో అవలంభించే పద్ధతులను పర్యవేక్షించడం మరియు కలిగే ఫలితాలను సమీక్షంచటం.
5. వివిధ ప్రణాళికలు, కార్యక్రమాలను రూపొందించుడం.
6. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో, వాటి కార్యలయాలతో సంబంధాలు పెంపొందించటం.
7. ప్రభుత్వ బిల్లులు చట్టరూపం పొందే వరకు వివిధ దశలలోమంత్రులకు తగిన సూచనలు అందించడం.
8. ప్రైవేట్ తీర్మానాల బిల్లులపై ప్రభుత్వ వైఖరిని మంత్రులు నిర్ణయించేందుకు అవసరమైన సమాచారాన్ని అందించడం.
9. బడ్జెట్ అంచనాలను తయారుచేయడం, ప్రభుత్వ వ్యయం మీద నియంత్రణ చేయడం.
10. ప్రభుత్వ యంత్రాంగాన్ని సమర్ధవంతంగా నడపటానికి కావలసిన చర్యలు తీసుకోవడం.
11. క్రింది స్థాయి ఉద్యోగుల కార్యనిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం.

12. ఉద్యోగి బృంద నిర్వహణలో నైపుణ్యం, శక్తి సామార్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేయడం.
13. శాసనసభ లోపల , వెలుపల ప్రభుత్వ విధానాల , కార్యక్రమాలను సమర్ధించుకోవడానికి కావలసిన సమాచారాన్ని మంత్రులకు అందజేయడం.
14. శాసన సభ్యుల ప్రశ్నలకు అవసరమైన సమాచారాన్ని అందించండం.
15. ప్రజా ఫిర్యాదులు, అప్పీళ్ళను విచారించి తగిన చర్యలు తీసుకొని వాటికి సమాధానాలను ఇవ్వడం.
16. అంచనాల సంఘం, ప్రభుత్వ ఖాతాల సంఘం ప్రభుత్వ ఉపక్రమణాల సంఘం వంటి శాసన సంఘాల సమావేశాల నిర్వహణకు అవసరమైన సమాచారాన్ని అందజేయడం.
17. కార్యనిర్వాహక శాఖాధిపతుల నియామకాలు, బదిలీలు, జీతభత్యాలు, సెలవులుకు సంబంధించిన అంశాలను నిర్వహించడం.

**5. జిల్లాపాలనలో కలెక్టర్ పాత్ర, విధులను వివరింపుము.**

జ) జిల్లా పాలనకు అధిపతి – జిల్లా కలెక్టర్, సాధారంగా ఐ.ఏ.యస్. గాని, రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసులకు చెందిన పదోన్నతి పొందిన అధికారులను కలెక్టర్‌గా నియమిస్తారు. ఇతనిని జిల్లా మెజిస్ట్రేట్, డిప్యూటీ కమీషనర్ అను పేర్లతో కూడా పిలుస్తారు. జిల్లాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలులో అతనికి ప్రత్యక్ష ప్రమేయం ఉంటుంది. జిల్లాలో అమలు జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాభ్యుదయ పథకాలను అతడు పర్యవేక్షిస్తాడు. ఈ మధ్యకాలంలో అతని అధికారాలు, విధులు బహుముఖంగా పెరిగాయి. రాష్ట్ర సచివాలయం అనుసంధానం చేసిన వీడియో సమావేశాల్లో ముఖ్యమంత్రితో, ప్రధాన కార్యదర్శితో, ఇతర ఉన్నతాధికారుల ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. నెలకు సగటున దాదాపు నూరు సమావేశాల్లో పాల్గనవలసి వస్తుంది.

**జిల్లా కలెక్టర్ విధులు :** జిల్లా కలెక్టర్ విధులను ఎనిమిది శీర్షికలుగా విభజింపవచ్చును. 1. రెవెన్యూ పాలన 2. న్యాయపరమైన విధులు 3. ఎన్నికలు నిర్వహణ 4. ప్రకృతి ఉపద్రవాలను ఎదుర్కోవడం 5. అభివృద్ధి కార్యక్రమాల అమలు 6.జనాభా లెక్కల సేకరణ 7. పంచాయతీ రాజ్ సంస్థల నిర్వహణలో సహకారం . 8. ఇతర విధులు..

**1. రెవెన్యూ పాలన :** జిల్లాలో రైతులవద్దనుండి భూమి శిస్తు వసూలుచేయుట ముఖ్యవిధి. రెవెన్యూ అధికారుల రెవెన్యూ రికార్డులను , పబ్లిక్ ఏస్టేట్లు నిర్వహణనుసక్రమంగా నిర్వహించునట్లు చూడటం, వ్యవసాయ గణాంక సమాచార సేకరణ, బంజరు భూములు విస్తీర్ణాన్ని అంచనా వేయటం మున్నగునవి.

**2. న్యాయపరమైన విధులు :** కలెక్టరు జిల్లా మెజిస్ట్రేటుగా వ్యవహరిస్తాడు. ఆ హోదాలోఅతని అధికారాలు, విధులు ఏమనగా.

1. అల్లర్లు సంభవించినపుడునిషేదాజ్ఞలు విధింపు.
2. సబార్డినేట్ కోర్టులపై పర్యవేక్షణ.
3. ఖైదీల కనీస సదుపాయాల కల్పన, పోలీసుస్టేషన్ల తనిఖీ మున్నగునవి.

**3. ఎన్నికల నిర్వహణ** : జిల్లాస్థాయిలోముఖ్య ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు స్థానికి సంస్థలకు జరిగే ఎన్నికలలో ముఖ్య రిటర్నింగ్ అధికారిగా, ఆ ఎన్నికలు సజావుగా జరిగేటుట్లు చూస్తాడు. ఓటర్లు జాబితా తయారీ, సవరణ, తుదిజాబితా ప్రకటన, కొత్త ఓటర్ల నమోదు మున్నగునవి ఆయన పర్యవేక్షణలో జరుగుతాయి.

**4. ప్రకృతి ఉపద్రవాలను ఎదుర్కొవడం :** తుఫాన్లు, వరదలు, భూకంపాలు,కరువు మున్నగు ప్రకృతి ఉపద్రవాలు సంభవించన సమయాలో కలెక్టర్ సహాయక చర్యలు చేపడతారు.

**5. అభివృద్ధి కార్యక్రమాలు అమలు :** జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తారు. జిల్లా ప్రగతికి అవసరమయ్యే సహజ, మానవ విత్తపరమైన వనరుల గురించి ఉన్నతాధికారులకు ప్రతిపాదలను పంపుతాడు.

**6. జనాభా లెక్కలు :** జిల్లా స్థాయిలో కలెక్టర్ ముఖ్య జనాబా లెక్కల అధికారిగా వ్యవహరిస్తాడు. గృహ నిర్మాణం, కుటుంబ సంక్షేమం,మహిళల సాధికారత, గ్రామీణ అభివృద్ధి వంటి మౌళిక సదరుపాయాలకు సంబంధించిన సమాచారాన్ని రూపొందిచేందుకు చర్యలు గైకొంటాడు.

**7. స్థానిక సంస్థలపై పర్యవేక్షణ :** పదవీరీత్యా కలెక్టర్ స్థానిక సంస్థల సమావేశాలకు సభ్యుడిగా, శాశ్వత ఆహ్వానితుడి హోదాలో పాల్గొంటాడు. జిల్లా పరిషత్ ఛైర్మన్, డిప్యూటి ఛైర్మన్‌ల పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడితే, జిల్లా పరిషత్ ప్రేత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తాడు. పట్టణ, పంచాయతీ రాజ్ సంస్థల ఛైర్మన్, డిప్యూటి ఛైర్మన్‌లపై వచ్చే అభియోగలపై విచారణ జరిపిస్తాడు.

**8.ఇతరవిధులు :** ట్రెజరీల పర్యవేక్షణ, నీటిపారుదల వసతుల కల్పన, ప్రభుత్వ ఆదేశాలు అమలు, నిత్యావసర వస్తువుల సక్రమ సరఫరా, కేంద్ర ప్రభుత్వ శాఖల విధుల మధ్య సంధానకర్తగా వ్యవహిరంచడం మున్నగునవి.

## లఘు ప్రశ్నలు - జవాబులు

**1. సంచాలక కార్యాలయాల గురించి వివరింపుము.**

జ) పరిపాలనా విధానాన్ని రూపొందించేది సచివాలయం కాగా, ఆ విధానాన్ని అమలుచేసే కార్య నిర్వాహక శాఖే సంచాలక కార్యాలయం లేక డైరెక్టరేట్. దీని శాఖాధిపతిని సంచాలకుడు లేదా డైరెక్టర్ అని పిలుస్తారు. సంచాలక కార్యాలయానికి రాష్ట్ర మంతటా క్షేత్ర కార్యాలయాలుంటాయి. ప్రభుత్వ ఆదేశాలను ఈ క్షేత్ర కార్యాలయాల ద్వారా అమలుపరుస్తారు. ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేసినపుడే ఆ ఫలాలు ప్రజలకు అందుతాయి. అందువలన ప్రభుత్వం నిష్ణాతులైన అధికారులను సంచాలకుగా ( శాఖాధిపతులుగా) నియమిస్తుంది. సచివాలయ శాఖాధిపతులుగా నియమింపబడే కార్యదర్శులు కూడా ప్రతిభావంతులగుటచేత పాలనా విధానాలు కూడా ప్రజాహితంగా ఉంటాయి. ఇట్లు రాష్ట్రపాలనలో సచివాలయం, సంచాల కార్యాలయం కలసిమెలసి పనిచేసినపుడే ప్రభుత్వ సార్ధకత ఉంటుంది. ఒక విధంగా ఈ రెండు రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళు. మన రాష్ట్రంలో 20 సచివాలయ శాఖలు, 86 సంచాలక కార్యాలయాలు ఉన్నాయి.

**2. మండల పరిషత్ అభివృద్ధి అధికారి(M.P.D.O) అధికారాలు.**

**జ)** మండల పరిషత్ పాలనాధిపతియే మండల పరిషత్ అభివృద్ధి అధికారి. ఇతడు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఎంపికైన ప్రభుత్వ అధికారి. అతనికి క్రింద పేర్కొన్న అధికారాలుంటాయి.

1. మండల పరిషత్ అధ్యక్షుడిని సంప్రదించి మండల పరిషత్, మండల మహాసభ సమావేశాల అజెండాను రూపొందించడం.
2. మండల పరిషత్/మండల మహాసభ సమావేశాలలో పాల్గోని సభ్యులకు అనేక అంశాలపై తగిన సలహాలివ్వడం.
3. మండల పరిషత్ సిబ్బంది, ఆస్తులు, రికార్డులపై పాలనాపరమైన నియంత్రణ కలిగి ఉండడం.
4. మండల పరిషత్ వార్షిక బడ్జెట్‌ను రూపొందించి, దాన్ని మండల పరిషత్ సమావేశంలో ప్రవేశపెట్టేటట్లు చూడటం.
5. మండల పరిషత్/మండల మహాసభ ఆమోదించిన తీర్మానాల నకలును రాష్ట్ర ప్రభుత్వ పరిశీలన ఆమోదం కోసం పంపడం.
6. అభివృద్ధి కార్యక్రమాల అములుకు కృషి చేయడం మొదలగునవి.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. కేంద్ర సచివాలయం.**

జ) కేంద్ర సచివాలయంలో కేంద్ర మంత్రులు మరియు వివిధ శాఖల అధికారులు ఉంటారు. పరిపాలనా సౌలభ్యం కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలు ఉంటాయి. ప్రతి మంత్రిత్వశాఖకు రాజకీయాధిపతిగా మంత్రి, పాలనాధిపతిగా సెక్రటరీ ఉంటారు. ఇది పాలనా సంబంధమైన చిక్కులను తీర్చే ఒక సమన్వయ సంస్థగా వ్యవహరిస్తుంది.

**2. మంత్రి మండలి సచివాలయం.**

జ) 1947లో కేంద్రమంత్రి మండలి సచివాలయం ఏర్పడింది. కేంద్రప్రభుత్వం యొక్క పాలనాయంత్రాంగానికి కీలకమైనది. దానిని రాజకీయ అధిపతి ప్రధాన మంత్రి కాగా పాలనాధిపతి కాబినెట్ సెక్రటరీ. ప్రస్తుతం దీనిలో మూడు భాగాలున్నాయి. అవి: 1. సివిల్ విభాగం 2. మిలటరీ విభాగం 3. రహస్య సమాచార విభాగం. మంత్రి మండలి సచివాలయం ప్రధానమంత్రికి సలహాలిచ్చే సంస్థగా పనిచేస్తుంది.

**3. మంత్రి మండలి కార్యదర్శి :**

జ) మంత్రి మండలి సచివాలయానికి పాలనాధి పతియే మంత్రి మండల కార్యదర్శి. ఇతడు ప్రధాన మంత్రి నియంత్రణలో పనిచేస్తాడు. ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీసుకు చెందిన సీనియర్ అధికారి మంత్రి మండలి కార్యదర్శిగా నియమించబడతాడు. అతడు అత్యున్నత పాలనానుభవం గల అధికారియై ఉంటాడు. కేంద్రమంత్రి వర్గానికి సలహా, సహకారాలు అందించడమే మంత్రి వర్గ కార్యదర్శి ముఖ్యవిధి.

**4.ప్రధాన మంత్రి కార్యాలయం.**

జ) కేంద్ర ప్రభుత్వంలో వివిధ బాధ్యతల నిర్వహణలో ప్రధానమంత్రికి సహాయం చేయడానికి ప్రధాన మంత్రి కార్యాలయం ఏర్పాటైంది. ఇది ప్రధానికి సచివాలయంలో బాటుగా కీలకమైన సలహాలను అందిస్తుంది. దీనికి అను బంధ శాఖలుండవు.

**5. రాష్ట్ర సచివాలయం.**

జ) ప్రతి రాష్ట్రానికి రాష్ట్ర సచివాలయం ఉంటుంది. అది రాష్ట్ర స్థాయిలో పనిచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు కూడుకొని ఉంటుంది. సచివాలయంలో ప్రతి మంత్రిత్వ శాఖకు రాజకీయాధిపతిగా సంబందిత మంత్రి, పాలనాధిపతిగా సెక్రటరీ ఉంటారు. సాధరణంగా సీనియర్ ఐ.ఎ.యస్. అధికారియై ఉంటారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ విధానాల రూపకల్పన, వివిధ కార్యక్రమాలు , పాలనాయంత్రాంగానికి కేంద్ర బింధువుగా వ్యవహరిస్తుంది.

**6. ప్రధాన కార్యదర్శి :** రాష్ట్ర సచివాలయాధి పతియే ప్రధాన కార్యదర్శి. అతడు రాష్ట్ర ప్రభుత్వపాలనకు అధిపతి. రాష్ట్ర పాలనా యంత్రాంగానికి నాయకత్వం ,మార్గదర్శకత్వం వహిస్తాడు. రాష్ట్ర పాలనపై పాలనా పరమైన నియంత్రణ కలిగి ఉంటాడు. రాష్ట్ర సచివాలయంలోని కార్యదర్శిలందరికి నాయకుడిగా వ్యవహరిస్తాడు. రాష్ట్ర సచివాలయంలోని అన్ని శాఖలపై అతడికి నియంత్రణ ఉంటుంది.

**7. సంచాలక కార్యాలయం :** ప్రభుత్వ పరిపాలనా విధానాన్ని రూపొందించేది సచివాలయం అయితే, ఆ విధానాన్ని అమలు పరిచేది సంచాలక కార్యాలయంగా భావంచవచ్చు. మంత్రి జారీ చేసిన ఆదేశాలను అమలు పరచడానికి పూర్తి బాధ్యత వహించే శాఖాధిపతిని సంచాలకుడు లేదా **"డైరక్టర్ "** అంటారు. అతడి కార్యాలయాన్ని సంచాలక కార్యాలయం లేదా డైరక్టరేట్ అని పిలుస్తారు.

**8. యం.పి.డి.వో.** మండల పరిషత్తు పాలనాధిపతియే మండల పరిషత్తు అభివృద్ధి అధికారి. ఇతడు రాష్ట్ర పబ్లిక్

సర్వీసు కమీషన్ ద్వారా ఎంపికైన ప్రభుత్వ అధికారి. అతడు మండల పరిషత్ అధ్యక్షున్ని సంప్రదించి సమావేశాల అజెండాను రూపొందించడం,సమావేశాలలో అనేక అంశాలపై సలహాలివ్వడం, అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేయడం మొదలగు విధులు చెలాయిస్తాడు.

**9. జిల్లా కలెక్టర్ :** జిల్లా పాలనకు అధిపతి జిల్లా కలెక్టర్. అతడు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరిస్తాడు. జిల్లాలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అములో అతడికి ప్రత్యక్ష ప్రమేయం ఉంటుంది. కలెక్టర్ అధికారాలు, విధులు బహుముఖమైనవి. అవి 1. రెవెన్యూ పాలన 2) న్యాయపరమైన విధులు 3.ఎన్నికలు నిర్వహణ (4) ప్రకృతి ఉపద్రవాలను ఎదుర్కొవడం (5) అభివృద్ధి కార్యక్రమాల అమలు 6) జనాభా లెక్కల సేకరణ మొదలగు విధులు అధికారలు కలిగి ఉంటాడు.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. సమాఖ్య వ్యవస్థలో అధికార విభజన ఏ ప్రభుత్వం మధ్య ఉంటుంది. ( కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు)
2. ప్రస్తుత భారతదేశంలో ఎన్ని రాష్ట్రాలు, ఎన్ని కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి ? (28 రాష్ట్రాలు, 7కేంద్రపాలిత ప్రాంతాలు)
3. ఏ రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా స్థానిక సంస్థల ప్రాధాన్యత పెరిగింది ? (73,74 రాజ్యాంగ సవరణల చట్టాలు)
4. కేంద్ర సచివాలయంలో ఎవరెవరు ఉంటారు ? (కేంద్రమంత్రులు, వివిధ శాఖాధిపతులు)
5. సచివాలయం యొక్క ముఖ్య విధి ఏమిటి? ( విధాన రూపకల్పనలో సాయపడటం)
6. సచివాలయాధిపతిని ఏమని పిలుస్తారు ? (ప్రధాన కార్యదర్శి)
7. మంత్రి మండలి సచివాలయం ఏ సంవత్సరంలో ఏర్పడింది ? (1947)
8. పాలనా విభాగం మంత్రిమండలి సచివాలయం పరిధిలోనికి వస్తుందా ? (రాదు)
9. మంత్రిమండలి కార్యదర్శి ముఖ్య విధి ఏమి ? ( ప్రధానమంత్రికి సలహా, సహకారాలు అందించటం)
10. ప్రధాన మంత్రి కార్యాలయం రాజ్యాంగేతర సంస్థయని చెప్పగలమా ? ( ఔను, రాజ్యాంగేతర సంస్థయే)
11. ప్రధానమంత్రి కార్యాలయ రాజకీయాధిపతి ఎవరు? (ప్రధాన మంత్రి)
12. ప్రధాన మంత్రి కార్యాలయాధిపతి ఎవరు ? (ప్రధాన కార్యదర్శి)
13. “ సూపర్ మినిస్ట్రీ ” “ సూపర్ సెక్రటేరియట్ ” గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు గవర్నమెంట్ అని దేనిని పిలుస్తారు? (ప్రధాన మంత్రి కార్యాలయాన్ని)
14. రాష్ట్ర పరిపాలనలో జీవనాడి అని దేనిని పిలుస్తారు ? ( సచివాలయం)
15. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్యవిధి ఏమి ? ( ముఖ్యమంత్రికి సలహాలివ్వడం)
16. రాష్ట్ర మంత్రివర్గ సమావేశాల అజెండాను ఎవరు తయారు చేస్తారు . ( ప్రధాన కార్యదర్శి)
17. జిల్లా కలెక్టర్ ప్రముఖంగా ఏ శాఖాధిపతి ? ( రెవెన్యూ )
18. జిల్లా కలెక్టర్ అఖిల భారత సర్వీసులోని ఏ సర్వీసుకు చెందినవారు ? ( ఐ.ఏ. యస్ )
19. ప్రభుత్వ పాలనా సఫలత లేదా విఫలత అనేది ఏ విభాగ పాలనపై ఆధారపడి ఉంటుంది ? ( జిల్లా )
20. ప్రభుత్వ విధానాలను అమలు పరచే శాఖను ఏమని పిలుస్తారు ? ( సంచాలక కార్యాలయం)



# 35

# రాజకీయ కార్యవర్గం-ఉద్యోగస్వామ్యం

ప్రభుత్వ అంగాలలో ప్రధానమైన కార్యనిర్వాహక శాఖలో రెండు విభాగాలు ఉంటాయి. అవి: 1. రాజకీయ కార్యనిర్వాహక వర్గం, 2. పరిపాలన కార్యనిర్వాహక వర్గం. ఆ రెండు విభాగాల మధ్య ఉండే సన్నిహిత సంబంధం మీదనే ప్రభుత్వ పాలనా సామర్థ్యం ఆధారపడి ఉంటుంది. ఐతే ఇటీవలి కాలంలో ఆ రెండు విభాగాల మధ్య ఆ సంబంధం లోపించి రాజకీయ మరియు పాలనా అంశాల నిర్వహణలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ పాఠంలో ఉద్యోగస్వామ్యం అంటే ఏమిటి, దాని పాత్ర ఏమిటి, రాజకీయ కార్యవర్గం, ఉద్యోగిస్వామ్యం మధ్య ఉండాల్సిన సంబంధాన్ని విశ్లేషించడమైనది. ఆ రెండు విభాగాల మధ్య సత్‌సంబంధాలు మెరుగుపర్చడానికి పరిపాలనా సంస్కరణల సంఘం ఇచ్చిన సూచనలను అధ్యయనం చేయబడింది.

**లక్ష్యాలు (Objectives):**

- ఉద్యోగిస్వామ్యం అర్థం వివరించగలుగుతారు;
- అభివృద్ధిలో ఉద్యోగస్వామ్యం పాత్ర మరియు ప్రాధాన్యతను గుర్తిస్తారు;
- రాజకీయ, పాలనా శాఖల మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషిస్తారు;
- పాలన, రాజకీయ కార్యవర్గాల మధ్య ఉత్పన్నమయ్యే సమస్యలకు కారణాలు గుర్తిస్తారు;
- పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసులను తెలుసుకొంటారు;
- ఉద్యోగస్వామ్యం రాజకీయీకరణ చెంది ప్రస్తుత పరిస్థితులను ఏ విధంగా ప్రభావితం చేస్తోందో అర్థం చేసుకొంటారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

### 1. ఉద్యోగ స్వామ్యంలో తటస్థ భావన తగ్గిపోవడానికి కారణాలేవి ?

జ) ఉద్యోగ స్వామ్యం నియమ నిబంధనలకు లోబడి, తటస్థ వైఖరి ప్రభుత్వ విధానాలను అమలు పర్చడం ద్వారా నిష్పక్ష పాలనను అందించాలి అంటే పాలనా నిర్వహణలోపాలనా – రాజకీయ ద్విభాగత్వం సిద్ధాంతాన్ని తూ.చ. తప్పకుండా పాటించాలి. కానీ నేటి ప్రస్తుత పరిస్థితులలో ఇది సాధ్యం కాదు. ఆ విభజనకు విలువలేదు. ఎందువలనంటే విలువలతోకూడిన రాజకీయ కార్యవర్గం , నీతి వర్తనగల సమాంజలో మాత్రమే తటస్థతకు చోటు ఉంటుంది. కాని నేడు అవి మచ్చుకైనా కానరావు. తటస్థ భావన తగ్గి పోవడానికి కారణాలు.

**1) రాజకీయ పార్టీలు ప్రణాళికలు ప్రకటిస్తాయి.** అధికారంలోని రాగానే ఆ ప్రణాళికలు రూపకల్పన చేయడానికి అవసరమైన నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం వారికి ఉండదు. కనుక వారు నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం గల ఉద్యోగ స్వామ్యంపై ఆధార పడక తప్పదు. కనుక ఉద్యోగస్వామ్యం తటస్థతకు అవకాశం లేదు.

2. గత 25 సంవత్సరాలుగా కేంద్రంలోను, రాష్ట్రంలోనుసంకీర్ణ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. వీనికి ఉమ్మడి ప్రణాళిక ఉండదు. అధికారం కోసమే సంకీర్ణ ప్రభుత్వం తమ అధికారాన్ని కాపాడు కోవటానికే ఎక్కువ సమయం వెచ్చిస్తారు. వారికి ప్రభుత్వ ఉద్యోగులకు సలహాలిచ్చే ఓపిక, సమయము ఉండదు. భిన్న భావాల సంకలమైన సంకీర్ణంలో శాసనప్రక్రియ క్లిష్టమవుతుంది. ఈ నేపద్యంలో ఉద్యోగి స్వామ్యం రాజకీయకరణ చేయబడతారు.

3. నేటి ఉద్యోగ స్వామ్యంలో అత్యిధిక శాతం అవినీతి, లంచగొడితనం, స్వార్ధం ప్రబలింది. వారి స్వప్రయోజాలకు రాజకీయు కార్యవర్గాన్ని వాడుకుంటూ ఉభయ తారకంగా వ్యవహరిస్తున్నారు. ఇట్టిస్థితిలో నిష్కలంక ఉద్యోగులు అవస్థలు వర్ణణాతీతము.

4. నేటి చట్టసభలకు ఎన్నికయ్యే వాళ్ళలో రౌడీలు,భూకబ్జాదారులు, మద్యం , మాఫియాలు, అవినీతి పరులు ఎక్కువగా ఉన్నారు. వీరి కనుసన్నలలోనే ఉద్యోగి స్వామ్యం పనిచేసే పరిస్థితి దాపురించింది. లేకపోతే వారిపై ఒత్తిడిలు పెరిగి బదిలీలు , నిరాధార అభియోగాలు, బెదిరింపులు మున్నగు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. నేడు నిష్పక్షపాత ఉద్యోగికి రక్షణ లేదు. ఉదా. ఉత్తరప్రదేశ్‌లోని ఒక శాసన సభ్యుడు ఒక ప్రభుత్వ ఇంజనీర్ ఇంటికి వెళ్ళి లక్ష రూపాయాలు పార్టీకి విరాళంగా ఇవ్వాలని ఆదేశిస్తే అతడు నిరాకరించినందుకు కాల్చి చంపబడ్డాదు. ఇటువంటి దుర్ఘటనలు కోకొల్లలు. నేడు అవినీతి పరులకే అందలం, నీతి వర్తనులకు అధ:పాతాళము. ఈ నేపధ్యంతో నిజాయితి ఉద్యోగులలోఉదాసీనత, నిరాశక్తత చోటు చేసుకుంటున్నాయి.

5. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, విజయవంతం కావాలంటే ఉద్యోగి స్వామ్యం రాజకీయ వర్గం యొక్క సహకారం అవసరము. ఇటువంటి కారణాలు వలన ఉద్యోగ స్వామ్యంలో తటస్థభావం రోజురోజుకు క్షీణించి పోతుంది. ప్రజా సంక్షేమం ఆవిరైపోతుంది.

**2. పరిపాలనా సంస్కరణల సంఘం సూచనలు కొన్నింటిని వ్రాయుము.**

**జ)** పరిపాలనలో ప్రమాణాలు పడిపోతున్నాయనే అంశాన్ని భారతదేశ ప్రభుత్వం గుర్తించి ,తగిన సూచనలు చేసేందుకు 1966లో పరిపాలన సంస్కరణల సంఘాన్ని ( **ARC**) నియమించారు. ఈ సంఘం ముందున్న అంశాలు ఏమనగా

1. మంత్రికి సివిల్ సర్వీస్ అధికారికి మధ్య సంబంధమును అధ్యయనం చేసి పాలనలో రాజకీయ జోక్యం ఉండకూడదుని సూచించింది. 2. మంత్రి మండలి, సివిల్ సర్వీసు అధికారులకు మధ్య సత్ సంబంధాలను పెంపొందించే వాతావరణ, సంస్కృతిని పెంపొందించాలని సూచించింది. 3. పాలనలో రాజకీయ జోక్యం నివారించడము. ఈ అంశాలన్ని కూలంకషంగా చర్చించి క్రింది సూచనలు చేసింది.

**1. రాజకీయ వర్గానికి సూచనలు.**

1. పరిపాలనా విధులను మరియు వాటికున్న వృత్తిపరమైన ప్రాముఖ్యత గురించి రాజకీయు నాయకులు సరైన ఆవగాహన పెంచుకోవాలి.

2. రాజకీయ నాయకులు సాధ్యమైనంత వరకు ఉద్యోగుల సర్వీసు విషయాలపై పోస్టింగ్ , బదిలి విషయాలలో సాధ్యమైనంత తక్కువగా జోక్యం చేసుకోవాలి.

3. అప్పటికే తయారుచేసి, ప్రకటించిన మరియు ఆమోదించిన విధానాలను వ్యక్తిగత ప్రయోజనాలు కోసం మార్చమని రాజకీయు నాయకత్వం అడగకూడదు.

**సివిల్ సర్వీసు అధికారులకు సూచనలు.**

1. రాజకీయ కార్యనిర్వాహకుని ఆలోచనలకు, కోరికలకు అనుగుణంగా విధానాలు రూపొందించాలి.
2. రాజకీయ నాయకులు ఏమీ కావాలను కుంటున్నారో వానిని నిజాయితీగా అమలు చేయాలి.
3. ప్రభుత్వం యొక్క సిద్ధాంతాలను, ఆదర్శాలను అమలు పరిచే సివిల్ సర్వీసు అధికారలు మన: పూర్వకంగా వాటిని ఆమోదించాలి.

సమీక్ష: ఈ సూచనలు బాగానే ఉన్నా వీనిని ముఖ్యంగా రాజకీయు కార్యవర్గం కాలరాస్తుంది. నేడు రాజకీయ నాయకులకు ప్రజలకంటే మాఫియాల, నేరస్థుల అంగబలాన్ని అందిస్తున్నారు. తత్ఫలితంగా రాజకీయాలు నేరమయమై పోతున్నాయి. ఇదే అంశాన్ని 1993లో నియమించబడిన ఎం.యన్. హోరా కమిటి తన నివేదికలో పేర్కొన్నది. నేరమయ రాజకీయాలపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆ కమిటిని నియమించింది. మాఫియాలు సమాంతర ప్రభుత్వం నడుపుతున్నాయని ఆ కమిటి తన నివేదికలో పేర్కొన్నది. రాజకీయు నాయకులు, మాఫియాల మోసపూరితమైన సంబందంవల్ల ప్రజాప్రయోజనాలకు ముప్పువాటిల్లుతుంది. అలాంటి సంబంధాలు రూపుమాపాలని కేంద్ర ప్రభుత్వం మళ్ళీ 1996లో ప్రధాన కార్యదర్శుల సమావేశం ఏర్పాటుచేసింది. ఆ సమావేశం సివిల్ సర్వీస్ అధికారులు, సమర్థత, బాధ్యత, నిజాయితీ, పారదర్శకతలతో ప్రజలకు చేరువగా ఉండి, పనిచేయాలని సూచించింది. వీటన్నింటికంటే నేడు రాజకీయు కార్యవర్గం,సివిల్ సర్వీసు అధికారులు ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, కలిసిమెలసి పనిచేయడం అత్యంత ఆవశ్యకము, వీరిరువురు సామరస్య ధోరణితో పనిచేయాలి.

## లఘు ప్రశ్నలు - జవాబులు

### 1. ఉద్యోగ స్వామాన్ని నిర్వచించండి ?

జ) ఉద్యోగ స్వామాన్ని నిర్వచించడానికి ఎట్టి సార్వజనీనమైన నిర్వచనం అంటూ ఏమీలేదు. సాధారణ అర్థంలో ప్రభుత్వాన్ని నడపటానికి అవసరమైన యంత్రాంగాన్ని ఉద్యోగ స్వామ్యమని చెప్పవచ్చు. ప్రభుత్వం పనిచేయు తీరుతెన్నులు, సామర్థ్యం ముఖ్యంగా ఉద్యోగస్వామ్యంపై ఆధారపడి ఉంటుంది. కనుకనే ఉద్యోగ స్వామాన్ని నాల్గవ అంగమని పిలిచారు.

అయితే నేటి ఉద్యోగ స్వామ్య స్వభావ స్వరూపం మారిపోయింది. అవినీతి, లంచగొండి తనం పెచ్చు పెరిగి పోయింది. పాలనలో తటస్థవిధానానికి స్వస్థి చెపుతుంది. అందువలన ఉద్యోగస్వామ్యం అంటేజాప్యానికి, దుబారాకు, అవినీతికి మారు పేరు అనే భావన ప్రజలలో నెలకొన్నది.

### 2. అభివృద్ధిలో ఉద్యోగ స్వామ్య పాత్ర వ్రాయుము.

జ) ఏ ప్రభుత్వమైనా ఏ చర్య గైకొన్నా ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గైకొంటుంది. అందుకోసం అనేక కార్యక్రమాలు చేపడుతుంది. ఆ ఫలాలు ప్రజలందరికి చెందాలని భావిస్తుంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న

దేశాలలో ఆరోగ్యం, విద్య , రోడ్లు,వ్యవసాయం,విద్యుచ్ఛక్తి పరిశ్రమలు వంటి అనేక సామాజిక అంశాల కూడుకొనిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన ఆవశ్యతక ఎంతైనా ఉంటుంది. ప్రభుత్వ పాలన అనేది అభివృద్ధికి కీలకమైనది. అభివృద్ధిని సాధించడానికి కావలసిన సలహాలు ఇవ్వడం, పరిశోధనలు చేయడం, మరియు నిర్ణయీకరణ చేసేది ఉద్యోగస్వామ్యం. కాబట్టి దేశ ప్రగతి ఉద్యోగ స్వామ్యం వహించే పాత్రపై ఆధారపడి ఉంటుంది. సత్వర అభివృద్ధి చర్యలకు ఉద్యోగ స్వామ్యంలో పోటి తత్వం అవసరాలు. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో, అభివృద్ధి కొరకు చేపట్టిన కార్యక్రమాలలో ప్రభుత్వ అసమర్ధతలేదు. కానీ వాటిని అమలు పర్చడంలో అలసత్యం కనిపిస్తుంది.

### 3. మాక్స్ వెబర్ పేర్కొన్న ఉద్యోగస్వామ్య లక్షణాలేవి.

జ) మాక్స్ వెబర్ జర్మని సామాజిక శాస్త్రవేత్త. ఉద్యోగస్వామ్యాన్ని గురించి క్రమబద్ధమైన రీతిలో చెప్పిన తొలి రయిచిత. మాక్స్ లేబర్. అతడు 1864లో పశ్చిమ జర్మనిలో జన్మించాడు. మాక్స్ వెబర్ పేర్కొన్న ఉద్యోగ స్వామ్య లక్షణాలు.

1. ఉద్యోగ స్వామ్యం నియమాల ఆధారంగా నిర్మించబడిని వ్యవస్థ. ఆ నియమాల ద్వారానే వ్యవస్థ పాలన జరుగుతుంది.

2. వ్యవస్థలోని ప్రతివ్యక్తికి నిర్ణీత విధులు కేటాయిస్తారు.

3. విధులను నిర్వహించడానికి ఒక క్రమబద్ధమైన పద్ధతి ఉంటుంది.

4. వ్యవస్థ క్రమానుగత శ్రేణి నియమం ప్రకారం నిర్మించబడుతుంది.

5. నియమ నిబంధనలన్ని వ్రాతపూర్వకంగా రికార్డులు రూపంలో ఉంటాయి.

6. నియమ నిబంధనలు అమలులో స్వప్రయోజనాలు ఉండరాదు.

7. విధి నిర్వహణ అజ్ఞాతంగానే జరగాలి గాని ప్రజల దృష్టికి వెళ్ళరాదు.

8. ప్రజాస్వామ్యంలో, బహుళపార్టీ వ్యవస్థలో అధికార పార్టీ మారటం సహజం. కానీ ఉద్యోగ స్వామ్యం రాజకీయాల పట్ల తటస్థవైఖరి వహించాలి.

పైన చెప్పిన లక్షణాల దృష్ట్యా ఉద్యోగ స్వామ్య ప్రమేయం లేకుండా ఏ ఒక్క వ్యవస్థ పనిచేయలేదు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పనిచేయగలగడం ఉద్యోగ్య స్వామ్య విశిష్టతలు.

### 4. రాజకీయాలు –పాలన మధ్య ద్విభాగత్వం వివరించండి

జ) ప్రభుత్వ పాలన ముఖ్యంగా రెండు విభాగాలపై ఆధారపడి ఉన్నది. ఆ ద్విభాగాలే, 1) రాజకీయాలు 2. పాలన . రాజకీయాలు అంటే రాజకీయ కార్యవర్గం, పాలన అంటే ఉద్యోగస్వామ్యము.

రాజకీయ కార్యవర్గం చట్టాలను, విధానాలను రూపొందిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు వాటిని అమలు పరుస్తారు. అయితే ఆచరణలో ప్రభుత్వ ఉద్యోగులు విధాన రూపకల్పనలో సైతం రాజకీయ కార్యవర్గానికి సాయపడతారు. ఏది ఏమైనా ప్రభుత్వ ఉద్యోగాలు రాజకీయు కార్యవర్గవిధానాలను అమలు పరచాలి. తమ విధులు నిర్వహణలోవ్యక్తి గత అభిప్రాయాలకు, ఉద్రేకాలకు ప్రాధాన్యతను ఇవ్వరాదు. అంటే ఉద్యోగులు తటస్థ వైఖిరిని , అనామకతలను కలిగి ఉండాలి. తటస్థం, అనామకత అంటే ఉద్యోగుల రాజకీయాకరణలో ప్రభావితం కాకుండా, నైపుణ్యంతో, నిష్పక్షపాతంగా పనిచేయడం. ఇట్టి ద్విభాగత్వ సూత్రాన్ని రెండుభాగాలు ( రాజకీయాలు మరియు పాలన) త్రికరణ శుద్ధితోపాటిస్తే దేశంలో సత్ పరిపాలన నెలకొంటుంది.

**5. ఉద్యోగ స్వామ్య నిబద్ధతను వివరించండి.**

జ) ఉద్యోగ స్వామ్యం పనిచేసే తీరు తెన్నులపై సర్వాదా తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ విషయాన్ని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధి ప్రస్తావిస్తూ, ఉద్యోగ స్వామ్యం నిబద్ధత కలిగి ఉండాలని సూచించారు. అంతేగాక ఉద్యోగ స్వామ్యం యొక్క తటస్థం , అనామకత, నిష్పాక్షకత మున్నగు వానిపై సందేహం వ్యక్తం చేశారు.

నిబద్ధత అంటే అంకిత భావంతో పనిచేయడము. అంకిత భావంతో పనిచేయడం అంటే రాజకీయ పార్టీలకు, రాజకీయ నాయకులకు విశ్వాసపాత్రులుగా ఉండుటకాదు. రాజకీయాలకు దూరంగా ,నిష్పక్ష పాతంగా ప్రభుత్వం లక్ష్యాల పట్ల, అమలు పట్ల చిత్తశుద్ధితో అంకిత భావంతో పనిచేయటం. ఇట్టి నిబద్ధత ఉన్నపుడే దేశాభివృద్ధి ప్రజాసంక్షేమం సాధ్యమవుతుంది. నిబద్ధత సాధించాలంటే ఉద్యోగి స్వామ్య పనితీరులో మార్పు రావాలి. అది ఎలా సాధ్యమో, వారే నిరూపించుకోవాలి.

**6. మంత్రులు –సివిల్ఉద్యోగులు మధ్య సంబంధాన్ని వివరించండి.**

**లేక**

**ఉద్యోగ స్వామ్యం రాజకీయాకరణ చెందితే, రాజకీయ వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తుంది.**

జ) ప్రభుత్వ పాలనా సామర్థ్యం, పాలనా నిర్వహణ రాజకీయ కార్యవర్గం ,ఉద్యోగ స్వామ్యం అనే రెండు విభాగాల పనితీరులపై ఆధారపడి ఉంటుంది. ఈ రెండు విభాగాలు తమ అధికారాలను బాధ్యతలను గుర్తించి, తమ పరిధిలలో పరస్పరం సహకరించుకొని ప్రజాహిత పాలనను అందించాలి. అంటే ఈ రెండు విభాగాలు నిబద్ధతతో పనిచేయాలి. కానీ నేడు అట్లు జరుగుటలేదు. రెండు విభాగలలోను నిబద్ధత కొరత ఉన్నది. నేడు ప్రభుత్వ పాలనలో రాజకీయజోక్యం రోజురోజుకు పెరిగపోతుంది. ఉద్యోగస్వామ్యం రాజకీయ వర్గం చెప్పినట్లు చేస్తుంది. అలాచేయక పోతే వారు తీవ్రపరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుంది. ఉద్యోగులను బదిలీలు చేయడం, పదోన్నతులు నిలపి వేయడం, ప్రక్కన బెట్టడం,నిర్బంద పదవీ విరమణ చేయించడం. ప్రాణహని బెదరింపులకు గురిచేయడం మున్నగు ఎన్నొ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.

మరికొందరు ఉద్యోగులు రాజకీయ నాయకులు పలుకుబడిని తన స్వీయ ప్రయోజనాలకు, తమ ఉద్యోగ పదొన్నతికి ఉపయోగించుకుంటున్నారు. ఇది మరొక రకమైన రాజకీయకరణగా చెప్పవచ్చు. నేడు ప్రతిభకంటే సివిల్ సర్వీస్ ఉద్యోగుల వినయ విధేయతలు, ముఖ్యంగా రాజకీయీకరణ చెందినవారికే పదోన్నతులు, సన్మానాలు, సత్కారాలు, బిరుదులు. ఈ పరిస్థితి మారనంతకాలం ప్రభుత్వ పాలనా ఫలాలు ప్రజలకు అందుతాయనే నమ్మకం లేదు.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. ఉద్యోగస్వామ్యము** : ఉద్యోగస్వామ్యాన్ని నిర్వచించడానికి ఎట్టి సార్వ జనీనమైన నిర్వచనం అంటూ లేదు. సాధారణ అర్ధంలో ప్రభుత్వాన్ని నడపటానికి అవసరమైన యంత్రాంగాన్ని ఉద్యోగస్వామ్యం అని చెప్పవచ్చు. పాలనా విధులను సాధించడంలో ప్రమేయం ఉన్న ఒక తటస్థ సాంఘీక వ్యవస్థే ఉద్యోగస్వామ్యము.

**2. మాక్స్‌వెబర్ :** ఉద్యోగస్వామ్యాన్ని గురించి క్రమబద్ధమైన రీతిలో చెప్పిన తొలి రచయిత మాక్స్‌వెబర్. అతడు 1864లో పశ్చిమ జర్మనిలో జన్మించాడు. మాక్స్‌వెబర్ ఉద్యోగస్వామ్యం నియమాల ఆధారంగా నిర్మించిన వ్యవస్థ అనీ, దానిలో ప్రతి వ్యక్తికి నిర్ణీత విధులుంటాయమని, వ్యవస్థకృతమైన శ్రేణిలో పనిచేస్తుందని ఉద్యోగ స్వామ్యము గురించి వివరించాడు.

**3. తటస్థం, అనామకత అంటే ఏమిటి ?**

జ) రాజకీయ కార్యవర్గం చట్టాలను, విధానాలు రూపొందిస్తే, ప్రభుత్వ ఉద్యోగులు వాటిని అమలు చేస్తారు. తమ విధులు నిర్వహణలో వ్యక్తిగత అభిప్రాయాలకు , ఉద్రేకాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా , ఉద్యోగులు తటస్థవైఖిరిని, అనామకతలను కలిగియుండాలి. తటస్థత, అనామకత అంటే ఉద్యోగులు రాజకీయకరణతో ప్రభావితం కాకుండా,నైపుణ్యంతో, నిష్పక్షపాతంగా పనిచేయుటము.

**4. ఉద్యోగస్వామ్య నిబద్ధత :** నిబద్ధత అంటే అంకిత భావంతో పనిచేయడం. అంకిత భావంతో పనిచేయడం అంటే రాజకీయపార్టీలో రాజకీయ నాయకులకు విశ్వాసపాత్రులుగా ఉండక, లక్ష్యాల పట్ల చిత్తశుద్ధితో, అంకిత భావంతో పనిచేయడము. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి భారత్‌లో ఉద్యోగస్వామ్యం నిబద్ధత కలిగి ఉండాలని సూచించారు.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. పార్లమెంటరీ వ్యవస్థ రెండు వర్గాలపై ఆధారపడి ఉంది? అవి ఏవి? (రాజకీయ కార్యవర్గం, ఉద్యోగస్వామ్యం)
2. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు ఏ కార్యవర్గానికి చెందినవారు? (రాజకీయవర్గం)
3. రాజకీయ వర్గం యొక్క ముఖ్యనిధి ఏది? (విధాన రూపకల్పన)
4. పాలనావర్గం యొక్క ముఖ్య విధి ఏమి? ( విదాన అమలు)
5. ఉద్యోగస్వామ్యంలో ఉద్యోగులను ఏ పద్ధతిలో ఎంపిక చేస్తారు? ( యోగ్యతా పద్ధతి)
6. ఉద్యోగస్వామ్యం గురించి పద్ధతి ప్రకారం పేర్కొన్న మొదటి రచయిత ఎవరు? (మాక్స్‌వెబర్)
7. మాక్స్‌వెబర్ ఉద్యోగ స్వామ్యాన్ని ఎట్టి ప్రభుత్వం అని అభివర్ణించాడు (హేతుబద్దమైన, సమర్ధవంతమైన)
8. ఏ యంత్రాంగం ద్వారా ప్రభుత్వం అభివృద్ధి కార్యాక్రమాలను అమలు చేస్తుంది? (ఉద్యోగస్వామ్యం)
9. ఉద్యోగ స్వామ్యం ఎల్లప్పుడూ క్రమబద్ధమైన విధులేగాక ....... విధులు నిర్వహిస్తుంది (సంక్షేమ)
10. ప్రభుత్వం పాలనా సంప్రదాయ దృక్పథం ఏ ద్విభాగత్వంపై ఆధారపడి ఉంది? (పాలన, రాజకీయాలు)
11. ఏ సిద్ధాంతం సివిల్ సర్వీస్ అధికారులను రాజకీయాకరణకు దూరంగా ఉంచుతుంది? (తటస్థ సిద్ధాంతం)
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ కాండక్ట్ నియమాలు ప్రభుత్వ ఉద్యోగులను రాజకీయాలలో పాల్గొనడాన్ని అంగీకరిస్తుందా? (అంగీకరించదు, నిషేధిస్తుంది)
13. నేటి ఉద్యోగస్వామ్యం విధాన రూపకల్పనే గాక, విదానాలు అమలుపరుస్తుందనేది అక్షర సత్యమని నీవు అంగీకరింతువా? (అవును, అక్షర సత్యం)
14. మంత్రులు నిపుణులు కాబట్టి పాలనలో ఎవరి సలహాలపై ఆధారపడతారు? (ఉద్యోగస్వామ్యం)
15. భారతదేశ ఉద్యోగ స్వామ్యంలోని నిబద్ధత రావలని పేర్కొన్న ప్రధాని ఎవరు? (శ్రీమతి ఇందిరాగాంధీ)
16. అభివృద్ధి కార్యక్రమాల అమలులలో ఉద్యోగస్వామ్యానికి లోపించిన దేమి? (నిబద్ధత)

# 36

# పౌర సమస్యలు - నివారణా యంత్రాంగం

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు బాధ్యతతో వ్యవహరించేటట్లు చూడడంలో పౌరులు కీలకపాత్ర వహిస్తారు. ప్రభుత్వం ఉద్యోగస్వామ్యం చేత నడుపబడుతుంది. ఉద్యోగస్వామ్యం పౌరులకు సహాయ సహకారాలు అందించడం కంటే నియమ నిబంధనలకే ప్రాధాన్యతనిస్తుంది. అంతేగాక కొన్ని కార్యాలయ శాఖలలో పాలనా విషయాలు గోప్యంగా ఉంచబడతాయి. ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై పౌరులు అనేకసార్లు ఫిర్యాదులు చేస్తుంటారు. వారి ఫిర్యాదులను ప్రభుత్వం స్వీకరించి పరిష్కరించాలి. లేనిచో ప్రభుత్వం, ఉద్యోగస్వామ్యం పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయి విధేయత చూపరు. కాబట్టి పౌరుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాస్వామ్య వ్యవస్థలో తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోబడతాయి.

**లక్ష్యాలు (Objectives)**

- ప్రజాస్వామ్యంలో పౌరుల ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించాలనే విషయాన్ని గుర్తిస్తారు;
- లోక్‌పాల్, లోకాయుక్త గురించి తెలుసుకొంటారు;
- సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ పనిచేయు విధానం అవగాహన చేసుకొంటారు.

## వ్యాసరూప ప్రశ్నలు - జవాబులు

**1. పౌర సమస్యలను నివారించే సాధనాలను వివరింపుము.**

జ) అవినీతి, లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతం ప్రబలిన ఈ రోజులలో ప్రభుత్వ పాలన సజావుగా , న్యాయబద్ధంగా జరుగుతుందనే నమ్మకం లేదు. ప్రభుత్వ పాలనలో రాజకీయ నాయకులు వలన గానీ, ప్రభుత్వ ఉద్యోగులవలన కానీ, ప్రజలు అనేక ఇబ్బందులకు గురియగుటయే గాక నష్టపోతున్నారు. కనుక పౌరులకు కలుగు అన్యాయాలను, అక్రమాలను నివారించటానికి సరియైన యంత్రాంగం లేక సాధనాలు ఉండాలి. ఇట్టి సాధనాలు ప్రతిదేశంలోనూ ఉంటాయి.

ఉదా. నార్వే, స్వీడన్, డెన్మార్క్, న్యూజీలాండ్‌లందుఅంబుడ్స్‌మెన్, శాసన సభచే నియమించబడని ఈ అధికారి, ఫిర్యాదును పరిశీలించి శాసనసభకు నివేదిక అందిస్తారు. శాసనసభ చర్యతీసుకుంటుంది.

**భారతదేశంలో సాధనాలు.**

1. న్యాయస్థానాల ద్వారా పరిష్కారం , ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం అందించేందులకు ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయబడ్డాయి.

ఉదా. ఇన్‌కంటాక్స్‌అప్పిలేట్ ట్రిబునల్, లేబర్ ట్రిబునల్ మన్నగునవి.

2. పార్లమెంటరీ కమిటికి విన్నవించడం. దీనిని పిటీషన్ల్ కమిటి అంటారు. ఏదైనా అన్యాయం జరిగితే పౌరులు ఈ కమిటీకి ఫిర్యాదు చేయవచ్చు.

3. పబ్లిక్ సర్వెంట్స్ ఎంక్వరీ యాక్టు క్రింద ప్రభుత్వ ఉద్యోగాలు తప్పుడు ప్రవర్తనపై ఫిర్యాదు చేయవచ్చు.

4. 1986లో కన్సూమర్ ప్రొటక్షన్ యాక్టు, 2005 సమాచార హక్కు చట్టం చేయబడింది.

5. ప్రభుత్వం కూడా " డిపార్ట్‌మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ " రిఫార్మ్స్ మరియు పబ్లిక్ గ్రీవెన్స్ "అనే కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది.

6. ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం జరిగితే ఫిర్యాదు చేసుకోవటానికి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబునల్ ను ఏర్పాటు చేసింది.

**2. సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ పాత్రను గురించి వివరింపుము.**

జ) పాలనలో అవినీతి పెరిగి పోయిందనే విషయాన్ని భారత ప్రభుత్వం గుర్తించి 1962లో కె. సంతానం అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి కమిటినీ నియమించింది. ఈ కమిటి సిఫారుసులు మేరకు వివిధ ప్రభుత్వా శాఖలలో , ప్రభుత్వ పరంగా సంస్థలలో " విజలెన్స్ సెల్ " ను ఏర్పాటు చేయడమైనది. జాతీయ స్థాయిలో కేంద్ర నిఘా కమీషన్ ( సెంట్రల్ విజిలెన్స్ కమీషన్) ను ఏర్పాటు చేయబడింది.

**నిర్మాణము :** సెంట్రల్ విజలెన్స్ కమీషన్‌కు అధిపతిగా సెంట్రల్ విజలెన్స్ కమీషనర్ ఉంటారు. ఇతడు రాష్ట్రపతిచే నియమింపబడతాడు. ఇతడు ఆరు సం.లు లేదా 65 సం.లు నిండే వరకు పదవిలో ఉంటాడు.కమీషనర్‌తో బాటు ఒక ప్రత్యేక అధికారి , ప్రత్యేక ప్రధాన సాంకేతిక కమీషనర్, ముగ్గురు కమీషనర్లు, ఇద్దరు అండర్ సెక్రటరీ, ఆరుగురు సాంకేతిక కమీషనర్లు ఉంటారు. ఇది స్వతంత్ర ప్రతిపత్తితో పనిచేస్తుంది.

**అధికార పరిధి :** ఈ కమీషన్ పరిధిలోనికి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగలు, గెజిటెడ్ హోదా కల్గిన అధికారులు, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు , కార్పోరేట్ సంస్థల యాజమాన్యాలలో పనిచేయు వివిధ రకాల ఉద్యోగులు వస్తారు. కానీ కేంద్ర మంత్రులు పార్లమెంటు సభ్యులపై వచ్చే అభియోగాలును విచారించే అధికారం ఈ కమీషన్‌కు లేదు. కావున కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు దాని పరిధిలోకి రారు.

**విధులు :** ఈ కమీషన్ తన పరిధలోనికి వచ్చే ఉద్యోగులు అవినీతికి పాల్పడితే వారిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటుంది. ఆ చర్యలేమనగా. 1) కేంద్ర కమీషన్ సంబందిత మంత్రిని లేక శాఖను అభియోగాలపై విచారణ చేయమనవచ్చు.

బి) సి.బి.ఐ. ( సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్ట్‌గేషన్) విచారణ చేయమనవచ్చు.

సి) సి.బి.ఐ. కేసుకు రిజష్టర్ చేసి, ధర్యాప్తు ప్రారంభించవచ్చు , ఈ కమీషన్ వివిధ మంత్రిత్వ శాఖలలో జరిగే పనిపై నిఘా మరియు తనిఖీని నిర్వహిస్తుంది. అవసరమైన అభియోగం నేరుగా కమీషన్ పరిశీలించి తదుపరి చర్యలు చేపడుతుంది. దీనికి తోడు కేంద్ర నిఘా కమీషన్ ప్రతి మంత్రిత్వ ప్రధాన నిఘా అధాకారులను నియమిస్తుంది. ప్రధాన నిఘా అధికారుల పని తీరును సమీక్షచేస్తుంది.

**సమీక్ష :** ఆచరణలో కేంద్ర నిఘాకమీషన్ చాలా పరిమితం. ఇది కేవలం సలహా లిచ్చే సంస్థ మాత్రమే. అవినీతి విషతుల్యంగా పెరిగి పోతుంటే ఈ కమీషన్ చర్యలే కేవలం కంటితుడుపు మాత్రమే. కొన్నిసార్లు ఈ కమీషన్ కేంద్రంలోని రాజకీయ వత్తిడులకు లోనయ్యే ప్రమాదముంది. జాప్యం, దర్యాప్తు చేసే పద్ధతులు . విసుగు పుట్టించి, ప్రజల ఫిర్యాదులు చేయటానికి ఇష్టపడుటలేదు.

# లఘు ప్రశ్నలు - జవాబులు

**1. ప్రజాస్వామ్య దేశాలలో పౌర సమస్యలను నివారించేయంత్రాంగం ఆవశ్యకతను చర్చించండి.**

జ) ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు పౌరుల పట్ల భాధ్యతతో వ్యవహరించాలి. తాము ప్రజాసేవకే విధులు నిర్వహిస్తున్నామని, అధికార దర్పంతో మెలగరాదని, ఉద్యోగ స్వామ్యం గుర్తెరగాలి. కానీ నేటి ఉద్యోగసామ్యమంలో నిబద్ధత, నిజాయితి కొరవడింది. చిత్తశుద్దితో పనిచేసే ఉద్యోగలు సైతము పౌరులకు సకాలంలో సేవలందించలేక పోతున్నారు. అనేక నియమ నిబంధనలు, బిన్న శాఖల మధ్య సహకారం కొరవడటం, కొన్ని ప్రతి బంధకాలు, ప్రభుత్వపాలనా యంత్రాంగంలో ఉన్నజాప్యం, వేదింపులు, అవినీతి, సహయ నిరాకరణ మన్నగు లోపాలవలన ప్రభుత్వపై ఎవ్వరికి సధాభిప్రాయం లేదు. ఈ విధమైన ప్రభుత్వం యొక్క తీరు తెన్నుపట్ల ఎవ్వరికి సంతృప్తి లేదు. కనుక పౌరులు ఎదుర్కొనే సమస్యలను సరిష్కరించడానికి ప్రత్యేక యంత్రాంగం అత్యంత ఆవశ్యకము. దీనిని గుర్తించి భారత ప్రభుత్వము 1962లో కె. సంతనం నేతృత్యంలో పరిపాలను సంస్కరణల సంఘాన్ని నియమించింది. ఈ సంఘం "పౌరసమస్యల నివరాణ " అనే అంశంపై స్పందిస్తూ పౌరులు తమకు అన్యాయం జరిగిందని, నష్టపోయామని సృష్టంగా ఋజువు చేస్తే వారికి ప్రభుత్వం తప్పని సరిగా న్యాయం చేయాలని పేర్కొంది. తమకు న్యాయం జరుగు తుందనే నమ్మకం గల యంత్రాంగాం ఉన్నప్పుడే పౌరులకు ఊరట కలుగుతుంది.

**2. అంబుడ్స్ మన్ .**

జ) ప్రజా సమస్యల నివారణకు అంబుడ్స్ మన్ అనే సంస్థ ఏర్పాటయింది. దానిని స్కాండి నేవియన్ పద్దతిగా పేర్కొంటారు. మొదట 1809లో స్వీడన్‌లో , 1919 నుండి ఫిన్‌లాండ్‌లో ఈ సంస్థ పనిచేస్తుంది. 1955లో డెన్మార్క్‌లో , 1962 నార్వేలో, న్యూజిలాండ్‌లో దీనిని ఏర్పాటు చేశారు. 1967 లో బ్రిటన్ పార్లమెంటరీ కమీషన్ ఒకటి ఏర్పాటయింది. ఈ నాడు అనేక దేశాలలో అంబుడ్స్‌మన్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసుకున్నాయి.

అంబుడ్స్‌మన్ అనేది స్వీడిన్ పదం. పాలన మరియు న్యాయపరమైన విషయాలలో వచ్చిన ఫిర్యాదులను ధర్యాప్తు చేయుడానికి శాసనసభచే నియమించబడిన అధికారియే అంబుడ్స్‌మెన్. ఆ అధికార ఫిర్యాదులను నిష్పక్షపాతంగా పరిశీలన చేసి, ఆ కేసును పరిశోధన చేసి నిజాలను వెలికి తీసి వాటిని శాసన సభలకు నివేదిస్తాడు. ఏదైనా పాలనా నిర్ణయానికి వ్యతిరేకంగా అంబుడ్స్ మెన్‌కు ఫిర్యాదు దారులు వ్రాతపూర్వకంగా అప్పీలు చేసుకోవచ్చు. ఈ అంబుడ్సమన్ పద్దతి చాలా సులభంగా ఉండి మరియు వేగవంతం చేయడం వల్ల విశేష ప్రజాదరణ పొందింది. పాలనా నిర్ణయాలకు వ్యతిరేకంగా అంబుడ్స్‌మెన్‌కు అప్పీలు చేయడం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.

**3. లోక్ పాల్‌నిర్మాణము, అధికారాలు తెల్పుము.**

జ) మన దేశ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పౌరసమస్యల నివారణకు రెండు ప్రత్యేక సంస్థలు ఏర్పాటు చేయాలని పరిపాలనీ సంస్కరణల సంఘం సూచించింది. అవి మొదటిది లోకపాల్, రెండోవది లోకాయుక్త.

**లోక్‌పాల్ నిర్మాణము :** కేంద్ర, రాష్ట్ర స్థాయిలో మంత్రులు, ప్రభుత్వ సెక్రటరీలపై వచ్చే ఫిర్యాదులు, అభియోగాలను విచారించడానికి లోక్‌పాల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎ.ఆర్.సి. సూచించింది. ఇందులో ఒక ఛైర్మన్, మరొ ఇద్దరు సభ్యులతో కూడిన ఈ కమీషన్ సుప్రీకోర్టు న్యాయమూర్తి లేదా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తి, మరియు ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులు గా పనిచేసినవారు ఉంటారు. వీరిని రాష్ట్రపతి నియమిస్తారు. 3 సం.లు పదవి కాలానికి నియమించే వీరిని తొలగించే అధికారాలు కూడా రాష్ట్రపతికే ఉంటుంది. అయితే భారత ప్రధాన న్యాయమూర్తి,

ఇద్దరు సుప్రీం కోర్టు న్యాయమూర్తులతో విచారణ జరిపి దుష్ప్రవర్తనకు పాల్పపడ్డారని నిర్ధారించాలి. వీరి జీత భత్యాలను భారత సంఘటిత నిధి నుండి చెల్లిస్తారు.

**లోక్‌పాల్ అధికారాలు – విధులు**. 1) ప్రధాన మంత్రితో సహా, ఇతర ఉన్నత పదవులలో వున్న వ్యక్తులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారించే అధికారం దీనికి ఉంటుంది. 2) 7 సం.లోపు జరిగిన సంఘటనలు మాత్రమే లోక్‌పాల్ పరిశీలిస్తుంది. ఫిర్యాదుపై 6 నెలలో విచారణ ముగించాలి.

3. విధి నిర్వాహణ విషయంలో సివిల్ న్యాయస్థానాలకు ఉండే అధికారాలుంటాయి.

ఈ నేపధ్యంలో 1968లో లోక్‌పాల్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కానీ 1970లో లోక్‌సభ రద్దు కావడంలో ఆ బిల్లు వెలుగు చూడ లేదు. ఆ తర్వాత 1971,1977, 1985, 1989, 1996, 1998, 2001 మరియు 2004 సం. ల్లో ఈ భిల్లును ప్రవేశపెట్టినా రాజకీయ నాయకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో చట్టరూపం దాల్చలేక పోయింది. ఈ మధ్యనే లోక్‌పాల్‌ను ఏర్పాటు చేయాలని అన్నాహజరే దీక్ష చేపట్టవలసి వచ్చింది.

**4. లోకాయుక్త నిర్మాణం అధికారాలు తెల్పుము.**

జ) రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులు, సీనియర్ అధికారులపై వచ్చే అభియోగాలను, ఫిర్యాదులను విచారించడానికి రాష్ట్రస్థాయిలో ఏర్పడ్డ సంస్థ లోకాయుక్త . మహారాష్ట్ర, కర్ణాటక, బీహర్, ఓరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలలో లోకాయుక్త ఉంది. ప్రస్తుతం మనదేశంలో 17 రాష్ట్రాలలో లోకాయుక్త వ్యవస్థలు పనిచేస్తున్నాయి.

**నియామకం –పదవీకాలం :** హైకోర్టు న్యాయమూర్తి లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తిని లోకాయుక్తగా గవర్నర్ నియమిస్తాడు. జిల్యా న్యాయమూర్తిని ఉపలోకాయుక్తగా నియమిస్తారు. పదవి కాలం 5 సం.లు . లోకాయుక్తకు సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయి. లోకాయుక్త సంస్థ పాలనాధిపతి రిజిస్ట్రారు. ప్రత్యేక ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు హోదాలో విచారణ సంచాలకుడు ఉంటాడు. ఈయనకు సహాయకులుగా 4గురు ఉపసంచాలకులు, 3 విచారణాధికారులు, 4 పోలీసు కానిస్టేబుల్సు మరియు ఇద్దరు జవానులు ఉంటారు.

ప్రస్తుతం మాజీ మంత్రులు, శాసన సభ్యులు, జిల్లా పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్,మున్సిపాలిటిల ఛైర్మన్లు, స్థానిక సంస్థల నిర్వహణ అధ్యక్షులు, సంచాలకులు, సహకార సంఘ అధ్యక్షులు, విశ్వవిద్యాలయాలు, ఉపకులపతి, రిజిస్ట్రారు, ప్రభుత్వద్యోగులు దీని పరిధిలోనికి వస్తారు.

**లోకాయుక్త పరిధిలోకి వచ్చే అంశాలు :**

1) ప్రభుత్వ అధికార దుర్వినియోగం. ప్రభుత్వ ఉద్యోగి అవినీతి కార్యకలాపాలు, దీని పరిధిలోకి వస్తాయి.

2)తనంతట తానుగా కూడా చొరవతీసుకొని విచారణ జరుపవచ్చు. గవర్నర్ ఆదేశం మేరకు కూడా విచారణ జరుపవచ్చు.

## అతి స్వల్ప ప్రశ్నలు - జవాబులు

**1. అంబుడ్స్‌మన్ :-**

జ) ప్రజాసమస్యల నివారణకు అంబుడ్స్‌మన్ అనే సంస్థ ఏర్పాటుయింది. దానిని స్కాండి నేవియన్ పద్ధతిగా పేర్కొంటారు. మొదట 1809లో స్వీడన్, 1919 నుంచి ఫిన్‌లాండ్‌లో ఈ సంస్థ పనిచేస్తుంది. అంబుడ్స్ మన్ అనేది స్వీడిష్ పదం.

పాలన విషయాలలో వచ్చిన ఫిర్యాదులను ధర్యాస్తు చేయడానికి శాసనసభచే నియమించ బడిన అధికారము అంబుడ్స్‌మన్.

**2. లోక్‌పాల్** : కేంద్ర రాష్ట్ర స్థాయిలలో మంత్రులు, ప్రభుత్వ సెక్రటరీలు పై వచ్చే ఫిర్యాదులు, అభియోగాలను విచారించడానికి లోక్‌పాల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎ.ఆర్.సి. సూచించింది. ఇది ఒక ఛైర్మన్ మరొ ఇద్దరు సభ్యులతో కూడిన కమీషన్. సుప్రీం కోర్టు న్యాయమూర్తి ,ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులు ఉంటారు. వీరిని రాష్ట్రపతి నియమిస్తాడు. ప్రధానమంత్రితో సహా ఇతర ఉన్నత పదవులలో ఉన్న వ్యక్తులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారించే అధికారం ఉంటుంది.

**3. లోకాయుక్త** : రాష్ట్రమంత్రులు, కార్యదర్శులు, సీనియర్ అధికారులపై వచ్చే అభియోగాలను, ఫిర్యాదులను విచారించడానికి రాష్ట్రస్థాయిలో ఏర్పాటయిన సంస్థే లోకాయుక్త. మహారాష్ట్ర, కర్ణాటక మొ॥ రాష్ట్రాలలో ఇది పనిచేస్తుంది. హైకోర్టు న్యాయమూర్తిని లేదా మాజీ న్యాయమూర్తిని గవర్నర్ నియమిస్తాడు. ప్రభుత్వ అధికార దుర్వినియోగం , ప్రభుత్వ ఉద్యోగి అవినీతి కార్యకలాపాలు దీని పరిధిలోకి వస్తాయి.

**4. సెంట్రల్ విజిలెన్స్ కమీషన్** : పరిపాలనలో అవినీతి పెరిగి పోయిందనే విషయాన్ని భారత ప్రభుత్వం గుర్తించి 1962లో కె. సంతానం అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి కమిటిని నియమించింది. ఈ కమిటి సిపారుసుల మేరకు కేంద్ర నిఘాకమీషన్ ఏర్పాటు చేయబడింది. దీనికి అధిపతిగా సెంట్రల్ విజిలెన్స్ కమీషనరు ఉంటాడు. ఇతడు రాష్ట్రపతిచే నియమించబడతాడు. ఇది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారుల,ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారిస్తుంది.

## ఒక్క మార్కు ప్రశ్నలు - జవాబులు

1. అంబుడ్స్‌మన్ అనగా నేమి? (ప్రజా సమస్యల నివారణకు ఏర్పడ్డ స్కాండ్‌నేవియన్ సంస్థ)
2. ప్రభుత్వ సంస్థల వలన గాని, ప్రభుత్వ ఉద్యోగుల వలన కాని నష్టానికి గురైన పౌరులు ఉపశమనం పొందటానికి ఎవరిని ఆశ్రయిస్తారు? (న్యాయస్థానం)
3. పరిపాలనా సంస్కరణల సంఘం సూచనల ప్రకారం పాలన మరియు మంత్రులు, సెక్రటరీలపై వచ్చే ఫిర్యాదులను దర్యాప్తు చేయడానికి ఏర్పడిన సంస్థ ఏది? (లోక్‌పాల్)
4. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులపై వచ్చే అభియోగాలు, ఫిర్యాదులు విచారించడానికి ఏర్పడిన సంస్థ ఏది? (లోకాయుక్త)
5. భారతదేశంలో లోకాయుక్తను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రమేది? (మహారాష్ట్ర)
6. సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ ఏర్పాటును సిఫారుసు చేసిన కమిటీ ఏది? (సంతానం కమిటి)
7. అవినీతి నిర్మూలనలో సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ పాత్ర ఎట్టిది? (చాలా పరిమితం)

| | | |
|---|---|---|
| | **మాదిరి ప్రశ్నాపత్రం** | **317 – T (TS)** |
| ఇంటర్మీడియట్ **(TOSS)** | రిజిస్ట్రేషన్ నం. :.................................. | |
| | రాజనీతి శాస్త్రము | |
| సమయం : 3 గంటలు | | గరిష్ఠ మార్కులు : 100 |

## విభాగము – అ

**సూచనలు :** i) ఈ క్రింది వాటిలో ఏవైనా **ఐదు** ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

ii) ప్రతి ప్రశ్నకు **ఎనిమిది** మార్కులు.

iii) ప్రతి ప్రశ్నకు జవాబు **40** పంక్తులు మించరాదు. **(5×8=40 మార్కులు)**

1. కమ్యూనిజం (మార్క్సిజం) ప్రధాన లక్షణాలను వివరింపుము.
2. ఆదేశక సూత్రాల వర్గీకరణను వివరింపుము.
3. పార్లమెంటు విధులను చర్చించండి.
4. సుప్రీంకోర్టు యొక్క స్వతసిద్ధ మరియు అప్పిలేట్ పరిధులను గూర్చి వ్రాయండి.
5. భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజాభిప్రాయం పాత్రను వివరించండి.
6. భారత రాజ్యాంగంలో మానవ హక్కుల ప్రాధాన్యతను చర్చించండి.
7. నిరాయుధీకరణ విషయంలో ఐక్యరాజ్య సమితి చేసిన కృషిని చర్చించండి.
8. ఆర్థిక, సాంఘిక ప్రగతికి ఐక్యరాజ్య సమితి చేసే ప్రయత్నాలను తెలియజేయండి.

## విభాగము – ఆ

**సూచనలు :** i) ఈ క్రింది వానిలో ఏవైనా **9** ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

ii) ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

iii) ప్రతి ప్రశ్నకు జవాబు **20** పంక్తులకు మించరాదు. **(9×4=36 మార్కులు)**

9. రాజ్యం మరియు ఇతర సంఘాల మధ్య తేడాలను తెలుపుము.
10. భారత రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాలను వివరింపుము.
11. భారత రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక విధులను తెలుపుము.

P.T.O.

12. ప్రభుత్వ పద్దుల కమిటీని గూర్చి వ్రాయుము.

13. భారత రాష్ట్రపతి అత్యవసర అధికారాలను పేర్కొనుము.

14. హైకోర్టు యొక్క అప్పిలేట్ అధికార పరిధిని పేర్కొనుము.

15. గ్రామ పంచాయితీ విధులను విశ్లేషించండి.

16. ప్రాంతీయవాదం అంటే ఏమిటి ? దాని వల్ల ప్రమాదాలను తెలపండి.

17. సుపరిపాలన అర్థం మరియు భావన గూర్చి చర్చించండి.

18. పంచశీల గురించి తెలుపుము.

19. 1962 భారత–చైనాల మధ్య జరిగిన యుద్ధానికి గల ఏవైనా మూడు కారణాలు తెలుపండి.

20. ఉద్యోగస్వామ్యాన్ని వివరించండి.

**విభాగము – ఇ**

సూచనలు : i) ఈ క్రింది ప్రశ్నలన్నింటికి సమాధానములు వ్రాయుము.
ii) ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.
iii) ప్రతి ప్రశ్నకు జవాబు **5** పంక్తులకు మించరాదు. **(8×2=16 మార్కులు)**

21. రాజ్యాంగ ముసాయిదా కమిటి.

22. కేంద్ర జాబితా.

23. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు.

24. అఖిల భారత పార్టీలు అంటే ఏమిటి ?

25. SC, ST రిజర్వేషన్లు.

26. ప్రచ్ఛన్న యుద్ధం.

27. నిరాయుధీకరణను వివరింపుము.

28. యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ రెండు విధులను తెలుపుము.

## విభాగము – ఈ

**సూచనలు :** i) ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

ii) ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు.

iii) ప్రతి ప్రశ్నకు జవాబు **ఒక** పదంలో మించరాదు. **(8×1=8 మార్కులు)**

29. రాజనీతి శాస్త్రం రాజ్యంతోనే ప్రారంభమై రాజ్యంతోనే అంతమవుతుంది అని చెప్పింది ఎవరు ?

30. సమాఖ్య వ్యవస్థ ఎట్లాంటి రాజ్యాంగాన్ని కలిగి ఉంటుంది ?

31. భారతదేశంలో ప్రస్తుతం ఎన్ని హైకోర్టులు ఉన్నాయి ?

32. భారతదేశంలో ఓటు హక్కు పొందటానికి కనీస వయస్సు.

33. మానవ హక్కులు ఎలాంటివి ?

34. భారత సామాజిక నిర్మాణానికి పునాది.

35. రాజకీయ వర్గం యొక్క ముఖ్య విధి.

36. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ సభ్యుల పదవి కాలం ఎంత ?

---